# తొలిపలుకులు

بِسْمِ اللَّهِ الرَّحْمَنِ الرَّحِيمِ

**అనంత కరుణామయుడు మరియు అపార కృపాశీలుడైన అల్లాహ్ పేరుతో,**

**అల్ హందులిల్లాహ్, వస్సలాతు వస్సలాము అలా సయ్యిదినా వ నబియ్యినా వ హబీబినా రసూలిల్లాహ్, అమ్మాబాద్ (సకల ప్రశంసలు మరియు కృతజ్ఞతలు అల్లాహ్ కే, మరియు ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పై అనేక దీవెనలు మరియు అనుగ్రహాలు కురుయుగాక:**

**సోదర సోదరీమణులారా!**

అల్లాహ్ మిమ్మల్ని కరుణించుగాక. నిశ్చయంగా, ఈ నాలుగు ముఖ్య విషయాలు నేర్చుకోవడం మనపై విధి గావించబడిందని తెలుసుకోండి.

❶ **మొదటిది:** **జ్ఞానం సంపాదించుట:** అంటే అల్లాహ్, ఆయన ప్రవక్త మరియు ఇస్లాం ధర్మం గురించిన జ్ఞానం. ఎందుకంటే సరైన **జ్ఞానం లేకుండా అల్లాహ్ ను మనం సరిగ్గా ఆరాధించలేము**. ఎవరైనా అలా చేస్తే, మార్గభ్రష్టులై క్రైస్తవులను పోలినవారవుతారు.

❷ **రెండవది:** **ఆచరించుట:** ఎవరైనా జ్ఞానం సంపాదించి దాని ప్రకారం ఆచరించక పోతే అతడు యూదులలాగా అవుతాడు, ఎందుకంటే వారు జ్ఞానం సంపాదించారు కాని దానిని ఆచరణలో పెట్టలేదు. షైతాన్ ప్రేరేపిత మార్గాలలో ఒకటి ఏమిటంటే అతడు విద్య నుండి విరక్తి కలిగించి, 'అజ్ఞానిని అల్లాహ్ క్షమిస్తాడులే' **అనే సాకుతో భ్రమింపజేసి జ్ఞానం అర్జించడం నుండి దూరం చేస్తాడు.**

కాబట్టి జ్ఞానార్జన అవకాశం ఉండి కూడా నేర్చుకోని వాని విషయంలో పై నిదర్శన సరితూగుతుంది. నూహ్ అలైహిస్సలాం జాతి వద్ద కూడా ఇలాంటి సాకు ఉండేది, నిదర్శనాల గురించి తమకు తెలియదు అనే సాకు చెప్పుకోడానికి **"వారు తమ వ్రేళ్ళను తమ చెవులలో పెట్టుకొని తమ పైవస్త్రాలను తలపై కప్పుకునేవారు"** (71:7).

❸ **మూడవది:** **అల్లాహ్ వైపునకు ఆహ్వానించుట:** ధర్మవేత్తలు మరియు ధర్మప్రచారకులు ప్రవక్తల వారసులు. నిశ్చయంగా బనీ ఇస్రాయీల్ ను అల్లాహ్ శపించినాడు, ఎందుకంటే **"వారు, తాము చేసే చెడుపనుల నుండి ఒకరినొకరు ఆపేవారు కాదు. వారు చేస్తూ ఉండిన పని బహుచెడ్డది"**. (5:79).

**ధర్మప్రచారం, ధర్మబోధన అనేవి ఫర్జ్ కిఫాయ కిందకు వస్తాయి**, అంటే అక్కడి

ప్రజలలో కొంత మంది ఈ పనులలో పాల్గొంటే చాలు. తద్వారా మిగిలిన వారు ఆ బాధ్యత నుండి మినహాయింపబడి, పాపాత్ములుగా పరిగణింపబడరు. కానీ ప్రజలందరూ ఆ బాధ్యతలను నిర్లక్ష్యం చేస్తే మాత్రం అందరూ పాపాత్ములవుతారు.

❹ **నాల్గవది: ఓర్పు, సహనం వహించుట:** అంటే విద్యనభ్యసించడం, దానిని ఆచరించడం, దాని వైపునకు పిలవడంలో ఎదురయ్యే కష్టాలపై సహనం వహించడం.

అజ్ఞానాన్ని రూపుమాపటంలో మా వంతు పాలు పంచుకుంటూ, విద్యనభ్యసించడాన్ని సులభతరం చేస్తూ ఈ సంక్షిప్త పుస్తకంలో మేము ఒక ముస్లింకు సరిపడే అత్యవసరమైన ధార్మిక విద్యను పొందు పరచాము, అలాగే తరచుగా అవసరమయ్యే దివ్యఖుర్ఆన్ ముప్పై భాగాల్లోని చివరి మూడు భాగాలను, వాటి వ్యాఖ్యానంతో సహా జత పరచాము, (దేనినైతే సంపూర్ణంగా పొందలేరో దానిని అసలే వదలివేయడం కూడా సమంజసం కాదు కదా!!). ఒక ముఖ్య విషయమేమిటంటే ఇందులో ప్రామాణికంగా ఋజువైన ప్రవక్త ప్రవచనాలను మాత్రమే చేర్చడానికి ప్రయత్నించాము.

ఇక్కడ మేము పరిపూర్ణంగా ఈ పని చేసేసాం అనే దావా చేయడం లేదు ఎందుకంటే అది కేవలం అల్లాహ్ కు మాత్రమే చెందిన ప్రత్యేక హక్కు. ఒక అల్పుడు చేసిన చిరు ప్రయత్నమిది. అంతా సక్రమంగా ఉంటే అది కేవలం అల్లాహ్ ప్రసాదించిన భాగ్యం. ఏవైనా తప్పులు దొర్లుంటే అవి మా తరఫు & షైతాన్ తరఫున అవుతుంది. అల్లాహ్ మరియు ఆయన ప్రవక్త(స) అలాంటి తప్పులకు, పొరపాట్లకు అతీతులు. ఇక్కడ నిర్మాణాత్మకమైన విమర్శతో మా లోపాలు సూచించిన వారిని అల్లాహ్ కరుణించుగాక. దీనిని తయారు చేయడంలో, ప్రచురించడంలో, పంపిణీ చేయడంలో, పరిచయంచేయడంలో పాలుపంచుకున్న వారందరికీ పుణ్యాలు ప్రసాదించాలని అల్లాహ్ ను వేడుకుంటున్నాం అలాగే వారి కర్మలను అంగీకరించమనీ, వారి పుణ్యాలను & ఫలితాలను రెట్టింపు చేయమనీ అల్లాహ్ ప్రార్థిస్తున్నాం. అల్లాహ్ అన్నీ తెలిసిన వాడు. వసల్లల్లాహు అలా సయ్యిదినా వనబియ్యినా ముహమ్మదిన్ వఆలిహీ వసహబిహీ అజ్మఈన్

**ఇస్లామీయ దేశాల పలు ధర్మవేత్తలు మరియు విద్యార్థులు దీనిని అధ్యయనం చేసి ఎంతో ప్రశంసించారు. మరిన్ని వివరాలకు, సహాయం చేయుటకు, పాలు పంచుకొనుటకు మరియు ఈ పుస్తకం కొరకు సంప్రదించండి. ఈమెయిల్ -:**

**www.tafseer.info వెబ్సైటు:** tlg@tafseer.info

# విషయ సూచిక


| | | |
|---|---|---|
| 1. | ఖుర్ఆన్ శుభాలు | 3 |
| 2. | ముస్లిం జీవితంలోని అతి ముఖ్య ప్రశ్నలు | 90 |
| 3. | ఎవరైతే ఖుర్ఆన్ & ప్రామాణిక హదీథ్ లలో పరిశోధించారో, వారు అల్లాహ్ యొక్క పేర్లను ఒకచోట చేర్చే సామర్థ్యం పొందారు; అవి | 92 |
| 4. | మనో ఆచరణలు | 112 |
| 5. | మార్గదర్శక సంభాషణ | 126 |
| 6. | లా ఇలాహ ఇల్లల్లాహ్ యొక్క సాక్ష్యప్రకటన | 145 |
| 7. | ముహమ్మద్ రసూలుల్లాహ్ యొక్క సాక్ష్యప్రకటన | 147 |
| 8. | శుచీ శుభ్రత – వుదూ | 149 |
| 9. | స్త్రీలకు సంబంధించిన ఆదేశాలు | 155 |
| 10. | ఇస్లాంలో స్త్రీల స్థానం | 158 |
| 11. | నమాజు | 163 |
| 12. | జకాతు దానం (విధిదానం) | 171 |
| 13. | ఉపవాసం | 175 |
| 14. | హజ్ మరియు ఉమ్రహ్ పవిత్ర యాత్రలు | 179 |
| 15. | ఇది హజ్ కార్యాల సారాంశ పట్టిక | 184 |
| 16. | కొన్ని ప్రయోజనకరమైన విషయాలు | 185 |
| 17. | రుఖయ షర్ఇయ్యహ్ | 192 |
| 18. | దుఆ | 201 |
| 19. | ముఖ్యమైన దుఆలు - వీటిని కంఠస్తం చేసుకొని, వీటి ద్వారా దుఆ చేయుట మంచిది: | 203 |
| 20. | లాభదాయకమైన వ్యాపారం | 213 |
| 21. | రేయింబవళ్ళ దుఆలు | 214 |
| 22. | మహా ఘనత గల వాక్యాలు, కర్మలు | 219 |
| 23. | నిషేధించబడిన మాటలు, కర్మలు | 227 |
| 24. | శాశ్వత పయనం స్వర్గం వైపునకు లేదా నరకం వైపునకు | 233 |
| 25. | వుదూ పద్ధతి | 237 |
| 26. | నమాజు పద్ధతి | 238 |
| 27. | జ్ఞానం ప్రకారం ఆచరణ | 240 |

# ఖుర్ఆన్ శుభాలు

## ➢ ఖుర్ఆన్ నేర్చుకోవడం, నేర్పడం మరియు దాని పారాయణం చేయడంలోని ఘనతలు

❖ ఖుర్ఆన్ అల్లాహ్ వాక్కు. అల్లాహ్ కు తన సృష్టంతటిపై ఉన్న ఘనత వంటిదే అల్లాహ్ వాక్కుకు ఇతర వాక్కులన్నింటిపై ఉన్నది. దీని పారాయణం మన నోటి నుండి వెలువడే మాటల్లో కెల్ల అత్యంత ఉత్తమమైనది.

| | |
|---|---|
| **ఖుర్ఆన్ విద్యాభ్యాసం పుణ్యాలు** | ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ఉద్బోధించారు: మీలో ఖుర్ఆన్ నేర్చుకునే మరియు నేర్పేవారే ఉత్తములు.(బుఖారి) ఎవరైతే ఖుర్ఆన్ లో నుండి ఒక వచనాన్ని నేర్పుతారో, అతడు దానిని పఠించిన ప్రతిసారీ నేర్పినవానికి పుణ్యం లభిస్తుంది. |
| **ఖుర్ఆన్ పారాయణం పుణ్యాలు** | ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు ఇలా ఉద్బోధించారు: ఎవరు అల్లాహ్ గ్రంథంలోని ఒక అక్షరం చదువుతారో అతనికి ఒక పుణ్యం లభిస్తుంది, ఆ పుణ్యం యొక్క పరిణామం పది రెట్లు ఉంటుంది. (తిర్మిజి) |

❖ ఇబ్ను రజబ్ రహిమహుల్లాహ్ ఇలా వివరించారు: ప్రతి సత్కార్యానికి బదులు ప్రసాదించబడే ఒక పుణ్యాన్ని హెచ్చించి పది రెట్లు చేయడం తప్పనిసరిగా జరిగే విషయమే. ఎందుకంటే ఖుర్ఆనులోని ఈ ఆయతు దానికి సాక్ష్యాధారం. సత్కార్యం చేసినవాని సత్కార్యానికి పదిరెట్ల పుణ్యాలు లభిస్తాయి. (అన్ఆమ్ 6:160). అయితే పది కంటే ఎక్కువ ప్రసాదించడం అనేది అల్లాహ్ తాను కోరిన వారి విషయంలో జరుగుతుంది - ఏడువందల వరకు లేదా అంత కంటే ఎక్కువగా కూడా ఉండవచ్చు. దీనికి మొదటి కారణం అల్లాహ్ దయ, కారుణ్యం అయితే, తర్వాత కారణం అల్లాహ్ యొక్క భయభీతులు మరియు శ్రద్ధాభక్తులతో దీర్ఘాలోచన చేస్తూ, సారాన్ని గ్రహిస్తూ, చదవడం.

| | |
|---|---|
| **ఖుర్ఆన్ అభ్యాసం, కంఠస్థం & పారాయణంలో ప్రావీణ్యత సంపాదించే వారి ఘనత** | ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ప్రవచించారు: ఖుర్ఆన్ ను కంఠస్తం చేసి, దానిని పఠించే వ్యక్తి పోలిక ఎలాంటిదంటే అతను గౌరవనీయులు, పుణ్యాత్ములైన దైవదూతల సాంగత్యంలో ఉంటాడు. మరెవరయితే మరీ కష్టంగా ఉన్నా కూడా ఖురాన్ ను చదువుతూ ఉంటాడో, అతనికి రెట్టింపు పుణ్యాలు లభిస్తాయి. (బుఖారి, ముస్లిం). ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా బోధించారు: సాహిబె ఖుర్ఆన్ (అంటే ఖుర్ఆన్ చదివి, దానిని అమలు చేసేవాడు) తో ఇలా అనబడుతుంది: ఖుర్ఆన్ పారాయణం చేస్తూపో, పై పైకి ఎక్కుతూ పో, ఇహలోకంలో ఎంత బాగా పారాయణం చేస్తూ ఉంటివో అలాగే పారాయణం చేస్తూ పో, నీవు ఎన్ని ఆయతులు చదివి ఆగిపోతావో ఆ అంతస్తు వరకు నీవు పైకి ఎక్కుతావు. (తిర్మిజి). |

❖ **అల్ ఖుత్తాబీ** రహిమహుల్లాహ్ ఇలా వివరించారు: స్వర్గంలో ఎన్ని మెట్లున్నాయో అన్ని ఆయతులు ఖుర్ఆన్లో ఉన్నాయి. సాహెబె ఖుర్ఆన్ తో ఇలా అనబడును: "ఖుర్ఆనులోని ఎన్ని ఆయతులు నీవు పఠించగలుగుతావో అన్ని మెట్లు ఎక్కుతూ పో". ఎవరు ఖుర్ఆన్ మొత్తం పఠిస్తాడో అతను స్వర్గంలోని చివరి మెట్టుకు

| | |
|---|---|
| చేరుకుంటాడు. ఎవరు ఒక భాగం పఠిస్తాడో దానికి సమాన సంఖ్య వరకు మెట్లెక్కుతాడు. పఠనం సాగిన మేరకే అతని పుణ్యం ఉంటుంది. | |
| **తమ సంతానానికి ఖుర్ఆన్ నేర్పేవారి ఘనత** | ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ఉపదేశించారు : ఎవరు ఖుర్ఆన్ నేర్చుకొని, దానిని చదువుతూ ఉండి, దానిని ఆచరిస్తాడో ప్రళయదినాన అతని తల్లిదండ్రులకు కాంతి కిరీటం ధరించబడుతుంది, దాని వెలుతురు సూర్యుని కాంతి వలే ఉంటుంది. అప్పుడు అతని తల్లిదండ్రులకు రెండు దుస్తులు ధరించ బడతాయి, వాటి విలువ ఎంతంటే మొత్తం ప్రపంచ సంపదనంతా జమ చేసినా దానిని కొనలేరు. అపుడు వారు ఈ దుస్తులు మాకెందుకు తొడిగించారని అడుగుతారు. మీరిద్దరు మీ సంతానానికి ఖుర్ఆన్ నేర్పించినందుకు అని వారికి సమాధానం దొరుకుతుంది. (హాకిం). |
| **సాహెబె ఖుర్ఆన్ కొరకు ఖుర్ఆన్ సిఫారసు చేస్తుంది** | ప్రవక్త (స) ఇలా ఉపదేశించారు: ఖుర్ఆన్ పారాయణం చేయండి, నిశ్చయంగా అది ప్రళయదినాన తన సాహెబుల (చదివి, ఆచరించేవారి) గురించి సిఫారసు చేస్తుంది. (ముస్లిం) ఇంకా ప్రవక్త (స) ఇలా ఉపదేశించారు: ఉపవాసం మరియు ఖుర్ఆన్ ప్రళయ దినాన తనను ఆచరణలో పెట్టిన వారి గురించి సిఫారసు చేస్తాయి. (అహ్మద్, హాకిం) |
| **ఖుర్ఆన్ పారాయణం & అభ్యాసం కొరకు ఒకచోట కూర్చోవడం లోని పుణ్యాలు** | ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: ఎవరైనా కొందరు అల్లాహ్ గృహాల్లోని ఒక గృహంలో కూర్చొని అల్లాహ్ గ్రంథాన్ని పారాయణం చేస్తూ, దాని బోధనలు తెలుసు కుంటారో, వారిపై శాంతి, కారుణ్యం ఆవతరిస్తుంది, దైవదూతలు చుట్టు ముడతారు మరియు అల్లాహ్ తన వద్ద ఉన్నవారి ముందు వారి గురించి ప్రస్తావిస్తాడు. (అబూదావూద్). |

## ➢ ఖుర్ఆన్ పారాయణ నియమనిబంధనలు :

| | |
|---|---|
| **ఖుర్ఆన్ పారాయణంలో పాటించ వలసిన మర్యాదలు** | ఇబ్ను కసీర్ రహిమహుల్లాహ్ కొన్ని పద్ధతులను ప్రస్తావించారు, వాటిలో కొన్ని: ఖుర్ఆన్ ను ముట్టుకునే ముందు మరియు పారాయణం చేసే ముందు; వుదూ చేసుకోవాలి, మిస్వాక్ చేయాలి, మంచి దుస్తులు ధరించాలి, ఖిబ్లా దిశలో కూర్చోవాలి. ఆవలింపు వచ్చినప్పుడు పారాయణం ఆపాలి. అత్యవసర విషయం మాట్లాడ వలసి వచ్చినప్పుడు తప్ప పారాయణం ఆపకూడదు. నోటితో పఠిస్తూ మనస్సు ఎక్కడో ఉండకూడదు. అల్లాహ్ వాగ్దానం (శుభవార్త) ఆయతులు చదువు తున్నపుడు ఆగి, దానిని అల్లాహ్ తమకూ ప్రసాదించాలని దుఆ చేయాలి. హెచ్చరింపు ఆయతు చదువు తున్నప్పుడు ఆగి, ఆ ఆపదల నుండి శరణు కోరాలి. ఖుర్ఆన్ తెరచి వదిలేయకూడదు. దానిపై మరేదీ పెట్టకూడదు. పారాయణం చేసేవారు ఒకరిపై ఒకరు పోటీ పడుతూ స్వరాన్ని |

| | |
|---|---|
| | పెంచకూడదు. బాజారుల్లో, అల్లరిగా ఉన్న చోట ఖుర్ఆన్ చదవకూడదు. |
| **ఖుర్ఆన్ పారాయణ విధానం** | ఖుర్ఆన్ పారాయణం & నమాజుల్లో తనకు మాత్రమే వినపడేలా ఇతరులకు అంతరాయం కలగకుండా నోటితో ఉచ్ఛరిస్తూ పఠించాలి, అలా చదవకుంటే అతను ఖుర్ఆన్ పఠించిన వారిలో లెక్కించబడడు. పారాయణలో ఆగి ఆగి నెమ్మదిగా చదవాలి. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పారాయణం ఎలా ఉండేది అని అనస్ రజియల్లాహు అన్హు ను అడిగి నప్పుడు ఆయనిలా సెలవిచ్చారు: ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం దీర్ఘంగా చదివేవారు: బిస్మిల్లాహిర్రహ్మానిర్రహీం పఠిస్తున్నపుడు, బిస్మిల్లాహ్ ను దీర్ఘం తీస్తూ పఠించే వారు, అర్రహ్మాన్ నూ దీర్ఘం తీస్తూ పఠించేవారు, అర్రహీంనూ దీర్ఘం తీస్తూ పఠించేవారు. (బుఖారి). |
| **పారాయణ పరిమాణం** | ప్రవక్త సహచరులు ప్రతి రోజూ కొంత భాగం చదువుతూ ఉండేవారు. ఏడు రోజులకంటే తక్కువ రోజుల్లో ఖుర్ఆన్ పఠనం పూర్తి చేసేవారు కాదు. ఎందుకంటే మూడు రోజుల కంటే తక్కువ రోజుల్లో పూర్తి ఖుర్ఆన్ చదవడం వారించబడినది. |
| **కంఠస్తం చేసిన దాన్ని పఠించడం** | కంఠస్తం చేసి ఉన్న వ్యక్తి దాని ఆయతులపై దీర్ఘాలోచన చేస్తూ, దాని సారాన్ని గ్రహిస్తూ, ఏకాగ్రతతో ఖుర్ఆన్ చూడకుండా తన జ్ఞాపకశక్తితో పఠించగలిగితే, అది ఖుర్ఆన్ చూసి చదివేకంటే ఉత్తమం. ఖుర్ఆన్ చూసి చదవడం మరియు కంఠస్థం చేసిన దానిని చూడ కుండా పఠించడం రెండూ సమానమైనప్పుడు ఖుర్ఆన్ లో చూసి చదవడం ఉత్తమం. |

**ధర్మాజ్ఞ:** సోదరా! నీవు ఎక్కువ సమయం ఖుర్ఆన్ పారాయణంలో గడిపే ప్రయత్నం చేయి. ఓ నిర్ణీత ఖుర్ఆన్ పరిమాణాన్ని నిర్ణయించుకో, ప్రతి రోజూ ఎట్టి పరిస్థితిలోనూ వదలకుండా కనీసం అంత ఖుర్ఆన్ పరిమాణాన్ని చదివే ప్రయత్నం చేయి. అంటే పది పేజీలు చదవాలని నిర్ణయించుకుంటే, ప్రతిరోజూ ఆ పది పేజీలు తప్పకుండా చదువుతూ ఉండు. ఒకేసారి ఎక్కువ సేపు చదివే దాని కంటే ప్రతిరోజూ కొంత భాగం చదవడం ఉత్తమం. మరచిపోయి లేదా అలసట వల్ల ఏ రోజైనా ఆ నిర్ణీత భాగం చదవ లేకపోతే, మరుసటి రోజు దానిని చదువు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ఉపదేశించారు: ఏ వ్యక్తి అయితే తాను ప్రతిదినం రాత్రిపూట ఆనవాయితీగా చేసే ఆరాధనను పూర్తిగా లేక అందులో కొంత భాగాన్ని పూర్తి చేయకుండా నిద్రపోయి, (మరుసటి రోజు) ఫజ్ర్ నమాజు నుంచి జొహర్ నమాజు లోపల – దానిని ఎప్పుడు నెరవేర్చినా, దానిని అతడు క్రితం రాత్రి నెరవేర్చి నట్లుగానే నమోదు చేయబడుతుంది. (ముస్లిం). ఖుర్ఆన్ విడనాడే మరియు మరచి పోయే వారిలో చేరకు, అది ఏ విషయం లోనైనా సరే: ఖుర్ఆన్ పారాయణం చేయడం లేదా నెమ్మది నెమ్మదిగా చదవడం లేదా దానిపై దీర్ఘాలోచన చేయడం లేదా దానిని ఆచరించడం లేదా దానితో స్వస్థత పొందడం ఇలా ఏ రూపంలో ఆచరిస్తున్నా దానిని (నిరంతరం కొనసాగించు) మధ్యలో వదలకు.

# 1- సూరతుల్ ఫాతిహా[1]

بِسۡمِ ٱللَّهِ ٱلرَّحۡمَٰنِ ٱلرَّحِيمِ ١ ٱلۡحَمۡدُ لِلَّهِ رَبِّ ٱلۡعَٰلَمِينَ ٢ ٱلرَّحۡمَٰنِ ٱلرَّحِيمِ ٣
مَٰلِكِ يَوۡمِ ٱلدِّينِ ٤ إِيَّاكَ نَعۡبُدُ وَإِيَّاكَ نَسۡتَعِينُ ٥ ٱهۡدِنَا ٱلصِّرَٰطَ ٱلۡمُسۡتَقِيمَ
٦ صِرَٰطَ ٱلَّذِينَ أَنۡعَمۡتَ عَلَيۡهِمۡ غَيۡرِ ٱلۡمَغۡضُوبِ عَلَيۡهِمۡ وَلَا ٱلضَّآلِّينَ ٧

1 **బిస్మిల్లా[2] హిర్రహ్మా నిర్రహీం[3]** దీని భావార్థం ఏమిటంటే అనంత కరుణామయుడు, అపార కృపాశీలుడైన అల్లాహ్ పేరుతో ఆరంభిస్తున్నాను.
2 **అల్ హందులిల్లాహి రబ్బిల్[4] ఆలమీన్** సర్వ గుణవిశేషణాలతో ఆయనకే అన్ని రకాల ప్రశంసలు, కృతజ్ఞతలూను.
3 **అర్రహ్మానిర్రహీం (الرحمن అర్రహ్మాన్):** ఆయన కారుణ్యం సర్వసృష్టిలో వ్యాపించి ఉంది. **(الرحيم అర్రహీం):** దైవవిశ్వాసులకు వర్తించే ఆయన కారుణ్యం. ఇవి రెండూ అల్లాహ్ దివ్యనామాలు.
4 **మాలికి యౌమిద్దీన్** ఆ ఏకైక పరమ పవిత్రుడు మాత్రమే అంతిమ తీర్పుదినానికి అధిపతి, అదే కర్మల ఫలితం[5] ప్రసాదించబడే దినం.
5 **ఇయ్యాక నఅ▯బుదు వఇయ్యాక నస్తఈన్** నిశ్చయంగా మేము ఆరాధన నీ ఒక్కనికే ప్రత్యేకిస్తాం. మా వ్యవహారాలన్నింటిలో కేవలం నీ ఒక్కనితో మాత్రమే సహాయం అర్థిస్తాము. సర్వ కార్యాలు / వ్యవహారాలు నీ చేతిలోనే ఉన్నాయి, వేరెవ్వరూ అణువంత కూడా అధికారం కలిగి లేరు. మనిషి వేడుకోలు, సహాయార్థన, జిబహ్ (ఖుర్బానీ ఇవ్వడం), తవాఫ్ (కాబా గృహం ప్రదక్షిణ) లాంటి ఆరాధనలలో ఏ ఒక్కటీ కూడా అల్లాహ్ కు తప్ప మరెవ్వరికైనా చెయ్యడం సమంజసం కాదన్న నిదర్శనం ఈ ఆయతులో ఉన్నది. అల్లాహ్ ను వదిలి ఇతరుల మీద ఆధారపడే, నమ్మకం ఉంచే లాంటి రోగాలకు ఇది చికిత్స.

---

1. దివ్యఖుర్ఆన్ ఆరంభం ఈ సూరా (అధ్యాయం)తో మొదలవుతున్నది గనక దీనికి ఫాతిహా అనే పేరు పెట్ట బడింది. దీని మరో పేరు 'మసానీ' (అంటే తరచుగా పఠించబడేది), ఎందుకంటే ఇది నమాజులోని ప్రతి రకాతులో పఠించ బడుతుంది. ఇవి రెండే గాక ఈ సూరాకు ఇంకా అనేక పేర్లున్నాయి.

2. **(الله అల్లాహ్):** శుభాలుగల, మహోన్నతమైన పరమ ప్రభువు సర్వనామమే ఈ అల్లాహ్ నామం, ఆయన తప్ప సత్యమైన ఆరాధ్యుడు ఎవ్వడూ లేడు. ఇది ఆయన ప్రత్యేక నామం. ఆయనను తప్ప మరెవ్వరినీ ఈ పేరుతో పిలవకూడదు, ఇతరులెవ్వరికీ ఈ పేరు పెట్ట కూడదు.

3. **(الرحمن అర్రహ్మాన్):** అనంత కరుణామయుడు, అతని కారుణ్యం మొత్తం సృష్టిలో వ్యాపించి ఉంది. **(الرحيم అర్రహీం):** ప్రత్యేకంగా విశ్వాసులపై కరుణ చూపేవాడు. ఈ రెండూ అల్లాహ్ పేర్లే, ఇవి రెండూ అల్లాహ్ కారుణ్య గుణాన్ని, ఆయన మహోన్నత స్థాయికి తగినట్లుగా రుజువు చేస్తున్నాయి.

4. రబ్ అనే పదంతో అల్లాహ్ ను సంబోధిస్తున్నప్పుడు, ఆ పదంలో "ప్రభువు, యజమాని, పాలకుడు, పోషకుడు, సంరక్షకుడు, నియంత్రించేవాడు" అనే అర్థాలన్నీ వస్తాయి. కేవలం ఆయన ఒక్కడే ప్రశంసలకు అర్హుడు. ఎందుకంటే ఆ పరమపవిత్రుడే సర్వసృష్టిని ఉనికిలోనికి తీసుకు వచ్చాడు, సృష్టి అవసరాలు తీర్చుతున్నాడు, అపరిమిత అనుగ్రహాలను సృష్టంతటికీ ప్రసాదిస్తున్నాడు, అలాగే తన సన్నిహిత దాసులకు దైవవిశ్వాసం మరియు సత్కార్యాల మార్గదర్శకత్వంతో అనుగ్రహిస్తున్నాడు.

5. తమ నమాజుల్లోని ప్రతి రకాతులో ఈ ఆయతును పఠించడం అనేది ముస్లింలకు పరలోక దినాన్ని గుర్తుకు తెస్తుంది, సత్కార్యాలు చేయమని ప్రోత్సహిస్తుంది అలాగే దుష్కార్యాలు, చెడుల నుండి దూరంగా ఉంచుతుంది.

(6) **ఇహ్దినస్సిరాతల్ ముస్తకీం** మాకు సన్మార్గం చూపు, నీ వద్దకు చేరుకునే వరకు దానిపై స్థిరంగా ఉంచు, అనగా ఇస్లాం మార్గం. ఈ ఇస్లాం మార్గమే అల్లాహ్ ప్రసన్నతకు, స్వర్గానికి చేర్పించే స్పష్టమైన దారి, దాని వైపే సందేశహరుల్లో చిట్టచివరివారైన అంతిమ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆహ్వానించారు. దీనిని నిలకడగా అనుసరించడమే జనుల వద్ద ఉన్న ఏకైక ఉత్తమ మైన మార్గం, ఇది తప్ప మరే మార్గం లేదు..

(7) **సిరాతల్లజీన అన్అమ్త అలైహిం గైరిల్ మగ్దూబి అలైహిం వలద్దాల్లీన్** నీవు అనుగ్రహించిన ప్రవక్తల, సత్యవంతుల, అమరవీరుల మరియు పుణ్యాత్ముల మార్గం, వారే మార్గదర్శకత్వం పొందినవారు మరియు నిలకడగా అనుసరించినవారు. ఎవరైతే నీ ఆగ్రహానికి గురయ్యారో, వారి మార్గంలో మమ్మల్ని చేర్చకు, వారు సత్యధర్మాన్ని తెలుసుకున్నప్పటికీ దానిని ఆచరించలేదు. వారే యూదులు, మరియు అలాంటి వారి విధానంపై ఉన్న వారు.

**'దాల్లీన్':** మార్గ భ్రష్టులై వారు, దారి తప్పిన వారు. వారు క్రైస్తవులు మరియు క్రైస్తవుల పద్ధతిని అనుసరించినవారు.

ఈ దుఆలో సత్యతిరస్కారం, అజ్ఞానం మరియు మార్గభ్రష్టతలాంటి రోగాల నివారణ ఉంది. మొత్తం అనుగ్రహాల్లో ఇస్లాం అనుగ్రహం అతిగొప్పది అన్న సూచన ఉంది. ఎవరు సత్యాన్ని, ధర్మాన్ని ఎంత ఎక్కువగా తెలుసుకొని, ఎంత ఎక్కువగా దానిని అనుసరిస్తాడో ఆ వ్యక్తే రుజుమార్గంపై ఉన్నవాడు. ప్రవక్తల తర్వాత అంతిమ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం సహచరులు మొత్తం ప్రజల్లోకెల్లా ఎక్కువగా సన్మార్గంపై ఉన్నారనడంలో సందేహం లేదు. ఈ విధంగా ఈ ఆయతు వారి ఘనతను, వారి గొప్ప స్థానాన్ని చాటుతుంది.

సూరె ఫాతిహ్ పఠించే వ్యక్తి చివరిలో ఆమీన్ అనడం అభిలషణీయం. ఓ అల్లాహ్ నువ్వు అంగీకరించు అని దాని అర్థం. ధర్మవేత్తల ఏకాభిప్రాయం ప్రకారం అది సూరతుల్ ఫాతిహాలోని భాగం కాదు. అందుకే అది ఖుర్ఆనులో వ్రాయబడలేదు, దీనిపై ఇస్లామీయ పండితులందరూ ఏకీభవించారు.

## 58- సూరతుల్ ముజాదలా

قَدْ سَمِعَ ٱللَّهُ قَوْلَ ٱلَّتِى تُجَٰدِلُكَ فِى زَوْجِهَا وَتَشْتَكِىٓ إِلَى ٱللَّهِ وَٱللَّهُ يَسْمَعُ
تَحَاوُرَكُمَآ إِنَّ ٱللَّهَ سَمِيعٌۢ بَصِيرٌ ١

(1) అల్లాహ్ నిశ్చయంగా ఖౌలా బిన్తె సాలబా రదియల్లాహు అన్హా మాట విన్నాడు, ఆమె తన భర్త అయిన ఔస్ బిన్ సామిత్ రదియల్లాహు అన్హు గురించి మాట్లాడడానికి వచ్చింది. అతను ఆమెకు 'జిహార్' ఇచ్చాడు, అంటే 'నీవు నాకు నా తల్లి లాంటి దానివి' అని అన్నాడు. (అజ్ఞాన కాలంలోని ఆచారం ప్రకారం) దీని భావం ఏమిటంటేః ఇక వారిరువురూ భార్యాభర్తలుగా జీవించలేరు. అయితే ఈ సమస్య పరిష్కరింప బడాలని ఆమె అల్లాహ్ తో మొరపెట్టు కుంటుంది. అప్పుడు మీరిద్దరి మాటలు, ఆమె మీతో వాదులాడటాన్ని అల్లాహ్ విన్నాడు. నిశ్చయంగా అల్లాహ్ ప్రతి మాటను వినువాడు, ప్రతి వస్తువును చూచువాడు, ఏదీ ఆయనకు తెలియ కుండా జరుగదు.

ٱلَّذِينَ يُظَٰهِرُونَ مِنكُم مِّن نِّسَآئِهِم مَّا هُنَّ أُمَّهَٰتِهِمْ إِنْ أُمَّهَٰتُهُمْ إِلَّا ٱلَّٰٓـِٔى
وَلَدْنَهُمْ وَإِنَّهُمْ لَيَقُولُونَ مُنكَرًا مِّنَ ٱلْقَوْلِ وَزُورًا وَإِنَّ ٱللَّهَ لَعَفُوٌّ غَفُورٌ ٢ وَٱلَّذِينَ
يُظَٰهِرُونَ مِن نِّسَآئِهِمْ ثُمَّ يَعُودُونَ لِمَا قَالُوا۟ فَتَحْرِيرُ رَقَبَةٍ مِّن قَبْلِ أَن يَتَمَآسَّا
ذَٰلِكُمْ تُوعَظُونَ بِهِۦ وَٱللَّهُ بِمَا تَعْمَلُونَ خَبِيرٌ ٣ فَمَن لَّمْ يَجِدْ فَصِيَامُ شَهْرَيْنِ
مُتَتَابِعَيْنِ مِن قَبْلِ أَن يَتَمَآسَّا فَمَن لَّمْ يَسْتَطِعْ فَإِطْعَامُ سِتِّينَ مِسْكِينًا ذَٰلِكَ

لِتُؤْمِنُوا۟ بِٱللَّهِ وَرَسُولِهِۦ ۚ وَتِلْكَ حُدُودُ ٱللَّهِ ۗ وَلِلْكَٰفِرِينَ عَذَابٌ أَلِيمٌ ﴿٤﴾

2 ఎవరైతే తమ భార్యలకు 'జిహార్' చేస్తారో, అంటే భర్త తన భార్యతో నీవు నాకు నా తల్లి లాంటి దానివి అనడం ద్వారా నికాహ్ సంబంధం తెగిపోయిందని భావిస్తారో, వాస్తవానికి అల్లాహ్ పట్ల అవిధేయత పాటించారు, ధర్మ వ్యతిరేకతకు పాల్పడ్డారు . వారి భార్యలు వాస్తవానికి వారి తల్లులు కాజాలరు, వారు వారి భార్యలే, ఎవరైతే వారిని కన్నారో వారే అసలైన తల్లులు. ఈ 'జిహార్' చేసేవారు అసత్య మాటను, ఓ చెడ్డ పలుకును పలుకుతున్నారు, అందులో ఏ మాత్రం నిజం లేదు. ఇలాంటి ధర్మ వ్యతిరేకతకు పాల్పడినవారు సత్యమైన తౌబా చేస్తే నిశ్చయంగా అల్లాహ్ మన్నించేవాడు, క్షమించేవాడు.

3 ఎవరైతే 'జిహార్' చేసి తమ భార్యలను తమపై నిషేధించుకుంటారో, మళ్ళీ తమ మాటను వాపసు తీసుకొని, తమ భార్యలను కలుసుకోవాలని అనుకుంటారో, అలాంటి భర్తలు జిహార్ చేసి నిషిద్ధ పరుచు కున్నందుకు పరిహారం చెల్లించాలి, అదిః జిహార్ చేసిన భార్యను కలుసుకునే  ముందే విశ్వాసి అయిన ఓ స్త్రీ బానిసకు లేదా మగబానిసకు స్వేచ్ఛ ప్రసాదించాలి. మీలో జిహార్ చేసిన వారి కొరకు ఇది అల్లాహ్ ఆదేశం. దీని గురించి మీకు ఇలా ఉపదేశం చేయబడుతున్నది.  ఓ విశ్వాసులారా! ఇక ముందు మీరు జిహార్ చేయకూడదని, అబద్ధపు మాటలు పలక కూడదనీ. ఒకవేళ ఇలాంటి దానికి పాల్పడితే దానికి తగిన పరిహారం చెల్లించాలని, ఇక మళ్ళీ అలాంటి దానికి పాల్పడకూడదని ఆదేశించబడింది . మీ కార్యాలలో ఏదీ అల్లాహ్ నుండి గుప్తంగా లేదు. ఆయన దానిపై మీకు ప్రతిఫలం ప్రసాదిస్తాడు.

4 స్వేచ్ఛ ప్రసాదించడానికి ఎవరి వద్దనైనా బానిస లేనప్పుడు, భార్యను కలుసుకోక ముందు నిరంతరం రెండు మాసాల ఉపవాసాలు పాటించడం విధిగావించ బడింది. ఏదైనా ధార్మిక కారణం వల్ల లేదా ఎవరికైనా ఈ ఉపవాసాలు ఉండే శక్తి లేనిచో, అరవై మంది పేదలకు కడుపు నిండా భోజనం పెట్టాలి. జిహార్ కు సంబంధించిన ఆజ్ఞలు మీకింత స్పష్టంగా తెలుప డానికి కారణం - మీరు అల్లాహ్ ను  సత్యంగా నమ్మాలని, ఆయన ప్రవక్తను అనుసరించాలని, అల్లాహ్ మీకు తెలిపిన ధర్మపరమైన విషయాలను మీరు తెలుసుకోవాలని, ఇంకా అజ్ఞానకాలంలో మీరు పాటిస్తూ వచ్చిన వాటిని విడనాడాలని అల్లాహ్ యొక్క ఈ ఆదేశాలు. కాబట్టి ఈ అల్లాహ్  ఆజ్ఞలు, హద్దులను అతిక్రమించకండి, ఇలా చేసిన వారికి కఠినశిక్ష ఉంటుంది.

إِنَّ ٱلَّذِينَ يُحَآدُّونَ ٱللَّهَ وَرَسُولَهُۥ كُبِتُوا۟ كَمَا كُبِتَ ٱلَّذِينَ مِن قَبْلِهِمْ ۚ وَقَدْ أَنزَلْنَآ
ءَايَٰتٍۭ بَيِّنَٰتٍ ۚ وَلِلْكَٰفِرِينَ عَذَابٌ مُّهِينٌ ﴿٥﴾ يَوْمَ يَبْعَثُهُمُ ٱللَّهُ جَمِيعًا فَيُنَبِّئُهُم بِمَا
عَمِلُوٓا۟ ۚ أَحْصَىٰهُ ٱللَّهُ وَنَسُوهُ ۚ وَٱللَّهُ عَلَىٰ كُلِّ شَىْءٍ شَهِيدٌ ﴿٦﴾ أَلَمْ تَرَ أَنَّ ٱللَّهَ يَعْلَمُ مَا
فِى ٱلسَّمَٰوَٰتِ وَمَا فِى ٱلْأَرْضِ ۖ مَا يَكُونُ مِن نَّجْوَىٰ ثَلَٰثَةٍ إِلَّا هُوَ رَابِعُهُمْ وَلَا
خَمْسَةٍ إِلَّا هُوَ سَادِسُهُمْ وَلَآ أَدْنَىٰ مِن ذَٰلِكَ وَلَآ أَكْثَرَ إِلَّا هُوَ مَعَهُمْ أَيْنَ مَا كَانُوا۟ ۖ
ثُمَّ يُنَبِّئُهُم بِمَا عَمِلُوا۟ يَوْمَ ٱلْقِيَٰمَةِ ۚ إِنَّ ٱللَّهَ بِكُلِّ شَىْءٍ عَلِيمٌ ﴿٧﴾

5 ఎవరైతే అల్లాహ్ మరియు ఆయన ప్రవక్తను వ్యతిరేకిస్తున్నారో, వారిద్దరి ఆదేశాలకు భిన్నంగా ప్రవర్తిస్తుతున్నారో, నిజానికి అలాంటివారే అవహేళన చేయబడతారు, అవమానం పాలవుతారు. పూర్వ జాతులు ఇలాంటి వ్యతిరేకత చూపి, దాని ప్రతి ఫలాన్ని అనుభవించాయి. నిశ్చయంగా స్పష్టమైన ఆయతులు, నిదర్శనాలు అవతరింపజేశాం. ఈ దివ్యసూచనలు, నిదర్శనాలు తిరస్కరించే వారికి నరకంలో ఎంతో అవమానకరమైన కఠినశిక్ష ఉంది.

6 ఓ ప్రవక్తా! ప్రళయదినం గురించి ప్రస్తావించు, అదే మృతులందరూ మరోసారి లేపబడే రోజు, ఒకే మైదానంలో పూర్వీకులను, తర్వాత తరాలనూ అల్లాహ్ జమ చేస్తాడు. వారు చేసిన మంచి,

చెడుల గురించి తెలియ జేస్తాడు. వాటన్నిటినీ సురక్షిత దివ్యఫలకం (లౌహె మహ్ఫూజ్)లో లిఖించి ఉంచాడు. అలాగే వారి కర్మపత్రాల్లో భద్రపరిచాడు, దానిని వారు మరచి పోయి ఉన్నారు. అల్లాహ్ ప్రతి దానికి సాక్షిగా ఉన్నాడు, ఆయనకు తెలియనది ఏదీ లేదు.

7 అల్లాహ్ కు భూమ్యాకాశాల్లోని ప్రతి దాని గురించి బాగా తెలుసన్న విషయం నీకు తెలియదా? ఆయన సృష్టిలో ఏ ముగ్గురు రహస్యంగా మాట్లాడుకున్నా తన జ్ఞానం మరియు గ్రాహ్యం ద్వారా వారిలో నాల్గవవాడుగా ఉంటాడు. ఐదుగురు రహస్యంగా మాట్లాడుకున్నా ఆరోవాడుగా అల్లాహ్ ఉంటాడు. పైన పేర్కొన్న సంఖ్య కన్నా ఎక్కువా లేదా తక్కువా ఎంతమంది ఎక్కడా ఉన్నా సరే ఆయన తన జ్ఞానంతో వారితో ఉంటాడు, వారి ఏ విషయమూ ఆయనకు తెలియకుండా ఉండదు. వారు ఏ మంచి చేసినా, చెడు చేసినా ప్రళయదినాన వారికి తెలియ జేస్తాడు, దానికి ప్రతిఫలమిస్తాడు. నిశ్చయంగా అల్లాహ్ సర్వమూ ఎరిగినవాడు.

أَلَمۡ تَرَ إِلَى ٱلَّذِينَ نُهُواْ عَنِ ٱلنَّجۡوَىٰ ثُمَّ يَعُودُونَ لِمَا نُهُواْ عَنۡهُ وَيَتَنَٰجَوۡنَ
بِٱلۡإِثۡمِ وَٱلۡعُدۡوَٰنِ وَمَعۡصِيَتِ ٱلرَّسُولِۖ وَإِذَا جَآءُوكَ حَيَّوۡكَ بِمَا لَمۡ يُحَيِّكَ بِهِ
ٱللَّهُ وَيَقُولُونَ فِيٓ أَنفُسِهِمۡ لَوۡلَا يُعَذِّبُنَا ٱللَّهُ بِمَا نَقُولُۚ حَسۡبُهُمۡ جَهَنَّمُ
يَصۡلَوۡنَهَاۖ فَبِئۡسَ ٱلۡمَصِيرُ ٨ يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوٓاْ إِذَا تَنَٰجَيۡتُمۡ فَلَا تَتَنَٰجَوۡاْ
بِٱلۡإِثۡمِ وَٱلۡعُدۡوَٰنِ وَمَعۡصِيَتِ ٱلرَّسُولِ وَتَنَٰجَوۡاْ بِٱلۡبِرِّ وَٱلتَّقۡوَىٰۖ وَٱتَّقُواْ ٱللَّهَ
ٱلَّذِيٓ إِلَيۡهِ تُحۡشَرُونَ ٩ إِنَّمَا ٱلنَّجۡوَىٰ مِنَ ٱلشَّيۡطَٰنِ لِيَحۡزُنَ ٱلَّذِينَ ءَامَنُواْ
وَلَيۡسَ بِضَآرِّهِمۡ شَيۡـًٔا إِلَّا بِإِذۡنِ ٱللَّهِۚ وَعَلَى ٱللَّهِ فَلۡيَتَوَكَّلِ ٱلۡمُؤۡمِنُونَ ١٠

8 విశ్వాసుల మనస్సుల్లో అనుమానం కలిగించే విధంగా రహస్యమంతనాలు జరపటం నుండి వారించ బడిన యూదులను ఓ ప్రవక్తా! మీరు చూడటం లేదా? వారు వారింపబడిన దానికే మళ్ళీ పాల్పడు తున్నారు. వారు పాపం, అత్యాచారం, ప్రవక్త పట్ల అవిధేయతల కుతంత్రాలకు సంబంధించి రహస్య మంతనాలు జరుపుతున్నారు. ఇంకా వారు ఏదైనా పనితో మీ వద్దకు వచ్చినప్పుడు, అల్లాహ్ మీ కొరకు తెలిపిన సలాం పదాలకు భిన్నమైన పదాలతో మీకు సలాం చేస్తున్నారు. అయితే వారు 'అస్సాము అలైక' అంటే నీవు చనిపోవుగాక అని అంటారు. ఇంకా మనస్సులో ఇలా అనుకుంటారుః ముహమ్మద్ ఒకవేళ సత్యప్రవక్త అయితే మేము పలికే ఈ పదాలకు బదులుగా అల్లాహ్ మమ్మల్ని ఎందుకు శిక్షించడం లేదు? వారికి నరకం చాలు, వారు అందులో ప్రవేశిస్తారు, నరకాగ్ని యాతనను పొంది తీరుతారు. అది చాలా చెడ్డ స్థలం.

9 అల్లాహ్ ను, ఆయన ప్రవక్తను సత్యంగా నమ్మిన ప్రజలారా! మరియు ఆయన ధర్మాన్ని పాటించిన ప్రజలారా! మీరు పరస్పరం ఏదైనా రహస్యంగా మాట్లాడ దలుచుకుంటే, ఏ మాటల ద్వారా అయితే పాపంలో పడే అవకాశం ఉందో, లేదా ఇతరులపై దౌర్జన్యంగా పరిగణించబడే అవకాశం ఉందో, లేదా ప్రవక్తకు వ్యతిరేకంగా ఉండే అవకాశం ఉందో అలాంటి మాటలు మాట్లాడకండి. ఎందులోనైతే మేలు, విధేయత మరియు పరోపకారం ఉంటుందో అలాంటి సమాలోచనలు మాత్రమే జరపండి. ఆయన ఆజ్ఞా పాలన చేస్తూ, వ్యతిరేకతకు దూరంగా ఉంటూ అల్లాహ్ కు భయపడండి. మీ సర్వాచరణలు మరియు మాటలు కేవలం ఆయన వైపునకే మరలుతాయి, ఆయన వాటిని లెక్కించి, తగిన ఫలితం ప్రసాదిస్తాడు.

10 పాపం, అత్యాచారాలకు సంబంధించిన రహస్య సమాలోచనలు షైతాన్ ప్రేరేపణల వల్లే జరుగు తాయి. విశ్వాసుల మనస్సులకు బాధ కలిగించాలని అతడే వారి కొరకు ఆ మాటల్ని ఆకర్షణీయంగా చూపించి, వాటికి పాల్పడేలా చేస్తున్నాడు, అయితే వాడు అల్లాహ్ అనుమతి, అభీష్టం లేనిదే విశ్వాసులకు ఏ హానీ కలిగించలేడు. విశ్వాసులు కేవలం అల్లాహ్ మీదే నమ్మకం కలిగి ఉండాలి.

يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوٓاْ إِذَا قِيلَ لَكُمۡ تَفَسَّحُواْ فِي ٱلۡمَجَٰلِسِ فَٱفۡسَحُواْ يَفۡسَحِ

ٱللَّهُ لَكُمْۖ وَإِذَا قِيلَ ٱنشُزُواْ فَٱنشُزُواْ يَرۡفَعِ ٱللَّهُ ٱلَّذِينَ ءَامَنُواْ مِنكُمۡ وَٱلَّذِينَ
أُوتُواْ ٱلۡعِلۡمَ دَرَجَٰتٖۚ وَٱللَّهُ بِمَا تَعۡمَلُونَ خَبِيرٞ ١١

11 అల్లాహ్, ఆయన ప్రవక్తా సత్యమని నమ్మిన విశ్వాసులారా! ఆయన ధర్మాన్ని పాటించేవారా! సభల్లో మీరు దగ్గరగా (ఇతరులకు కూర్చునే అవకాశం ఉండేలా) కూర్చోండని చెప్పబడినప్పుడు మీరు ఎడంగా కూర్చోండి, దానికి బదులుగా అల్లాహ్ మీ కొరకు ఇహపరాలను విశాలం చేస్తాడు. ఓ విశ్వాసులారా! మీరు మీ సభల నుండి లేచిపోండి అని మీ మేలుకై చెప్పబడినప్పుడు, మీరు లేవండి. అల్లాహ్ మీలో విశ్వాసులైన మరియు చిత్తశుద్ధి కలిగి ఉన్నవారి స్థానాల్ని ఉన్నతం చేస్తాడు, అలాగే మీలో విద్యావంతులైన వారి స్థానాలను పుణ్యాల రీత్యా మరియు తన సంతుష్ట రీత్యా పెంచుతాడు. అల్లాహ్ కు మీ కర్మల గురించి అతి సూక్ష్మంగా తెలుసు, ఆయన ముందు వాటిలో ఏది దాగి లేదు. ఆయనే వాటికి ఫలం ఇచ్చువాడు.

ఈ ఆయతులో ధర్మవేత్తల గౌరవం, వారి ఘనత మరియు వారికి గల ఉన్నత స్థానాలను సూచించడం జరిగింది.

يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوٓاْ إِذَا نَٰجَيۡتُمُ ٱلرَّسُولَ فَقَدِّمُواْ بَيۡنَ يَدَيۡ نَجۡوَىٰكُمۡ صَدَقَةٗۚ ذَٰلِكَ
خَيۡرٞ لَّكُمۡ وَأَطۡهَرُۚ فَإِن لَّمۡ تَجِدُواْ فَإِنَّ ٱللَّهَ غَفُورٞ رَّحِيمٌ ١٢ ءَأَشۡفَقۡتُمۡ أَن تُقَدِّمُواْ
بَيۡنَ يَدَيۡ نَجۡوَىٰكُمۡ صَدَقَٰتٖۚ فَإِذۡ لَمۡ تَفۡعَلُواْ وَتَابَ ٱللَّهُ عَلَيۡكُمۡ فَأَقِيمُواْ ٱلصَّلَوٰةَ
وَءَاتُواْ ٱلزَّكَوٰةَ وَأَطِيعُواْ ٱللَّهَ وَرَسُولَهُۥۚ وَٱللَّهُ خَبِيرُۢ بِمَا تَعۡمَلُونَ ١٣

12 అల్లాహ్ ను, ఆయన ప్రవక్తను సత్యంగా నమ్మిన వారలారా! మరియు ఆయన ధర్మాన్ని పాటించిన వారలారా! మీరు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో రహస్యంగా మాట్లాడదలిస్తే, ముందుగా అక్కరగలవారికి ఏదో కొంత దానం చేయండి, అందులో పుణ్యం మరియు పాపాల నుండి మనసుల విముక్తి మరియు పరిశుభ్రత ఉంది గనక అది మీకు మేలు చేస్తుంది. ఒకవేళ దానం చేసే స్థోమత మీకు లేకుంటే పర్వా లేదు, ఎందుకనగా నిశ్చయంగా అల్లాహ్ విశ్వాసులైన దాసులను ఎక్కువగా క్షమించేవాడు, కనికరించేవాడు.

13 ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో రహస్యంగా సమాలోచన జరిపే ముందు దానం చేయడం ద్వారా మీరు బీదవారై పోతారని భయపడ్డారా? మీకు ఆదేశించబడిన దానిని మీరు పాటించలేకపోతే, అల్లాహ్ మిమ్మల్ని మన్నిస్తాడు, మీరు (దానం చేసే ఆజ్ఞ) పూర్తి చేయలేయినా పర్వాలేదని తెలిపాడు, అయితే నమాజు స్థాపించండి, విధిదానం చెల్లించండి, అల్లాహ్ మరియు ఆయన ప్రవక్త ఆజ్ఞాపాలనలో సదా నిలకడగా ఉండండి. అల్లాహ్ మీ కర్మల గురించి సూక్ష్మంగా ఎరిగినవాడు, వాటి ఫలితం ఇచ్చువాడు.

۞أَلَمۡ تَرَ إِلَى ٱلَّذِينَ تَوَلَّوۡاْ قَوۡمًا غَضِبَ ٱللَّهُ عَلَيۡهِم مَّا هُم مِّنكُمۡ وَلَا مِنۡهُمۡ
وَيَحۡلِفُونَ عَلَى ٱلۡكَذِبِ وَهُمۡ يَعۡلَمُونَ ١٤ أَعَدَّ ٱللَّهُ لَهُمۡ عَذَابٗا شَدِيدًاۖ إِنَّهُمۡ
سَآءَ مَا كَانُواْ يَعۡمَلُونَ ١٥ ٱتَّخَذُوٓاْ أَيۡمَٰنَهُمۡ جُنَّةٗ فَصَدُّواْ عَن سَبِيلِ ٱللَّهِ فَلَهُمۡ
عَذَابٞ مُّهِينٞ ١٦ لَّن تُغۡنِيَ عَنۡهُمۡ أَمۡوَٰلُهُمۡ وَلَآ أَوۡلَٰدُهُم مِّنَ ٱللَّهِ شَيۡـًٔاۚ
أُوْلَٰٓئِكَ أَصۡحَٰبُ ٱلنَّارِۖ هُمۡ فِيهَا خَٰلِدُونَ ١٧ يَوۡمَ يَبۡعَثُهُمُ ٱللَّهُ جَمِيعٗا
فَيَحۡلِفُونَ لَهُۥ كَمَا يَحۡلِفُونَ لَكُمۡ وَيَحۡسَبُونَ أَنَّهُمۡ عَلَىٰ شَيۡءٍۚ أَلَآ إِنَّهُمۡ هُمُ
ٱلۡكَٰذِبُونَ ١٨ ٱسۡتَحۡوَذَ عَلَيۡهِمُ ٱلشَّيۡطَٰنُ فَأَنسَىٰهُمۡ ذِكۡرَ ٱللَّهِۚ أُوْلَٰٓئِكَ حِزۡبُ

ٱلشَّيْطَٰنِۚ أَلَآ إِنَّ حِزْبَ ٱلشَّيْطَٰنِ هُمُ ٱلْخَٰسِرُونَ ﴿١٩﴾

14 యూదులతో స్నేహం పెంచుకుని, వారితో స్నేహ మంతనాలు జరుపు తున్న మునాఫిఖులను (కపట విశ్వాసులను) మీరు చూడలేదా? నిజానికి మునాఫిఖులు ముస్లింలలోని వారూ కారు, యూదులలోని వారూ కారు. అయినా వారు తాము ముస్లింలని, మీరు ప్రవక్తని ప్రమాణాలు చేస్తున్నారు, వారు దేనిపై ప్రమాణం చేస్తున్నారో దానిపై వారు సత్యం మీద లేరన్నది వారికి సయితం తెలుసు.

15 అల్లాహ్ ఈ మునాఫిఖుల కొరకు చాలా కఠినమైన శిక్ష తయారు చేసి ఉంచాడు, మునాఫఖత్ (కపటవిశ్వాసం) మరియు అసత్య ప్రమాణాలు లాంటి చాలా చెడ్డ కార్యాలు చేస్తున్నారు.

16 తమ సత్యతిరస్కారానికి బదులుగా హత్య చేయ బడకుండా, ముస్లింలు వారితో యుద్ధం చేయకుండా మరియు వారి సొమ్మును (యుద్ధప్రాప్తిగా) తీసుకో కుండా ఉండడానికి మునాఫిఖులు తమ అసత్య ప్రమాణాలను ఢాలుగా చేసుకుంటున్నారు. ఈ కారణంగా వారు తమను తాము మరియు ఇతరులను అల్లాహ్ మార్గమైన ఇస్లాం నుండి ఆపు తున్నారు. అందుకు వారికి నరకంలో అవమానకర మైన యాతన ఉంది. వారు అల్లాహ్ మరియు ఆయన ప్రవక్తపై విశ్వాసం చూపక అహంకారానికి పాల్పడినందుకు మరియు ఆయన దారి నుండి ఆపినందుకు తగిన ప్రతిఫలం అది.

17 మునాఫిఖులకు వారి సంపద, సంతానాలు అల్లాహ్ శిక్ష నుండి ఏ మాత్రం అడ్డుకోలేవు. వారు నరకవాసులు. వారు నరకంలో ప్రవేశిస్తారు. అందులో కలకాలం ఉంటారు, అందులో నుండి బయట పడలేరు. అల్లాహ్ ధర్మం నుండి ప్రజల్ని తమ మాటల ద్వారా, చేష్టల ద్వారా ఆపే వారందరికీ ఈ శిక్ష ఉంటుంది.

18 అల్లాహ్ ప్రళయదినాన మునాఫిఖులను వారి సమాధుల నుండి లేపి సజీవం చేస్తాడు, అప్పుడు వారు విశ్వాసులమని ప్రమాణాలు చేస్తారు, ఓ విశ్వాసులారా! ఎలాగైతే ఇహలోకంలో మీతో ప్రమాణాలు చేసేవారో, అలా చేయడం వారికి అల్లాహ్ వద్ద ఏదైనా ప్రయోజనం చేకూరుస్తుందని భావిస్తారు, ఎలాగైతే ఇహలోకంలో ముస్లింల వద్ద ప్రయోజనం పొందేవారో అక్కడా అలాంటి ప్రయోజనం పొందగలమని భావిస్తారు. వినండి! వారు అబద్ధంలో ఎవరు చేరని హద్దులకు చేరి పోయారు.

19 షైతాన్ వారిని లొంగదీసుకున్నాడు, వారిపై ప్రాబల్యం సాధించాడు, చివరికి వారు అల్లాహ్ ఆజ్ఞాపాలనను, ఆయన విధేయతను వదులు కున్నారు, వీరే షైతాన్ సమూహానికి చెందినవారు మరియు అతడి అనుచరులు. వినండి! నిశ్చయంగా షైతాన్ సమూహానికి చెందిన వారే ఇహపరాల్లో నష్టపోతారు.

إِنَّ ٱلَّذِينَ يُحَآدُّونَ ٱللَّهَ وَرَسُولَهُۥٓ أُو۟لَٰٓئِكَ فِى ٱلْأَذَلِّينَ ﴿٢٠﴾ كَتَبَ ٱللَّهُ لَأَغْلِبَنَّ أَنَا۠
وَرُسُلِىٓۚ إِنَّ ٱللَّهَ قَوِىٌّ عَزِيزٌ ﴿٢١﴾ لَّا تَجِدُ قَوْمًا يُؤْمِنُونَ بِٱللَّهِ وَٱلْيَوْمِ ٱلْءَاخِرِ
يُوَآدُّونَ مَنْ حَآدَّ ٱللَّهَ وَرَسُولَهُۥ وَلَوْ كَانُوٓا۟ ءَابَآءَهُمْ أَوْ أَبْنَآءَهُمْ أَوْ إِخْوَٰنَهُمْ أَوْ
عَشِيرَتَهُمْۚ أُو۟لَٰٓئِكَ كَتَبَ فِى قُلُوبِهِمُ ٱلْإِيمَٰنَ وَأَيَّدَهُم بِرُوحٍ مِّنْهُۖ وَيُدْخِلُهُمْ
جَنَّٰتٍ تَجْرِى مِن تَحْتِهَا ٱلْأَنْهَٰرُ خَٰلِدِينَ فِيهَاۚ رَضِىَ ٱللَّهُ عَنْهُمْ وَرَضُوا۟ عَنْهُۚ
أُو۟لَٰٓئِكَ حِزْبُ ٱللَّهِۚ أَلَآ إِنَّ حِزْبَ ٱللَّهِ هُمُ ٱلْمُفْلِحُونَ ﴿٢٢﴾

20 ఎవరైతే అల్లాహ్ మరియు ఆయన ప్రవక్త ఆదేశాలకు వ్యతిరేకంగా ప్రవర్తిస్తారో, వాస్తవానికి వారు పరమనీచులు మరియు పరాజయులు.

21 సహాయం, ప్రాబల్యం అల్లాహ్ కొరకు, ఆయన గ్రంథానికి, ప్రవక్తలకు మరియు విశ్వాసులైన దాసులకు అని అల్లాహ్ లౌహె మహ్ఫూజ్ (సురక్షిత గ్రంథం)లో వ్రాసి

ఉంచాడు మరియు తీర్మానించాడు. నిశ్చయంగా అల్లాహ్ అత్యంత శక్తిశాలి, ఆయనను లొంగదీయగలదేదీ లేదు, ఆయన తన సృష్టంతటిపై తిరుగులేని ఆధిపత్యం, అధికారం గలవాడు.

(22) ఓ ప్రవక్త!అల్లాహ్ ను, పరలోకదినాన్ని సత్యమని విశ్వసించే, అల్లాహ్ పంపిన ధర్మం ప్రకారం ఆచరించే వారితో అల్లాహ్ మరియు ఆయన ప్రవక్తతో శతృత్వం వహించే, ఆజ్ఞోల్లంఘనలకు పాల్పడే వారు మనస్ఫూర్తిగా ప్రేమించడం మరియు గాఢమైన స్నేహం చూపడం చూడవు. వారు వారి తండ్రులైనా, సంతానమైనా, సోదరులైనా, బంధువులైనా వారు అల్లాహ్ కొరకు మాత్రమే మైత్రి, శతృత్వము పాటిస్తారు. అల్లాహ్ వారి హృదయాలలో విశ్వాసాన్ని స్థిరపరచాడు, తన ప్రత్యేక సహాయంతో వారిని బలపరచాడు, ఇహలోకంలో వారి శతృవులపై వారికి మద్దతునిచ్చాడు, పరలోకంలో వారిని స్వర్గంలో ప్రవేశింపజేస్తాడు, దాని చెట్ల క్రింద సెలయేళ్ళు ప్రవహిస్తాయి, కలకాలం వారు అందులో ఉంటారు. అల్లాహ్ వారిపై తన సంతుష్టతను కురిపించాడు, ఎప్పుడూ వారిపై కోపగించుకోడు, అల్లాహ్ వారికి ప్రసాదించిన మేలుకు, ఉన్నత స్థానాలకు బదులుగా వారు తమ ప్రభువుతో సంతృప్తి చెందారు. వీరే అల్లాహ్ పక్షం వారు, ఆయన స్నేహితులు, ఇహ పరాలలో సౌభాగ్యవంతులై సఫలీకృతులయ్యేవారు.

## 59- సూరతుల్ హష్ర్

سَبَّحَ لِلَّهِ مَا فِي ٱلسَّمَٰوَٰتِ وَمَا فِي ٱلۡأَرۡضِۖ وَهُوَ ٱلۡعَزِيزُ ٱلۡحَكِيمُ ١ هُوَ ٱلَّذِيٓ
أَخۡرَجَ ٱلَّذِينَ كَفَرُواْ مِنۡ أَهۡلِ ٱلۡكِتَٰبِ مِن دِيَٰرِهِمۡ لِأَوَّلِ ٱلۡحَشۡرِۚ مَا ظَنَنتُمۡ
أَن يَخۡرُجُواْۖ وَظَنُّوٓاْ أَنَّهُم مَّانِعَتُهُمۡ حُصُونُهُم مِّنَ ٱللَّهِ فَأَتَىٰهُمُ ٱللَّهُ مِنۡ حَيۡثُ
لَمۡ يَحۡتَسِبُواْۖ وَقَذَفَ فِي قُلُوبِهِمُ ٱلرُّعۡبَۚ يُخۡرِبُونَ بُيُوتَهُم بِأَيۡدِيهِمۡ وَأَيۡدِي
ٱلۡمُؤۡمِنِينَ فَٱعۡتَبِرُواْ يَٰٓأُوْلِي ٱلۡأَبۡصَٰرِ ٢ وَلَوۡلَآ أَن كَتَبَ ٱللَّهُ عَلَيۡهِمُ ٱلۡجَلَآءَ
لَعَذَّبَهُمۡ فِي ٱلدُّنۡيَاۖ وَلَهُمۡ فِي ٱلۡأٓخِرَةِ عَذَابُ ٱلنَّارِ ٣ ذَٰلِكَ بِأَنَّهُمۡ شَآقُّواْ ٱللَّهَ
وَرَسُولَهُۥۖ وَمَن يُشَآقِّ ٱللَّهَ فَإِنَّ ٱللَّهَ شَدِيدُ ٱلۡعِقَابِ ٤ مَا قَطَعۡتُم مِّن لِّينَةٍ أَوۡ
تَرَكۡتُمُوهَا قَآئِمَةً عَلَىٰٓ أُصُولِهَا فَبِإِذۡنِ ٱللَّهِ وَلِيُخۡزِيَ ٱلۡفَٰسِقِينَ ٥

(1) భూమ్యాకాశాల్లో ఉన్న ప్రతీదీ అల్లాహ్ పవిత్రతను కొనియాడుతున్నది. (ఏవి ఆయనకు తగనివో, వేటికి ఆయన అతీతుడో అలాంటి వాటి గురించి భూమ్యాకాశాల్లో గల ప్రతీదీ చాటుతున్నది). ఆయన సర్వశక్తిమంతుడు ఆయనను ఎవ్వడూ ఓడించలేడు. తన నిర్ణయాల్లో, నిర్వహణలో, ధర్మ బద్ధం చేయడంలో చాలా వివేకవంతుడు అలాగే ప్రతి దానిని తగిన సముచితమైన స్థానంలో ఉంచేవాడు.

(2) ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవక్తత్వాన్ని తిరస్కరించినవారిని వారి ఇళ్ళ నుండి అల్లాహ్ యే బైటికి తీశాడు, వారే బనీ నజీర్, గ్రంథం ఇవ్వబడిన యూదులలో ఒక తెగ. వారు మదీనా చుట్టుప్రక్కల్లో, ముస్లింల పరిసరాల్లో నివసించేవారు. వారు అరబ్ ద్వీపం నుండి సిరియా వైపునకు గెంటివేయబడటం తొలిసారిగా జరిగినది. బలమైన యుద్ధశక్తి, పటిష్టమైన కోటలు కలిగి ఉండటం వల్ల, వారు ఇంత అవమానకరంగా బయటికి గెంటివేయ బడతారని ఓ ముస్లిములారా మీరూ ఊహించలేదు. అటు యూదులు కూడా వారి కోటలు వారిని అల్లాహ్ శిక్ష నుండి కాపాడతాయని, వారిపై ఎవ్వరూ విజయం సాధించలేరని భావించేవారు. అయితే వారు ఊహించని చోటు నుండి అల్లాహ్ వారిపై విరుచుకు పడ్డాడు, వారి గుండెల్లో వణుకు, భయాన్ని పుట్టించాడు. వారు స్వయంగా తమ చేతులారా ముస్లింలకు చిక్కి తమ ఇళ్ళను కూల గొట్టుకున్నారు. జ్ఞానదృష్టి గలవారలారా! బుద్ధి మంతులారా! వారిపై ఏమి జరిగినదానితో మీరు గుణపాఠం నేర్చుకోండి.

3 అల్లాహ్ గనక వారి విషయంలో దేశ బహిష్కరణ నిర్ణయం చేసి ఉండకపోతే, ఇహలోకంలో వధింప బడడం, బానిసగా చేసుకోబడడం లాంటి శిక్ష ఇచ్చి ఉండేవాడు, ఎలాగూ వారికి పరలోకంలో నరక యాతన ఉంది.

4 ఈ యూదులకు ఇహలోకంలో ఇలా జరిగింది, పరలోకం వారి కోసం శిక్ష వేచి వుంది ఎందుకంటే వారు అల్లాహ్ మరియు ఆయన ప్రవక్తను తీవ్రంగా వ్యతిరేకించారు, వారిద్దరితో కయ్యానికి కాలు దువ్వారు, అవిధేయతకు పాల్పడ్డారు. ఎవడు అల్లాహ్ ను వ్యతిరేకించినా నిశ్చయంగా అల్లాహ్ అతడిని చాలా కఠినంగా శిక్షిస్తాడు.

5 ఓ విశ్వాసులారా! మీరు ఏ ఖర్జూరపు చెట్లను నరికి వేశారో లేదా ఏ చెట్లను వాటి జోలికి పోకుండా వ్రేళ్ళ మీద నిలబడేలా వదిలివేశారో, ఇదంతా అల్లాహ్ అనుమతి, ఆజ్ఞతోనే జరిగింది. ఇలా ఆయన విధేయత నుండి దూరమైనవారిని, ఆయన ఆదేశాలు, హెచ్చరికలను వ్యతిరేకించిన వారిని అవమానపరచటానికి, ఆయనే వారి ఖర్జూరపు చెట్లను నరికి దహనం చేసే అధికారం మీకిచ్చాడు.

وَمَآ أَفَآءَ ٱللَّهُ عَلَىٰ رَسُولِهِۦ مِنۡهُمۡ فَمَآ أَوۡجَفۡتُمۡ عَلَيۡهِ مِنۡ خَيۡلٖ وَلَا رِكَابٖ وَلَٰكِنَّ
ٱللَّهَ يُسَلِّطُ رُسُلَهُۥ عَلَىٰ مَن يَشَآءُۚ وَٱللَّهُ عَلَىٰ كُلِّ شَيۡءٖ قَدِيرٞ ٦ مَّآ أَفَآءَ ٱللَّهُ عَلَىٰ
رَسُولِهِۦ مِنۡ أَهۡلِ ٱلۡقُرَىٰ فَلِلَّهِ وَلِلرَّسُولِ وَلِذِي ٱلۡقُرۡبَىٰ وَٱلۡيَتَٰمَىٰ وَٱلۡمَسَٰكِينِ وَٱبۡنِ
ٱلسَّبِيلِ كَيۡ لَا يَكُونَ دُولَةَۢ بَيۡنَ ٱلۡأَغۡنِيَآءِ مِنكُمۡۚ وَمَآ ءَاتَىٰكُمُ ٱلرَّسُولُ فَخُذُوهُ
وَمَا نَهَىٰكُمۡ عَنۡهُ فَٱنتَهُواْۚ وَٱتَّقُواْ ٱللَّهَۖ إِنَّ ٱللَّهَ شَدِيدُ ٱلۡعِقَابِ ٧

6 యూదుల ఒక తెగవారైన బనీ నజీర్ సొమ్మును 'ఫయ్' రూపంలో అల్లాహ్ తన ప్రవక్తకు ఇచ్చిన దానిని పొందడానికి మీరు మీ గుర్రాలను, ఒంటెలను పరుగెత్తించలేదు. కాని అల్లాహ్ తన ప్రవక్తలకు తాను కోరిన విధంగా తన శత్రువులపై ఆధిపత్యం ఇస్తాడు, ఆ శత్రువులు ఏలాంటి పోరాటం లేకుండా ఆ ప్రవక్తలకు లొంగిపోతారు. 'ఫయ్' అంటే యుద్ధ మైదానంలో ఏలాంటి పోరాటం లేకుండా ధర్మపరంగా అవిశ్వాసుల నుండి ప్రాప్తి అయిన సొమ్ము. అల్లాహ్ ప్రతి దానిపై అత్యంత శక్తిశాలి, ఆయనను లొంగ దీయగలిగెది ఏదీ లేదు.

7 అల్లాహ్ తన ప్రవక్తకు, ప్రజలకు ఏ సొమ్మైతే గుర్రాలు ఒంటెలు పరుగెత్తించకుండానే ప్రసాదించాడో, అది అల్లాహ్ మరియు ఆయన ప్రవక్తకు చెందినది. అది సామాన్య ముస్లింల ప్రయోజనాలకు వెచ్చింప బడుతుంది అలాగే ప్రవక్త బంధువులకు, అనాథలకు అంటే తండ్రి చనిపోయిన అనాథలకు, నిరుపేదలకు, అత్యవసరాలు పూర్తి కానివారికి, బాటసారులకు తమ వెంట ఉన్న సామాగ్రి అయిపోయి, ఇక స్వంత ఇంటికి చేరుకోలేని స్థితిలో ఉన్న ప్రయాణికులకు వర్తిస్తుంది. కేవలం మీలోని ధనవంతుల్లోనే ధనం తిరుగుతూ, బీదవాళ్ళు నిరుపేదలుగా మారకూడదు అనే ఉద్దేశ్యంతో ఇలా నిర్ణయించడం జరిగింది. ప్రవక్త మీకు ఏదైనా సొమ్ము ఇచ్చినా, ఏదైనా ధార్మిక ఆజ్ఞ ఇచ్చినా తీసుకోండి, ఏది తీసుకో కూడదని, చేయరాదని వారించామో దానికి దూరంగా ఉండండి. అల్లాహ్ ఆదేశాలను పాటిస్తూ, వారింపుల నుండి దూరంగా ఉంటూ అల్లాహ్ కు భయపడండి. అల్లాహ్ తనకు అవిధేయత చూపే, ఆయన ఆజ్ఞలను వ్యతిరేకించేవారిని కఠినంగా శిక్షిస్తాడు.

హదీథు - అది ప్రవక్త మాట అయినా, కార్యం అయినా లేదా ఆయన ముందు జరిగిన దానికి ఆయన అంగీకారం లేదా వారింపు అయినా దానిని అనుసరించుట విధి అన్నదానికి ఈ ఆయతు మూలం లాంటిది.

لِلۡفُقَرَآءِ ٱلۡمُهَٰجِرِينَ ٱلَّذِينَ أُخۡرِجُواْ مِن دِيَٰرِهِمۡ وَأَمۡوَٰلِهِمۡ يَبۡتَغُونَ فَضۡلٗا مِّنَ ٱللَّهِ
وَرِضۡوَٰنٗا وَيَنصُرُونَ ٱللَّهَ وَرَسُولَهُۥٓۚ أُوْلَٰٓئِكَ هُمُ ٱلصَّٰدِقُونَ ٨

8 అలాగే అల్లాహ్ తన ప్రవక్తకు నొసంగిన 'ఫయ్' ధనం నుండి బీద ముహాజిర్ (మక్కా నుండి మదీనా వలస వచ్చిన ముస్లింలు) లకు ఇవ్వాలి. ఎందుకంటే మక్కా అవిశ్వాసులు

వారిపై ఒత్తిడి చేశారు. వారు మక్కాలోని తమ ఇళ్ళను, ధనాన్ని వదలి వెళ్ళేలా బలవంతం చేసారు, అల్లాహ్ తమకు ఇహలోకంలో తన ఉపాధిని, పరలోకంలో సంతృప్తిని ప్రసాదించాలని కోరుతూ విశ్వాసులు తమ ఇళ్ళను వదిలారు. అల్లాహ్ మార్గంలో అమితంగా శ్రమిస్తూ అల్లాహ్ ధర్మానికి మరియు ఆయన ప్రవక్తకు సహాయకులుగా నిలిచారు. వీరే సత్యవంతులు, తమ మాటలను ఆచరణతో సత్యపరచారు.

وَٱلَّذِينَ تَبَوَّءُو ٱلدَّارَ وَٱلْإِيمَـٰنَ مِن قَبْلِهِمْ يُحِبُّونَ مَنْ هَاجَرَ إِلَيْهِمْ وَلَا يَجِدُونَ فِى صُدُورِهِمْ حَاجَةً مِّمَّآ أُوتُوا۟ وَيُؤْثِرُونَ عَلَىٰٓ أَنفُسِهِمْ وَلَوْ كَانَ بِهِمْ خَصَاصَةٌ وَمَن يُوقَ شُحَّ نَفْسِهِۦ فَأُو۟لَـٰٓئِكَ هُمُ ٱلْمُفْلِحُونَ ﴿٩﴾ وَٱلَّذِينَ جَآءُو مِنۢ بَعْدِهِمْ يَقُولُونَ رَبَّنَا ٱغْفِرْ لَنَا وَلِإِخْوَٰنِنَا ٱلَّذِينَ سَبَقُونَا بِٱلْإِيمَـٰنِ وَلَا تَجْعَلْ فِى قُلُوبِنَا غِلًّا لِّلَّذِينَ ءَامَنُوا۟ رَبَّنَآ إِنَّكَ رَءُوفٌ رَّحِيمٌ ﴿١٠﴾

9 ఇంకా ఎవరైతే మదీనాలో నివసిస్తున్నారో, ముహాజిరులు మదీనాకు వలస చేసి రాక ముందే విశ్వసించారో (వారికి కూడా 'ఫయ్' ధనంలో హక్కు ఉంది). వారే అన్సార్లు, ముహాజిరులను ప్రేమిస్తారు. తమ ఆస్తిపాస్తులతో వారికి తోడ్పడతారు, వారి పట్ల సానుభూతి చూపుతారు. ముహాజిరులకు ఇచ్చే ఫయ్ సొమ్ము గాని, మరేదైనా గాని దానిపై వారు తమ అంతర్యాలలో అసూయ రానివ్వరు. స్వయంగా పేదలై, అక్కరగలవారైనప్పటికీ, ముహాజిరులకు మరియు అక్కరగలవారికే తమపై ప్రాధాన్యత నిస్తారు. లోభత్వం నుండి, అధిక ధనం ఇతరులకు ఇవ్వకుండా ఆపుకోవడం నుండి ఎవరు రక్షింప బడతారో, వారే విజేతలు, సఫలురు. వారే తమకు కావలసిన వాటితో సాఫల్యం పొందినవారు.

10 ఎవరైతే అన్సార్ మరియు తొలి ముహాజిరుల తర్వాత వచ్చారో, వారు ఇలా అంటారు: ఓ మా ప్రభువా! మా పాపాలను మరియు విశ్వాసంలో మా కంటే ముందంజ వేసిన మా ధార్మిక సోదరులను క్షమించు, ఏ విశ్వాసి గురించీ మా మనస్సులలో ఈర్ష్య, అసూయాలు కలిగించకు. ఓ మా ప్రభువా! నిశ్చయంగా నీవు నీ దాసుల పట్ల అమితంగా ప్రేమ చూపేవాడివి, అపారంగా కరుణించేవాడవి. ముస్లింలు తమ పూర్వీకులను ఉత్తమరీతిలో ప్రస్తావించాలని, వారి గురించి దుఆ చేయాలని, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సహాబాలను ప్రేమించాలని, వారినీ ఉత్తమరీతిలో ప్రస్తావించాలని, వారి పట్ల సంతుష్టతతో ఉండి అల్లాహ్ వారి పట్ల సంతుష్టత కలిగి వుండాలని అల్లాహ్ ను వేడుకోవాలని ఈ ఆయతు ద్వారా రుజువవుతుంది.

أَلَمْ تَرَ إِلَى ٱلَّذِينَ نَافَقُوا۟ يَقُولُونَ لِإِخْوَٰنِهِمُ ٱلَّذِينَ كَفَرُوا۟ مِنْ أَهْلِ ٱلْكِتَـٰبِ لَئِنْ أُخْرِجْتُمْ لَنَخْرُجَنَّ مَعَكُمْ وَلَا نُطِيعُ فِيكُمْ أَحَدًا أَبَدًا وَإِن قُوتِلْتُمْ لَنَنصُرَنَّكُمْ وَٱللَّهُ يَشْهَدُ إِنَّهُمْ لَكَـٰذِبُونَ ﴿١١﴾ لَئِنْ أُخْرِجُوا۟ لَا يَخْرُجُونَ مَعَهُمْ وَلَئِن قُوتِلُوا۟ لَا يَنصُرُونَهُمْ وَلَئِن نَّصَرُوهُمْ لَيُوَلُّنَّ ٱلْأَدْبَـٰرَ ثُمَّ لَا يُنصَرُونَ ﴿١٢﴾ لَأَنتُمْ أَشَدُّ رَهْبَةً فِى صُدُورِهِم مِّنَ ٱللَّهِ ذَٰلِكَ بِأَنَّهُمْ قَوْمٌ لَّا يَفْقَهُونَ ﴿١٣﴾ لَا يُقَـٰتِلُونَكُمْ جَمِيعًا إِلَّا فِى قُرًى مُّحَصَّنَةٍ أَوْ مِن وَرَآءِ جُدُرٍۭ بَأْسُهُم بَيْنَهُمْ شَدِيدٌ تَحْسَبُهُمْ جَمِيعًا وَقُلُوبُهُمْ شَتَّىٰ ذَٰلِكَ بِأَنَّهُمْ قَوْمٌ لَّا يَعْقِلُونَ ﴿١٤﴾ كَمَثَلِ ٱلَّذِينَ مِن قَبْلِهِمْ قَرِيبًا ذَاقُوا۟ وَبَالَ أَمْرِهِمْ وَلَهُمْ عَذَابٌ أَلِيمٌ ﴿١٥﴾ كَمَثَلِ ٱلشَّيْطَـٰنِ إِذْ قَالَ لِلْإِنسَـٰنِ ٱكْفُرْ فَلَمَّا كَفَرَ قَالَ إِنِّى بَرِىٓءٌ مِّنكَ إِنِّىٓ أَخَافُ ٱللَّهَ رَبَّ ٱلْعَـٰلَمِينَ

﴿١٦﴾ فَكَانَ عَـٰقِبَتَهُمَآ أَنَّهُمَا فِى ٱلنَّارِ خَـٰلِدَيْنِ فِيهَا ۚ وَذَٰلِكَ جَزَٰٓؤُا۟ ٱلظَّـٰلِمِينَ ﴿١٧﴾

11 నీవు కపట విశ్వాసులను చూడలేదా? వారు వారి అవిశ్వాస సోదరులైన యూదులలోని బనీ నజీర్ తో ఇలా అంటారు: ముహమ్మద్ మరియు ఆయన వెంట ఉన్నవారు మిమ్మల్ని మీ ఇళ్ల నుండి బహిష్కరిస్తే మేమూ మీ వెంటే వెళ్తాం; మిమ్మల్ని అవమానపరచాలని, మీ వెంట వెళ్ళకూడదని ఎవరైనా కోరినా మీ విషయంలో మేము ఎవరి మాటా వినం; వారు మీతో యుద్ధం చేస్తే మేము తప్పకుండా మీకు సహాయం చేస్తాము. నిశ్చయంగా మునాఫిఖులు (కపట విశ్వాసులు) బనూ నజీర్ యూదులతో చేసే వాగ్దానంలో అబద్ధాల కోరులని అల్లాహ్ సాక్ష్యమిస్తున్నాడు.

12 యూదులు మదీనా నుండి బహిష్కరింపబడినా మునాఫిఖులు వారితో వెళ్ళరు, వారితో యుద్ధం జరిగినా, చేసిన వాగ్దాన ప్రకారం వారికి తోడుగా ఉండి పోరాడరు. ఒకవేళ వారి వెంట ఉండి పోరాడ డానికి వచ్చినా, ఓడిపోయి వెనుదిరిగి పారిపోతారు. మళ్ళీ అల్లాహ్ వారికి సహాయం చేయడు, పైగా వారిని అవమానపరుస్తాడు. హేళన చేస్తాడు.

13 ఓ విశ్వసులారా! కపట విశ్వాసుల హృదయాల్లో మీ భయం అల్లాహ్ భయం కన్నా ఎక్కువ ఉంది. ఎందుకంటే వారు అల్లాహ్ ఔన్నత్యాన్ని గ్రహించరు, అల్లాహ్ ను విశ్వసించరు, ఆయన శిక్ష నుండి భయకంపితులు అవరు.

14 యూదులందరూ ఏకమైనా మీతో ముఖాముఖిగా పోరాడలేరు. అయితే ఎత్తైన గోడలు, ఖందకాలతో భద్రం చేయబడిన కోటలలో ఉండి లేదా గోడల చాటున ఉండే మాత్రమే పోరాడతారు. వారి మధ్య ఉన్న శత్రుత్వం చాలా తీవ్రమైనది. వారు ఒక మాటపై ఏకంగా ఉన్నట్లు కనబడతారు కాని వారి మనసులు పరస్పరం వేరు పడున్నాయి ఎందుకంటే వారు అల్లాహ్ ఆజ్ఞలను గ్రహించరు, ఆయన ఆయతులను యోచించరు.

15 అల్లాహ్ శిక్షకు గురైన ఈ యూదుల దృష్టాంతం, బద్ర్ రోజున ఖురైష్ అవిశ్వాసుల & యూదులలోని బనూ ఖైనుఖా లాంటిది. వారు తమ అవిశ్వాసం మరియు ప్రవక్త పట్ల శత్రుత్వం ఫలితాన్ని ఇహలోకంలో చవిచూశారు. ఇంకా వారికి పరలోకంలో బాధకరమైన శిక్ష ఉంది.

16 ఈ వంచకులు యూదులను ప్రవక్తకు వ్యతిరేకంగా పోరాడడానికి పురిగొలిపే, దానిపై వారికి సహాయం చేసే ఉపమానం షైతాన్ లాంటిది. అతను మనిషికి అవిశ్వాసాన్ని ఆకర్షణీయమైనదిగా చేసి చూపుతాడు దాని వైపుకు ఆహ్వానిస్తాడు. ఎప్పుడైతే మనిషి ఆ అవిశ్వాసానికి పాల్పడతాడో, వెంటనే నాతో నీకు ఏ సంబంధం లేదు, నేను సర్వ లోకాలకు ప్రభువైన అల్లాహ్ కు భయపడు తున్నాను అంటాడు.

17 పర్యవసానంగా షైతాన్ మరియు అతనికి విధేయత చూపిన మనిషి, ఇద్దరూ నరకంలో శాశ్వతంగా పడవేయ బడతారు. హద్దులు మీరే, అత్యచారానికి పాల్పడే వారి ప్రతిఫలం ఇదే.

يَـٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوا۟ ٱتَّقُوا۟ ٱللَّهَ وَلْتَنظُرْ نَفْسٌ مَّا قَدَّمَتْ لِغَدٍ ۖ وَٱتَّقُوا۟ ٱللَّهَ ۚ إِنَّ
ٱللَّهَ خَبِيرٌۢ بِمَا تَعْمَلُونَ ﴿١٨﴾ وَلَا تَكُونُوا۟ كَٱلَّذِينَ نَسُوا۟ ٱللَّهَ فَأَنسَىٰهُمْ أَنفُسَهُمْ ۚ
أُو۟لَـٰٓئِكَ هُمُ ٱلْفَـٰسِقُونَ ﴿١٩﴾ لَا يَسْتَوِىٓ أَصْحَـٰبُ ٱلنَّارِ وَأَصْحَـٰبُ ٱلْجَنَّةِ ۚ
أَصْحَـٰبُ ٱلْجَنَّةِ هُمُ ٱلْفَآئِزُونَ ﴿٢٠﴾

18 అల్లాహ్ ను మరియు పరలోక దినాన్ని సత్యమని విశ్వసించే & అల్లాహ్ ధర్మం ప్రకారం ఆచరించే వారలారా! అల్లాహ్ కు భయపడండి, ఆయన ఆదేశించిన వాటిని అమలు చేస్తూ, నివారించిన వాటికి దూరంగా ఉంటూ ఆయన శిక్ష నుండి జాగ్రత్త పడండి. ప్రళయదినం కోసం ఏ కార్యాలు ముందుకు పంపుకున్నాడో ప్రతి వ్యక్తి యోచించాలి. మీరు ఏమి చేస్తున్నారో, ఏమీ వదులుతున్నారో ప్రతీ దానికి భయపడండి. నిశ్చయంగా అల్లాహ్ మీ చేష్టలన్నిటినీ సూక్ష్మంగా ఎరిగిన వాడు. మీ కార్యాల గురించి ఏదీ అతని దగ్గర గుప్తంగా లేదు. ఆయన దానికి ప్రతిఫలం ఇస్తాడు.

19 ఓ విశ్వాసులారా! అల్లాహ్ విధిగావించిన హక్కును నెరవేర్చకుండా వదిలేసిన (మరచి పోయినా) వారి వలే కాకండి, అందుకై అల్లాహ్ కూడా వారిని ప్రళయదిన శిక్ష నుండి కాపాడే సత్కార్యాలు చేసుకోవడం వారికి మరిపింపజేశాడు. ఇలాంటి వారినే 'ఫిస్క్' అనే గుణంతో వర్ణించబడింది అంటే అల్లాహ్ విధేయత మరియు ప్రవక్త విధేయతకు దూరమయినవారు.
20 శిక్ష పడే నరకవాసులు మరియు భోగభాగ్యాల్లో ఉండే స్వర్గవాసులు సమానులు కాజాలరు. స్వర్గవాసులే ప్రతి కోరికను పొంది, ప్రతి అయిష్టమైన వాటి నుండి రక్షణ పొంది సాఫల్యం పొందినవారు.

لَوۡ أَنزَلۡنَا هَٰذَا ٱلۡقُرۡءَانَ عَلَىٰ جَبَلٖ لَّرَأَيۡتَهُۥ خَٰشِعٗا مُّتَصَدِّعٗا مِّنۡ خَشۡيَةِ ٱللَّهِۚ
وَتِلۡكَ ٱلۡأَمۡثَٰلُ نَضۡرِبُهَا لِلنَّاسِ لَعَلَّهُمۡ يَتَفَكَّرُونَ ٢١ هُوَ ٱللَّهُ ٱلَّذِي لَآ إِلَٰهَ إِلَّا
هُوَۖ عَٰلِمُ ٱلۡغَيۡبِ وَٱلشَّهَٰدَةِۖ هُوَ ٱلرَّحۡمَٰنُ ٱلرَّحِيمُ ٢٢ هُوَ ٱللَّهُ ٱلَّذِي لَآ إِلَٰهَ إِلَّا هُوَ
ٱلۡمَلِكُ ٱلۡقُدُّوسُ ٱلسَّلَٰمُ ٱلۡمُؤۡمِنُ ٱلۡمُهَيۡمِنُ ٱلۡعَزِيزُ ٱلۡجَبَّارُ ٱلۡمُتَكَبِّرُۚ سُبۡحَٰنَ ٱللَّهِ
عَمَّا يُشۡرِكُونَ ٢٣ هُوَ ٱللَّهُ ٱلۡخَٰلِقُ ٱلۡبَارِئُ ٱلۡمُصَوِّرُۖ لَهُ ٱلۡأَسۡمَآءُ ٱلۡحُسۡنَىٰۚ يُسَبِّحُ
لَهُۥ مَا فِي ٱلسَّمَٰوَٰتِ وَٱلۡأَرۡضِۖ وَهُوَ ٱلۡعَزِيزُ ٱلۡحَكِيمُ ٢٤

21 మేము ఈ ఖుర్ఆన్ ను పర్వతాల్లోని ఏదైనా పర్వతం మీద అవతరింప జేస్తే, అందులో ఉన్న వాగ్దానాలు, హెచ్చరింపులను అది గ్రైకొంటే, అది అంత పటిష్టంగా, పెద్దగా, గట్టిగా ఉన్నా అల్లాహ్ భయంతో హీనస్థితితో వణికి, తునాతునకలై పోవటాన్ని నీవు చూస్తావు. మేమీ ఉపమానాలు ప్రజలకు స్పష్టంగా తెలుపుచున్నాము, వారు అల్లాహ్ శక్తి, ఔన్నత్యాలను యోచించాలని. ఈ ఆయతులో ఖుర్ఆన్ ను గ్రహించాలని, దాని అర్థభావాలను అర్థం చేసుకోవాలని, దాని ప్రకారం ఆచరించాలని ప్రోత్సహించబడినది.
22 పవిత్రుడైన, ఉన్నతుడైనవాడు ఆ అల్లాహ్, ఆయనే సత్యఆరాధ్యుడు, ఆయన తప్ప సత్య ఆరాధ్యుడు మరెవ్వడూ లేడు. అంతర్గత బహిర్గతాలను ఎరిగినవాడు. సమక్షంలో ఉన్నది, పరోక్షంగా ఉన్నదీ అంతా తెలిసినవాడు ఆయనే. ఆయనే 'రహ్మాన్', ఆయన 'రహ్మత్' (కారుణ్యం) ప్రతీ దానిపై ఆవరించి ఉంది. ఆయన విశ్వాసులను ప్రత్యేకంగా కరుణించువాడు.
23 ఆయనే అల్లాహ్, ఆయన తప్ప సత్య ఆరాధ్యుడు ఎవ్వడూ లేడు. సమస్త వస్తువులకు, విషయాలకూ రారాజు, అధికారి. ఎవరి అడ్డు, ఆటంకము లేకుండా అందులో మార్పు చేయువాడు. ప్రతి లోపానికి అతీతుడు, తన ప్రవక్తలను, సందేశహరులను స్పష్టమైన నిదర్శనాల ద్వారా సత్యపరచువాడు. తన సృష్టంతటిలో వారి కార్యాల పర్యవేక్షకుడు. లొంగదీయబడని సర్వశక్తిశాలి. సర్వసృష్టిని అణచి ఉంచే బలపరాక్రముడు. సర్వసృష్టి ఆయన ముందు శిరస్సు వంచి ఉన్నది. అన్నిరకాల గొప్పతనాలు, ఔన్నత్యాలకు ఏకైక అధికారుడు. ఆయన ఆరాధనలో సాటికల్పిస్తున్న వాటన్నిటికీ అల్లాహ్ చాలా అతీతంగా, పవిత్రునిగా ఉన్నాడు.
24 ఉన్నతుడు, పవిత్రుడై అల్లాహ్, ఆయనే సృష్టి అంచనా వేసే సృష్టికర్త (ఖాలిఖ్), వారిని ఉనికిలోకి తెచ్చేవాడు, తన వివేకంతో, వివేచనా పరంగా వారిని సృజించేవాడు. తనిష్టానుసారం సృష్టి రూపకల్పన చేసేవాడు. ఆ పరమ పవిత్రునికి అత్యుత్తమ పేర్లు, అత్యున్నత గుణాలున్నాయి. భూమ్యాకాశాల్లో ఉన్న సమస్తమూ ఆయన పవిత్రతను కొనియాడు తున్నది. తన శత్రువులతో ప్రతీకారం తీర్చుకోవడం లో తిరుగులేని శక్తిమంతుడు. తన సృష్టి కార్యాల నిర్వహణలో చాలా వివేకవంతుడు.

## 60- సూరతుల్ ముమ్తహినహ్

يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُواْ لَا تَتَّخِذُواْ عَدُوِّي وَعَدُوَّكُمۡ أَوۡلِيَآءَ تُلۡقُونَ إِلَيۡهِم بِٱلۡمَوَدَّةِ
وَقَدۡ كَفَرُواْ بِمَا جَآءَكُم مِّنَ ٱلۡحَقِّ يُخۡرِجُونَ ٱلرَّسُولَ وَإِيَّاكُمۡ أَن تُؤۡمِنُواْ

بِٱللَّهِ رَبِّكُمْ إِن كُنتُمْ خَرَجْتُمْ جِهَـٰدًا فِى سَبِيلِى وَٱبْتِغَآءَ مَرْضَاتِى ۚ تُسِرُّونَ إِلَيْهِم
بِٱلْمَوَدَّةِ وَأَنَا۠ أَعْلَمُ بِمَآ أَخْفَيْتُمْ وَمَآ أَعْلَنتُمْ ۚ وَمَن يَفْعَلْهُ مِنكُمْ فَقَدْ ضَلَّ سَوَآءَ
ٱلسَّبِيلِ ﴿١﴾ إِن يَثْقَفُوكُمْ يَكُونُوا۟ لَكُمْ أَعْدَآءً وَيَبْسُطُوٓا۟ إِلَيْكُمْ أَيْدِيَهُمْ
وَأَلْسِنَتَهُم بِٱلسُّوٓءِ وَوَدُّوا۟ لَوْ تَكْفُرُونَ ﴿٢﴾ لَن تَنفَعَكُمْ أَرْحَامُكُمْ وَلَآ
أَوْلَـٰدُكُمْ ۚ يَوْمَ ٱلْقِيَـٰمَةِ يَفْصِلُ بَيْنَكُمْ ۚ وَٱللَّهُ بِمَا تَعْمَلُونَ بَصِيرٌ ﴿٣﴾

(1) అల్లాహ్ ను మరియు పరలోకదినాన్ని సత్యమని విశ్వసించే మరియు అల్లాహ్ ధర్మం ప్రకారం ఆచరించే వారలారా! మీరు నా శత్రువులను మరియు మీ శత్రువులను ప్రాణస్నేహితులుగా చేసు కోకండి, వారితో ప్రేమపూర్వక సంబంధాలను పెంచు కుంటూ ప్రవక్త మరియు ముస్లింల రహస్యాలను వారికి తెలుపు తున్నారా!! అల్లాహ్, ఆయన ప్రవక్త మరియు ప్రవక్తపై అవతరింప జేయబడిన ఖుర్ఆన్ పై విశ్వాసం లాంటి మీ వద్దకు వచ్చిన సత్యం, ధర్మాన్ని వారు తిరస్కరిస్తున్నారు, విశ్వసించడం లేదు, అంతే కాదు; ప్రవక్తను మరియు విశ్వాసులను మక్కా నుండి బహిష్కరిస్తున్నారు. ఎందుకంటే మీరు అల్లాహ్ ను ప్రభువుగా మరియు (ఆరాధనలో) ఆయన ఏకత్వాన్ని నమ్ముతున్నారు. ఓ విశ్వాసులారా! మీరు గనక నా మార్గంలో హిజ్రత్ చేసి, జిహాద్ చేస్తూ ఉంటే, నా సంతృప్తిని కోరుతూ ఉంటే, మీ శత్రువులను మరియు నా శత్రువులను మీకు స్నేహితులుగా చేసుకోకండి, మీరు చాటుగా, రహస్యంగా ప్రేమసంబంధాలు పెంచుకోకండి, మీరు దాచి ఉంచేది, బహిర్గతం చేసేది అంతా నాకు తెలుసు, మీలో ఎవరైనా అలా చేస్తే రుజుమార్గాన్ని, సత్య దారిని తప్పినట్లే మరియు సన్మార్గం నుండి దోర్లిపోయినట్లే.

(2) మీరు ఎవరితో ప్రేమపూర్వక రహస్య మంతనాలు జరుపుతున్నారో మీపై గనక ప్రాబల్యం సాధిస్తే మీకు (శత్రువులై) పోరాటానికి దిగుతారు. మిమ్మల్ని హత్య చేయుటకు, బానిసలుగా చేసుకొనుటకు తమ చేతులను, తిట్లు, దూషణాలతో తమ నాలుకను మీ వైపుకు చాపుతారు. (హత్య చేసేందుకు, బానిసలుగా చేసుకొనుటకు చేయి చేసుకుంటారు, తిట్లు, దూషణాలతో నాలుకను పారేసుకుంటారు). ఎట్టి పరిస్థితిలోనైనా మీరు కూడా వారి వలే అవిశ్వాసులై పోవాలన్నది వారి వాంఛ.

(3) మీరు మీ బంధుత్వాల కోసం, సంతానం కోసం అవిశ్వాసులతో చెలిమి చేసుకుంటే మీ సంతాన, బంధుత్వాలు మీకు ఏమీ పనికిరారు, అల్లాహ్ ప్రళయదినాన మీ మధ్య వేర్పాటు చేస్తాడు, మిమ్మల్ని విడదీస్తాడు, అప్పుడు తన విధేయులను స్వర్గంలో, అవిధేయులను నరకంలో వేస్తాడు. అల్లాహ్ మీరు చేసేదంతా చూస్తున్నాడు. మీ మాటలూ, చేష్టలూ ఏవీ అతని వద్ద గుప్తంగా లేవు.

قَدْ كَانَتْ لَكُمْ أُسْوَةٌ حَسَنَةٌ فِىٓ إِبْرَٰهِيمَ وَٱلَّذِينَ مَعَهُۥٓ إِذْ قَالُوا۟ لِقَوْمِهِمْ إِنَّا
بُرَءَٰٓؤُا۟ مِنكُمْ وَمِمَّا تَعْبُدُونَ مِن دُونِ ٱللَّهِ كَفَرْنَا بِكُمْ وَبَدَا بَيْنَنَا
وَبَيْنَكُمُ ٱلْعَدَٰوَةُ وَٱلْبَغْضَآءُ أَبَدًا حَتَّىٰ تُؤْمِنُوا۟ بِٱللَّهِ وَحْدَهُۥٓ إِلَّا قَوْلَ إِبْرَٰهِيمَ
لِأَبِيهِ لَأَسْتَغْفِرَنَّ لَكَ وَمَآ أَمْلِكُ لَكَ مِنَ ٱللَّهِ مِن شَىْءٍ ۖ رَّبَّنَا عَلَيْكَ تَوَكَّلْنَا
وَإِلَيْكَ أَنَبْنَا وَإِلَيْكَ ٱلْمَصِيرُ ﴿٤﴾ رَبَّنَا لَا تَجْعَلْنَا فِتْنَةً لِّلَّذِينَ كَفَرُوا۟ وَٱغْفِرْ لَنَا
رَبَّنَآ ۖ إِنَّكَ أَنتَ ٱلْعَزِيزُ ٱلْحَكِيمُ ﴿٥﴾ لَقَدْ كَانَ لَكُمْ فِيهِمْ أُسْوَةٌ حَسَنَةٌ لِّمَن كَانَ
يَرْجُوا۟ ٱللَّهَ وَٱلْيَوْمَ ٱلْـَٔاخِرَ ۚ وَمَن يَتَوَلَّ فَإِنَّ ٱللَّهَ هُوَ ٱلْغَنِىُّ ٱلْحَمِيدُ ﴿٦﴾

(4) ఓ విశ్వాసులారా! ఇబ్రాహీం అలైహిస్సలాం మరియు ఆయనతో ఉండిన విశ్వాసులలో

మీకు ఉత్తమ ఆదర్శం ఉంది; వారు అల్లాహ్ ను విశ్వసించని తమ జాతివారితో ఇలా చెప్పినప్పుడు: మాకు మీతో మరియు అల్లాహ్ ను వదలి మీరు పూజిస్తున్న మిధ్యా దైవాలతో  భాగస్వాములుగా నిలబెట్టుకున్న వారితో ఏ సంబంధమూ లేదు. మిమ్మల్ని తిరస్కరిస్తున్నాం, మీరు ఏ అవిశ్వాసంపై ఉన్నారో దానిని త్యజిస్తున్నాం. మీరు అవిశ్వాసం పైనే ఉండి, ఏకైక అల్లాహ్ ను విశ్వసించనంత వరకు మీ మధ్య మరియు మా మధ్య శత్రుత్వం, ద్వేషం ఏర్పడినట్లే. అయితే ఇబ్రాహీం తన తండ్రి కొరకు అల్లాహ్ తో క్షమాభిక్ష కోరిన విషయం మీకు ఆదర్శంగా ఉండదు. ఎందుకనగా తన తండ్రి అల్లాహ్ కు శత్రువుడు అన్న విషయం ఇబ్రాహీంకు స్పష్టం కాక ముందు జరిగిన విషయం అది. ఎప్పుడైతే తన తండ్రి అల్లాహ్ కు శత్రువు అని స్పష్టమైందో ఆయన అతనితో కూడా తెగతెంపులు చేసుకున్నారు. (సూర తౌబా 9:114 చూడండి). ప్రభువా! మేము నీపై మాత్రమే నమ్మకం ఉంచాం, తౌబా చేస్తూ నీ వైపుకే మరలు తున్నాము, ప్రళయదినాన నీ వైపుకే వస్తాము.
5 ప్రభువా! మమ్మల్ని అవిశ్వాసుల కొరకు పరీక్షా  సాధనంగా చేయకు; నీవు స్వయంగా మమ్మల్ని శిక్షించి గాని లేదా అవిశ్వాసులకు మాపై ఆధిక్యత నొసంగి గాని. తద్వారా వారు మా ధర్మంలో మమ్మల్ని పరీక్షకు గురి చేస్తారు లేదా మాపై గెలుపొంది వారు పరీక్షకు గురవుతారు; ఎలా అంటే 'ముస్లింలు గనక ధర్మంపై ఉంటే ఈ శిక్షకు గురయ్యే వారు కారు' అంటూ మరింతగా అవిశ్వాసంలో కూరుకు పోతారు. ప్రభువా! నీ మన్నింపు ఛాయలో తీసుకొని మా తప్పిదాలను కప్పిపుచ్చు. నిశ్చయంగా నీవు లొంగదీయబడని సర్వశక్తిశాలివి మరియు తన వాక్కు పరంగా గాని, ఆచరణ పరంగా గాని మహా వివేకవంతునివి.
6 ఓ విశ్వాసులారా! మీలో ఎవరైతే ఇహపరాల్లో అల్లాహ్ నుండి మేలు ఆశిస్తున్నారో వారి కొరకు నిశ్చయంగా ఇబ్రాహీం అలైహిస్సలాం మరియు ఆయనతో ఉండిన వారిలో ప్రశంసనీయమైన ఆదర్శం ఉంది. మరెవరైతే ప్రవక్తల ఆదర్శాన్ని పాటించాలని అల్లాహ్ తెలిపిన ఆదేశానికి విముఖుడై, అల్లాహ్ శత్రువులతో చేయి కలుపు తాడో, స్నేహం చేస్తాడో, అలాంటి దాసుల అవసరం అల్లాహ్ కు లేదు. అలాంటి వారిని అల్లాహ్ లక్ష్య పెట్టడు. ఆయన తన ఉనికిలో, గుణవిశేషణాల్లో స్తోత్రాలకు అర్హుడు, ఎల్లవేళల్లో స్తుతింపదగినవాడు.

عَسَى ٱللَّهُ أَن يَجۡعَلَ بَيۡنَكُمۡ وَبَيۡنَ ٱلَّذِينَ عَادَيۡتُم مِّنۡهُم مَّوَدَّةٗۚ وَٱللَّهُ قَدِيرٞۚ وَٱللَّهُ
غَفُورٞ رَّحِيمٞ ٧ لَّا يَنۡهَىٰكُمُ ٱللَّهُ عَنِ ٱلَّذِينَ لَمۡ يُقَٰتِلُوكُمۡ فِي ٱلدِّينِ وَلَمۡ
يُخۡرِجُوكُم مِّن دِيَٰرِكُمۡ أَن تَبَرُّوهُمۡ وَتُقۡسِطُوٓاْ إِلَيۡهِمۡۚ إِنَّ ٱللَّهَ يُحِبُّ ٱلۡمُقۡسِطِينَ ٨
إِنَّمَا يَنۡهَىٰكُمُ ٱللَّهُ عَنِ ٱلَّذِينَ قَٰتَلُوكُمۡ فِي ٱلدِّينِ وَأَخۡرَجُوكُم مِّن دِيَٰرِكُمۡ
وَظَٰهَرُواْ عَلَىٰٓ إِخۡرَاجِكُمۡ أَن تَوَلَّوۡهُمۡۚ وَمَن يَتَوَلَّهُمۡ فَأُوْلَٰٓئِكَ هُمُ ٱلظَّٰلِمُونَ ٩

7 విశ్వాసులారా! అల్లాహ్ ముష్రికులలోని మీకు శత్రవులైన బంధువుల హృదయాలను ఇస్లాం కొరకు తెరచి వారి మధ్య మీ మధ్య వైషమ్యం తర్వాత ప్రేమ, విరోధం తర్వాత అనుబంధం కలుగజేస్తాడు. అల్లాహ్ ప్రతి దానిపై సంపూర్ణ శక్తి కలవాడు. తన దాసులను క్షమించేవాడు, వారిని అపారంగా కరుణించేవాడు.
8 విశ్వాసులారా! అవిశ్వాసుల్లో ఎవరైతే ధర్మం విషయంలో మీతో యుద్ధం చేయరో, మీ ఇండ్ల నుండి మిమ్మల్ని వెళ్ళగొట్టలేదో, వారి పట్ల ఉత్తమరీతిలో మెదలడం, న్యాయంగా వారికి ఏదైనా మేలు చేయడం, ఉపకారం చేయడం నుండి అల్లాహ్ నివారించడం లేదు. తమ మాటల ద్వారా, కర్మల ద్వారా న్యాయం చేసేవారిని అల్లాహ్ అమితంగా ప్రేమిస్తాడు.
9 ఎవరైతే మీ ధర్మ విషయంలో మీతో పోరాటానికి దిగి, మీ ఇండ్ల నుండి మిమ్మల్ని వెళ్ళగొట్టి, ఇంకా మిమ్మల్ని వెళ్ళగొట్టడంలో అవిశ్వాసులకు సహాయ పడ్డారో, అలాంటి వారితో ప్రేమగా ఉండటానికి, (ముస్లింలకు వ్యతిరేకంగా) వారికి సహాయం చేయ డానికి వారితో స్నేహ సంబంధాల్ని ఏర్పరచు కోవడం నుండి అల్లాహ్ మిమ్మల్ని వారిస్తున్నాడు. విశ్వాసులకు వ్యతిరేకంగా సహాయానికై వారితో స్నేహం చేసేవారే తమ ఆత్మలపై అన్యాయం, దౌర్జన్యం చేసుకున్నవారు, అల్లాహ్ హద్దులను మీతిమీరినవారు

يَـٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوٓاْ إِذَا جَآءَكُمُ ٱلْمُؤْمِنَـٰتُ مُهَـٰجِرَٰتٍ فَٱمْتَحِنُوهُنَّ ۖ ٱللَّهُ
أَعْلَمُ بِإِيمَـٰنِهِنَّ ۖ فَإِنْ عَلِمْتُمُوهُنَّ مُؤْمِنَـٰتٍ فَلَا تَرْجِعُوهُنَّ إِلَى ٱلْكُفَّارِ ۖ لَا هُنَّ
حِلٌّ لَّهُمْ وَلَا هُمْ يَحِلُّونَ لَهُنَّ ۖ وَءَاتُوهُم مَّآ أَنفَقُواْ ۚ وَلَا جُنَاحَ عَلَيْكُمْ أَن
تَنكِحُوهُنَّ إِذَآ ءَاتَيْتُمُوهُنَّ أُجُورَهُنَّ ۚ وَلَا تُمْسِكُواْ بِعِصَمِ ٱلْكَوَافِرِ وَسْـَٔلُواْ مَآ
أَنفَقْتُمْ وَلْيَسْـَٔلُواْ مَآ أَنفَقُواْ ۚ ذَٰلِكُمْ حُكْمُ ٱللَّهِ ۖ يَحْكُمُ بَيْنَكُمْ ۚ وَٱللَّهُ عَلِيمٌ
حَكِيمٌ ﴿١٠﴾ وَإِن فَاتَكُمْ شَىْءٌ مِّنْ أَزْوَٰجِكُمْ إِلَى ٱلْكُفَّارِ فَعَاقَبْتُمْ فَـَٔاتُواْ
ٱلَّذِينَ ذَهَبَتْ أَزْوَٰجُهُم مِّثْلَ مَآ أَنفَقُواْ ۚ وَٱتَّقُواْ ٱللَّهَ ٱلَّذِىٓ أَنتُم بِهِۦ مُؤْمِنُونَ ﴿١١﴾

10 అల్లాహ్ ను మరియు పరలోక దినాన్ని సత్యమని విశ్వసించే మరియు అల్లాహ్ ధర్మం ప్రకారం ఆచరించే వారలారా! విశ్వసించిన స్త్రీలు దారుల్ కుఫ్ర్ (అవిశ్వాసుల ఆధీనంలో ఉన్న ప్రాంతం) నుండి దారుల్ ఇస్లాం (విశ్వాసుల ఆధీనంలో ఉన్న ప్రాంతం)కి వలస వచ్చినప్పుడు వారిని పరీక్షించండి, విశ్వాసంలో వారు సత్యవంతులని మీరు తెలుసు కోవడానికి. వారి విశ్వాస వాస్తవ్యాన్ని అల్లాహ్ బాగా ఎరుగును. కొన్ని సూచనల, నిదర్శనాల ద్వారా వారు విశ్వాసులని మీకు తెలిస్తే, వారిని వారి అవిశ్వాస భర్తల వద్దకు పంపకండి. విశ్వాస స్త్రీలు అవిశ్వాస పురుషులతో వివాహం చేసుకోవడం, అవిశ్వాసులు విశ్వాస స్త్రీలతో వివాహం చేసుకోవడం ధర్మసమ్మతం కాదు. ముస్లింలుగా మారి, వలస వచ్చిన స్త్రీల అవిశ్వాస భర్తలకు వారు ఇచ్చిన మహర్ వారికి తిరిగి ఇవ్వండి. ఆ తర్వాత మీరు ఆ స్త్రీలకు మహర్ సొమ్ము ఇచ్చి వారిని వివాహమాడడం తప్పేమీ కాదు. మీ అవిశ్వాస భార్యలను ఇక మీరు మీ వివాహంలో ఉంచకండి, మీ ఏ భార్యాలు ఇస్లాం స్వీకరించక, ముష్రికులతో కలసిపోయారో, ఆ ముష్రికులతో మీరు చెల్లించిన మహర్ అడిగి తీసుకోండి. అలాగే వారి విశ్వాస భార్యలు ఇస్లాం స్వీకరించి మీతో కలసి పోయారో వారు చెల్లించిన మహర్ మిమ్మల్ని అడిగి తీసుకోవాలి. ఈ ఆయతులో ఇవ్వబడిన ఆదేశాలు, అల్లాహ్ ఇచ్చిన తీర్పు గనక మీరు వ్యతిరేకించకండి. అల్లాహ్ సర్వమూ ఎరిగినవాడు, ఆయనకు ఏదీ గుప్తంగా లేదు. అల్లాహ్ తన వాక్కు పరంగానూ, కార్య పరంగానూ మహా వివేకవంతుడు.

11 మీలోని కొందరి భార్యలు ఇస్లాం ధర్మాన్ని వదలి అవిశ్వాసుల్లో కలసి పోతే, మీరు వారికిచ్చిన మహర్ అవిశ్వాసులు మీకు చెల్లించ లేకపోతే, మళ్ళీ మీరు ఆ అవిశ్వాసులు లేదా ఇతరులపై గెలుపొందుతే, ఎవరి భార్యలు అటు వైపున వెళ్ళారో వారికి యుద్ధధనం నుండి లేదా వేరే పద్దుల నుండి వారిచ్చిన మహర్ కు సమానంగా సొమ్ము ఇవ్వండి. మీరు విశ్వసిస్తున్న అల్లాహ్ కు భయపడండి.

يَـٰٓأَيُّهَا ٱلنَّبِىُّ إِذَا جَآءَكَ ٱلْمُؤْمِنَـٰتُ يُبَايِعْنَكَ عَلَىٰٓ أَن لَّا يُشْرِكْنَ بِٱللَّهِ شَيْـًٔا
وَلَا يَسْرِقْنَ وَلَا يَزْنِينَ وَلَا يَقْتُلْنَ أَوْلَـٰدَهُنَّ وَلَا يَأْتِينَ بِبُهْتَـٰنٍ يَفْتَرِينَهُۥ بَيْنَ
أَيْدِيهِنَّ وَأَرْجُلِهِنَّ وَلَا يَعْصِينَكَ فِى مَعْرُوفٍ ۙ فَبَايِعْهُنَّ وَٱسْتَغْفِرْ لَهُنَّ ٱللَّهَ ۖ إِنَّ
ٱللَّهَ غَفُورٌ رَّحِيمٌ ﴿١٢﴾ يَـٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُواْ لَا تَتَوَلَّوْاْ قَوْمًا غَضِبَ ٱللَّهُ
عَلَيْهِمْ قَدْ يَئِسُواْ مِنَ ٱلْـَٔاخِرَةِ كَمَا يَئِسَ ٱلْكُفَّارُ مِنْ أَصْحَـٰبِ ٱلْقُبُورِ ﴿١٣﴾

12 ఓ ప్రవక్త! అల్లాహ్ మరియు ఆయన ప్రవక్తను విశ్వసిస్తున్న స్త్రీలు మీ వద్దకు వచ్చి అల్లాహ్ ఆరాధనలో ఎవరినీ భాగస్వామి చేయరని, ఏమీ దొంగలించరని, వ్యభిచారానికి పాల్పడరని, పుట్టుకకు ముందు గానీ, తర్వాత గాని సంతానాన్ని చంపరని, వారి భర్తల నుండి కాని సంతానాన్ని వారికి అంట గట్టరని, నీవు ఇచ్చే ఉత్తమ ఆదేశాల్ని వ్యతిరేకించరని ప్రమాణం చేస్తే మీరు వారితో ప్రమాణం తీసుకోండి. అల్లాహ్ తో వారికొరకు క్షమాభిక్ష కోరండి. నిశ్చయంగా అల్లాహ్ తో తౌబా చేసుకునే తన దాసుల పాపాలను క్షమించేవాడు, వారిని కరుణించేవాడు కూడాను.

13 అల్లాహ్ ను ఆయన ప్రవక్తను విశ్వసించిన వారలారా! అల్లాహ్ వారి అవిశ్వాసం వల్ల ఎవరిపై తన ఆగ్రహాన్ని చూపాడో వారిని మీరు తమకు మిత్రులుగా, ప్రాణస్నేహితులుగా చేసుకోకండి, వారు ప్రళయదినాన అల్లాహ్ పుణ్యఫలితం నుండి నిరాశ చెందారు, ఎలాగైతే సమాధుల్లోని అవిశ్వాసులు ప్రళయదినాన అల్లాహ్ కారుణ్యం పట్ల నిరాశ చెందారో, ఎప్పుడైతే వాస్తవ్యాన్ని కళ్ళారా చూశారో, వారికేమీ ప్రయోజనం లేదని సంపూర్ణ జ్ఞానం కలిగిందో లేదా తిరిగి బ్రతికించ బడటాన్ని నమ్మనట్లుగా అవిశ్వాసులు, చనిపోయిన వారు కూడా లేపబడుట నుండి నిరాశులయ్యారు.

# 61- సూరతుస్ సఫ్

سَبَّحَ لِلَّهِ مَا فِي ٱلسَّمَٰوَٰتِ وَمَا فِي ٱلۡأَرۡضِۖ وَهُوَ ٱلۡعَزِيزُ ٱلۡحَكِيمُ ١ يَٰٓأَيُّهَا ٱلَّذِينَ
ءَامَنُواْ لِمَ تَقُولُونَ مَا لَا تَفۡعَلُونَ ٢ كَبُرَ مَقۡتًا عِندَ ٱللَّهِ أَن تَقُولُواْ مَا لَا تَفۡعَلُونَ
٣ إِنَّ ٱللَّهَ يُحِبُّ ٱلَّذِينَ يُقَٰتِلُونَ فِي سَبِيلِهِۦ صَفّٗا كَأَنَّهُم بُنۡيَٰنٞ مَّرۡصُوصٞ ٤

1 ఆయనకు ఏది తగదో వాటి నుండి ఆయన అతీతుడని భూమ్యాకాశాల్లో గల ప్రతీదీ చాటుతున్నది ఆయన లొంగదీయబడని సర్వశక్తిమంతుడు. తన వాక్కు పరంగా, కార్యపరంగా మహా వివేకవంతుడు

2 అల్లాహ్ ను మరియు పరలోక దినాన్ని సత్యమని విశ్వసించే, అల్లాహ్ ధర్మం ప్రకారం ఆచరించే వారలారా! మీరు పూర్తి చేయలేని వాగ్దానం ఎందుకు చేస్తున్నారు, చేయలేని మాట ఎందుకు పలుకుతున్నారు. ఎవని చేష్టలు తన మాటలకు భిన్నంగా ఉంటాయో ఇందులో అతనిని హెచ్చరించ బడుతుంది.

3 మీరు చేయని కార్యాన్ని మీ నోట చెప్పడం అల్లాహ్ సమక్షంలో ఎంతో సహించరానిది.

4 సీసం పోసి నిర్మింపబడిన శత్రువులు జొచ్చుకో పోలేని పటిష్ఠమైన గోడ మాదిరిగా స్థిరంగా వరుసలో ఉండి పోరాడేవారిని నిశ్చయంగా అల్లాహ్ అమితంగా ప్రేమిస్తాడు. ఈ ఆయతులో జిహాద్ మరియు ముజాహిదీనుల ఘనత స్పష్టంగా ఉంది. అల్లాహ్ ప్రేమలో, ఆయన విశ్వాస దాసుల్లో ఎవరైతే అల్లాహ్ శత్రువులకు ఎదురుగా వరుస తీరులో ఉండి, అల్లాహ్ మార్గంలో అవిశ్వాసులతో పోరాడుతారో వారి ఘనత ఉంది.

وَإِذۡ قَالَ مُوسَىٰ لِقَوۡمِهِۦ يَٰقَوۡمِ لِمَ تُؤۡذُونَنِي وَقَد تَّعۡلَمُونَ أَنِّي رَسُولُ ٱللَّهِ إِلَيۡكُمۡۖ فَلَمَّا
زَاغُوٓاْ أَزَاغَ ٱللَّهُ قُلُوبَهُمۡۚ وَٱللَّهُ لَا يَهۡدِي ٱلۡقَوۡمَ ٱلۡفَٰسِقِينَ ٥ وَإِذۡ قَالَ عِيسَى ٱبۡنُ مَرۡيَمَ
يَٰبَنِيٓ إِسۡرَٰٓءِيلَ إِنِّي رَسُولُ ٱللَّهِ إِلَيۡكُم مُّصَدِّقٗا لِّمَا بَيۡنَ يَدَيَّ مِنَ ٱلتَّوۡرَىٰةِ وَمُبَشِّرَۢا
بِرَسُولٖ يَأۡتِي مِنۢ بَعۡدِي ٱسۡمُهُۥٓ أَحۡمَدُۖ فَلَمَّا جَآءَهُم بِٱلۡبَيِّنَٰتِ قَالُواْ هَٰذَا سِحۡرٞ مُّبِينٞ ٦

5 ఓ ప్రవక్తా ముహమ్మద్! అల్లాహ్ యొక్క ప్రవక్త మూసా అలైహిస్సలాం తన జాతి వారితో చెప్పిన మాటను మీరు మీ జాతి వారికి గుర్తు చేయండిః నేను అల్లాహ్ ప్రవక్తనని మీకు తెలిసి కూడా, మీరు మాటలతో, చేష్టలతో నన్నెందుకు వేధిస్తున్నారు. ధర్మమేదో తెలిసి కూడా దాని నుండి తొలగిపోయి, మొండివైఖరి అవలంభించినప్పుడు, అల్లాహ్ వారి హృదయాలను మార్గదర్శకత్వాన్ని స్వీకరించడం నుండి తప్పించాడు. ఇది వారు స్వయంగా తమ గురించి ఎన్నుకున్న వక్రమార్గానికి శిక్షగా. విధేయత నుండి సన్మార్గం నుండి పారిపోయిన వారికి అల్లాహ్ మార్గదర్శకత్వం) ప్రసాదించడు.

6 ఓ ప్రవక్త ముహమ్మద్! మర్యమ్ కుమారుడైన యేసు (ఈసా అలైహిస్సలాం) తన జాతివారితో చెప్పిన మాటలను గుర్తు చేయి. నిశ్చయంగా నేను అల్లాహ్ యొక్క ప్రవక్తను, నా కంటే ముందు వచ్చిన తౌరాత్ గ్రంథాన్ని ధృవీకరిస్తాను. నేను నా తర్వాత రానున్న ప్రవక్త గురించి సత్యసాక్ష్య మిస్తున్నాను. ఆయన పేరు అహ్మద్, ఆయనే ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం. మీరు ఆయన్ని సత్యంగా నమ్మండని ఆహ్వానిస్తున్నాను.

ఎప్పుడైతే ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం స్పష్టమైన నిదర్శనాలతో వచ్చారో, వారన్నారుః నీవు తీసుకొని వచ్చినది స్పష్టమైన మంత్రజాలమే.

وَمَنْ أَظْلَمُ مِمَّنِ ٱفْتَرَىٰ عَلَى ٱللَّهِ ٱلْكَذِبَ وَهُوَ يُدْعَىٰٓ إِلَى ٱلْإِسْلَٰمِ ۚ وَٱللَّهُ لَا يَهْدِى ٱلْقَوْمَ ٱلظَّٰلِمِينَ ﴿٧﴾ يُرِيدُونَ لِيُطْفِـُٔوا۟ نُورَ ٱللَّهِ بِأَفْوَٰهِهِمْ وَٱللَّهُ مُتِمُّ نُورِهِۦ وَلَوْ كَرِهَ ٱلْكَٰفِرُونَ ﴿٨﴾ هُوَ ٱلَّذِىٓ أَرْسَلَ رَسُولَهُۥ بِٱلْهُدَىٰ وَدِينِ ٱلْحَقِّ لِيُظْهِرَهُۥ عَلَى ٱلدِّينِ كُلِّهِۦ وَلَوْ كَرِهَ ٱلْمُشْرِكُونَ ﴿٩﴾

7 ఇస్లాంలో ప్రవేశించమని, ఆరాధన కేవలం ఏకైక అల్లాహ్ కే ప్రత్యేకించి చేయమని పిలవబడి నప్పటికీ అతను అల్లాహ్ పై అపనింద మోపి ఆయన ఆరాధనలో ఇతరులను భాగస్వాములను నిలబెట్టే వాని కంటే ఎక్కువ దుర్మార్గంలో, విరోధంలో మరెవడు ఉంటాడు? (ఎవరూ ఉండడు అని అర్థం). ఎవరు సత్యతిరస్కారం, షిర్క్ లాంటి అన్యాయాలు తనపై చేసుకుంటాడో అలాంటివారికి అల్లాహ్ మోక్ష మార్గం చూపడు.

8 దుర్మార్గులు అసత్యమాటల ద్వారా ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంపై అవతరింప జేయ బడిన ధర్మాన్ని, సత్యాన్ని మిథ్యగా సర్వనాశనం చేయాలని పూనుకున్నారు. కాని అసత్యవాదులు, సత్యతిరస్కారులకు ఇష్టం లేక పోయినా అల్లాహ్ తన సత్యధర్మాన్ని సంపూర్ణం చేసి ఉంటాడు.

9 ఆయనే అల్లాహ్. తన ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను దివ్యగ్రంథం ఖుర్ఆన్ మరియు ఇస్లాం ధర్మంతో పంపాడు. షిర్క్ చేసే వారికిష్టం లేకపోయినా ఇస్లాం ధర్మాన్ని దానికి భిన్నంగా ఉన్న అన్ని ధర్మాలపై ఆధిక్యత నొసంగాలని

يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوا۟ هَلْ أَدُلُّكُمْ عَلَىٰ تِجَٰرَةٍ تُنجِيكُم مِّنْ عَذَابٍ أَلِيمٍ ﴿١٠﴾ تُؤْمِنُونَ بِٱللَّهِ وَرَسُولِهِۦ وَتُجَٰهِدُونَ فِى سَبِيلِ ٱللَّهِ بِأَمْوَٰلِكُمْ وَأَنفُسِكُمْ ۚ ذَٰلِكُمْ خَيْرٌ لَّكُمْ إِن كُنتُمْ تَعْلَمُونَ ﴿١١﴾ يَغْفِرْ لَكُمْ ذُنُوبَكُمْ وَيُدْخِلْكُمْ جَنَّٰتٍ تَجْرِى مِن تَحْتِهَا ٱلْأَنْهَٰرُ وَمَسَٰكِنَ طَيِّبَةً فِى جَنَّٰتِ عَدْنٍ ۚ ذَٰلِكَ ٱلْفَوْزُ ٱلْعَظِيمُ ﴿١٢﴾ وَأُخْرَىٰ تُحِبُّونَهَا ۖ نَصْرٌ مِّنَ ٱللَّهِ وَفَتْحٌ قَرِيبٌ ۗ وَبَشِّرِ ٱلْمُؤْمِنِينَ ﴿١٣﴾

10 అల్లాహ్ ను మరియు పరలోకదినాన్ని సత్యమని విశ్వసించే మరియు అల్లాహ్ ధర్మం ప్రకారం ఆచరించేవారలారా! మిమ్మల్ని బాధకరమైన శిక్ష నుండి కాపాడే ఓ గొప్ప వ్యాపారం మీకు తెలపాలా?

11 అల్లాహ్ మరియు ఆయన ప్రవక్తను విశ్వసించి సదా దానిపై స్థిరంగా ఉండండి, మీ ధనప్రాణాలతో అల్లాహ్ ధర్మానికి సహాయతనిస్తూ అల్లాహ్ మార్గం లో అమితంగా శ్రమించండి, మీరు లాభనష్టాల గురించి మంచిగా ఎరిగి ఉంటే ఇది మీ కొరకు ఇహలోక వ్యాపారం కన్నా ఎంతో మేలైనది. దానిని మీరు ఆచరణ రూపంలో తీసుకు రండి.

12 13 ఓ విశ్వాసులారా!- అల్లాహ్ మీకు ఆదేశించిన దానిని మీరు ఆచరించారంటే, ఆయన మీ పాపలను కప్పి పుచ్చుతాడు, మిమ్మల్ని స్వర్గాల్లో ప్రవేశింప జేస్తాడు, అందులోని వృక్షాల క్రింది నుండి సెలయేళ్ళు పారుతూ ఉంటాయి, ఎడతెగకుండా కలకాలం ఉండే స్వర్గాల్లో పరిశుభ్రమైన, మంచి గృహాలు ప్రసాదిస్తాడు. ఇదే గొప్ప సాఫల్యం, దీని తర్వాత మరో సాఫల్యం లేదు. ఓ విశ్వాసులారా! మీకు మరో వరం ఉంది, అది మీకు ఇష్టమైనదే, అదే అల్లాహ్ నుండి వచ్చే సహాయం మరియు త్వరలో మీ చేతుల సంపూర్ణం కానున్న విజయం. ఓ ప్రవక్త! విశ్వాసులకు ఇహలోకంలో సహాయం, విజయం శుభవార్త ఇవ్వండి.

يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوا۟ كُونُوٓا۟ أَنصَارَ ٱللَّهِ كَمَا قَالَ عِيسَى ٱبْنُ مَرْيَمَ لِلْحَوَارِيِّـۧنَ

مَنْ أَنصَارِيٓ إِلَى ٱللَّهِ ۖ قَالَ ٱلْحَوَارِيُّونَ نَحْنُ أَنصَارُ ٱللَّهِ ۖ فَـَٔامَنَت طَّآئِفَةٌ مِّنۢ بَنِيٓ
إِسْرَٰٓءِيلَ وَكَفَرَت طَّآئِفَةٌ ۖ فَأَيَّدْنَا ٱلَّذِينَ ءَامَنُوا۟ عَلَىٰ عَدُوِّهِمْ فَأَصْبَحُوا۟ ظَٰهِرِينَ ﴿١٤﴾

(14) అల్లాహ్ ను మరియు పరలోక దినాన్ని సత్యమని విశ్వసించే మరియు అల్లాహ్ ధర్మం ప్రకారం ఆచరించే వారలారా! అల్లాహ్ ధర్మానికి సహాయకులుగా నిలబడండి, ఎలాగైతే ఈసా అలైహిస్సలాం స్వచ్ఛమైన సహచరులు అల్లాహ్ ధర్మానికి సహాయకులుగా నిలబడ్డారో, ఎప్పుడైతే ఈసా అలైహిస్సలాం చెప్పారో: అల్లాహ్ సాన్నిధ్యం కోరుతూ నాకు సహాయతగా, మద్దతుగా ఉండుటకు ఎవరు తోడిస్తారు? వారన్నారు: మేము అల్లాహ్ ధర్మ సహాయకులం, అలా బనీ ఇస్రాయీల్ లోని ఒక వర్గం వారు సన్మార్గాన్ని పొందితే, మరో వర్గం వారు మార్గభ్రష్టులయ్యారు. అల్లాహ్ ఆయన ప్రవక్త ను విశ్వసించిన వారికి తోడ్పడ్డాం, వారికి శత్రువులు గా మారిన క్రైస్తవుల్లోని ఒక వర్గం వారికి వ్యతిరేకంగా వారికి సహాయం చేసాం, అప్పుడు వారు వారి శత్రువులపై గెలుపొందారు అది ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను ప్రవక్తగా పంపినప్పుడు.

## 62- సూరతుల్ జుముఅ

يُسَبِّحُ لِلَّهِ مَا فِي ٱلسَّمَٰوَٰتِ وَمَا فِي ٱلْأَرْضِ ٱلْمَلِكِ ٱلْقُدُّوسِ ٱلْعَزِيزِ ٱلْحَكِيمِ
﴿١﴾ هُوَ ٱلَّذِي بَعَثَ فِي ٱلْأُمِّيِّـۧنَ رَسُولًا مِّنْهُمْ يَتْلُوا۟ عَلَيْهِمْ ءَايَٰتِهِۦ وَيُزَكِّيهِمْ
وَيُعَلِّمُهُمُ ٱلْكِتَٰبَ وَٱلْحِكْمَةَ وَإِن كَانُوا۟ مِن قَبْلُ لَفِي ضَلَٰلٍ مُّبِينٍ ﴿٢﴾
وَءَاخَرِينَ مِنْهُمْ لَمَّا يَلْحَقُوا۟ بِهِمْ ۚ وَهُوَ ٱلْعَزِيزُ ٱلْحَكِيمُ ﴿٣﴾ ذَٰلِكَ فَضْلُ ٱللَّهِ
يُؤْتِيهِ مَن يَشَآءُ ۚ وَٱللَّهُ ذُو ٱلْفَضْلِ ٱلْعَظِيمِ ﴿٤﴾

(1) ఆయన ఏ దానికి అర్హత కలిగి లేడో వాటి నుండి ఆయన అతీతుడని భూమ్యాకాశాల్లో గల ప్రతీదీ చాటుతున్నది. ఆయన ఏకైకుడు విశ్వ సార్వభౌముడు, ఏ అడ్డు, ఆటంకాలు లేకుండా అందులో మార్పు చేసేవాడు, ప్రతి లోపానికి అతీతుడు, లోంగదీయబడని సర్వ శక్తిమంతుడు, నిర్వహణ మరియు కార్యాల్లో వివేచనాపరుడు.

(2) (3) అల్లాహ్! ఆయనే చదువు లేని, గ్రంథం లేని, ప్రవక్తతత్వ చిహ్నం లేని అరబ్బుల్లో, వారి నుండి ఒక వ్యక్తిని సర్వమానవాళి వైపునకు తన ప్రవక్తగా పంపినవాడు. ఆయన వారి ఎదుట ఖుర్ఆన్ పారాయణం చేస్తారు, తప్పుడు విశ్వాసాల నుండి, దుర్గుణాల నుండి వారిని శుద్ధపరుస్తారు. ఖుర్ఆన్, సున్నత్ వారికి నేర్పుతారు. ప్రవక్త రాక ముందు వారు సత్యధర్మం నుండి చాలా దూరంగా ఉండిరి. అల్లాహ్ ఆయనను ఇంత వరకు రానివారి వైపునకు కూడా ప్రవక్తగా పంపాడు, వారు అరబ్బుల్లో గాని, అరబ్బేతరుల్లో గాని తర్వాత రానున్నారు. అల్లాహ్ ఒకే ఒక్కడు సర్వశక్తివంతుడు, ప్రతి దానిపై ఆధిక్యత గలవాడు, ఆయన తన వాక్కు పరంగా, కార్య పరంగా మహా వివేకవంతుడు.

(4) అరబ్ మరియు ఇతర సమాజాల వైపునకు ఆయనను ప్రవక్తగా పంపడం అనేది అల్లాహ్ యొక్క గొప్ప దయ, అనుగ్రహం. ఈ అనుగ్రహాన్ని ఆయన దాసులలో తాను కోరిన వారికి ప్రసాదిస్తాడు. అల్లాహ్ ఒక్కడే గొప్ప అనుగ్రహం, దయగలవాడు.

مَثَلُ ٱلَّذِينَ حُمِّلُوا۟ ٱلتَّوْرَىٰةَ ثُمَّ لَمْ يَحْمِلُوهَا كَمَثَلِ ٱلْحِمَارِ يَحْمِلُ أَسْفَارًۢا ۚ بِئْسَ
مَثَلُ ٱلْقَوْمِ ٱلَّذِينَ كَذَّبُوا۟ بِـَٔايَٰتِ ٱللَّهِ ۚ وَٱللَّهُ لَا يَهْدِي ٱلْقَوْمَ ٱلظَّٰلِمِينَ ﴿٥﴾ قُلْ
يَٰٓأَيُّهَا ٱلَّذِينَ هَادُوٓا۟ إِن زَعَمْتُمْ أَنَّكُمْ أَوْلِيَآءُ لِلَّهِ مِن دُونِ ٱلنَّاسِ فَتَمَنَّوُا۟ ٱلْمَوْتَ
إِن كُنتُمْ صَٰدِقِينَ ﴿٦﴾ وَلَا يَتَمَنَّوْنَهُۥٓ أَبَدًۢا بِمَا قَدَّمَتْ أَيْدِيهِمْ ۚ وَٱللَّهُ عَلِيمٌۢ

بِٱلظَّٰلِمِينَ ﴿٧﴾ قُلۡ إِنَّ ٱلۡمَوۡتَ ٱلَّذِي تَفِرُّونَ مِنۡهُ فَإِنَّهُۥ مُلَٰقِيكُمۡۖ ثُمَّ تُرَدُّونَ إِلَىٰ
عَٰلِمِ ٱلۡغَيۡبِ وَٱلشَّهَٰدَةِ فَيُنَبِّئُكُم بِمَا كُنتُمۡ تَعۡمَلُونَ ﴿٨﴾

5 తౌరాత్ ప్రకారం ఆచరించాలని బాధ్యత భారం తీసుకొని, దాని ప్రకారం ఆచరించని వారి ఉపమానం గాడిద లాంటిది. గాడిద పుస్తకాలను, గ్రంథాలను మోస్తుంది తప్ప వాటిలో ఏముందో తెలియదు. అల్లాహ్ ఆయతులను తిరస్కరించి, వాటి ద్వారా లాభం పొందని వారి దృష్టాంతం చాలా చెడ్డది. ఆయన హద్దులను మీరే మరియు ఆయన విధేయత మార్గం నుండి బైటికి వెళ్ళిపోయే దుర్మార్గులకు సద్భాగ్యం ప్రసాదించడు.

6 ప్రవక్తా! మార్పులకు గురైన యూదు మతాన్ని అవలంభించిన వారితో చెప్పు: ప్రజల్లో కెల్లా వేరే వారు గాకుండా మీరు మాత్రమే అల్లాహ్ కు ప్రియులు అన్న మీ అబద్ధపు ఆరోపణ, ఇందులో మీరు గనక సత్యవంతులే అయితే మృత్యువును కోరండి.

7 ఈ యూదులు ముమ్మాటికి చావును కోరలేరు, ఎందుకనగా వీరు పరలోకం కన్నా ఇహలోక జీవితానికే ప్రాధాన్యతనిచ్చినందుకు, అల్లాహ్ శిక్ష నుండి భయపడుతున్నారు. దీనికి కారణం ఏమిటంటే వారు అవిశ్వాసం, దుష్కార్యాలే ముందుకు పంపు కున్నారు. అల్లాహ్ దుర్మార్గులను బాగా ఎరుగువాడు, వారి ఏ దుర్మార్గం అతని ముందు మరుగు లేదు.

8 మీరు ఏ చావుతో పారిపోతున్నారో, అది రాకుండా పారిపోలేరు. మీ చావు సమయం దగ్గరికి వచ్చి నప్పుడు అది తప్పక వచ్చి తీరుతుంది. మళ్ళీ పునరుత్థాన దినాన తిరిగి లేపబడతారు, సమక్షంలో ఉన్నది, పరోక్షంగా ఉన్నదీ అంతా తెలిసినవాడు ఆయనే. మీ కర్మలను గురించి మీకు తెలియజేస్తాడు. దాని ఫలితం మీకు నొసంగుతాడు.

يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوٓاْ إِذَا نُودِيَ لِلصَّلَوٰةِ مِن يَوۡمِ ٱلۡجُمُعَةِ فَٱسۡعَوۡاْ إِلَىٰ ذِكۡرِ ٱللَّهِ وَذَرُواْ
ٱلۡبَيۡعَۚ ذَٰلِكُمۡ خَيۡرٞ لَّكُمۡ إِن كُنتُمۡ تَعۡلَمُونَ ﴿٩﴾ فَإِذَا قُضِيَتِ ٱلصَّلَوٰةُ فَٱنتَشِرُواْ فِي
ٱلۡأَرۡضِ وَٱبۡتَغُواْ مِن فَضۡلِ ٱللَّهِ وَٱذۡكُرُواْ ٱللَّهَ كَثِيرٗا لَّعَلَّكُمۡ تُفۡلِحُونَ ﴿١٠﴾

9 అల్లాహ్ ను మరియు పరలోకదినాన్ని సత్యమని విశ్వసించే మరియు అల్లాహ్ ధర్మం ప్రకారం ఆచరించే వారలారా! జుమా రోజున ముఅజ్జిన్ అజాన్ ఇచ్చి నప్పుడు, ఖుత్బా వినుటకు, నమాజు చేయుటకు వెళ్ళండి, క్రయవిక్రయాలను మరియు జుమా ప్రార్థన నుండి మిమ్మల్ని అలక్ష్యంలో పడ వేసే వాటిని మాను కోండి, మీకివ్వబడిన ఈ ఆదేశంలోనే మీకు మేలుంది. ఎందుకునగా ఇందులో మీ పాపాల మన్నింపు, అల్లాహ్ తరఫున ప్రతిఫలం. మీకు లాభదాయకమైన వాటిని మీరు తెలుసుకొని ఉంటే వీటిని పాటించండి. జుమాలో పాల్గొనుట, ఖుత్బా (జుమా ప్రసంగం) వినుట విధిగా ఉందని ఈ ఆయతు గొప్ప నిదర్శనం.

10 మీరు ఖుత్బా విన్నాక, జుమా నమాజు చేసుకున్న తర్వాత, ధర్తిపై విస్తరించి, మీ ప్రయత్నం ద్వారా అల్లాహ్ ప్రసాదించే ఉపాధిని వెతకండి. మీ సర్వ స్థితుల్లో అల్లాహ్ ను అధికంగా స్మరించండి, మీరు ఇహపరలోకాల మేళ్ళను పొంది సఫలురు కావచ్చు.

وَإِذَا رَأَوۡاْ تِجَٰرَةً أَوۡ لَهۡوًا ٱنفَضُّوٓاْ إِلَيۡهَا وَتَرَكُوكَ قَآئِمٗاۚ قُلۡ مَا عِندَ ٱللَّهِ خَيۡرٞ مِّنَ
ٱللَّهۡوِ وَمِنَ ٱلتِّجَٰرَةِۚ وَٱللَّهُ خَيۡرُ ٱلرَّٰزِقِينَ ﴿١١﴾

11 కొందరు ముస్లింలు వ్యాపారం లేదా ఇహలోక ఆటపాటలను మరియు ఆకర్షిత విషయాలను చూసినప్పుడు అటు వైపున వెళ్ళిపోతారు మరియు మెంబర్ పై ఖుత్బా ఇస్తుండగా మిమ్మల్ని వదలి పోతారు. అయితే ఓ ప్రవక్తా! వారికి ఇలా చెప్పండిః అల్లాహ్ వద్ద ఉన్న ప్రతిఫలం, వరాలు ఆటపాటలు, వ్యాపారాలకంటే ఎక్కువ లాభాదయకమైనవి. ఏకైక అల్లాహ్ మాత్రమే ఉత్తమ ఆహారం ప్రసాదించేవాడు, కనుక మీరు ఆయన విదేయతను పాటించడం ద్వారా ఆయన వద్ద ఉన్న ఇహపరలోకాల మేలు పొందండి.

# 63- సూరతుల్ మునాఫిఖూన్

إِذَا جَآءَكَ ٱلۡمُنَٰفِقُونَ قَالُواْ نَشۡهَدُ إِنَّكَ لَرَسُولُ ٱللَّهِۗ وَٱللَّهُ يَعۡلَمُ إِنَّكَ لَرَسُولُهُۥ
وَٱللَّهُ يَشۡهَدُ إِنَّ ٱلۡمُنَٰفِقِينَ لَكَٰذِبُونَ ١ ٱتَّخَذُوٓاْ أَيۡمَٰنَهُمۡ جُنَّةً فَصَدُّواْ عَن
سَبِيلِ ٱللَّهِۚ إِنَّهُمۡ سَآءَ مَا كَانُواْ يَعۡمَلُونَ ٢ ذَٰلِكَ بِأَنَّهُمۡ ءَامَنُواْ ثُمَّ كَفَرُواْ
فَطُبِعَ عَلَىٰ قُلُوبِهِمۡ فَهُمۡ لَا يَفۡقَهُونَ ٣ وَإِذَا رَأَيۡتَهُمۡ تُعۡجِبُكَ أَجۡسَامُهُمۡۖ وَإِن
يَقُولُواْ تَسۡمَعۡ لِقَوۡلِهِمۡۖ كَأَنَّهُمۡ خُشُبٞ مُّسَنَّدَةٞۖ يَحۡسَبُونَ كُلَّ صَيۡحَةٍ عَلَيۡهِمۡۚ هُمُ
ٱلۡعَدُوُّ فَٱحۡذَرۡهُمۡۚ قَٰتَلَهُمُ ٱللَّهُۖ أَنَّىٰ يُؤۡفَكُونَ ٤

1 ప్రవక్తా! కపటవిశ్వాసులు నీ సమావేశంలో పాల్గొన్నప్పుడు తమ నోట ఇలా అంటారు: మీరు అల్లాహ్ ప్రవక్త అని మేము సాక్ష్యమిస్తున్నాము. నీవు అల్లాహ్ ప్రవక్త అన్న సంగతీ అల్లాహ్ కు బాగా తెలుసు. అయితే అల్లాహ్ సాక్ష్యమిస్తున్నాడు కపట విశ్వాసులు తమ సాక్ష్యాన్ని ఏదైతే మీ ముందు స్పష్టపరచారో అందులో వారు పక్కా అబద్ధాల కోరులని. వారు తమ నోట ప్రమాణాలు చేస్తున్నారు తప్ప వారు తమ మనసులో అవిశ్వాసం, సత్యతిరస్కారాన్నే దాచి ఉంచారు అని.

2 3 కపటవిశ్వాసులు వారిపై ఏ శిక్ష వచ్చిపడ కూడదని, వారు పట్టుబడ కూడదని తమ ప్రమాణాలను ఒక అడ్డుగా పెట్టు కుంటున్నారు. తమకు తాము మరియు ప్రజలను అల్లాహ్ యొక్క సన్మార్గం నుండి ఆపుతున్నారు. వారు చేసే ఈ చేష్ట చాలా చెడ్డది. ఎందుకంటే వారు బయటికి విశ్వాసులుగా ఉన్నా, లోపల మాత్రం అవిశ్వాసులు గా ఉన్నారు. అందుకు అల్లాహ్ వారి హృదయాలపై ముద్ర వేశాడు, స్వయంగా వారి కొరకు మేలు ఏమిటో వారు గ్రహించలేరు.

4 నీవు ఈ కపట విశ్వాసులను చూసినప్పుడు వారి ఆకారం, బాహ్యారాటం నిన్ను ఆకట్టుకుంటుంది. వారు తమ మాటకారితనంతో మాట్లాడుతూ పోతే నీవు వారి మాటను వింటూ ఉండిపోతావు. వారి హృదయాలు విశ్వాసంతో, వారి మెదడు మంచి బుద్ధి, లాభదాయకమైన జ్ఞానాలతో ఖాళీ ఉండడం వల్ల వారు గోడకు ఆనించి ఉన్న మొద్దుల్లాగా ఉన్నారు, ఆ మొద్దుల్లో ఏమి ప్రాణం ఉంటుంది? వారి వాస్తవ స్థితి వారికి స్వయంగా తెలుసు గనక మరి వారి పిరికితనం వల్ల ఇంకా వారి గుండెల్లో ఉన్న భయం వల్ల గట్టిగా వినబడే ప్రతీ కేకను వారిపై వచ్చిపడే గండంగా భావిస్తారు. వారే అసలు శత్రువులు, నీ పట్ల, విశ్వాసుల పట్ల కఠినంగా శత్రుత్వం పాటించేవారు. వారి పట్ల జాగ్రత్తగా ఉండు. అల్లాహ్ వారిని హీన పరచి, వారిని తన కారుణ్యానికి దూరమే ఉంచుగాక! సత్యం, ధర్మం నుండి కపటవిశ్వాసం మరియు మార్గభ్రష్టత్వం వైపునకు ఎలా తొలగిపోతారు?

وَإِذَا قِيلَ لَهُمۡ تَعَالَوۡاْ يَسۡتَغۡفِرۡ لَكُمۡ رَسُولُ ٱللَّهِ لَوَّوۡاْ رُءُوسَهُمۡ وَرَأَيۡتَهُمۡ يَصُدُّونَ
وَهُم مُّسۡتَكۡبِرُونَ ٥ سَوَآءٌ عَلَيۡهِمۡ أَسۡتَغۡفَرۡتَ لَهُمۡ أَمۡ لَمۡ تَسۡتَغۡفِرۡ لَهُمۡ لَن يَغۡفِرَ
ٱللَّهُ لَهُمۡۚ إِنَّ ٱللَّهَ لَا يَهۡدِي ٱلۡقَوۡمَ ٱلۡفَٰسِقِينَ ٦ هُمُ ٱلَّذِينَ يَقُولُونَ لَا تُنفِقُواْ عَلَىٰ
مَنۡ عِندَ رَسُولِ ٱللَّهِ حَتَّىٰ يَنفَضُّواْۗ وَلِلَّهِ خَزَآئِنُ ٱلسَّمَٰوَٰتِ وَٱلۡأَرۡضِ وَلَٰكِنَّ
ٱلۡمُنَٰفِقِينَ لَا يَفۡقَهُونَ ٧ يَقُولُونَ لَئِن رَّجَعۡنَآ إِلَى ٱلۡمَدِينَةِ لَيُخۡرِجَنَّ ٱلۡأَعَزُّ مِنۡهَا
ٱلۡأَذَلَّۚ وَلِلَّهِ ٱلۡعِزَّةُ وَلِرَسُولِهِۦ وَلِلۡمُؤۡمِنِينَ وَلَٰكِنَّ ٱلۡمُنَٰفِقِينَ لَا يَعۡلَمُونَ ٨

5 మీ నుండి ఏ పనికిమాలిన మాటలు వెళ్ళాయో, వాటి మీద పశ్చాత్తాపంతో, క్షమాపణ

కోరు కొనుటకు రండి, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మీ కొరకు అల్లాహ్ తో క్షమాపణ కోరుతారు, మీ పాపాలు మన్నించాలని అల్లాహ్ ను వేడుకుంటారని ఈ కపట విశ్వాసులతో పలికినప్పుడు, తల త్రిప్పు కుంటారు, హేళన, అహంకారంతో తలలూపుతారు. ఇంకా ఓ ప్రవక్తా! తౌబా చేసుకొనుటకు రండి అని చెప్పబడిన మాటపై విధేయులుగా రాకుండా గర్వాహంకారంతో మీ నుండి దూరం అయిపోతారు.

6 ప్రవక్తా! మీరు కపటవిశ్వాసుల గురించి అల్లాహ్ తో క్షమాపణ కోరడం, కోరక పోవడం రెండూ సమానమే. అల్లాహ్ ఎన్నటికీ వారి పాపాల్ని మన్నించడు, ఎందుకంటే వారు తమ దుర్మార్గంపై మొండి పట్టుతో మరియు అవిశ్వాసంలో కూరుకు పోయారు కాబట్టి. ఆయన పట్ల అవిశ్వాస మార్గాన్ని అవలంభించిన మరియు ఆయన విధేతా విధానాన్ని వీడిన వారికి అల్లాహ్ విశ్వాస భాగ్యం కలగ జేయడు

7 ఈ కపటవిశ్వాసులు, మదీనావాసులతో అంటారుః మీరు ప్రవక్త సహచరులైన ముహాజిర్లపై ఖర్చు చేయకండి (అలా చేసిన యడల) చివరికి వారు ఈ స్థితిని చూసి ప్రవక్తను వీడిపోతారు. భూమ్యాకాశాల ధనభండారాలు, వాటిలో ఉన్న ఉపాధి భండారాలు కేవలం అల్లాహ్ కు చెందినవే. (అంటే మరెవరికీ వాటిలో ఏ రవ్వంత అధికారం లేదు). అవి తాను కోరిన వారికి ప్రసాదిస్తాడు, కోరినవారికి ఇవ్వకుండా ఉంటాడు. కాని కపటఅవిశ్వాసులు వద్ద అవగాహన లేదు. అది వారికి ప్రయోజనం చేకూర్చడం లేదు.

8 ఈ కపటవిశ్వాసులు ఇంకా ఇలా అంటారుః మనం మదీనా చేరుకున్నాక, గౌరవనీయులమైన మన వర్గం హీనులైన విశ్వాసుల వర్గాన్ని మదీనా నుండి వెళ్ళ గొట్టాలి. కాని ఈ కపటవిశ్వాసులు మరీ అజ్ఞానంలో పడున్నారు. అసలైన గౌరవ ప్రధాత అల్లాహ్. ఆయన ఆ గౌరవం తన ప్రవక్తకు మరియు ఆయన ప్రవక్తను విశ్వసించిన వారికే ప్రసాదిస్తాడు. వేరే వారికి కాదన్న విషయం తెలియదు.

يَـٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوا۟ لَا تُلْهِكُمْ أَمْوَٰلُكُمْ وَلَآ أَوْلَـٰدُكُمْ عَن ذِكْرِ ٱللَّهِ ۚ وَمَن
يَفْعَلْ ذَٰلِكَ فَأُو۟لَـٰٓئِكَ هُمُ ٱلْخَـٰسِرُونَ ﴿٩﴾ وَأَنفِقُوا۟ مِن مَّا رَزَقْنَـٰكُم مِّن قَبْلِ أَن
يَأْتِىَ أَحَدَكُمُ ٱلْمَوْتُ فَيَقُولَ رَبِّ لَوْلَآ أَخَّرْتَنِىٓ إِلَىٰٓ أَجَلٍ قَرِيبٍ فَأَصَّدَّقَ وَأَكُن
مِّنَ ٱلصَّـٰلِحِينَ ﴿١٠﴾ وَلَن يُؤَخِّرَ ٱللَّهُ نَفْسًا إِذَا جَآءَ أَجَلُهَا ۚ وَٱللَّهُ خَبِيرٌۢ بِمَا تَعْمَلُونَ ﴿١١﴾

9 అల్లాహ్ ను మరియు పరలోకదినాన్ని సత్యమని విశ్వసించే మరియు అల్లాహ్ ధర్మం ప్రకారం ఆచరించేవారలారా! మీ సంపద, సంతానాలు, మిమ్మల్ని అల్లాహ్ ఆరాధన, ఆయన విధేయత నుండి నిర్లక్ష్యంలో పడవేయ కూడదు. ఎవరి సిరి సంపద, సంతానం అతడిని అల్లాహ్ ఆరాధన నుండి నిర్లక్ష్యంలో పడవేస్తాయో, వారే అల్లాహ్ కరుణా, కటాక్షాల, అదృష్టాల నుండి నష్టంలో పడిఉన్నట్లు.

10 అల్లాహ్ ఆయన ప్రవక్తను విశ్వసించినవారలరా! మేము మీకు ప్రసాదించిన వాటిలో కొంత భాగం మేలు మార్గాల్లో ఖర్చు పెట్టండి. మీకు చావు రాక ముందే, దాని సూచనలు కనబడక ముందే వేగిర పడి ఈ పని చేయండి. చావును చూసిన తర్వాత ప్రభువా! నాకు కొంత వ్యవధినివ్వు, నా చావును కొంత సమయానికి ఆలస్యం చేయి, నా సిరిసంపద నుండి నేను దానం చేసుకుంటాను, పుణ్యాత్ముల్లో, దైవభీతి గలవారిలో కలసిపోతాను అని పశ్చాత్తాప పడి అరచినా లాభం ఉండదు.

11 ఏ ప్రాణికైనా చావు దాపురించి జీవిత సమయం అంతమైంది అంటే ఇక అల్లాహ్ ఏ రవ్వంత అవకాశం ఇవ్వడు. మీరు చేసే మేలు, చెడు అన్నిటి గురించి బాగా, సూక్ష్మంగా తెలుసు, వాటిపై మీకు ప్రతిఫలం నొసంగుతాడు.

## 64- సూరతుత్తగాబున్

يُسَبِّحُ لِلَّهِ مَا فِى ٱلسَّمَـٰوَٰتِ وَمَا فِى ٱلْأَرْضِ ۖ لَهُ ٱلْمُلْكُ وَلَهُ ٱلْحَمْدُ ۖ وَهُوَ عَلَىٰ

كُلِّ شَىْءٍ قَدِيرٌ ﴿١﴾ هُوَ ٱلَّذِى خَلَقَكُمْ فَمِنكُمْ كَافِرٌ وَمِنكُم مُّؤْمِنٌ ۚ وَٱللَّهُ
بِمَا تَعْمَلُونَ بَصِيرٌ ﴿٢﴾ خَلَقَ ٱلسَّمَٰوَٰتِ وَٱلْأَرْضَ بِٱلْحَقِّ وَصَوَّرَكُمْ فَأَحْسَنَ
صُوَرَكُمْ ۖ وَإِلَيْهِ ٱلْمَصِيرُ ﴿٣﴾ يَعْلَمُ مَا فِى ٱلسَّمَٰوَٰتِ وَٱلْأَرْضِ وَيَعْلَمُ مَا
تُسِرُّونَ وَمَا تُعْلِنُونَ ۚ وَٱللَّهُ عَلِيمٌۢ بِذَاتِ ٱلصُّدُورِ ﴿٤﴾

(1) ఆయనకు ఏది తగదో వాటి నుండి ఆయన అతీతుడనీ భూమ్యాకాశాల్లో గల ప్రతీదీ చాటు తున్నది. ఆ పరమ పవిత్రునికే సర్వంపై మార్పు చేసే సమస్త అధికారముంది. ఆయనకే ఉత్తమ ప్రశంసలున్నాయి. ఆయన సర్వశక్తి మంతుడు.

(2) అల్లాహ్, ఆయనే మిమ్మల్ని శూన్యం నుండి ఉనికిలోకి తెచ్చినవాడు. అయినా మీలో కొందరు ఆయన ఏకత్వాన్ని, ఆరాధనను తిరస్కరిస్తున్నారు. మరి కొందరు ఆయన్ను నిజమైన ఆరాధ్య దైవంగా నమ్మి, ఆయన ధర్మాన్ని ఆచరిస్తున్నారు. ఆయన పరమ పవిత్రుడు, మీ కర్మలను సూక్ష్మంగా చూసే వాడు, వాటిలో ఏదీ ఆయనకు మరుగు లేదు. ఆయనే వాటికి ప్రతిఫలం నొసంగుతాడు.

(3) అల్లాహ్ సంపూర్ణ వివేచనతో భూమ్యాకాశాలను సృష్టించాడు. మిమ్మల్ని కూడా ఉత్తమ రూపంలో సృజించాడు. ప్రళయదినాన ఆయన వైపుకు మరలి పోవలసి ఉంది. ప్రతి ఒక్కరికి తన కర్మ ప్రకారం ప్రతిఫలం నొసంగుతాడు.

(4) భూమ్యాకాశాల్లో ఉన్న సమస్తమూ ఎరుగువాడు ఆ ఉన్నతుడైన పరమ పవిత్రుడు. ఓ ప్రజలారా! మీరు మీ ఆంతర్యంలో దాచుతున్నది, బహిర్గతం చేస్తున్నది అంతయూ ఆయనకు తెలుసు. మీరు మీ హృదయాల్లో దాచుతున్నదీ, మీ మనసులో గుప్తంగా ఉంచుతున్నదీ తెలుసు.

أَلَمْ يَأْتِكُمْ نَبَؤُا۟ ٱلَّذِينَ كَفَرُوا۟ مِن قَبْلُ فَذَاقُوا۟ وَبَالَ أَمْرِهِمْ وَلَهُمْ عَذَابٌ أَلِيمٌ
﴿٥﴾ ذَٰلِكَ بِأَنَّهُۥ كَانَت تَّأْتِيهِمْ رُسُلُهُم بِٱلْبَيِّنَٰتِ فَقَالُوٓا۟ أَبَشَرٌ يَهْدُونَنَا فَكَفَرُوا۟
وَتَوَلَّوا۟ ۚ وَّٱسْتَغْنَى ٱللَّهُ ۚ وَٱللَّهُ غَنِىٌّ حَمِيدٌ ﴿٦﴾

(5) ఓ బహుదైవారాధకులారా! మీకంటే ముందు గడిచిన సమాజాల్లోని అవిశ్వాసుల వార్త మీకు అందలేదా? వారి అవిశ్వాస ఫలితాన్ని, చెడు కర్మల శిక్షను ఇహలోకంలో పొందారు ఇంకా పరలోకంలో కఠినమైన, బాధకరమైన యాతన ఉంది.

(6) వారు ఇహలోకంలో అనుభవించినది, పరలోకంలో అనుభవించనున్నది ఏ కారణంగా అంటే వారి వద్దకు అల్లాహ్ ప్రవక్తలు స్పష్టమైన సూచనలు, మహిమలు తెచ్చేవారు, అప్పుడు ఆ ప్రవక్తల్ని తిరస్కరిస్తూ, మాలాంటి వ్యక్తులు మాకు మార్గం చూపుతారా? అని అల్లాహ్ ను తిరస్కరించారు, ప్రవక్తల సందేశాన్ని తోసిపుచ్చారు. సత్యం, ధర్మం నుండి విముఖులయ్యారు, దానిని అంగీకరించలేదు. అందుకు అల్లాహ్ కూడా వారిని నిర్లక్ష్యం చేసాడు. అల్లాహ్ నిరపేక్షాపరుడు, సంపూర్ణంగా అక్కరలేని వాడు అంటే అల్లాహ్ యే. ఆయన తన మాటలో, కార్యాల్లో, గుణాల్లో ప్రశంసనీయుడు. వారు ఆయన్ని ప్రశంసించాలని ఏమీ లేదు. వారు దుర్మార్గంలో పడిపోతే ఆయనకు ఏ నష్టం వాటిల్లదు.

زَعَمَ ٱلَّذِينَ كَفَرُوٓا۟ أَن لَّن يُبْعَثُوا۟ ۚ قُلْ بَلَىٰ وَرَبِّى لَتُبْعَثُنَّ ثُمَّ لَتُنَبَّؤُنَّ بِمَا عَمِلْتُمْ ۚ
وَذَٰلِكَ عَلَى ٱللَّهِ يَسِيرٌ ﴿٧﴾ فَـَٔامِنُوا۟ بِٱللَّهِ وَرَسُولِهِۦ وَٱلنُّورِ ٱلَّذِىٓ أَنزَلْنَا ۚ وَٱللَّهُ بِمَا
تَعْمَلُونَ خَبِيرٌ ﴿٨﴾ يَوْمَ يَجْمَعُكُمْ لِيَوْمِ ٱلْجَمْعِ ۖ ذَٰلِكَ يَوْمُ ٱلتَّغَابُنِ ۗ وَمَن يُؤْمِنۢ
بِٱللَّهِ وَيَعْمَلْ صَٰلِحًا يُكَفِّرْ عَنْهُ سَيِّـَٔاتِهِۦ وَيُدْخِلْهُ جَنَّٰتٍ تَجْرِى مِن تَحْتِهَا
ٱلْأَنْهَٰرُ خَٰلِدِينَ فِيهَآ أَبَدًا ۚ ذَٰلِكَ ٱلْفَوْزُ ٱلْعَظِيمُ ﴿٩﴾ وَٱلَّذِينَ كَفَرُوا۟ وَكَذَّبُوا۟

بِـَٔايَـٰتِنَآ أُو۟لَـٰٓئِكَ أَصْحَـٰبُ ٱلنَّارِ خَـٰلِدِينَ فِيهَا ۖ وَبِئْسَ ٱلْمَصِيرُ ﴿١٠﴾

7 వారు చనిపోయిన తర్వాత సమాధుల నుండి తిరిగి లేపబడరని అల్లాహ్ మీద అవిశ్వాసులు ఓ తప్పుడు ఆరోపణ చేశారు (అభాండం మోపారు). ప్రవక్తా! వారితో చెప్పు, ఎందుకు లేదు, మీ సమాధుల నుండి మీరు సజీవంగా లేపబడతారు. మళ్ళీ మీరు ఇహలోకంలో ఏమి చేశారో మీకు తెలుప బడుతుంది. ఇది అల్లాహ్ కు ఎంతో తెలిక.

8 ఓ అవిశ్వాసులారా! అల్లాహ్ మరియు ఆయన ప్రవక్తను విశ్వసించండి. ఆయన తన ప్రవక్తపై పంపిన ఖుర్ఆన్ ద్వారా మార్గదర్శకత్వం పొందండి. మీరు చేస్తున్నదంతా అల్లాహ్ కు బాగా తెలుసు. మీ మాటలు, చేష్టలు ఆయనకు తెలియ కుండా లేవు. ప్రళయదినాన వాటికి ప్రతిఫలం నొసంగుతాడు.

9 అల్లాహ్ పూర్వం వారినీ, రాబోయే వారినీ సమీకరించే ఆ దినం గురించి గుర్తు చేయి, ఆ దినమే నష్టం స్పష్టం అవుతుంది. ఆ దినం ప్రజల మధ్య అసమానత్వం ఏర్పడుతుంది. ఆ రోజే విశ్వాసులు అవిశ్వాసులపై మరియు దుర్మార్గులపై గెలుపొందుతారు. విశ్వాసులు అల్లాహ్ కారుణ్యంతో స్వర్గంలో ప్రవేశిస్తారు. అల్లాహ్ న్యాయంతో అవిశ్వాసులు నరకంలో ప్రవేశిస్తారు. ఎవరు అల్లాహ్ ను విశ్వసించి, విధేయతతో అనుసరిస్తాడో అతని పాపాలు మన్నించ బడతాయి, అల్లాహ్ అతనిని స్వర్గంలో ప్రవేశింప జేస్తాడు. అందులోని వారి గృహాల క్రింది నుండి సెలయేర్లు పారుతూ ఉంటాయి. అందులో వారు కలకాలం ఉంటారు. స్వర్గంలో కలకాలం ఉండడమనేది అతి గొప్ప విజయం, సాఫల్యం దానికి మించి మరే విజయం లేదు.

10 ఎవరైతే అల్లాహ్ యే సత్యఆరాధ్యుడు అన్న విషయాన్ని తిరస్కరించారో, అల్లాహ్ తన ప్రవక్తతో పంపిన రుబూబియత్ నిదర్శనాలు మరియు ఉలూహియత్ ఆధారాలను అసత్యమని అన్నారో, వారే శాశ్వతంగా నరకంలో ఉండేవారు. వారు తిరిగి వచ్చిన వారి ఆ నివాసం చాలా చెడ్డది. అదే నరకం.

مَآ أَصَابَ مِن مُّصِيبَةٍ إِلَّا بِإِذْنِ ٱللَّهِ ۗ وَمَن يُؤْمِنۢ بِٱللَّهِ يَهْدِ قَلْبَهُۥ ۚ وَٱللَّهُ
بِكُلِّ شَىْءٍ عَلِيمٌ ﴿١١﴾ وَأَطِيعُوا۟ ٱللَّهَ وَأَطِيعُوا۟ ٱلرَّسُولَ ۚ فَإِن تَوَلَّيْتُمْ فَإِنَّمَا عَلَىٰ
رَسُولِنَا ٱلْبَلَـٰغُ ٱلْمُبِينُ ﴿١٢﴾ ٱللَّهُ لَآ إِلَـٰهَ إِلَّا هُوَ ۚ وَعَلَى ٱللَّهِ فَلْيَتَوَكَّلِ ٱلْمُؤْمِنُونَ ﴿١٣﴾

11 ఎవరిపై తాను ఇష్టపడని ఏ ఆపద వచ్చి పడ్డా, అది అల్లాహ్ అనుమతితో, ఆయన నిర్ణయించిన, తీర్పు చేసిన ప్రకారమే జరుగుతుంది. ఎవరు అల్లాహ్ ను విశ్వసిస్తాడో అతను ఆయన ఆజ్ఞాపాలన చేసే విధంగా మరియు ఆయన తీర్పు ప్రకారం సంతోషపడేలా అతని మనసుకు మార్గం చూపు తాడు. ఇంకా ఉత్తమ మాట, ఉత్తమ కర్మ మరియు ఉత్తమ ప్రవర్తన భాగ్యం ప్రసాదిస్తాడు. ఎందుకనగా మనస్సు మార్గదర్శకత్వం పొందడం అసలైన విషయం, మనస్సు అనుగుణంగానే  అవయవాలు కూడా ఉంటాయి. అల్లాహ్ ప్రతీది ఎరుగువాడు. అతని ముందు ఏదీ కూడా గుప్తంగా లేదు.

12 ప్రజలారా! అల్లాహ్ కు విధేయులవ్వండి, ఆయన ఆదేశించిన మరియు వారించిన వాటిని విధేయతతో పాటించండి. ప్రవక్త మీకు అల్లాహ్ వైపు నుండి అంద జేసిన వాటికి కూడా విధేయత చూపండి. మీరు అల్లాహ్ మరియు ఆయన ప్రవక్త విధేయత నుండి విముఖులైతే, మీ విముఖత మా ప్రవక్తకు ఏ నష్టం చేకూర్చదు. ఆయన కేవలం సందేశం అంద జేసే బాధ్యతను స్పష్టంగా అందజేసి పూర్తి చేస్తాడు.

13 అల్లాహ్ ఏకైకుడు, ఆయన తప్ప సత్య ఆరాధ్యుడు మరెవ్వడూ లేడు. విశ్వాసులు తమ సర్వ వ్యవహారాల్లో ఏకైక అద్వితీయుడైన అల్లాహ్ మీద నమ్మకం ఉంచుకోని ఆధార పడాలి.

يَـٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوٓا۟ إِنَّ مِنْ أَزْوَٰجِكُمْ وَأَوْلَـٰدِكُمْ عَدُوًّا لَّكُمْ فَٱحْذَرُوهُمْ ۚ
وَإِن تَعْفُوا۟ وَتَصْفَحُوا۟ وَتَغْفِرُوا۟ فَإِنَّ ٱللَّهَ غَفُورٌ رَّحِيمٌ ﴿١٤﴾ إِنَّمَآ أَمْوَٰلُكُمْ
وَأَوْلَـٰدُكُمْ فِتْنَةٌ ۚ وَٱللَّهُ عِندَهُۥٓ أَجْرٌ عَظِيمٌ ﴿١٥﴾ فَٱتَّقُوا۟ ٱللَّهَ مَا ٱسْتَطَعْتُمْ

وَٱسۡمَعُواْ وَأَطِيعُواْ وَأَنفِقُواْ خَيۡرٗا لِّأَنفُسِكُمۡۗ وَمَن يُوقَ شُحَّ نَفۡسِهِۦ فَأُوْلَٰٓئِكَ
هُمُ ٱلۡمُفۡلِحُونَ ١٦ إِن تُقۡرِضُواْ ٱللَّهَ قَرۡضًا حَسَنٗا يُضَٰعِفۡهُ لَكُمۡ وَيَغۡفِرۡ لَكُمۡۚ
وَٱللَّهُ شَكُورٌ حَلِيمٌ ١٧ عَٰلِمُ ٱلۡغَيۡبِ وَٱلشَّهَٰدَةِ ٱلۡعَزِيزُ ٱلۡحَكِيمُ ١٨

14 అల్లాహ్ మరియు ఆయన ప్రవక్తను విశ్వసించిన వారలారా! మీ భార్య/భర్త సంతానాల్లో కొందరు మీకు శత్రువులు, మిమ్మల్ని అల్లాహ్ మార్గం నుండి అడ్డుకుంటారు. ఆయన విధేయతలో మీకు ఆటంకం కలిగిస్తారు. వారి విషయంలో కొంచెం జాగ్రత్త వహించండి. వారికి మీరు విధేయత చూపకండి. మీరు వారి తప్పిదాలను చూసిచడనట్లు ఉండి, మన్నించి, కప్పి పుచ్చుతే నిశ్చయంగా అల్లాహ్ క్షమించేవాడు, కరుణించేవాడు, మీ పాపాలను క్షమిస్తాడు. ఎందుకనగా ఆ పరమపవిత్రుడు గొప్ప మన్నింపు మరియు విశాల కారుణ్యం గలవాడు.

15 మీ ధనసంతానాలు మీ కొరకు ఓ పరీక్ష. ఎవరు ఆయన విధేయతను ఇతరుల విధేయతపై ప్రాధాన్యతనిస్తారో మరియు తన ధనంలో నుండి అల్లాహ్ హక్కును చెల్లిస్తాడో అలాంటి వారికి అల్లాహ్ వద్ద గొప్ప పుణ్యం ఉంది.

16 ఓ విశ్వాసులారా! మీరు మీ శ్రమను, తాహతును అల్లాహ్ భయభీతిలో వ్యయం చేయండి. ప్రవక్త మాటను శ్రద్ధాలోచనతో వినండి. ఆయన ఆజ్ఞలను పాటించండి, నివారణల నుండి దూరంగా ఉండండి. అల్లాహ్ మీకు ప్రసాదించిన దానిలో నుండి ఖర్చు పెట్టండి, ఇందులో మీకు శ్రేయం కలుగుతుంది. అదనపు ధనం ఖర్చు పెట్టడంలో పిసినారితనం చేయకుండా ఉన్న వ్యక్తి రక్షింప బడతాడు. అలాంటి వారె అన్ని మేళ్ళను పొందే విజయధీరులు, ప్రతి కోరికను పొందే సాఫల్యులు.

17 మీరు అల్లాహ్ మార్గంలో మీ ధనాన్ని సంతృప్తితో, స్వచ్ఛంగా ఖర్చు చేస్తే, మీరు ఖర్చు చేసిన దానికి బదులుగా అల్లాహ్ మీకు ఎన్నోరెట్ల పుణ్యాలు ఇస్తాడు. మీ పాపాలు మన్నిస్తాడు. ఖర్చు చేసే వారిని గుర్తించి, వారు ఖర్చు చేసిన దానికి బదులుగా ఉత్తమ ఫలితం వొసంగుతాడు. సహన శీలుడు అనగా ఆయన అవిధేయతకు పాల్పడిన వారిని తొందరగా శిక్షించడు.

18 గతించిన మరియు వర్తమాన కాలం గురించి ఎరిగినవాడు ఆ పరమ పవిత్రుడు. లొంగదీయబడని శక్తిశాలి. తన మాటల్లో, కార్యాల్లో వివేకవంతుడు.

## 65- సూరతుత్ తలాఖ్

يَٰٓأَيُّهَا ٱلنَّبِيُّ إِذَا طَلَّقۡتُمُ ٱلنِّسَآءَ فَطَلِّقُوهُنَّ لِعِدَّتِهِنَّ وَأَحۡصُواْ ٱلۡعِدَّةَۖ وَٱتَّقُواْ
ٱللَّهَ رَبَّكُمۡۖ لَا تُخۡرِجُوهُنَّ مِنۢ بُيُوتِهِنَّ وَلَا يَخۡرُجۡنَ إِلَّآ أَن يَأۡتِينَ بِفَٰحِشَةٖ
مُّبَيِّنَةٖۚ وَتِلۡكَ حُدُودُ ٱللَّهِۚ وَمَن يَتَعَدَّ حُدُودَ ٱللَّهِ فَقَدۡ ظَلَمَ نَفۡسَهُۥۚ لَا
تَدۡرِي لَعَلَّ ٱللَّهَ يُحۡدِثُ بَعۡدَ ذَٰلِكَ أَمۡرٗا ١

1 ప్రవక్తా! మీరు మరియు విశ్వాసులు తమ భార్యలకు విడాకులు ఇవ్వదలుచుకుంటే గడువు ఆరంభంలో విడాకులివ్వండి అంటే ఆమెతో సంభోగం చేయని పరిశుద్ధ స్థితిలో, గర్భం దాల్చనప్పుడు విడాకులివ్వండి. మీరు వారిని తిరిగి ఉంచుకోవాలని అనుకుంటే సమయం తెలియుటకు గడువును బాగా జ్ఞాపకం ఉంచుకోండి. మీ ప్రభువైన అల్లాహ్ తో భయపడండి. విడాకులిచ్చిన స్త్రీలను వారి గడువు అయి పోయేంత వరకు మీరు వారు నివసిస్తున్న ఇంట్లో నుండి వారిని బయటకు తీయకండి. (రుతుస్రావం మొదలుకాని) చిన్న వయసురాళ్ళు, (ఏదైనా కారణంగా) బహిష్టు ఆగిపోయిన స్త్రీలు మరియు గర్భిణిలు తప్ప మిగితా స్త్రీల గడువు మూడు సార్లు బహిష్టు రావడం వారి నిర్ణీతకాలం. వారు స్వయంగా కూడా తమ ఇండ్ల నుండి వెళ్ళ కూడదు. ఎవరైనా వ్యభిచారం లాంటి స్పష్టమైన దుష్కార్యానికి పాల్పడితే తప్ప ఇంటి

నుండి వెళ్ళ గొట్టకూడదు. ఇవి అల్లాహ్ ఆదేశాలు, ఆయన తన దాసుల కొరకు వాటిని ధర్మపరంగా చేశాడు. ఎవరు అల్లాహ్ ఆదేశాలను మితిమీరిపోతారో వారే తమ ఆత్మలపై అన్యాయం చేసుకున్నవారు, తమకు తాము వినాశనానికి గురి చేసుకున్న వారు. విడాకులిచ్చే వ్యక్తి! ఈ విడాకుల తర్వాత అల్లాహ్ నీవు ఆశించని ఏదైనా కొత్త విషయం సృష్టించ వచ్చు, అప్పుడు నీవు ఆమెను కాపురం చేసు కొనుటకు తిరిగి రప్పించుకోవచ్చు.

فَإِذَا بَلَغْنَ أَجَلَهُنَّ فَأَمْسِكُوهُنَّ بِمَعْرُوفٍ أَوْ فَارِقُوهُنَّ بِمَعْرُوفٍ وَأَشْهِدُوا۟ ذَوَىْ
عَدْلٍ مِّنكُمْ وَأَقِيمُوا۟ ٱلشَّهَٰدَةَ لِلَّهِ ذَٰلِكُمْ يُوعَظُ بِهِۦ مَن كَانَ يُؤْمِنُ بِٱللَّهِ
وَٱلْيَوْمِ ٱلْءَاخِرِ وَمَن يَتَّقِ ٱللَّهَ يَجْعَل لَّهُۥ مَخْرَجًا ﴿٢﴾ وَيَرْزُقْهُ مِنْ حَيْثُ لَا
يَحْتَسِبُ وَمَن يَتَوَكَّلْ عَلَى ٱللَّهِ فَهُوَ حَسْبُهُۥٓ إِنَّ ٱللَّهَ بَٰلِغُ أَمْرِهِۦ قَدْ جَعَلَ ٱللَّهُ
لِكُلِّ شَىْءٍ قَدْرًا ﴿٣﴾ وَٱلَّٰٓـِٔى يَئِسْنَ مِنَ ٱلْمَحِيضِ مِن نِّسَآئِكُمْ إِنِ ٱرْتَبْتُمْ
فَعِدَّتُهُنَّ ثَلَٰثَةُ أَشْهُرٍ وَٱلَّٰٓـِٔى لَمْ يَحِضْنَ وَأُو۟لَٰتُ ٱلْأَحْمَالِ أَجَلُهُنَّ أَن يَضَعْنَ
حَمْلَهُنَّ وَمَن يَتَّقِ ٱللَّهَ يَجْعَل لَّهُۥ مِنْ أَمْرِهِۦ يُسْرًا ﴿٤﴾ ذَٰلِكَ أَمْرُ ٱللَّهِ أَنزَلَهُۥٓ
إِلَيْكُمْ وَمَن يَتَّقِ ٱللَّهَ يُكَفِّرْ عَنْهُ سَيِّـَٔاتِهِۦ وَيُعْظِمْ لَهُۥٓ أَجْرًا ﴿٥﴾

(2)-(5) విడాకులివ్వబడిన స్త్రీల గడువు సమాప్తం సమీపించినప్పుడు వారితో ఉత్తమమైన రీతిలో కాపురం చేసుకొనుటకు, వారిపై తగిన రీతిలో ఖర్చు చేయటకు వారిని తిరిగి రప్పించుకోండి లేదా వారి హక్కు సంపూర్ణంగా ఇచ్చేసి, ఏ నష్టం చేకూర్చ కుండా వారిని వదిలిపెట్టండి. తిరిగి కాపురానికి రప్పించుకున్నా లేదా మొత్తానికే విడిచి పెట్టాలని అనుకున్నా మీలో న్యాయశీలురైన ఇద్దరి వ్యక్తులను సాక్షులుగా పెట్టుకోండి. సాక్ష్యుల్లారా! మీరు అల్లాహ్ కొరకు మాత్రమే స్వచ్ఛమైన సాక్ష్యం పలకండి. వేరే ఏ ఉద్దేశ్యంతో కాదు. అల్లాహ్ మీకు ఇచ్చిన ఆదేశం ఇదే, మీలో అల్లాహ్ ను, పరలోక దినాన్ని విశ్వసించే వారికి ఈ ఉపదేశం చేయ బడుతుంది. ఎవరు అల్లాహ్ తో భయపడతారో, దానికనుగుణంగా ఆయన ఇచ్చిన ఆదేశాన్ని పాటిస్తారో, ఆయన వారించిన వాటికి దూరం ఉంటాడో వానికి ప్రతి క్లిష్ట పరిస్థితి నుండి బయటకు పడే అవకాశం కలిగిస్తాడు, అతను ఆలోచించలేని, ఊహాకు అందని చోటు నుండి ఉపాధి మార్గాలను సుగమం చేస్తాడు. ఎవరు అల్లాహ్ ను నమ్ముకుంటారో, అతనికి కావలసిన సర్వవ్యవహారాల్లో అల్లాహ్ యే చాలు. నిశ్చయంగా అల్లాహ్ తన పని పూర్తి చేసి తీరుతాడు, ఆయన నుండి ఏదీ తప్పిపోదు, ఎవరి ఏ అవసరం ఆయనను లొంగదీయదు. అల్లాహ్ ప్రతీదానికి ఓ గడువును నిర్ణయించాడు, అది అక్కడికి చేరుకోక తప్పదు, అన్నింటికీ ఒక లెక్కను నిర్ణయించాడు దానిని దాటలేరు.

أَسْكِنُوهُنَّ مِنْ حَيْثُ سَكَنتُم مِّن وُجْدِكُمْ وَلَا تُضَآرُّوهُنَّ لِتُضَيِّقُوا۟ عَلَيْهِنَّ وَإِن
كُنَّ أُو۟لَٰتِ حَمْلٍ فَأَنفِقُوا۟ عَلَيْهِنَّ حَتَّىٰ يَضَعْنَ حَمْلَهُنَّ فَإِنْ أَرْضَعْنَ لَكُمْ
فَـَٔاتُوهُنَّ أُجُورَهُنَّ وَأْتَمِرُوا۟ بَيْنَكُم بِمَعْرُوفٍ وَإِن تَعَاسَرْتُمْ فَسَتُرْضِعُ لَهُۥٓ أُخْرَىٰ
﴿٦﴾ لِيُنفِقْ ذُو سَعَةٍ مِّن سَعَتِهِۦ وَمَن قُدِرَ عَلَيْهِ رِزْقُهُۥ فَلْيُنفِقْ مِمَّآ ءَاتَىٰهُ ٱللَّهُ لَا
يُكَلِّفُ ٱللَّهُ نَفْسًا إِلَّا مَآ ءَاتَىٰهَا سَيَجْعَلُ ٱللَّهُ بَعْدَ عُسْرٍ يُسْرًا ﴿٧﴾

(6) విడాకులివ్వబడిన వారిలో వయసు పైబడిన కారణంగా బహిష్టు ఆగిపోయిన స్త్రీల గడువు విషయం లో మీకు అనుమానం ఏర్పడితే, ఎలాంటి ఆదేశం కావచ్చో అని సందేహిస్తే, తెలుసుకోండి! వారి గడువు మూడు నెలలు, అలాగే రుతుస్రావం మొదలుకొని

చిన్న వయసురాళ్ల గడువు కూడా మూడు నెలలే. ఇక గర్భిణి స్త్రీల గడువు వారు ప్రసవించే వరకు ఉంటుంది. ఎవరు అల్లాహ్ తో భయ పడతారో, ఆయన ఆదేశాలను అమలు పరుస్తాడో, అల్లాహ్ ఇహపరాల్లో అతని వ్యవహారాలు అన్నిటినీ సులభపరుస్తాడు.

7 తలాఖ్ మరియు గడువు విషయంలో ప్రస్తావించ బడిన విషయాలు మరియు అల్లాహ్ ఆదేశాలు ఓ ప్రజలారా! మీరు తెలుసుకోవాలి. ఎవరు అల్లాహ్ తో భయపడుతూ, పాపకార్యాల నుండి దూరముంటాడో, ఆయన విధులను నిర్వహిస్తాడో అతని పాపాలు మన్నించబడతాయి. పరలోకంలో పుణ్యంపలం ఇస్తాడు. ఇంకా అతనిని స్వర్గంలో ప్రవేశింపజేస్తాడు.

وَكَأَيِّن مِّن قَرۡيَةٍ عَتَتۡ عَنۡ أَمۡرِ رَبِّهَا وَرُسُلِهِۦ فَحَاسَبۡنَٰهَا حِسَابٗا شَدِيدٗا
وَعَذَّبۡنَٰهَا عَذَابٗا نُّكۡرٗا ٨ فَذَاقَتۡ وَبَالَ أَمۡرِهَا وَكَانَ عَٰقِبَةُ أَمۡرِهَا خُسۡرًا
٩ أَعَدَّ ٱللَّهُ لَهُمۡ عَذَابٗا شَدِيدٗاۖ فَٱتَّقُواْ ٱللَّهَ يَٰٓأُوْلِي ٱلۡأَلۡبَٰبِ ٱلَّذِينَ ءَامَنُواْۚ
قَدۡ أَنزَلَ ٱللَّهُ إِلَيۡكُمۡ ذِكۡرٗا ١٠ رَّسُولٗا يَتۡلُواْ عَلَيۡكُمۡ ءَايَٰتِ ٱللَّهِ مُبَيِّنَٰتٖ
لِّيُخۡرِجَ ٱلَّذِينَ ءَامَنُواْ وَعَمِلُواْ ٱلصَّٰلِحَٰتِ مِنَ ٱلظُّلُمَٰتِ إِلَى ٱلنُّورِۚ وَمَن
يُؤۡمِنۢ بِٱللَّهِ وَيَعۡمَلۡ صَٰلِحٗا يُدۡخِلۡهُ جَنَّٰتٖ تَجۡرِي مِن تَحۡتِهَا ٱلۡأَنۡهَٰرُ
خَٰلِدِينَ فِيهَآ أَبَدٗاۖ قَدۡ أَحۡسَنَ ٱللَّهُ لَهُۥ رِزۡقًا ١١

8 విడాకులు పొందిన స్త్రీలను వారి గడువు కాలంలో మీ శక్తి మేరకు మీరు ఉండే చోటే ఉంచండి. నివాస విషయంలో వారిని ఇబ్బందులకు గురి చేసే ఉద్దేశ్యంతో వారికి ఏ నష్టం చేకూర్చకండి, మీరు విడాకులిచ్చిన స్త్రీలు గనక గర్భిణీలు అయితే, వారి గడవు కాలంలో వారు ప్రసవించే వరకు వారి ఖర్చు భరిస్తూ ఉండండి. మీ కోరిక మేరకు మీ సంతానానికి వారు పాలు త్రాపిస్తున్నందుకు వారికి వారి సంపూర్ణ వేతనం చెల్లించండి. పరస్పరం ఉదార గుణంతో, ఇష్టపూర్వకంగా ఒకరినొకరు ఆదేశించు కోండి, సంప్రదింపులు చేసుకోండి. కన్నతల్లి పాలు త్రాపించుటకు ఒప్పందం కుదరకపోతే, విడాకులు పొందిన కన్న తల్లి కాకుండా పాలు త్రాపించే మరో స్త్రీ పాలు త్రాపించాలి. ఆమె ఖర్చులు తండ్రి భరించాలి.

9 భర్త అల్లాహ్ అతనికి ప్రసాదించిన మేరకే విడాకులు పొందిన తన భార్యపై మరియు ఆమెతో కలిగిన అతని సంతానంపై తన శక్తి ప్రకారం ఖర్చు పెట్టాలి. మరెవరైతే ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నాడో అనగా బీదవాడు, అతనికి అల్లాహ్ ఎంత స్తోమత ప్రసాదించాడో అంతలోనే ఖర్చు పెట్టాలి. ధనికునిపై ఉన్నంత భారం బీదవానిపై లేదు. అల్లాహ్ కష్టకాలం, పేదరికం తర్వాత వెసులు బాటు, సిరిసంపదలు కలుగజేస్తాడు.

10 అనేక నగరవాసులు అల్లాహ్ మరియు ఆయన ప్రవక్త ఆజ్ఞలను ఉల్లంఘించారు. తలబిరుసుతనం మరియు అవిశ్వాసంలో మితిమీరి పోయారు. ఇహలోకంలో వారి ఆచరణల లెక్క కఠినంగా తీసుకున్నాం. ఘోరాతిఘోరమైన శిక్ష వారికి విధించాం. వారి అవిశ్వాసం, తిరుగుబాటుతనం శిక్ష అనుభవించారు. వారి అవిశ్వాస శిక్ష వినాశనం, నష్టమే ఉంది. ఆ తర్వాత మరే నష్టం లేదు.

11 మితిమీరిన మరియు అల్లాహ్, ఆయన ప్రవక్త ఆజ్ఞలకు వ్యతిరేకించిన వారి కొరకు ఎంతో కఠినమైన శిక్షను అల్లాహ్ సిద్ధం చేశాడు. కనుక అల్లాహ్ మరియు ఆయన ప్రవక్తను సత్యంగా నమ్మి, ఆయన ధర్మప్రకారం ఆచరించిన బుద్ధిమంతుల్లారా! మీరు అల్లాహ్ కు భయపడండి, ఆయన ఆగ్రహానికి గురి కాకుండా ఉండండి. విశ్వాసులారా! అల్లాహ్ మీ వైపుకు ఒక జ్ఞాపికను పంపాడు. దాని ద్వారా మిమ్మల్ని ఉపదేశిస్తున్నాడు. అల్లాహ్ పై విశ్వాసం మరియు ఆయన విధేయతను పాటించాలని గుర్తు చేస్తున్నాడు. ఈ జ్ఞాపిక ప్రవక్తయే. ఆయన మీ ముందు అల్లాహ్ వచనాలను పఠిస్తున్నాడు. ఆ ఆయతుల్లో సత్యం

అనేది మిథ్యంతో వేరు చేసి స్పష్టంగా తెలుపబడింది. ఎందుకనగా అల్లాహ్ ను ఆయన ప్రవక్తను సత్యంగా నమ్మి, అల్లాహ్ ఇచ్చిన ఆదేశాల్ని, ప్రవక్త విధేయతను పాటించిన వారిని అవిశ్వాస అంధకారాల్లో నుండి తీసి విశ్వాస వెలుగు లోకి తీసుకు రావాలని తలిచాడు. ఎవరు అల్లాహ్ ను విశ్వసించి, సత్కార్యాలు చేస్తారో అల్లాహ్ అతనిని స్వర్గాల్లో ప్రవేశింప జేస్తాడు, వాటి క్రింది నుండి సెలయేళ్ళు ప్రవహిస్తూ ఉంటాయి, వారు  కలకాలం వాటిలో ఉంటారు. విశ్వాసుడైన, సత్కార్యాలు చేసేవాని కొరకు అల్లాహ్ స్వర్గంలో ఉత్తమ ఉపాధిని ప్రసాదిస్తాడు.

ٱللَّهُ ٱلَّذِى خَلَقَ سَبْعَ سَمَٰوَٰتٍ وَمِنَ ٱلْأَرْضِ مِثْلَهُنَّ يَتَنَزَّلُ ٱلْأَمْرُ بَيْنَهُنَّ لِتَعْلَمُوٓا۟
أَنَّ ٱللَّهَ عَلَىٰ كُلِّ شَىْءٍ قَدِيرٌ وَأَنَّ ٱللَّهَ قَدْ أَحَاطَ بِكُلِّ شَىْءٍ عِلْمًۢا ١٢

(12) ఏకైక అల్లాహ్ సప్త భామ్యాకాశాలను సృజించాడు. ఆజ్ఞను అవతరింప జేశాడు, దాని నుండి తన ప్రవక్తలకు వహీ చేస్తాడు మరియు భూమ్యాకాశాల మధ్యలో తన సృష్టిలో సర్వవ్యవహారం నడుపు తాడు. ప్రజలారా! అల్లాహ్ సర్వశక్తి మంతుడు, అతనిని లొగదీసేదేదీ లేదు, మరియు అల్లాహ్ తన జ్ఞానంతో ప్రతి దానిని పరివేష్ఠించి ఉన్నాడు. ఆయన జ్ఞానం, శక్తి పరిధి నుండి ఏదీ బయటకు పోలేదు.

## 66- సూరతుత్ తహ్రీమ్

يَٰٓأَيُّهَا ٱلنَّبِىُّ لِمَ تُحَرِّمُ مَآ أَحَلَّ ٱللَّهُ لَكَ ۖ تَبْتَغِى مَرْضَاتَ أَزْوَٰجِكَ ۚ وَٱللَّهُ غَفُورٌ
رَّحِيمٌ ١ قَدْ فَرَضَ ٱللَّهُ لَكُمْ تَحِلَّةَ أَيْمَٰنِكُمْ ۚ وَٱللَّهُ مَوْلَىٰكُمْ ۖ وَهُوَ ٱلْعَلِيمُ
ٱلْحَكِيمُ ٢ وَإِذْ أَسَرَّ ٱلنَّبِىُّ إِلَىٰ بَعْضِ أَزْوَٰجِهِۦ حَدِيثًا فَلَمَّا نَبَّأَتْ بِهِۦ وَأَظْهَرَهُ
ٱللَّهُ عَلَيْهِ عَرَّفَ بَعْضَهُۥ وَأَعْرَضَ عَنۢ بَعْضٍ ۖ فَلَمَّا نَبَّأَهَا بِهِۦ قَالَتْ مَنْ أَنۢبَأَكَ
هَٰذَا ۖ قَالَ نَبَّأَنِىَ ٱلْعَلِيمُ ٱلْخَبِيرُ ٣ إِن تَتُوبَآ إِلَى ٱللَّهِ فَقَدْ صَغَتْ قُلُوبُكُمَا ۖ
وَإِن تَظَٰهَرَا عَلَيْهِ فَإِنَّ ٱللَّهَ هُوَ مَوْلَىٰهُ وَجِبْرِيلُ وَصَٰلِحُ ٱلْمُؤْمِنِينَ ۖ وَٱلْمَلَٰٓئِكَةُ
بَعْدَ ذَٰلِكَ ظَهِيرٌ ٤ عَسَىٰ رَبُّهُۥٓ إِن طَلَّقَكُنَّ أَن يُبْدِلَهُۥٓ أَزْوَٰجًا خَيْرًا مِّنكُنَّ
مُسْلِمَٰتٍ مُّؤْمِنَٰتٍ قَٰنِتَٰتٍ تَٰٓئِبَٰتٍ عَٰبِدَٰتٍ سَٰٓئِحَٰتٍ ثَيِّبَٰتٍ وَأَبْكَارًا ٥

(1) ప్రవక్తా! అల్లాహ్ నీ కొరకు ధర్మసమ్మతం చేసిన దానిని నీవు ఎందుకు నీపై నిషిద్ధ పరుచు కుంటు న్నావు, నీ భార్యల ప్రసన్నత, ఇష్టాన్ని కోరు తున్నావా? అల్లాహ్ నిన్ను అమితంగా క్షమించే వాడు, అపారంగా కరుణించేవాడు.

(2) విశ్వాసులారా! పరిహారం చెల్లించి, మీ ప్రమాణాలను ఉపసంహరించుకోటాన్ని అల్లాహ్ మీకు ధర్మసమ్మతంగా చేశాడు, ఆ పరిహారం ఇది:  పది మంది పేదలకు అన్నం పెట్టడం, లేదా వారికి దుస్తులు ధరించడం, లేదా ఒక బానిసను విడుదల చేయడం. అలా చేయలేని వారు మూడు రోజుల ఉపవాసం ఉండడం. అల్లాహ్ మీకు సహాయకుడు, మీ వ్యవహారాలు నడుపువాడు. మీకు ఎందులో మేలుందో దానిని బాగా ఎరుగువాడు, పిదప దానిని మీ కొరకు ధర్మపరమని తెలుపేవాడు. తన సర్వ మాటల్లో, కార్యాల్లో వివేకవంతుడు.

(3) ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తన భార్య హఫ్సా రదియల్లాహు అన్హాకు ఒక రహస్య విషయం చెప్పినప్పుడు, ఆమె దానిని ఆయిషా రదియల్లాహు అన్హాకు చెప్పింది. ఆమె గుట్టు రట్టు చేసిన వ్యవహారాన్ని అల్లాహ్ ప్రవక్తకు తెలిపాడు. ఆయన హఫ్సా తెలిపిన కొన్ని విషయాల్ని  ఆమె (హఫ్సా)కు తెలిపారు. మరికొన్నింటిని ఆమె గౌరవం కొరకు ఆమెకు తెలియజేయ లేదు. ఎప్పుడైతే ప్రవక్త ఆమెకు కొంతమాట చెప్పారో, అప్పుడు ఆమె 'ఇవన్నీ మీకు ఎవరు తెలియజేశారు?' అడిగింది. ప్రవక్త నెమ్మదిగా ఇలా  అన్నారుః అన్నీ తెలిసిన, సర్వమూ ఎరిగిన అల్లాహ్ నాకు తెలియజేసాడు, ఆయనకు ఏదీ దాగిలేదు అని చెప్పారు.

4 గుట్టును బహిర్గతం చేయడం లాంటి ఈ పని ప్రవక్తకు ఇష్టం లేనిది, అలాంటి దానిపైపు మీరిద్దరూ మొగ్గారు గనక తౌబా చేయడం మీరిద్దరిపై విధిగా అయిపోయింది. కాబట్టి మీరిద్దరు అల్లాహ్ వద్ద తౌబా చేయండి (పశ్చాత్తాప పడి, క్షమాపణ కోరండి). మీరు గనక పరస్పరం ఆయనకు వ్యతిరేకంగా, ఆయనకు బాధ కలిగించే విషయంలో పరస్పరం సహాయం చేసుకుంటూ ఉంటే, నిశ్చయంగా అల్లాహ్, ఆయన రక్షకుడు, సహాయకుడు. అల్లాహ్ తర్వాత జిబ్రీల్ మరియు విశ్వాసులైన పుణ్యాత్ములు, ఇంకా దైవదూతలు ఆయనకు సహాయకులు. ఆయన్ని బాధించే, ఆయనతో శతృత్వం పెంచుకునే వారికి వ్యతిరేకంగా ఆయనకు మద్దతుదారులు వీరు.

5 ప్రవక్త భార్యల్లారా! ప్రవక్త గనక మీకు విడాకులిస్తే, ఆయన ప్రభువు మీకు బదులుగా మీకంటే ఉత్తమ స్త్రీలతో ఆయనకు వివాహం చేస్తాడు. వారు అల్లాహ్ ఆజ్ఞలకు సంపూర్ణంగా శిరసావహించేవారు. అల్లాహ్ ను, ఆయన ప్రవక్తను విశ్వసించేవారు, అల్లాహ్ కు విధేయత చూపేవారు, అల్లాహ్ కు ఇష్టమైన ఆయన విధేయతా మార్గం వైపుకు మరలేవారు, అధికంగా అల్లాహ్ ను ఆరాధించేవారు, ఉపవాసముండేవారు. వారిలో కొందరు వితంతువులుంటారు మరికొందరు కన్యలుంటారు.

يَـٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوا۟ قُوٓا۟ أَنفُسَكُمْ وَأَهْلِيكُمْ نَارًا وَقُودُهَا ٱلنَّاسُ وَٱلْحِجَارَةُ
عَلَيْهَا مَلَـٰٓئِكَةٌ غِلَاظٌ شِدَادٌ لَّا يَعْصُونَ ٱللَّهَ مَآ أَمَرَهُمْ وَيَفْعَلُونَ مَا يُؤْمَرُونَ
٦ يَـٰٓأَيُّهَا ٱلَّذِينَ كَفَرُوا۟ لَا تَعْتَذِرُوا۟ ٱلْيَوْمَ ۖ إِنَّمَا تُجْزَوْنَ مَا كُنتُمْ تَعْمَلُونَ ٧
يَـٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوا۟ تُوبُوٓا۟ إِلَى ٱللَّهِ تَوْبَةً نَّصُوحًا عَسَىٰ رَبُّكُمْ أَن يُكَفِّرَ
عَنكُمْ سَيِّـَٔاتِكُمْ وَيُدْخِلَكُمْ جَنَّـٰتٍ تَجْرِى مِن تَحْتِهَا ٱلْأَنْهَـٰرُ يَوْمَ لَا
يُخْزِى ٱللَّهُ ٱلنَّبِىَّ وَٱلَّذِينَ ءَامَنُوا۟ مَعَهُۥ ۖ نُورُهُمْ يَسْعَىٰ بَيْنَ أَيْدِيهِمْ وَبِأَيْمَـٰنِهِمْ
يَقُولُونَ رَبَّنَآ أَتْمِمْ لَنَا نُورَنَا وَٱغْفِرْ لَنَآ ۖ إِنَّكَ عَلَىٰ كُلِّ شَىْءٍ قَدِيرٌ ٨

6 అల్లాహ్ ను, ఆయన ప్రవక్తను సత్యంగా నమ్మిన వారలారా! మరియు ఆయన ధర్మాన్ని పాటించిన వారలారా! అల్లాహ్ ఆదేశించిన దానిని ఆచరించి, వారించిన దానిని వదలుకొని మిమ్మల్ని మీరు కాపాడుకోండి, వేటితో తమను కాపాడుకుంటున్నారో వాటి ద్వారానే మీ ఇల్లాలు పిల్లల్ని నరకం నుండి కాపాడండి. మనుషులు మరియు రాళ్ళే ఆ నరకాగ్ని ఇంధనం. అందులో పడ్డ వారిని శిక్షించ డానికి అక్కడ ఉన్నవారు బలశాలి దూతలు, నరక వాసులతో వారి వ్యవహారం చాలా కర్కశంగా ఉంటుంది. అల్లాహ్ ఆజ్ఞను రవ్వంత జవదాటరు. ఏ ఆదేశం ఇవ్వబడుతుందో దానిని అమలుపరుస్తారు.

7 అల్లాహ్ మాత్రమే సత్యఆరాధ్యుడు అన్న విషయాన్ని తిరస్కరించి, ఆయన్ను విశ్వసించని వారు నరకంలో ప్రవేశిస్తున్నప్పుడు ఇలా అనబడు తుంది: ఈనాడు మీరే సాకులు వెతక్కండి. ఇహ లోకంలో చేసిన కర్మల ఫలమే పొందు తున్నారు.

8 అల్లాహ్ ను, ఆయన ప్రవక్తను సత్యంగా నమ్మిన వారలారా! మరియు ఆయన ధర్మాన్ని పాటించిన వారలారా! మీరు మీ పాపాల నుండి అల్లాహ్ విధేయత వైపునకు మరలండి. ఆ మరలింపు ఎలా ఉండాలంటే ఆ తర్వాత ఇక ఏ అవిధేయత ఉండ కూడదు. మీ ప్రభువు మీ చెడు కార్యాలను తుడిచి వేస్తాడు. మిమ్మల్ని స్వర్గాల్లో ప్రవేశింప జేస్తాడు, వాటిలో ఉన్న భవనాల క్రింది నుండి సెలయేళ్ళు ప్రవహిస్తూ ఉంటాయి. ఆ రోజు అల్లాహ్ తన ప్రవక్తను మరియు ఆయనతో ఉన్న విశ్వాసులను అవమాన పరచడు. వారిని శిక్షించడు, వారి గౌరవ పదాలను ఉన్నతం చేస్తాడు. వారి కాంతి వారి ముందు, కుడి ప్రక్కన నడుస్తూ ఉంటుంది. అప్పుడు వారిలా అంటూ ఉంటారు: ఓ మా ప్రభువా! మేము వంతెన దాటి, మేము స్వర్గం వైపనకు వెళ్లే వరకు మా కాంతిని మా కొరకు పరిపూర్ణం గావించు, మమ్మల్ని

క్షమించు, మా పాపాల్ని మన్నించి, కప్పిపుచ్చు. నిశ్చయంగా నీవు సర్వశక్తిమంతుడవు

يَـٰٓأَيُّهَا ٱلنَّبِيُّ جَٰهِدِ ٱلْكُفَّارَ وَٱلْمُنَٰفِقِينَ وَٱغْلُظْ عَلَيْهِمْ ۚ وَمَأْوَىٰهُمْ جَهَنَّمُ ۖ وَبِئْسَ ٱلْمَصِيرُ ﴿٩﴾ ضَرَبَ ٱللَّهُ مَثَلًا لِّلَّذِينَ كَفَرُوا۟ ٱمْرَأَتَ نُوحٍ وَٱمْرَأَتَ لُوطٍ ۖ كَانَتَا تَحْتَ عَبْدَيْنِ مِنْ عِبَادِنَا صَٰلِحَيْنِ فَخَانَتَاهُمَا فَلَمْ يُغْنِيَا عَنْهُمَا مِنَ ٱللَّهِ شَيْـًٔا وَقِيلَ ٱدْخُلَا ٱلنَّارَ مَعَ ٱلدَّٰخِلِينَ ﴿١٠﴾

9 ఓ ప్రవక్త! అవిశ్వాసాన్ని బహిరంగంగా ప్రకటించిన వారితో యుద్ధం చేయి, వారితో ఖడ్గం ద్వారా పోరాడు. మరెవరైతే అవిశ్వాసాన్ని దాచి, లోలోపల ఉంచారో, వారితో నిదర్శనాల ద్వారా పోరాడు, అలాగే హద్దులను మరియు ధర్మచిహ్నాలను స్థాపించడం ద్వారా. వారితో పోరాడే సందర్భంలో ఇద్దరిలో ప్రతి ఒక్కరితో కఠినత్వాన్ని పాటించు. పరలోకంలో చేరే వారి నివాసం నరకం. వారు తిరిగి వెళ్ళే ఆ స్థలం ఎంతో చెడ్డది.

10 ముస్లింలతో అవిశ్వాసుల స్థితిగతులు, సామీప్యం, వ్యవహారం ఎంత బాగున్నా, అవిశ్వాసం కారణంగా వారికి ఏమీ ప్రయోజనం చేకూర్చవన్న ఉదాహరణ అల్లాహ్ ప్రవక్త నూహ్ అలైహిస్సలాం మరియు లూత్ అలైహిస్సలాం భార్యల విషయంలో తెలిపాడు: వారిద్దరు మా పుణ్య దాసులకు భార్యలుగా ఉండిరి, వారిద్దరు తమ భర్తల ధర్మంపై ఉండక, ధర్మం పట్ల ద్రోహానికి పాల్పడ్డారు. అవిశ్వాసానికి ఒడిగట్టారు. అందుచేత వారిద్దరి భర్తలు ప్రవక్తలైనప్పటికీ తమ భార్యలను అల్లాహ్ శిక్ష నుండి ఏ మాత్రం కాపాడ లేక పోయారు. వారి భార్యలతో ఇలా అనబడింది: నరకంలో ప్రవేశించే వారితో మీరిద్దరు కూడా ప్రవేశించండి. ఈ గుణపాఠం ఏమిటంటే ప్రవక్తల, పుణ్యాత్ముల సాన్నిహిత్యం ఉన్నప్పటికీ అవిశ్వాసం మరియు చెడు కర్మలు కలిగిన వారికి ఆ సాన్నిహిత్యం ఏమీ ప్రయోజనం చేకూర్చదు.

وَضَرَبَ ٱللَّهُ مَثَلًا لِّلَّذِينَ ءَامَنُوا۟ ٱمْرَأَتَ فِرْعَوْنَ إِذْ قَالَتْ رَبِّ ٱبْنِ لِى عِندَكَ بَيْتًا فِى ٱلْجَنَّةِ وَنَجِّنِى مِن فِرْعَوْنَ وَعَمَلِهِۦ وَنَجِّنِى مِنَ ٱلْقَوْمِ ٱلظَّٰلِمِينَ ﴿١١﴾ وَمَرْيَمَ ٱبْنَتَ عِمْرَٰنَ ٱلَّتِىٓ أَحْصَنَتْ فَرْجَهَا فَنَفَخْنَا فِيهِ مِن رُّوحِنَا وَصَدَّقَتْ بِكَلِمَٰتِ رَبِّهَا وَكُتُبِهِۦ وَكَانَتْ مِنَ ٱلْقَٰنِتِينَ ﴿١٢﴾

11 ఏ విశ్వాసులైతే అల్లాహ్ ను సత్యంగా నమ్మి, కేవలం ఆయనను మాత్రమే ఆరాధించారో, ఆయన ధర్మం ప్రకారం ఆచరించారో వారు ప్రాపంచిక విషయాల్లో అవిశ్వాసులతో ఉత్తమ సంబంధం పెట్టుకున్నా అది వారికి ఏ నష్టం చేకూర్చదు అన్న దానికి దృష్టాంతం ఫిర్ఔన్ భార్యతో ఇస్తున్నాడు. అల్లాహ్ ను తిరస్కరించే కఠిన శత్రువుడి వివాహ బంధంలో ఆమె ఉండింది. ఐతే ఆమె విశ్వాసురాలు. (ఫిర్ఔన్ ఆమెను శిక్షిస్తున్నప్పుడు ఆమె ఇలా వేడుకుంది) ఓ ప్రభువా! నీ వద్ద స్వర్గంలో నాకో గృహం నిర్మించు. ఫిర్ఔన్ ప్రాభల్యం నుండి, ఆతని పరీక్ష నుండి ఇంకా ఆయన నుండి ఏ చెడు కార్యాలు వెలువడు తున్నాయో వాటి నుండి నన్ను కాపాడుకో, అత్యాచారం, దుర్మార్గంలో అతనికి మద్దతిస్తున్న అతని అనుచరుల నుండి వారి శిక్ష నుండి కూడా నన్ను కాపాడు.

12 విశ్వాసులకు అల్లాహ్ ఇమ్రాన్ కుమార్తె అయిన మర్యం ఉదాహరణ ఇస్తున్నాడు. ఆమె తన మానాన్ని కాపాడుకుంది, వ్యభిచారానికి చాలా దూరంగా ఉండింది. అల్లాహ్ జిబ్రీల్ అలైహిస్సలాంను ఆదేశించాడు ఆమె చొక్కా జేబులో ఊదాలని, ఊదిన ఆ గాలి ఆమె గర్భానికి చేరింది. ఈసా అలైహిస్సలాం తో గర్భందాల్చింది. ఆమె తన ప్రభువు పలుకులను సత్యంగా నమ్మింది. ఆయన తన దాసుల కొరకు చేసిన ధార్మిక ఆదేశాలను ఆచరించింది. ఇంకా తన ప్రవక్తలపై అవతరింప జేసిన గ్రంథాల్ని కూడా విశ్వసించింది. ఆమె ఆయన విధేయుల్లోని ఒకామె.

# 67- సూరతుల్ ముల్క్

تَبَٰرَكَ ٱلَّذِى بِيَدِهِ ٱلْمُلْكُ وَهُوَ عَلَىٰ كُلِّ شَىْءٍ قَدِيرٌ ﴿١﴾ ٱلَّذِى خَلَقَ ٱلْمَوْتَ وَٱلْحَيَوٰةَ
لِيَبْلُوَكُمْ أَيُّكُمْ أَحْسَنُ عَمَلًا ۚ وَهُوَ ٱلْعَزِيزُ ٱلْغَفُورُ ﴿٢﴾ ٱلَّذِى خَلَقَ سَبْعَ سَمَٰوَٰتٍ
طِبَاقًا ۖ مَّا تَرَىٰ فِى خَلْقِ ٱلرَّحْمَٰنِ مِن تَفَٰوُتٍ ۖ فَٱرْجِعِ ٱلْبَصَرَ هَلْ تَرَىٰ مِن فُطُورٍ ﴿٣﴾ ثُمَّ
ٱرْجِعِ ٱلْبَصَرَ كَرَّتَيْنِ يَنقَلِبْ إِلَيْكَ ٱلْبَصَرُ خَاسِئًا وَهُوَ حَسِيرٌ ﴿٤﴾ وَلَقَدْ زَيَّنَّا ٱلسَّمَآءَ
ٱلدُّنْيَا بِمَصَٰبِيحَ وَجَعَلْنَٰهَا رُجُومًا لِّلشَّيَٰطِينِ ۖ وَأَعْتَدْنَا لَهُمْ عَذَابَ ٱلسَّعِيرِ ﴿٥﴾

1 అల్లాహ్ యొక్క శుభాలు, ఆయన అనుగ్రహాలు సర్వసృష్టిపై అనేకం ఉన్నాయి. ఆయన చేతిలోనే ఇహపరాల రాజ్యం ఉంది. ఆయనే వాటికి అధికారి. వాటిలో ఆయన ఆదేశాలు, తీర్పులు జరుగుతాయి. ఆయన సర్వశక్తిమంతుడు. ఈ ఆయతులో అల్లాహ్ కు చేయి ఉందని, అది ఆయనకు తగిన రీతిలో ఉందని తెలిసింది.

2 ఓ ప్రజలారా! మీలో ఎవరు ఉత్తమమైన మరియు నైర్మల్యమైన కార్యాలు చేస్తాడో పరీక్షించ డానికి ఆయనే జీవన్మరణాలను సృజించాడు. ఆయన సర్వశక్తిమంతుడు, ఆయనను లొంగదీయునదేదీ లేదు. తన దాసులలో పశ్చాత్తాపపడు వారినీ అమితం గా క్షమించేవాడు. ఈ ఆయతులో సత్కార్యాల ప్రోత్సాహం మరియు దుష్కార్యాల నిరోధన ఉంది.

3 ఆయన ఒకదానిపై ఒకటి సప్తాకాశాలను సృజించాడు. ఓ వీక్షించేవాడా! కరుణామయుని సృష్టిలో నీవు ఏలాంటి భేదం, వ్యత్యాసం చూడవు. మరోసారి నీవు కన్నెత్తి చూడు, ఆకాశంలో ఏదైనా పగుళ్ళు, చీలికలు కనిపిస్తున్నాయా?

4 మళ్ళీ మళ్ళీ నీవు దృష్టిని సారించి చూడు, నీ దృష్టి అలసిసొలసి, పరాభవం పాలై, ఏ చిన్న లోపం చూడకుండానే తిరిగి వస్తుంది.

5 మేము మీ కళ్ళకు కనిపించే సమీప ఆకాశాన్ని బ్రహ్మాండమైన మెరిసే నక్షత్రాలతో అలంకరించాము. మేము వాటిని షైతానులలో దొంగతనంగా వినేవారి కొరకు కాల్చి వేసే అగ్నిజ్వాలలుగా చేశాము. వారి కొరకు నరకంలో మండుతున్న అగ్ని శిక్ష ఉంది. దాని వేడి వారికి తాకుతుంది.

وَلِلَّذِينَ كَفَرُوا۟ بِرَبِّهِمْ عَذَابُ جَهَنَّمَ ۖ وَبِئْسَ ٱلْمَصِيرُ ﴿٦﴾ إِذَآ أُلْقُوا۟ فِيهَا سَمِعُوا۟
لَهَا شَهِيقًا وَهِىَ تَفُورُ ﴿٧﴾ تَكَادُ تَمَيَّزُ مِنَ ٱلْغَيْظِ ۖ كُلَّمَآ أُلْقِىَ فِيهَا فَوْجٌ سَأَلَهُمْ
خَزَنَتُهَآ أَلَمْ يَأْتِكُمْ نَذِيرٌ ﴿٨﴾ قَالُوا۟ بَلَىٰ قَدْ جَآءَنَا نَذِيرٌ فَكَذَّبْنَا وَقُلْنَا مَا نَزَّلَ ٱللَّهُ
مِن شَىْءٍ إِنْ أَنتُمْ إِلَّا فِى ضَلَٰلٍ كَبِيرٍ ﴿٩﴾ وَقَالُوا۟ لَوْ كُنَّا نَسْمَعُ أَوْ نَعْقِلُ مَا كُنَّا فِىٓ
أَصْحَٰبِ ٱلسَّعِيرِ ﴿١٠﴾ فَٱعْتَرَفُوا۟ بِذَنۢبِهِمْ فَسُحْقًا لِّأَصْحَٰبِ ٱلسَّعِيرِ ﴿١١﴾

6 తమ ప్రభువును తిరస్కరించిన అవిశ్వాసులకు నరకశిక్ష ఉంది. నరకం వారి కొరకు చాలా చెడ్డ స్థానం.

7 ఈ అవిశ్వాసులు నరకంలో వేయబడినప్పుడు అది చాలా ఘోరంగా ఉడుకుతూ ఉంటుంది దాని భయంకరమైన శబ్దం వారు వింటారు.

8 అవిశ్వాసులపై దానికున్న ఎనలేని ఆగ్రహం వల్ల అది బ్రద్దలై పోయినట్లుంటుంది. ప్రతిసారి మానవుల సమూహం అందులో వేయబడినప్పుడల్లా అక్కడ నియమించబడిన దూతలు గంభీరంగా అడుగుతారుః ఇప్పుడు మీరు పడి ఉన్న ఈ నరకశిక్ష నుండి హెచ్చరించుటకు ఇహలోకంలో ప్రవక్త రాలేదా?

9 వారు ఇలా సమాధానం పలుకుతారు: ఎందుకు రాలేదు? అల్లాహ్ ప్రవక్తలు వచ్చారు, మమ్మల్ని హెచ్చరించారు, కాని మేము వారిని తిరస్కరించాము, ఆయన తీసుకొచ్చిన

ఆయతుల గురించి ఇలా అన్నాము: అల్లాహ్ ఏ మనిషిపై ఏ విషయమూ అవతరింప జేయలేదు. ఓ ప్రవక్తలు అనుకునే వారలారా! మీరు సత్యానికి, ధర్మానికి ఆమడ దూరంలో ఉన్నారు.

10 వారు అంగీకరిస్తూ ఇలా అంటారు: సత్యాన్ని అన్వేషించేవారిగా మేము విని ఉంటే, ఏ పిలుపు మాకు ఇవ్వబడేదో దానిపై యోచించి ఉంటే, మేము నరకవాసుల్లో చేరిఉండేవాళ్ళల్లో కాకుంటిమి.

11 అప్పుడు వారు దేని మూలంగా ఆ నరకశిక్షకు అర్హులయ్యారో వివరిస్తూ, తమ తిరస్కారాన్ని, అవిశ్వాసాన్ని అంగీకరిస్తారు, నరకవాసులు అల్లాహ్ కారుణ్యం నుండి దూరమై ఉండుగాక!

إِنَّ ٱلَّذِينَ يَخۡشَوۡنَ رَبَّهُم بِٱلۡغَيۡبِ لَهُم مَّغۡفِرَةٞ وَأَجۡرٞ كَبِيرٞ ١٢ وَأَسِرُّواْ قَوۡلَكُمۡ أَوِ
ٱجۡهَرُواْ بِهِۦٓۖ إِنَّهُۥ عَلِيمُۢ بِذَاتِ ٱلصُّدُورِ ١٣ أَلَا يَعۡلَمُ مَنۡ خَلَقَ وَهُوَ ٱللَّطِيفُ
ٱلۡخَبِيرُ ١٤ هُوَ ٱلَّذِي جَعَلَ لَكُمُ ٱلۡأَرۡضَ ذَلُولٗا فَٱمۡشُواْ فِي مَنَاكِبِهَا وَكُلُواْ مِن
رِّزۡقِهِۦۖ وَإِلَيۡهِ ٱلنُّشُورُ ١٥ ءَأَمِنتُم مَّن فِي ٱلسَّمَآءِ أَن يَخۡسِفَ بِكُمُ ٱلۡأَرۡضَ فَإِذَا هِيَ
تَمُورُ ١٦ أَمۡ أَمِنتُم مَّن فِي ٱلسَّمَآءِ أَن يُرۡسِلَ عَلَيۡكُمۡ حَاصِبٗاۖ فَسَتَعۡلَمُونَ كَيۡفَ
نَذِيرِ ١٧ وَلَقَدۡ كَذَّبَ ٱلَّذِينَ مِن قَبۡلِهِمۡ فَكَيۡفَ كَانَ نَكِيرِ ١٨

12 నిశ్చయంగా ఎవరైతే తమ ప్రభువుకు భయ పడతారో, ఆయనను మాత్రమే ఆరాధిస్తారో, ప్రజల చూపులకు దూరంగా ఉన్నా ఆయన (అల్లాహ్) పట్ల అవిధేయతకు పాల్పడరో, పరలోక శిక్షను చూడక ముందే దానికి భయ పడుతూ ఉంటారో, వారికి అల్లాహ్ వైపు నుండి పాపాల మన్నింపు ఉంది. స్వర్గం రూపంలో గొప్ప ఫలితముంది.

13 ఓ ప్రజలారా! మీ ఏ వ్యవహారాలలో అయినా మీరు మీ మాటలను దాచినా, వెలిబుచ్చినా, అవి రెండూ అల్లాహ్ వద్ద సమానమే. నిశ్చయంగా ఆ పరమ పవిత్రుడు గుండెల్లోని గుట్టును సైతం బాగా ఎరుగువాడు, అలాంటప్పుడు మీ మాటలు మరియు చేష్టలు ఆయన ముందు ఎలా దాగి ఉంటాయి?

14 సర్వలోక పాలకుడైన వానికి తన సృష్టి, దాని వ్యవహారం గురించి తెలియదా? ఆయనే వారిని సృష్టించాడు, వారిని పరిష్టంగా, ఉత్తమంగా సృష్టించాడు. తన దాసుల వ్యవహారాలను సూక్ష్మంగా ఎరుగువాడు. వారిని మరియు వారి కర్మలను బాగా ఎరిగినవాడు.

15 కేవలం ఏకైకుడైన అల్లాహ్ ఈ భూమిని మీ కొరకు మెత్తగా, చదునుగా చేశాడు. దానిపై సంచరించుటకు, స్థిరంగా ఉండుటకు అనువుగా చేసాడు. దాని మారు మూలల్లో సంచరించండి. దాని నుండి అల్లాహ్ మీ కొరకు వెలికిదీసే ఆహారాన్ని మీరు తినండి. మళ్ళీ మీ తీర్పు మరియు మీ కర్మల ఫలితం ఇవ్వడానికి మీ సమాధుల నుండి తిరిగి ఆయన వైపునకు లేప బడతారు. ఈ ఆయతులో సంపాదన మరియు ఉపాధి కొరకు పాటుపడటం గురించి తెలుపబడింది. ఇంకా ఇందులో ఆధారం ఉంది అల్లాహ్ మాత్రమే సత్యమైన ఏకైక ఆరాధ్యనీయుడు, ఏ భాగస్వామి లేనివాడు, ఆయనే సర్వశక్తి సంపన్నుడు అని మరియు ఆయన అనుగ్రహాలను గుర్తు చేయాలని, ప్రపంచం వైపునకు మ్రొగ్గకూడదని, దాని నుండి హెచ్చరించాలని.

16 17 ఓ మక్కా అవిశ్వాసుల్లారా! ఆకాశాలపై ఉన్న అల్లాహ్ మిమ్మల్ని భూమిలో అణగద్రొక్క గలడన్న విషయం నుండి మీరు నిర్భయంగా ఉన్నారా? మిమ్మల్ని తీసుకొని అది కంపించడం మొదలుపెట్టి మిమ్మల్ని నాశనం చేసి వేస్తుంది. నింగిలోనున్న అల్లాహ్ మీపై చిన్నచిన్న రాళ్లను విసిరే గాలిని పంపుతాడన్న విషయం నుండి నిర్భయంగా ఉన్నారా? ఓ సత్యతిరస్కారులారా! శిక్షను కళ్ళారా చూసినప్పుడు నా హెచ్చరిక ఎలా ఉండినదనేది మీకు తెలుస్తుంది. అల్లాహ్ తనకు తగిన రీతిలో పైన ఉన్నాడన్న విషయం ఈ ఆయతు ద్వారా రుజువవుతుంది.

18 మక్కా అవిశ్వాసులకు పూర్వం నూహ్ జాతి, ఆద్, సమూద్ వారు తమ ప్రవక్తలను

తిరస్కరించారు. అందుకు వారిపై నా పట్టు ఎలా ఉండినది. వారిపై ఉన్న వరాలు మార్చి, శిక్ష పంపి వారిని నాశనం చేశాము.

أَوَلَمْ يَرَوْا۟ إِلَى ٱلطَّيْرِ فَوْقَهُمْ صَٰٓفَّٰتٍ وَيَقْبِضْنَ ۚ مَا يُمْسِكُهُنَّ إِلَّا ٱلرَّحْمَٰنُ ۚ إِنَّهُۥ
بِكُلِّ شَىْءٍۭ بَصِيرٌ ١٩ أَمَّنْ هَٰذَا ٱلَّذِى هُوَ جُندٌ لَّكُمْ يَنصُرُكُم مِّن دُونِ
ٱلرَّحْمَٰنِ ۚ إِنِ ٱلْكَٰفِرُونَ إِلَّا فِى غُرُورٍ ٢٠ أَمَّنْ هَٰذَا ٱلَّذِى يَرْزُقُكُمْ إِنْ أَمْسَكَ
رِزْقَهُۥ ۚ بَل لَّجُّوا۟ فِى عُتُوٍّ وَنُفُورٍ ٢١ أَفَمَن يَمْشِى مُكِبًّا عَلَىٰ وَجْهِهِۦٓ أَهْدَىٰٓ أَمَّن
يَمْشِى سَوِيًّا عَلَىٰ صِرَٰطٍ مُّسْتَقِيمٍ ٢٢ قُلْ هُوَ ٱلَّذِىٓ أَنشَأَكُمْ وَجَعَلَ لَكُمُ
ٱلسَّمْعَ وَٱلْأَبْصَٰرَ وَٱلْأَفْـِٔدَةَ ۖ قَلِيلًا مَّا تَشْكُرُونَ ٢٣ قُلْ هُوَ ٱلَّذِى ذَرَأَكُمْ فِى
ٱلْأَرْضِ وَإِلَيْهِ تُحْشَرُونَ ٢٤ وَيَقُولُونَ مَتَىٰ هَٰذَا ٱلْوَعْدُ إِن كُنتُمْ صَٰدِقِينَ ٢٥ قُلْ
إِنَّمَا ٱلْعِلْمُ عِندَ ٱللَّهِ وَإِنَّمَآ أَنَا۠ نَذِيرٌ مُّبِينٌ ٢٦ فَلَمَّا رَأَوْهُ زُلْفَةً سِيٓـَٔتْ وُجُوهُ
ٱلَّذِينَ كَفَرُوا۟ وَقِيلَ هَٰذَا ٱلَّذِى كُنتُم بِهِۦ تَدَّعُونَ ٢٧

19 - 21 ఈ విశ్వాసులు అశ్రద్ధలో ఉన్నారా? వారిపై ఎగిరే పక్షులను చూడటం లేదా? అవి గాలిలో ఎగురుతూ తమ రెక్కలను చాచుతాయి, ఒక్కోసారి తమ వైపునకు ముడుచుకుంటాయి. వాటిని పడకుండా కాపాడేవాడు కేవలం రహ్మాన్ (అల్లాహ్) మాత్రమే. ఆయన ప్రతిదానిని కనిపెట్టి ఉన్నాడు. ఆయన సృష్టిలో ఏ మాత్రం లోపంగానీ, వంకరతనం గాని చూడరు. ఓ అవిశ్వాసులారా! ఒకవేళ అల్లాహ్ మీకు ఏదైనా కీడు చేకూర్చాలనుకుంటే, మీ ఊహ ప్రకారం రహ్మాన్ (అల్లాహ్) కాకుండా మీకు సహాయం చేసే వర్గం ఏదైనా ఉందా? అవిశ్వాసుల ఈ ఊహ కేవలం షైతాన్ వైపున ఓ మోసం మరియు మార్గభ్రష్టత్వమే. అంతేకాదు, అల్లాహ్ గనక తన ఉపాధిని మీ నుండి ఆపుకుంటే మీకు ఉపాధినీ ప్రసాదించే భూటకపు ఉపాధిప్రధాత ఎవరు? కాని అవిశ్వాసులు తమ గర్వం, శతృత్వం కారణంగా తలబిరుసుతనం, మార్గభ్రష్టత్వంలో పడి ఉన్నారు. సత్యధర్మం నుండి దూరమవుతున్నారు, ఆ సత్యాన్ని వింటూనూ అలాగే అనుసరిస్తునూ లేరు.

22 తల క్రిందికి వంచుకొని, ఎలా ఎటువైపు నడుస్తున్నాడో తెలియకుండా నడచే వ్యక్తి ఎక్కువ సన్మార్గం, ఉత్తమ దారిపై ఉన్నట్లా? లేక ఏ వంకరలు లేని సక్రమంగా, స్పష్టంగా, నేరుగా ఉన్న దారి మీద నిటారుగా, చక్కగా నడచే వ్యక్తియా? అల్లాహ్ విశ్వాసుల మరియు అవిశ్వాసుల ఉపమానం పేర్కొంటున్నాడు.

23 24 ప్రవక్తా మీరు చెప్పండిః అల్లాహ్, ఆయనే మిమ్మల్ని శూన్యంలో నుండి ఉనికిలోకి తీసుకొచ్చినవాడు, వినడానికి చెవులు, చూడడానికి కళ్ళు, గ్రహించడానికి హృదయాలను చేసినవాడు. అయినా మీరు ఓ అవిశ్వాసులారా! మీ ప్రభువు మీపై చేసిన వరాలకు బదులుగా చాలా తక్కువ కృతజ్ఞత కలిగి ఉన్నారు. మీరు వారితో ఇలా చెప్పండిః అల్లాహ్ యే మిమ్మల్ని సృష్టించాడు మరియు ఈ భూమిలో వ్యాపింపజేశాడు, ఇలా వ్యాపింప జేయబడిన, వివిధ ప్రాంతాల్లో విభజించ బడిన మీరు మీ లెక్క తీసుకొని, మీకు ఫలితం నొసంగుటకు మళ్ళీ ఆ ఏకైకుని యదుట సమావేశ పరచబడతారు.

25 26 అల్లాహ్ ఎదుట సమావేశమయ్యే ఆ వాగ్దానం ఎప్పుడు పూర్తవతుంది? ఓ విశ్వాసులారా మీరు గనక మీ ఆరోపణలో సత్యవంతులైతే దాని సమయాన్ని మాకు తెలుపండి అని అవిశ్వాసులు అంటారు. ప్రవక్తా! మీరు వారికిలా చెప్పండిః ప్రళయం సంభవించడం సంబందించిన జ్ఞానం అల్లాహ్ తన వద్దనే ఉంచుకున్నాడు అంటే ఎవరికీ తెలియదు. నేను కేవలం మిమ్మల్ని హెచ్చరించేవాడిని మాత్రమే. మీ అవిశ్వాస పర్యవసానం గురించి మీలో భయాన్ని కలిగిస్తున్నాను. అల్లాహ్ ఏ విషయాన్ని స్పష్టంగా తెలుపాలని ఆదేశించాడో దానిని నేను స్పష్ట పరుస్తున్నాను.

27 అవిశ్వాసులు అల్లాహ్ శిక్షను సమీపం నుంచి కళ్ళారా చూసినప్పుడు, వారి ముఖాల మీద ఆందోళన, అవమానం వ్యక్తమయింది. అప్పుడు వారికి ఇలా చీవాట్లు పెట్టడం జరిగింది: ఇదిగో మీరు ఇహలోకంలో తొందరపెట్టిన శిక్ష ఇదే.

قُلْ أَرَءَيْتُمْ إِنْ أَهْلَكَنِيَ ٱللَّهُ وَمَن مَّعِيَ أَوْ رَحِمَنَا فَمَن يُجِيرُ ٱلْكَٰفِرِينَ مِنْ عَذَابٍ
أَلِيمٍ ﴿٢٨﴾ قُلْ هُوَ ٱلرَّحْمَٰنُ ءَامَنَّا بِهِۦ وَعَلَيْهِ تَوَكَّلْنَا فَسَتَعْلَمُونَ مَنْ هُوَ فِي ضَلَٰلٍ
مُّبِينٍ ﴿٢٩﴾ قُلْ أَرَءَيْتُمْ إِنْ أَصْبَحَ مَآؤُكُمْ غَوْرًا فَمَن يَأْتِيكُم بِمَآءٍ مَّعِينٍ ﴿٣٠﴾

28 ప్రవక్త! అవిశ్వాసులతో చెప్పండిః అల్లాహ్ (మీ కోరిక మేరకు) నన్ను, నాతో ఉన్న విశ్వాసులకు మరణం ఇవ్వవచ్చు లేదా మమ్మల్నందరిని కరుణించ వచ్చు. కానీ సత్యతిరస్కారులైన మిమ్మల్ని కాపాడే వాడు మరియు కఠినమైన శిక్ష నుండి మిమ్మల్ని ఆపేవాడు ఎవడు?

29 చెప్పండిః అల్లాహ్, ఆయనే రహ్మాన్ (అమితంగా కరుణించేవాడు). మేము ఆయనను విశ్వసించాం, ఆయన ధర్మం ప్రకారం ఆచరించాం, ఆయన విధేయతను పాటించాం, మా సర్వ వ్యవహారాలలో ఆయనపై మాత్రమే నమ్మకం ఉంచాం. ఓ అవిశ్వాసులారా! మాలో మరియు మీలో అల్లాహ్ యొక్క సన్మార్గానికి స్పష్టమైన దూరంలో ఎవరున్నారు? అన్నది అల్లాహ్ యొక్క విపత్తు కురిసినప్పుడు త్వరలోనే మీకు తెలుస్తుంది.

30 బహుదైవారధకులతో మీరు చెప్పండి: మీరు త్రాగే నీరు గనక భూమి లోతులోకి వెళ్ళిపోయి (అంటే బావులు నీరు లేకుండా అయిపోయి) మీరు ఏ ప్రయత్నం చేసినా అది రాని స్థితిలో ఉంటే, అల్లాహ్ తప్ప మీకు భూమి మీద చెలమల నుండి స్పష్టంగా పారుతున్న నీళ్ళు తేగలవారు ఎవరున్నారు?

# 68- సూరతుల్ ఖలమ్

نٓ وَٱلْقَلَمِ وَمَا يَسْطُرُونَ ﴿١﴾ مَآ أَنتَ بِنِعْمَةِ رَبِّكَ بِمَجْنُونٍ ﴿٢﴾ وَإِنَّ لَكَ لَأَجْرًا
غَيْرَ مَمْنُونٍ ﴿٣﴾ وَإِنَّكَ لَعَلَىٰ خُلُقٍ عَظِيمٍ ﴿٤﴾ فَسَتُبْصِرُ وَيُبْصِرُونَ ﴿٥﴾ بِأَييِّكُمُ
ٱلْمَفْتُونُ ﴿٦﴾ إِنَّ رَبَّكَ هُوَ أَعْلَمُ بِمَن ضَلَّ عَن سَبِيلِهِۦ وَهُوَ أَعْلَمُ بِٱلْمُهْتَدِينَ ﴿٧﴾

1 - 4 **నూన్:** 'ముఖత్తఆత్' అనబడే ఈ అక్షరాలు దివ్యఖుర్ఆనులోని 28 సూరాల ఆరంభంలో వచ్చి ఉన్నాయి. ఇవి ఖుర్ఆన్ మహిమకు మరియు లొంగదీయబడని, ఛేదించబడని గ్రంథం అనడానికి ఒక సూచన. వీటి ద్వారా బహుదైవారాధకులకు సవాలు చేయబడింది. కాని వారు ఏ కోశానా కూడా ఎదురుగా నిలబలేక చిత్తుగా ఓడిపోయారు, విఫలమయ్యారు. అరబీ భాషా ప్రవీనులు, అరబీ సాహిత్యంలో ఆరితేరినవారు సైతం దీనిలాంటి మరొకటి చూపడంలో నిస్సహాయులుగా ఉండి పోయారు చివరికి ఈ ఖుర్ఆన్ అల్లాహ్ వైపున దివ్యవాణి అని అంగీకరించక తప్పలేదు.

దైవదూతలు మరియు మానవులు కలంతో మేలు కల్పించే ఎన్నో విషయాలు, శాస్త్రాలు వ్రాస్తారు. అలాంటి కలం సాక్షిగా అల్లాహ్ ఇలా సెలవిస్తున్నాడు. ఓ ప్రవక్తా! అల్లాహ్ మీకు దైవ ప్రవక్త, దైవ దౌత్య బాధ్యతను ప్రసాదించాడు అంతే తప్ప మీరు బుద్ధి హీనులు లేదా పిచ్చివారు ఏ మాత్రం కాదు, అల్లాహ్ సందేశాన్ని అందించడంలో మీరు భరిస్తున్న కష్టాలకు ప్రతిఫలంగా మీకు ఎన్నటికీ తరగని పుణ్యం ఉంది. ఓ ప్రవక్తా! నిశ్చయంగా మీరు నైతికత విషయంలో అత్యున్నత స్థానంలో ఉన్నారు, ఖురాన్ లో పేర్కొన బడిన సుగుణాలన్నీ మీ వ్యక్తిత్వంలో ఉన్నాయి. ఖురాన్ కు అనుగుణంగా మసలుకోవడం, దాని ఆదేశాలు పాటించడం వంటివన్నీ ప్రవక్త (స) స్వభావంలోనే ఉంది.

5 6 ప్రవక్తా! మరియు ఓ అవిశ్వాసులారా! మీలో ఎవరు సంక్షోభంలో ఉన్నారో, ఎవరు మతిస్థిమితం కోల్పోయి ఉన్నారో త్వరలోనే తెలుసుకుంటారు.

(7) నిశ్చయంగా నీ ప్రభువు అల్లాహ్ ధర్మం నుండి, సన్మార్గం నుండి పైదొలగి దురదృష్ట వంతుడిగా మారిన వానిని బాగా ఎరుగుతాడు. అలాగే దైవ భీతి కలవాడు మరియు సన్మార్గగామిని కూడా బాగా ఎరుగుతాడు.

فَلَا تُطِعِ ٱلْمُكَذِّبِينَ ﴿٨﴾ وَدُّوا۟ لَوْ تُدْهِنُ فَيُدْهِنُونَ ﴿٩﴾
وَلَا تُطِعْ كُلَّ حَلَّافٍ مَّهِينٍ ﴿١٠﴾ هَمَّازٍ مَّشَّآءٍۭ بِنَمِيمٍ ﴿١١﴾
مَّنَّاعٍ لِّلْخَيْرِ مُعْتَدٍ أَثِيمٍ ﴿١٢﴾ عُتُلٍّۭ بَعْدَ ذَٰلِكَ زَنِيمٍ ﴿١٣﴾ أَن كَانَ ذَا مَالٍ وَبَنِينَ ﴿١٤﴾
إِذَا تُتْلَىٰ عَلَيْهِ ءَايَٰتُنَا قَالَ أَسَٰطِيرُ ٱلْأَوَّلِينَ ﴿١٥﴾ سَنَسِمُهُۥ عَلَى ٱلْخُرْطُومِ ﴿١٦﴾

(8) సత్యతిరస్కారులకు విరుద్ధంగా నీవు నీ ధర్మంపై స్థిరంగా ఉండు, వారికి విధేయత చూపకు.

(9) వారు కోరుతున్నది, ఇష్టపడేదేమిటంటే మీరు వారి పట్ల కొంత మెతకవైఖరి అవలంభిస్తే, వారు కూడా మీ పట్ల మెత్తబడవచ్చని.

(10)-(15) ప్రవక్తా! అధికంగా ప్రమాణాలు చేసే, అసత్యవాది, నీచుడు, పరోపనిందుడు, చాడీలు చెప్పేవాడు, ప్రజల మధ్య సంక్షోభం సృష్టించే ఉద్దేశ్యంతో ఒకరి మాటలు మరొకరికి చేరవేసేవాడు, పిసినారి, ధర్మాన్ని దాచేవాడు, మేలును ఇతరలకు చేరకుండా కఠింగా వ్యవహరించాలనుకునే వాడు, ప్రజలపై చేజేసుకోవడంలో హద్దులు మీరేవాడు, నిషిద్ధమైనవాటికి పాల్పడేవాడు, సత్యతిరస్కారంలో కాఠిన్యం కలవాడు , దుష్టుడు, కళంకితుడు, అక్రమ సంబంధ పుత్రుడు అయిన వాని మాట వినకు. అతను ధనసంతానం గలవాడన్న గర్వానికి గురై సత్యధర్మాన్ని తోసిపుచ్చుతున్నాడు. ఎవరైనా అతని ముందు ఖుర్ఆన్ ఆయతులు పఠిస్తే వాటిని తిరస్కరిస్తాడు. ఇవన్నీ పూర్వీకుల కట్టుకథలు, తుచ్ఛమైన విషయాలు అని అంటాడు. ఈ ఆయతులు వలీద్ బిన్ ముగీరా లాంటి కొందరు బహుదైవారాధకుల గురించి అవతరించినప్పటికీ, పై గుణాలు గలవానిని ఏకీభవించడం విషయంలో ముస్లిములను హెచ్చరించడం జరిగింది .

(16) అతని చేష్టలకు పర్యవసానంగా మేము అతని ముక్కు మీద ఎల్లాప్పుడూ ఉండిపోయేలా వాతలు పెడతాము, దాని మూలంగా అతను ప్రజల ముందు అవమానపాలవుతాడు .

إِنَّا بَلَوْنَٰهُمْ كَمَا بَلَوْنَآ أَصْحَٰبَ ٱلْجَنَّةِ إِذْ أَقْسَمُوا۟ لَيَصْرِمُنَّهَا مُصْبِحِينَ ﴿١٧﴾ وَلَا
يَسْتَثْنُونَ ﴿١٨﴾ فَطَافَ عَلَيْهَا طَآئِفٌ مِّن رَّبِّكَ وَهُمْ نَآئِمُونَ ﴿١٩﴾ فَأَصْبَحَتْ
كَٱلصَّرِيمِ ﴿٢٠﴾ فَتَنَادَوْا۟ مُصْبِحِينَ ﴿٢١﴾ أَنِ ٱغْدُوا۟ عَلَىٰ حَرْثِكُمْ إِن كُنتُمْ صَٰرِمِينَ
﴿٢٢﴾ فَٱنطَلَقُوا۟ وَهُمْ يَتَخَٰفَتُونَ ﴿٢٣﴾ أَن لَّا يَدْخُلَنَّهَا ٱلْيَوْمَ عَلَيْكُم مِّسْكِينٌ ﴿٢٤﴾
وَغَدَوْا۟ عَلَىٰ حَرْدٍ قَٰدِرِينَ ﴿٢٥﴾ فَلَمَّا رَأَوْهَا قَالُوٓا۟ إِنَّا لَضَآلُّونَ ﴿٢٦﴾ بَلْ نَحْنُ
مَحْرُومُونَ ﴿٢٧﴾ قَالَ أَوْسَطُهُمْ أَلَمْ أَقُل لَّكُمْ لَوْلَا تُسَبِّحُونَ ﴿٢٨﴾ قَالُوا۟ سُبْحَٰنَ
رَبِّنَآ إِنَّا كُنَّا ظَٰلِمِينَ ﴿٢٩﴾ فَأَقْبَلَ بَعْضُهُمْ عَلَىٰ بَعْضٍ يَتَلَٰوَمُونَ ﴿٣٠﴾ قَالُوا۟ يَٰوَيْلَنَآ
إِنَّا كُنَّا طَٰغِينَ ﴿٣١﴾ عَسَىٰ رَبُّنَآ أَن يُبْدِلَنَا خَيْرًا مِّنْهَآ إِنَّآ إِلَىٰ رَبِّنَا رَٰغِبُونَ ﴿٣٢﴾
كَذَٰلِكَ ٱلْعَذَابُ وَلَعَذَابُ ٱلْءَاخِرَةِ أَكْبَرُ لَوْ كَانُوا۟ يَعْلَمُونَ ﴿٣٣﴾

(17) (18) తోట కలవారిని ఎలా పరీక్షించామో అలా మేము ఈ మక్కావాసులను ఆకలి, కరువులతో పరీక్షించాం. (ఆ తోటవారు) వారు తప్ప నిరుపేదలు, అక్కర గలవారు

తినకుండా ఉండడానికి వారు తెల్లవారు జామునే పంట కోసేసుకున్దామని ప్రమాణాలు చేసు కున్నారు. అయితే వారు ఇన్శా అల్లాహ్ (దైవం తలిస్తే) అని కూడా అనలేదు.
19 20 వారు రాత్రి వేళ నిద్రిస్తున్నప్పుడు అల్లాహ్ ఒక అగ్ని గుండాన్ని పంపాడు అది ఆ తోటను మాడ్చి మసి చేసేసింది, చివరికి వారికి బూడిదే మిగిలింది
21 22 పెందలకాడే ఒకరినొకరు పిలుచుకోసాగారు. మీరు పండ్లను కోయాలనుకుంటే తొందరగా మీ తోటల వైపునకు వెళ్ళండి అని చెప్పుకున్నారు.
23 24 త్వరత్వరగా బయలు దేరారు. గుసగుసలాడు కుంటూ ఇలా మాట్లాడుకున్నారు: ఈ రోజు ఏ నిరుపేదా మీ తోటలో ప్రవేశించకుండా మీరు చాలా జాగ్రత్తగా ఉండండని ఒకరినొకరు హెచ్చరించు కున్నారు.
25 వారు తోటలో నిరుపేదలు రాకూడదన్న తమ దుష్టసంకల్పంతో తెల్లవారుజామునే బయలు దేరారు వారు తమ సంకల్పాన్ని నెరవేర్చే సంపూర్ణ శక్తి తమకు ఉందనే భ్రమలో వారున్నారు.
26 - 33 నాశనమైన తమ తోటను చూసి గుర్తుపట్ట లేక పోయారు. దారి తప్పి వేరే చోట వచ్చేసామేమో నని అనుకున్నారు, కాని కాసేపట్లోనే దానిని గుర్తు పట్టి పశ్చాత్తాప పడ్డారు, వారి పిసినారి తనానికి మరియు బీదల హక్కును కాజేయాలనే దుష్ట సంకల్పం వల్ల అల్లాహ్ ఈ నష్టం కలిగించాడని అర్ధం చేసుకున్నారు.
వారిలో కొంత మంచివాడైన, న్యాయ బద్ధుడైన ఒకడు అల్లాహ్ ధ్యానం చేయమని ముందే మీకు చెప్పానని తలపోసాడు, తర్వాత అందరూ సిగ్గుపడి, జరిగిన నష్టాన్ని తమకు జరిగిన అన్యాయంగా భావించలేదు అల్లాహ్ ఎవరికీ అన్యాయం చేయడని మరియు ఆయన చాలా పవిత్రుడని, కనీసం మేము అల్లాహ్ ధ్యానం చేయకుండా బీదలకు నష్టం కలిగించే ఒక దుష్ట సంకల్పాన్ని పూర్తి చేయాలని తలచామని తమకుతామే హితోపదేశం చేసుకున్నారు తమను క్షమించాలని అల్లాహ్ ను వేడుకున్నారు. అల్లాహ్ తలిస్తే దీనికన్నా ఉత్తమమైన తోటను ప్రసాదిస్తాడు, ఇప్పుడైతే మేము హద్దులు మీరినందుకు అల్లాహ్ ను క్షమాపణ కోరుకుంటున్నాము .
అల్లాహ్ ప్రసాదించిన అనుగ్రంలో పిసినారితనం వహించడం వల్ల, అల్లాహ్ యొక్క హక్కులను నెరవేర్చకుండా ఉండటంవల్ల తోట వాళ్ళకు ఈ శిక్ష ఇచ్చాము, మేము శిక్షించే ముందే వాళ్ళు దీన్ని అర్ధం చేసుకుంటే బాగుండేది. ఇది ఇహలోకానికి సంబంధించిన శిక్ష, అదే పరలోకంలో ఇచ్చే శిక్ష విషయానికి వస్తే అది చాలా ఘోరంగా ఉంటుంది

إِنَّ لِلْمُتَّقِينَ عِندَ رَبِّهِمْ جَنَّٰتِ ٱلنَّعِيمِ ﴿٣٤﴾ أَفَنَجْعَلُ ٱلْمُسْلِمِينَ كَٱلْمُجْرِمِينَ ﴿٣٥﴾ مَا لَكُمْ كَيْفَ تَحْكُمُونَ ﴿٣٦﴾ أَمْ لَكُمْ كِتَٰبٌ فِيهِ تَدْرُسُونَ ﴿٣٧﴾ إِنَّ لَكُمْ فِيهِ لَمَا تَخَيَّرُونَ ﴿٣٨﴾ أَمْ لَكُمْ أَيْمَٰنٌ عَلَيْنَا بَٰلِغَةٌ إِلَىٰ يَوْمِ ٱلْقِيَٰمَةِ إِنَّ لَكُمْ لَمَا تَحْكُمُونَ ﴿٣٩﴾ سَلْهُمْ أَيُّهُم بِذَٰلِكَ زَعِيمٌ ﴿٤٠﴾ أَمْ لَهُمْ شُرَكَآءُ فَلْيَأْتُوا۟ بِشُرَكَآئِهِمْ إِن كَانُوا۟ صَٰدِقِينَ ﴿٤١﴾

34 నిశ్చయంగా ఎవరు అల్లాహ్ శిక్ష నుండి భయ పడ్డారో; ఆయన ఆదేశాలను నెరవేరుస్తూ, నివారణల నుండి దూరంగా ఉన్నారో అలాంటి వారికి పరలోకం లో తమ ప్రభువు వద్ద కలకాలం ఉండే అనుగ్రహాల స్వర్గావనాలెన్నో ఉన్నాయి.
35 36 అల్లాహ్ విధేయతకు లోబడి ఉన్నవారిని అవిశ్వాసుల మాదిరిగా చేస్తామా? ఇలాంటి అన్యాయపు తీర్పు మీరు ఎలా చేశారు. వారిద్దరినీ పుణ్యఫలితంలో సమానంగా ఎలా చెస్తారు.
37 38 ఆకాశం నుండి అవతరించిన గ్రంథం ఏదైనా మీ వద్ద ఉందా, విధేయులు మరియు అవిధేయులు ఇద్దరూ సమానం అని అందులో ఏమైనా రాసి ఉందా? మీరు చెప్పే మాటలు అందులో ఏమైనా చదివినవా ? అంటే ఆ గ్రంథంలో మీరు కోరుకున్న విధంగా ఉన్నాయన్నది మీ భావమా ? అలా ఎన్నటికీ కాదు.

39 మీరు కోరుకున్నట్లుగానే అన్నీ మీకు లభిస్తాయని మాతో మీకేమైనా ఒప్పందం కుదిరి ఉందా?

40 41 ప్రవక్తా! ముష్రికులతో అడగండిః ముస్లిములకు ప్రాప్తమయ్యేది మీకు ప్రాప్తమవుతుందన్న మీ ఈ తీర్పుకు బాధ్యుడు, హామీ ఇచ్చేవాడు ఎవడు? వారికెవరైనా భూటకపు దేవుళ్ళు ఉన్నారా? వారు పలికే దానికి జమానతు ఇవ్వడానికి, వారు కోరిన దానిని పొందడంలో వారు ఏమైనా సహాయం చేస్తారా? వారు తమ ఆరోపణలో సత్యవంతులే అయితే ఏదైనా ఆధారం తీసుకురావాలి.

يَوۡمَ يُكۡشَفُ عَن سَاقٖ وَيُدۡعَوۡنَ إِلَى ٱلسُّجُودِ فَلَا يَسۡتَطِيعُونَ ٤٢
خَٰشِعَةً أَبۡصَٰرُهُمۡ تَرۡهَقُهُمۡ ذِلَّةٞۖ وَقَدۡ كَانُواْ يُدۡعَوۡنَ إِلَى ٱلسُّجُودِ وَهُمۡ سَٰلِمُونَ
٤٣ فَذَرۡنِي وَمَن يُكَذِّبُ بِهَٰذَا ٱلۡحَدِيثِۖ سَنَسۡتَدۡرِجُهُم مِّنۡ حَيۡثُ لَا يَعۡلَمُونَ
٤٤ وَأُمۡلِي لَهُمۡۚ إِنَّ كَيۡدِي مَتِينٌ ٤٥ أَمۡ تَسۡـَٔلُهُمۡ أَجۡرٗا فَهُم مِّن مَّغۡرَمٖ مُّثۡقَلُونَ
٤٦ أَمۡ عِندَهُمُ ٱلۡغَيۡبُ فَهُمۡ يَكۡتُبُونَ ٤٧

42 ప్రళయదినాన గాంభీర్యం ఆవహించి, చాలా కఠిన మైన పరిస్థితి ఉంటుంది. ప్రజల మధ్య తీర్పు చేయ డానికి అల్లాహ్ వస్తాడు. తన శుభప్రదమైన పిక్కను విప్పుతాడు. దానికి పోలినది ఏదీ ఉండదు[1].

43 తమ కళ్ళు క్రిందకే దించుకొని పైకి లేపలేకుండా ఉంటారు. అల్లాహ్ శిక్ష కారణంగా ఘోరమైన అవమానం వారిని కమ్ముకొని ఉంటుంది. ఇహలోకం లో వారు అల్లాహ్ ఆరాధన, నమాజు కొరకు పిలవ బడే వారు, అప్పుడు వారు ఆరోగ్యంగా, శరీరంలో శక్తి కూడా కలిగి ఉండేవారు కాని గర్వహంకారాలకు గురై సాష్టాంగం చేయలేదు.

44 45 ప్రవక్తా! ఈ ఖుర్ఆన్ ను ధిక్కరించే వారిని నాకొదిలేయి, వారితో ప్రతీకారం తీర్చుకోవడం మరియు వారికి ప్రతిఫలం ఇవ్వడం నాపై ఉంది. ధనం సంతానం మరియు ఇతర వరాలు మేము వారికి హెచ్చుగా ఇస్తూ పోతాము, ఇలా వారు గ్రహించని విధంగా వారిని క్రమక్రమంగా వినాశనం వైపునకు తీసుకెళ్ళడం జరుగుతుంది. వారికి కొంత వ్యవధిని కూడా ఇస్తాము, వారి పాపం పెరగటానికి వారి ఆయుష్షును పెంచుతూ పోతాము. అవిశ్వాసుల హక్కులో నా పన్నాగం చాలా పటిష్టంగా ఉంటుంది.

46 47 ప్రవక్తా! సందేశం చేరవేయడానికి నీవు ఈ బహుదైవారాధన చేసేవారి నుండి ఏదైనా ప్రాపంచిక ప్రతిఫలం అడుగుతున్నావా? దాని భారంతో వారు ఏమైనా కృంగిపోతున్నారా? అలాగే వారి వద్ద ఏమైనా అగోచర జ్ఞానం ఉందా? దాని ఆధారంగా వారు అల్లాహ్ వద్ద విశ్వాసుల కంటే ఉత్తమ స్థానంలో ఉంటారని వారు తమకు ఇష్టమైనట్లు తీర్పులు వ్రాసు కుంటున్నారా?

فَٱصۡبِرۡ لِحُكۡمِ رَبِّكَ وَلَا تَكُن كَصَاحِبِ ٱلۡحُوتِ إِذۡ نَادَىٰ وَهُوَ مَكۡظُومٞ ٤٨
لَّوۡلَآ أَن تَدَٰرَكَهُۥ نِعۡمَةٞ مِّن رَّبِّهِۦ لَنُبِذَ بِٱلۡعَرَآءِ وَهُوَ مَذۡمُومٞ ٤٩ فَٱجۡتَبَٰهُ رَبُّهُۥ

[1]. (అల్లాహ్ ఆగమనం మరియు ఆయన పిక్క మన ఊహలకు అతీతంగా ఆయన ఔన్నత్యానికి, వైభవానికి తగిన రీతిలో ఉంటుంది). ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చెప్పారుః మన ప్రభువు తన పిక్కను విప్పుతాడు, అప్పుడు విశ్వాస స్త్రీపురుషులలో ప్రతి ఒక్కరూ ఆయనకు సాష్టంగపడతారు (సజ్దా చేస్తారు). ఇహలోకంలో కీర్తి, ప్రతిష్ఠల కోసం సజ్దా చేసిన వారు చేయ లేకుండా మిగిలి పోతారు. వారు సజ్దా చేయ బోతారు కాని వారి వీపు ఒక చెక్క మాదిరిగా బిగుసుకు పోయి సజ్దా చేయలేకపోతారు. (బుఖారి, ముస్లిం).

فَجَعَلَهُۥ مِنَ ٱلصَّٰلِحِينَ ﴿٥٠﴾ وَإِن يَكَادُ ٱلَّذِينَ كَفَرُواْ لَيُزْلِقُونَكَ بِأَبْصَٰرِهِمْ
لَمَّا سَمِعُواْ ٱلذِّكْرَ وَيَقُولُونَ إِنَّهُۥ لَمَجْنُونٌ ﴿٥١﴾ وَمَا هُوَ إِلَّا ذِكْرٌ لِّلْعَٰلَمِينَ ﴿٥٢﴾

48-50 ప్రవక్తా! మీ ప్రభువు మీ కొరకు చేసిన తీర్పు, మీ గురించి తీసుకున్న నిర్ణయంపై సహనం వహించండి. వారికి వ్యవధినివ్వడం, వారిపై నీకు సహాయం అందడంలో ఆలస్యం కావడం కూడా ఆ నిర్ణయాల్లో ఉంది. అయితే నీవు చేపవాడైన హజ్రత్ యూనుస్ అలైహిస్సలాం మాదిరిగా కాకు, ఆయన తన జాతి పట్ల ఆగ్రహదోగ్రుడై, సహనం వహించ లేకపోయాడు. అప్పుడు అతను చాలా దుఃఖితుడై తన జాతివారిపై తొందరగా శిక్ష వచ్చి పడాలని తన ప్రభువును అర్థించాడు. అల్లాహ్ వైపున అనుగ్రహం, లేకున్నట్ల యితే చేప కడుపులోనే పడి ఉండేవారు, కాని అల్లాహ్ ఆయనను క్షమించి చేప కడుపు నుండి ఒక బంజరు భూమిలో పడేసాడు కాని ఆయనను తిరిగి ప్రభువు తన సందేశం చేరవేసే వారిలో అతడిని ఎన్నుకున్నాడు. పుణ్యాత్ముల జాబితాలో చేర్చాడు. ఎందుకంటే వారి సంకల్పం మరియు ఆచరణలు ఉత్తమంగా ఉండినవి.

51 అవిశ్వాసులు ఖుర్ఆన్ విన్నప్పుడు వారికి మీ పట్ల ఉన్న అసూయ కారణంగా వారి వాడి చూపులతో మిమ్మల్ని జాడించి పడవేసినట్లే ఉంటారు ఒకవేళ మీపై అల్లాహ్ యొక్క ఛాయ, ఆయన వైపునుండి రక్షణ లేకుంటే వారు కోరుకున్న విధంగా ఖచ్చితంగా మీరు పిచ్చివాడే అని ముద్ర వేసేవారు .

52 నిజానికి ఈ ఖుర్ఆన్ సకల లోకాలలోని సర్వ మానవులకు, జిన్నాతులకు ఆసాంతం హిత బోధిని.

## 69- సూరతుల్ హాఖ్ఖ

ٱلْحَآقَّةُ ﴿١﴾ مَا ٱلْحَآقَّةُ ﴿٢﴾ وَمَآ أَدْرَىٰكَ مَا ٱلْحَآقَّةُ ﴿٣﴾ كَذَّبَتْ ثَمُودُ وَعَادٌۢ بِٱلْقَارِعَةِ ﴿٤﴾
فَأَمَّا ثَمُودُ فَأُهْلِكُواْ بِٱلطَّاغِيَةِ ﴿٥﴾ وَأَمَّا عَادٌ فَأُهْلِكُواْ بِرِيحٍ صَرْصَرٍ عَاتِيَةٍ ﴿٦﴾ سَخَّرَهَا
عَلَيْهِمْ سَبْعَ لَيَالٍ وَثَمَٰنِيَةَ أَيَّامٍ حُسُومًا فَتَرَى ٱلْقَوْمَ فِيهَا صَرْعَىٰ كَأَنَّهُمْ أَعْجَازُ
نَخْلٍ خَاوِيَةٍ ﴿٧﴾ فَهَلْ تَرَىٰ لَهُم مِّنۢ بَاقِيَةٍ ﴿٨﴾ وَجَآءَ فِرْعَوْنُ وَمَن قَبْلَهُۥ وَٱلْمُؤْتَفِكَٰتُ
بِٱلْخَاطِئَةِ ﴿٩﴾ فَعَصَوْاْ رَسُولَ رَبِّهِمْ فَأَخَذَهُمْ أَخْذَةً رَّابِيَةً ﴿١٠﴾ إِنَّا لَمَّا طَغَا ٱلْمَآءُ
حَمَلْنَٰكُمْ فِى ٱلْجَارِيَةِ ﴿١١﴾ لِنَجْعَلَهَا لَكُمْ تَذْكِرَةً وَتَعِيَهَآ أُذُنٌ وَٰعِيَةٌ ﴿١٢﴾

1-3 ప్రళయం సంభవించడం తథ్యం. ప్రవక్త! దాని వాస్తవికత మీకేమి తెలుసు? దాని గాంభీర్యం మరియు కాఠిన్యం రూపురేఖలు ఎలా ఉంటాయో మీకు తెలుసా? ఆ రోజు వాగ్దానాలు, హెచ్చరికలు స్పష్టంగా అందరి ముందుకు వస్తాయి. ఆ ప్రళయం యొక్క సంభవం, దాని గుణగణాలు, స్థితిగతులు, మరియు దాని వాస్తవికత అన్నీ తెలిసొస్తాయి.

4 సాలెహ్ (అ) ఉమ్మత్ వారైన సమోద్ జాతివారు, హూద్ (అ) ఉమ్మత్ వారైన హూద్ జాతివారు ప్రళయదినాన్ని తిరస్కరించారు, కాని దాని తీవ్రత ఎలాంటి దంటే అది గుండెల్ని బ్రద్దలు చేస్తుంది.

5-8 సమూద్ జాతి వారు ఒక భయంకరమైన, అతి పెద్ద కేక ద్వారా అంతమొందించబడ్డారు. అలాగే ఆద్ జాతి వారు ప్రచండమైన అతి చల్లటి గాలుల ద్వారా నాశనం చేయబడ్డారు ఈ గాలులు వారిపై ఎడతెరపి లేకుండా ఏడు రాత్రులు, ఎనిమిది పగలు వీచాయి. ఆ రాత్రింబవళ్ళలో నీవు వారి శవాలను శిథిలమైన ఖర్జూరపు చెట్ల బోదెలుగా మాదిరిగా నీవు వాటిని చూస్తావు. నాశనం గాకుండా వారిలో ఎవరైనా బ్రతికి బయట పడిన వారిని ఎవరినైనా నీవు చూసావా?

9 10 హద్దులు మీరిన ఫిర్ఔన్, అతని కంటే పూర్వ జాతులవారు తమ ప్రవక్తలను

తిరస్కరించారు. అలాగే షిర్క్, సత్యతిరస్కారం మరియు ఇతర అతి చెడ్డ అశ్లీల కార్యాలు చేసినందుకు, వారి నగరాన్ని తలక్రిందులుగా చేయబడ్డ లూత్ అలైహిస్సలాం సమాజం కూడా తిరస్కరించారు. ప్రతి జాతివారు అల్లాహ్ వారి వైపునకు పంపిన ప్రవక్తకు అవిధేయత చూపారు. అందుకని అల్లాహ్ వారిని చాలా గట్టిగా పట్టుకున్నాడు.

11 12 (నూహ్ అలైహిస్సలాంను తిరస్కరించిన జాతిపై వచ్చిన తుఫాన్లో) నీరు హద్దులు లేకుండా ఉప్పొంగి పోయి, ప్రతి వస్తువును ముంచి వేసిందో అప్పుడు మీ పూర్వీకులైన (నూహ్ అలైహిస్సలాంను విశ్వసించిన వారిని) ఆ నీళ్ళ నుంచి కాపాడి నావలోకి ఎక్కించాం. ఇలా విశ్వాసులను కాపాడి అవిశ్వాసులను ముంచి వేసిన సంఘటనను హితబోధగా, గుణపాఠంగా చేసాం ఎందుకంటే దానిని వినే ప్రతి మనిషి జ్ఞాపకం ఉంచుకోవాలని మరియు అల్లాహ్ గురించి విన్న ప్రతి దానిని గ్రహించాలని (అలా చేసాము).

فَإِذَا نُفِخَ فِي ٱلصُّورِ نَفۡخَةٞ وَٰحِدَةٞ ﴿١٣﴾ وَحُمِلَتِ ٱلۡأَرۡضُ وَٱلۡجِبَالُ فَدُكَّتَا دَكَّةٗ
وَٰحِدَةٗ ﴿١٤﴾ فَيَوۡمَئِذٖ وَقَعَتِ ٱلۡوَاقِعَةُ ﴿١٥﴾ وَٱنشَقَّتِ ٱلسَّمَآءُ فَهِيَ يَوۡمَئِذٖ وَاهِيَةٞ ﴿١٦﴾
وَٱلۡمَلَكُ عَلَىٰٓ أَرۡجَآئِهَاۚ وَيَحۡمِلُ عَرۡشَ رَبِّكَ فَوۡقَهُمۡ يَوۡمَئِذٖ ثَمَٰنِيَةٞ ﴿١٧﴾ يَوۡمَئِذٖ
تُعۡرَضُونَ لَا تَخۡفَىٰ مِنكُمۡ خَافِيَةٞ ﴿١٨﴾

13-18 దైవదూత బాకాను ఒక్కసారి ఊదినప్పుడు (అది తొలి బాకా అయి ఉంటుంది) దాని వల్ల విశ్వమంతా నాశనమవుతుంది - భూమి, పర్వతాలు వాటి స్థానం నుండి లేపబడి ఒకే దెబ్బలో తుత్తునియలుగా చేయబడతాయి. అదే ప్రళయం. ఆకాశం బ్రద్ధలై దాని పట్టు సడలి పోయి దానిలోని బలం, శక్తి మరియు గురుత్వాకర్షణ శక్తి నశించి పోతుంది. దైవదూతలు ఆ ఆకాశపు అంచుల్లో ఉంటారు. ఎనిమిది మంది దైవదూతలు ప్రళయ దినాన ప్రభువు యొక్క అర్ష్ ను (సింహాసనాన్ని) ఎత్తుకొని ఉంటారు. ప్రజలారా! మీ విచారణ జరిపి, కర్మల ఫలితం నొసంగుటకు ఆ రోజు మీరు అల్లాహ్ సన్నిధిలో హాజరుపరచబడతారు. అప్పుడు అల్లాహ్ ముందు మీ రహస్యాలు ఏమి దాగి వుండవు.

فَأَمَّا مَنۡ أُوتِيَ كِتَٰبَهُۥ بِيَمِينِهِۦ فَيَقُولُ هَآؤُمُ ٱقۡرَءُواْ كِتَٰبِيَهۡ ﴿١٩﴾
إِنِّي ظَنَنتُ أَنِّي مُلَٰقٍ حِسَابِيَهۡ ﴿٢٠﴾ فَهُوَ فِي عِيشَةٖ رَّاضِيَةٖ ﴿٢١﴾ فِي جَنَّةٍ عَالِيَةٖ ﴿٢٢﴾
قُطُوفُهَا دَانِيَةٞ ﴿٢٣﴾ كُلُواْ وَٱشۡرَبُواْ هَنِيٓـَٔۢا بِمَآ أَسۡلَفۡتُمۡ فِي ٱلۡأَيَّامِ ٱلۡخَالِيَةِ ﴿٢٤﴾

19-24 ఎవరికి తన కర్మపత్రం కుడి చేతిలో లభిస్తుందో అతను సంతోషానందాలతో ఇదిగో నా కర్మపత్రం తీసుకోండి, చదవండి, నేను కర్మల ఫలితం పొందు తానన్న నమ్మకం నాకు ఇహలోకంలో ఉండింది. అందుకు నేను విశ్వాసం, సత్కర్మలను సిద్ధం చేసు కొని ఉంటిని. అప్పుడు అతను మనసు మెచ్చిన, భోగ జీవితంలో, సర్వంలోని ఎత్తైన చోట, ఉన్నత స్థానాల్లో ఉంటాడు. దాని ఫలములు నిలుచొని ఉన్నవానికి, కూర్చుండి ఉన్నవానికి మరియు పడుకొని ఉన్న వానికి అందేంత సమీపంలో ఉంటాయి. అప్పుడు వారితో ఇలా చెప్పబడుతుంది: ఎలాంటి అవస్త, ఏ అవాంఛనీయం లేకుండా తినండి, త్రాగండీ మీరు గడిచిన రోజుల్లో ఇహలోకంలో నుండి ఇక్కడికి పంపుకున్న సత్కర్మల కారణంగా.

وَأَمَّا مَنۡ أُوتِيَ كِتَٰبَهُۥ بِشِمَالِهِۦ فَيَقُولُ يَٰلَيۡتَنِي لَمۡ أُوتَ كِتَٰبِيَهۡ ﴿٢٥﴾ وَلَمۡ أَدۡرِ مَا حِسَابِيَهۡ
﴿٢٦﴾ يَٰلَيۡتَهَا كَانَتِ ٱلۡقَاضِيَةَ ﴿٢٧﴾ مَآ أَغۡنَىٰ عَنِّي مَالِيَهۡۜ ﴿٢٨﴾ هَلَكَ عَنِّي سُلۡطَٰنِيَهۡ ﴿٢٩﴾ خُذُوهُ
فَغُلُّوهُ ﴿٣٠﴾ ثُمَّ ٱلۡجَحِيمَ صَلُّوهُ ﴿٣١﴾ ثُمَّ فِي سِلۡسِلَةٖ ذَرۡعُهَا سَبۡعُونَ ذِرَاعٗا فَٱسۡلُكُوهُ ﴿٣٢﴾
إِنَّهُۥ كَانَ لَا يُؤۡمِنُ بِٱللَّهِ ٱلۡعَظِيمِ ﴿٣٣﴾ وَلَا يَحُضُّ عَلَىٰ طَعَامِ ٱلۡمِسۡكِينِ ﴿٣٤﴾ فَلَيۡسَ لَهُ

ٱلۡيَوۡمَ هَٰهُنَا حَمِيمٞ ۝٣٥ وَلَا طَعَامٌ إِلَّا مِنۡ غِسۡلِينٖ ۝٣٦ لَّا يَأۡكُلُهُۥٓ إِلَّا ٱلۡخَٰطِـُٔونَ ۝٣٧

25-29 ఇక ఎవరికి వారి కర్మపత్రం ఎడమ చేతిలో లభిస్తుందో, పశ్చాత్తాపం మరియు బాధతో ఇలా అంటాడుః అయ్యో! నాకు ఈ కర్మపత్రం లభించకున్నా బాగుండేదేమో, నా కర్మఫలితం ఏమిటో నాకు తెలియ కుండా ఉన్నా బాగుండేదేమో, అయ్యో! నేను ఇహ లోకంలో చచ్చిన నా ఆ చావే నాకు అంతం అయి మరోసారి లేపబకుండా ఉంటే ఎంత బాగుండేది. నేను ఇహలోకంలో కూడబెట్టుకున్న ధనమేమీ నాకు పని రాకుండా పోయింది. నా ఆధారాలు, అధికారాలు పనికి రాకుండా పోయాయి. నేను నిదర్శనంగా చూపు కొనుటకు నాకిక్కడ ఏ ఒక్క ఆధారం మిగలలెదు.

30-34 నరకదూతలకు ఇలా ఆదేశించబడుతుందిః ఈ అపరాధుడిని, పాపాత్ముడిని పట్టుకోండి, రెండు చేతులను మెడతో కట్టివేయండి, కంఠపాశం తగిలించండి, నరకంలో పడవేయండి, అందులో దాని విపరీత వేడిని అనుభవిస్తాడు. మరొక సారి డెబ్బై గజాల పొడవు ఇనుప గొలుసుతో బంధించి నరకంలో విసరండి. అతడు అల్లాహ్ యే ఏకైక మరియు ఏలాంటి భాగస్వామ్యం లేని సత్య ఆరాధ్యుడు అని విశ్వసించేవాడు కాడు. అల్లాహ్ మార్గదర్శకత్వాన్ని అవలంబించేవాడు కాదు అలాగే నిరపేదలు మరియు అక్కర గలవారికి అన్నం పెట్టాలని ప్రోత్సహించేవాడూ కాదు.

35-37 ఈ అవిశ్వాసునికి ప్రళయదినం నాటి శిక్ష నుండి తప్పించడానికి ఏ బంధువూ ఉండడు. అతను తినడానికి నరకవాసుల గాయాల కడుగు తప్ప మరే తిండి§ ఉండదు. దానిని పాపాత్ములు, అల్లాహ్ అవిశ్వాసంపై హఠం చేసేవారు తప్ప మరెవరూ తినరు.

فَلَآ أُقۡسِمُ بِمَا تُبۡصِرُونَ ۝٣٨ وَمَا لَا تُبۡصِرُونَ ۝٣٩
إِنَّهُۥ لَقَوۡلُ رَسُولٖ كَرِيمٖ ۝٤٠ وَمَا هُوَ بِقَوۡلِ شَاعِرٖۚ قَلِيلٗا مَّا تُؤۡمِنُونَ ۝٤١
وَلَا بِقَوۡلِ كَاهِنٖۚ قَلِيلٗا مَّا تَذَكَّرُونَ ۝٤٢ تَنزِيلٞ مِّن رَّبِّ ٱلۡعَٰلَمِينَ ۝٤٣

38-43 మీరు చూడగలిగే మరియు చూడలేని వాటి సాక్షిగా, నిశ్చయంగా ఈ ఖుర్ఆన్ అల్లాహ్ యొక్క వాక్కు. గౌరవ, మర్యాదలు కలిగిన ఒక గొప్ప ప్రవక్త దీనిని పఠిస్తున్నారు. మీరు భ్రమ పడుతున్నట్టు అది ఏదో కవి మాట ఎంత మాత్రమూ కాదు. అయినా మీరు దీనిని విశ్వసించడం లేదు మీరనుకున్తున్నట్టు ఇది ఏ జ్యోతిష్కుని జోస్యమూ కాదు. వాటి మధ్య లోనీ అంతర్యాన్ని బహు స్వల్పంగా మీరు గ్రహిస్తున్నారు. అది సర్వలోకాల పోషకుడైన అల్లాహ్ వాక్కు. ఆయన దానిని తన దాసుడైన ముహమ్మద్ సల్లల్లాహ్ అలైహి వసల్లంపై అవతరింపజేశాడు.

وَلَوۡ تَقَوَّلَ عَلَيۡنَا بَعۡضَ ٱلۡأَقَاوِيلِ ۝٤٤ لَأَخَذۡنَا مِنۡهُ بِٱلۡيَمِينِ ۝٤٥ ثُمَّ لَقَطَعۡنَا مِنۡهُ
ٱلۡوَتِينَ ۝٤٦ فَمَا مِنكُم مِّنۡ أَحَدٍ عَنۡهُ حَٰجِزِينَ ۝٤٧ وَإِنَّهُۥ لَتَذۡكِرَةٞ لِّلۡمُتَّقِينَ ۝٤٨
وَإِنَّا لَنَعۡلَمُ أَنَّ مِنكُم مُّكَذِّبِينَ ۝٤٩ وَإِنَّهُۥ لَحَسۡرَةٌ عَلَى ٱلۡكَٰفِرِينَ ۝٥٠
وَإِنَّهُۥ لَحَقُّ ٱلۡيَقِينِ ۝٥١ فَسَبِّحۡ بِٱسۡمِ رَبِّكَ ٱلۡعَظِيمِ ۝٥٢

44-48 మేము చెప్పని దేనినైనా ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం చెప్పి ఉంటే మేము వానితో ప్రతీకారం తీర్చుకునే వాళ్ళము, అతని కుడి చేయి పట్టుకుని అతని కంఠనాళాన్ని కోసివేసే వారం. అప్పుడు మీలో ఎవరు కూడా మా ఈ శిక్ష నుండి అతనిని తప్పించ గలిగేవారు కాదు. నిశ్చయంగా ఈ ఖుర్ఆన్ దైవభీతి గలవారికి హితోపదేశం, ఎవరైతే అల్లాహ్ ఆదేశాలను పాటిస్తారో, మరేవరైతే వారింపుల నుండి దూరముంటాడో వారి కోసం.

49-52 దీని ఆయతులు ఎంతో స్పష్టంగా ఉన్నప్పటికీ మీలో కొందరు దీనిని తిరస్కరిస్తున్న విషయం మాకు తెలుసు. ఎప్పుడైతే ఈ అవిశ్వాసులు తమ మీద వచ్చిపడే శిక్షను, విశ్వాసులకు లభించే వరాలను చూస్తారో అప్పుడు వారి ఈ తిరస్కారం చాలా

బాధాకరమైనదిగా, పశ్చాత్తాపంగా ఉంటుంది. ఇది పూర్తిగా నమ్మదగిన మరియు ఏలాంటి సందేహం లేని సత్యం. పరమ పవిత్రుడైన అల్లాహ్ తన గౌరవప్రదానికి సమంజసం కాని వాటికి అతీతుడు అని చాటండి మరియు ఆయన పవిత్ర నామాన్ని స్మరిస్తూ ఉండండి.

# 70- సూరతుల్ మఆరిజ్

سَأَلَ سَآئِلُۢ بِعَذَابٍ وَاقِعٍ ﴿١﴾ لِّلۡكَٰفِرِينَ لَيۡسَ لَهُۥ دَافِعٞ ﴿٢﴾ مِّنَ ٱللَّهِ ذِي
ٱلۡمَعَارِجِ ﴿٣﴾ تَعۡرُجُ ٱلۡمَلَٰٓئِكَةُ وَٱلرُّوحُ إِلَيۡهِ فِي يَوۡمٖ كَانَ مِقۡدَارُهُۥ خَمۡسِينَ
أَلۡفَ سَنَةٖ ﴿٤﴾ فَٱصۡبِرۡ صَبۡرٗا جَمِيلًا ﴿٥﴾ إِنَّهُمۡ يَرَوۡنَهُۥ بَعِيدٗا ﴿٦﴾ وَنَرَىٰهُ قَرِيبٗا ﴿٧﴾

1 - 4 అవిశ్వాసులలోని ఒక వ్యక్తి తనపై మరియు తన జాతివారిపై అల్లాహ్ శిక్ష (నిజమే అయితే అది) విరుచుకు పడాలని కోరాడు, అయితే అది వారిపై ప్రళయదినాన తప్పక విరుచుకు పడనున్నది. ఆ రోజు అతి ఉన్నతుడైన, గౌరవనీయుడైన అల్లాహ్ నుండి అడ్డుకునేవాడు ఎవడూ ఉండడు. ఇహలోకం ప్రకారం యాభై వేల సవంత్సరాలకు సమానమైన రోజున, దైవదూతలు మరియు జిబ్రీల్ అలైహిస్సలాం ఆయన వైపునకు అధిరోహిస్తారు. అయితే ఇంత దీర్ఘ సమయం విశ్వాసునికి ఒక ఫర్జ్ నమాజు చేసిన సమయమంతనే ఉండును.

5 ప్రవక్తా! వారి ఈ ఎగతాళి చేయడాన్ని మరియు శిక్షను తీసుకు రమ్మని వారు తొందర పెట్టడంపై నీవు సహనం వహించు, అత్యుత్తమ రీతిలో సహనం వహించు.

6 7 నిశ్చయంగా అవిశ్వాసులు వారికి శిక్ష పడదని, అది వాస్తవం కాదని భావిస్తున్నారు, అయితే మేము అది వాస్తవమని మరియు అత్యంత సమీపంలో ఉన్నదని అది తప్పక వచ్చి తీరుతుందని చెబుతాం.

يَوۡمَ تَكُونُ ٱلسَّمَآءُ كَٱلۡمُهۡلِ ﴿٨﴾ وَتَكُونُ ٱلۡجِبَالُ كَٱلۡعِهۡنِ ﴿٩﴾ وَلَا يَسۡـَٔلُ حَمِيمٌ
حَمِيمٗا ﴿١٠﴾ يُبَصَّرُونَهُمۡۚ يَوَدُّ ٱلۡمُجۡرِمُ لَوۡ يَفۡتَدِي مِنۡ عَذَابِ يَوۡمِئِذِۭ بِبَنِيهِ ﴿١١﴾ وَصَٰحِبَتِهِۦ
وَأَخِيهِ ﴿١٢﴾ وَفَصِيلَتِهِ ٱلَّتِي تُـٔۡوِيهِ ﴿١٣﴾ وَمَن فِي ٱلۡأَرۡضِ جَمِيعٗا ثُمَّ يُنجِيهِ ﴿١٤﴾ كَلَّآۖ
إِنَّهَا لَظَىٰ ﴿١٥﴾ نَزَّاعَةٗ لِّلشَّوَىٰ ﴿١٦﴾ تَدۡعُواْ مَنۡ أَدۡبَرَ وَتَوَلَّىٰ ﴿١٧﴾ وَجَمَعَ فَأَوۡعَىٰٓ ﴿١٨﴾

8 9 ఆ రోజు ఆకాశం సీసం (పారే నూనె వలే) అయి పోతుంది అలాగే ఈ పర్వతాలు ఏకిన రంగురంగుల ఉన్ని వలే అయిపోతాయి.

10 ఏ ప్రాణస్నేహితుడూ తన స్నేహితుని క్షేమ సమాచారం అడుగడు, అప్పుడు ఎవరికీ ఇతరుల గురించి పట్టించుకునే తీరిక కూడా ఉండదు.

11 - 14 అయిన వాళ్ళందరూ ఒకరినొకరు చూసు కుంటారు, అయినా ఒకరినొకరు ఏ విధమైన లాభం చేకూర్చడు. ప్రళయదినాన అవిశ్వాసి తనకు పడే శిక్ష నుండి తప్పించుకోవడానికి పరిహారంగా తన సంతానాన్ని, జీవితభాగస్వామిని, సోదరులను, బంధుత్వాలను, తనను కోరుకునే కుటుంబాన్ని మరియు భూమిలో ఉన్న మొత్తం మనుషులను ముందుకు నెట్టి తాను అల్లాహ్ శిక్ష నుండి కాపాడ బడాలని కోరుకుంటాడు.

13 - 18 ఓ అవిశ్వాసుడా! పరిహార విషయంలో నీవు కోరుతున్న విధంగా జరుగదు. అది నరకం; అది తన అగ్నిజ్వాలల్ని కక్కుతూ ఉంటుంది. దాని తీవ్రమైన వేడి తల చర్మాన్ని మరియు మిగిత శరీర చర్మాన్ని దహించి లాగేస్తుంది. ఈ నరకం ఇహలోకంలో సత్యానికీ, ధర్మానికి విముఖత చూపిన, అలాగే అల్లాహ్ మరియు ఆయన ప్రవక్త విధేయతను విడనాడిన, ధనాన్ని కూడబెట్టి, ఖజానాల్లో భద్రపరచి దాని నుండి అల్లాహ్ హక్కును నెరవేర్చకుండ ఉన్న వారందరినీ పిలుస్తుంది.

إِنَّ ٱلۡإِنسَٰنَ خُلِقَ هَلُوعًا ﴿١٩﴾ إِذَا مَسَّهُ ٱلشَّرُّ جَزُوعٗا ﴿٢٠﴾ وَإِذَا مَسَّهُ ٱلۡخَيۡرُ مَنُوعًا

﴿٢١﴾ إِلَّا ٱلْمُصَلِّينَ ﴿٢٢﴾ ٱلَّذِينَ هُمْ عَلَىٰ صَلَاتِهِمْ دَآئِمُونَ ﴿٢٣﴾ وَٱلَّذِينَ فِىٓ أَمْوَٰلِهِمْ
حَقٌّ مَّعْلُومٌ ﴿٢٤﴾ لِّلسَّآئِلِ وَٱلْمَحْرُومِ ﴿٢٥﴾ وَٱلَّذِينَ يُصَدِّقُونَ بِيَوْمِ ٱلدِّينِ ﴿٢٦﴾
وَٱلَّذِينَ هُم مِّنْ عَذَابِ رَبِّهِم مُّشْفِقُونَ ﴿٢٧﴾ إِنَّ عَذَابَ رَبِّهِمْ غَيْرُ مَأْمُونٍ ﴿٢٨﴾
وَٱلَّذِينَ هُمْ لِفُرُوجِهِمْ حَٰفِظُونَ ﴿٢٩﴾ إِلَّا عَلَىٰٓ أَزْوَٰجِهِمْ أَوْ مَا مَلَكَتْ أَيْمَٰنُهُمْ
فَإِنَّهُمْ غَيْرُ مَلُومِينَ ﴿٣٠﴾ فَمَنِ ٱبْتَغَىٰ وَرَآءَ ذَٰلِكَ فَأُو۟لَٰٓئِكَ هُمُ ٱلْعَادُونَ ﴿٣١﴾
وَٱلَّذِينَ هُمْ لِأَمَٰنَٰتِهِمْ وَعَهْدِهِمْ رَٰعُونَ ﴿٣٢﴾ وَٱلَّذِينَ هُم بِشَهَٰدَٰتِهِمْ قَآئِمُونَ ﴿٣٣﴾
وَٱلَّذِينَ هُمْ عَلَىٰ صَلَاتِهِمْ يُحَافِظُونَ ﴿٣٤﴾ أُو۟لَٰٓئِكَ فِى جَنَّٰتٍ مُّكْرَمُونَ ﴿٣٥﴾

19 - 30 కంగారు, అత్యాశ స్వభావంతో మనిషి పుట్టాడు. అవాంఛనీయ సంఘటనలు, కష్టం, లేమి దాపురించి నప్పుడు బాగా దుఃఖానికి గురైనపుడు (ఎవరి సహాయం లభిండం లేదని వాపోతాడు). కాని మేలు, కలిమి, సౌలభ్యాలు కలిగి నప్పుడు ఇతరులకు ఇవ్వకుండా దాచుకుంటాడు. కాని ఎవరైతే సమయం ప్రకారం నమాజు స్థాపించేవారు, ఆ విషయంలో ఖచ్చితత్వంతో ఉండాలనుకునే వారిని దానిని నెరవేర్చడంలో ఏదీ కూడా అలక్ష్యానికి గురి చేయదు. వారి ధనంలో అల్లాహ్ విధించిన ఓ నిర్ణీత భాగం ఉంటుంది. అదే విధిదానం (జకాత్); సహాయ అడిగే వారికి, అక్కర ఉంది కూడా అడగకుండా ఉండేవారికి దాని నుండి ఇస్తూ ఉంటారు. వారు తీర్పు మరియు ప్రతిఫల దినాన్ని విశ్వసిస్తారు. అంతే కాకుండా తమ సత్కర్మల ద్వారా ఆ రోజుకై సంసిద్ధులవుతారు. వారు అల్లాహ్ శిక్ష నుండి భయపడతారు. నిశ్చయంగా అల్లాహ్ శిక్ష పట్ల నిర్భయంగా ఉండడం అనేది ఎవరికీ తగదు. వారు అల్లాహ్ నిషిద్ధ పరచిన వాటి నుండి తమ మర్మాంగాలను కాపాడుకుంటారు. అయితే తమ భార్యల విషయంలో (ధర్మబద్ధంగా) తమ స్వాధీనంలో ఉన్న బానిస స్త్రీల విషయంలో మాత్రం వారు నిందార్హులు కారు.

31 - 35 ఇక ఎవరైతే తమ భార్యలతో, బానిస స్త్రీలతో కాకుండా ఇతరులతో కామవాంఛ తీర్చుకోవాలను కుంటారో, వారే హలాల్ (ధర్మసమ్మతం) హద్దులు మీరి హరాం (నిషిద్ధాని) పనులకు పాల్పడినవారు. (విశ్వాసుల ఉత్తమ గుణాల్లో ఇంకా ఏమంటే:) వారు అల్లాహ్ అమానతు(అప్పగింతలు) మరియు ప్రజల అమానతులను భద్రపరచేవారు. అల్లాహ్ తో మరియు ప్రజలతో చేసిన ఒడంబడికలను పూర్తిగా నేరవేర్చే వారు. ధర్మపరంగా, ఎలాంటి తారుమారు గాకుండా, దాపరికం లేకుండా సాక్ష్యం పలికేవారు. క్రమబద్ధంగా నమాజు చేసేవారు. విధిగా చేయాల్సిన వాటిలో ఏమాత్రం కొరత రానీయని వారు. పైన పేర్కొనబడిన ఉత్తమ గుణాలు అవలంభించిన వారే స్వర్గవనాలలో స్థానం పొందువారు. అన్ని రకాల సగౌరవాలు పొందుతారు.

فَمَالِ ٱلَّذِينَ كَفَرُوا۟ قِبَلَكَ مُهْطِعِينَ ﴿٣٦﴾ عَنِ ٱلْيَمِينِ وَعَنِ ٱلشِّمَالِ عِزِينَ ﴿٣٧﴾
أَيَطْمَعُ كُلُّ ٱمْرِئٍ مِّنْهُمْ أَن يُدْخَلَ جَنَّةَ نَعِيمٍ ﴿٣٨﴾ كَلَّآ إِنَّا خَلَقْنَٰهُم مِّمَّا يَعْلَمُونَ
﴿٣٩﴾ فَلَآ أُقْسِمُ بِرَبِّ ٱلْمَشَٰرِقِ وَٱلْمَغَٰرِبِ إِنَّا لَقَٰدِرُونَ ﴿٤٠﴾ عَلَىٰٓ أَن نُّبَدِّلَ خَيْرًا
مِّنْهُمْ وَمَا نَحْنُ بِمَسْبُوقِينَ ﴿٤١﴾ فَذَرْهُمْ يَخُوضُوا۟ وَيَلْعَبُوا۟ حَتَّىٰ يُلَٰقُوا۟ يَوْمَهُمُ ٱلَّذِى
يُوعَدُونَ ﴿٤٢﴾ يَوْمَ يَخْرُجُونَ مِنَ ٱلْأَجْدَاثِ سِرَاعًا كَأَنَّهُمْ إِلَىٰ نُصُبٍ يُوفِضُونَ
﴿٤٣﴾ خَٰشِعَةً أَبْصَٰرُهُمْ تَرْهَقُهُمْ ذِلَّةٌ ذَٰلِكَ ٱلْيَوْمُ ٱلَّذِى كَانُوا۟ يُوعَدُونَ ﴿٤٤﴾

36 - 39 ప్రవక్తా! అసలు ఈ అవిశ్వాసులు మీ వైపునకు ఎగుబడి రావడానికి వారిని ఏ

విషయం ప్రోత్సహించింది? తమ మెడలు లేపుకుంటూ, చూపులు మీ మీద నాటుకుంటూ మీ కుడి, ఎడమ వైపుల నుండి గుంపులు గుంపులుగా వస్తున్నారు, వివిధ సమూహాల్లో గుమిగూడి మాట్లాడుతూ, ఆశ్చర్య పడుతూ ఉంటారు? ఈ అవిశ్వాసుల్లో ప్రతి ఒక్కడూ అల్లాహ్ అతడిని స్వర్గ వనాల్లో ప్రవేశింప జేస్తాడని ఆశిస్తున్నాడా? వారు ఆశిస్తున్నట్లు జరిగే పరిస్థితి అక్కడ ఉండదు. వారు అసలు అందులో ఎన్నటికీ ప్రవేశించలేరు. మేము వారిని ఇతరుల మాదిరిగా అల్పమైన నీటి (వీర్య బిందువు)తో పుట్టించాం అన్న విషయం వారికీ తెలుసు, అయినా వారు విశ్వసించరు!! అలాంటప్పుడు స్వర్గపు వనాలలో ప్రవేశించే గౌరవం, సుభాగ్యం వారికి ఎలా దక్కుతుంది?

40 41 సూర్యనక్షత్రాల తూర్పులు, పడమరల ప్రభువు పై ప్రమాణం చేసి చెబుతున్నాను, మేము వారి స్థానంలో వారికంటే మెరుగైనవారిని, అల్లాహ్ పట్ల ఎక్కువ విధేయతగలవారిని సృష్టించే శక్తిగలవారం. మేము తిరిగి లేపి నిలబెట్టాలనుకున్న నిర్ణయాన్ని తప్పించుకుని మా చేతికి చిక్కకుండా పారిపోయే వాడు మరియు మమ్మల్ని మించిపోయే వాడెవడూ లేడు.

42-44 వారు ప్రళయదినాన వాగ్దానం చేయబడిన శిక్ష పొందే వరకు వారిని వారి వ్యర్థపు విషయాల్లో, ఐహిక ఆటపాటల్లో వదిలెయ్. వారు ఈ ప్రపంచంలో సృష్టి కర్త అయిన అల్లాహ్‌ను వదలి స్వయంగా సృష్టించు కున్న దేవతల వైపు ఈ రోజు ఎలా ఉరుకులు తీస్తున్నారో అలా ఆ రోజు వారు సమాధుల నుండి పరుగిడుతూ, వేగంగా వెళ్తారు, నేల చూపులు చూస్తుంటారు, అవమానం, పరాభవం వారిని ఆవహించి ఉంటుంది. ఈ రోజు గురించే వారికి ఇహలోకంలో వాగ్దానం చేయబడింది. కాని వారు దాని విషయంలో ఎగితాళి చేసారు, తిరస్కరించారు.

## 71- సూరతుస్ నూహ్

إِنَّآ أَرْسَلْنَا نُوحًا إِلَىٰ قَوْمِهِۦٓ أَنْ أَنذِرْ قَوْمَكَ مِن قَبْلِ أَن يَأْتِيَهُمْ عَذَابٌ أَلِيمٌ
١ قَالَ يَٰقَوْمِ إِنِّى لَكُمْ نَذِيرٌ مُّبِينٌ ٢ أَنِ ٱعْبُدُوا۟ ٱللَّهَ وَٱتَّقُوهُ وَأَطِيعُونِ ٣
يَغْفِرْ لَكُم مِّن ذُنُوبِكُمْ وَيُؤَخِّرْكُمْ إِلَىٰٓ أَجَلٍ مُّسَمًّى ۚ إِنَّ أَجَلَ ٱللَّهِ إِذَا جَآءَ
لَا يُؤَخَّرُ ۖ لَوْ كُنتُمْ تَعْلَمُونَ ٤

1-4 నిశ్చయంగా మేము నూహ్ అలైహిస్సలాంను అతని జాతి వైపునకు పంపి ఇలా ఆదేసించాము: నీవు నీ జాతివారిని వారిపై వ్యధాభరితమైన శిక్ష రాక ముందే హెచ్చరించు. అప్పుడు నూహ్ ఇలా అన్నాడు: ఓ నా ప్రజలారా! మీరు గనక అవిధేయతకు పాల్పడితే అల్లాహ్ శిక్షకు గురవు తారని చాలా స్పష్టంగా హెచ్చరిస్తున్నాను. నేను మీ వైపునకు అల్లాహ్ ప్రవక్తను, మీరు కేవలం ఆయనను మాత్రమే ఆరాధించండి, ఆయన శిక్షకు భయపడండి, నేను మీకు ఆదేశిస్తున్నవాటిని పాటించి, వారిస్తున్న వాటి నుండి దూరంగా ఉండండి. మీరు గనక నాకు విధేయత చూపి, నా మాటను వింటే అల్లాహ్ మీ పాపాల్ని మన్నించి, మీ తప్పిదాల ప్రక్షళన చేస్తాడు. అల్లాహ్ జ్ఞానం ప్రకారం ఒక నిర్ణీత గడువు వరకు మీ ఆయుష్షును పెంచుతాడు. మరణ సమయం ఆసన్న మయిందంటే ఏ మాత్రం ఆలస్యం అవదు. ఈ వాస్తవం తెలిసిన మీరు విశ్వాసం, విధేయత వైపునకు త్వరపడండి.

قَالَ رَبِّ إِنِّى دَعَوْتُ قَوْمِى لَيْلًا وَنَهَارًا ٥ فَلَمْ يَزِدْهُمْ دُعَآءِىٓ إِلَّا فِرَارًا ٦
وَإِنِّى كُلَّمَا دَعَوْتُهُمْ لِتَغْفِرَ لَهُمْ جَعَلُوٓا۟ أَصَٰبِعَهُمْ فِىٓ ءَاذَانِهِمْ وَٱسْتَغْشَوْا۟
ثِيَابَهُمْ وَأَصَرُّوا۟ وَٱسْتَكْبَرُوا۟ ٱسْتِكْبَارًا ٧ ثُمَّ إِنِّى دَعَوْتُهُمْ جِهَارًا ٨ ثُمَّ إِنِّىٓ
أَعْلَنتُ لَهُمْ وَأَسْرَرْتُ لَهُمْ إِسْرَارًا ٩ فَقُلْتُ ٱسْتَغْفِرُوا۟ رَبَّكُمْ إِنَّهُۥ كَانَ

غَفَّارًا ﴿١٠﴾ يُرْسِلِ ٱلسَّمَآءَ عَلَيْكُم مِّدْرَارًا ﴿١١﴾ وَيُمْدِدْكُم بِأَمْوَٰلٍ وَبَنِينَ
وَيَجْعَل لَّكُمْ جَنَّٰتٍ وَيَجْعَل لَّكُمْ أَنْهَٰرًا ﴿١٢﴾ مَّا لَكُمْ لَا تَرْجُونَ لِلَّهِ
وَقَارًا ﴿١٣﴾ وَقَدْ خَلَقَكُمْ أَطْوَارًا ﴿١٤﴾ أَلَمْ تَرَوْا۟ كَيْفَ خَلَقَ ٱللَّهُ سَبْعَ سَمَٰوَٰتٍ
طِبَاقًا ﴿١٥﴾ وَجَعَلَ ٱلْقَمَرَ فِيهِنَّ نُورًا وَجَعَلَ ٱلشَّمْسَ سِرَاجًا ﴿١٦﴾ وَٱللَّهُ
أَنۢبَتَكُم مِّنَ ٱلْأَرْضِ نَبَاتًا ﴿١٧﴾ ثُمَّ يُعِيدُكُمْ فِيهَا وَيُخْرِجُكُمْ إِخْرَاجًا ﴿١٨﴾
وَٱللَّهُ جَعَلَ لَكُمُ ٱلْأَرْضَ بِسَاطًا ﴿١٩﴾ لِّتَسْلُكُوا۟ مِنْهَا سُبُلًا فِجَاجًا ﴿٢٠﴾

5 - 10 ప్రవక్త నూహ్ ఇలా అన్నారు: ప్రభువా! నేను రేయింబవళ్ళు నా జాతివారిని నీ విశ్వాసం, విధేయత వైపునకు ఆహ్వానించాను. విశ్వాసం వైపునకు నా పిలుపు వారి పరుగును, విముఖతను మాత్రమే పెంచింది. నువ్వు వారిని క్షమించాలని నేను ఎప్పుడెప్పుడు నీ విశ్వాసం వైపునకు ఆహ్వానించానో అప్పుడప్పుడు వారు నా సందేశాన్ని వినకూడదని తమ వ్రేళ్ళు చెవులో పెట్టుకునేవారు, నా వంక చూడకూడదని వస్త్రాలు తమపై కప్పుకునే వారు. వారు తమ అవిశ్వాసంపైనే ఉండిపోయారు. విశ్వాసం అంగీకరించకుండా ఘోరమైన గర్వానికి పూనుకున్నారు. మళ్ళీ మళ్ళీ నేను వారిని ఏ దాపరికం లేకుండా బహిరంగంగా విశ్వాసం వైపునకు పిలిచాను. కొన్ని సందర్భాల్లో బిగ్గరగా, గొంతెత్తి నీ సందేశాన్ని వినిపించాను. మరి కొన్ని సందర్భాల్లో రహస్యంగా (ఏకాంతంలో) పిలునిచ్చాను. నేను వారితో చెప్పాను: మీ ప్రభువుతో మీ పాపల క్షమాపణ వేడుకోంది , అవిశ్వాసాన్ని వదలి ఆయన వైపుకు మరలండని. ఆయన దాసుల్లో ఎవరు ఆయన వైపుకు మరలుతాడో, తిరిగి ఆయన వైపుకు వస్తాడో అతని పట్ల అల్లాహ్ గొప్ప క్షమాశీలుడు.

11 - 16 మీరు పశ్చాత్తాప పడి, క్షమాపణ కోరుకుంటే అల్లాహ్ మీ కొరకు ధారాళంగా వర్షం కురిపిస్తాడు. మీ ధనసంతానాల్లో వృద్ధి కలుగజేస్తాడు. మీ కొరకు తోటల్ని ఉత్పత్తి చేస్తాడు, వాటి ఫలాలు మరియు అందచందాలతో మీరు లబ్ధి పొందుతారు. ఆయన మీ కొరకు కాలువలను ప్రవహింపజేస్తాడు, వాటి ద్వారా మీరు మీ పొలాలకు, పశువులకు నీళ్ళు పడతారు. ఓ ప్రజలారా! మీకేమైంది? అల్లాహ్ ఔన్నత్యం, అధికారం పట్ల మీకు బొత్తిగా భయం లేదు? ఆయన మిమ్మల్ని వివిధ దశల్లో సృష్టించాడు; వీర్యబిందువు, మళ్ళీ నెత్తుటి గడ్డగా, ఆ ఆపైన మాంసపు ముద్దగా, ఆ తర్వాత ఎముకల్ని ఉత్పన్నం చేసాడు, ఆ పిదప మాంసం ఎక్కించాడు (చివరికి మిమ్మల్ని సంపూర్ణ మానవాకారానికి మలిచాడు). అల్లాహ్ ఒకదానిపై ఒకటి ఏడు ఆకాశాలను సృష్టించాడు. వాటిలో చంద్రుణ్ణి ప్రతిబింబించే కాంతిగాను, సూర్యుడిని వెలిగే దీపం గాను జేశాడు, దీని ద్వారా భూవాసులు వెలుతురు పొందుతారు.

17 - 20 అల్లాహ్ మీ మూల పదార్థాన్ని నేల నుండి సృజించాడు. మీరు చనిపోయాక నేలలోనికే తిరిగి పంపుతాడు. మళ్ళీ పునరుత్థాన దినాన నేల నుండి వెలికి తీస్తాడు. విశాలమైన దారుల్లో నడవడానికి భూమిని మీ కొరకు పాన్పుగా జేశాడు.

قَالَ نُوحٌ رَّبِّ إِنَّهُمْ عَصَوْنِى وَٱتَّبَعُوا۟ مَن لَّمْ يَزِدْهُ مَالُهُۥ وَوَلَدُهُۥٓ إِلَّا خَسَارًا ﴿٢١﴾
وَمَكَرُوا۟ مَكْرًا كُبَّارًا ﴿٢٢﴾ وَقَالُوا۟ لَا تَذَرُنَّ ءَالِهَتَكُمْ وَلَا تَذَرُنَّ وَدًّا وَلَا سُوَاعًا
وَلَا يَغُوثَ وَيَعُوقَ وَنَسْرًا ﴿٢٣﴾ وَقَدْ أَضَلُّوا۟ كَثِيرًا وَلَا تَزِدِ ٱلظَّٰلِمِينَ إِلَّا ضَلَٰلًا ﴿٢٤﴾
مِّمَّا خَطِيٓـَٰٔتِهِمْ أُغْرِقُوا۟ فَأُدْخِلُوا۟ نَارًا فَلَمْ يَجِدُوا۟ لَهُم مِّن دُونِ ٱللَّهِ أَنصَارًا ﴿٢٥﴾

21 - 25 ప్రవక్త నూహ్ ఇలా అన్నారు: ప్రభువా! నా జాతివారు నా అవిధేయత మరియు తిరస్కారణలో అన్ని హద్దులను దాటేశారు. ఎవరికి సిరిసంపదలు, సంతానం నష్టకరంగా పరిణమించాయో వారి మాటల్ని మాత్రమే వీరు విన్నారు. వారిలోని బలహీనులు ఇలా మార్గభ్రష్టులైన నాయకులను అనుసరించారు, ఈ దుర్మార్గనాయకులు తమ బలహీన

అనుయాయుల పట్ల ఘోరమైన కుట్రలు పన్నారు. వారితో ఇలా చెప్పారుః మీరు మీ దేవతల ఆరాధనను వదలి నూహ్ పిలుస్తున్న ఏకైక అల్లాహ్ ఆరాధన వైపునకు మ్రొగ్గకండి. ఇంకా ①వద్ద్, ②సువా, ③యగూస్, ④యఊక్, ⑤నస్ర్ లను వదలకండి. వారు ప్రస్తావించిన ఈ పేర్లన్నీ వారు పూజిస్తున్న విగ్రహాల పేర్లవి. వాళ్ళలో గతించిన పుణ్యాత్ములను తర్వాత కాలంలో విగ్రహాలుగా మలచుకొని ఆరాధించమని షైతాన్ వారిని ప్రేరేపించాడు, కళ్ళ ముందు వారి విగ్రహాలు ఉంటె ఇంకా బాగా అల్లాహ్ ను అరాధించ గలమని భ్రమ కలిగించాడు. ఒక తరం వారు గతించిన తర్వాత కొత్త తరానికి ఇంకా గతి తప్పించాడు, మీ పూర్వీకులు వీటిని ఆరాధించే వారని, మధ్యవర్తులుగా వీళ్ళను కొలిచే వారని చెప్పి సృష్టికర్త అయిన అల్లాహ్ ఆరాధన నుండి దారి మళ్ళించి విగ్రహారాధన మరియు సృష్టి పూజ వైపు లాగాడు. ఇలాంటివి జరుగుతాయనే ఇస్లాంలో విగ్రహాలు, ఫోటోలు, సమాధులపై గోపురాలు కట్టడం వగైరా నిషేధించ బడ్డాయి. కాలం గడిచిన కొద్దీ కొత్త తరం వీటిని దేవతలుగా భ్రమించి సృష్టి పూజలో చిక్కుకునే అవకాశం ఉంది.

ఈ దుర్మార్గ నాయకులు అనేక మందిని పెడమార్గం, మార్గభ్రష్టతను ఆకర్షణీయంగా చూపించి సన్మార్గం నుండి దూరం చేశారు. వీరిక సన్మార్గం వైపు రారని నిర్ణయించుకున్న తర్వాత నూహ్ అలైహిస్సలాం వారినిలా శపించారు: ఓ అల్లాహ్! వీరు మొండితనం, సత్యతిరస్కారం ద్వారా తమ ఆత్మలపై అన్యాయం చేసుకున్నందు వల్ల ధర్మంతో వారి దూరాన్ని ఇంకా పెంచు. చివరికి వారి పాపాల కారణంగా మరియు అవిశ్వాసం, తలబిరుసుతనంలో హారం సాధించడం వల్ల తూఫాన్ లో ముంచివేయ బడ్డారు. తర్వాత ప్రళయదినాన రగిలే అగ్నిలో పడవేయ బడతారు. అక్కడ తనకు అల్లాహ్ తప్ప సహాయం చేసేవడు, శిక్షను దూరం చేసేవాడు దొరకడు.

وَقَالَ نُوحٌ رَّبِّ لَا تَذَرْ عَلَى ٱلْأَرْضِ مِنَ ٱلْكَٰفِرِينَ دَيَّارًا ﴿٢٦﴾ إِنَّكَ إِن تَذَرْهُمْ
يُضِلُّوا۟ عِبَادَكَ وَلَا يَلِدُوٓا۟ إِلَّا فَاجِرًا كَفَّارًا ﴿٢٧﴾ رَّبِّ ٱغْفِرْ لِى وَلِوَٰلِدَىَّ وَلِمَن
دَخَلَ بَيْتِىَ مُؤْمِنًا وَلِلْمُؤْمِنِينَ وَٱلْمُؤْمِنَٰتِ ۖ وَلَا تَزِدِ ٱلظَّٰلِمِينَ إِلَّا تَبَارًۢا ﴿٢٨﴾

26-28 నూహ్ అలైహిస్సలాం వారికి నచ్చజెప్పటంలో నిరాశులై ఇలా శపించారుః ప్రభువా! అవిశ్వాసుల్లోని ఏ ఒక్కరిని కూడా ఈ భూమి పై ఉంచకు, వీరు ఇక్కడ సంచరించ కూడదు, నీవు గనక వారిని నాశనం చేయకుండా వదలివేస్తే నీ రుజుమార్గాన్ని అవలంభించిన దాసులను పెడమార్గం పట్టిస్తారు. వారికి పుట్టబోయేవారు కూడా ధర్మానికి దూరమై, నీ పట్ల ఘోరమైన అవిశ్వాసానికి మరియు నీ అవిధేయతకు పాల్పడే వారుంటారు. అయితే నన్ను, నా తల్లిదండ్రుల్ని మరియు నా గృహంలో ప్రవేశించే విశ్వాస స్త్రీపురుషులను మాత్రం క్షమించు. ఇక ఈ అవిశ్వాసులకు మాత్రం ఇహపరాల్లో వినాశనం, నష్టం తప్ప మరేదీ పెంచకు.

## 72- సూరతుల్ జిన్న్

قُلْ أُوحِىَ إِلَىَّ أَنَّهُ ٱسْتَمَعَ نَفَرٌ مِّنَ ٱلْجِنِّ فَقَالُوٓا۟ إِنَّا سَمِعْنَا قُرْءَانًا عَجَبًا ﴿١﴾ يَهْدِىٓ إِلَى
ٱلرُّشْدِ فَـَٔامَنَّا بِهِۦ ۖ وَلَن نُّشْرِكَ بِرَبِّنَآ أَحَدًا ﴿٢﴾ وَأَنَّهُۥ تَعَٰلَىٰ جَدُّ رَبِّنَا مَا ٱتَّخَذَ صَٰحِبَةً
وَلَا وَلَدًا ﴿٣﴾ وَأَنَّهُۥ كَانَ يَقُولُ سَفِيهُنَا عَلَى ٱللَّهِ شَطَطًا ﴿٤﴾ وَأَنَّا ظَنَنَّآ أَن لَّن تَقُولَ
ٱلْإِنسُ وَٱلْجِنُّ عَلَى ٱللَّهِ كَذِبًا ﴿٥﴾ وَأَنَّهُۥ كَانَ رِجَالٌ مِّنَ ٱلْإِنسِ يَعُوذُونَ بِرِجَالٍ مِّنَ
ٱلْجِنِّ فَزَادُوهُمْ رَهَقًا ﴿٦﴾ وَأَنَّهُمْ ظَنُّوا۟ كَمَا ظَنَنتُمْ أَن لَّن يَبْعَثَ ٱللَّهُ أَحَدًا ﴿٧﴾

1 2 ప్రవక్త ఇలా చెప్పండిః అల్లాహ్ నావైపుకు ఇలా దివ్యవాణి పంపాడు; నేను ఖుర్ఆన్ పారాయణం చేస్తూ ఉంటే జిన్నాతుల్లోని ఒక సమూహం విని జాతివారి వద్దకు వెళ్ళిః మేము చాలా అద్భుతమైన ఖుర్ఆన్ విన్నాం. అది భాషాపరంగా, వివేకం పరంగా, ఆదేశాల పరంగా,

బోధనాతీరు పరంగా చాలా అద్భుతమైనది. ధర్మం, మార్గదర్శకత్వం వైపుకు పిలుస్తున్నది. మేము ఈ ఖుర్ఆన్ ను విశ్వసించాం, దాని ప్రకారం ఆచరిస్తున్నాం. మమ్మల్ని సృష్టించిన మా ప్రభువు ఆరాధనలో ఎవ్వరినీ మేము సాటి కల్పించము.

3 మా ప్రభువు వైభవం, మహిమ ఎంతో ఉన్నతమైనది. అతను తనకు భార్యను గానీ సంతానాన్ని గానీ కలిగిలేడు.

4 మాలోని మూర్ఖుడు అనగా ఇబ్లీస్ అల్లాహ్ కు భార్య మరియు సంతానం ఉందని సత్యానికి, ధర్మానికి అతిదూరమైన మాటలు పలికేవాడు.

5 అల్లాహ్ కు భార్య సంతానాలు గలవని మానవుల్లో, జిన్నాతుల్లో ఎవడు కూడా అల్లాహ్ పై అబద్ధం పలక జాలడని అనుకునేవాళ్ళం. (కాని ఖుర్ఆన్ విన్నాక తెలిసింది వారిలో కొందరు అల్లాహ్ పై అబద్ధం పలికేవారని, వారిని నమ్మకూడదని).

6 కొంత మంది మానవులు కొందరు జిన్నాతులను శరణు వేడుకునేవారు. అందుచేత ఈ జిన్నాతులు మానవులను మరింత ఎక్కువ భయపెట్టిస్తూ, అందోళనకు గురిచేసేవారు. అల్లాహ్ ను గాకుండా ఇతరులతో శరణు కోరడం షిర్కె అక్బర్ (ఘోరమైన పెద్ద షిర్క్) అవుతుంది. స్వచ్ఛమైన ప్రస్చాత్తాపం, తౌబా చేయనిదే అల్లాహ్ దానిని క్షమించడు. ఈ ఆయతులో మాంత్రికులు, కనుకట్టు చేసేవారి వద్దకు వెళ్ళడం, వారితో ఏదైనా అడగడం నుండి కఠినంగా వారించబడింది.

7 ఓ జిన్నాతులారా! మీరు అనుకున్నట్లే మానవు ల్లోని అవిశ్వాసులు కూడా చనిపోయాక అల్లాహ్ ఎవరినీ మరోసారి బ్రతికించడు అని భావించేవారు.

وَأَنَّا لَمَسْنَا ٱلسَّمَآءَ فَوَجَدْنَٰهَا مُلِئَتْ حَرَسًا شَدِيدًا وَشُهُبًا ﴿٨﴾ وَأَنَّا كُنَّا نَقْعُدُ مِنْهَا
مَقَٰعِدَ لِلسَّمْعِ ۖ فَمَن يَسْتَمِعِ ٱلْـَٔانَ يَجِدْ لَهُۥ شِهَابًا رَّصَدًا ﴿٩﴾ وَأَنَّا لَا نَدْرِىٓ أَشَرٌّ
أُرِيدَ بِمَن فِى ٱلْأَرْضِ أَمْ أَرَادَ بِهِمْ رَبُّهُمْ رَشَدًا ﴿١٠﴾ وَأَنَّا مِنَّا ٱلصَّٰلِحُونَ وَمِنَّا دُونَ
ذَٰلِكَ ۖ كُنَّا طَرَآئِقَ قِدَدًا ﴿١١﴾ وَأَنَّا ظَنَنَّآ أَن لَّن نُّعْجِزَ ٱللَّهَ فِى ٱلْأَرْضِ وَلَن نُّعْجِزَهُۥ
هَرَبًا ﴿١٢﴾ وَأَنَّا لَمَّا سَمِعْنَا ٱلْهُدَىٰٓ ءَامَنَّا بِهِۦ ۖ فَمَن يُؤْمِنۢ بِرَبِّهِۦ فَلَا يَخَافُ بَخْسًا وَلَا
رَهَقًا ﴿١٣﴾ وَأَنَّا مِنَّا ٱلْمُسْلِمُونَ وَمِنَّا ٱلْقَٰسِطُونَ ۖ فَمَنْ أَسْلَمَ فَأُو۟لَٰٓئِكَ تَحَرَّوْا۟ رَشَدًا
﴿١٤﴾ وَأَمَّا ٱلْقَٰسِطُونَ فَكَانُوا۟ لِجَهَنَّمَ حَطَبًا ﴿١٥﴾ وَأَلَّوِ ٱسْتَقَٰمُوا۟ عَلَى ٱلطَّرِيقَةِ لَأَسْقَيْنَٰهُم
مَّآءً غَدَقًا ﴿١٦﴾ لِّنَفْتِنَهُمْ فِيهِ ۚ وَمَن يُعْرِضْ عَن ذِكْرِ رَبِّهِۦ يَسْلُكْهُ عَذَابًا صَعَدًا ﴿١٧﴾

8 మేము జిన్నాతులము ఆకాశంలోని దైవదూతల మాటలు వినడానికి అక్కడ చేరుకోవాలనుకున్నాం. కాని అనేక మంది దైవదూతలతో పటిష్టమైన పహారాతో నిండి ఉండటం చూశాం. ఇంకా అక్కడ కాచుకొని ఉన్న అగ్నిజ్వాలలు కూడా ఉన్నాయి, ఆకాశానికి చేరువయ్యేవారిని అవి తరిమి కొడుతున్నాయి.

9 లోగడ మనం విషయాలు వినడానికి ఆకాశంలో పలు చోట్ల మాటేసి కూర్చునే వాళ్ళం ఇప్పుడు ఎవరైనా చెవి మొగ్గి వినదలిస్తే తన కోసం కాచుకొని ఉన్న అగ్ని జ్వాలను అతను పొందుతున్నాడు. అది అతనిని కాల్చివేసి, నాశనం చేస్తోంది[1].

10 భూమిలో ఉన్న వారి కోసం ఏదైనా కీడు తలపెట్ట బడినదో లేక వారి ప్రభువు వారికి

[1]. ఈ రెండు ఆయతులలో మంత్రకారులు, మాయగాళ్ళు, అగోచరజ్ఞానం గురించి ఆరోపించేవాళ్ళ బూటకాలను ఖండించడం జరిగింది. వారు తమ అబద్ధాలు, అపవాదాల ద్వారా అల్పజ్ఞానులను మోసగిస్తారు

సన్మార్గ భాగ్యం ప్రసాదించ గోరుతున్నాడో మాకు తెలియదు.
11 మాలో భీతిపరులు, పుణ్యాత్ములున్నారు. మాలో మరికొందరు అవిశ్వాసులు, పాపాత్ములున్నారు. మాలో వివిధ ధర్మాలు, వర్గాలున్నాయి.
12 అల్లాహ్ మాపై సంపూర్ణ శక్తిగలవాడనీ, మేము ఆయన పట్టు, అధికారంలోనే ఉన్నామని గట్టిగా విశ్వసించాం. అల్లాహ్ మా కొరకై ఏదైనా నిర్ణయం తీసుకున్నప్పుడు మేము ఎక్కడ ఉన్నా దానిని తప్పించు కోలేం. మా పట్ల ఏదైనా కీడు కోరినప్పుడు ఆకాశాల్లో పారిపోయి కూడా ఆయన శిక్ష నుండి తప్పించు కునే శక్తి మాకు లేదు.
13 మేము ఎప్పుడైతే ఖుర్ఆన్ విన్నామో దానిని విశ్వసించాం. అది అల్లాహ్ వైపున సత్యమే అని అంగీకరించాం. ఇక ఎవడు తన ప్రభువును విశ్వసిస్తాడో అతని పుణ్యాల్లో ఏమైనా తగ్గింపు జరుగుతుందని గానీ, అతని పాపాల్లో ఏమైనా పెంచి అన్యాయం చేయబడు తుందని కాని భయపడే అవసరం లేదు.
14 15 మాలో కొందరు అల్లాహ్ విధేయతలో శిరసావహించి ఉంటే, మరికొందరు సత్యమార్గం నుండి వైదొలగి అన్యాయం, అత్యాచారం చేసేవారు ఉన్నారు. ఎవరు ముస్లిం అయి అల్లాహ్ ఆజ్ఞలు విధేయతలో శిరసావహిస్తాడో, అలాంటివాడే నిజమైన దానినీ, సన్మార్గాన్ని ఉద్దేశించినవారు. దానిని ఎన్నుకోవడంలో సరియైన ప్రయత్నం చేసినవారు, అందుకు అల్లాహ్ వారికి సన్మార్గం ప్రసాదించాడు. ఇక ఎవరయితే ఇస్లాం ధర్మం నుండి వైదొలిగి పోయారో వారు నరకానికి ఇంధనం అయ్యారు.
16 17 మానవులు మరియు జిన్నాతుల్లోని అవిశ్వాసులు ఇస్లాం మార్గంపై గనక నడుస్తూ దాని నుండి ప్రక్కకు జరగ కుండా ఉంటే మేము ధారాపాతంగా నీళ్ళు ప్రసాదించేవారిమి. ఇహలోకంలో పుష్కలంగా ఉపాధి నొసంగేవారిమి. వారిని పరీక్షించ డానికిః వారు అల్లాహ్ వరాలకు ఎలా కృతజ్ఞత తెలుపుతారని? మరెవరైతే తన ప్రభువు విధేయత నుండి, ఖుర్ఆన్ వినడం దానిలో యోచించడం నుండి విముఖుడౌతాడో, దాని ప్రకారంగా ఆచరించ కుండా ఉంటాడో అతనిని కష్టతరమైన ఘోరశిక్షకు గురి చేస్తాము.

وَأَنَّ ٱلۡمَسَٰجِدَ لِلَّهِ فَلَا تَدۡعُواْ مَعَ ٱللَّهِ أَحَدٗا ١٨ وَأَنَّهُۥ لَمَّا قَامَ عَبۡدُ ٱللَّهِ
يَدۡعُوهُ كَادُواْ يَكُونُونَ عَلَيۡهِ لِبَدٗا ١٩ قُلۡ إِنَّمَآ أَدۡعُواْ رَبِّي وَلَآ أُشۡرِكُ بِهِۦٓ
أَحَدٗا ٢٠ قُلۡ إِنِّي لَآ أَمۡلِكُ لَكُمۡ ضَرّٗا وَلَا رَشَدٗا ٢١ قُلۡ إِنِّي لَن يُجِيرَنِي مِنَ
ٱللَّهِ أَحَدٞ وَلَنۡ أَجِدَ مِن دُونِهِۦ مُلۡتَحَدًا ٢٢ إِلَّا بَلَٰغٗا مِّنَ ٱللَّهِ وَرِسَٰلَٰتِهِۦۚ وَمَن
يَعۡصِ ٱللَّهَ وَرَسُولَهُۥ فَإِنَّ لَهُۥ نَارَ جَهَنَّمَ خَٰلِدِينَ فِيهَآ أَبَدًا ٢٣ حَتَّىٰٓ إِذَا رَأَوۡاْ
مَا يُوعَدُونَ فَسَيَعۡلَمُونَ مَنۡ أَضۡعَفُ نَاصِرٗا وَأَقَلُّ عَدَدٗا ٢٤

18 మస్జిదులు ఏకేశ్వరుడైన అల్లాహ్ ఆరాధన కొరకు ఉన్నాయి, కనుక వాటిలో ఆయనను తప్ప వేరే వారిని ఆరాధించకండి. ఆరాధన, అర్థింపులు ఆయనకే ప్రత్యేకించి, చిత్తశుద్ధతో చేయండి. మస్జిదుల నిర్మాణం కేవలం ఏకైక అల్లాహ్ ఆరాధన కొరకే జరుగుతాయి[1].
19 మరియు నిశ్చయంగా అల్లాహ్ యొక్క దాసుడు అనగా ప్రవక్త మొహమ్మద్ (స) ప్రార్థించడానికి నిలబడినప్పుడు జిన్నాతులు అయన చుట్టూ గుంపులు గుంపులుగా ఖురాన్ పఠనాన్ని వినడానికి గుమిగూడుతారు.

[1]. మసీదుల్లో బహుదైవారాధన చేయరాదని ప్రత్యేకంగా చెప్పటంలోని ఉద్దేశం ఏమిటంటే, మస్జిడులు కేవలం అల్లాహ్ ఆరాధన నిమిత్తం నిర్మించ బడతాయి. అటు వంటి పవిత్ర స్థలాలలో కూడా దైవేతరులను వేడుకోవడం మొదలెడితే ఇక అంట కన్నా అమానుషమైన, దారుణ మైన చేష్ట ఇంకొకటి ఉండబోదు

(20) ప్రవక్తా! అవిశ్వాసులతో చెప్పండిః నిశ్చయంగా నేను ఏకైక నా ప్రభువునే ఆరాధిస్తాను, ఆయన ఆరాధనలో ఎవ్వరినీ భాగస్వామిగా చేయను.

(21)-(23) ప్రవక్తా వారితో చెప్పండి! మీ నుండి నష్టాన్ని దూరం చేసే మరియు మీకు లాభాన్ని చేకూర్చే శక్తి నాకే మాత్రం లేదు. ఒకవేళ నేను అల్లాహ్ అవిధేయతకు పాల్పడితే అల్లాహ్ శిక్ష నుండి నన్ను కాపాడు వాడూ ఎవడు లేడు. ఆయన శిక్ష నుండి పారి పోవడానికి ఆయన తప్ప మరే శరణు నాకు లేదు. కాని అల్లాహ్ ఏ సందేశం మీకు ఇవ్వాలని నాకు ఆదేశించాడో అది మీకు అందజేసే శక్తి నాకు ఉంది. మరెవరైతే అల్లాహ్ కు ఆయన ప్రవక్తకు అవిధేయత, ఆయన ధర్మానికి విముఖత చూపుతారో అతనికి నరకాగ్నియే ప్రతిఫలం ఆ నరకం నుండి అతడు తప్పించుకోలేడు.

(24) ముష్రికులు వారికి వాగ్దానం చేయబడుతున్న శిక్షను తమ కళ్ళారా చూసి, అందులో వారు పడుతున్నప్పుడుః బలహీన సహాయకుడు, మద్దతు దారుడు మరియు అతితక్కువ సైన్యం, సమూహం గలవాడెవడో తెలుసుకుంటారు.

قُلْ إِنْ أَدْرِىٓ أَقَرِيبٌ مَّا تُوعَدُونَ أَمْ يَجْعَلُ لَهُۥ رَبِّىٓ أَمَدًا ﴿٢٥﴾
عَٰلِمُ ٱلْغَيْبِ فَلَا يُظْهِرُ عَلَىٰ غَيْبِهِۦٓ أَحَدًا ﴿٢٦﴾ إِلَّا مَنِ ٱرْتَضَىٰ مِن رَّسُولٍ فَإِنَّهُۥ
يَسْلُكُ مِنۢ بَيْنِ يَدَيْهِ وَمِنْ خَلْفِهِۦ رَصَدًا ﴿٢٧﴾ لِّيَعْلَمَ أَن قَدْ أَبْلَغُوا۟ رِسَٰلَٰتِ
رَبِّهِمْ وَأَحَاطَ بِمَا لَدَيْهِمْ وَأَحْصَىٰ كُلَّ شَىْءٍ عَدَدًۢا ﴿٢٨﴾

(25)-(28) ప్రవక్తా మీరు ఈ బహు దైవారాధకులకు చెప్పండిః మీతో వాగ్దానం చేయబడుతున్న శిక్ష దగ్గర ఉందా లేక నా ప్రభువు దానిని చాలా దీర్ఘ కాలంలో ఉంచాడా నాకు తెలియదు. కళ్ళకు అగోచరంగా ఉన్నదానిని ఎరుగువాడు ఆ పరమ పవిత్రుడే. తన అగోచరాన్ని కేవలం ఆయన తన సందేశం అందజేయుటకు ఎన్నుకున్న మరియు అతనితో ఇష్టపడని వారికి తప్ప సృష్టిలో ఎవ్వరికీ స్పష్టపరచడు. వారికి కూడా కొంత వరకు మాత్రమే తెలియ పరుస్తాడు. ఆ ప్రవక్త ముందు వెనక తన రక్షక భటులను నియమిస్తాడు,

## 73- సూరతుల్ ముజమ్మిల్

يَٰٓأَيُّهَا ٱلْمُزَّمِّلُ ﴿١﴾ قُمِ ٱلَّيْلَ إِلَّا قَلِيلًا ﴿٢﴾ نِّصْفَهُۥٓ أَوِ ٱنقُصْ مِنْهُ قَلِيلًا ﴿٣﴾ أَوْ زِدْ
عَلَيْهِ وَرَتِّلِ ٱلْقُرْءَانَ تَرْتِيلًا ﴿٤﴾ إِنَّا سَنُلْقِى عَلَيْكَ قَوْلًا ثَقِيلًا ﴿٥﴾ إِنَّ نَاشِئَةَ ٱلَّيْلِ
هِىَ أَشَدُّ وَطْـًٔا وَأَقْوَمُ قِيلًا ﴿٦﴾ إِنَّ لَكَ فِى ٱلنَّهَارِ سَبْحًا طَوِيلًا ﴿٧﴾ وَٱذْكُرِ ٱسْمَ رَبِّكَ
وَتَبَتَّلْ إِلَيْهِ تَبْتِيلًا ﴿٨﴾ رَّبُّ ٱلْمَشْرِقِ وَٱلْمَغْرِبِ لَآ إِلَٰهَ إِلَّا هُوَ فَٱتَّخِذْهُ وَكِيلًا ﴿٩﴾

(1)-(4) దుప్పటి కప్పుకొని పడుకున్నవాడా! కొంత సేపు మినహా రాత్రంతా నమాజు కొరకు నిలబడు. అర్ధరాత్రి నిలబడు లేదా అర్ధరాత్రికి కొంచెం తక్కువ అంటే మూడిట్లో ఒక వంతు వరకు లేదా అర్ధ రాత్రికి కొంచెం ఎక్కువ అంటే మూడిట్లో రెండు వంతుల వరకు. మరియు ఖుర్ఆన్ నెమ్మదిగా, ఆగి ఆగి, అక్షరాలను స్పష్టంగా ఉచ్ఛరిస్తూ పఠించు.

(5) ప్రవక్తా! మేము మీపై గొప్ప ఖుర్ఆన్ అవతరింప జేశాము. అది ఆదేశాలు, వారింపులు ధర్మశాస్త్రాలతో కూడుకొని ఉంది.

(6) రాత్రివేళ ఆరాధన కొరకు లేవటం వల్ల మనోమస్తిష్కాలపై గొప్ప ప్రభావం పడుతుంది. మనస్సు ఆ వేళ ప్రాపంచిక వ్యాపకాలు లేకుండా ఉంటుంది గనక మాట కూడా సూటిగా, స్పష్టంగా వెళ్తుంది.

(7) నీ ప్రయోజనానికైన ఎన్నో పనులు నీకు పగటి పూట ఉంటాయి. ధర్మ ప్రచారంలో చాలా నిమగ్నులై ఉంటావు అందుకు రాత్రి వేళ నీ ప్రభువు ఆరాధనకై నీ మనస్సుకు తీరిక ప్రసాదించు.

8 9 ప్రవక్తా! నీ ప్రభువు నామస్మరణ చేస్తూ ఉండు. ఆయన్ను అర్థించు. నీ ఆరాధన సమయంలో అందరితో సంబంధాలను తెంచుకొని ఆ ఏకైకునితో సంపూర్ణ సంబంధం ఏర్పరుచుకో. ఆయన పైనే నమ్మకం ఉంచుకో. తూర్పు పడమరలకు యజమాని ఆయనే, ఆయన తప్ప సత్య ఆరాధ్యుడు ఎవ్వడూ లేడు. ఆయన ఆధారం మాత్రమే ఉంచుకో, నీ సమస్త వ్యవహారాలు ఆయనకే అప్పగించు.

وَٱصْبِرْ عَلَىٰ مَا يَقُولُونَ وَٱهْجُرْهُمْ هَجْرًا جَمِيلًا ﴿١٠﴾ وَذَرْنِى وَٱلْمُكَذِّبِينَ أُو۟لِى
ٱلنَّعْمَةِ وَمَهِّلْهُمْ قَلِيلًا ﴿١١﴾ إِنَّ لَدَيْنَآ أَنكَالًا وَجَحِيمًا ﴿١٢﴾ وَطَعَامًا ذَا غُصَّةٍ
وَعَذَابًا أَلِيمًا ﴿١٣﴾ يَوْمَ تَرْجُفُ ٱلْأَرْضُ وَٱلْجِبَالُ وَكَانَتِ ٱلْجِبَالُ كَثِيبًا مَّهِيلًا ﴿١٤﴾
إِنَّآ أَرْسَلْنَآ إِلَيْكُمْ رَسُولًا شَٰهِدًا عَلَيْكُمْ كَمَآ أَرْسَلْنَآ إِلَىٰ فِرْعَوْنَ رَسُولًا ﴿١٥﴾
فَعَصَىٰ فِرْعَوْنُ ٱلرَّسُولَ فَأَخَذْنَٰهُ أَخْذًا وَبِيلًا ﴿١٦﴾ فَكَيْفَ تَتَّقُونَ إِن كَفَرْتُمْ
يَوْمًا يَجْعَلُ ٱلْوِلْدَٰنَ شِيبًا ﴿١٧﴾ ٱلسَّمَآءُ مُنفَطِرٌۢ بِهِۦ كَانَ وَعْدُهُۥ مَفْعُولًا ﴿١٨﴾

10 సత్య తిరస్కారులు నీ గురించి, ధర్మం గురించి పలుకుతున్న మాటలపై సహనం వహించు. వారి తుచ్ఛమైన కార్యాలకు భిన్నంగా నీవు చేయు, వారితో ప్రతీకారం తీర్చుకోకుండానే వారి నుండి తొలగిపో.

11 ఓ ప్రవక్తా నన్ను మరియు నా ఆయతలను ధిక్కరించే ఐహిక భోగభాగ్యాలలో ఈదులాడుతున్న వారిని వదలిపెట్టు. వారి శిక్షా సమయం ఆసన్న మయ్యే దాక వారికి కొంత వ్యవధినివ్వు.

12 13 నిశ్చయంగా వారి కొరకు పరలోకంలో మా వద్ద భారీ సంకెళ్ళు ఉన్నాయి. మండుతున్న అగ్ని ఉంది. దానితో వారు కాల్చబడతారు. మింగుడు పడకుండా గొంతులో ఇరుక్కుపోయే అవాంఛనీయ తిండి మరియు బాధకరమైన శిక్ష వారి కోసం ఉండ బోతుంది.

14 ఆ రోజు భూమి పర్వతాల్లో ప్రకంపన మొదలవుతుంది. గట్టిగా, దట్టంగా ఉన్న పర్వతాలు ఇసుక తిప్పలుగా మారిపోతాయి.

15 16 మక్కావాసులారా! మేము ఫిరౌన్ వద్దకు సందేశహరుడు మూసా అలైహిస్సలాం వారిని పంపి నట్టు నిశ్చయంగా మీ వద్దకూ ఒక సందేశ హరుణ్ణి పంపాం. కానీ ఫిరఔన్ మూసాను తిరస్కరించాడు. ఆయన ఆజ్ఞకు అవిధేయత చూపాడు. అందుకు అతనిని కఠినంగా వినాశనానికి గురి చేశాము. ఈ ఆయతులో ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంకు అవిధేయత చూపవద్దని హెచ్చరించడం జరిగింది. అవిధేయులకు ఫిర్ఔన్ మరియు అతని జాతివారి గతియే పడుతుందనే విషయం గ్రహించాలి.

17 మీరు గనక అవిశ్వాసానికి ఒడిగట్టి ఉంటే ప్రళయ దినాన శిక్ష నుండి తమను తాము ఎలా కాపాడుకో గలుగుతారు? ఆ నాటి భయంకరం, గాంభీర్యం వల్ల పిల్లలు కూడా వృద్ధుల మాదిరిగా ఐపోతారు.

18 ఆ నాటి తీవ్రతకు ఆకాశం కూడా బ్రద్ధలైపోతుంది. ఆ రోజు గురించి అల్లాహ్ చేసిన వాగ్దానం తప్పకుండా వచ్చితీరుతుంది.

إِنَّ هَٰذِهِۦ تَذْكِرَةٌ ۖ فَمَن شَآءَ ٱتَّخَذَ إِلَىٰ رَبِّهِۦ سَبِيلًا ﴿١٩﴾ ۞ إِنَّ رَبَّكَ يَعْلَمُ أَنَّكَ
تَقُومُ أَدْنَىٰ مِن ثُلُثَىِ ٱلَّيْلِ وَنِصْفَهُۥ وَثُلُثَهُۥ وَطَآئِفَةٌ مِّنَ ٱلَّذِينَ مَعَكَ ۚ وَٱللَّهُ
يُقَدِّرُ ٱلَّيْلَ وَٱلنَّهَارَ ۚ عَلِمَ أَن لَّن تُحْصُوهُ فَتَابَ عَلَيْكُمْ ۖ فَٱقْرَءُوا۟ مَا تَيَسَّرَ
مِنَ ٱلْقُرْءَانِ ۚ عَلِمَ أَن سَيَكُونُ مِنكُم مَّرْضَىٰ ۙ وَءَاخَرُونَ يَضْرِبُونَ فِى
ٱلْأَرْضِ يَبْتَغُونَ مِن فَضْلِ ٱللَّهِ ۙ وَءَاخَرُونَ يُقَٰتِلُونَ فِى سَبِيلِ ٱللَّهِ ۖ فَٱقْرَءُوا۟

مَا تَيَسَّرَ مِنْهُ ۚ وَأَقِيمُوا۟ ٱلصَّلَوٰةَ وَءَاتُوا۟ ٱلزَّكَوٰةَ وَأَقْرِضُوا۟ ٱللَّهَ قَرْضًا حَسَنًا ۚ وَمَا
تُقَدِّمُوا۟ لِأَنفُسِكُم مِّنْ خَيْرٍ تَجِدُوهُ عِندَ ٱللَّهِ هُوَ خَيْرًا وَأَعْظَمَ أَجْرًا ۚ
وَٱسْتَغْفِرُوا۟ ٱللَّهَ ۖ إِنَّ ٱللَّهَ غَفُورٌ رَّحِيمٌۢ ﴿٢٠﴾

19 బెదిరింపు, హెచ్చరికలు గల ఈ ప్రవచనాలు జనుల కోసం ఓ హితోపదేశం మరియు గుణపాఠం. వాటితో ఎవరు హితోపదేశం మరియు ప్రయోజనం పొందాలని అనుకుంటారో వారు విధేయత మరియు దైవభీతి మార్గాన్ని అవలంబించాలి అది తమను సృష్టించిన, పోషించిన ప్రభువు యొక్క సంతుష్ఠతను ప్రసాదిస్తుంది.

20 ప్రవక్తా! నీ ప్రభువుకు తెలుసు, నీవు ఒక్కోసారి రాత్రి మూడింట రెండొంతులు, మరోసారి అర్థ రాత్రి, ఇంకోసారి మూడోవంతు నమాజు కోసం నిలబడతావు అని. అలాగే నీతో నీ సహచరులు కూడా నిలబడతారని. అల్లాహ్ మాత్రమే రేయింబవళ్ళను లెక్కగట్టేవాడు మరియు వాటి పరిమాణాలు తెలిసి ఉన్న వాడు. మీరు రాత్రి మొత్తం తహజ్జుద్ నమాజ్ చేయలేరని అల్లాహ్ కు తెలుసు. అందుకే కొంత ఉపశమనం కలిగించాడు. రాత్రి నమాజులో సులభంగా పఠించ గలిగినంత మాత్రమే ఖుర్ఆన్ పారయణం చేయండి. మీలో కొందరు అనారోగ్యం కారణంగా మరికొందరు హలాల్ సంపాదన కొరకు వ్యాపారం మరియు ఉద్యోగం చేయటానికి భువిలో సంచరిస్తూ ఉండటం వల్ల తహజ్జుద్ నమాజ్ చేయలేరని అల్లాహ్ కు తెలుసు. ఇంకా మరికొందరు అల్లాహ్ మార్గంలో ధర్మ స్థాపనకు పోరాడతారు. అందు వల్ల నమాజులో మీకు సౌలభ్యంగా ఉన్న భాగమే పఠించండి మరియు నమాజును స్థాపించండి. విధిదానం చెల్లిస్తూ ఉండండి. ఇంకా మీ ధనంలో నుండి ఉత్తమ మార్గాల్లో అల్లాహ్ సంతృప్తి కొరకు ఖర్చు పెడుతూ ఉండండి. మీరు ఏ ఉపకారం మరియు సత్కార్యం చేసినా దాని ఫలితం ప్రళయ దినాన అల్లాహ్ వద్ద మీరు ఇహలోకంలో పంపుకున్న దానికంటే ఉత్తమ రీతిలో పొందుతారు. అంతకంటే ఎక్కువ రెట్ల పుణ్యం మీకు ప్రాప్తం అవుతుంది. మీ సమస్త స్థితుల్లో అల్లాహ్ మన్నింపు, క్షమాపణను కోరుతూ ఉండండి. నిశ్చయంగా అల్లాహ్ క్షమా శీలుడు మిమ్మల్ని అమితంగా కరుణించువాడు.

## 74- సూరతుల్ ముద్దస్సిర్

يَـٰٓأَيُّهَا ٱلْمُدَّثِّرُ ﴿١﴾ قُمْ فَأَنذِرْ ﴿٢﴾ وَرَبَّكَ فَكَبِّرْ ﴿٣﴾ وَثِيَابَكَ فَطَهِّرْ ﴿٤﴾ وَٱلرُّجْزَ
فَٱهْجُرْ ﴿٥﴾ وَلَا تَمْنُن تَسْتَكْثِرُ ﴿٦﴾ وَلِرَبِّكَ فَٱصْبِرْ ﴿٧﴾ فَإِذَا نُقِرَ فِى ٱلنَّاقُورِ ﴿٨﴾
فَذَٰلِكَ يَوْمَئِذٍ يَوْمٌ عَسِيرٌ ﴿٩﴾ عَلَى ٱلْكَـٰفِرِينَ غَيْرُ يَسِيرٍ ﴿١٠﴾

1 - 7 ఓ దుప్పటిలో చుట్టుకున్న వాడా! పడక నుండి లేచి నలబడు. ప్రజలను అల్లాహ్ విపత్తు నుండి హెచ్చరించు. నీ ఏకైక ప్రభువు ఔన్నత్యాన్ని, ఏకత్వాన్ని ప్రత్యేకంగా చాటుతూ ఆయన ఆరాధన మాత్రమే చేయు. నీ వస్త్రాలను మలినాల నుండి శుభ్రంగా ఉంచు. బాహ్యాపరిశుభ్రత అంతర్ పరిశుభ్రత ను ప్రతిబింబిస్తుంది. ఎల్లవేళల్లో విగ్రహాలు మరియు అన్ని రకాల బహుదైవారాధనల ఆరాధనలకు దూరంగా ఉండు. వాటి సమీపానికి వెళ్ళకు. మరింత ఎక్కువ పొందాలన్న ఉద్దేశ్యంతో ఉపకారం చేయకు. ఆదేశాలు మరియు నివారింపులపై నీ ప్రభువు ప్రసన్నతను పొందడానికి సహనం వహించు.

8 - 10 రెండవసారి లేపబడటానికి బాకా ఊదబడి నప్పుడు, అవిశ్వాసులపై ఆ రోజు చాలా కఠినమైనది గా ఉంటుంది. లెక్కతీర్పుల్లాంటి తీవ్రతల నుండి వారు దాటడానికి సత్యతిరస్కారులకు ఇది సులభమైన దినం కాదు.

ذَرْنِى وَمَنْ خَلَقْتُ وَحِيدًا ﴿١١﴾ وَجَعَلْتُ لَهُۥ مَالًا مَّمْدُودًا ﴿١٢﴾ وَبَنِينَ شُهُودًا ﴿١٣﴾
وَمَهَّدتُّ لَهُۥ تَمْهِيدًا ﴿١٤﴾ ثُمَّ يَطْمَعُ أَنْ أَزِيدَ ﴿١٥﴾ كَلَّآ ۖ إِنَّهُۥ كَانَ لِـَٔايَـٰتِنَا عَنِيدًا ﴿١٦﴾

سَأُرْهِقُهُۥ صَعُودًا ﴿١٧﴾ إِنَّهُۥ فَكَّرَ وَقَدَّرَ ﴿١٨﴾ فَقُتِلَ كَيْفَ قَدَّرَ ﴿١٩﴾ ثُمَّ قُتِلَ كَيْفَ
قَدَّرَ ﴿٢٠﴾ ثُمَّ نَظَرَ ﴿٢١﴾ ثُمَّ عَبَسَ وَبَسَرَ ﴿٢٢﴾ ثُمَّ أَدْبَرَ وَٱسْتَكْبَرَ ﴿٢٣﴾ فَقَالَ إِنْ هَٰذَآ إِلَّا
سِحْرٌ يُؤْثَرُ ﴿٢٤﴾ إِنْ هَٰذَآ إِلَّا قَوْلُ ٱلْبَشَرِ ﴿٢٥﴾ سَأُصْلِيهِ سَقَرَ ﴿٢٦﴾ وَمَآ أَدْرَىٰكَ مَا سَقَرُ
﴿٢٧﴾ لَا تُبْقِى وَلَا تَذَرُ ﴿٢٨﴾ لَوَّاحَةٌ لِّلْبَشَرِ ﴿٢٩﴾ عَلَيْهَا تِسْعَةَ عَشَرَ ﴿٣٠﴾

11 - 17 ప్రవక్తా! నన్నూ, నేను అతని తల్లి గర్భంలో ఒంటరిగా ఏ ధనం, సంతానం లేకుండా పుట్టించిన వానిని నాకు వదిలేయి. ఆ తర్వాత నేను అతనికి పుష్కలంగా సంపద, అతని నుండి దూరముండ కుండా మక్కాలోనే అతని వెంట ఉండే సంతానం ప్రసాదించాను. జీవనోపాధి మార్గాలను అతని కొరకు సులభతరం జేశాను. ఇంతగా నేను ప్రసాదించిన తర్వాత కూడా అతను నన్ను తిరస్కరించి, అతని ధనసంతానాన్ని ఇంకా అధికం చేయాలనీ నాతో ఆశిస్తాడా? ఈ పాపి, ఘోరఅపరాధి భావించినట్లు అలా ఎన్నటికీ జరగదు. దానిపై నేను ఇంకా అతడికి ఏదీ అధికం చేయను. అతడు ఖుర్ఆన్ మరియు ఆయన సృష్టిపై ఉన్న అల్లాహ్ నిదర్శనాల పట్ల విరోధిగా, సత్యతిరస్కారిగా నిలిచాడు. నేను అతనిని చాలా కష్టతరమైన శిక్ష మరియు ఏ మాత్రం సుఖం లేని అమిత శ్రమకు గురి జేస్తాను. (ఈ ఆయతులలో ఉద్దేశింపబడిన వ్యక్తి వలీద్ బిన్ ముగైరా. సత్యధర్మ విరోధి. అల్లాహ్ మరియు ఆయన ప్రవక్తతో పోరాడేవాడు. అయితే ఈ శిక్ష, ప్రతిఫలం కూడా సత్యధర్మానికి విరోధిగా నిలిచిన ప్రతివానికి తగులును).

18 - 25 వాస్తవానికి అతడు ఆలోచించాడు మరియు మనస్సులో ప్రణాళిక రచించుకున్నాడు కావున (అతనిని) అతనిని ప్రణాళిక వేసుకున్నట్లు, వినాశనానికి గురి కానివ్వండి. అప్పుడు అతడు ఆలోచించాడు. తరువాత అతడు నుదురు చిట్లించు కున్నాడు, మరియు కోపంతో చూసాడు (ముఖం మాడ్చుకున్నాడు) అయినా ఖురాన్ కు వ్యతిరేకంగా మాట్లాడటానికి ఏ మార్గమూ పొందలేక పోయాడు. (ధర్మాన్ని స్వీకరించడానికి బదులుగా) ధర్మానికి వెన్ను చూపాడు. స్వీకరించకుండా గర్వం ప్రదర్శించాడు. ఆ తర్వాత ఖురాన్ గురించి ఇలా అన్నాడు: ఇది పూర్వం నుంచి వస్తున్న ఒక మంత్రజాలం మాత్రమే! ఇది కేవలం మానవ వాక్కు మాత్రమే! ముహమ్మాద్ వారి నుండి నేర్చుకుని ఇవి అల్లాహ్ తరుపు నుండి వచ్చాయని ఆరోపించాడు.

26 - 30 నేను సమీపంలోనే అతనిని నరకంలో ప్రవేశింప జేస్తాను, దాని తాపానికి అతడు మాడిపోతాడు. నరకం ఏమిటన్నది అతనికేమి తెలుసు? అది మాంసమును మిగిలి ఉండనివ్వదు, ఎముకనూ వదలకుండా కాల్చివేస్తుంది. చర్మాన్ని నల్లగా మాడ్చి వేస్తుంది. వారిపై పందొమ్మిది మంది దూతలు ప్రత్యేక భద్రతా దళాలుగా ఉంటారు.

وَمَا جَعَلْنَآ أَصْحَٰبَ ٱلنَّارِ إِلَّا مَلَٰٓئِكَةً وَمَا جَعَلْنَا عِدَّتَهُمْ إِلَّا فِتْنَةً لِّلَّذِينَ
كَفَرُوا۟ لِيَسْتَيْقِنَ ٱلَّذِينَ أُوتُوا۟ ٱلْكِتَٰبَ وَيَزْدَادَ ٱلَّذِينَ ءَامَنُوٓا۟ إِيمَٰنًا وَلَا
يَرْتَابَ ٱلَّذِينَ أُوتُوا۟ ٱلْكِتَٰبَ وَٱلْمُؤْمِنُونَ وَلِيَقُولَ ٱلَّذِينَ فِى قُلُوبِهِم مَّرَضٌ
وَٱلْكَٰفِرُونَ مَاذَآ أَرَادَ ٱللَّهُ بِهَٰذَا مَثَلًا كَذَٰلِكَ يُضِلُّ ٱللَّهُ مَن يَشَآءُ وَيَهْدِى
مَن يَشَآءُ وَمَا يَعْلَمُ جُنُودَ رَبِّكَ إِلَّا هُوَ وَمَا هِىَ إِلَّا ذِكْرَىٰ لِلْبَشَرِ ﴿٣١﴾ كَلَّا
وَٱلْقَمَرِ ﴿٣٢﴾ وَٱلَّيْلِ إِذْ أَدْبَرَ ﴿٣٣﴾ وَٱلصُّبْحِ إِذَآ أَسْفَرَ ﴿٣٤﴾ إِنَّهَا لَإِحْدَى ٱلْكُبَرِ ﴿٣٥﴾
نَذِيرًا لِّلْبَشَرِ ﴿٣٦﴾ لِمَن شَآءَ مِنكُمْ أَن يَتَقَدَّمَ أَوْ يَتَأَخَّرَ ﴿٣٧﴾

31 మేము నరక కాపాలాదారులుగా కర్కశులైన దైవదూతలను నియమించాము. పందొమ్మది మంది సంఖ్యను అల్లాహ్ ను విస్వసించని వారి కొరకు పరీక్షగా చేశాము. గ్రంథం

ఇవ్వబడిన యూదులు, క్రైస్తవులకు నరక కాపాలాదారుల గురించి ఖుర్ఆనులో వచ్చిన విషయం అల్లాహ్ వైపు నుండి సత్యం అన్న విశ్వాసం కలగాలి. వారి గ్రంథాలలో కూడా ఈ విషయం ప్రస్తావించబడింది. అల్లాహ్ మరియు ఆయన ప్రవక్తను విశ్వసించినవారి విశ్వాసం మరియు ఆచరణ రెట్టింపవడానికి. గ్రంథం ఇవ్వబడిన యూదుల, క్రైస్తవులు మరియు అల్లాహ్ ఆయన ప్రవక్తను విశ్వసించే విశ్వాసులు సందేహానికి గురి కాకుండా ఉండటానికి. ఇంకా అవిశ్వాసులు మరియు రోగ మనస్కులు ఇలా అనడానికి: ఈ విచిత్రమైన సంఖ్యతో అల్లాహ్ కోరేదేమిటీ? ఇలాంటి ఉదాహరణల ద్వారా అల్లాహ్ తాను కోరిన వారిని మార్గభ్రష్టంలో పడవేస్తాడు మరియు తను కోరిన వారిని సన్మార్గం చూపుతాడు. నీ ప్రభువు వద్ద ఉన్న సైన్యాల సంఖ్య (వీరిలో దైవదూతలూ ఉన్నారు) అతనికి తప్ప ఇంకెవరికీ తెలియదు. ఇదంతా ప్రజల కొరకు హితోపదేశం మరియు జ్ఞాపిక మాత్రమే.

(32)-(37) చంద్రుని సాక్షిగా, గడిచిపోతే రాత్రి సాక్షిగా, ప్రకాశించే ఉదయం సాక్షిగా నిశ్చయంగా ఇది (ఈ నరకాగ్ని ప్రస్తావన) ఒక గొప్ప విషయం. మానవునికి ఒక గొప్ప హెచ్చరిక. అలాగే ప్రవక్త యొక్క ఈ గొప్ప సందేశం తిరస్కరించ బడటానికి రాలేదు. మీలో ఎవరు ప్రభువు సాన్నిధ్యం పొందాలను కుంటున్నారో వారు సత్కార్యాలు చేస్తూ దుష్కార్యాలకు దూరంగా వుండాలి.

كُلُّ نَفْسٍ بِمَا كَسَبَتْ رَهِينَةٌ ﴿٣٨﴾ إِلَّآ أَصْحَٰبَ ٱلْيَمِينِ ﴿٣٩﴾ فِى جَنَّٰتٍ يَتَسَآءَلُونَ ﴿٤٠﴾
عَنِ ٱلْمُجْرِمِينَ ﴿٤١﴾ مَا سَلَكَكُمْ فِى سَقَرَ ﴿٤٢﴾ قَالُوا۟ لَمْ نَكُ مِنَ ٱلْمُصَلِّينَ ﴿٤٣﴾ وَلَمْ
نَكُ نُطْعِمُ ٱلْمِسْكِينَ ﴿٤٤﴾ وَكُنَّا نَخُوضُ مَعَ ٱلْخَآئِضِينَ ﴿٤٥﴾ وَكُنَّا نُكَذِّبُ بِيَوْمِ ٱلدِّينِ
﴿٤٦﴾ حَتَّىٰٓ أَتَىٰنَا ٱلْيَقِينُ ﴿٤٧﴾ فَمَا تَنفَعُهُمْ شَفَٰعَةُ ٱلشَّٰفِعِينَ ﴿٤٨﴾ فَمَا لَهُمْ عَنِ ٱلتَّذْكِرَةِ
مُعْرِضِينَ ﴿٤٩﴾ كَأَنَّهُمْ حُمُرٌ مُّسْتَنفِرَةٌ ﴿٥٠﴾ فَرَّتْ مِن قَسْوَرَةٍۭ ﴿٥١﴾ بَلْ يُرِيدُ كُلُّ ٱمْرِئٍ
مِّنْهُمْ أَن يُؤْتَىٰ صُحُفًا مُّنَشَّرَةً ﴿٥٢﴾ كَلَّا ۖ بَل لَّا يَخَافُونَ ٱلْءَاخِرَةَ ﴿٥٣﴾ كَلَّآ إِنَّهُۥ تَذْكِرَةٌ ﴿٥٤﴾
فَمَن شَآءَ ذَكَرَهُۥ ﴿٥٥﴾ وَمَا يَذْكُرُونَ إِلَّآ أَن يَشَآءَ ٱللَّهُ ۚ هُوَ أَهْلُ ٱلتَّقْوَىٰ وَأَهْلُ ٱلْمَغْفِرَةِ ﴿٥٦﴾

(38)-(47) ప్రతి మనిషి తాను చేసుకున్న మంచి, చెడు కర్మలకు బదులుగా తాకట్టుగా ఉన్నాడు. అతని మీద ఉన్న హక్కులు నెరవేర్చే వరకు మరియు అర్హుడైన శిక్షను అనుభవించ నంత వరకు వదిలి వేయ బడడు. కేవలం విశ్వాసులు, సంకల్పశుద్ధి గలవారు తప్ప. వీరే కుడి పక్షంవారు, తమ విధేయత వల్ల నరకం నుండి విముక్తి పొందారు. వర్ణాతీతమైన స్వర్గాల్లో వారుంటారు. వారు స్వర్గ వనాలలో కూర్చుని అపరాధుల గురించి అడుగుతూ ఉంటారు. ఇంతకీ ఏ విషయం మిమ్మల్ని నరకానికి తీసుకొచ్చింది? అప్పుడు నరకవాసులు ఇలా సమాధాన మిస్తారు: మేము నమాజు చేసే వారము కాము, నిరుపేదలకు అన్నం పెట్టేవారము కాము, పైగా మేము పిడి వాదన చేసే వారితో (తిరస్కారులలో) చేరి వాదోప వాదాలలో మునిగి ఉండేవాళ్ళము. అలాగే ప్రతిఫల దినాన్ని కూడా నమ్మ లేదు, దాన్ని తిరస్కరించాము. చివరికి చూస్తూ చూస్తూ మరణం కూడా వచ్చేసింది

(48) దైవదూతలు, ప్రవక్తలు తదితర వారు చేసే సిఫారసులు కూడా వారికి ఏ మాత్రం ప్రయోజనం చేకూర్చదు. అల్లాహ్ ఎవరితో ఇష్టపడ్డాడో వారి కొరకే సిఫారసు పనికి వస్తుంది. అది కూడా సిఫారసు చేయు వ్యక్తికి అల్లాహ్ అనమతించింన తర్వాతనే.

(49)-(51) ఈ బహుదైవారాధకులకు ఏమైంది? ఎందుకని వీరు ఖుర్ఆన్ మరియు అందులోని హితోపదేశాల నుండి వైదొలిగిపోతున్నారు. వారు భయంకరమైన పులిని చూసి బెదిరి పారిపోతున్న అడవి గాడిదల్లా ఉన్నారే !

(52) (53) ఆ బహుదైవారాధకులలో ప్రతి ఒక్కడు ప్రవక్తపై అవతరించినట్లు అల్లాహ్ ఆకాశం నుండి స్పష్టమైన ఓ గ్రంథం అతనిపై అవతరింప జేయాలని కోరు తున్నాడు. వారు

అనుకుంటున్నట్లు అలా ఏ మాత్రం జరగదు. వాస్తవమేమిటంటే వారు పరలోకం పట్ల భయభీతి కలిగిలేరు. మరోసారి లేపబడటం, ప్రతిఫలం పొందటం పట్ల నమ్మకం కలిగి లేరు.

54 - 56 నిశ్చయంగా ఖుర్‌ఆన్ పూర్తి స్థాయిలో హితోపదశం పొంద దగ్గ గ్రంథం అన్నది సత్యం. హితోపదేశం పొందగోరుచున్న వ్యక్తి హితోపదేశం మరియు మార్గదర్శకత్వం పొందవచ్చు. అల్లాహ్ ఎవరి గురించి మార్గదర్శకత్వం కోరుకుంటాడో అతనే హితోపదేశం పొందగలడు. పరమ పవిత్రుడైన అల్లాహ్ మాత్రమే భయపడడానికి, విధేయతకు అసలైన అర్హుడు. ఆయనను విశ్వసించి, విధేయత పాటించే వారిని క్షమించగల అర్హుడు కూడా ఆయన మాత్రమే.

## 75- సూరతుల్ ఖియామ

لَآ أُقْسِمُ بِيَوْمِ ٱلْقِيَـٰمَةِ ﴿١﴾ وَلَآ أُقْسِمُ بِٱلنَّفْسِ ٱللَّوَّامَةِ ﴿٢﴾ أَيَحْسَبُ ٱلْإِنسَـٰنُ أَلَّن
نَّجْمَعَ عِظَامَهُۥ ﴿٣﴾ بَلَىٰ قَـٰدِرِينَ عَلَىٰٓ أَن نُّسَوِّىَ بَنَانَهُۥ ﴿٤﴾ بَلْ يُرِيدُ ٱلْإِنسَـٰنُ
لِيَفْجُرَ أَمَامَهُۥ ﴿٥﴾ يَسْـَٔلُ أَيَّانَ يَوْمُ ٱلْقِيَـٰمَةِ ﴿٦﴾ فَإِذَا بَرِقَ ٱلْبَصَرُ ﴿٧﴾ وَخَسَفَ
ٱلْقَمَرُ ﴿٨﴾ وَجُمِعَ ٱلشَّمْسُ وَٱلْقَمَرُ ﴿٩﴾ يَقُولُ ٱلْإِنسَـٰنُ يَوْمَئِذٍ أَيْنَ ٱلْمَفَرُّ ﴿١٠﴾ كَلَّا
لَا وَزَرَ ﴿١١﴾ إِلَىٰ رَبِّكَ يَوْمَئِذٍ ٱلْمُسْتَقَرُّ ﴿١٢﴾ يُنَبَّؤُا۟ ٱلْإِنسَـٰنُ يَوْمَئِذٍۭ بِمَا قَدَّمَ وَأَخَّرَ
﴿١٣﴾ بَلِ ٱلْإِنسَـٰنُ عَلَىٰ نَفْسِهِۦ بَصِيرَةٌ ﴿١٤﴾ وَلَوْ أَلْقَىٰ مَعَاذِيرَهُۥ ﴿١٥﴾

1 - 4 అల్లాహ్ ప్రతిఫల దినం యొక్క ప్రమాణం చేస్తున్నాడు. ఇంకా విశ్వాసి పవిత్రాత్మ యొక్క ప్రమాణం చేస్తున్నాడు. మనిషి పుణ్యం వదిలినప్పుడు, పాపానికి ఒడిగట్టినప్పుడు ఆ పవిత్రాత్మ అతనిని నిందిస్తుంది. ప్రజలు ప్రళయదినాన సజీవంగా లేప బడతారు. చెల్లాచెదురై పోయిన ఎముకలను మరలా జమచేసే శక్తి మాకు లేదని అవిశ్వాసి భావిస్తున్నాడా? ఎందుకు లేదు మేము త్వరలోనే వాటిని సమీకరిస్తాం. వాటిని సమీకరించిన తర్వాత మరణానికి ముందు మాదిరిగా మేము ఆ వేలుముద్రలనూ యధాతథంగా సృష్టించగలము.

5 6 అయినా మానవుడు ప్రళయదినాన్ని తిరస్కరిస్తున్నాడు. ముమ్మందు కూడా మిగిలి ఉన్న జీవితాన్ని పాపాల్లో గడప గోరుతున్నాడు. 'ఇంతకీ ప్రళయ దినం ఎప్పుడు?' అంటూ తన అవిశ్వాసాన్ని ప్రకటిస్తున్నాడు.

7 - 10 చూపు చెదిరిపోయినప్పుడు, ప్రళయదిన గాంభీర్యాన్ని చూసి భయకంపితల్లైనప్పుడు, చంద్రుడ కాంతిహీనుడైనప్పుడు, సూర్యచంద్రులను కాంతి లేకుండా కలిపి వేయబడి నప్పుడు, "పారిపోవడానికి మార్గమేదైనా ఉందా?" అని మనిషి అంటాడు

11 12 మానవుడా! నీవు కోరినట్లు పారి పోవడం కుదురని పని. నీకు శరణం గాని, మోక్షప్రదం గాని అల్లాహ్ వద్ద తప్ప మరేచోటా దొరకదు. సర్వసృష్టి ప్రళయ దినాన కేవలం అల్లాహ్ వైపునకు మరలి వలసి ఉన్నది. అక్కడే నివాస స్థలం. ప్రతి ఒక్కనికి తాను అర్హుడైన ప్రతిఫలం పొందుతాడు.

13 ఆ రోజు మనిషికి తాను తన జీవితంలో ముందుకు పంపుకున్న, వెనక వదిలిన మంచి చెడులను గురించి తెలుప బడుతుంది.

14 15 మానవుడు తనకు వ్యతిరేకంగా తానే సాక్షిగా ఉంటాడు. తన పాపాలను కప్పిపుచ్చుకోవటానికి ఎన్ని సాకులు చెప్పుకున్నా అతనికి ఏ ప్రయోజనం ఉండదు.

لَا تُحَرِّكْ بِهِۦ لِسَانَكَ لِتَعْجَلَ بِهِۦٓ ﴿١٦﴾ إِنَّ عَلَيْنَا جَمْعَهُۥ وَقُرْءَانَهُۥ ﴿١٧﴾
فَإِذَا قَرَأْنَـٰهُ فَٱتَّبِعْ قُرْءَانَهُۥ ﴿١٨﴾ ثُمَّ إِنَّ عَلَيْنَا بَيَانَهُۥ ﴿١٩﴾ كَلَّا بَلْ تُحِبُّونَ ٱلْعَاجِلَةَ
﴿٢٠﴾ وَتَذَرُونَ ٱلْـَٔاخِرَةَ ﴿٢١﴾ وُجُوهٌ يَوْمَئِذٍ نَّاضِرَةٌ ﴿٢٢﴾ إِلَىٰ رَبِّهَا نَاظِرَةٌ ﴿٢٣﴾
وَوُجُوهٌ يَوْمَئِذٍۭ بَاسِرَةٌ ﴿٢٤﴾ تَظُنُّ أَن يُفْعَلَ بِهَا فَاقِرَةٌ ﴿٢٥﴾

16 - 19 ప్రవక్తా! దైవవాణి అవతరించి నప్పుడు తొందరగా కంఠస్తం చేసేసుకోవాలని, నీ నుంచి ఏమీ తప్పి పోకూడదని నీవు నీ నాలుక కదిలించకు; దానిని మీ హృదయంలో సమకూర్చడం మా పని. ఆ తర్వాత నీవు కోరినప్పుడు దానిని చదవ గలవు. అందుకు మా సందేశహరుడు జిబ్రీల్ నీ ముందు పఠించి నప్పుడు ఆతని పఠనాన్ని మౌనం వహించి శ్రద్ధగా విను, ఆ పిదప అతను నీ ముందు పఠించిన విధంగా నీవు పఠించు. అందులోని ఏ విషయం నీకు బోధపడ లేదో మరియు వాటి ఆదేశాలను, భావార్థాలను స్పష్టపరచడం మా బాధ్యత.

20 21 ఓ తిరస్కారులారా! మరోసారి తిరిగి లేపబడటం కర్మల ఫలితం పొందడం అనేది లేదన్న మీ భ్రమ ఏ మాత్రం సరైనదికాదు. వాస్తవానికి మీరు ఐహిక వ్యామోహం, దాని మోజులో పడి ఉన్నారు పరలోకం మరియు దాని వరాలను విడనాడు తున్నారు.

22 23 అదృష్టవంతుల ముఖాలు ప్రళయదినాన ఆహ్లాదంగా, అందంగా, తాజాగా కళకళలాడు తుంటాయి. వారు తమ ప్రభువును, స్వామినీ చూస్తారు. ఆ దర్శన భాగ్యంతో పులకరించి పోతారు.

24 25 దురదృష్టుల ముఖాలు ఆ రోజు కళావిహీనంగా, ఉదాసీనంగా ఉంటాయి. తమ పట్ల నడ్డి విరిచే వ్యవహారం జరగబోతున్నదని అవి అనుకుంటూ ఉంటాయి.

كَلَّآ إِذَا بَلَغَتِ ٱلتَّرَاقِيَ ﴿٢٦﴾ وَقِيلَ مَنۡۜ رَاقٖ ﴿٢٧﴾ وَظَنَّ أَنَّهُ ٱلۡفِرَاقُ ﴿٢٨﴾ وَٱلۡتَفَّتِ
ٱلسَّاقُ بِٱلسَّاقِ ﴿٢٩﴾ إِلَىٰ رَبِّكَ يَوۡمَئِذٍ ٱلۡمَسَاقُ ﴿٣٠﴾ فَلَا صَدَّقَ وَلَا صَلَّىٰ ﴿٣١﴾
وَلَٰكِن كَذَّبَ وَتَوَلَّىٰ ﴿٣٢﴾ ثُمَّ ذَهَبَ إِلَىٰٓ أَهۡلِهِۦ يَتَمَطَّىٰٓ ﴿٣٣﴾ أَوۡلَىٰ لَكَ فَأَوۡلَىٰ ﴿٣٤﴾
ثُمَّ أَوۡلَىٰ لَكَ فَأَوۡلَىٰٓ ﴿٣٥﴾ أَيَحۡسَبُ ٱلۡإِنسَٰنُ أَن يُتۡرَكَ سُدًى ﴿٣٦﴾ أَلَمۡ يَكُ نُطۡفَةٗ
مِّن مَّنِيّٖ يُمۡنَىٰ ﴿٣٧﴾ ثُمَّ كَانَ عَلَقَةٗ فَخَلَقَ فَسَوَّىٰ ﴿٣٨﴾ فَجَعَلَ مِنۡهُ ٱلزَّوۡجَيۡنِ
ٱلذَّكَرَ وَٱلۡأُنثَىٰٓ ﴿٣٩﴾ أَلَيۡسَ ذَٰلِكَ بِقَٰدِرٍ عَلَىٰٓ أَن يُحۡـِۧيَ ٱلۡمَوۡتَىٰ ﴿٤٠﴾

26 - 30 నిజంగా, ప్రాణం గొంతుకు దగ్గరా చేరు కున్నప్పుడు, (మరణసమయం ఆసన్నమైనప్పుడు) అతనికి దగ్గర ఉన్నవారు ఇతను ఏ బాధలో ఉన్నాడో దాని నుండి స్వస్థత పొందడానికి మంత్రించేవాడు ఎవడైనా ఉన్నాడా? ఇది ఇహ లోకాన్ని వీడిపోయే ఘడియ అని చావుదశలో ఉన్నవానికి నమ్మకం కలుగుతుంది. ఎందుకనగా అతడు చావు దూతల్ని చూస్తాడు. ఇహలోక చివరి కఠినస్థితి పరలోక తొలి కఠినస్థితితో ఏకమైనప్పుడు ప్రళయదినాన మానవులు అల్లాహ్ వైపుకు మరలి, ఆ తర్వాత స్వర్గంలో లేదా నరకంలో ప్రవేశిస్తారు.

31 35 సత్యతిరస్కారుడు ప్రవక్తను, దైవగ్రంథమైన ఖుర్ఆన్ ను విశ్వసించలేదు. అల్లాహ్ కొరకు తప్పని సరి విధి నమాజులు స్థాపించలేదు. ఖుర్ఆన్ ను తిరస్కరించాడు. విశ్వాసానికి విముఖత చూపపాడు. ఆ పిదప తన నడకలో అహంకారాన్ని ప్రదర్శిస్తూ తనింటికి (నరకానికి) చేరు కున్నాడు. నీవు నాశనమవు గాక, నీకు వినాశం కలుగాక. మళ్ళీ నీకు వినాశం కలుగుగాక.

36 40 పునరుత్థాన దినాన్ని తిరస్కరించే మనిషి ఏ ఆదేశమివ్వబడకుండా, వారించబడకుండా, లెక్క శిక్షలు లేకుండా ఇట్టే వదిలి వేయ బడతాడని భావిస్తున్నాడా? ఈ మనిషి గర్భంలో వేయబడ్డ ఒక హీనమైన వీర్యబిందువుగా ఉండలేదా? ఆ తర్వాత మరి రక్తపు ముద్దగా మారాడు. అల్లాహ్ తన శక్తితో అతనిని సృష్టించాడు. అతనిని అందమైన ఆకారంలో తీర్చిదిద్దాడు. ఈ మనిషి ద్వారా స్త్రీపురుషుల రెండు వర్గాలు పుట్టించాడు. ఈ విధంగా పుట్టించిన సృష్టికర్తే వారిని అంతమొందించి, తర్వాత మరోసారి పుట్టించే శక్తి కలిగి లేడా? ఎందుకు లేడు, ఆ పరమపవిత్రుడు దానిపై సర్వశక్తి కలిగి ఉన్నాడు.

# 76- సూరతుల్ ఇన్సాన్

هَلْ أَتَىٰ عَلَى ٱلْإِنسَٰنِ حِينٌ مِّنَ ٱلدَّهْرِ لَمْ يَكُن شَيْـًٔا مَّذْكُورًا ﴿١﴾
إِنَّا خَلَقْنَا ٱلْإِنسَٰنَ مِن نُّطْفَةٍ أَمْشَاجٍ نَّبْتَلِيهِ فَجَعَلْنَٰهُ سَمِيعًۢا بَصِيرًا ﴿٢﴾
إِنَّا هَدَيْنَٰهُ ٱلسَّبِيلَ إِمَّا شَاكِرًا وَإِمَّا كَفُورًا ﴿٣﴾

1 మనిషిపై ఆత్మ ఊదబడక ముందు సుదీర్ఘమైన కాలం ఒకటి గడిచింది. ఆ సమయంలో మానవాత్మ చెప్పుకోదగ్గ వస్తువుగా కాకుండా ఉండిన సమయం ఒకటి గడవలేదా? ఆ విషయం అతడు మరిచాడు.

2 3 నిశ్చయంగా మేము మానవుడ్ని భార్యభర్తల మిశ్రమ వీర్య బిందువుతో పుట్టించాము. ఆ తర్వాత ధార్మిక బాధ్యతలతో మేము అతనిని పరిక్షిస్తాము. అందుకే మేము అతనిని ఆయతులు వినటానికి వినేవాడిగా, నిదర్శనాలు చూడటానికి చూసేవాడిగా చేశాం. నిశ్చయంగా మేము సన్మార్గం, దష్మార్గం, మంచి, చెడు మార్గాలను స్పష్టంగా తెలియపరచాం - కృతజ్ఞత తెలుపుకునే విశ్వాసిగా లేదా కృతఘ్నత తెలిపే అవిశ్వాసిగా మారాలో ఎంచుకోవాలని.

إِنَّآ أَعْتَدْنَا لِلْكَٰفِرِينَ سَلَٰسِلَا۟ وَأَغْلَٰلًا وَسَعِيرًا ﴿٤﴾ إِنَّ ٱلْأَبْرَارَ يَشْرَبُونَ مِن كَأْسٍ
كَانَ مِزَاجُهَا كَافُورًا ﴿٥﴾ عَيْنًا يَشْرَبُ بِهَا عِبَادُ ٱللَّهِ يُفَجِّرُونَهَا تَفْجِيرًا ﴿٦﴾ يُوفُونَ
بِٱلنَّذْرِ وَيَخَافُونَ يَوْمًا كَانَ شَرُّهُۥ مُسْتَطِيرًا ﴿٧﴾ وَيُطْعِمُونَ ٱلطَّعَامَ عَلَىٰ حُبِّهِۦ
مِسْكِينًا وَيَتِيمًا وَأَسِيرًا ﴿٨﴾ إِنَّمَا نُطْعِمُكُمْ لِوَجْهِ ٱللَّهِ لَا نُرِيدُ مِنكُمْ جَزَآءً وَلَا
شُكُورًا ﴿٩﴾ إِنَّا نَخَافُ مِن رَّبِّنَا يَوْمًا عَبُوسًا قَمْطَرِيرًا ﴿١٠﴾

4 నిశ్చయంగా లోహపు సంకెళ్ళతో అవిశ్వాసుల కాళ్ళు బంధింపబడి, సంకెళ్ళతో వారి చేతులు వారి మెడలతో కట్టబడి నరకాగ్నితో కాల్చబడతారు.

5 విధేయత, చిత్తశుద్ధి గలవారు అల్లాహ్ హక్కులు నెరవేరుస్తారు. వారు తీర్పుదినాన ఉత్తమ సువాసన వెదజల్లే కాఫూర్ కలుపబడిన మధుపాత్రలు సేవిస్తారు.

6 - 10 కాఫూర్ కలుపబడిన ఈ పానీయం వాస్తవానికి అది అల్లాహ్ దాసులు త్రాగే ఓ సరోవరం. దాని నుంచి వారు తనివితీరా త్రాగుతారు అలాగే వారు చాలా సులభంగా తాము కోరిన చోటికి దాని పాయలు తీసుకెళ్తారు. వారు ఇహలోకంలో తమ మీద విధి గావించుకున్న అల్లాహ్ విధేయతను పూర్తి చేస్తారు. అల్లాహ్ యొక్క పరలోక శిక్ష విషయంలో భయపడతారు. ఆ శిక్ష నష్టం చాలా తీవ్రమైనది. దాని చెడు ప్రజలపై బాగా ప్రభలి ఉంటుంది. కేవలం అల్లాహ్ కరుణించిన వారిపై తప్ప. వారు తమకు అవసరం ఉన్నప్పటికీ, దాని పట్ల కోరిక ఉన్నప్పటికీ అల్లాహ్ ప్రీతి కోసం నిరుపేదలకు, అనాధులకు, ఖైదీలకు అన్నం పెడతారు. ఇంకా తమ మనస్సులో ఇలా అంటారు: మేము అల్లాహ్ సంతృప్తి కోసం మరియు పుణ్యం కోసం ఈ ఉపకారం చేస్తున్నాము. మాకు మీ నుండి ఏ ప్రతిఫలం గానీ, పొగడ్తలు గానీ ఆశించము. ఆ తీవ్రమైన రోజు మా ప్రభువుతో మేము భయపడు తున్నాం. ఆ రోజు ముఖాలు వాలిపోతాయి. దాని మితి మీరిన తీవ్రత, ఎనలేని కఠినత్వంతో నుదుర్లు చిట్లి పోతాయి.

فَوَقَىٰهُمُ ٱللَّهُ شَرَّ ذَٰلِكَ ٱلْيَوْمِ وَلَقَّىٰهُمْ نَضْرَةً وَسُرُورًا ﴿١١﴾ وَجَزَىٰهُم بِمَا صَبَرُوا۟ جَنَّةً
وَحَرِيرًا ﴿١٢﴾ مُّتَّكِـِٔينَ فِيهَا عَلَى ٱلْأَرَآئِكِ ۖ لَا يَرَوْنَ فِيهَا شَمْسًا وَلَا زَمْهَرِيرًا ﴿١٣﴾
وَدَانِيَةً عَلَيْهِمْ ظِلَٰلُهَا وَذُلِّلَتْ قُطُوفُهَا تَذْلِيلًا ﴿١٤﴾ وَيُطَافُ عَلَيْهِم بِـَٔانِيَةٍ مِّن

فِضَّةٍ وَأَكْوَابٍ كَانَتْ قَوَارِيرَا۠ ﴿١٥﴾ قَوَارِيرَا۠ مِن فِضَّةٍ قَدَّرُوهَا تَقْدِيرًا ﴿١٦﴾
وَيُسْقَوْنَ فِيهَا كَأْسًا كَانَ مِزَاجُهَا زَنجَبِيلًا ﴿١٧﴾ عَيْنًا فِيهَا تُسَمَّىٰ سَلْسَبِيلًا ﴿١٨﴾
وَيَطُوفُ عَلَيْهِمْ وِلْدَٰنٌ مُّخَلَّدُونَ إِذَا رَأَيْتَهُمْ حَسِبْتَهُمْ لُؤْلُؤًا مَّنثُورًا ﴿١٩﴾ وَإِذَا
رَأَيْتَ ثَمَّ رَأَيْتَ نَعِيمًا وَمُلْكًا كَبِيرًا ﴿٢٠﴾ عَٰلِيَهُمْ ثِيَابُ سُندُسٍ خُضْرٌ
وَإِسْتَبْرَقٌ ۖ وَحُلُّوٓا۟ أَسَاوِرَ مِن فِضَّةٍ وَسَقَىٰهُمْ رَبُّهُمْ شَرَابًا طَهُورًا ﴿٢١﴾ إِنَّ هَٰذَا
كَانَ لَكُمْ جَزَآءً وَكَانَ سَعْيُكُم مَّشْكُورًا ﴿٢٢﴾

(11) - (14) అందువల్ల అల్లాహ్ వారిని ఆ నాటి కఠినత్వాల నుండి కాపాడాడు. వారి ముఖాలకు అందం, కాంతి నొసగాడు వారి మనస్సులను ఉల్లాసం, ఉత్సాహంతో నింపేసాడు. విధేయతపై సహనం వహిస్తూ ఉన్నందు వల్ల వారికి ప్రతిఫలంగా గొప్ప స్వర్గం ప్రసాదించాడు. తమకిష్టమైనది అందులో తింటూ ఉంటారు, మెత్తని పట్టు ధరిస్తూ ఉంటారు. వారు అందులో అందమైన దుస్తులతో అలంకరించబడిన పీఠలకు ఆనుకొని ఉంటారు. అందులో సూర్య తాపం గానీ, విపరీతమైన చలి గానీ చూడరు. వారికి దగ్గరే స్వర్గపు చెట్ల నీడ ఉంటుంది. దాని ఫలాలు చాలా సులభంగా పొంద గలుగుతారు.

(15) - (18) సేవకులు కమ్మని ఆహారంతో నిండిన వెండి పాత్రలు, వెండితో చేసిన గాజు గిన్నెల్లో పానీయాలు తీసుకొని తిరుగుతూ ఉంటారు. త్రాపించేవారు త్రాగేవారి కోరికను అంచనా వేసి వాటిని నింపి ఉంటారు. అది తరగదు మరియు పెరగదు. ఈ పుణ్యాత్ములకు స్వర్గంలో సొంటి కలుపబడిన మధుతో నిండి ఉన్న పాత్రలు త్రాగించబడుతుంది. స్వర్గంలో సల్ సబీల్ అనే పేరు గల ఓ సరోవంలో వారు త్రాగుతారు. అది ఎంతో శుద్ధమైనది, దానిని ఎంతో సులభంగా త్రాగవచ్చు, దాని సువాసన కూడా చాలా అద్భుతంగా ఉంటుంది.

(19) ఈ పుణ్యాత్ముల సేవలో వారి చుట్టూ శాశ్వతంగా కుర్రాళ్ళుగానే మిగిలి ఉండే (నవనవలాడే) పిన్న వయస్కులైన కుర్రాళ్ళు తిరుగుతూ ఉంటారు. నీవు వారిని చూసినప్పుడు వారి అందచందాలు, స్పష్టమైన రంగు, మెరుస్తున్న ముఖాల కారణంగా వారు చెదిరిన ముత్యాలా! అని భావిస్తావు.

(20) నీవు స్వర్గంలో ఎటువైపు చూసినా వర్ణాతీతమైన గొప్ప అనుగ్రహాలు, అంతం కాని మహా సామ్రాజ్య వైభవాలు కనబడుతూ ఉంటాయి.

(21) వారిపై, వారి శరీరాలంకరణ ఎలా ఉంటుందంటేః వారిపై పచ్చని సన్నని పట్టు వస్త్రాలు, దళసరి పట్టు వస్త్రాలే ఉంటాయి. ఇంకా వారికి వెండి కంకణాల అభరణాలు ధరించబడతాయి. వారి ప్రభువు వారికి స్వచ్ఛమైన, పరిశుద్ధమైన మధువును త్రాగిస్తాడు అ పానియంలో ఎలాంటి చెడు, అశుద్ధము ఉండదు.

(22) వారితో ఇలా చెప్పబడుతుందిః నిశ్చయంగా ఇది మీ సత్కార్యాలకు బదులుగా సిద్ధం చేయబడినది. ఇహలోకంలో మీరు చేసుకున్న సత్కార్యాలు అల్లాహ్ వద్ద స్వీకరించబడినవి అని వారితో అనబడుతుంది.

إِنَّا نَحْنُ نَزَّلْنَا عَلَيْكَ ٱلْقُرْءَانَ تَنزِيلًا ﴿٢٣﴾ فَٱصْبِرْ لِحُكْمِ رَبِّكَ وَلَا تُطِعْ
مِنْهُمْ ءَاثِمًا أَوْ كَفُورًا ﴿٢٤﴾ وَٱذْكُرِ ٱسْمَ رَبِّكَ بُكْرَةً وَأَصِيلًا ﴿٢٥﴾ وَمِنَ ٱلَّيْلِ
فَٱسْجُدْ لَهُۥ وَسَبِّحْهُ لَيْلًا طَوِيلًا ﴿٢٦﴾ إِنَّ هَٰٓؤُلَآءِ يُحِبُّونَ ٱلْعَاجِلَةَ وَيَذَرُونَ
وَرَآءَهُمْ يَوْمًا ثَقِيلًا ﴿٢٧﴾ نَّحْنُ خَلَقْنَٰهُمْ وَشَدَدْنَآ أَسْرَهُمْ ۖ وَإِذَا شِئْنَا بَدَّلْنَآ
أَمْثَٰلَهُمْ تَبْدِيلًا ﴿٢٨﴾ إِنَّ هَٰذِهِۦ تَذْكِرَةٌ ۖ فَمَن شَآءَ ٱتَّخَذَ إِلَىٰ رَبِّهِۦ سَبِيلًا ﴿٢٩﴾

وَمَا تَشَآءُونَ إِلَّآ أَن يَشَآءَ ٱللَّهُۚ إِنَّ ٱللَّهَ كَانَ عَلِيمًا حَكِيمًا ٣٠ يُدۡخِلُ مَن
يَشَآءُ فِي رَحۡمَتِهِۦۚ وَٱلظَّٰلِمِينَ أَعَدَّ لَهُمۡ عَذَابًا أَلِيمَۢا ٣١

23 నిశ్చయంగా ఓ ప్రవక్తా! మా వైపు నుండి మేము మీపై ఖుర్ఆన్ ను అంచెల వారిగా అవతరింప జేశాం. అందులో వాగ్దానాలు హెచ్చరికలు సత్ఫలితాలు మరియు దుష్ఫలితాల గురించి ప్రస్తావన ఉంది .

24 25 నీ ప్రభువు విధివ్రాతలో నిర్ణయించిన దానిపై సహనం వహించు, సంతోషంగా అంగీకరించు. అలాగే ధార్మిక ఆజ్ఞలు కూడా నెరవేర్చు. మనోవాంఛలలో కూరుకుపోయి సత్యతిరస్కారం, మార్గభ్రష్టత్వలో మీతిమీరిపోయిన తిరస్కారుల మాట వినకు. ఉదయం, సాయంత్రం నీ ప్రభువు నామాన్ని స్మరించడంలో నిమగ్నులయి ఉండు.

26 రాత్రి వేళ నీ ప్రభువు పట్ల మోకరిల్లు. ఆయన కోసమే నమాజు చేయి. దీర్ఘకాలం వరకు తహజ్జుద్ నమాజు చేస్తూ ఉండు.

27 ఈ తిరస్కారులు ప్రపంచ వ్యామోహంలో పడి అందులో కూరుకు పోయి ఉన్నారు. ప్రళయం కొరకు, తీవ్రమైన ఆ రోజున మోక్షం పొందడానికి చేయ వలసిన సత్కార్యాలను వెనకాల వదిలేస్తున్నారు.

28 వీరిని మేము సృష్టించిన వారం మరియు వీరి శరీరాన్ని ధృఢ పరిచిన వారం. మేము కోరినప్పుడు వినాశానికి గురి చేస్తాం. మరి మీకు బదులుగా విధేయులైన, తమ ప్రభువు ఆదేశాలను పాటించే వారిని తీసుకొస్తాడు.

29 - 31 నిశ్చయంగా ఈ సూరా సర్వలోకాల వారికి హితోపదేశం. ఎవరు ఇహపరాలలో తన కొరకు మేలు కోరుతున్నాడో అతను విశ్వాసం, భయభీతి మార్గాన్ని అవలంభించి అల్లాహ్ మన్నింపును, సంతుష్టిని పొందాలి. మీరేది కోరినా అల్లాహ్ కోరికకు, అల్లాహ్ విధివ్రాతకు అనుగుణం గానే ఉంటుంది. అల్లాహ్ తన సృష్టి స్థితిగతులు బాగా ఎరుగును. తన నిర్వహణం, పనితనంలో గొప్ప వివేకవంతుడు. తన దాసులలో తాను కోరినవారిని తన కారుణ్యం, సంతృప్టిలో ప్రవేశిస్తాడు. వారు విశ్వాసులు. అల్లాహ్ హద్దులను దాటిన దుర్మార్గులకు బాధాకరమైన శిక్ష తయారు చేసి ఉంచాడు

# 77- సూరతుల్ ముర్సలాత్

وَٱلۡمُرۡسَلَٰتِ عُرۡفٗا ١ فَٱلۡعَٰصِفَٰتِ عَصۡفٗا ٢ وَٱلنَّٰشِرَٰتِ نَشۡرٗا ٣ فَٱلۡفَٰرِقَٰتِ فَرۡقٗا
٤ فَٱلۡمُلۡقِيَٰتِ ذِكۡرًا ٥ عُذۡرًا أَوۡ نُذۡرًا ٦ إِنَّمَا تُوعَدُونَ لَوَٰقِعٞ ٧ فَإِذَا ٱلنُّجُومُ طُمِسَتۡ
٨ وَإِذَا ٱلسَّمَآءُ فُرِجَتۡ ٩ وَإِذَا ٱلۡجِبَالُ نُسِفَتۡ ١٠ وَإِذَا ٱلرُّسُلُ أُقِّتَتۡ ١١ لِأَيِّ يَوۡمٍ
أُجِّلَتۡ ١٢ لِيَوۡمِ ٱلۡفَصۡلِ ١٣ وَمَآ أَدۡرَىٰكَ مَا يَوۡمُ ٱلۡفَصۡلِ ١٤ وَيۡلٞ يَوۡمَئِذٖ لِّلۡمُكَذِّبِينَ ١٥

1 - 7 అల్లాహ్ ప్రమాణం చేశాడు ఒకదాని తర్వాత ఒకటి వీచే గాలుల, వినాశానాన్ని వెంట తీసుకొచ్చే పెనుగాలుల, మేఘాల బాధ్యులైన దేవదూతలు అల్లాహ్ కోరిన చోట వాటిని తీసుకెళ్తారు. హలాల్ హరాం మరియు సత్యాసత్యాల మధ్య విచక్షణ చేయుటకు అల్లాహ్ వైపు నుండి దిగి వచ్చే దైవదూతల మరియు అల్లాహ్ నుండి వహీ పొంది ప్రవక్తల వద్దకు వచ్చే దూతల సాక్షి! అల్లాహ్ నుండి తన సృష్టి వైపునకు ఓ సాకు ఉండడానికి మరియు వారికి ఓ హెచ్చరికగా ఉండడానికి, చివరికి వారి వద్ద అల్లాహ్ కు వ్యతిరేకంగా వాదించ టానికి ఏ సాకు మిగలకుండా ఉండడానికి. ప్రళయదిన ఏ విషయం గురించి, అందులోని లెక్క, ప్రతిఫలాల గురించి మీతో వాగ్దానం చేయ బడు తున్నది తప్పక మీపై వచ్చి తీరుతుంది.

8 - 15 నక్షత్రాలు నిస్తేజమై, వాటి కాంతి అంతమై నప్పుడు, ఆకాశం బ్రద్దలైనప్పుడు, పర్వతాలు ఎగిరిపోయి, చెల్లాచెదురై, గాలులు లేపుకుపోయే ధూళిరేణువుల మాదిరిగా

అయిపోయినప్పుడు, ప్రవక్తలు వారి జాతివారి మధ్య తీర్పు కొరకు సమయం నిర్ణయించ బడినప్పుడు, ఏ గొప్ప రోజు కోసం ప్రవక్తలు వాయిదా వేయబడ్డారు? అని అనబడుతుంది. ప్రజల మధ్య తీర్పు, న్యాయ నిర్ణయాలు జరిగే రోజు వరకు వాయిదా వేయ బడ్డాయి. మానవుడా! ఆ తీర్పుదినం, దాని గాంభీర్యం, తీవ్రత నీకేమి తెలుసు? వాగ్దానం చేయబ డిన ఈ రోజును తిరస్కరించినవారికి భయంకర వినాశనం ఉంది.

أَلَمْ نُهْلِكِ ٱلْأَوَّلِينَ ﴿١٦﴾ ثُمَّ نُتْبِعُهُمُ ٱلْآخِرِينَ ﴿١٧﴾ كَذَٰلِكَ نَفْعَلُ بِٱلْمُجْرِمِينَ ﴿١٨﴾
وَيْلٌ يَوْمَئِذٍ لِّلْمُكَذِّبِينَ ﴿١٩﴾ أَلَمْ نَخْلُقكُّم مِّن مَّآءٍ مَّهِينٍ ﴿٢٠﴾ فَجَعَلْنَٰهُ فِى قَرَارٍ
مَّكِينٍ ﴿٢١﴾ إِلَىٰ قَدَرٍ مَّعْلُومٍ ﴿٢٢﴾ فَقَدَرْنَا فَنِعْمَ ٱلْقَٰدِرُونَ ﴿٢٣﴾ وَيْلٌ يَوْمَئِذٍ
لِّلْمُكَذِّبِينَ ﴿٢٤﴾ أَلَمْ نَجْعَلِ ٱلْأَرْضَ كِفَاتًا ﴿٢٥﴾ أَحْيَآءً وَأَمْوَٰتًا ﴿٢٦﴾ وَجَعَلْنَا فِيهَا
رَوَٰسِىَ شَٰمِخَٰتٍ وَأَسْقَيْنَٰكُم مَّآءً فُرَاتًا ﴿٢٧﴾ وَيْلٌ يَوْمَئِذٍ لِّلْمُكَذِّبِينَ ﴿٢٨﴾

16 - 18 వారు తమ ప్రవక్తల్ని తిరస్కరించినందుకు మేము గతకాలం లోని పూర్వీకుల్ని అంతమొందించ లేదా? నూహ్ అలైహిస్సలాం జాతివారు, ఆద్ మరియు సమూద్ జాతివారు తిరస్కరించడం, అవిధేయతకు పాల్పడడంలో పూర్వీకుల మాదిరిగా వారిని కూడా చేశాం. ఇక ఈ మక్కా అవిశ్వాసుల్లోని దుర్మార్గులు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను ధిక్కరించినందుకు వారి లాంటి ఘోరమైన వినాశనానికి మేము గురి చేస్తాము.

19 అల్లాహ్ యే సత్య ఆరాధ్యుడు, ఆయన ఏకైకుడు, ఆయనకు భాగస్వామి ఎవడూ లేడు అన్న విషయం అలాగే ప్రవక్తతత్వం, మరణాంతర తీర్పుదినాన్ని ధిక్కరించే ప్రతి వ్యక్తికి ఆ రోజు వినాశము మరియు కఠిన శిక్ష గలదు.

20 - 23 ఓ అవిశ్వాసుల్లారా! మేము మిమ్మల్ని బలహీనమైన, అల్పమైన వీర్యబిందువుతో పుట్టించ లేదా? ఈ నీటి (వీర్య) బిందువును సురక్షితమైన ప్రదేశంలో అంటే స్త్రీ గర్భంలో ఉంచాం. అల్లాహ్ కు మాత్రమే తెలిసిన ఒక నిర్ణిత, పరిమిత గడియ వరకు. అతని సృష్టి, ఆకారం మళ్ళీ బయటికి తీయ డానికి ఓ కాలం నిర్ణయించాం. మేము ఎంత చక్కగా ఖచ్చితంగా అంచనా వేసేవారం!

24 మా ఈ శక్తిసామర్థ్యాలను ధిక్కరించే ప్రతి వ్యక్తికి ప్రళయదినాన వినాశం మరియు కఠిన శిక్ష గలదు.

25 - 27 మీరు నివశిస్తున్న ఈ భూమిని లెక్కలేనన్ని సజీవులను తన వీపుపై మోస్తూ, అసంఖ్యాక మృతులను తన పొట్టలో పెట్టుకునే విధంగా చేయలేదా? మీతో కూడుకున్న ఈ భూమి కదల కూడదని దానిలో ఎత్తైన, పఠిష్టమైన పర్వతాలను ప్రతిష్ఠించాం. మీ దాహం తీర్చడానికి ఈ భూమి ద్వారా కమ్మటి నీటిని మీకు త్రాగించాము.

28 ఈ వరాలను ధిక్కరించే ప్రతి వ్యక్తికి ప్రళయదినాన వినాశం మరియు కఠిన శిక్ష గలదు.

ٱنطَلِقُوٓاْ إِلَىٰ مَا كُنتُم بِهِۦ تُكَذِّبُونَ ﴿٢٩﴾ ٱنطَلِقُوٓاْ إِلَىٰ ظِلٍّ ذِى ثَلَٰثِ شُعَبٍ ﴿٣٠﴾ لَّا
ظَلِيلٍ وَلَا يُغْنِى مِنَ ٱللَّهَبِ ﴿٣١﴾ إِنَّهَا تَرْمِى بِشَرَرٍ كَٱلْقَصْرِ ﴿٣٢﴾ كَأَنَّهُۥ جِمَٰلَتٌ
صُفْرٌ ﴿٣٣﴾ وَيْلٌ يَوْمَئِذٍ لِّلْمُكَذِّبِينَ ﴿٣٤﴾ هَٰذَا يَوْمُ لَا يَنطِقُونَ ﴿٣٥﴾ وَلَا يُؤْذَنُ لَهُمْ
فَيَعْتَذِرُونَ ﴿٣٦﴾ وَيْلٌ يَوْمَئِذٍ لِّلْمُكَذِّبِينَ ﴿٣٧﴾ هَٰذَا يَوْمُ ٱلْفَصْلِ ۖ جَمَعْنَٰكُمْ
وَٱلْأَوَّلِينَ ﴿٣٨﴾ فَإِن كَانَ لَكُمْ كَيْدٌ فَكِيدُونِ ﴿٣٩﴾ وَيْلٌ يَوْمَئِذٍ لِّلْمُكَذِّبِينَ ﴿٤٠﴾

29 - 33 ప్రళయదినాన అవిశ్వాసులతో అనబడుతుంది: మీరు ఇహలోకంలో మీరు తిరస్కరిస్తూ వచ్చిన ఈ నరకం వైపుకు పదండి, నరకం యొక్క పొగ నీడ పొందడానికి నడవండి, అది మూడు చీలికల్లో వెళ్తుంది. ఆనాటి వేడి నుండి ఆ నీడలో ఛాయ లభించదు. అగ్నిజ్వాల నుండి ఏ మాత్రం రక్షణ ఉండదు. నరకం పెద్ద పెద్ద నిప్పు రవ్వలను విసురు

తుంది. ప్రతి నిప్పురవ్వ ఎత్తైన బ్రహ్మాండమైన మేడల మాదిరిగా ఉంటుంది. దాని నుండి ఎగిరి పడే ఒక్కో కణం పసుపు పచ్చని రంగు కలగలసిన నలుపు రంగు ఒంటె మాదరిగా ఉంటుంది.

34 అల్లాహ్ హెచ్చరికలను ధిక్కరించే ప్రతి వ్యక్తికి ప్రళయదినాన వినాశం మరియు కఠిన శిక్ష గలదు.

35 36 ఈ ప్రళయదినాన ధిక్కారులు వారికి ప్రయోజనకరమైన ఏ మాట మాట్లాడలేరు. వారు సాకులు చెప్పుకొనుటకు అనుమతి కూడా లభించదు. అసలు వారి వద్ద ఏ సాకే ఉండదు.

37 ఈ రోజును మరియు ఈ నాటి విషయాలను ధిక్కరించే ప్రతి వ్యక్తికి ప్రళయదినాన వినాశము మరియు కఠిన శిక్ష గలదు.

38 39 ఈరోజు అల్లాహ్ సృష్టిరాసుల మధ్య తీర్పు చేస్తాడు. ధర్మం అధర్మం నుండి వేరుగా కనబడు తుంది. దీని కోసం మిమ్మల్ని, మీ పూర్వీకులు అందరినీ సమీకరిస్తాం. శిక్ష నుండి తప్పించు కొనుటకు ఏదైనా పన్నాగం ఉంటే పన్ని చూడండి. మిమ్మల్ని మీరు అల్లాహ్ పట్టు నుండి, ప్రతీకారం నుండి కాపాడుకోగలిగితే కాపాడుకొని చూడండి.

40 ప్రళయదినాన్ని ధిక్కరించే ప్రతి వ్యక్తికి ప్రళయ దినాన వినాశము మరియు కఠిన శిక్ష గలదు.

إِنَّ ٱلۡمُتَّقِينَ فِي ظِلَٰلٖ وَعُيُونٖ ٤١ وَفَوَٰكِهَ مِمَّا يَشۡتَهُونَ ٤٢ كُلُواْ وَٱشۡرَبُواْ هَنِيٓـَٔۢا بِمَا
كُنتُمۡ تَعۡمَلُونَ ٤٣ إِنَّا كَذَٰلِكَ نَجۡزِي ٱلۡمُحۡسِنِينَ ٤٤ وَيۡلٞ يَوۡمَئِذٖ لِّلۡمُكَذِّبِينَ ٤٥
كُلُواْ وَتَمَتَّعُواْ قَلِيلًا إِنَّكُم مُّجۡرِمُونَ ٤٦ وَيۡلٞ يَوۡمَئِذٖ لِّلۡمُكَذِّبِينَ ٤٧ وَإِذَا قِيلَ لَهُمُ
ٱرۡكَعُواْ لَا يَرۡكَعُونَ ٤٨ وَيۡلٞ يَوۡمَئِذٖ لِّلۡمُكَذِّبِينَ ٤٩ فَبِأَيِّ حَدِيثِۭ بَعۡدَهُۥ يُؤۡمِنُونَ ٥٠

41 - 45 నిశ్చయంగా ఎవరు ఇహలోకంలో అల్లాహ్ కు భయపడ్డారో, ఆయన శిక్ష నుండి భయం చెందారో, ఆయన ఆదేశాలను పాటించారో మరియు వారింపులకు దూరంగా ఉన్నారో వారు ప్రళయదినాన దట్టమైన చెట్ల నీడలో, పారుతున్న నీటి ఊటల్లో అసంఖ్యాకమైన ఫలాల్లో వారి మనస్సు కోరిన ప్రతీదానితో ఆనందిస్తూ ఉంటారు. వారితో ఇలా చెప్పబడుతుంది: రుచికరమైన ఆహారం భుజించండి, తృప్తికరమైన పానీయాలు సేవించండి. ఇవంతా మీరు ఇహలోకంలో చేసి పంపుకున్న సత్కార్యాలకు బదులుగా లభిస్తున్నది. మేము ఇలాంటి గొప్ప ప్రతిఫలాన్ని తమ ఆచరణలో, మా పట్ల విధేయతలో స్వచ్ఛత నైర్మల్యం పాటించిన వారికి ప్రసాదిస్తాము. ప్రతిఫలదినం, ఇంకా అందులో ఉన్న వరాలు, శిక్షలను ధిక్కరించే ప్రతి వ్యక్తికి ప్రళయదినాన వినాశము మరియు కఠిన శిక్ష గలదు.

46 ఓ ధిక్కార జనులారా! మీరు ఈ ప్రాపంచిక జీవితంలో అంతో ఇంతో తినండి, కొంత కాలం పాటు అంతమయ్యే కోరకలను జుర్రుకోండి. అల్లాహ్ తో పాటు భాగస్వామిని నిలిపినందుకు ఎలాగూ మీరు నేరస్తులయ్యారు.

47 లెక్కతీర్పులను మరియు ప్రతిఫలదినాన్ని ధిక్కరించే ప్రతి వ్యక్తికి ప్రళయదినాన వినాశము మరియు కఠిన శిక్ష గలదు.

48 మీరు నమాజు చేయండి, ఆయన పట్ల నమ్రత చూపండని ఈ బహుదైవారాధకులకు చెబితే వారు దానిని పాఠించరు. నమాజు చేయరు. తమ గర్వంపై మొండిపట్టు పట్టి ఉంటారు.

49 50 అల్లాహ్ ఆయతులు ధిక్కరించేవారికి ప్రళయ దినాన వినాశం మరియు కఠిన శిక్ష గలదు ఒకవేళ వారు ఈ ఖుర్ఆన్ నే విశ్వసించకుంటే దీని తర్వాత ఇక ఏ గ్రంథాన్ని విశ్వసిస్తారు? ఇది ప్రతి  దాన్ని స్పష్టంగా బోధిస్తుంది. దీనిలో ఆదేశాలు, వివేకవంత మైన విషయాలు, వార్తలు స్పష్టంగా ఉన్నాయి. ఈ ఖుర్ఆన్ పదాలు, భావార్థాలు మహిమాన్వితమైనవి

# 78- సూరతుస్ నబా

عَمَّ يَتَسَآءَلُونَ ۝١ عَنِ ٱلنَّبَإِ ٱلْعَظِيمِ ۝٢ ٱلَّذِى هُمْ فِيهِ مُخْتَلِفُونَ ۝٣ كَلَّا
سَيَعْلَمُونَ ۝٤ ثُمَّ كَلَّا سَيَعْلَمُونَ ۝٥ أَلَمْ نَجْعَلِ ٱلْأَرْضَ مِهَٰدًا ۝٦ وَٱلْجِبَالَ أَوْتَادًا ۝٧
وَخَلَقْنَٰكُمْ أَزْوَٰجًا ۝٨ وَجَعَلْنَا نَوْمَكُمْ سُبَاتًا ۝٩ وَجَعَلْنَا ٱلَّيْلَ لِبَاسًا ۝١٠ وَجَعَلْنَا
ٱلنَّهَارَ مَعَاشًا ۝١١ وَبَنَيْنَا فَوْقَكُمْ سَبْعًا شِدَادًا ۝١٢ وَجَعَلْنَا سِرَاجًا وَهَّاجًا ۝١٣ وَأَنزَلْنَا
مِنَ ٱلْمُعْصِرَٰتِ مَآءً ثَجَّاجًا ۝١٤ لِّنُخْرِجَ بِهِۦ حَبًّا وَنَبَاتًا ۝١٥ وَجَنَّٰتٍ أَلْفَافًا ۝١٦

1-3 ఖురైష్ అవిశ్వాసులు పరస్పరం ఏ విషయం గురించి అడుగుతున్నారు? గొప్ప సమాచారం గురించేనా? అదొక గొప్ప దైవ గ్రంథం ఖుర్ఆన్. ఖురైష్ అవిశ్వాసులు అనుమానిస్తున్న, పునరుత్థాన దినాన్ని ధిక్కరించడం గురించి ఖుర్ఆన్ ఇక్కడ తెలుపుతుంది.

4-5 ఈ తిరస్కారులు భావిస్తున్నట్లు ఎంత మాత్రం కాదు. వీరు ధిక్కరిస్తున్న పర్యవసానాన్ని అతి సమీపంలో తెలుసుకుంటారు. ప్రళయదినాన అల్లాహ్ వారితో ఏమి చేయనున్నాడో తెలిసిపోతుంది. మళ్ళీ ఖచ్చితంగా వారికి తెలుస్తుంది. ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తీసుకొచ్చిన ఖుర్ఆన్ మరియు తెలిపిన ప్రళయం సత్యం అని తప్పకుండా వారికి తెలుస్తుంది. ఇందులో బహుదైవారాధకులకు ఒక గట్టి హెచ్చరిక ఉంది.

6 మేము భూమిని మీ కొరకు పాన్పుగా చేయలేదా?

7 భూమీ మీతో పాటు కదలకుండా ఉండడానికి దానిపై పర్వతాల్ని మేకులుగా పాతిపెట్టలేదా?

8 స్త్రీ పురుష జంటలుగా మిమ్మల్ని సృష్టించలేదా?

9 రాత్రిని మీ శరీరాలకు సుఖమయంగా చేశాము. అందులో మీరు ప్రశాంతత, విశ్రాంతి పొందుతారు.

10 రాత్రిని వస్త్రాలుగా చేశాం. వస్త్రం మనిషిని కప్పి నట్లు రాత్రి చీకటి మిమ్మల్ని కప్పేస్తుంది.

11 పగలును జీవనోపాధి సమయంగా చేశాము. ఈ సమయంలో మీకు కావలసిన లాభాలు పొందుటకు పరుగులు తీస్తారు.

12 పటిష్ఠమైన కట్టడం మరియు దృఢమైన నిర్మాణంలో మీపై ఏడు ఆకాశాల్ని నిలబెట్టాము.

13 మేము సూర్యుని వెలుగునిచ్చే, ప్రకాశవంత మైన దీపంగా చేశాము.

14-16 మానవుల ఆహారంగా ఉపయోగపడే ఆహార ధాన్యాలు, పశువులకు తిండిగా ఉపయోగపడే పచ్చిక బయళ్ళు, దట్టమైన తోటలు ఉత్పన్నం చేయటానికి మేము నీళ్ళతో నిండిన మేఘాల ద్వారా పుష్కలంగా వర్షాన్ని కురిపించాము,

إِنَّ يَوْمَ ٱلْفَصْلِ كَانَ مِيقَٰتًا ۝١٧ يَوْمَ يُنفَخُ فِى ٱلصُّورِ فَتَأْتُونَ أَفْوَاجًا ۝١٨ وَفُتِحَتِ
ٱلسَّمَآءُ فَكَانَتْ أَبْوَٰبًا ۝١٩ وَسُيِّرَتِ ٱلْجِبَالُ فَكَانَتْ سَرَابًا ۝٢٠ إِنَّ جَهَنَّمَ كَانَتْ مِرْصَادًا
۝٢١ لِّلطَّٰغِينَ مَـَٔابًا ۝٢٢ لَّٰبِثِينَ فِيهَآ أَحْقَابًا ۝٢٣ لَّا يَذُوقُونَ فِيهَا بَرْدًا وَلَا شَرَابًا ۝٢٤
إِلَّا حَمِيمًا وَغَسَّاقًا ۝٢٥ جَزَآءً وِفَاقًا ۝٢٦ إِنَّهُمْ كَانُوا۟ لَا يَرْجُونَ حِسَابًا ۝٢٧ وَكَذَّبُوا۟
بِـَٔايَٰتِنَا كِذَّابًا ۝٢٨ وَكُلَّ شَىْءٍ أَحْصَيْنَٰهُ كِتَٰبًا ۝٢٩ فَذُوقُوا۟ فَلَن نَّزِيدَكُمْ إِلَّا عَذَابًا ۝٣٠

17 18 ప్రజల మధ్య తీర్పు జరిగే దినం అంటే ప్రళయ దినం పూర్వీకులకు, తర్వాత వారికి నిర్ణయించ బడి ఉంది. పునరుత్థాన దినం సంభవించింది అని తెలియ జేయుటకు (ఈ లోకం అంతం కావటానికి) ఆ రోజు దైవదూత బాకా ఊదుతాడు, అప్పుడు మీరు తండోప తండాలుగా వస్తారు. ప్రతి జాతి తమ నాయకుని వెంట వస్తుంది.

19 ఆకాశం తెరువబడుతుంది. అందులో అనేక ద్వారాలు ఏర్పడతాయి దైవదూతలు దిగిరావడానికి.

(20) పటిష్ఠంగా ఉన్న పర్వతాలు తుత్తునియలుగా చేయబడతాయి. అవి ఎండమావుల్లా కనిపిస్తాయి.
(21)-(26) నరకం ఆ రోజున సత్యతిరస్కారుల గురించి మాటు వేసి ఉంటుంది. అసలు అది వారి కొరకే నివాస స్థలంగా తయారు చేయబడింది. వారు అందులో కాలాల తరబడి పడి ఉంటారు, అది అంతం కాదు. నరక తాపాన్ని చల్లార్చే ఏ వస్తువు వారు నోచుకోరు. వారి దాహాన్ని తీర్చడానికి నీరూ లభించదు. కాని వేడి నీళ్ళు, నరకవాసుల చీము మాత్రం ఉంటుంది. వారికి వారు ఇహలోకంలో చేసిన కార్యాలకు అనుగుణంగా సమానమైన ప్రతిఫలం వారికి లభిస్తుంది.
(27)-(30) వారు లెక్క జరిగే ఈ రోజు పట్ల భయం కలిగి లేరు, దాని గురించి అసలు ఏ సత్కార్యం వారు చేసుకోలేదు. ప్రవక్తలు వారి వద్దకు తీసుకొచ్చిన వాటిని వారు తిరస్కరించారు. మేము ప్రతి విషయం ఎరిగి ఉన్నాం. సురక్షిత గ్రంథంలో వ్రాసి ఉంచాం. సత్యతిరస్కారుల్లారా! మీ కర్మలఫలితాన్ని మీరు చవి చూడండి. మీ నరక శిక్ష మీద మరింత శిక్షను తప్ప మరేదీ పెంచము.

إِنَّ لِلْمُتَّقِينَ مَفَازًا ﴿٣١﴾ حَدَآئِقَ وَأَعْنَـٰبًا ﴿٣٢﴾ وَكَوَاعِبَ أَتْرَابًا ﴿٣٣﴾ وَكَأْسًا دِهَاقًا ﴿٣٤﴾
لَّا يَسْمَعُونَ فِيهَا لَغْوًا وَلَا كِذَّٰبًا ﴿٣٥﴾ جَزَآءً مِّن رَّبِّكَ عَطَآءً حِسَابًا ﴿٣٦﴾ رَّبِّ
ٱلسَّمَـٰوَٰتِ وَٱلْأَرْضِ وَمَا بَيْنَهُمَا ٱلرَّحْمَـٰنِ ۖ لَا يَمْلِكُونَ مِنْهُ خِطَابًا ﴿٣٧﴾ يَوْمَ يَقُومُ
ٱلرُّوحُ وَٱلْمَلَـٰٓئِكَةُ صَفًّا ۖ لَّا يَتَكَلَّمُونَ إِلَّا مَنْ أَذِنَ لَهُ ٱلرَّحْمَـٰنُ وَقَالَ صَوَابًا ﴿٣٨﴾ ذَٰلِكَ
ٱلْيَوْمُ ٱلْحَقُّ ۖ فَمَن شَآءَ ٱتَّخَذَ إِلَىٰ رَبِّهِۦ مَـَٔابًا ﴿٣٩﴾ إِنَّآ أَنذَرْنَـٰكُمْ عَذَابًا قَرِيبًا يَوْمَ
يَنظُرُ ٱلْمَرْءُ مَا قَدَّمَتْ يَدَاهُ وَيَقُولُ ٱلْكَافِرُ يَـٰلَيْتَنِى كُنتُ تُرَٰبًۢا ﴿٤٠﴾

(31)-(35) ఎవరైతే తమ ప్రభువుతో భయపడతారో సత్కార్యాలు చేస్తూ ఉంటారో స్వర్గంలో ప్రవేశించి సాఫల్యం పొందుతారు. వారికి స్వర్గ వనాలు మరియు ద్రాక్షఫలాలు ఉన్నాయి. సమవయస్కులైన, నవనవ లాడే యుక్తవయస్సు భార్యలుంటారు. మద్యంతో నిండిన మధుపాత్రలుంటాయి. స్వర్గంలో వారు ఏ విధమైన వ్యర్థ ప్రలాపనలు, అసత్యాలు వినరు.
(36)-(39) ఇదంతా వారికి అల్లాహ్ వైపు నుండి ప్రతిఫలం, దయ & వారికి సరితూగే పుష్కల అనుగ్రహం. ఆయనే భూమ్యాకాశాలు మరి వాటి మధ్య ఉన్నదంతటికీ ప్రభువు, ఇహపరాలలో అధికంగా కరుణించేవాడు. వారు అల్లాహ్ తో ఏమీ అడగటానికి సైతం అధికారం కలిగి లేరు, కేవలం ఆయన అనుమతించిన వాడు తప్ప. జిబ్రయీల్ మరియు దైవదూతలు పంక్తుల్లో నిలబడి ఉండే ఆ రోజు రహ్మాన్ అనుమతి లేనిదే వారు ఎవరి సిఫారసు చేయలేరు. మాట్లాడినప్పుడు సరియైన, సత్యమైన మాటనే పలుకుతారు. ఆ రోజు సంభవించడం తథ్యం, అందులో ఏ మాత్రం అనుమానం లేదు. ఆ నాటి భయంకరమైన పరిస్థితుల నుండి రక్షణ పొందగోరే వాడు సత్కార్యాల ద్వారా తన ప్రభువు వైపునకు మార్గం ఏర్పాటు చేసుకోవాలి.
(40) నిశ్చయంగా మేము మిమ్మల్ని సమీపంలో రానున్న ప్రళయం నుండి హెచ్చరించాం. ఆ రోజు ప్రతీ మనిషి తాను చేసుకున్న మంచి మరియు చెడు చూసు కుంటాడు. లెక్కల తీవ్ర ఘడియలో సత్య తిరస్కారిలా అంటాడు: అయ్యో! నేను మట్టి అయి పోయి ఉంటే మరలా లేపబడకుండా ఉంటే బావుండు

## 79- సూరతుస్ నాజిఆత్

وَٱلنَّـٰزِعَـٰتِ غَرْقًا ﴿١﴾ وَٱلنَّـٰشِطَـٰتِ نَشْطًا ﴿٢﴾ وَٱلسَّـٰبِحَـٰتِ سَبْحًا ﴿٣﴾ فَٱلسَّـٰبِقَـٰتِ
سَبْقًا ﴿٤﴾ فَٱلْمُدَبِّرَٰتِ أَمْرًا ﴿٥﴾ يَوْمَ تَرْجُفُ ٱلرَّاجِفَةُ ﴿٦﴾ تَتْبَعُهَا ٱلرَّادِفَةُ ﴿٧﴾ قُلُوبٌ

يَوْمَئِذٍ وَاجِفَةٌ ﴿٨﴾ أَبْصَٰرُهَا خَٰشِعَةٌ ﴿٩﴾ يَقُولُونَ أَءِنَّا لَمَرْدُودُونَ فِى ٱلْحَافِرَةِ ﴿١٠﴾
أَءِذَا كُنَّا عِظَٰمًا نَّخِرَةً ﴿١١﴾ قَالُوا۟ تِلْكَ إِذًا كَرَّةٌ خَاسِرَةٌ ﴿١٢﴾ فَإِنَّمَا هِىَ زَجْرَةٌ وَٰحِدَةٌ
﴿١٣﴾ فَإِذَا هُم بِٱلسَّاهِرَةِ ﴿١٤﴾ هَلْ أَتَىٰكَ حَدِيثُ مُوسَىٰٓ ﴿١٥﴾ إِذْ نَادَىٰهُ رَبُّهُۥ بِٱلْوَادِ
ٱلْمُقَدَّسِ طُوًى ﴿١٦﴾ ٱذْهَبْ إِلَىٰ فِرْعَوْنَ إِنَّهُۥ طَغَىٰ ﴿١٧﴾ فَقُلْ هَل لَّكَ إِلَىٰٓ أَن تَزَكَّىٰ
﴿١٨﴾ وَأَهْدِيَكَ إِلَىٰ رَبِّكَ فَتَخْشَىٰ ﴿١٩﴾ فَأَرَىٰهُ ٱلْءَايَةَ ٱلْكُبْرَىٰ ﴿٢٠﴾ فَكَذَّبَ وَعَصَىٰ ﴿٢١﴾
ثُمَّ أَدْبَرَ يَسْعَىٰ ﴿٢٢﴾ فَحَشَرَ فَنَادَىٰ ﴿٢٣﴾ فَقَالَ أَنَا۠ رَبُّكُمُ ٱلْأَعْلَىٰ ﴿٢٤﴾ فَأَخَذَهُ ٱللَّهُ
نَكَالَ ٱلْءَاخِرَةِ وَٱلْأُولَىٰٓ ﴿٢٥﴾ إِنَّ فِى ذَٰلِكَ لَعِبْرَةً لِّمَن يَخْشَىٰٓ ﴿٢٦﴾

1 - 7 అల్లాహ్ ప్రమాణం చేశాడు అవిశ్వాసుల ప్రాణాలు కఠినంగా తీసే దూతల, విశ్వాసుల ప్రాణాలు నెమ్మదిగా, మృదువుగా తీసే దూతల, ఆకాశం నుండి దిగి వచ్చుటకు, పైకి ఎక్కుటకు ఈతాడుతూ ఉండే దూతల, అల్లాహ్ ఆదేశాలను చేరవేయడానికి తొందరపడే, వేగంగా వెళ్ళే దూతల, తమ ప్రభువు ఆజ్ఞలను జారీ చేసే దూతల, వారు ఈ వారికి అప్పగించబడిన విశ్వవ్యవస్థ నిర్వహణ సంపూర్ణంగా నెరవేరుస్తారు. మానవులు అల్లాహ్ తప్ప ఏ ఇతరుల ప్రమాణం చేయడం యోగ్యం కాదు. - ఎవరైనా అలా చేస్తే అతను షిర్క్ చేసిన వాడవుతాడు – మానవులందరూ లేపబడతారు, లెక్క తీర్పు జరుగు తుంది. మొదటి శంకు ఊదబడినప్పుడు భూమి కంపిస్తుంది. ఆ తర్వాత మరో జీవనం గురించి మరో శంకు ఊదబడుతుంది.

8 9 విపరీత భయం వల్ల అవిశ్వాసుల గుండెలు దడదడలాడుతుంటాయి. ఆ భయానక స్థితిని చూసి వారి కళ్ళు క్రిందికి వాలి ఉంటాయి.

10 - 12 పునరుత్థాన దినాన్ని ధిక్కరించేవారంటారు: మనం చనిపోయిన తర్వాత ఇహలోకంలో బ్రతికి ఉన్నట్లు మళ్ళీ లేపబడతామా? మేము కృశించిన ఎముకలుగా మారిన తర్వాత కూడా లేపబడతామా? ఇలా గనక తిరిగి లేపబడితే మాత్రం ఇది చాలా నష్టదాయకంగా ఉంటుంది.

13 14 (వారు తిరిగిలేపబడటాన్ని తిరస్కరిస్తున్నారా) ఒక్కసారిగా ఊదబడుతుంది, యకాయకీగా వారు భూగర్భంలో నుండి పైకి వెలికి వస్తారు.

15 ప్రవక్తా! మూసా సమాచారం మీ వరకు చేరిందా?

16 - 19 ఆయన ప్రభువు ఆయనను శుభప్రదమైన 'తువా' లోయలోకి పిలిచాడు. అల్లాహ్ ఆయనతో ఫిరౌన్ వద్దకు వెళ్ళు అన్నాడు అతను అవిధేయతలో మితి మీరిపోయి ఉన్నాడు. నీ స్వీయ సంస్కరణకు నువ్వు సిధంగా ఉన్నావా? అని వాడిని అడుగు. 'నువ్వు భయభక్తులతో మసలుకునేదుకు గాను, నేను నీకు నీ ప్రభువు మార్గం చూపించనా!?' అని చెప్పమని అల్లాహ్ మూసాకు ఆదేశించాడు

20 - 22 మూసా అలైహిస్సలాం ఫిర్ఔన్ కు గొప్ప సూచన (మహిమ) చూపించారు. ఒకటి కర్ర (పాము గా మారటం) మరొకటి చేయిని చంకలో పెట్టి తీస్తే అది ప్రకాశించటం. కాని ఫిరఔన్ అల్లాహ్ ప్రవక్త అయిన మూసా అలైహిస్సలాంను ధిక్కరించాడు. తన ప్రభువైన అల్లాహ్ కు అవిధేయత చూపాడు. విశ్వాసం నుండి వెనుదిరిగి మూసా (అ) ను వ్యతిరేకించడానికి నడుం గట్టాడు.

23 - 26 తన పరిపాలనలోని ప్రజలను సమకూర్చి నేనే మీ ప్రభువుని, నాపై మీకు ప్రభువు అంటూ ఎవడూ లేడని ప్రకటించాడు. అందుకు అల్లాహ్ ఇహపరాల శిక్షలో అతనిని పట్టుకున్నాడు. ఇంకా అతనిని అతనిలాంటి తలబిరుసుతనం వహించే వారికి గుణపాఠంగా చేశాడు. ఫిర్ఔన్ మరియు అతనిపై వచ్చి పడిన శిక్షలో భయపడేవారికి మరియు గుణపాఠం నేర్చుకునేవారికి హితోపదేశం ఉంది.

ءَأَنتُمْ أَشَدُّ خَلْقًا أَمِ ٱلسَّمَآءُ ۚ بَنَىٰهَا ﴿٢٧﴾ رَفَعَ سَمْكَهَا فَسَوَّىٰهَا ﴿٢٨﴾ وَأَغْطَشَ لَيْلَهَا
وَأَخْرَجَ ضُحَىٰهَا ﴿٢٩﴾ وَٱلْأَرْضَ بَعْدَ ذَٰلِكَ دَحَىٰهَآ ﴿٣٠﴾ أَخْرَجَ مِنْهَا مَآءَهَا وَمَرْعَىٰهَا
﴿٣١﴾ وَٱلْجِبَالَ أَرْسَىٰهَا ﴿٣٢﴾ مَتَٰعًا لَّكُمْ وَلِأَنْعَٰمِكُمْ ﴿٣٣﴾ فَإِذَا جَآءَتِ ٱلطَّآمَّةُ
ٱلْكُبْرَىٰ ﴿٣٤﴾ يَوْمَ يَتَذَكَّرُ ٱلْإِنسَٰنُ مَا سَعَىٰ ﴿٣٥﴾ وَبُرِّزَتِ ٱلْجَحِيمُ لِمَن يَرَىٰ ﴿٣٦﴾ فَأَمَّا
مَن طَغَىٰ ﴿٣٧﴾ وَءَاثَرَ ٱلْحَيَوٰةَ ٱلدُّنْيَا ﴿٣٨﴾ فَإِنَّ ٱلْجَحِيمَ هِىَ ٱلْمَأْوَىٰ ﴿٣٩﴾ وَأَمَّا مَنْ خَافَ
مَقَامَ رَبِّهِۦ وَنَهَى ٱلنَّفْسَ عَنِ ٱلْهَوَىٰ ﴿٤٠﴾ فَإِنَّ ٱلْجَنَّةَ هِىَ ٱلْمَأْوَىٰ ﴿٤١﴾ يَسْـَٔلُونَكَ
عَنِ ٱلسَّاعَةِ أَيَّانَ مُرْسَىٰهَا ﴿٤٢﴾ فِيمَ أَنتَ مِن ذِكْرَىٰهَآ ﴿٤٣﴾ إِلَىٰ رَبِّكَ مُنتَهَىٰهَآ ﴿٤٤﴾ إِنَّمَآ
أَنتَ مُنذِرُ مَن يَخْشَىٰهَا ﴿٤٥﴾ كَأَنَّهُمْ يَوْمَ يَرَوْنَهَا لَمْ يَلْبَثُوٓا۟ إِلَّا عَشِيَّةً أَوْ ضُحَىٰهَا ﴿٤٦﴾

27 - 33 ఓ మానవులారా! మీ దృష్టిలో మరణించిన తర్వాత మిమ్మల్ని పునః సృష్టించడం కష్టమా లేక ఈ మహా ఆకాశాలను సృష్టించడమా? అల్లాహ్ దానిని కప్పులాగా పైకి లేపాడు. దానిని తీర్చి దిద్దాడు అందులో ఏలాంటి లోపాలు మరియు దోషాలు లేవు. సూర్యుడిని అస్తమింపజేసి రాత్రిని చీకటిగా జేశాడు. సూర్యుడిని ఉదయింపజేసి పగలును ప్రకాశవంతంగా మార్చాడు. ఆకాశాన్ని సృష్టించిన తర్వాత భూమిని పరిచాడు. దాని ప్రయోజనాలను అందులో సమ కూర్చాడు. అందులో నుండి నీళ్ళ ఊటల్ని, వాటి ద్వారా పచ్చికను వెలికి తీశాడు. దానిలో పర్వతాలను మేకులుగా నాటాడు. ఈ అనుగ్రహాలన్నీ అల్లాహ్ మీ కోసం మరియు మీ పశువుల ప్రయోజనం కోసం సృష్టించాడు. (ప్రళయదినాన మిమ్మల్ని సృష్టించడం ఈ అద్భుతమైన వస్తువుల న్నిటినీ సృష్టించడంకంటే ఎంతో సులభం. ఇవన్నియూ చేయడం అల్లాహ్ కు చాలా సులభం).

34 - 36 రెండవ బాకా ఊదబడి మహాప్రళయం, భయంకరమైన తీవ్రత సంభవించినప్పుడు, తాను చేసుకున్న మంచి, చెడు సర్వకార్యాలన్నీ మానవుని ముందు ఉంచబడతాయి. అప్పుడు అతను వాటిని గుర్తించి, అంగీకరిస్తాడు. ఇంకా ఆ రోజు చూసే వారి కళ్ళ ముందట ప్రత్యక్షంగా నరకం తీసుకు రాబడుతుంది .

37 - 39 ఇక ఎవరైతే అల్లాహ్ ఆదేశాల పట్ల తలబిరుసుతనం చూపి, పరలోకంపై ఇహలోకానికి ప్రాధాన్యతనిస్తాడో నిశ్చయంగా అతని స్థానం నరకమే.

14 41 మరెవరైతే లెక్క ఇవ్వడానికి అల్లాహ్ ముందు నిలబడే విషయంలో భయపడతాడో, దుర్వాంఛల నుండి తన మనస్సును అదుపులో పెట్టుకుంటాడో నిశ్చయంగా అతని స్థానం స్వర్గం.

42 - 46 ప్రవక్తా! నీవు ఈ బహుదైవారాధకులకు ఏ ప్రళయం గురించి బెదిరిస్తూ ఉంటావో అది ఎప్పుడు సంభవిస్తుందని నిన్ను ఎగతాళిగా అడుగుతున్నారు. నీకు దాని జ్ఞానం ఏ మాత్రం లేదు. దాని విషయం అల్లాహ్ కు మాత్రమే తెలుసు. దాని పట్ల భయం కలిగి ఉన్నవారికే నీవు దాని గురించి హెచ్చరించ గలవు. ప్రళయం సంభవించినప్పుడు వారు దానిని చూసి తాము ప్రపంచంలో కేవలం ఒక సాయంత్రమో లేక ఒక ఉదయమో గడిపినట్లు భావిస్తారు.

## 80- సూరా అబస

عَبَسَ وَتَوَلَّىٰٓ ﴿١﴾ أَن جَآءَهُ ٱلْأَعْمَىٰ ﴿٢﴾ وَمَا يُدْرِيكَ لَعَلَّهُۥ يَزَّكَّىٰٓ ﴿٣﴾
أَوْ يَذَّكَّرُ فَتَنفَعَهُ ٱلذِّكْرَىٰٓ ﴿٤﴾ أَمَّا مَنِ ٱسْتَغْنَىٰ ﴿٥﴾ فَأَنتَ لَهُۥ تَصَدَّىٰ ﴿٦﴾ وَمَا
عَلَيْكَ أَلَّا يَزَّكَّىٰ ﴿٧﴾ وَأَمَّا مَن جَآءَكَ يَسْعَىٰ ﴿٨﴾ وَهُوَ يَخْشَىٰ ﴿٩﴾ فَأَنتَ عَنْهُ
تَلَهَّىٰ ﴿١٠﴾ كَلَّآ إِنَّهَا تَذْكِرَةٌ ﴿١١﴾ فَمَن شَآءَ ذَكَرَهُۥ ﴿١٢﴾ فِى صُحُفٍ مُّكَرَّمَةٍ ﴿١٣﴾

مَّرْفُوعَةٍ مُّطَهَّرَةٍ ﴿١٤﴾ بِأَيْدِى سَفَرَةٍ ﴿١٥﴾ كِرَامٍ بَرَرَةٍ ﴿١٦﴾

1 2 ప్రవక్త ముఖకవళికలు మారాయి, చిరాకు వ్యక్తమయ్యింది. అంధులైన అబ్దుల్లాహ్ బిన్ ఉమ్మె మక్తూమ్ హితోపదేశం కోరుతూ వచ్చినప్పుడు ప్రవక్త (స) ముఖం త్రిప్పుకున్నారు, ఎందుకంటే అప్పుడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఖురైష్ పెద్దలకు ఇస్లాం పిలుపునివ్వడంలో నిమగ్నులయి ఉన్నారు.

3 4 అసలు వాస్తవం నీకేమి తెలుసు, బహుశా నీతో ప్రశ్నించడం ద్వారా అతని అంతరంగం పరిశుద్ధం కావచ్చు, అతను తనను తానూ సంస్కరించు కోవచ్చు, ఇంకా గుణపాఠం నేర్చుకొని భయభక్తి గల వాడు కావచ్చు.

5 - 7 ఎవడు నీ మార్గదర్శకత్వం నుండి నిర్లక్ష్యంగా ఉన్నాడో, అతని వైపు నీవు ఎంతో శ్రద్ధ చూపి అతని మాట వింటున్నావు, అతను తన అవిశ్వాసం నుండి పరిశుద్ధుడు కాకుండా ఉంటే దాని బాధ్యత నీపై లేదు కదా!

8 - 16 మరెవరైతే నీతో కలవాలని అధికంగా కాంక్షిస్తున్నాడో, దైవభీతి కలిగి ఉన్నాడో అతని పట్ల నీవు నిర్లక్ష్యం వహిస్తావా? ప్రవక్తా! ఇలా చేయడం నీకు శోభించదు. ఈ సూరా నీకు మరియు హితోపదేశం కోరే ప్రతి ఒక్కరికీ హితోపదేశం. ఇష్టం ఉన్న వ్యక్తి దీని ద్వారా హితబోధను గ్రహించవచ్చు, ఆయన వహీ ప్రకారం అనుసరించాలి. ఈ వహీ ఖుర్ఆన్, అది గౌరవనీయ, గొప్ప గ్రంథంలో ఉంది. అది ఉన్నత స్థాయిగల, అశుద్ధం, హెచ్చుతగ్గులకు అతీతంగా ఉన్నది. లేఖకులు, అల్లాహ్ మరియు ఆయన దాసులకు మధ్య దౌత్యం నిర్వహించే దూతల చేతులలో ఉంది. సృష్టిలోనే ఉత్తములు, వారి ప్రవర్తన, కర్మలు చాలా మంచివైనవి, పవిత్రమైనవి.

قُتِلَ ٱلْإِنسَٰنُ مَآ أَكْفَرَهُۥ ﴿١٧﴾ مِنْ أَيِّ شَىْءٍ خَلَقَهُۥ ﴿١٨﴾ مِن نُّطْفَةٍ خَلَقَهُۥ فَقَدَّرَهُۥ
﴿١٩﴾ ثُمَّ ٱلسَّبِيلَ يَسَّرَهُۥ ﴿٢٠﴾ ثُمَّ أَمَاتَهُۥ فَأَقْبَرَهُۥ ﴿٢١﴾ ثُمَّ إِذَا شَآءَ أَنشَرَهُۥ ﴿٢٢﴾ كَلَّا لَمَّا
يَقْضِ مَآ أَمَرَهُۥ ﴿٢٣﴾ فَلْيَنظُرِ ٱلْإِنسَٰنُ إِلَىٰ طَعَامِهِۦٓ ﴿٢٤﴾ أَنَّا صَبَبْنَا ٱلْمَآءَ صَبًّا ﴿٢٥﴾ ثُمَّ
شَقَقْنَا ٱلْأَرْضَ شَقًّا ﴿٢٦﴾ فَأَنۢبَتْنَا فِيهَا حَبًّا ﴿٢٧﴾ وَعِنَبًا وَقَضْبًا ﴿٢٨﴾ وَزَيْتُونًا وَنَخْلًا ﴿٢٩﴾
وَحَدَآئِقَ غُلْبًا ﴿٣٠﴾ وَفَٰكِهَةً وَأَبًّا ﴿٣١﴾ مَّتَٰعًا لَّكُمْ وَلِأَنْعَٰمِكُمْ ﴿٣٢﴾

17 - 23 సత్యతిరస్కారి అయిన మనిషి శపించబడ్డాడు, శిక్షకు గురయ్యాడు. అతను తన ప్రభువు పట్ల ఎంతటి అవిశ్వాసానికి ఒడిగట్టాడు. అల్లాహ్ తొలిసారిగా అతనిని ఏ పదార్థంతో పుట్టించాడో అతనికి తెలియదా? ఒక వీర్య బిందువుతోనే కదా పుట్టించాడు! మరి అతనికి కావలసినవి తగురీతిలో ఉండేలా నిర్ధారించాడు. మళ్ళీ అతనికి మంచి చెడు మార్గాలు స్పష్టపరిచాడు. ఆ తర్వాత అతనికి చావు నిచ్చాడు, ఆ తర్వాత అతన్ని సమాధిలోనికి చేర్చాడు. మళ్ళీ అల్లాహ్ కోరినప్పుడు బ్రతికిస్తాడు. అతని లెక్క తీసుకొని ప్రతిఫలం నొసంగడానికి అతను చనిపోయిన తర్వాత అల్లాహ్ అతనిని తిరిగి లేపుతాడు. ఎంత మాత్రం కాదు. అసలతను ఇంత వరకూ దైవాజ్ఞలను నేరవేర్చనేలేదు.

24 - 32 అయితే మనిషి తాను తినే ఆహారాన్ని కూడా కాస్త గమనించాలి. అల్లాహ్ అతనికి జీవనాధారమైన ఆహారాన్ని ఎలా సృష్టించాడు? మేము భూమిపై పుష్కలంగా నీటిని కుర్పించాం, మళ్ళీ భూమిని చీల్చాం, వివిధ రకాల వృక్షాలను వెలికి తీశాం. ధాన్యాలు, కూరగాయలు, ద్రాక్షపండ్లు, పశువులకు మేత, జైతూన్ (ఆలివ్), ఖర్జూర పండ్లు, పెద్ద పెద్ద చెట్లు గల తోటలు, ఫలాలు ఇంకా మరెన్నో మీకు మరియు మీ పశువులకు ఉపయోగకరంగా ఉండ టానికి సృష్టించాడు.

فَإِذَا جَآءَتِ ٱلصَّآخَّةُ ﴿٣٣﴾ يَوْمَ يَفِرُّ ٱلْمَرْءُ مِنْ أَخِيهِ ﴿٣٤﴾ وَأُمِّهِۦ وَأَبِيهِ ﴿٣٥﴾
وَصَٰحِبَتِهِۦ وَبَنِيهِ ﴿٣٦﴾ لِكُلِّ ٱمْرِئٍ مِّنْهُمْ يَوْمَئِذٍ شَأْنٌ يُغْنِيهِ ﴿٣٧﴾

وُجُوهٌ يَوْمَئِذٍ مُّسْفِرَةٌ ﴿٣٨﴾ ضَاحِكَةٌ مُّسْتَبْشِرَةٌ ﴿٣٩﴾ وَوُجُوهٌ يَوْمَئِذٍ عَلَيْهَا غَبَرَةٌ ﴿٤٠﴾
تَرْهَقُهَا قَتَرَةٌ ﴿٤١﴾ أُولَٰٓئِكَ هُمُ ٱلْكَفَرَةُ ٱلْفَجَرَةُ ﴿٤٢﴾

33-37 ప్రళయదినాన ఎప్పుడైతే చెవులను చెవిటిగా చేసే ఆ గొప్ప ధ్వని వస్తుందో ఆ రోజు మనిషి తన సోదరునితో, తన తల్లితో, తండ్రితో, సహజీవనితో, తన సంతానంతో పారిపోతాడు. ఆ రోజు ప్రతి వ్యక్తికి తన సంగతి చూసుకోవడంతోనే సరిపోతుంది.

38-42 ఆ రోజు ఎన్నో ముఖాలు వెలిగిపోతుంటాయి. నవ్వులు చిందిస్తూ, ఆనందంలో తేలియాడుతూ ఉంటాయి. మరోవైపు నరకవాసుల మొహాలు చీకటి వలె నల్లగా ఉంటాయి. అవమానం ఆవరించి ఉంటుంది. అలాంటి వారే అల్లాహ్ అనుగ్రహాలను తిరస్కరించిన వారు, ఆయన సూచనలు, వాక్యాలను ధిక్కరించినవారు. ఆయన నిషేధాలకు దూరంగా ఉండకుండా వాటిని అమలు పరిచే సాహసం చేసి పాపాల్లో కూరుకు పోయినవారు.

## 81- సూరత్ అతక్వీర్

إِذَا ٱلشَّمْسُ كُوِّرَتْ ﴿١﴾ وَإِذَا ٱلنُّجُومُ ٱنكَدَرَتْ ﴿٢﴾ وَإِذَا ٱلْجِبَالُ سُيِّرَتْ ﴿٣﴾ وَإِذَا ٱلْعِشَارُ
عُطِّلَتْ ﴿٤﴾ وَإِذَا ٱلْوُحُوشُ حُشِرَتْ ﴿٥﴾ وَإِذَا ٱلْبِحَارُ سُجِّرَتْ ﴿٦﴾ وَإِذَا ٱلنُّفُوسُ زُوِّجَتْ
﴿٧﴾ وَإِذَا ٱلْمَوْءُۥدَةُ سُئِلَتْ ﴿٨﴾ بِأَىِّ ذَنۢبٍ قُتِلَتْ ﴿٩﴾ وَإِذَا ٱلصُّحُفُ نُشِرَتْ ﴿١٠﴾ وَإِذَا ٱلسَّمَآءُ
كُشِطَتْ ﴿١١﴾ وَإِذَا ٱلْجَحِيمُ سُعِّرَتْ ﴿١٢﴾ وَإِذَا ٱلْجَنَّةُ أُزْلِفَتْ ﴿١٣﴾ عَلِمَتْ نَفْسٌ مَّآ أَحْضَرَتْ ﴿١٤﴾

1-14 సూర్యుడిని చుట్టివేయబడి దాని కాంతి పోయినప్పుడు, నక్షత్రాలు రాలిపోయి కాంతిహీనమై నప్పుడు, పర్వతాలను భూమిపై నడపబడి అవి ఎగిరి ధూళిరేణువుల్లా అయినప్పుడు, పది మాసాల సూడి ఒంటెలు వదిలి వేయబడి నప్పుడు, అల్లాహ్ వాటి పరస్పరంలోని హక్కులు ఇచ్చుటకు అడవి జంతువులు సమీకరించబడి నప్పుడు, సముద్రాల్లో మంటలు రాజేయబడినప్పుడు వాటి పరిమాణం లోనే మంటలు చెలరేగుతాయి. ఆత్మలు తమ తనవులతో అనుసంధానం చేయబడినప్పుడు, సజీవంగా పాతిపెట్టబడిన బాలికను -ఆమె సంతృప్తి కొరకు మరి ఆమెను పాతిపెట్టినవానికి హెచ్చరికగా- నీవు ఏ పాపకారణంగా పాతిపెట్టబడ్డావమ్మా అని ప్రళయదినాన ప్రశ్నించబడినప్పుడు, కర్మపత్రాలు తెరువబడి నప్పుడు. ఆకాశం దాని స్థానంలో నుండి తప్పించ బడినప్పుడు, నరకాగ్ని దహింపబడి నప్పుడు, వరాల స్థావరమైన స్వర్గం భక్తిపరులకు సమీపంగా తీసుకురాబడినప్పుడు ప్రతి ప్రాణి తాను ముందుకు చేసి పంపుకున్న మంచి, చెడులను కళ్ళారా చూసుకుంటుంది.

فَلَآ أُقْسِمُ بِٱلْخُنَّسِ ﴿١٥﴾ ٱلْجَوَارِ ٱلْكُنَّسِ ﴿١٦﴾ وَٱلَّيْلِ إِذَا عَسْعَسَ ﴿١٧﴾ وَٱلصُّبْحِ إِذَا تَنَفَّسَ ﴿١٨﴾
إِنَّهُۥ لَقَوْلُ رَسُولٍ كَرِيمٍ ﴿١٩﴾ ذِى قُوَّةٍ عِندَ ذِى ٱلْعَرْشِ مَكِينٍ ﴿٢٠﴾ مُّطَاعٍ ثَمَّ أَمِينٍ ﴿٢١﴾
وَمَا صَاحِبُكُم بِمَجْنُونٍ ﴿٢٢﴾ وَلَقَدْ رَءَاهُ بِٱلْأُفُقِ ٱلْمُبِينِ ﴿٢٣﴾ وَمَا هُوَ عَلَى ٱلْغَيْبِ بِضَنِينٍ ﴿٢٤﴾
وَمَا هُوَ بِقَوْلِ شَيْطَٰنٍ رَّجِيمٍ ﴿٢٥﴾ فَأَيْنَ تَذْهَبُونَ ﴿٢٦﴾ إِنْ هُوَ إِلَّا ذِكْرٌ لِّلْعَٰلَمِينَ ﴿٢٧﴾
لِمَن شَآءَ مِنكُمْ أَن يَسْتَقِيمَ ﴿٢٨﴾ وَمَا تَشَآءُونَ إِلَّآ أَن يَشَآءَ ٱللَّهُ رَبُّ ٱلْعَٰلَمِينَ ﴿٢٩﴾

15-21 అల్లాహ్ నక్షత్రాలపై ప్రమాణం చేస్తున్నాడు. పగటివేళ వాటి కాంతి కనుమర్గయిపోతుంది. అవి సంచరిస్తూ తమ కక్ష్యల్లో దాగిపోతాయి. రాత్రి చీకటితో వచ్చినప్పటి సాక్షిగా, పగలు దాని వెలుతురుతో ప్రకాశించే సాక్షిగా. నిశ్చయంగా ఈ ఖుర్ఆన్ గౌరవ నీయులైన సందేశవాహకులు జిబ్రీల్ అలైహిస్సలాం తీసుకువచ్చిన గ్రంథం. అతడు శక్తిశాలి. అతడు సింహాసనాధిపతి అయిన అల్లాహ్ దగ్గర ఉన్నత స్థానం కలవాడు.

ఆయనకు ఆదేశించబడుతున్న దానిని చేర్పించడంలో శక్తిశాలి. దైవదూతలు ఆయనకు విధేయత పాటిస్తారు. ఆయన తీసుకు వస్తున్న దైవవాణికి ఎంతో నిజాయితీపరులు.

22-25 మీకు తెలిసిన ఈ ముహమ్మద్ పిచ్చివారు కారు. ముహమ్మద్ సందేశవాహకులైన జిబ్రీల్ ను మహోన్నత గగనతలంపై చూశారు. ఆయన అగోచర జ్ఞానాన్ని ప్రజల నుండి దాచి వేయడం దైవ వాణిని (వహీని) అందజేయడంలో పిసినారి కారు. ఈ ఖుర్ఆన్ శాపగ్రస్తుడైన, అల్లాహ్ కారుణ్యం నుండి దూరం చేయబడిన షైతాన్ వాక్కు కూడా కాదు. కాని అల్లాహ్ యొక్క వాక్కు మరియు ఆయన వాణి (వహీ).

26-29 ఇంతటి కచ్చితమైన ఆధారలు వచ్చిన తర్వాత కూడా మీ మేధా శక్తులు, తెలివి తేటలు ఎటు కొట్టుకు పోతున్నాయి, అవి ఎందుకని ఖుర్ఆన్ ధిక్కారణకు ఒడికడుతున్నాయి. ఇది (ముఖ్యంగా) మీలో రుజు మార్గాన నడవదలచిన వారి కోసం సమస్త లోక వాసుల కొరకు అల్లాహ్ వైపు నుండి ఒక హితోపదేశం. కాని స్థిరత్వం పాటించడం, దాని సరియైన స్థోమత కలిగి ఉండటం, నిలకడగా ఉండటం వంటివి సర్వ సృష్టిరాసుల ప్రభువైన అల్లాహ్ కోరనంత వరకు కేవలం మీరు కోరినంత మాత్రాన ప్రాప్తం కాదు.

## 82- సూరతుల్ ఇన్ఫితార్

إِذَا ٱلسَّمَآءُ ٱنفَطَرَتۡ ١ وَإِذَا ٱلۡكَوَاكِبُ ٱنتَثَرَتۡ ٢ وَإِذَا ٱلۡبِحَارُ فُجِّرَتۡ ٣
وَإِذَا ٱلۡقُبُورُ بُعۡثِرَتۡ ٤ عَلِمَتۡ نَفۡسٞ مَّا قَدَّمَتۡ وَأَخَّرَتۡ ٥
يَٰٓأَيُّهَا ٱلۡإِنسَٰنُ مَا غَرَّكَ بِرَبِّكَ ٱلۡكَرِيمِ ٦ ٱلَّذِي خَلَقَكَ فَسَوَّىٰكَ فَعَدَلَكَ ٧
فِيٓ أَيِّ صُورَةٖ مَّا شَآءَ رَكَّبَكَ ٨ كَلَّا بَلۡ تُكَذِّبُونَ بِٱلدِّينِ ٩
وَإِنَّ عَلَيۡكُمۡ لَحَٰفِظِينَ ١٠ كِرَامٗا كَٰتِبِينَ ١١ يَعۡلَمُونَ مَا تَفۡعَلُونَ ١٢

1-5 ఆకాశం బ్రద్ధలై అది వ్యవస్థరహితమైనప్పుడు, నక్షత్రాలు రాలి పడినప్పుడు, అల్లాహ్ సముద్రాలను ఉప్పొంగించి నపుడు. మలిసారి సజీవంగా లేపి సమాధులను పెళ్ళగించబడి నప్పుడు, ఆ సమయం లో ప్రతి ప్రాణి తన ముందు పంపుకున్న, వెనక వదలి వచ్చిన సర్వ కర్మల ప్రతిఫలం గురించి తెలుసు కుంటుంది.

6-8 మలిసారి లేపబడటాన్ని తిరస్కరించే మానవుడా! ఉదారుడు, బహువిధాలుగా నీకు మేలు చేసే ఆ సృష్టికర్త, కృతజ్ఞత, విధేయతకు అర్హుడైన నీ ప్రభువు నుండి నిన్ను ఏ విషయం మోసంలో పడవేసింది? ఆయనే కాదా మిమ్మల్ని సృష్టించి, చక్కగా తీర్చిదిద్ది, పొందికగా రూపొందించింది! నీ పనులు సులభంగా నెరవేర్చుకొనుటకు తాను కోరిన ఆకారంలో నిన్ను సవరించింది !

9-12 అల్లాహ్ ను వదలి మీరు ఇతరులను ఆరాధిస్తున్న విధానం సరియైనది అన్న మీ వాదన ఎంత మాత్రం నిజం కాదు. అసలు మీరు శిక్షా బహుమానాల దినాన్ని తిరస్కరిస్తున్నారు. నిశ్చయంగా మీపై గౌరవనీయులైన దైవదూతలు పర్యవేక్షకులుగా ఉన్నారు. ఏది వ్రాసిపెట్టాలని వారికి బాధ్యత అప్పగించబడినదో వారు దానిని లిఖిస్తూ ఉన్నారు. మీ కర్మలు, గుప్త విషయాలు ఏవీ వారి ముందు దాగి ఉండవు, మీరు చేస్తున్న మంచి, చెడు అన్నీ వారికి తెలుసు.

إِنَّ ٱلۡأَبۡرَارَ لَفِي نَعِيمٖ ١٣ وَإِنَّ ٱلۡفُجَّارَ لَفِي جَحِيمٖ ١٤ يَصۡلَوۡنَهَا يَوۡمَ ٱلدِّينِ ١٥
وَمَا هُمۡ عَنۡهَا بِغَآئِبِينَ ١٦ وَمَآ أَدۡرَىٰكَ مَا يَوۡمُ ٱلدِّينِ ١٧ ثُمَّ مَآ أَدۡرَىٰكَ مَا يَوۡمُ
ٱلدِّينِ ١٨ يَوۡمَ لَا تَمۡلِكُ نَفۡسٞ لِّنَفۡسٖ شَيۡـٔٗاۖ وَٱلۡأَمۡرُ يَوۡمَئِذٖ لِّلَّهِ ١٩

13 అల్లాహ్ మరియు దాసుల హక్కులను నెరవేర్చే భక్తిపరులు నిశ్చయంగా (స్వర్గ) వనాలలో ఉంటారు.

14-16 అల్లాహ్ హక్కులను మరియు దాసుల హక్కులను నెరవేర్చని పాపాత్ములు నరకంలో ఉంటారు. ప్రళయదినాన దాని జ్వాలలు వారికి తగులుతాయి. వారు నరకశిక్ష నుండి బయటికి వచ్చిగాని లేదా చనిపోయిగానీ ఏ విధంగానూ తప్పించు కోలేరు.
17-19 ఆ తీర్పుదిన మహావిషయం నీకేమి తెలుసు? అవును మరి ఆ తీర్పు దిన మహా విషయం నీకేమి తెలుసు? ఆ రోజున ఏ ఒక్కడూ మరొకనికి ఎలాంటి లాభం చేకూర్చలేడు. ఆ రోజు నిర్ణయాధికారం కేవలం ఏకైకుడైన అల్లాహ్ చేతులో ఉంటుంది. ఎవడూ ఆయనను లొంగదీయలేడు. ఆయనను ఎవడూ అశక్తునిగా చేయలేడు. ఆ రోజు ఎవరూ ఆయనతో వాదానికి దిగలేడు.

## 83- సూరతుల్ ముతఫ్ఫిఫీస్

وَيۡلٞ لِّلۡمُطَفِّفِينَ ١ ٱلَّذِينَ إِذَا ٱكۡتَالُواْ عَلَى ٱلنَّاسِ يَسۡتَوۡفُونَ ٢
وَإِذَا كَالُوهُمۡ أَو وَّزَنُوهُمۡ يُخۡسِرُونَ ٣ أَلَا يَظُنُّ أُوْلَٰٓئِكَ أَنَّهُم مَّبۡعُوثُونَ ٤
لِيَوۡمٍ عَظِيمٖ ٥ يَوۡمَ يَقُومُ ٱلنَّاسُ لِرَبِّ ٱلۡعَٰلَمِينَ ٦

1-6 కొలతలు, తూనికల్లో తక్కువ చేసేవారికి కఠినమైన శిక్ష ఉంది. వీరు ప్రజల నుండి కొలచి, తూకం చేసి తీసుకునేటప్పుడు సంపూర్ణంగా తీసు కుంటారు. కాని ప్రజలకు కొలచి, తూకం చేసి ఇచ్చేటప్పుడు తగ్గించి ఇస్తారు. ఈ కొరత చేసేవారు నిశ్చయంగా అల్లాహ్ వారిని భయంకరమైన రోజున మరోసారి సజీవంగా లేపుతాడని, వారి కర్మల లెక్క తీసుకుంటాడని విశ్వసించరా? ప్రజలు అల్లాహ్ ముందు నిలబడే రోజు, ఆ రోజు అల్లాహ్ అతి చిన్న మరియు అతి పెద్ద, అన్ని కర్మల గురించి లెక్క తీసుకుంటాడు. వారు సర్వలోకాల ప్రభువైన అల్లాహ్ ఎదుట నమ్రత పాటించి వంగి ఉంటారు.

كَلَّآ إِنَّ كِتَٰبَ ٱلۡفُجَّارِ لَفِي سِجِّينٖ ٧ وَمَآ أَدۡرَىٰكَ مَا سِجِّينٞ ٨ كِتَٰبٞ مَّرۡقُومٞ ٩
وَيۡلٞ يَوۡمَئِذٖ لِّلۡمُكَذِّبِينَ ١٠ ٱلَّذِينَ يُكَذِّبُونَ بِيَوۡمِ ٱلدِّينِ ١١ وَمَا يُكَذِّبُ بِهِۦٓ إِلَّا
كُلُّ مُعۡتَدٍ أَثِيمٍ ١٢ إِذَا تُتۡلَىٰ عَلَيۡهِ ءَايَٰتُنَا قَالَ أَسَٰطِيرُ ٱلۡأَوَّلِينَ ١٣ كَلَّاۖ بَلۡۜ رَانَ عَلَىٰ
قُلُوبِهِم مَّا كَانُواْ يَكۡسِبُونَ ١٤ كَلَّآ إِنَّهُمۡ عَن رَّبِّهِمۡ يَوۡمَئِذٖ لَّمَحۡجُوبُونَ ١٥ ثُمَّ
إِنَّهُمۡ لَصَالُواْ ٱلۡجَحِيمِ ١٦ ثُمَّ يُقَالُ هَٰذَا ٱلَّذِي كُنتُم بِهِۦ تُكَذِّبُونَ ١٧

7-9 వాస్తవానికి పాపాత్ముల స్థానం, వారి నివాసం చాలా ఇరుకైనది. ఆ ఇరుకైనదేమిటో నీకేమి తెలుసు? అది దీర్ఘకాల కారాగారం. బాధకరమైన శిక్ష. వారు చేరుకోవలసినది అక్కడికే, ఈ నిర్ణయం వారి గురించి వ్రాయబడి సమాప్తం చేయబడింది అంటే ఇక అందులో ఏ హెచ్చుతగ్గులు జరగవు.
10-17 ఆ రోజు సత్య తిరస్కారులకు కఠిన శిక్ష గలదు. బారి తెగించిన పాపాత్ముడు మాత్రమే దాన్ని త్రోసి పుచ్చుతాడు. వాడికి మా వాఖ్యాలను చదివి వినిపించి నపుడు "ఇవి పూర్వీకుల కట్టు కథలే కదా!" అనంటాడు. వాస్తవానికి అది కాదు అది అల్లాహ్ వాక్కు, తన ప్రవక్త వైపునకు ఆయన వహీ. అసలు విషయం ఏమిటంటే వారి దురాగతాల మూలంగా వారి హృదయాలకు తుప్పు పట్టింది.సత్య తిరస్కారులు అనుకున్నట్లు ఎంత మాత్రం కాదు. వారు ప్రళయదినాన తమ ప్రభువు దర్శనం పొంద కుండా నిరోధింపబడతారు (విశ్వాసులకు తమ ప్రభువు దర్శన భాగ్యం ప్రాప్తం అవుతుందన్న నిదర్శన ఈ ఆయతులో ఉంది). ఆపైన వారు తప్పకుండా నరకంలోకి త్రోయబాడతారు దాని వేడినీ చవిచూస్తారు. అప్పుడు వారితో అనబడు తుంది: మీరు ధిక్కరిస్తూ ఉన్న దాని ప్రతిఫలం ఇదే.

كَلَّآ إِنَّ كِتَٰبَ ٱلۡأَبۡرَارِ لَفِي عِلِّيِّينَ ١٨ وَمَآ أَدۡرَىٰكَ مَا عِلِّيُّونَ ١٩ كِتَٰبٞ مَّرۡقُومٞ ٢٠

يَشْهَدُهُ ٱلْمُقَرَّبُونَ ﴿٢١﴾ إِنَّ ٱلْأَبْرَارَ لَفِى نَعِيمٍ ﴿٢٢﴾ عَلَى ٱلْأَرَآئِكِ يَنظُرُونَ ﴿٢٣﴾ تَعْرِفُ فِى
وُجُوهِهِمْ نَضْرَةَ ٱلنَّعِيمِ ﴿٢٤﴾ يُسْقَوْنَ مِن رَّحِيقٍ مَّخْتُومٍ ﴿٢٥﴾ خِتَـٰمُهُۥ مِسْكٌ ۚ وَفِى ذَٰلِكَ
فَلْيَتَنَافَسِ ٱلْمُتَنَـٰفِسُونَ ﴿٢٦﴾ وَمِزَاجُهُۥ مِن تَسْنِيمٍ ﴿٢٧﴾ عَيْنًا يَشْرَبُ بِهَا ٱلْمُقَرَّبُونَ ﴿٢٨﴾

18 - 21 వాస్తవానికి భయభక్తులు గల పుణ్యాత్ముల కర్మపత్రం స్వర్గంలోని ఉన్నతస్థానాల్లో ఉంది. ఉన్నత స్థానాలేమిటో నుప్వేమనుకుంటున్నావు ఓ ప్రవక్తా? అది పుణ్యాత్ముల లిఖిత పూర్వక గ్రంథం. అందులో ఏ మాత్రం హెచ్చుతగ్గుల్లేకుండా లిఖనం సమాప్తం అయింది. ప్రతి ఆకాశంలోని సన్నిహిత దైవదూతలు దానిని కనిపెట్టుకొని ఉంటారు.

22 - 28 సత్యవంతులు, విధేయులు స్వర్గంలో సుఖ సంతోషాలలో తేలియాడుతూ ఉంటారు. ఉన్నత ఆసనాలపై ఉండి, తమ ప్రభువును మరియు వారి కొరకు సిద్ధపరచిన స్వర్గవరాలను తిలకిస్తూ ఉంటారు. వారి ముఖాలపై ఉట్టిపడే సుఖసౌఖ్యాలను ఇట్టే గుర్తు పడతావు. సీలు వేయబడిన నాణ్యమైన  మధువు వారికి త్రాపించ బడుతుంది. దాని చివరి చుక్క లోనూ కస్తూరి సువాసన ఉంటుంది. పోటీ పడే వారు ఇలాంటి శాశ్వత భోగభాగ్యాల కొరకు పోటీ పడాలి. ఈ పానీయంలో స్వర్గంలోని ఎత్తైన ప్రదేశంలో ఉన్న సరోవరం నుండి వస్తున్న తస్నీమ్ కలిసి ఉంటుంది. అతి సన్నిహితులైనవారు త్రాగడానికి, దాని రుచితో ఆనందించడానికి ఆ సరోవరం తయారు చేయ బడింది.

إِنَّ ٱلَّذِينَ أَجْرَمُوا۟ كَانُوا۟ مِنَ ٱلَّذِينَ ءَامَنُوا۟ يَضْحَكُونَ ﴿٢٩﴾ وَإِذَا مَرُّوا۟ بِهِمْ يَتَغَامَزُونَ
﴿٣٠﴾ وَإِذَا ٱنقَلَبُوٓا۟ إِلَىٰٓ أَهْلِهِمُ ٱنقَلَبُوا۟ فَكِهِينَ ﴿٣١﴾ وَإِذَا رَأَوْهُمْ قَالُوٓا۟ إِنَّ هَـٰٓؤُلَآءِ لَضَآلُّونَ
﴿٣٢﴾ وَمَآ أُرْسِلُوا۟ عَلَيْهِمْ حَـٰفِظِينَ ﴿٣٣﴾ فَٱلْيَوْمَ ٱلَّذِينَ ءَامَنُوا۟ مِنَ ٱلْكُفَّارِ يَضْحَكُونَ
﴿٣٤﴾ عَلَى ٱلْأَرَآئِكِ يَنظُرُونَ ﴿٣٥﴾ هَلْ ثُوِّبَ ٱلْكُفَّارُ مَا كَانُوا۟ يَفْعَلُونَ ﴿٣٦﴾

29 - 34 అపరాధులు ఇహలోకంలో విశ్వాసుల పట్ల ఎగతాళి చేస్తూ ఉండేవారు. విశ్వాసులు వారి ముందు నుండి దాటుతున్నప్పుడు హేళనగా సైగలు చేస్తూ ఉండేవారు. ఈ నేరస్తులు తమ ఇళ్ళకు, తమ వారి వైపుకు తిరిగి వెళుతున్నప్పుడు  విశ్వాసులపై పరిహాసంగా మాట్లాడుకుంటూ వెళ్ళేవారు. ఈ అవిశ్వాసులు ప్రవక్త సహచరులు వారి మార్గదర్శకత్వాన్ని అనుసరిస్తుండటం చూసి ఇదిగో వీరే ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ను అనుసరిస్తూ తప్పుడు మార్గంలో పడిన వారు అని చెప్పేవారు. ఈ నేరస్తులు ముహమ్మద్ సహచరులపై పర్యవేక్షకులుగా పంపబడలేదు. అల్లాహ్ ను ఆయన ప్రవక్తను సత్యపరచి, ఆయన ధర్మ ప్రకారం ఆచరించే వారు ప్రళయదినాన అవిశ్వాసుల పట్ల ఎగతాళి చేస్తారు. ఎలాగైతే అవిశ్వాసులు ఇహలోకంలో వారిని పరిహసించే వారో అలాగా.

35 36 విశ్వాసులు విలాసవంతమైన ఆసనాలపై ఉండి, అల్లాహ్ వారికి స్వర్గంలో ప్రసాదించిన వరాల వైపు చూస్తూ ఉంటారు. వాటిలో అతిగొప్ప వరం అల్లాహ్ యొక్క గౌరవప్రదమైన దర్శన భాగ్యం. అటువైపున అవిశ్వాసులకు వారు ఇహలోకంలో చేసుకుంటూ వచ్చిన చెడులు, పాపాలకు బదులుగా సంపూర్ణ శిక్ష లభించిందా?

# 84- సూరతుల్ ఇన్షిఖాఖ్

إِذَا ٱلسَّمَآءُ ٱنشَقَّتْ ﴿١﴾ وَأَذِنَتْ لِرَبِّهَا وَحُقَّتْ ﴿٢﴾
وَإِذَا ٱلْأَرْضُ مُدَّتْ ﴿٣﴾ وَأَلْقَتْ مَا فِيهَا وَتَخَلَّتْ ﴿٤﴾ وَأَذِنَتْ لِرَبِّهَا وَحُقَّتْ ﴿٥﴾
يَـٰٓأَيُّهَا ٱلْإِنسَـٰنُ إِنَّكَ كَادِحٌ إِلَىٰ رَبِّكَ كَدْحًا فَمُلَـٰقِيهِ ﴿٦﴾

1 - 5 ప్రళయదినాన ఆకాశం బ్రద్దలై  పగిలి పోయి నప్పుడు, బ్రద్దలైపోవుటకు ఆదేశించిన తన ప్రభువు ఆదేశానికి విధేయత చూపుతుంది. ఆయన ఆదేశానికి విధేయత చూపుట దాని

ధర్మం. భూమి సాగదీయబడి, విస్తృతపరచబడినప్పుడు, ఆనాడు పర్వతాలు నుజ్జునుజ్జు చేయబడినప్పుడు, భూమి లోపలి శవాలు బయటకు తీయబడి, వారితో అది ఖాళీ అయినప్పుడు. ఆ భూమి తన ప్రభువు ఆదేశానికి విధేయత చూపుతుంది. అలా విధేయత చూపడం దాని ధర్మం.

(6) ఓ మనిషీ! నిశ్చయంగా నీవు నీ ప్రభువు వైపుకు నీ మంచి, చెడు కర్మలను తీసుకొని మెల్లిమెల్లిగా మరలుతున్నావు. ఒక్క నిశ్చిత మరల్పు. ప్రళయ దినాన నీవు అల్లాహ్ ను కలుసు కుంటావు. అప్పుడు నీవు నీ కర్మల ఫలితాన్ని పొందుతావు.

فَأَمَّا مَنْ أُوتِيَ كِتَٰبَهُۥ بِيَمِينِهِۦ ﴿٧﴾ فَسَوْفَ يُحَاسَبُ حِسَابًا يَسِيرًا ﴿٨﴾
وَيَنقَلِبُ إِلَىٰٓ أَهْلِهِۦ مَسْرُورًا ﴿٩﴾ وَأَمَّا مَنْ أُوتِيَ كِتَٰبَهُۥ وَرَآءَ ظَهْرِهِۦ ﴿١٠﴾
فَسَوْفَ يَدْعُوا۟ ثُبُورًا ﴿١١﴾ وَيَصْلَىٰ سَعِيرًا ﴿١٢﴾ إِنَّهُۥ كَانَ فِىٓ أَهْلِهِۦ مَسْرُورًا ﴿١٣﴾
إِنَّهُۥ ظَنَّ أَن لَّن يَحُورَ ﴿١٤﴾ بَلَىٰٓ إِنَّ رَبَّهُۥ كَانَ بِهِۦ بَصِيرًا ﴿١٥﴾

(7)-(9) ఇక ఎవరైతే కర్మలపత్రం తన కుడి చేతిలో పొందుతాడో అతనే తన ప్రభువును విశ్వసించిన వాడు అతని లెక్క చాలా తేలికగా జరుగుతుంది, అతను స్వర్గంలో తన ఇంటివారి వైపునకు సంతోషంతో తిరిగిపోతాడు.

(10)-(15) ఎవరైతే తన కర్మలపత్రం తన వీపు వెనక నుండి పొందుతాడో అతనే అల్లాహ్ ను విశ్వసించని వాడు, అతను తన వినాశనం, చావు కొరకు కేకలు వేస్తాడు. నరకంలో వేడిని అనుభవించడానికి ప్రవేశిస్తాడు. అతను ఇహలోకంలోని తన వారి మధ్య సుఖసంతోషాలలో మునిగి ఉండే వాడు, భ్రమలో, మోసంలో పడి బ్రతికేవాడు. పర్యవసానం ఏమౌతుందో ఆలోచించలేదు. నిజానికి మా వైపుకు మరలిరాదనీ భావించేవాడు అలాగే మరణాంతర జీవితం ఒకటి ఉంటుందని భావించే వాడు కాదు. ఎందుకుండదు!? సమీపంలో అల్లాహ్ అతనిని తొలిసారి పుట్టించిన రీతిలో తిరిగి బ్రతికిస్తాడు, అతని కర్మల ప్రకారం ప్రతిఫలమిస్తాడు. నిశ్చయంగా అతని ప్రభువు అతని పుట్టుక నుండి మరోసారి తిరిగి లేపబడే వరకు అతనిని కనిపెట్టి ఉన్నాడు అతని స్థితిగతులను గమనిస్తూనే ఉండే వాడు.

فَلَآ أُقْسِمُ بِٱلشَّفَقِ ﴿١٦﴾ وَٱلَّيْلِ وَمَا وَسَقَ ﴿١٧﴾ وَٱلْقَمَرِ إِذَا ٱتَّسَقَ ﴿١٨﴾ لَتَرْكَبُنَّ طَبَقًا
عَن طَبَقٍ ﴿١٩﴾ فَمَا لَهُمْ لَا يُؤْمِنُونَ ﴿٢٠﴾ وَإِذَا قُرِئَ عَلَيْهِمُ ٱلْقُرْءَانُ لَا يَسْجُدُونَ ۩
﴿٢١﴾ بَلِ ٱلَّذِينَ كَفَرُوا۟ يُكَذِّبُونَ ﴿٢٢﴾ وَٱللَّهُ أَعْلَمُ بِمَا يُوعُونَ ﴿٢٣﴾ فَبَشِّرْهُم بِعَذَابٍ
أَلِيمٍ ﴿٢٤﴾ إِلَّا ٱلَّذِينَ ءَامَنُوا۟ وَعَمِلُوا۟ ٱلصَّٰلِحَٰتِ لَهُمْ أَجْرٌ غَيْرُ مَمْنُونٍۭ ﴿٢٥﴾

(16)-(19) సంధ్యా కాలపు ఎరుపు సాక్షిగా, రాత్రి మరియు అది ప్రోగు చేసే వాటి సాక్షిగా అలాగే పూర్ణ చంద్రుని సాక్షిగా అల్లాహ్ ప్రకటన-మానవులారా! మీరొక దశ నుండి మరో దశకు, ఒక స్థితి నుండి ఇంకొక స్థితికి మారుతూ సాగిపోతూ ఉంటారుః వీర్యబిందువు నుండి గడ్డకట్టిన రక్తం, ఆపై మాంసపు ముద్ద, ఆపై ఆత్మ ఊదుట, ఆ తర్వాత చావు, అటు పిమ్మట మళ్ళీ బ్రతకటం. మీరు  సృష్టిరాసులను మరియు అల్లాహ్ యేతరులను భాగస్వామ్యం చేయడం సమంజసం కాదు అది బహు దైవారాధన అవుతుంది.

(20)-(25) వారికి ఆయతులు -సూచనలు- చాలా స్పష్టంగా వివరించిన తర్వాత కూడా అల్లాహ్ మరియు పరలోకదినాన్ని విశ్వసించడం నుండి వారికి ఏ విషయం అడ్డుపడుతోంది?. ఖుర్ఆన్ పారాయణం జరుగుతున్నప్పుడు వారు అల్లాహ్ కొరకు ఎందుకు సజ్దా చేయరు (సాష్టాంగపడరు)?. అందులోని ఆదేశాలకు ఎందుకు శిరసావహించరు?. ధిక్కరించడం, సత్యానికి ధర్మానికి విరుద్ధతను పాఠించడం ఈ అవిశ్వాసులకు  అలవాటుగా మారిపోయింది. ఖుర్ఆన్ తీసుకొచ్చిన విషయాలు సత్యం అని తెలిసినప్పటికీ వారు తమ హృదయాల్లో గుప్తంగా ఉంచుతున్న కపటం గురించి అల్లాహ్ కు బాగా తెలుసు. ప్రవక్తా! అల్లాహ్ వారి

కొరకు బాధకరమైన శిక్ష సిద్ధపరచాడు అని వారికి తెలియ జేయండి. కాని ఎవరైతే అల్లాహ్, ఆయన ప్రవక్తను విశ్వసించి, అల్లాహ్ వారిపై విధిగావించిన వాటిని నెరవేరుస్తారో, వారికి పరలోకంలో ఏ మాత్రం కొరత లేకుండా ఎన్నటికీ అంతం కాని ప్రతిఫలం లభిస్తుంది.

## 85- సూరతుల్ బురూజ్

وَٱلسَّمَآءِ ذَاتِ ٱلۡبُرُوجِ ﴿١﴾ وَٱلۡيَوۡمِ ٱلۡمَوۡعُودِ ﴿٢﴾ وَشَاهِدٖ وَمَشۡهُودٖ ﴿٣﴾ قُتِلَ أَصۡحَٰبُ
ٱلۡأُخۡدُودِ ﴿٤﴾ ٱلنَّارِ ذَاتِ ٱلۡوَقُودِ ﴿٥﴾ إِذۡ هُمۡ عَلَيۡهَا قُعُودٞ ﴿٦﴾ وَهُمۡ عَلَىٰ مَا يَفۡعَلُونَ
بِٱلۡمُؤۡمِنِينَ شُهُودٞ ﴿٧﴾ وَمَا نَقَمُواْ مِنۡهُمۡ إِلَّآ أَن يُؤۡمِنُواْ بِٱللَّهِ ٱلۡعَزِيزِ ٱلۡحَمِيدِ ﴿٨﴾ ٱلَّذِي
لَهُۥ مُلۡكُ ٱلسَّمَٰوَٰتِ وَٱلۡأَرۡضِۚ وَٱللَّهُ عَلَىٰ كُلِّ شَيۡءٖ شَهِيدٌ ﴿٩﴾ إِنَّ ٱلَّذِينَ فَتَنُواْ
ٱلۡمُؤۡمِنِينَ وَٱلۡمُؤۡمِنَٰتِ ثُمَّ لَمۡ يَتُوبُواْ فَلَهُمۡ عَذَابُ جَهَنَّمَ وَلَهُمۡ عَذَابُ ٱلۡحَرِيقِ ﴿١٠﴾

(1)-(9) విస్తారమైన తారాగణం గల ఆకాశం సాక్షిగా, (అల్లాహ్ తన సృష్టిలో తనికిష్టమైన దానిపై ప్రమాణం చేస్తాడు. కాని సృష్టి మాత్రం ఆయన తప్ప ఎవరి మీదా ప్రమాణం చేయకూడదు) వాగ్దానం చేయబడిన (పునరుత్థాన) దినం సాక్షిగా, సాక్ష్యదినం (సమావేశమైన వారి) సాక్షిగా, సమావేశమైన చోటు సాక్షిగా కందకం వారు సర్వ నాశనమయ్యారు. విశ్వాసులను శిక్షించడానికి కందకం తవ్వి ఇంధనం తో తీవ్ర మంటలు రాజేసారు. అంతేకాదు దాని చుట్టూ కూర్చుని విస్వాసులను రకరకాలుగా శిక్షించడాన్ని తిలకించారు కూడా. ఇంతకీ ఆ అమాయకులైన విశ్వాసులు చేసిన తప్పు ఏమంటే సర్వశక్తుడూ, స్తోత్రనీయుడు అయిన అల్లాహ్ ను విశ్వసించడం తప్ప మరొకటి కాదు.

(10) ఎవరైతే విశ్వాస స్త్రీపురుషులను అల్లాహ్ సత్యధర్మం నుండి దూరం చేయుటకు అగ్నికి ఆహుతి చేశారో, ఆపై పశ్చాత్తాప పడకుండా, క్షమాపణ కోరకుండా ఉన్నారో వారికి ప్రళయదినాన నరకశిక్ష ఉంది మరియు కఠినంగా దహించి వేసే యాతనా ఉంది.

إِنَّ ٱلَّذِينَ ءَامَنُواْ وَعَمِلُواْ ٱلصَّٰلِحَٰتِ لَهُمۡ جَنَّٰتٞ تَجۡرِي مِن تَحۡتِهَا ٱلۡأَنۡهَٰرُۚ
ذَٰلِكَ ٱلۡفَوۡزُ ٱلۡكَبِيرُ ﴿١١﴾ إِنَّ بَطۡشَ رَبِّكَ لَشَدِيدٌ ﴿١٢﴾ إِنَّهُۥ هُوَ يُبۡدِئُ وَيُعِيدُ ﴿١٣﴾
وَهُوَ ٱلۡغَفُورُ ٱلۡوَدُودُ ﴿١٤﴾ ذُو ٱلۡعَرۡشِ ٱلۡمَجِيدُ ﴿١٥﴾ فَعَّالٞ لِّمَا يُرِيدُ ﴿١٦﴾ هَلۡ أَتَىٰكَ
حَدِيثُ ٱلۡجُنُودِ ﴿١٧﴾ فِرۡعَوۡنَ وَثَمُودَ ﴿١٨﴾ بَلِ ٱلَّذِينَ كَفَرُواْ فِي تَكۡذِيبٖ ﴿١٩﴾
وَٱللَّهُ مِن وَرَآئِهِم مُّحِيطُۢ ﴿٢٠﴾ بَلۡ هُوَ قُرۡءَانٞ مَّجِيدٞ ﴿٢١﴾ فِي لَوۡحٖ مَّحۡفُوظِۢ ﴿٢٢﴾

(11) నిశ్చయంగా ఎవరైతే అల్లాహ్ మరియు ఆయన ప్రవక్తను సత్యపరచి, సత్కార్యాలు చేస్తారో వారి కోసం క్రింద సెలయేళ్ళు ప్రవహిస్తున్న స్వర్గాలు ఉన్నాయి. ఇదే గొప్ప సాఫల్యం.

(12)-(16) నిశ్చయంగా తన శత్రువుల పట్ల నీ ప్రభువు పట్టు చాలా కఠినమైనది. ఆయనే తొలిసారి పుట్టించాడు మరి ఆయనే మలిసారి తిరిగి లేప గలుగుతాడు. క్షమాపణ కోరిన వారిని క్షమించే వాడు. తన సన్నిహితుల పట్ల అధికంగా ప్రేమ అప్యాయత చూపేవాడు. గౌరవనీయ సింహాసనం కలవాడు. దయదాతృత్వంలో చివరి హద్దుకు చేరిన వాడు. తాను కోరినది చేసి తీరేవాడు. ఆయన కోరిన దానిని అడ్డుకునేదేదీ లేదు.

(17)-(22) ప్రవక్తా! తమ ప్రవక్తలను తిరస్కరించిన అవిశ్వాస దళాల వార్త నీకు అందిందా? ఫిర్ఔన్ మరియు సమూద్ వారు. ఇంకా వారిపై విరుచుకు పడ్డ విపత్తు, యాతన వార్త కూడా అందినదా? వారితో వీరు గుణపాఠం నేర్చుకోవటం లేదు. గతవారి మాదిరిగా ఈ అవిశ్వాసులూ నిరంతరం ధిక్కరిస్తూ ఉన్నారు. అల్లాహ్ తన జ్ఞానం మరియు శక్తి పరంగా వారిని చుట్టిముట్టి ఉన్నాడు. వారు గానీ వారి కర్మలు గానీ ఆయన ముందు గుప్తంగా లేవు. ఖుర్ఆన్ కూడా ఆ ధిక్కారులు, ముష్రికులు అనుకున్నట్లు కవిత్వమో, చేతబడో కాదు. వారు

దానిని తిరస్కరిస్తున్నారు. కాని అదొక గొప్ప మహిమాన్వితమైన ఖుర్ఆన్. అది సురక్షిత ఫలకంలో లిఖితమై ఉంది, అందులో ఏలాంటి మార్పులు చేర్పులు జరగవు.

## 86- సూరతుత్ తారిఖ్

وَٱلسَّمَآءِ وَٱلطَّارِقِ ۝١ وَمَآ أَدۡرَىٰكَ مَا ٱلطَّارِقُ ۝٢ ٱلنَّجۡمُ ٱلثَّاقِبُ ۝٣ إِن كُلُّ
نَفۡسٍ لَّمَّا عَلَيۡهَا حَافِظٌ ۝٤ فَلۡيَنظُرِ ٱلۡإِنسَٰنُ مِمَّ خُلِقَ ۝٥ خُلِقَ مِن مَّآءٍ دَافِقٍ
۝٦ يَخۡرُجُ مِنۢ بَيۡنِ ٱلصُّلۡبِ وَٱلتَّرَآئِبِ ۝٧ إِنَّهُۥ عَلَىٰ رَجۡعِهِۦ لَقَادِرٌ ۝٨ يَوۡمَ تُبۡلَى
ٱلسَّرَآئِرُ ۝٩ فَمَا لَهُۥ مِن قُوَّةٖ وَلَا نَاصِرٖ ۝١٠

1 - 4 అల్లాహ్ ఆకాశం మరియు రాత్రివేళ ప్రస్ఫుటమయ్యే నక్షత్రాల ప్రమాణం చేసి చెబుతున్నాడు. ఆ రాత్రివేళ వచ్చే నక్షత్రం ఎంత పెద్దది అన్న సంగతి నీకేమి తెలుసు? అదొక ప్రకాశించే, తళతళలాడే నక్షత్రం. కనిపెట్టుకొని ఉండే దైవదూత లేకుండా ఏ మానవుడూ లేడు. అతను ఆ మనిషి కర్మలను భద్రపరుస్తాడు. ప్రళయదినాన వాటి లెక్క జరగడానికి.

5 - 8 మలిసారి లేపబడటాన్ని నిరాకరించే మనిషి తాను దేనితో పుట్టించబడ్డాడో చూసుకోవాలి. మనిషిని మలిసారి పుట్టించడం తొలిసారి పుట్టించడం కంటే కష్టతరమేమీ కాదు అన్న విషయం అతనికి తెలియాలి. వేగంగా గర్భాశయంలో దముకుతూ పడ్డ వీర్యబిందువుతో పుట్టించబడ్డాడు. అది వెన్నెముక మరియు ఛాతీ మధ్య నుండి వెలువడుతుంది. మనిషిని ఈ నీటి చుక్కతో పుట్టించినవాడు మరణింపజేసిన తర్వాత మరోసారి సజీవంగా చేసే సంపూర్ణ శక్తిగలవాడు.

9 10 ఆ రోజు దాచి ఉంచబడిన రహస్య విషయాలన్నీ పరికంచ బడతాయి. సత్కార్యాలు చేయు వాడు దుష్కార్యాలు చేయు వాడి నుండి వేరు చేయ బడతాడు. ఆనాడు తననుతాను కాపాడుకొవడానికి ఏ శక్తి మనిషి వద్ద ఉండదు. అల్లాహ్ శిక్షను అతని నుండి దూరం చేసే ఏ సహాయకుడూ ఉండడు.

وَٱلسَّمَآءِ ذَاتِ ٱلرَّجۡعِ ۝١١ وَٱلۡأَرۡضِ ذَاتِ ٱلصَّدۡعِ ۝١٢ إِنَّهُۥ لَقَوۡلٞ فَصۡلٞ ۝١٣
وَمَا هُوَ بِٱلۡهَزۡلِ ۝١٤ إِنَّهُمۡ يَكِيدُونَ كَيۡدٗا ۝١٥ وَأَكِيدُ كَيۡدٗا ۝١٦
فَمَهِّلِ ٱلۡكَٰفِرِينَ أَمۡهِلۡهُمۡ رُوَيۡدَۢا ۝١٧

11 - 14 మాటిమాటికి వచ్చే వర్షంగల ఆకాశం సాక్షిగా, చెట్లు మొలకెత్తేటప్పుడు చీలిపోయే భూమి సాక్షిగా, నిశ్చయంగా ఖుర్ఆన్ సత్యాసత్యాల మధ్య నిర్ణాయకమైన వాక్కు. ఇదేదో ఆషామాషి విషయం కాదు. అల్లాహ్ తప్ప ఇంకేవరిపైనా ప్రమాణం చేయ కూడదు, అలా చేయడం షిర్క్ అవుతుంది.

15 - 17 ప్రవక్తను, ఖుర్ఆన్ ను ధిక్కరించేవారు పన్నాగాలు పన్నుతున్నారు. సత్యాన్ని ఓడించాలని మరియు తమ అసత్యవాదానికి మద్దతు చేకూర్చాలని వారిలా చేస్తున్నారు. అయితే సత్యాన్ని స్పష్టపరచి, దానికి ఆధిక్యత ప్రసాదించటానికి నేను కూడా పన్నాగాలు పన్నుతాను. అందుకు ప్రవక్తా! వారిపై శిక్ష పడాలని నీవు తొందరపడకు. వారికి విడుపునివ్వు, వ్యవధినివ్వు, వారిపై విరుచుకుపడే శిక్ష, యాతన, దండన, వినాశనం త్వరలో చూస్తావు.

## 87- సూరతుల్ అ'అలా

سَبِّحِ ٱسۡمَ رَبِّكَ ٱلۡأَعۡلَى ۝١ ٱلَّذِي خَلَقَ فَسَوَّىٰ ۝٢ وَٱلَّذِي قَدَّرَ فَهَدَىٰ ۝٣ وَٱلَّذِيٓ
أَخۡرَجَ ٱلۡمَرۡعَىٰ ۝٤ فَجَعَلَهُۥ غُثَآءً أَحۡوَىٰ ۝٥ سَنُقۡرِئُكَ فَلَا تَنسَىٰٓ ۝٦ إِلَّا مَا شَآءَ

ٱللَّهُۚ إِنَّهُۥ يَعۡلَمُ ٱلۡجَهۡرَ وَمَا يَخۡفَىٰ ﴿٧﴾ وَنُيَسِّرُكَ لِلۡيُسۡرَىٰ ﴿٨﴾ فَذَكِّرۡ إِن نَّفَعَتِ ٱلذِّكۡرَىٰ
﴿٩﴾ سَيَذَّكَّرُ مَن يَخۡشَىٰ ﴿١٠﴾ وَيَتَجَنَّبُهَا ٱلۡأَشۡقَى ﴿١١﴾ ٱلَّذِى يَصۡلَى ٱلنَّارَ ٱلۡكُبۡرَىٰ ﴿١٢﴾ ثُمَّ
لَا يَمُوتُ فِيهَا وَلَا يَحۡيَىٰ ﴿١٣﴾ قَدۡ أَفۡلَحَ مَن تَزَكَّىٰ ﴿١٤﴾ وَذَكَرَ ٱسۡمَ رَبِّهِۦ فَصَلَّىٰ ﴿١٥﴾

1-5 నీ మహోన్నతుడైన ప్రభువు నామం భాగస్వామ్యాలు, లోపాలకు అతీతమైనదని ఆయన పవిత్రతను కొనియాడు. ఆ పవిత్రత ఆయన ఔన్నత్యానికి తగినరీతిలో ఉంది. ఆయనే సృష్టిని సృష్టించాడు. వాటిని పటిష్టంగా తీర్చిదిద్దాడు. వాటికి అవుసరమున్న ప్రతీది నిర్ధారించాడు. ప్రతి సృష్టికి తగిన రీతిలో మార్గం చూపాడు. ఆయనే పచ్చని వృక్షాలను మొలకెత్తించాడు. ఆ తర్వాత వాటిని నల్లటి చెత్త కుప్పగా చేసేసాడు.

6 7 ప్రవక్తా! మీరు మరువలేని విధంగా మేము మీకు ఈ ఖుర్ఆన్ ని చదివిస్తాం. అయితే అల్లాహ్ తలచిన దానిని మాత్రం మరువగలవు. ఆయన బహిర్గత మయ్యే దానినీ, గోప్యంగా ఉన్న దానినీ ఎరిగిన వాడు.

8 నీ సర్వ వ్యవహారాలను ఆయన నీ కొరకు సులభ పరుస్తాడు. వాటిలో సందేశభారాన్ని స్వీకరించడంలో సులభ్యం కూడా ఉంది. ఇంకా నీకు ఇవ్వబడిన ధర్మం కష్టతరం చేయకుండా తేలికగా చేశాడు.

9 ప్రవక్తా! మేము మీకు సులువు చేసిన ప్రకారం, మీ వైపునకు వహీ చేయబడుతున్న దానిని నీవు నీ జాతి వారికి హితోపదేశం చేయు. వారికి ఎందులో మేలుందో దాని వైపునకు మార్గం చూపు. ఎవరు హితోపదేశం స్వీకరిస్తారన్న ఆశ ఉందో వారికి ప్రత్యేకంగా హితోపదేశం చేయు. మరెవరికయితే హితోపదేశం ఇంకా దూరం కావడానికి, తలబిరుసు తనానికి కారణమవుతుందో వారికి హితోపదేశం చేయడానికి అధిక ప్రయాసపడకు.

10-13 తన ప్రభువుకు భయపడేవాడు ఉపదేశంతో లబ్ది పొందుతాడు. ప్రభువుకు భయపడని దురదృష్టుడే ఉపదేశానికి దూరం అవుతాడు. అతడే మహానరకాగ్ని లో ప్రవేశిస్తాడు. దాని వేడిని చవిచూస్తాడు. అక్కడ విశ్రాంతి పొందుటకు చావైనా రాదు. ప్రయోజనకరమైన జీవితం పొందుటకు బ్రతకనైనా బ్రతకడు. (రెండింటి మధ్య దుర్భర స్థితిలో ఉంటాడు).

14 15 దుష్ప్రవర్తన నుండి తన ఆత్మ శుద్ధి చేసుకున్న వ్యక్తి సాఫల్యం పొందాడు. అల్లాహ్ ను స్మరించాడు. ఆయన ఏకత్వాన్ని చాటాడు, ఆయనతో మాత్రమే దుఆ చేశాడు, ఆయనకు ఇష్టమైన సత్కార్యాలు చేశాడు. నమాజులు వాటి సమయంలో పాటించాడు. అల్లాహ్ సంతృష్టత కోరుతూ, ఆయన ధర్మానుసారం ఆచరించాడు.

بَلۡ تُؤۡثِرُونَ ٱلۡحَيَوٰةَ ٱلدُّنۡيَا ﴿١٦﴾ وَٱلۡأَخِرَةُ خَيۡرٞ وَأَبۡقَىٰٓ ﴿١٧﴾
إِنَّ هَٰذَا لَفِى ٱلصُّحُفِ ٱلۡأُولَىٰ ﴿١٨﴾ صُحُفِ إِبۡرَٰهِيمَ وَمُوسَىٰ ﴿١٩﴾

16 ప్రజలారా! మీరు మాత్రం ప్రాపంచిక జీవితానికే ప్రాముఖ్యతనిస్తున్నారు.

17 కానీ పరలోక నివాసం మరియు అక్కడున్న శాశ్వత వరాలు ఇహలోకం కంటే ఎంతో మేలైనవి, శాశ్వతమైనవి.

18 19 ఈ సూరాలో మీకు తెలుపబడిన విషయాలు, వాటి అర్థభావాలు ఖుర్ఆన్ కు ముందు అవతరించిన గ్రంథాలలో కూడా రుజువై ఉన్నాయి. (అంటే) అవి ఇబ్రాహీం మరియు మూసా అలైహిముస్సలాం గ్రంథాలు.

## 88- సూరతుల్ గాషియ

هَلۡ أَتَىٰكَ حَدِيثُ ٱلۡغَٰشِيَةِ ﴿١﴾ وُجُوهٞ يَوۡمَئِذٍ خَٰشِعَةٌ ﴿٢﴾
عَامِلَةٞ نَّاصِبَةٞ ﴿٣﴾ تَصۡلَىٰ نَارًا حَامِيَةٗ ﴿٤﴾ تُسۡقَىٰ مِنۡ عَيۡنٍ ءَانِيَةٖ ﴿٥﴾

لَّيْسَ لَهُمْ طَعَامٌ إِلَّا مِن ضَرِيعٍ ﴿٦﴾ لَّا يُسْمِنُ وَلَا يُغْنِى مِن جُوعٍ ﴿٧﴾

1 ప్రవక్తా! ప్రళయం తన తీవ్రతతో ప్రజల్ని క్రమ్ము కునే వార్త నీకు చేరిందా?

2-7 ఆ రోజు అవిశ్వాసుల ముఖాలు శిక్ష వల్ల క్రుంగి పోయి ఉంటాయి. పెద్ద పెద్ద పాపాలు చేసి అలసి పోయి ఉంటారు. వారికి భగభగ మండే అగ్నికి ఆహుతి అవుతారు. విపరీతమైన వేడి చెలమ నీళ్ళు వారికి త్రాగించబడుతుంది. నరకవాసులకు భూమికి అంటుకొని ఉండే చేదు ముండ్ల వృక్షం తప్ప మరేమీ ఆహారంగా ఇవ్వబడుతుంది. అది చాలా చెడ్డ మరియు దుష్టమైన ఆహారం. ఆ ఆహారం బలమూ ఇయ్యదూ, ఆకలినీ తీర్చదు.

وُجُوهٌ يَوْمَئِذٍ نَّاعِمَةٌ ﴿٨﴾ لِّسَعْيِهَا رَاضِيَةٌ ﴿٩﴾ فِى جَنَّةٍ عَالِيَةٍ ﴿١٠﴾
لَّا تَسْمَعُ فِيهَا لَٰغِيَةً ﴿١١﴾ فِيهَا عَيْنٌ جَارِيَةٌ ﴿١٢﴾ فِيهَا سُرُرٌ مَّرْفُوعَةٌ ﴿١٣﴾
وَأَكْوَابٌ مَّوْضُوعَةٌ ﴿١٤﴾ وَنَمَارِقُ مَصْفُوفَةٌ ﴿١٥﴾ وَزَرَابِىُّ مَبْثُوثَةٌ ﴿١٦﴾

8-16 ప్రళయదినా విశ్వాసుల ముఖాలు ఆనందంలో కళకళలాడుతుంటాయి ఉంటాయి. ఇహలోకంలో వారు పుణ్యకార్యాల్లో కష్ట పడినందుకు పరలోకంలో సంతోషంగా ఉంటాయి. స్వర్గంలో ఎత్తయిన, ఉన్నత స్థానాల్లో ఉంటారు. అక్కడ ఒక వృధా మాట కూడా వినరు. అందులో ప్రవహించే సెలయేళ్ళు, ఎత్తయిన ఆసనాలు, త్రాగేవారికి పేర్చబడిన పాత్రలు, ఒకదాని ప్రక్కకు మరొకటి దిండ్లు వరుసగా పరచి ఉంటాయి, అలాగే మరెన్నో అసంఖ్యాక అనుగ్రహాలు వారి కోసం ఎల్లకాలం సిద్ధంగా ఉంటాయి.

أَفَلَا يَنظُرُونَ إِلَى ٱلْإِبِلِ كَيْفَ خُلِقَتْ ﴿١٧﴾ وَإِلَى ٱلسَّمَآءِ كَيْفَ رُفِعَتْ ﴿١٨﴾
وَإِلَى ٱلْجِبَالِ كَيْفَ نُصِبَتْ ﴿١٩﴾ وَإِلَى ٱلْأَرْضِ كَيْفَ سُطِحَتْ ﴿٢٠﴾

17-20 ధిక్కరించే ఈ అవిశ్వాసులు ఒంటెను చూడటం లేదా? దాని ఈ విచిత్ర సృష్టి ఎలా జరిగింది? ఆకాశాన్ని చూడటం లేదా? వింతరీతిలో చాలా ఎత్తుగా ఎలా ఎత్తబడి ఉంది? పర్వతాలు ఎలా నాటబడి ఉన్నాయి? వాటివల్ల భూమి కదలకుండా స్థిరమైన నివాస స్థానంగా ఉండటంతో పాటు ఎలా విస్తృతంగా పరచ బడిందో మీ అన్ని అవసరాలకు సిద్ధపరచ బడిందో గమనించలేదా ?

فَذَكِّرْ إِنَّمَآ أَنتَ مُذَكِّرٌ ﴿٢١﴾ لَّسْتَ عَلَيْهِم بِمُصَيْطِرٍ ﴿٢٢﴾ إِلَّا مَن تَوَلَّىٰ وَكَفَرَ ﴿٢٣﴾
فَيُعَذِّبُهُ ٱللَّهُ ٱلْعَذَابَ ٱلْأَكْبَرَ ﴿٢٤﴾ إِنَّ إِلَيْنَآ إِيَابَهُمْ ﴿٢٥﴾ ثُمَّ إِنَّ عَلَيْنَا حِسَابَهُم ﴿٢٦﴾

21 22 ప్రవక్తా! నీ వైపునకు పంపబడిన విషయం ద్వారా వారికి హితోపదేశం చేస్తూ ఉండూ. వారు విముఖులవుతున్నందుకు చింతించకు . నీవు వారికి ఉపదేశం చేసే వాడివి మాత్రమే కానీ విశ్వసించాలని బలవంతం చేసే వాడివి మాత్రం కాదు.

23 24 ఎవరైతే ఉపదేశం, జ్ఞాపికను వినకుండా విముఖత చూపాడో, తన అవిశ్వాసంపై కఠినంగా ఉండి పోయాడో, అతనికి అల్లాహ్ నరకంలో కఠినమైన శిక్ష ఇస్తాడు.

25 26 మరణం తర్వాత తిరిగి వచ్చేది నా వైపునకే. వారు చేసిన ప్రకారం ప్రతిఫలం ఇచ్చేది కూడా నేనే.

## 89- సూరతుల్ ఫజ్ర్.

وَٱلْفَجْرِ ﴿١﴾ وَلَيَالٍ عَشْرٍ ﴿٢﴾ وَٱلشَّفْعِ وَٱلْوَتْرِ ﴿٣﴾ وَٱلَّيْلِ إِذَا يَسْرِ ﴿٤﴾ هَلْ فِى ذَٰلِكَ
قَسَمٌ لِّذِى حِجْرٍ ﴿٥﴾ أَلَمْ تَرَ كَيْفَ فَعَلَ رَبُّكَ بِعَادٍ ﴿٦﴾ إِرَمَ ذَاتِ ٱلْعِمَادِ ﴿٧﴾
ٱلَّتِى لَمْ يُخْلَقْ مِثْلُهَا فِى ٱلْبِلَٰدِ ﴿٨﴾ وَثَمُودَ ٱلَّذِينَ جَابُوا۟ ٱلصَّخْرَ بِٱلْوَادِ ﴿٩﴾

وَفِرۡعَوۡنَ ذِي ٱلۡأَوۡتَادِ ١٠ ٱلَّذِينَ طَغَوۡاْ فِي ٱلۡبِلَٰدِ ١١ فَأَكۡثَرُواْ فِيهَا ٱلۡفَسَادَ ١٢
فَصَبَّ عَلَيۡهِمۡ رَبُّكَ سَوۡطَ عَذَابٍ ١٣ إِنَّ رَبَّكَ لَبِٱلۡمِرۡصَادِ ١٤

1 - 5 అల్లాహ్ ఉషోదయం సమయం, జిల్ హిజ్జ తొలి దశ, ఇంకా ప్రతి సరి, బేసిల సాక్షిగా అలాగే గడచి పోయే రాత్రి సాక్షిగా చెబుతున్నాడు. బుద్ధి మంతులను ఒప్పించుటకు పైన ప్రస్తావించ బడిన వాటి ప్రమాణం సరిపోదా?

6 - 8 ప్రవక్తా! మీ ప్రభువు ఇరమ్ వంశానికి చెందిన ఆద్ జాతివారి గతి ఏమి చేశాడో మీరు చూడలేదా? వారు బలశాలులు మరియు స్తంభాల మీద ఎత్తైన భవనాలు కలవారు. శరీరదారుఢ్యం దృష్ట్యా, యుద్ధ శక్తిపరంగా వారిలాంటి వారు భూమిలో ఎన్నడూ సృష్టించ బడలేదు.

9 అల్లాహ్ సాలెహ్ అలైహిస్సలాం జాతివారైన సమూద్ పట్ల ఎలా వ్యవహరించాడో తెలియదా? వార లోయల్లో పెద్ద పెద్ద కొండరాళ్ళను చేక్కేసుకొని ఇళ్ళు తయారు చేసేవారు.

10 ఈజిప్ట్ రాజు అయిన ఫిర్ఔన్ గతి ఏమైందో తెలియదా? అతని రాజ్యాన్ని పటిష్ఠ పరచిన, అతని పలుకుబడిని బలపరచిన పెద్ద సైన్యం గలవాడతడు.

11 - 14 వారందరూ ఆయా దేశాల్లో అన్యాయాలను, అఘాయిత్యాలను మరియు ఘోరమైన దౌర్జన్యాలను రేకెత్తించినవారు. అందుకని నీ ప్రభువు వారిపై కఠినమైన శిక్షను గుమ్మరించాడు. ప్రవక్తా! నీ ప్రభువు తన పట్ల అవిధేయత పాటించేవారి పట్ల మాటు వేసి ఉన్నాడు. ఆయన కొంత వరకు విడుపు నిచ్చిన తరువాత పట్టుకుంటే మాత్రం చాలా బలంగా ఎవరు విడిపించు కోలేని విధంగా పట్టుకుంటాడు.

فَأَمَّا ٱلۡإِنسَٰنُ إِذَا مَا ٱبۡتَلَىٰهُ رَبُّهُۥ فَأَكۡرَمَهُۥ وَنَعَّمَهُۥ فَيَقُولُ رَبِّيٓ أَكۡرَمَنِ ١٥
وَأَمَّآ إِذَا مَا ٱبۡتَلَىٰهُ فَقَدَرَ عَلَيۡهِ رِزۡقَهُۥ فَيَقُولُ رَبِّيٓ أَهَٰنَنِ ١٦
كَلَّاۖ بَل لَّا تُكۡرِمُونَ ٱلۡيَتِيمَ ١٧ وَلَا تَحَٰٓضُّونَ عَلَىٰ طَعَامِ ٱلۡمِسۡكِينِ ١٨
وَتَأۡكُلُونَ ٱلتُّرَاثَ أَكۡلٗا لَّمّٗا ١٩ وَتُحِبُّونَ ٱلۡمَالَ حُبّٗا جَمّٗا ٢٠

15 ఇక మనిషి అతని ప్రభువు అతనిని వరాలు ఇచ్చి, ఉపాధిలో విస్తృతం చేసి, జీవనంలో మంచి ప్రసాదించి పరీక్షిస్తే, తన ప్రభువు వద్ద అతనికి గౌరవస్థానం ఉంది గనకనే ఇవి ప్రాప్తమైనాయని భావిస్తాడు. ఇంకా ఇలా అంటాడుః నా ప్రభువు నన్ను గౌరవనీయుణ్ణిగా చేశాడు.

16 ఒకవేళ అతనిని పరీక్షించి అతని ఉపాధి ఇరుకుగా చేస్తే, అల్లాహ్ వద్ద అతను అవమానితుడైనందుకు ఇలా జరిగిందని భావించి, నా ప్రభువు నన్ను అవమానం పాలు చేశాడు అని అంటాడు.

17 - 20 ఈ మనిషి భావించినట్లు ఎంత మాత్రం కాదు, గౌరవం అల్లాహ్ విధేయత వల్ల మరియు అవమానం ఆయన పట్ల అవిధేయత వల్ల కలుగుతుంది. అసలు మీరు అనాధను ఆదరించరు. అతని పట్ల ఉత్తమంగా వ్యవహారించరు. నిరుపేదకు అన్నం పెట్టడానికి పరస్పరం ప్రోత్సహించరు. ఆస్తి సంపదలో ఇతరుల హక్కును ఘోరంగా తినేస్తారు. ధనాన్ని విపరీతంగా ప్రేమిస్తారు.

كَلَّآۖ إِذَا دُكَّتِ ٱلۡأَرۡضُ دَكّٗا دَكّٗا ٢١ وَجَآءَ رَبُّكَ وَٱلۡمَلَكُ صَفّٗا صَفّٗا ٢٢
وَجِاْيٓءَ يَوۡمَئِذِۢ بِجَهَنَّمَۚ يَوۡمَئِذٖ يَتَذَكَّرُ ٱلۡإِنسَٰنُ وَأَنَّىٰ لَهُ ٱلذِّكۡرَىٰ ٢٣
يَقُولُ يَٰلَيۡتَنِي قَدَّمۡتُ لِحَيَاتِي ٢٤ فَيَوۡمَئِذٖ لَّا يُعَذِّبُ عَذَابَهُۥٓ أَحَدٞ ٢٥
وَلَا يُوثِقُ وَثَاقَهُۥٓ أَحَدٞ ٢٦ يَٰٓأَيَّتُهَا ٱلنَّفۡسُ ٱلۡمُطۡمَئِنَّةُ ٢٧ ٱرۡجِعِيٓ إِلَىٰ رَبِّكِ
رَاضِيَةٗ مَّرۡضِيَّةٗ ٢٨ فَٱدۡخُلِي فِي عِبَٰدِي ٢٩ وَٱدۡخُلِي جَنَّتِي ٣٠

21 - 23 మీ స్థితి ఇలా కాకపోవడం బాగుండేది. భూమిని కుదిపి వేయబడినప్పుడు దాని ఒక భాగం మరో భాగాన్ని నుజ్జునుజ్జు చేసినప్పుడు, నీ ప్రభువు తన సృష్టిరాసుల మధ్య న్యాయం చేయడానికి వచ్చినప్పుడు, దైవదూతలు బారులు తీరి ఉన్నప్పుడు, ఆ గొప్ప దినాన నరకాన్ని తీసుకు రాబడినప్పుడు, ఆనాడు అవిశ్వాసి గుణపాఠం తెచ్చుకుని తౌబా చేస్తాడు. అప్పుడు గుణపాఠం నేర్చుకోవడం, తౌబా చేయడం ఏమి ప్రయోజనకరం? ఇహలోకంలో ఉన్నప్పుడు ఆ రెండింటికీ దూరం ఉన్నాడు. వాటి సమయం ఇక దాటిపోయింది.

24 అప్పుడంటాడు: అయ్యో! నా పరలోక జీవితంలో లాభాన్నిచ్చే సత్కార్యాలు నేను ఇహలోకం ముందే చేసుకొని ఉంటే ఎంత బావుండేది.

25 26 ఈ క్లిష్టమైన రోజు అల్లాహ్ తన అవిధేయులకు ఇచ్చునటువంటి శిక్ష ఇవ్వడం ఎవ్వరికీ సాధ్యం కాదు, ఎవరి శక్తిలో లేదు. అల్లాహ్ బంధించినట్లుగా ఎవడూ బంధించలేడు. ఈ విషయంలో ఆయనకు చేరిన వాడు ఎవడూ లేడు.

27 - 30 అల్లాహ్ స్మరణ మరియు ఆయనపై విశ్వాసం ఇంకా ఆయన విశ్వాసులకు సిద్ధపరచిన వరాలతో ప్రశాంతత పొందిన మనసా! నీ ప్రభువు వైపునకు పద. అల్లాహ్ నీ కోరికకు ప్రసాదించిన గౌరవంతో సంతోషించు. పరమపవిత్రుడైన అల్లాహ్ కూడా నీ పట్ల సంతోషించాడు. పుణ్యాత్ములైన అల్లాహ్ దాసుల్లో నీవు చేరు. వారితో నా స్వర్గంలో చేరిపో.

# 90- సూరతుల్ బలద్

لَآ أُقْسِمُ بِهَٰذَا ٱلْبَلَدِ ﴿١﴾ وَأَنتَ حِلٌّۢ بِهَٰذَا ٱلْبَلَدِ ﴿٢﴾ وَوَالِدٍ وَمَا وَلَدَ ﴿٣﴾
لَقَدْ خَلَقْنَا ٱلْإِنسَٰنَ فِى كَبَدٍ ﴿٤﴾ أَيَحْسَبُ أَن لَّن يَقْدِرَ عَلَيْهِ أَحَدٌ ﴿٥﴾
يَقُولُ أَهْلَكْتُ مَالًا لُّبَدًا ﴿٦﴾ أَيَحْسَبُ أَن لَّمْ يَرَهُۥٓ أَحَدٌ ﴿٧﴾
أَلَمْ نَجْعَل لَّهُۥ عَيْنَيْنِ ﴿٨﴾ وَلِسَانًا وَشَفَتَيْنِ ﴿٩﴾ وَهَدَيْنَٰهُ ٱلنَّجْدَيْنِ ﴿١٠﴾

1 - 4 అల్లాహ్ పవిత్ర (నిషిద్ధ) నగరమైన మక్కా పేరిట ప్రమాణం చేస్తున్నాడు. ప్రవక్తా! మీరు ఈ పవిత్ర నగరంలో నివసిస్తున్నారు. ఇంకా మానవ జాతికి మూల పురుషుడైన ఆదం అలైహిస్సలాం మరియు ఆయన సంతతి ప్రమాణం కూడా చేస్తున్నాడు. మేము మానవుడిని నిరంతర కష్టాల్లో, ప్రాపంచిక ఇక్కట్లలో పుట్టించాము.

5 అతను కూడబెట్టుకున్న ధనం వల్ల ఇక అల్లాహ్ కు అతనిపై ఏ శక్తి లేదనుకుంటున్నాడు.

6 7 నేను చాలా ధనం ఖర్చు పెట్టాను అని గర్వంగా చెప్పు కుంటున్నాడు. ఇలా చేస్తూ అతనిని అల్లాహ్ చూడ లేడనీ, చిన్నాపెద్ద అన్ని విషయాల గురించి విచారించడని అనుకుంటున్నాడా?

8 - 10 చూడడానికి రెండు కళ్ళు, మాట్లాడడానికి నాలుక, రెండు పెదవులు ప్రసాదించలేదా? మంచి చెడు రెండు మార్గాలు కూడా స్పష్ట పరచలేదా?

فَلَا ٱقْتَحَمَ ٱلْعَقَبَةَ ﴿١١﴾ وَمَآ أَدْرَىٰكَ مَا ٱلْعَقَبَةُ ﴿١٢﴾ فَكُّ رَقَبَةٍ ﴿١٣﴾ أَوْ إِطْعَٰمٌ فِى يَوْمٍ
ذِى مَسْغَبَةٍ ﴿١٤﴾ يَتِيمًا ذَا مَقْرَبَةٍ ﴿١٥﴾ أَوْ مِسْكِينًا ذَا مَتْرَبَةٍ ﴿١٦﴾ ثُمَّ كَانَ مِنَ ٱلَّذِينَ
ءَامَنُوا۟ وَتَوَاصَوْا۟ بِٱلصَّبْرِ وَتَوَاصَوْا۟ بِٱلْمَرْحَمَةِ ﴿١٧﴾ أُو۟لَٰٓئِكَ أَصْحَٰبُ ٱلْمَيْمَنَةِ ﴿١٨﴾

11 తన ధనాన్ని ఖర్చు పెట్టి పరలోక కష్టాన్ని దాటిపోవటానికి ఎందుకు సాహసించలేదు. అలా చేస్తే అతనికి అక్కడ శాంతి ప్రాప్తమయ్యేది.

12 పరలోక కష్టం అంటేమిటో నీకేమి తెలుసు? దానిని దాటడానికి సహాయపడేదేమిటి?

13 ఒక విశ్వాస బానిసను (పురుషుడైనా, స్త్రీ అయినా) బానిసత్వం నుండి విడుదల చేయాలి.

14 - 16 మిక్కిలి ఆకలిగొన్న రోజున, దగ్గరి బంధువు అయిన అనాథకు అన్నం పెట్టాలి.

ఇందులో దానం మరియు బంధుత్వపతిష్టత (సిలారహ్మా) రెండూ వస్తాయి. లేదా దిక్కులేని, చిల్లిగవ్వసైనా లేని బీదవానికి (అన్నం పెట్టడం).

17 పైన పేర్కొనబడిన సత్కార్యాలతో పాటు అల్లాహ్ పై విశ్వాసంలో నైర్మల్యం, స్వచ్ఛత పాటించడం. అల్లాహ్ విధేయతలో, పాపాలకు దూరముండడంలో సహనం వహించుటకు మరియు ప్రజల పట్ల కారుణ్యం చూపుటకు పరస్పరం ప్రోత్సహించుకోవడం.

18 ఎవరు ఈ కార్యాలు చేస్తాడో, వారే కుడి పక్షం వారు. వారిని ప్రళయదినాన కుడివైపు నుండి స్వర్గం లోకి తీసుకెళ్ళడం జరుగుతుంది.

وَٱلَّذِينَ كَفَرُواْ بِـَٔايَٰتِنَا هُمۡ أَصۡحَٰبُ ٱلۡمَشۡـَٔمَةِ ١٩ عَلَيۡهِمۡ نَارٞ مُّؤۡصَدَةُۢ ٢٠

19 మరెవరైతే ఖుర్ఆన్ ను తిరస్కరిస్తారో వారినే ప్రళయదినాన ఎడమవైపు నుండి నరకానికి తీసుకు వెళ్ళడం జరుగుతుంది.

20 వారి ప్రతిఫలం నరకం, అది నలువైపులా మూయ బడి, చుట్టుముట్టుకొని ఉంటుంది.

## 91- సూరతుష్ షమ్స్

وَٱلشَّمۡسِ وَضُحَىٰهَا ١ وَٱلۡقَمَرِ إِذَا تَلَىٰهَا ٢ وَٱلنَّهَارِ إِذَا جَلَّىٰهَا ٣ وَٱلَّيۡلِ إِذَا
يَغۡشَىٰهَا ٤ وَٱلسَّمَآءِ وَمَا بَنَىٰهَا ٥ وَٱلۡأَرۡضِ وَمَا طَحَىٰهَا ٦ وَنَفۡسٖ وَمَا سَوَّىٰهَا
٧ فَأَلۡهَمَهَا فُجُورَهَا وَتَقۡوَىٰهَا ٨ قَدۡ أَفۡلَحَ مَن زَكَّىٰهَا ٩ وَقَدۡ خَابَ مَن دَسَّىٰهَا ١٠

1-10 సూర్యుడు సాక్షిగా, దాని పగలు సాక్షిగా మరియు సూర్యోదయం తర్వాత పొద్దెక్కినప్పటి సాక్షిగా. చంద్రుని సాక్షిగా అది ఉదయించే, అస్తమించే టప్పుడు సూర్యుని వెంట వెళ్ళే సాక్షిగా. చీకటిని దూరం చేసి, దానిని తొలగించే పగటి సాక్షిగా. రాత్రి సాక్షిగా, అది భూమిని క్రమ్ముకున్నప్పుడు చీకటి చేసినప్పుడు. ఆకాశం సాక్షిగా మరియు పటిష్ఠంగా నిర్మింప బడినదాని సాక్షిగా. భూమి మరియు దాని విస్తృతంగా పరచబడిన సాక్షిగా. ప్రతి ఆత్మ మరియు అది తన కార్యాన్ని నిర్వహించుటకు దాని సృష్టిని సంపూర్ణంగా చేసినవాని సాక్షిగా. ప్రతి ఆత్మకు మంచి చెడుల మార్గం స్పష్ట పరచాడు. ఇక ఎవరు దానిని పవిత్రంగా ఉంచి, మంచిని గురించి పెంపొదిస్తూ ఉంటాడో అతడు సాఫల్యుడు. మరెవరు దానిని గుప్తంగా పాపాల్లో కూరుకు పోతున్నట్లుగా వదిలేస్తాడో విఫలుడౌతాడు.

كَذَّبَتۡ ثَمُودُ بِطَغۡوَىٰهَآ ١١ إِذِ ٱنۢبَعَثَ أَشۡقَىٰهَا ١٢ فَقَالَ لَهُمۡ رَسُولُ ٱللَّهِ نَاقَةَ
ٱللَّهِ وَسُقۡيَٰهَا ١٣ فَكَذَّبُوهُ فَعَقَرُوهَا فَدَمۡدَمَ عَلَيۡهِمۡ رَبُّهُم بِذَنۢبِهِمۡ فَسَوَّىٰهَا ١٤
وَلَا يَخَافُ عُقۡبَٰهَا ١٥

11-15 సమూద్ జాతివారు తమ ప్రవక్తను అంతిమ హద్దు వరకు తిరస్కరించారు. తన వంశంలో అత్యంత నీచుడు, దౌర్భాగ్యుడైన వాడొకడు (అల్లాహ్ పంపిన) ఆడ ఒంటెను చంపడానికి లేచి నిలబడ్డాడు. అప్పుడు సాలిహ్ అలైహిస్సలాం వారితో అన్నారు: ఒంటెను దురుద్దేశ్యంతో ముట్టకండి. అది అల్లాహ్ యొక్క మహిమ, దానిని మీ వైపుకు పంపాడు, మీ ప్రవక్త సత్యవంతుడు అన్న దానికి అదో సూచన. దాని నీళ్ళ వంతు విషయంలో మితిమీరకండా జాగ్రత్తగా ఉండండి. త్రాగునీరు కోసం దానికో రోజు మరియు మీకో రోజు నిర్ణయించడం జరిగింది. అప్పుడు అది వారికి కష్టంగా ఏర్పడింది. వారికి హెచ్చరించ బడిన విషయాన్ని సైతం వారు ధిక్కరించారు. చివరికి దానినీ కోసివేశారు. వారి దురాగతం కారణంగా వారి ప్రభువు వారిపై తన శిక్షను గుమ్మరించాడు. అందరిని (ఆ ఒంటెను చంపడాన్ని వ్యూహం వేసిన వారిని మరియు దానికి హామీ ఇచ్చిన, తెలిసి మౌనం వహించిన వారందరినీ) సమానంగా నాశనం చేశాడు ఏ ఒక్కరినీ వదల్లేదు. కఠిన శిక్ష పంపిన తర్వాత జరిగే పర్యవసానం గురించే ఏ మాత్రం భయపడడు.

## 92- సూరతుల్ లైల్

وَٱلَّيۡلِ إِذَا يَغۡشَىٰ ۝١ وَٱلنَّهَارِ إِذَا تَجَلَّىٰ ۝٢ وَمَا خَلَقَ ٱلذَّكَرَ وَٱلۡأُنثَىٰٓ ۝٣
إِنَّ سَعۡيَكُمۡ لَشَتَّىٰ ۝٤ فَأَمَّا مَنۡ أَعۡطَىٰ وَٱتَّقَىٰ ۝٥ وَصَدَّقَ بِٱلۡحُسۡنَىٰ ۝٦
فَسَنُيَسِّرُهُۥ لِلۡيُسۡرَىٰ ۝٧ وَأَمَّا مَنۢ بَخِلَ وَٱسۡتَغۡنَىٰ ۝٨ وَكَذَّبَ بِٱلۡحُسۡنَىٰ ۝٩
فَسَنُيَسِّرُهُۥ لِلۡعُسۡرَىٰ ۝١٠ وَمَا يُغۡنِي عَنۡهُ مَالُهُۥٓ إِذَا تَرَدَّىٰٓ ۝١١

1-4 రాత్రి సాక్షిగా, అది భూమిని మరియు దానిపై ఉన్న ప్రతిదానిని తన చీకటితో కప్పివేయునప్పుడు. రాత్రి చీకటిని తొలగించి బయటకు వచ్చే పగటి సాక్షిగా. ఆడ మగజాతులను పుట్టించినవాని సాక్షిగా. మీ శ్రమ వేర్వేరుగా ఉంది. కొందరు ప్రపంచం కొరకు శ్రమించేవారైతే, మరికొందరు పరలోకం గురించి శ్రమిమిస్తారు.

5-7 ఇక ఎవరు తన సొమ్ము నుండి ఖర్చు పెడుతూ అల్లాహ్ కు భయపడుతూ ఉంటాడో, లాఇలాహ ఇల్లల్లాహ్ ను మరియు దాని భావార్థాలను ఇంకా దాని వల్ల లభించే ప్రతిఫలాన్ని సత్యంగా నమ్ముతాడో, అతనికి మేము సన్మార్గం చూపుతాము, మంచికి, సంస్కరణకు మార్గాలు చూపుతాం మరియు అతని వ్యవహారాలు అతని కొరకు సులువు చేస్తాము.

8-11 ఇక ఏవడు తన సొమ్ము ఖర్చు చేయడంలో పిసినారితనం వహించాడో, తన ప్రభువు ప్రతిఫలాన్ని లక్ష్య పెట్టకుండా ఉన్నాడో, లాఇలాహ ఇల్లల్లాహ్ ను, దాని భావార్థాలను, దాని వల్ల లభించే ప్రతిఫలాన్ని తిరస్కరించాడో, అతనికి మేము దుర్మార్గాలను సులువు చేస్తాము. నరకంలో పడ్డాడంటే అతని పిసినారితనం వహించిన సొమ్ము అతనికి ఏమీ ప్రయోజనం చేకూర్చుతుంది.

إِنَّ عَلَيۡنَا لَلۡهُدَىٰ ۝١٢ وَإِنَّ لَنَا لَلۡأٓخِرَةَ وَٱلۡأُولَىٰ ۝١٣ فَأَنذَرۡتُكُمۡ نَارٗا تَلَظَّىٰ ۝١٤
لَا يَصۡلَىٰهَآ إِلَّا ٱلۡأَشۡقَى ۝١٥ ٱلَّذِي كَذَّبَ وَتَوَلَّىٰ ۝١٦ وَسَيُجَنَّبُهَا ٱلۡأَتۡقَى ۝١٧
ٱلَّذِي يُؤۡتِي مَالَهُۥ يَتَزَكَّىٰ ۝١٨ وَمَا لِأَحَدٍ عِندَهُۥ مِن نِّعۡمَةٖ تُجۡزَىٰٓ ۝١٩
إِلَّا ٱبۡتِغَآءَ وَجۡهِ رَبِّهِ ٱلۡأَعۡلَىٰ ۝٢٠ وَلَسَوۡفَ يَرۡضَىٰ ۝٢١

12 13 మా దయా మరియు వివేకంతో నిశ్చయంగా సన్మార్గం చూపడం, స్వర్గం వరకూ చేర్చడం మా పని, మరియు నిశ్చయంగా ఇహ పర లోకాల ఆధిపత్యం మాకే చెందినది.

14 ప్రజలారా! నేను మిమ్మల్ని హెచ్చరించాను, నరకాగ్ని నుండి భయపడండి అని చెప్పాను.

15 16 మరీ దురదృష్టుడైన వాడే అందులో ప్రవేశిస్తాడు. వాడే అల్లాహ్ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను తిరస్కరించినవాడు, అల్లాహ్ ఆయన ప్రవక్తలను విశ్వసించడం మరియు వారి విధేయత నుండి ముఖం త్రిప్పున్నాడు.

17-21 ఖచ్చితంగా భయభీతి గలవాడు దాని నుండి దూరముంచ బడతాడు. అలాంటి వాడే అధికంగా మేలును కోరుతూ తన సొమ్మును ఖర్చు పెడతాడు. అతని ఈ ఖర్చు అనేది అతని పట్ల మేలు చేసిన వానికి ప్రతీకగా కాదు. వాస్తవమేమిటంటే అతను తన ఉన్నత ప్రభువు దర్శనమును మరియు ఆయన సంతృప్తిని కోరుతాడు. సమీపంలో అల్లాహ్ అతనిని అతనిష్టపడే స్వర్గంలో ప్రవేశింపజేస్తాడు.

## 93- సూరతుజ్జుహా

وَٱلضُّحَىٰ ۝١ وَٱلَّيۡلِ إِذَا سَجَىٰ ۝٢ مَا وَدَّعَكَ رَبُّكَ وَمَا قَلَىٰ ۝٣ وَلَلۡأٓخِرَةُ خَيۡرٞ
لَّكَ مِنَ ٱلۡأُولَىٰ ۝٤ وَلَسَوۡفَ يُعۡطِيكَ رَبُّكَ فَتَرۡضَىٰٓ ۝٥ أَلَمۡ يَجِدۡكَ يَتِيمٗا فَـَٔاوَىٰ

وَوَجَدَكَ ضَآلًّا فَهَدَىٰ ﴿٧﴾ وَوَجَدَكَ عَآئِلًا فَأَغْنَىٰ ﴿٨﴾ فَأَمَّا ٱلْيَتِيمَ فَلَا تَقْهَرْ ﴿٦﴾
﴿٩﴾ وَأَمَّا ٱلسَّآئِلَ فَلَا تَنْهَرْ ﴿١٠﴾ وَأَمَّا بِنِعْمَةِ رَبِّكَ فَحَدِّثْ ﴿١١﴾

1-3 ప్రకాసవంతమైన పొద్దుటిపూటపై ప్రమాణం చేస్తున్నాడు, రాత్రిపై ప్రమాణం చేస్తున్నాడు, దాని చీకటి క్రమ్ముకొని సృష్టి అంతటా ప్రశాంతత నేలకుంటుంది. అల్లాహ్ తన సృష్టిలో తనకు ఇష్టమైన దాని ప్రమాణం చేస్తాడు. కాని సృష్టిమాత్రం తన సృష్టికర్త తప్ప మరెవరి ప్రమాణం చేయకూడదు. అల్లాయేతరులపై ప్రమాణం చేయడం షిర్క్ అవుతుంది. ప్రవక్తా! మీ ప్రభువు మిమ్మల్ని మరువ లేదు లేదు. వహీ రావడంలో ఆలస్యం చేసింది ఏదో నీపై ఆగ్రహం వల్లనూ కాదు.

4-5 పరలోక గృహం మీ కొరకు ఇహలోక గృహం కన్నా ఎంతో మేలైనది. ప్రవక్తా! మీ ప్రభువు మీకు సమీపంలో పరలోకమందు ఎన్నో రకాల వరాలు ప్రసాదించనున్నాడు వాటితో మీరు సంతోషపడతారు.

6-8 ముందు మీరు అనాధగా ఉండినది చూసి మీకు ఆశ్రయం కల్పించి మీకు రక్షణ కల్పించలేదా? మీరు గ్రంథం గానీ, విశ్వాసం గానీ ఎరిగినవారు కాకుంటిరి అప్పుడు ఆయన మీకు తెలియని జ్ఞానం నేర్పలేదా? ఉత్తమ సత్కార్యాల భాగ్యం ప్రసాదించ లేదా? మిమ్మల్ని నిరుపేదగా చూసి తన ఉపాధిని మీకు ప్రసాదించి, ఉన్నదానిలో సరుదుకుపోయే, సహనం వహించే గుణాలు మీలో వేసి ఇతరుల అవసరం లేకుండా చేయలేదా?

9-11 కనుక అనాథ విషయంలో చెడుగా వ్యవహరించకు, యాచించేవానిని కసరికొట్టకు, అతనికి ముద్ద అన్నం పెట్టు, అతని అవసరాన్ని తీర్చు. మీ ప్రభువు అనుగ్రహాలను (కృతజ్ఞతా భావంతో) ఇతరులకు బహిరంగంగా ప్రకటిస్తూ ఉండు.

## 94- సూరతుల్ ఇన్షిరాహ్

أَلَمْ نَشْرَحْ لَكَ صَدْرَكَ ﴿١﴾ وَوَضَعْنَا عَنكَ وِزْرَكَ ﴿٢﴾
ٱلَّذِىٓ أَنقَضَ ظَهْرَكَ ﴿٣﴾ وَرَفَعْنَا لَكَ ذِكْرَكَ ﴿٤﴾ فَإِنَّ مَعَ ٱلْعُسْرِ يُسْرًا ﴿٥﴾
إِنَّ مَعَ ٱلْعُسْرِ يُسْرًا ﴿٦﴾ فَإِذَا فَرَغْتَ فَٱنصَبْ ﴿٧﴾ وَإِلَىٰ رَبِّكَ فَٱرْغَب ﴿٨﴾

1-4 ప్రవక్తా! మేము ధర్మశాస్త్రం, అల్లాహ్ వైపునకు ఆహ్వానం మరియు సద్వర్త సంపన్నలగుటకు మీ హృదయాన్ని తెరువలేదా? అలాగే మీపై ఉండిన అత్యంత ఎక్కువ ఉన్న భారాన్ని మేము దించి వేయలేదా? మీకు అనుగ్రహించిన ఉత్తమ నడవడిక ద్వారా మిమ్మల్ని ఉన్నతస్థానానికి ఎత్తలేదా?

5 6 మీ శత్రువులు కలిగించే బాధ మిమ్మల్ని దైవసందేశ ప్రచారం నుండి దూరం చేయకూడదు, కష్టంతో పాటు సులభం ఉంటుంది. నిశ్చయంగా కష్టంతో పాటు సులభం ఉంటుంది.

7 8 ప్రాపంచిక పనుల నుండి తీరిక పొందినప్పుడు అల్లాహ్ ఆరాధనలో గట్టిగా శ్రమించు. మీ ప్రభువు వద్ద ఉన్నదానిపై మాత్రమే మనస్సు లగ్నం చేయి.

## 95- సూరా అత్తీన్

وَٱلتِّينِ وَٱلزَّيْتُونِ ﴿١﴾ وَطُورِ سِينِينَ ﴿٢﴾ وَهَٰذَا ٱلْبَلَدِ ٱلْأَمِينِ ﴿٣﴾
لَقَدْ خَلَقْنَا ٱلْإِنسَٰنَ فِىٓ أَحْسَنِ تَقْوِيمٍ ﴿٤﴾ ثُمَّ رَدَدْنَٰهُ أَسْفَلَ سَٰفِلِينَ ﴿٥﴾
إِلَّا ٱلَّذِينَ ءَامَنُوا۟ وَعَمِلُوا۟ ٱلصَّٰلِحَٰتِ فَلَهُمْ أَجْرٌ غَيْرُ مَمْنُونٍ ﴿٦﴾
فَمَا يُكَذِّبُكَ بَعْدُ بِٱلدِّينِ ﴿٧﴾ أَلَيْسَ ٱللَّهُ بِأَحْكَمِ ٱلْحَٰكِمِينَ ﴿٨﴾

1-6 అల్లాహ్ అత్తిపండు (అంజూరం) మరియు జైతూన్ (ఆలివ్) పండ్ల ప్రమాణం

చేస్తున్నాడు. అవి రెండు చాలా ప్రసిద్ధి చెందిన పండ్లు. ఇంకా తూరె సీనాయ్ పర్వతం ప్రమాణం చేశాడు. దానిపైనే అల్లాహ్ మూసా అలైహిస్సలాంతో మాట్లాడాడు. ఈ నగరం యొక్క ప్రమాణం కూడా చేశాడు. అది ఆపదల నుండి రక్షణలో, శాంతిలో ఉన్నది. అదే మక్కా నగరం, ఇస్లాం పునరుద్ధరణ, పునరుత్తేజం పొందిన ప్రదేశం. మేము మానవుడిని ఉత్తమ ఆకారంలో పుట్టించాం. మళ్ళీ అల్లాహ్ కు విధేయత, ప్రవక్త యొక్క అనుసరణ చూపని పక్షంలో అతడిని నరకంలో పంపాం. కాని విశ్వసించి, సత్కార్యాలు చేసినవారికి ఎప్పుడూ అంతం కాని, తరగని గొప్ప ఫలితం లభిస్తుంది.

7 మానవుడా! ఇక ఏ విషయం నిన్ను మలిసారి లేపబడటం, ప్రతిఫలం లభించడాన్ని తిరస్కరించ డానికి ప్రేరేపిస్తున్నది. అల్లాహ్ అలా చేయగలడని స్పష్టమైన ఆధారాలు ఉన్నప్పటికీ నీవు తిరస్కరిస్తావా?

8 ప్రజల మధ్య తీర్పు చేయడానికి నిర్ణయించిన అల్లాహ్, తీర్పు చేసేవాళ్ళలో అతి ఉత్తమ తీర్పు చేయు వాడు కాదా? ఎందుకు కాదు. తప్పక ఆయనే చేస్తాడు. మంచి ఆదేశించకుండా, చెడు ఆప కుండా, సత్ఫలితం, దుష్ఫలితాలు పొందకుండా మనుషులు అట్లే వదలి వేయబడతారా? అలా ముమ్మాటికి జరగదు. ఒకవేళ జరిగినా అది నిజం కాదు.

# 96- సూరతుల్ అలఖ్

ٱقۡرَأۡ بِٱسۡمِ رَبِّكَ ٱلَّذِي خَلَقَ ﴿١﴾ خَلَقَ ٱلۡإِنسَٰنَ مِنۡ عَلَقٍ ﴿٢﴾
ٱقۡرَأۡ وَرَبُّكَ ٱلۡأَكۡرَمُ ﴿٣﴾ ٱلَّذِي عَلَّمَ بِٱلۡقَلَمِ ﴿٤﴾ عَلَّمَ ٱلۡإِنسَٰنَ مَا لَمۡ يَعۡلَمۡ ﴿٥﴾

1-5 ప్రవక్తా!.. ఏకైకుడు, సృష్టికర్త అయిన మీ ప్రభువు పేరుతో మీపై అవతరింపజేయ బడుతున్న ఖుర్ఆన్ చదువు. ఆయన ప్రతి మనిషిని ఎర్రని గట్టి నెత్తుటి ముద్దతో పుట్టించాడు. ప్రవక్తా! మీ వైపు అవతరింప జేయబడిన దానిని పఠించండి. నిశ్చయంగా మీ ప్రభువు అధికంగా ఉపకారం చేసేవాడు, విస్తృతంగా దాతృత్వం చేసేవాడు. ఆయన మానవులకు కలము ద్వారా వ్రాయడం నేర్పాడు. మనిషికి తెలియని జ్ఞానం నేర్పాడు. అతనిని అజ్ఞాన చీకట్ల నుండి జ్ఞానజ్యోతి వైపునకు తీసుకొచ్చాడు.

كَلَّآ إِنَّ ٱلۡإِنسَٰنَ لَيَطۡغَىٰٓ ﴿٦﴾ أَن رَّءَاهُ ٱسۡتَغۡنَىٰٓ ﴿٧﴾ إِنَّ إِلَىٰ رَبِّكَ ٱلرُّجۡعَىٰٓ ﴿٨﴾ أَرَءَيۡتَ
ٱلَّذِي يَنۡهَىٰ ﴿٩﴾ عَبۡدًا إِذَا صَلَّىٰٓ ﴿١٠﴾ أَرَءَيۡتَ إِن كَانَ عَلَى ٱلۡهُدَىٰٓ ﴿١١﴾ أَوۡ أَمَرَ
بِٱلتَّقۡوَىٰٓ ﴿١٢﴾ أَرَءَيۡتَ إِن كَذَّبَ وَتَوَلَّىٰٓ ﴿١٣﴾ أَلَمۡ يَعۡلَم بِأَنَّ ٱللَّهَ يَرَىٰ ﴿١٤﴾ كَلَّا لَئِن
لَّمۡ يَنتَهِ لَنَسۡفَعَۢا بِٱلنَّاصِيَةِ ﴿١٥﴾ نَاصِيَةٖ كَٰذِبَةٍ خَاطِئَةٖ ﴿١٦﴾ فَلۡيَدۡعُ نَادِيَهُۥ ﴿١٧﴾
سَنَدۡعُ ٱلزَّبَانِيَةَ ﴿١٨﴾ كَلَّا لَا تُطِعۡهُ وَٱسۡجُدۡ وَٱقۡتَرِب۩ ﴿١٩﴾

6-8 వాస్తవానికి ధనం అహం ను పెంచినప్పుడు మనిషి అల్లాహ్ హద్దులను మితిమీరుతాడు. మితిమీరే ప్రతి వ్యక్తి అల్లాహ్ వైపునకే పోవలసి ఉందని తెలుసుకోవాలి. ప్రతి మనిషికి తాను చేసిన దాని ప్రకారమే ఫలితం లభిస్తుంది.

9-19 ఈ మనిషి (అబూ జహల్) కంటే మితిమీరిన, హద్దులు అతిక్రమించిన వాడిని మీరు చూశారా? మా దాసుడు (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) తన ప్రభువు కొరకై నమాజు చేయుటకు నిలబడితే అతడు అడ్డకుంటున్నాడు. నమాజు నుండి అడ్డు కొనబడే వ్యక్తియే సన్మార్గంపై గనక ఉంటే అతడు ఎలా అడ్డుకోగలడు? లేదా ఒకవేళ భయభీతి గురించి ఇతరులను ఆదేశిస్తూ ఉంటే ఇలా చేయకూడదని అతడు నిరాకరిస్తాడా? ఈ అడ్డుకునే వ్యక్తి ఏ (ఏకదైవారాధన) పిలుపును తిరస్కరిస్తున్నాడో, దానికి విముఖత చూపుతున్నాడో, అతడు చేసే ప్రతి చేష్ట అల్లాహ్ గమనిస్తున్నాడని అతనికి తెలియదా? అతను భ్రమపడినట్లు ఎంతమాత్రం కాదు, అతను గనక వ్యతిరేకత మరియు (ప్రవక్తకు) బాధ కలిగించ డాన్ని మానుకోకుంటే మేము అతని నుదుటి జుట్టును కఠినంగా పట్టుకుంటాం. అతడిని నరకంలో

వేస్తాం. మాటల్లో అసత్యం, చేతల్లో అపరాధలతో కూడుకున్న ఆ నుదుటి జుట్టు. ఈ మితిమీరేవాడు తనకు సహాయపడే ముఠాను పిలుచుకోమనండి మేము శిక్షించే దూతలను పిలుస్తాం. అతడు భావిస్తున్నట్లు ఎంతమాత్రం కాదు. ప్రవక్తా! అతడు మీకు ఏ కీడు చేయలేడు. నమాజు వదలమని ఏదైతే చెబుతాడో అతని మాట వినకండి. నీ ప్రభువు కొరకు సజ్దా (సాష్టంగం) చేయండి ఆయన విధేయత పాటించి అతని ప్రేమలకు పాత్రులవండి.

## 97- సూరతుల్ ఖద్ర్.

إِنَّآ أَنزَلۡنَٰهُ فِي لَيۡلَةِ ٱلۡقَدۡرِ ١ وَمَآ أَدۡرَىٰكَ مَا لَيۡلَةُ ٱلۡقَدۡرِ ٢ لَيۡلَةُ ٱلۡقَدۡرِ خَيۡرٞ
مِّنۡ أَلۡفِ شَهۡرٖ ٣ تَنَزَّلُ ٱلۡمَلَٰٓئِكَةُ وَٱلرُّوحُ فِيهَا بِإِذۡنِ رَبِّهِم مِّن كُلِّ أَمۡرٖ ٤
سَلَٰمٌ هِيَ حَتَّىٰ مَطۡلَعِ ٱلۡفَجۡرِ ٥

1 నిశ్చయంగా మేము ఘనతగల గౌరవనీయమైన రాత్రి ఖుర్ఆన్ అవతరింపజేశాం. అది రమదాను రాత్రుల్లోని ఒక రాత్రి.

2 ఆ ఘనతగల గౌరవనీయమైన రాత్రి ఏమిటో మీకేమి తెలుసు ప్రవక్తా?

3 ఘనతగల రాత్రి చాలా శుభప్రదమైనది. ఈ ఘనతగల రేయి లేని వెయ్యి నెలల కంటే ఎక్కువ ఉత్తమమైనది (పుణ్యంలో).

4 సంవత్సరమంతా పూర్తి కావలసి ఉన్న తీర్పులను తీసుకొని తమ ప్రభువు అనుమతితో దైవదూతలు మరియు జిబ్రీల్ (అ) ఆ రాత్రిలో దిగివస్తారు.

5 ఆ రాత్రిలో ఏ కీడు జరగకుండా తెల్లవారే వరకు శాంతి వర్ధిల్లుతుంది.

## 98- సూరతుల్ బయ్యిన

لَمۡ يَكُنِ ٱلَّذِينَ كَفَرُواْ مِنۡ أَهۡلِ ٱلۡكِتَٰبِ وَٱلۡمُشۡرِكِينَ مُنفَكِّينَ حَتَّىٰ تَأۡتِيَهُمُ
ٱلۡبَيِّنَةُ ١ رَسُولٞ مِّنَ ٱللَّهِ يَتۡلُواْ صُحُفٗا مُّطَهَّرَةٗ ٢ فِيهَا كُتُبٞ قَيِّمَةٞ ٣ وَمَا تَفَرَّقَ
ٱلَّذِينَ أُوتُواْ ٱلۡكِتَٰبَ إِلَّا مِنۢ بَعۡدِ مَا جَآءَتۡهُمُ ٱلۡبَيِّنَةُ ٤ وَمَآ أُمِرُوٓاْ إِلَّا لِيَعۡبُدُواْ ٱللَّهَ
مُخۡلِصِينَ لَهُ ٱلدِّينَ حُنَفَآءَ وَيُقِيمُواْ ٱلصَّلَوٰةَ وَيُؤۡتُواْ ٱلزَّكَوٰةَۚ وَذَٰلِكَ دِينُ ٱلۡقَيِّمَةِ ٥

1 యూదులు, క్రైస్తవులు మరియు ముష్రికులలోని అవిశ్వాసులు పూర్వగ్రంథాలలో తెలుప బడిన నిదర్శనం రానంత వరకూ తమ అవిశ్వాసాన్ని వీడనట్లున్నారు.

2 ఆ నిదర్శనం అల్లాహ్ యొక్క సత్య ప్రవక్త ముహమ్మద్ (స) ఆయన పరిశుద్ధమైన పత్రాలలోని ఖుర్ఆన్ పారాయణం చేస్తారు.

3 ఆ పత్రాలలో సత్యమైన వార్తలు, న్యాయమైన ఆదేశాలుంటాయి, అవి ధర్మం మరియు సన్మార్గం వైపునకు దారి చూపుతాయి.

4 గ్రంథ ప్రజలు (యూదులు, క్రైస్తవులు) సత్య ప్రవక్త అన్న విషయంలో విభేదించేవారు కాదు. ఎందుకనగా వారు ఆయన లక్షణాలను తమ గ్రంథాలలో చదివే వారు. కాని ఆయనే ఈ ప్రవక్త (ఎవరి గురించైతే తౌరాత్, ఇంజీల్ లో వాగ్దానం చేయబడినదో) అని స్పష్టమైపోయిన తర్వాత తిరస్కరించారు.

5 సర్వ ధర్మాల్లో కేవలం ఇదే ఆదేశం ఇవ్వబడినది: ఆరాధన కేవలం అల్లాకు మాత్రమే ప్రత్యేకించాలి, తమ ఆరాధనల ద్వారా ఆయన సంతుష్టతను కోరు కోవాలి. బహుదైవారాధనను త్యజించి విశ్వాసం వైపుకు మరలాలి. నమాజు స్థాపించాలి, విధిదానం (జకాత్) చెల్లించాలి. ఇదే స్థిరమైన, సవ్యమైన ఇస్లాం ధర్మ మార్గం.

إِنَّ ٱلَّذِينَ كَفَرُواْ مِنۡ أَهۡلِ ٱلۡكِتَٰبِ وَٱلۡمُشۡرِكِينَ فِي نَارِ جَهَنَّمَ خَٰلِدِينَ فِيهَآۚ

أُوْلَٰٓئِكَ هُمْ شَرُّ ٱلْبَرِيَّةِ ﴿٦﴾ إِنَّ ٱلَّذِينَ ءَامَنُوا۟ وَعَمِلُوا۟ ٱلصَّٰلِحَٰتِ أُوْلَٰٓئِكَ هُمْ
خَيْرُ ٱلْبَرِيَّةِ ﴿٧﴾ جَزَآؤُهُمْ عِندَ رَبِّهِمْ جَنَّٰتُ عَدْنٍ تَجْرِى مِن تَحْتِهَا ٱلْأَنْهَٰرُ
خَٰلِدِينَ فِيهَآ أَبَدًا رَّضِىَ ٱللَّهُ عَنْهُمْ وَرَضُوا۟ عَنْهُ ذَٰلِكَ لِمَنْ خَشِىَ رَبَّهُۥ ﴿٨﴾

6 యూదులు, క్రైస్తవులు మరియు బహుదైవారాధకు ల్లోని అవిశ్వాసులకు శిక్ష నరకాగ్నియే, అందులో వారు సదా ఉంటారు. వారు సర్వ సృష్టిలో కెల్లా అతి చెడ్డవారు.

7 ఎవరైతే అల్లాహ్ ను సత్యంగా నమ్మారో, ఆయన ప్రవక్తను అనుసరించారో, సత్కార్యాలు చేశారో వారే సర్వసృష్టిరాసులలో అతి ఉత్తములు.

8 ప్రళయదినాన వారి ప్రతిఫలంగా శాశ్వత నివాస స్థలాలుగా అందమైన స్వర్గవనాలుంటాయి. వారి భవనాల క్రింది నుండి సెలయేళ్ళు పారుతూ ఉంటాయి. అల్లాహ్ వారితో ప్రసున్నుడయ్యాడు అందుకే వారి సత్కార్యాలను స్వీకరించాడు. వారు కూడా ఆయనతో సంతుష్టులవుతారు. వారు తమ ప్రభువుకు భయపడటం వల్ల, అవిధేయతకు దూరంగా ఉండటం వల్ల ఈ ఉత్తమ స్థానంతో సత్కరించాడు.

## 99- సూరతుజ్ జల్ జల

إِذَا زُلْزِلَتِ ٱلْأَرْضُ زِلْزَالَهَا ﴿١﴾ وَأَخْرَجَتِ ٱلْأَرْضُ أَثْقَالَهَا ﴿٢﴾ وَقَالَ ٱلْإِنسَٰنُ مَا لَهَا ﴿٣﴾
يَوْمَئِذٍ تُحَدِّثُ أَخْبَارَهَا ﴿٤﴾ بِأَنَّ رَبَّكَ أَوْحَىٰ لَهَا ﴿٥﴾ يَوْمَئِذٍ يَصْدُرُ ٱلنَّاسُ أَشْتَاتًا لِّيُرَوْا۟
أَعْمَٰلَهُمْ ﴿٦﴾ فَمَن يَعْمَلْ مِثْقَالَ ذَرَّةٍ خَيْرًا يَرَهُۥ ﴿٧﴾ وَمَن يَعْمَلْ مِثْقَالَ ذَرَّةٍ شَرًّا يَرَهُۥ ﴿٨﴾

1-3 భూమి తీవ్రమైన ప్రకంపనలతో కంపింపజేయ బడినప్పుడు. అది తన లోపల ఉన్న మృతులను, ఖనిజాలను బైటికి తీసి వేయునప్పుడు. అప్పుడు మనిషి గాంభీర్యంతో ఇలా అంటాడు: దీనికి ఏమైంది?

4 5 భూమి తన మీద చేయబడిన మంచి, చెడు గురించి ప్రళయదినాన తెలుపుతుంది. దాని మీద చేయబడిన కర్మల గురించి తెలుపాలని దానికి అల్లాహ్ ఆదేశమిచ్చి ఉంటాడు.

6 ఆ రోజు ప్రజలు లెక్కలు తీసుకో బడటానికి గుంపులు గుంపులుగా వెళతారు. వారు చేసిన మంచి, చెడు కర్మలు అల్లాహ్ వారికి చూపిస్తాడు. వాటి ఫలితం కూడా ఇస్తాడు.

7 8 రవ్వంత మంచి ఎవరైనా చేసినా దాని ఫలితం అతడు ప్రళయదినాన చూస్తాడు. మరెవరైనా రవ్వంత చెడు చేసినా దాని శిక్ష ప్రళయదినాన చవి చూస్తాడు.

## 100- సూరతుల్ ఆదియాత్

وَٱلْعَٰدِيَٰتِ ضَبْحًا ﴿١﴾ فَٱلْمُورِيَٰتِ قَدْحًا ﴿٢﴾ فَٱلْمُغِيرَٰتِ صُبْحًا ﴿٣﴾ فَأَثَرْنَ بِهِۦ
نَقْعًا ﴿٤﴾ فَوَسَطْنَ بِهِۦ جَمْعًا ﴿٥﴾ إِنَّ ٱلْإِنسَٰنَ لِرَبِّهِۦ لَكَنُودٌ ﴿٦﴾ وَإِنَّهُۥ عَلَىٰ ذَٰلِكَ
لَشَهِيدٌ ﴿٧﴾ وَإِنَّهُۥ لِحُبِّ ٱلْخَيْرِ لَشَدِيدٌ ﴿٨﴾ أَفَلَا يَعْلَمُ إِذَا بُعْثِرَ مَا فِى ٱلْقُبُورِ ﴿٩﴾
وَحُصِّلَ مَا فِى ٱلصُّدُورِ ﴿١٠﴾ إِنَّ رَبَّهُم بِهِمْ يَوْمَئِذٍ لَّخَبِيرٌۢ ﴿١١﴾

1 అల్లాహ్ మార్గంలో శత్రువుల వైపు వాగార్చుతూ, రివ్వున దూసుకు పోయే గుర్రాల ప్రమాణం చేస్తున్నాడు. సృష్టిరాసులు మాత్రం అల్లా తప్ప ఇంకేవరిపైనా ప్రమాణం చేయకూడదు.

2 వేగంగా పరుగిడుతుండగా గట్టి డెక్కల (రాకడి)తో నిప్పురవ్వలను చెరిగే గుర్రాల సాక్షిగా.

3 ప్రభాత సమయాన శత్రువులపై దాడి చేసే అశ్వాల సాక్షిగా.

4 వేగంగా పరుగిడుతుండడం వల్ల దుమ్ము లేపుతూ

5 ఆ గుర్రాలు తమ స్వారీలతో శత్రుసైనిక పంక్తుల మధ్యలోకి దూసుకు వెళ్తాయి.
6 - 8 నిశ్చయంగా మానవుడు తన ప్రభువు వరాల పట్ల మహాకృతఘ్నుడు. స్వయంగా అతను తాను కృతఘ్నుడు అని ఒప్పుకుంటున్నాడు. మానవుడు సిరిసంపదలను చాలా తీవ్రంగా ప్రేమిస్తాడు.
9 అల్లాహ్ మృతులను లెక్క తీసుకొనుటకు, ప్రతిఫల మిచ్చుటకు సమాధుల నుండి లేపుతున్నప్పుడు అతని గురించి వీక్షిస్తున్నదేమిటో మనిషికి తెలియదా?
10 గుండెల్లోని మంచి, చెడుల గుట్టును రట్టుచేయబడి నప్పుడు.
11 నిశ్చయంగా మీ ప్రభువు ఆ రోజు మిమ్మల్ని మీ కర్మలను గురించి చాలా సూక్ష్మంగా ఎరిగి ఉంటాడు, ఆయన ముందు వాటిలో ఏదీ దాగి ఉండదు.

# 101- సూరతుల్ ఖారిఆ

ٱلْقَارِعَةُ ۝١ مَا ٱلْقَارِعَةُ ۝٢ وَمَآ أَدْرَىٰكَ مَا ٱلْقَارِعَةُ ۝٣
يَوْمَ يَكُونُ ٱلنَّاسُ كَٱلْفَرَاشِ ٱلْمَبْثُوثِ ۝٤ وَتَكُونُ ٱلْجِبَالُ كَٱلْعِهْنِ ٱلْمَنفُوشِ ۝٥
فَأَمَّا مَن ثَقُلَتْ مَوَٰزِينُهُۥ ۝٦ فَهُوَ فِى عِيشَةٍ رَّاضِيَةٍ ۝٧
وَأَمَّا مَنْ خَفَّتْ مَوَٰزِينُهُۥ ۝٨ فَأُمُّهُۥ هَاوِيَةٌ ۝٩ وَمَآ أَدْرَىٰكَ مَا هِيَهْ ۝١٠ نَارٌ حَامِيَةٌۢ ۝١١

1 తన తీవ్ర భయంకర పరిస్థితులతో ప్రజల హృదయాలను బాది పారేసే 'ఖారిఆ' (ప్రళయం).
2 ఆ ఖారిఆ అంటేమిటి?
3 దాని గురించి నీకు తెలియజేసిందేమిటి?
4 ఆ రోజు ప్రజలు అధిక సంఖ్యలో, చెల్లాచెదురై మంటలో పడే దీపపు పురుగుల్లా అయిపోతారు.
5 పర్వతాలు రంగు రంగుల ఏకిన ఉన్ని వలె అయిపోతాయి ఆ పిదప అవి ధూళిగా అయిపోయి నశించి పోతాయి.
6 7 ఎవరి సత్కార్యాల త్రాసు మ్రొగ్గి ఉంటుందో, అతను స్వర్గంలో తనకిష్టమైన జీవితంలో ఉంటాడు.
8 9 ఎవరి సత్కార్యాల త్రాసు తేలికగా, పాపాల త్రాసు బరువుగా ఉంటుందో అతని స్థానం నరకం.
10 ప్రవక్తా! నీకేమి తెలుసు? ఆ హావియ ఏమిటో?
11 అది చాలా రగిల్చబడి తీవ్రమైన వేడితో కూడుకన్న అగ్ని.

# 102- సూరతుత్ తకాసుర్

أَلْهَىٰكُمُ ٱلتَّكَاثُرُ ۝١ حَتَّىٰ زُرْتُمُ ٱلْمَقَابِرَ ۝٢ كَلَّا سَوْفَ تَعْلَمُونَ ۝٣
ثُمَّ كَلَّا سَوْفَ تَعْلَمُونَ ۝٤ كَلَّا لَوْ تَعْلَمُونَ عِلْمَ ٱلْيَقِينِ ۝٥ لَتَرَوُنَّ ٱلْجَحِيمَ ۝٦
ثُمَّ لَتَرَوُنَّهَا عَيْنَ ٱلْيَقِينِ ۝٧ ثُمَّ لَتُسْـَٔلُنَّ يَوْمَئِذٍ عَنِ ٱلنَّعِيمِ ۝٨

1 అధిక ధనసంతానాలు పొందాలన్న కాంక్ష మిమ్మల్ని అల్లాహ్ విధేయత నుండి ఏమరుపాటులో పడవేసింది.
2 చివరికి మీరు సమాధుల వరకు చేరుకొని, అందులో ఖననం అయ్యే వరకు ఇదే పరిస్థితి ఉంది.
3 అధిక ధన కాంక్ష మిమ్మల్ని ఏమరుపాటులో ఈ విధంగా గురి చేయక పోతే పరలోక గృహమే మేలైనది అని సమీపంలో మీకు తెలుస్తుంది.
4 మళ్ళీ జాగ్రత్తగా ఉండండి! సమీపంలో మీరు మీ ఏమరుపాటు పర్యవసానం తెలుసుకుంటారు.

(5) - (8) అధిక ధన కాంక్ష మిమ్మల్ని ఏమరుపాటులో ఈ విధంగా గురిచేయకపోతే మీరు కచ్చిత జ్ఞానంతో తెలుసుకొని భయపడి ఉండేవారు. వినాశం నుండి తమను తాము కాపాడుకోనుటకు తొందరపడేవారు. మీరు తప్పకుండా నరకాన్ని చూసి ఉంటారు. ఏలాంటి సందేహం లేకుండా మీరు దానిని చూసి ఉంటారు. మళ్ళీ ప్రళయదినాన సర్వ రకాల అనుగ్రహాల గురించి ప్రశ్నించబడతారు.

## 103- సూరతుల్ అస్ర్

وَٱلْعَصْرِ ۝١ إِنَّ ٱلْإِنسَٰنَ لَفِى خُسْرٍ ۝٢ إِلَّا ٱلَّذِينَ ءَامَنُوا۟ وَعَمِلُوا۟ ٱلصَّٰلِحَٰتِ وَتَوَاصَوْا۟ بِٱلْحَقِّ وَتَوَاصَوْا۟ بِٱلصَّبْرِ ۝٣

(1) మనిషి వినాశం మరియు నష్టంలో ఉన్నాడని అల్లాహ్ కాలం ప్రమాణం చేసి చెబుతున్నాడు. (సృష్టిరాసులు అల్లాయేతరుల ప్రమాణం చేయడం యోగ్యం కాదు. అల్లాయేతరులపై ప్రమాణం షిర్క్ అవుతుంది).
(2) కాని అల్లాహ్ ను విశ్వసించిన వారు, సత్కార్యాలు చేసినవారు, ధర్మంపై, అల్లాహ్ విధేయతపై నిలకడగా ఉండాలని మరియు సహనం వహించాలని పరస్పరం హితోపదేశం చేసుకునేవారు (నష్టం, వినాశనంలో లేరు)

## 104- సూరతుల్ హుమజ

وَيْلٌ لِّكُلِّ هُمَزَةٍ لُّمَزَةٍ ۝١ ٱلَّذِى جَمَعَ مَالًا وَعَدَّدَهُۥ ۝٢ يَحْسَبُ أَنَّ مَالَهُۥٓ أَخْلَدَهُۥ ۝٣ كَلَّا ۖ لَيُنۢبَذَنَّ فِى ٱلْحُطَمَةِ ۝٤ وَمَآ أَدْرَىٰكَ مَا ٱلْحُطَمَةُ ۝٥ نَارُ ٱللَّهِ ٱلْمُوقَدَةُ ۝٦ ٱلَّتِى تَطَّلِعُ عَلَى ٱلْأَفْـِٔدَةِ ۝٧ إِنَّهَا عَلَيْهِم مُّؤْصَدَةٌ ۝٨ فِى عَمَدٍ مُّمَدَّدَةٍۭ ۝٩

(1) ప్రజల పరోక్షనింద చేస్తూ, వారి లోపాలు ఎంచే ప్రతి ఒక్కనికి కీడు, వినాశం ఉంది.
(2) ధనం పోగు చేసి దానిని లెక్క పెట్టుకుంటూ ఉండడమే అతని ధ్యేయం.
(3) తాను కూడబెట్టుకున్న ఈ ధనం అతడ్ని ఎల్లకాలం ఇహంలో ఉండుటకు, ప్రళయదినాన లెక్క నుండి తప్పించుకొనుటకు పనికస్తుందన్న నమ్మకం అతనికి ఉందా?
(4) అతను భావించినట్లు ఎంతమాత్రం కాదు, తనలో వచ్చిపడిన ప్రతి దానిని తుత్తునియలు చేసి వేసే నరకంలో అతను వేయబడతాడు.
(5) ప్రవక్తా! నరక వాస్తవికత నీకేమి తెలుసు?
(6) (7) అది రగిలించబడిన అల్లాహ్ అగ్ని, దాని తీవ్రత శరీరాల లోపలి గుండెలకు చేరుతుంది.
(8) (9) వారు ఆ నరకంలో నుండి బయటకు వెళ్ళకుండా చాలా పొడగాటి సంకెళ్ళు, పట్టాలలో బంధింపబడి ఉంటారు.

## 105- సూరతుల్ ఫీల్

أَلَمْ تَرَ كَيْفَ فَعَلَ رَبُّكَ بِأَصْحَٰبِ ٱلْفِيلِ ۝١ أَلَمْ يَجْعَلْ كَيْدَهُمْ فِى تَضْلِيلٍ ۝٢ وَأَرْسَلَ عَلَيْهِمْ طَيْرًا أَبَابِيلَ ۝٣ تَرْمِيهِم بِحِجَارَةٍ مِّن سِجِّيلٍ ۝٤ فَجَعَلَهُمْ كَعَصْفٍ مَّأْكُولٍۭ ۝٥

(1) ప్రవక్తా! నీ ప్రభువు ఏనుగులవారు అంటే అబ్రహా మరియు అతని సైన్యం శుభప్రదమైన కాబా గృహాన్ని కూలగొట్టడానికి వచ్చిన వారి పట్ల ఎలా వ్యవహరించాడో నీకు తెలియదా?
(2) వారు ఏ కీడును గురించి కుట్రపన్నారో దానిని భగ్నం, వృధాగా చేయలేదా?
(3) (4) ఆయన వరుసతీరిన గుంపుల్లో పక్షులను వారిపై పంపాడు, అవి వారిపై మట్టితో తయారైన కంకరరాళ్ళను రువ్వసాగాయి.

5 అల్లాహ్ వారిని కూల గొట్టి పశువులు తిని పారేసిన ఎండిన ఆకుల (పొట్టు) మాదిరిగా వారిని చేసేశాడు.

## 106- సూరతు ఖురైష్

لِإِيلَٰفِ قُرَيۡشٍ ١ إِۦلَٰفِهِمۡ رِحۡلَةَ ٱلشِّتَآءِ وَٱلصَّيۡفِ ٢
فَلۡيَعۡبُدُواْ رَبَّ هَٰذَا ٱلۡبَيۡتِ ٣ ٱلَّذِيٓ أَطۡعَمَهُم مِّن جُوعٖ وَءَامَنَهُم مِّنۡ خَوۡفِۭ ٤

1 2 అల్లాహ్ యొక్క రక్షణ మరియు ఆయన కరుణతో ఖురైష్ వారు ప్రయాణాలు చేయగలుగు తున్నారు మరియు దానికి అలవాటు పడ్డారు, చలికాలంలో యమన్ మరియు వేసవికాలంలో సిరియాకు క్రమబద్ధంగా ప్రయాణం చేస్తున్నారు. వారి ప్రయోజనాలు సక్రమంగా పూర్తవు తున్నాయి.

3 కనుక వారు కృతజ్ఞత చెల్లించుకోవాలి, ఏ కాబా గృహ సంబంధంతో వారు గౌరవం పొందారో దానికి ప్రభువైన అల్లాహ్ యొక్క ఆరాధన చేయాలి. ఆ ఆరాధన స్వచ్ఛంగా ఆయనకే చేయాలి. ఆయన్ని ఆరాధనలో అద్వితీయునిగా నమ్మాలి.

4 తీవ్రంగా ఆకలి కలిగినప్పుడు ఆయనే మీకు తినిపించాడు. భయాందోళనల సందర్భంగా ఆయనే మీకు రక్షణ మరియు ప్రశాంతత ప్రసాదించాడు.

## 107- సూరతుల్ మాఊస్

أَرَءَيۡتَ ٱلَّذِي يُكَذِّبُ بِٱلدِّينِ ١ فَذَٰلِكَ ٱلَّذِي يَدُعُّ ٱلۡيَتِيمَ ٢ وَلَا يَحُضُّ عَلَىٰ
طَعَامِ ٱلۡمِسۡكِينِ ٣ فَوَيۡلٞ لِّلۡمُصَلِّينَ ٤ ٱلَّذِينَ هُمۡ عَن صَلَاتِهِمۡ سَاهُونَ ٥
ٱلَّذِينَ هُمۡ يُرَآءُونَ ٦ وَيَمۡنَعُونَ ٱلۡمَاعُونَ ٧

1 చనిపోయిన తర్వాత లేపబడటం, ప్రతిఫలం పొందడాన్ని తిరస్కరించే వ్యక్తి పరిస్థితి మీరు గమనించారా?

2 అతడే తన పాషాణ హృదయ కారణంగా అనాధను అతని హక్కు ఇవ్వకుండా కఠినంగా తరిమి కొట్టేవాడు.

3 అతడు నిరుపేదలకు అన్నం పెట్టండని ఇతరులను ప్రోత్సహించేవాడు కాదు. ఇతను స్వయంగా ఎలా అనాథకు అన్నం పెడతాడు?

4 5 తమ నమాజు పట్ల అశ్రద్ధ వహించేవారికి కఠిన శిక్ష గలదు. వారు వాటిని సమయ పాలనతో, ఉత్తమరీతిలో పాటించరు.

6 ఎవరు బాహ్యంగా సత్కార్యాలు చేస్తూ ప్రజలు చూడాలని గోరుతారో, ప్రదర్శనా బుద్ధిని ప్రదర్శిస్తారో వారికి కూడా కఠిన శిక్ష గలదు.

7 మరియు ప్రజలకు సామాన్య ఉపకారం కూడా నిరాకరించే వారు ఇటు తమ ప్రభువు పట్ల సరైన వ్యవహారం లేకపోగా అటు సృష్టిరాసుల పట్ల కూడా ఉపకారం చేసినవాళ్ళూ కారు.

## 108- సూరతుల్ కౌసర్

إِنَّآ أَعۡطَيۡنَٰكَ ٱلۡكَوۡثَرَ ١ فَصَلِّ لِرَبِّكَ وَٱنۡحَرۡ ٢ إِنَّ شَانِئَكَ هُوَ ٱلۡأَبۡتَرُ ٣

1 ప్రవక్తా! మేము మీకు ఇహపరాల సర్వ రకాల మేళ్ళు ప్రసాదించాం. వాటిలో ఒకటి స్వర్గంలో ప్రాప్తమయ్యే కౌసర్ నదీ. దాని ఇరు వైపులా బోలుగా ఉండే ముత్యాల గుడారాలు ఉంటాయి. దాని మట్టి కస్తూరిదై ఉంటుంది.

2 మీ నమాజులన్నీ మీ ప్రభువుకే ప్రత్యేకించి చేయండి, జంతువు కూడా ఆయన కొరకు, ఆయన పేరు చెప్పి జిబహ్ చేయండి.

(3) నిశ్చయంగా మీకు మరియు మీ సందేశానికి శత్రువైన వాడే నామరూపాలు లేకుండా, పేరు మరియు వారసత్వం లేకుండా పోతాడు, అన్ని రకాల మేళ్లను కోల్పోతాడు.

## 109- సూరతుల్ కాఫిరూన్

قُلۡ يَـٰٓأَيُّهَا ٱلۡكَـٰفِرُونَ ﴿١﴾ لَآ أَعۡبُدُ مَا تَعۡبُدُونَ ﴿٢﴾
وَلَآ أَنتُمۡ عَـٰبِدُونَ مَآ أَعۡبُدُ ﴿٣﴾ وَلَآ أَنَا۠ عَابِدٞ مَّا عَبَدتُّمۡ ﴿٤﴾
وَلَآ أَنتُمۡ عَـٰبِدُونَ مَآ أَعۡبُدُ ﴿٥﴾ لَكُمۡ دِينُكُمۡ وَلِيَ دِينِ ﴿٦﴾

(1) ప్రవక్తా! అల్లాహ్ ను ఆయన ప్రవక్తను తిరస్కరించిన వానికి చెప్పండిః ఓ అల్లాహ్ ను తిరస్కరించిన వారలారా!
(2) మీరు ఆరాధిస్తున్న భూటకపు విగ్రహాలను నేను ఆరాధించను.
(3) నేను ఆరాధిస్తున్న ఏకైక ఆరాధ్యుడిని మీరూ ఆరాధించరు. ఆయనే అల్లాహ్, సర్వ లోకాలకు ప్రభువు, ఆరాధనలకు ఏకైక ఆరాధ్యుడు.
(4) మీరు ఆరాధిస్తున్న విగ్రహాలు, భూటకపు దేవతలను నేను ఆరాధించేవాడిని కాను.
(5) నేను ఆరాధిస్తున్న ఆయనను మీరు ఇక ముందు కూడా ఆరాధించలేరు. ఈ ఆయతులు ముష్రికుల లోని కొందరి ప్రత్యేక వ్యక్తుల గురించి అవతరించాయి. వారు ఎన్నటికీ విశ్వసించేవారు కారని అల్లాహ్ కు ముందే తెలుసు.
(6) మీరు మొండిగా అనుసరిస్తున్న మీ ధర్మం మీకు మరియు నా ధర్మం నాకు, దాని తప్ప మరే ధర్మాన్ని నేను కోరుకోను.

## 110- సూరతున్నస్ర్

إِذَا جَآءَ نَصۡرُ ٱللَّهِ وَٱلۡفَتۡحُ ﴿١﴾ وَرَأَيۡتَ ٱلنَّاسَ يَدۡخُلُونَ فِي دِينِ ٱللَّهِ أَفۡوَاجٗا ﴿٢﴾
فَسَبِّحۡ بِحَمۡدِ رَبِّكَ وَٱسۡتَغۡفِرۡهُۚ إِنَّهُۥ كَانَ تَوَّابَۢا ﴿٣﴾

(1) ప్రవక్తా! ఖురైష్ పై మీకు ఆధిపత్యం, పూర్తి సహాయం అంది మక్కా విజయం ప్రాప్తమైనప్పుడు.
(2) అనేక మంది ఇస్లాంలో గుంపులు గుంపులుగా చేరుతున్నప్పుడు నీవు చూసినప్పుడు.
(3) మీరు అధికంగా అల్లాహ్ యొక్క ప్రశంసలతో పాటు పవిత్రతను కొనిఆడుతూ పాపాల మన్నింపుకై అర్థిస్తూ (సుబ్ హానల్లాహ్, అల్ హందులిల్లాహ్, అస్తగ్ ఫిరుల్లాహ్ అంటూ) మీ ప్రభువును కలుసు కోవటానికి సిద్ధంగా ఉండండి. నిశ్చయంగా ఆయన పవిత్రతను కొనియాడే, క్షమాపణ కోరేవారిని మన్నించేవాడు. వారిని కరుణించి వారి తౌబాను అంగీకరిస్తాడు.

## 111- సూరతుల్ మసద్

تَبَّتۡ يَدَآ أَبِي لَهَبٖ وَتَبَّ ﴿١﴾ مَآ أَغۡنَىٰ عَنۡهُ مَالُهُۥ وَمَا كَسَبَ ﴿٢﴾ سَيَصۡلَىٰ نَارٗا
ذَاتَ لَهَبٖ ﴿٣﴾ وَٱمۡرَأَتُهُۥ حَمَّالَةَ ٱلۡحَطَبِ ﴿٤﴾ فِي جِيدِهَا حَبۡلٞ مِّن مَّسَدِۭ ﴿٥﴾

(1) అబూ లహబ్ రెండు చేతులూ నష్టానికి గురి అయ్యాయి. ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను బాధ కలిగించి అభాగ్యుడయ్యాడు. దీంతో అబూ లహబ్ పూర్తిగా నష్టంలో కూరుకుపోయాడని స్పష్టం అయ్యింది.
(2) అతనికి అతని ధనసంతానాలు ఏ మాత్రం పనికి రాలేవు. అల్లాహ్ శిక్ష వచ్చినప్పుడు అవి అతడ్ని ఏమీ కాపాడలేవు.
(3) (4) భగభగ మండే అగ్నిలో అతడూ ప్రవేశిస్తాడు, మరియు అతని భార్యా ప్రవేశిస్తుంది. ఆమె ముళ్ళు ఎత్తు కొచ్చి ప్రవక్త దారిలో వేస్తూ ఆయనకు బాధ కలిగించేది.

5 దాని మెడలో గట్టిగా పేనిన (ఖర్జూరపు ఆకుల) ఒక త్రాడు ఉంటుంది. దాని ఆధారంగా దానిని లేపబడి నరకంలో వేయ బడుతుంది, నరక పాతాళంలో విసిరివేయ బడుతుంది.

## 112- సూరతుల్ ఇఖ్లాస్

قُلۡ هُوَ ٱللَّهُ أَحَدٌ ١ ٱللَّهُ ٱلصَّمَدُ ٢ لَمۡ يَلِدۡ وَلَمۡ يُولَدۡ ٣ وَلَمۡ يَكُن لَّهُۥ كُفُوًا أَحَدُۢ ٤

1 ప్రవక్తా చెప్పండి: ఆయన అల్లాహ్ ఆయన ఉలూహియత్ (ఆరాధనలకు అర్హత), రుబూబియత్ (సృష్టించుట, పోషించుట, నిర్వహణ) మరియు తన సుందర నామాలు, ఉత్తమగుణాల్లో అద్వితీయుడు. వీటిలో ఆయనకు ఎవడూ భాగస్వామి లేడు.
2 సర్వ అవసరాలు పూర్తి అవడానికి మరియు కోరికలు తీరడానికి ఆయన ఒక్కడినే ఉద్దేశపూర్వకం గా పిలువబడుతుంది.
3 ఆయనకు భార్యాపిల్లలు, తల్లిదండ్రులు లేరు.
4 ఆయన నామాల్లో, గుణాల్లో, కార్యాల్లో సృష్టిలో నుండి ఎవడూ ఆయనను పోలినవాడు లేడు.

## 113- సూరతుల్ ఫలఖ్

قُلۡ أَعُوذُ بِرَبِّ ٱلۡفَلَقِ ١ مِن شَرِّ مَا خَلَقَ ٢ وَمِن شَرِّ غَاسِقٍ إِذَا وَقَبَ ٣
وَمِن شَرِّ ٱلنَّفَّٰثَٰتِ فِي ٱلۡعُقَدِ ٤ وَمِن شَرِّ حَاسِدٍ إِذَا حَسَدَ ٥

1 ప్రవక్త చెప్పండి: నేను ప్రాతఃకాలపు ప్రభువు శరణులో, రక్షణలో వస్తున్నాను.
2 సర్వ సృష్టి కీడు నుండి వాటి హానీ బాధ నుండి.
3 కటిక చీకటి క్రమ్ముకున్నప్పటి రాత్రి కీడు నుండి. ఇంకా రాత్రిలోని చెడులు, బాధ కలిగించే వాటి నుండి
4 చేతబడి ఉద్దేశ్యంతో ముడులలో ఊదే మంత్రగాళ్ళ కీడు నుండి,
5 ప్రజలకు అల్లాహ్ ప్రసాదించిన వరాలపై ఈర్ష్యాపరుడు ఈర్ష్య చెంది, అవి అతని నుండి నశించి పోవాలని కోరినప్పటి కీడు నుండి.

## 114- సూరతున్నాస్

قُلۡ أَعُوذُ بِرَبِّ ٱلنَّاسِ ١ مَلِكِ ٱلنَّاسِ ٢ إِلَٰهِ ٱلنَّاسِ ٣ مِن شَرِّ ٱلۡوَسۡوَاسِ
ٱلۡخَنَّاسِ ٤ ٱلَّذِي يُوَسۡوِسُ فِي صُدُورِ ٱلنَّاسِ ٥ مِنَ ٱلۡجِنَّةِ وَٱلنَّاسِ ٦

1 ప్రవక్త చెప్పండి: నేను ప్రజల ప్రభువు, ప్రేరేపణల కీడును కొట్టిపారేయడంలో ఏకైక శక్తిగలవాడైన వాని శరణులో వస్తున్నాను, రక్షణ కోరుతున్నాను.
2 ఆయన ప్రజల చక్రవర్తి. వారి సర్వ వ్యవహారాల్లో మార్పులు చేసేవాడు. వారి అక్కర ఏ మాత్రం లేనివాడు.
3 ప్రజల ఆరాధ్యుడు ఆయన తప్ప సత్య ఆరాధ్యుడు మరొకడు లేడు.
4 షైతాన్ కీడు నుండి. అతను మనిషి ఏమరుపాటులో ప్రేరేపణ కలగజేస్తాడు, అతను అల్లాహ్ ను స్మరించేటప్పుడు దాగిపోతాడు, దూరమై పోతాడు.
5 అతడు ప్రజల హృదయాల్లో అనుమానాలు, కీడు కలుగ జేస్తాడు.
6 ఆ షైతానులు జిన్నాతులోనూ ఉన్నారు, మానవుల్లో ఉన్నారు.

# ముస్లిం జీవితంలోని అతి ముఖ్య ప్రశ్నలు

**1. ముస్లిం తన విశ్వాస విషయాల్ని ఎక్కడి నుండి ఎన్నుకోవాలి?** అల్లాహ్ గ్రంథమైన ఖుర్ఆన్ మరియు ప్రవక్త గారి సహీ సున్నతుల ద్వారా వీటిని ఎన్నుకోవాలి. ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) తనకు తానుగా అంటే తన ఇష్టప్రకారం ఉపదేశించరు, అది (ఆయన పలుకులు) ఆయన వైపునకు పంపబడుతున్న దైవవాణి మాత్రమే. **ఖుర్ఆన్ మరియు సున్నతులను ప్రవక్త సహచరులు** (రదియల్లాహు అన్హుమ్) మరియు సలఫె సాలిహీన్ ఏ విధంగా అర్థం చేసుకున్నారో అలాగే అర్థం చేసుకోవాలి.

**2. విభేదాలు ఏర్పడినప్పుడు పరిష్కారం కొరకు మనం ఎటు వైపు మరలాలి?** సత్యధర్మ ఏకోపాసన ఇస్లామీయ ధర్మాజ్ఞల వైపునకు మరలుదాము. ఈ ఆదేశమే ఖుర్ఆన్ దివ్యగ్రంథం మరియు సహీహ్ హదీసుల్లో ఉన్నది. ఖుర్ఆన్ లోని అల్లాహ్ ఆదేశం : **"ఏ విషయంలోనైనా మీ మధ్య వివాదం తలెత్తితే దానిని అల్లాహ్ మరియు ప్రవక్త వైపుకు మరల్చండి"**. (నిసా 4:59).

**ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ఉపదేశించారు:**"నేను మీ మధ్య రెండు విషయాలు వదలివెళ్తున్నాను, మీరు ఆ రెండిటిని పటిష్టంగా పట్టుకున్నంత వరకు మార్గభ్రష్టత్వానికి గురికారుః ఒకటి అల్లాహ్ గ్రంథం రెండవది ఆయన ప్రవక్త సున్నత్. (ముఅత్తా)

**3. ప్రళయదినాన మోక్షం పొందే వర్గం ఏదీ?** ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు : "**నా సమాజం (ఉమ్మత్) డెబ్బై మూడు వర్గాల్లో చీలిపోతుంది, వారిలో కేవలం ఒక్క వర్గం తప్ప అందరూ నరకం పాలవుతారు". అప్పుడు "ఆ ఒక్క వర్గం వారెవరు?" అని సహచరులు ప్రశ్నించగా, "దేనిపైనైతే నేనూ మరియు నా సహచరులూ ఉన్నామో (ఆ మార్గాన్ని అవలభిస్తున్న వారు)" అని సమాధానమిచ్చారు**. (అహ్మద్). ప్రవక్త మరియు ఆయన సహచరులు ఏ మార్గం పై నడిచినారో ఆ మార్గమే సన్మార్గం. అదే ధర్మమైనది, సత్యమైనది. అందుకే నీవు మోక్షం మరియు కర్మల స్వీకరణ కోరుకుంటే అదే మార్గాన్ని అవలంభించు, ధర్మంలో కొత్త పోకడలు సృష్టించకుండా జాగ్రత్త పడు.

**4. సత్కార్యాలు అంగీకరంపబడానికి షరుతులేమిటి? 1) అల్లాహ్ పై విశ్వాసం మరియు ఆయన ఏకత్వం (తౌహీద్) పై విశ్వాసం:** షిర్క్ చేసేవాని (అల్లాహ్ కు సాటి కల్పించేవాని) కర్మలు స్వీకరింపబడవు. **2) ఇఖ్లాస్ (చిత్తశుద్ధి):** అంటే **సత్కార్యాలు** కేవలం అల్లాహ్ ప్రసన్నత, సంతుష్ఠత కొరకు మాత్రమే చేయాలి. **3) సత్కార్యాలలో ప్రవక్త (స) పద్ధతిని అనుసరించుట:** అంటే ప్రవక్త(స) చూపిన విధంగానే ఆ సత్కార్యాలు చేయాలి. పైమూడిట్లో ఏ ఒక్కటి లోపించినా ఆ సత్కార్యం రద్దు అయిపోతుంది (అంగీకరింపబడదు). అల్లాహ్ ఆదేశం: **"వారు (ప్రాపంచిక జీవితంలో) చేసిన కర్మలను ఎగిరే దుమ్ము, ధూళిలా మార్చేశాం"**.(25-58:56).

**5. ఇస్లాం ధర్మంలో ఎన్ని దశలు ఉన్నాయి?** ఇస్లాం ధర్మంలో మూడు దశలు ఉన్నాయి - అవి 1. అల్ ఇస్లాం 2. అల్ ఈమాన్ మరియు 3. అల్ ఇహ్సాన్.

**6. అల్ ఇస్లాం అంటే ఏమిటి? దాని మూలస్థంభాలెన్ని? అల్ ఇస్లాం** అంటే అల్లాహ్ ఏకత్వాన్ని నమ్ముతూ, స్వయంగా అల్లాహ్ కు సమర్పించుకోవడం, ఆయనకు విధేయత చూపడం, ఆయనకు సాటి లేదా భాగస్వామ్యం కల్పించే వారితో సంబంధాలు తెంచుకోవడం. దాని మూలస్థంభాలు - ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఐదింటి గురించి ఇలా బోధించారు: **1) కేవలం అల్లాహ్ తప్ప సత్యమైన ఆరాధ్యుడు లేడని,**

**ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) అల్లాహ్ యొక్క సత్యమైన ప్రవక్త అని సాక్ష్యమిచ్చుట, 2) నమాజు స్థాపించుట, 3) జకాత్ (విధిదానం) చెల్లించుట, 4) కాబా గృహం వద్దకు వెళ్ళి హజ్ చేయుట మరియు 5) రమదాను మాసమంతా ఉపవాసాలుండుట**. (బుఖారి, ముస్లిం).

**7. అల్ ఈమాన్ (విశ్వాసం) అంటే ఏమిటి? దాని మూల స్థంభాలెన్ని?** అల్ ఈమాన్ అంటే మనస్పూర్తిగా నమ్మకం, ఈమాన్ ను నోటితో ఉచ్ఛరించడం మరియు ఆచరించడం. మనసా, వాచా, కర్మా అల్లాహ్ పై సంపూర్ణ విశ్వాసం అంటే అల్ ఈమాన్ అనేది సత్కార్యాల వలన పెరుగుతుంది, పాపకార్యాల వలన తరుగుతుంది. అల్లాహ్ దివ్యసందేశం: "వారి విశ్వాసంతో పాటు మరింత విశ్వాసం పెంపొందటానికి". (48:4). ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా బోధించారు: "**ఈమాన్ శాఖలు డెబ్భైకి పైగా ఉన్నాయి, వాటిలో లాఇలాహ ఇల్లల్లాహ్ అత్తున్నతమైనది, నష్టం కలిగించే వస్తువును దారి నుండి తొలగించడం ఈమాన్ యొక్క అత్యల్ప భాగం. సిగ్గు, లజ్జా కూడా విశ్వాసంలో భాగమే**". (ముస్లిం). (విశ్వాసం తరుగుట, పెరుగుట అనే విషయం) ఇలా కూడా రుజువు అవుతుందిః ముస్లిం వ్యక్తి సత్కార్యాల వాతవరణాల్లో పుణ్యకార్యలు చేయడానికి తనలో ఓ చురుకుతనాన్ని పొందుతాడు, అదే పాపాలు చేసినప్పుడు బద్ధకంగా ఉంటుంది. అల్లాహ్ ఇలా తెలిపాడుః "**పుణ్యకార్యాలు పాపకార్యాలను దూరం చేస్తాయి**". (11:114). **విశ్వాస మూలసూత్రాలు (అర్కానులు) ఆరు (6) ఉన్నాయి:** ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ప్రవచించారు: "**నీవు అల్లాహ్ ను, ఆయన దూతలను, ఆయన గ్రంథాలను, ఆయన ప్రవక్తలను, పరలోకదినాన్ని మరియు మంచి చెడు అదృష్టాన్ని విశ్వసించుట**". (బుఖారి).

**8. లా ఇలాహ ఇల్లల్లాహ్ అర్థం ఏమిటి?** ఆరాధింపబడే అర్హతలను ఇతరులకు ఇవ్వడాన్ని నిరాకరించి, కేవలం ఏకైక అల్లాహ్ కొరకు మాత్రమే ప్రత్యేకించుట.

**9. అల్లాహ్ మనతో ఉన్నాడా?** అవును, అల్లాహ్ తన జ్ఞానం, వినికిడి, దృష్టి, కాపాడడం, ఆవరించడం, శక్తీ సామర్థ్యాలు మరియు తన ఇష్టాల పరంగా మనతో ఉన్నాడు. కాని ఉనికి పరంగా **అర్ష్** పై ఉన్నాడు. సృష్టిరాసుల ఉనికిలో కలిసి మిశ్రమం అయి లేడు. ఆయన సృష్టిలో ఏదీ కూడా ఆయనను ఆవరించజాలదు.

**10. మన ఈ కళ్ళతో అల్లాహ్ ను చూడగలమా?** అల్లాహ్ ఇహలోకంలో కానరాడు అన్న విషయంపై ముస్లిములందరూ ఏకీభవించారు. విశ్వాసులు పరలోకంలో అందరూ సమకూర్చబడే (మైదానె మహ్షర్) చోట మరియు స్వర్గంలో అల్లాహ్ ను చూస్తారు. అల్లాహ్ ధర్మాదేశం: "**ఆ రోజు ఎన్నో ముఖాలు తాజాగా (ఆహ్లాదకరంగా) ఉంటాయి. తమ ప్రభువు వైపు చూస్తూ ఉంటాయి**". (ముతఫ్ఫిఫీన్ 75:22,23).

**11. అల్లాహ్ నామాలు మరియు గుణాలను తెలుసుకోవడం వలన లాభం ఏమిటి?** ఆయన గురించి తెలుసు కోవడమనేది అల్లాహ్ తన సృష్టిపై విధించిన మొట్టమొదటి విధి. ప్రజలు ఆయన్ను గురించి తెలుసు కున్నప్పుడే ఆయన ఆరాధన హక్కులను సరిగ్గా నిర్వర్తించగలరు. అల్లాహ్ ఆదేశం: "కనుక బాగా తెలుసుకోండి; అల్లాహ్ తప్ప సత్య ఆరాధ్యుడు మరెవడూ లేడని". (47:19). ఇలా అల్లాహ్ యొక్క విస్తృత కారుణ్యాన్ని గుర్తు చేసుకోవడం ఆయన కారుణ్యం పట్ల ఆశ కలిగిస్తుంది. ఆయన చాలా గట్టిగా పట్టి శిక్షించేవాడు అన్న విషయం భయం కలుగజేస్తుంది. వరాల ప్రధాత ఆ ఏకైకుడు మాత్రమే అన్న విషయం ఆయన కృతజ్ఞత పాటించుటకు కారణంగా నిలుస్తుంది.

**అల్లాహ్ దివ్యనామాలు మరియు దివ్యలక్షణాల ద్వారా ప్రార్థించడం:** అల్లాహ్ గుణ నామాలతో అల్లాహ్ ను ఆరాధించడం అంటే ఏమిటి? అల్లాహ్ గుణనామాలు ఏమేమిటీ అన్నది తెలుసుకొనుట, వాటి భావార్థాలు గ్రహించుట, వాటి ప్రకారం ఆచరించుట. అల్లాహ్ గుణనామాల్లో కొన్ని ఎలాంటి వంటే, మానవులు వాటిని అవలంబించుట ప్రశంసనీయమైనది. ఉదా: విద్య, జ్ఞానం, కరుణ, న్యాయం... మరికొన్ని మానవులు అవలభించడం ప్రశంసనీయం కాదు. ఉదా: ఆరాధింపబడే అర్హత, సార్వభౌమత్వం, గర్వాహంకారాలు కలిగి ఉండుట. మానవునికి కొన్ని గుణాలున్నాయి, వాటి వలన అతను ప్రశంసించబడతాడు, వాటిని ఆచరించే ఆదేశం అతనికి ఇవ్వబడింది. ఉదా: అల్లాహ్ ను ఆరాధించుట, అగత్యపరులగుట, ఒకరి అవసరం తీర్చుట, అణుకువతో ఉండుట, అడుగుట, అక్కరగలవారై ఉండుట. కాని ఈ గుణాలు అల్లాహ్ కు ఉండడం అసంభవం. అల్లాహ్ ఇష్టపడే గుణాలు అవలంబించే వ్యక్తి అల్లాహ్ కు సృష్టిలో కెల్లా అతిప్రియుడవుతాడు. అల్లాహ్ ఇష్టపడని గుణాలు అలవరుచుకునే వ్యక్తి అల్లాహ్ కు సృష్టిలో కెల్లా అతి అసహ్యాపరుడవుతాడు.

**12. <u>అల్లాహ్ యొక్క దివ్య నామాలంటే ఏమిటి?</u>** అల్లాహ్ ఇలా ఆదేశించాడుః **"అల్లాహ్ కు చాలా సుందర నామాలు గలవు, కాబట్టి మీరు వాటి ఆధారంగా ఆయన్ను అర్థించండి".**(ఆరాఫ్ 7:180)

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారుః إنَ لِلهِ تِسْعةً و تسْعين اسْمًا مِائَةً إِلّا وَاحِدًا ، مَنْ أحْصَاهَا.. **"నిశ్చయంగా అల్లాహ్ కు 99 అంటే ఒకటి తక్కువ వంద పేర్లున్నాయి, వాటిని లెక్కించిన వాడు స్వర్గంలో ప్రవేశిస్తాడు".** ఇక్కడ 'లెక్కించడం' అంటే **1)** వాటి పదాలు, సంఖ్యను లెక్కించుట, **2)** వాటి అర్థాలను, భావాలను గ్రహించుట. అల్ హకీం (వివేకవంతుడు) అని అన్నప్పుడు సర్వవ్యవహారాలు ఆయనకు అప్పగించాలి, ఆయన సర్వాదేశాలకు శిరసావహించాలి, ఎందుకనగా అవన్నియు సంపూర్ణం వివేకంతోనే జరుగుతాయి. **3)** వాటిని ప్రస్తావిస్తూ దుఆ చేయాలి, వాటి ఆధారంగా ఆయన్ను అర్థించాలి. ఉదా: యా సత్తార్ (దాచేవాడు), నన్ను గోప్యంగా ఉంచు, యా కరీమ్ (దయజూపేవాడు), నా పై దయ జూపు. అల్లాహ్ ఆదేశం : **"అతను ఇలా ప్రార్థించాడు, 'ఓ నా ప్రభూ! నన్ను క్షమించు, నా తర్వాత మరెవ్వరికీ లభించనటువంటి సామ్రాజ్యాన్ని నాకు ప్రసాదించు, నిశ్చయంగా నీవే పరమప్రదాతవు' "** (స్వాద్ 38:35)

## ఎవరైతే ఖుర్ఆన్ & ప్రామాణిక హదీథ్ లలో పరిశోధించారో, వారు అల్లాహ్ యొక్క పేర్లను ఒకచోట చేర్చే సామర్థ్య పొందారు; అవి

| | |
|---|---|
| الله<br>అల్లాహ్ | సర్వ సృష్టి యొక్క ఆరాధనలకు అర్హుడైనవాడు. ఆయనే సత్య ఆరాధ్యుడు, హీనంగా ఉండి, నిమ్రతతో ఉండవలసింది ఆయన ముందే, రుకూ, సజ్దాలు చేయవలసింది ఆయనకే. సర్వ రకాల ఆరాధనలు ఆయనకే చేయవలసి ఉంది. |
| الرحمن<br>అర్రహ్మాన్ | ఈ పేరు సర్వ సృష్టికి ఆవరించి ఉన్న ఆయన విశాలమైన కారుణ్యాన్ని సూచిస్తుంది. ఈ పేరు అల్లాహ్ కు ప్రత్యేకమైనది, అల్లాహ్ తప్ప ఇతరులను రహ్మాన్ అనుట యోగ్యం కాదు. |
| الرحيم<br>అర్రహీం | ఇహపరలోకాలలో విశ్వాసులను కరుణించేవాడు, క్షమించేవాడు. ఆయన ఇహలోకంలో వారికి తన ఆరాధనా మార్గం చూపాడు, పరలోకంలో స్వర్గం ప్రసాదించి వారిని సన్మానిస్తాడు. |
| العفوُّ | ఆయనే పాపాల్ని మన్నించేవాడు, ఆ పాపాలు చేసిన వాడు శిక్షకు |

| | |
|---|---|
| **అల్ అఫువ్వు** | అర్హుడైనప్పటికీ శిక్షించకుండా క్షమించేవాడు. |
| الغفور **అల్ గఫూర్** | పాపాన్ని కప్పి ఉంచేవాడు, అంటే ఆ పాపం చేసిన వాడిని అవమానపరచకుండా, శిక్షించకుండా ఉండేవాడు. |
| الغفّار **అల్ గఫ్ఫార్** | పాపం చేసిన దాసుడు క్షమాపణ కోరితే అధికంగా క్షమించేవాడిని అంటారు. |
| الرّؤوف **అర్రఊఫ్** | ఈ పదం 'రాఫత్' నుండి వచ్చినది, కనికరం కంటే ఎక్కువ భావం అందులో ఉంటుంది. అది ఇహలోకంలో సర్వ సృష్టికి, పరలోకంలో కొంతమందికి అంటే విశ్వాసులు, అల్లాహ్ కు అతిసన్నిహితులైన వారికి లభిస్తుంది. |
| الحليم **అల్ హలీం** | దాసులను శిక్షించే శక్తి కలిగి కూడా వారిని శిక్షించడంలో త్వరపడకుండా వారు పశ్చాత్తప పడి మన్నింపు కోరినప్పుడు వారిని మన్నించి, క్షమించేవాడు. |
| التّواب **అత్ తవ్వాబ్** | తన దాసులలో కోరిన వారికి తౌబా చేసే భాగ్యం ప్రసాదిస్తాడు, పిదప వారి తౌబాను అంగీకరిస్తాడు. |
| السِّتير **అస్ సిత్తీర్** | తన దాసుడిని కప్పి ఉంచేవాడు, అతనిని తన దాసుల ముందు అవమానపరచడు, తన దాసులు తమ మర్మావయవాలను కప్పిఉంచడం మరియు పాపం చేయకుండా ఉంటూ ఇతరులను కప్పి ఉంచడాన్ని ఆయన చాలా ప్రేమిస్తాడు. |
| الغنيّ **అల్ ఘనియ్యు** | ఆయన సర్వంలో సంపూర్ణుడు, సంపూర్ణ గుణాలు కలవాడు గనక ఆయనకు తన సృష్టి అవసరం ఎన్నటికీ కలగదు. ఆయనే స్వయంగా అందిరికి ఉపకారం చేసేవాడు, సహాయం అందించేవాడు, కనుక సర్వసృష్టి ఆయనకు రుణపడి, అయన అవసరం కలిగినవారే. |
| الكريم **అల్ కరీం** | (రూట్ పదం కరం) అధిక మేలుగలవాడు, లెక్క లేకుండా ప్రసాదించేవాడు. అడిగినా, అడగకపోయినా ఆయన తాను కోరినది, కోరిన వారికి, తనకు ఇష్టమైనట్లు ఇస్తూ ఉంటాడు. పాపాలను మన్నిస్తాడు. లోపాలను కప్పిపుచ్చుతాడు. |
| الأكرم **అల్ అక్రం** | కరంలో హద్దులు మీరినవాడు, ఎన్నటికీ ఆయనకు ఇందులో సమానుడు లేడు. సమస్త మేళ్ళు ఆయన వైపు నుండే ఉన్నాయి. విశ్వాసులకు తన దయకారుణ్యాలతో సత్ఫలితం నొసంగుతాడు. తిరస్కరించేవారికి వ్యవధినిస్తాడు మరియు న్యాయంగా లెక్కతీసుకుంటాడు. |
| الوهّاب **అల్ వహ్హాబ్** | అధికంగా ప్రసాదించేవాడు, ప్రతిఫలం కోరకుండా, ఏ ఆకాంక్ష లేకుండా ప్రసాదిస్తాడు, అడగకుండానే అనుగ్రహిస్తాడు. |
| الجوّاد **అల్ జవ్వాద్** | తన సృష్టిపై బహుళంగా అనుగ్రహించేవాడు. విశ్వాసులకు ఆయన ఔదార్యం మరియు దయలో చాలా పెద్ద భాగం ఉంది. |
| الودود **అల్ వదూద్** | ఆయన తన సన్నిహితులను ప్రేమిస్తాడు, క్షమాపణ మరియు వరాలతో వారిని ఆదుకుంటాడు, వారితో సంతోషపడతాడు మరియు వారి సత్కర్మలను స్వీకరిస్తాడు. భూవాసులు కూడా వారిని ప్రేమించే విధంగా చేస్తాడు. |
| المعْطي **అల్ ముఉతి** | తన ధనభండారాల నుండి తన దాసులకు తాను కోరినట్లు ఇచ్చేవాడు.తన పుణ్యాత్ములకు విచ్చలవిడిగా ప్రసాదించేవాడు. ఆయనే ప్రతిదానికి ఓ ముఖము ఇచ్చి, సృష్టించినవాడు. |
| الواسع **అల్ వాసిఅ** | విశాల గుణాలు గలవాడు. అతనిని సరియైన విధంగా ప్రశంసించుట ఎవనికి సాధ్యం కాదు, విస్తృతమైన ఔన్నత్యం, రాజ్యం గలవాడు, అమితంగా కరుణించే, క్షమించేవాడు, బహుళ దయ, ఉపకారాలు గలవాడు. |
| المحْسن **అల్ ముహ్సిన్** | తన ఉనికిలో, నామగుణాల్లో, కార్యాల్లో సంపూర్ణమైన అందము, సుందరమైనవి. తన సృష్టిని ఎంతో అందంగా సృష్టించాడు, వాటికి ఎంతో మేలు చేశాడు, చేస్తూ ఉన్నాడు. |

| | |
|---|---|
| الرّازِق **అర్ రాజిఖ్** | సర్వ సృష్టికి ఉపాధిప్రదాత ఆయనే, సృష్టంతటినీ సృష్టించక ముందే వారి ఉపాధి నిర్ణయించినవాడు ఆయనే. తర్వాతనైనా వారికి నిర్ణయించిన దానిని సంపూర్ణంగా ఇచ్చే పూచి తీసుకున్నాడు. |
| الرّزّاق **అర్ రజ్జాఖ్** | తన సృష్టికి బహుళంగా, అధికంగా ఉపాధి ప్రసాదించేవాడు అన్న దానికి ఈ పదం ఉపయోగపడుతుంది. ఆ పరమపవిత్రుడు అడగక ముందే ఉపాధినిస్తాడు, అంతేకాదు వారు ఆయనకు అవిధేయత చూపుతున్నప్పటికీ వారికి ఉపాధినిస్తూ ఉంటాడు. |
| الّطيف **అల్ లతీఫ్** | సూక్ష్మ విషయాలు కూడా ఎరిగినవాడు, ఏదీ కూడా ఆయన ముందు గోప్యంగా ఉండదు. తన దాసులకు వారు గ్రహించని గుప్త మార్గాల ద్వారా మేలు చేకూర్చేవాడు. |
| الخبير **అల్ ఖబీర్** | ప్రతి వస్తువు బహిర్గతాన్ని ఎరిగినట్లు దని ఆంతర్యంను ఎరుగువాడు. |
| الفتّاح **అల్ ఫత్తాహ్** | తన రాజ్యం, కారుణ్యం, ఉపాధిలోని ధనభండారాలను తన జ్ఞానం & వివేకంతో ప్రసాదించువాడు |
| العليم **అల్ అలీం** | ఆయన జ్ఞానం సర్వంలో వ్యాపించి ఉంది రహస్యబహిర్గతం, గుప్తస్వప్నాలన్నిటికి ఆవరించి ఉంది. భూత కాలం, వర్తమానం మరియు భవిష్యత్తుకు కూడా వ్యాపించి ఉంది. ఆయన ముందు ఏదీయూ, అదృశ్యంగా లేదు. |
| البرّ **అల్ బర్ర్** | తన సృష్టిరాసులకు అపరిమితంగా ఉపకారం చేయువాడు, ఆయన ఇచ్చే ఉపకారాలను లెక్కించ గలిగేవాడు ఎవడూ లేడు. తన వాగ్దానంలో సత్యసంధుడు. తన దాసుడిని మన్నించేవాడు, సహాయ పడేవాడు, కాపాడేవాడు. చిన్నపాటి సత్కార్యం స్వీకరించి దానిని పెంచి, రెట్టింపుగా చేసి ఇచ్చేవాడు. |
| الحكيم **అల్ హకీం** | ప్రతీ దానిని దానికి తగిన చోట పెట్టేవాడు, ఆయన నిర్వాహణలో రవ్వంత లోటు, కొరత ఉండదు. |
| الحكم **అల్ హకమ్** | తన దాసుల మధ్యలో న్యాయంగా తీర్పు చేసేవాడు, ఎవరిపై కూడా అన్యాయం చేయనివాడు, ప్రజల మధ్య న్యాయమైన తీర్పు చేయడానికి తన గ్రంధాన్ని పంపాడు. |
| الشاكر **అష్ షాకిర్** | ఆయనకు విధేయులుగా ఉన్న వారిని ప్రశంసిస్తాడు, వారిని పొగుడుతాడు, కొంతపాటి సత్కార్యం ఉన్నా ప్రతిఫలం ప్రసాదిస్తాడు, ఆయన వరాలకు కృతజ్ఞత తెలుపుకునే వారికి ఇహలోకంలో మరిన్ని వరాలు ప్రసాదిస్తాడు, పరలోకంలో సద్ఫలితం. |
| الْشُكور **అష్ షుకూర్** | దాసుల సత్కార్యాలు స్వీకరించి, రెట్టింపు పుణ్యాలు వారికి ప్రసాదిస్తాడు. అల్లాహ్ కృతజ్ఞత తెలుపు తాడు అంటే భావం వారి కృతజ్ఞతకు ప్రతిఫలం నొసంగుతాడు, వారి విధేయతను అంగీకరిస్తాడు. |
| الجميل **అల్ జమీల్** | తన ఉనికిలో, నామగుణాల్లో మరియు కార్యాలు అందమే అందముగలవాడు. సృష్టిలో ఉన్న అందచందాలన్నియూ ఆ పరమ పవిత్రుని వల్లే ఉన్నాయి. |
| المجيد **అల్ మజీద్** | భూమ్యాకాశాల్లో ఆయనకే అహంకారం, కీర్తి, గౌరవం, ఔన్నత్యం మరియు ఉన్న తస్థానాలు గలవు. |
| الولي **అల్ వలియ్** | తన సృష్టి వ్యవహారాలు నడుపువాడు, తన రాజ్య నిర్వాహకుడు, తన సన్నిహితులకు సహాయకుడు, మద్దతునిచ్చేవాడు. |
| الحميد **అల్ హమీద్** | తన నామగుణాల్లో, కార్యాలన్నిటిలో ప్రశంసనీయుడు, మనం కలిమిలో ఉన్నా, లేమిలో ఉన్నా, కష్టంలో ఉన్నా, సుఖంలో ఉన్నా ఆయన ప్రశంసనీయుడే, సంపూర్ణ విధంగా స్తోత్రాలకు, ప్రశంసలకు ఆయనే హక్కుదారుడు ఎందుకనగా ప్రతి దానిలో పరిపూర్ణత ఆయనకే చెందును. |
| المَوْلى **అల్ మౌలా** | ఆయనే పోషకుడు, సార్వభౌమాధికారి, యజమాని మరియు తన ప్రత్యేక పుణ్యాత్ములకు సహాయపడువాడు, మద్దతునిచ్చేవాడు. |

| | |
|---|---|
| النّصير<br>అన్ నసీర్ | తాను కోరిన వారికి సహాయం చేయువాడు. ఆయన సహాయం చేసినవాడిని ఓడించేవాడెవడూ లేడు, ఆయన అవమానపరచినవానిని ఆదుకునేవాడెవడూ లేడు. |
| السّميع<br>అస్ సమీ | ప్రతి గోప్యాన్ని, రహస్యమంతనాలను మరియు బహిరంగముగా, చాటి చెప్పేవాటన్నిటినీ వినువాడుఆయనే, ప్రతి శబ్దాన్ని వినువాడు, అది ఎంత తక్కువ లేదా ఎక్కువగా ఉన్నా సరే. |
| البصير<br>అల్ బసీర్ | గోప్యబహిరంగ లోకాలన్నిటిలో ఉన్న ప్రతీ దానిని చూడువాడు, అవి ఎంత సన్నవి, చిన్నవి, పెద్దవి ఎలాంటివైనా సరే. |
| الشهيد<br>అష్ షహీద్ | తన సృష్టిరాసులపై నిఘా వేసి ఉన్నవాడు, తన ఏకైక, అద్వితీయతకు మరియు న్యాయంపై, న్యాయంతో కూడి ఉన్నాడనడానికి స్వయం ఆయనే సాక్షి!విశ్వాసులు, ప్రవక్తలు, దైవదూతలు అల్లాహ్ ఏకైకుడే సత్యఆరాధ్యుడు అని పలికినదానికి అల్లాహ్ యే సాక్షి. |
| الرّقيب<br>అర్ రఖీబ్ | తన సృష్టిపై నిఘా ఉన్నవాడు, వారి కర్మలను లెక్కించి ఉంచేవాడు, ఎవరి కనురెప్పను చూడకుండా లేదా ఎవరి మనసులో కలిగే ఏ ఆలోచనను తెలియకుండా లేడు. |
| الرّفيق<br>అర్ రఫీక్ | తన కార్యాలలో అంతంలేని విధంగా మెతకవైఖరి అవలంభించేవాడు, తన సృష్టిలో, మరియు ఆదేశాల్లో క్రమం, మరియు హుందాతనం పాటించాడు. ఆయన తన దాసుల పట్ల కూడా మెతకవైఖరి అవలంభిస్తాడు, వారి తాహతులో లేని భారం వారిపై వేయడు. ఆయన మెతకవైఖరి అవలంభించేవారిని ప్రేమిస్తాడు. |
| القريب<br>అల్ ఖరీబ్ | తన జ్ఞానం మరియు శక్తితో తన సామాన్య సృష్టికి చేరువుగా ఉన్నాడు. మరియు తన వాత్సల్యం మరియు సహకారంతో ప్రత్యేకంగా విశ్వాసులకు సన్నిహితంగా ఉన్నాడు. అయినా అతను సృష్టిలో లీనము గాకుండా వేరుగా తన **అర్ష్** (సింహాసనం) పై ఉన్నాడు. |
| المجيب<br>అల్ ముజీబ్ | అర్థించేవారి అర్థనలను, అడిగేవారి ప్రశ్నలకు సమాధానం ఇచ్చేవాడు, మరియు తన జ్ఞానం, వివేకంతో ఎవరికి ఏది మేలో ప్రసాదించేవాడు. |
| المقيت<br>అల్ ముఖీత్ | ఉపాధిని సృష్టించి తన సృష్టిరాసులకు అందించే బాధ్యత తీసుకున్నవాడు ఆయనే. ఆయన వాటిని మరియు వారి కర్మలను ఏ కొరత లేకుండా కాపాడేవాడు. |
| الحسيب<br>అల్ హసీబ్ | తన దాసుల ఇహపరాల, ప్రాపంచిక మరియు ధార్మిక అవసరాలన్నియూ తీర్చుటకు సరిపడువాడు, ప్రత్యేకంగా విశ్వాసులకు అతిగొప్ప భాగం సరిపడు విధంగా ఇచ్చేవాడు. ఇహలోకంలో చేసిన కర్మల గురించి లెక్కతీసుకునేవాడు కూడా ఆ పరమపవిత్రుడే. |
| المؤمن<br>అల్ ము'మిన్ | ప్రవక్తలను, వారి అనుచరులను తన సాక్ష్యంతో సత్యవంతులని ధృవపరచేవాడు, వారి సత్యతను నిదర్శనాలతో నిరూపించేవాడు. ఇహపరాలలో సకల సుఖశాంతులు ప్రసాదించేవాడు. ప్రళయదినాన వారికి అన్యాయం, శిక్ష, లేదా గాభరా చెందకుండా విశ్వాసులకు ప్రశాంతత నొసంగే వాడు ఆయనే. |
| المنّان<br>అల్ మన్నాన్ | అంతులేని దాత, బహుళంగా ఉపకారం చేసేవాడు, తన సృష్టిరాసులకు అధికంగా ప్రసాదించేవాడు. |
| الطّيِّب<br>అత్ తయ్యిబ్ | పవిత్రుడు, ఏ కొరత, లోటూ లేనివాడు, ఎంతో అందంగా, అన్ని రకాలుగా పరిపూర్ణంగా ఉన్నవాడు. తన సృష్టికి అత్యధికంగా మేలు చేయువాడు. తన దాసులు పవిత్రమైన, ధర్మబద్ధమైన సంపద నుండి ప్రత్యేకంగా అల్లాహ్ సంతృప్తి కొరకు చేసిన దానధర్మాలు, సత్కార్యాలను స్వీకరించేవాడు. |
| الشّافي<br>అష్ షాఫీ | శారీరక మరియు మానసిక రోగాలను దూరం చేసి స్వస్థత ప్రసాదించేవాడు. మానవుల చేతుల్లో స్వస్థత లేదు, కేవలం అల్లాహ్ భాగ్యం కల్పించినప్పుడు |

| | |
|---|---|
| | వారు ఏదైనా మంచి మందును గురించి సూచిస్తారు, అసలు స్వస్థత కలిగించేది అల్లాహ్ మాత్రమే. |
| الحفيظ<br>అల్ హఫీజ్ | తన దయతో విశ్వాసులను వారి కర్మలను కాపాడేవాడు. తన శక్తితో సర్వ సృష్టిని కాపాడేవాడు. |
| الوكيل<br>అల్ వకీల్ | సర్వ సృష్టిరాసుల పూచి, బాధ్యత మరియు వారి సృష్టించి, నిర్వహించేవాడు ఆయనే. సర్వ సృష్టి ఆయనపై మాత్రమే ఆధారపడియుంది. విశ్వాసులయితే తమ కార్యం, సబబు చేసేకి ముందు ఆయనపై నమ్మకంతో ఉన్నారో, సంపాదిస్తూ ఆయనతోనే సహాయం కోరుతున్నారో, అల్లాహ్ వారికి సద్భాగ్యం ప్రసాదించినందుకు కృతజ్ఞత తెలిపుతూ ఉంటారో, ఏదైనా ఆపద, పరీక్షలో ఉంటే వ్రాయబడిన విధివ్రాతపై సంతోషం వ్యక్త పరుస్తూ ఉంటారో వారికి మంచి కార్యసాధకుడు ఆయనే. |
| الخلّاق<br>అల్ ఖల్లాఖ్ | అల్లాహ్ అత్యధికంగా సృష్టిస్తూ ఉంటాడు గనక ఈ పేరు ఆయనకు మాత్రమే తగినది. ఆయనే ఆది నుండి సృష్టిస్తూ ఉన్నాడు మరియు సృష్టించు గుణం ఆయనలో ఎల్లవేళలా ఉంది. |
| الخالق అల్ ఖాలిఖ్ | సర్వ సృష్టిని పూర్వం ఏ ఉపమానం (Example) లేకుండా ఉనికిలోకి తెచ్చేవాడు. |
| البارئ<br>అల్ బారీ | తాను తీర్మానించిన మరియు నిర్ణయించిన దాని ప్రకారం సృష్టిని ఉనికిలోకి తెచ్చేవాడు. |
| المصوِّر<br>అల్ ముసవ్విర్ | తన వివేకం, జ్ఞానం మరియు కారుణ్యం ప్రకారం తన సృష్టికి రూపాన్ని చ్చేవాడు. |
| الرب<br>అర్ రబ్ | తన కారుణ్యాలతో తన సృష్టిని పోషిస్తున్నాడు, క్రమక్రమంగా సృష్టిస్తాడు, ఉనికిలోకి తెస్తాడు. ఇంకా తన ప్రత్యేక దాసులైన పుణ్యాత్ములు, ఔలియాలకు వారి హృదయాలకు అవసరమైనది ప్రసాదిస్తాడు. |
| العظيم<br>అల్ అజీం | తన ఉనికిలో, నామగుణాల్లో అసాధారణ ఔన్నత్యం గలవాడు, కాబట్టి ఆయన ఔన్నత్యాలను కీర్తించడం, గొప్పతనాన్ని చాటడం సృష్టిరాసులపై విధిగా ఉంది. అలాగే ఆయన ఆదేశాలను, హెచ్చరికలను గౌరవించాలి. |
| القاهر<br>అల్ ఖాహిర్ | తన దాసులను అదుపులో మరియు అనుసరణలో ఉంచేవాడు. సర్వసృష్టిని తన ఆరాధనపై బలవంత పరిచేవాడు. వారిపై ఆధిపత్యంగలవాడు. సర్వసృష్టి మెడలన్నియూ ఆయన ముందు వంగి ఉన్నాయి, వారి ముఖాలు ఆయన వైపుకే మరలిఉన్నాయి. |
| القهّار<br>అల్ ఖహ్హార్ | ఖహ్హార్ మరియు ఖాహిర్. రూట్ (మూల) పదం ఒక్కటే కాని ఖహ్హార్ యొక్క భావం ఖాహిర్ భావం కంటే అదనంగా, ఎక్కువగా ఉంటుంది. (ఉదాహరణకు ఘాఫిర్ అంటే క్షమించేవాడు, ఘఫ్ఫార్ అంటే అధికంగా, అంతులేని విధంగా క్షమించేవాడు). |
| المهيْمن<br>అల్ ముహైమిన్ | ప్రతి దానికి సంరక్షకుడు, సాక్షి మరియు కనిపెట్టుకొని ఉండేవాడు. |
| العزيز<br>అల్ అజీజ్ | అన్ని రకాల గౌర్వోన్నతులు, కీర్తి భావాలు అందులో ఇమిడి ఉన్నాయి; ఆయనే లొంగదీయబడని సర్వశక్తిమంతుడు. ఎంతటి గౌరవోన్నతుడంటే ఆయనకు ఒకరి అవసరము లేదు. ఎలాంటి ఆధిపత్యమంటే సర్వ సృష్టిలో ఏదీ కూడా ఆయన అనుమతి లేనిది కదలదు, చలనం చేయదు. |
| الجبّار<br>అల్ జబ్బార్ | చెల్లదగిన ఇష్టం, కోరిక ఆయనది మాత్రమే, సర్వ సృష్టి ఆయనకు లొంగబడి ఉంది, ఆయన ఔన్నత్యం ముందు తల వంచింది, ఆయన ఆదేశానికి కట్టుబడి ఉంది. ఆయన రోగులకు మరియు బాధితులకు సహాయపడువాడు, కష్టంలో ఉన్నవానికి సులభం కలగజేసేవాడు, బీదవాళ్ళను ధనికులుగా చేసేవాడు. |

| | |
|---|---|
| المتكبِّر<br>అల్ ముతకబ్బిర్ | ఔన్నతుడు, ప్రతి చెడు మరియు లోటుకు అతీతుడు, తన దాసులపై ఏ మాత్రం అన్యాయం చేయనివాడు, తన సృష్టిలోని దుష్టులను శిక్షించేశక్తి గలవాడు, అహం, గర్వానికి అసలైన అర్హుడు. ఇందులో ఎవరైనా ఆతనిని ఎదురుకోదలిస్తే ఆయన అతడ్ని శిక్షిస్తాడు. |
| الكبير<br>అల్ కబీర్ | తన ఉనికిలో, గుణాల్లో మరియు తన కార్యాల్లో అతిగొప్పవాడు. అతనికంటే గొప్పవాడు, పెద్దవాడు ఎవ్వడూ లేడు. ఆయన ఔన్నత్యం ముందు సర్వమూ చిన్నదే. |
| الحييّ<br>అల్ హయ్-యు | సంపూర్ణ లజ్జ, బిడియం గలవాడు, అది అతనికి తగినరీతిలో గలదు. ఆయన లజ్జ గుణం ఉదారం, సత్కార్యం, ధాతృత్వం మరియు ఆత్మాభిగౌరవంతో కూడినది. |
| الحيِّ<br>అల్ హయ్ఇ | సంపూర్ణ శాశ్వత జీవనం గలిగినవాడు. ఆద్యంతాలు లేనివాడు. సర్వ సృష్టిలో ఉన్న జీవానికి మూలం. |
| القيّوم<br>అల్ ఖయ్యూమ్ | ఎవరి ఆధారము, సహకారము లేకుండా తనంతటా తాను ఉన్నవాడు, సర్వ సృష్టికి మూలాధారం ఆయనే. ఆయనే వాటిని నిలిపి ఉన్నాడు, వారందరికి ఆయన అవసరం ఉంది కాని ఆయనకు ఏ ఒక్కరి అవసరం లేదు. |
| الوارث<br>అల్ వారిస్ | సృష్టి నాశనమైన తర్వాత మిగిలి ఉండేవాడు ఆయన ఒక్కడే. ప్రతీది వినాశనానికి గురి అయిన తర్వాత తిరిగి ఆయన వైపునకు మరలిపోయేదే. మన చేతుల్లో ఉన్నదంతా అమానతు, ఒక రోజు తిరిగి ఆయన సన్నిధికే పోవలసినది. |
| الديّان<br>అద్దయ్యాన్ | సృష్టంతయూ ఆయనకు నిమ్రతతో విధేయురాలై ఉంది, ఆయనే వారి కర్మలకు ప్రతిఫలమిచ్చువాడు. సత్కర్మలయితే రెట్టింపుగా ఇచ్చేవాడు, దుష్కర్మలయితే అంతే పరిమాణంలో శిక్షించేవాడు లేదా క్షమించేవాడు. |
| الملك<br>అల్ మలిక్ | ఆదేశం, వారింపు ఇవ్వగలిగే మరియు సంపూర్ణ అధికారం గల రాజు. తన ఆదేశం మరియు కార్యంతో తన సృష్టిలో మార్పు చేయగలిగేవాడు. తన రాజ్యాన్ని నడపడం మరియు దానిని కాపాడడంలో ఆయనకు ఎవరిపై ఏ మాత్రం దయ లేదు. |
| المالك<br>అల్ మాలిక్ | విశ్వరాజ్యాధికరానికి అసలైన హక్కుదారుడు. సృష్టి ఆరంభంలో ఆయన తప్ప ఎవ్వడూ లేనప్పుడు కూడా రాజ్యాధికారం ఆయనదే. సృష్టి అంతమైనప్పుడు కూడా సార్వభౌముడు, సర్వాధిపతీ ఆయనే. |
| المليك<br>అల్ మలీక్ | సంపూర్ణ అధికారం అన్న గుణాన్ని తెలియజేస్తుంది ఈ పదం. అయితే ఇది మాలిక్ కంటే మరీ లోతు భావం గల పదం. |
| السبوح<br>అస్ సుబ్బూహ్ | అన్ని రకాల లోటుపాట్లకు అతీతుడు, పవిత్రుడు. ఎందుకనగా ఆయనే అన్ని రకాల ఉత్తమ, సంపూర్ణ సద్గుణసంపన్నుడు. |
| القدّوس<br>అల్ ఖుద్దూస్ | అన్ని రకాల లోపాలకు, దోషాలకు అతీతుడు. ఎందుకనగా సర్వోత్తమ సద్గుణాలకు ఆయన ఒక్కడే అర్హుడు. ఆయనకు ఏ పోలికనివ్వరాదు. |
| السلام<br>అల్ సలాం | తన ఉనికి పరంగా, నామగుణాలలో, కార్యాలన్నిట్లో సర్వ లోపాలకు, దోషాలకు అతీతంగా ఉన్నవాడు. ఇహపరాల్లో ఉన్న శాంతి అంతయూ ఆ పరమపవిత్రుని వైపునుండే ఉంది. |
| الحق<br>అల్ హఖ్ఖ్ | ఏలాంటి సందేహం, అనుమానం లేకుండా తన ఉనికిలో, నామగుణాల్లో, ఆరాధనలో సత్యంగా ఉన్నవాడు, సత్యమైన ఆరాధ్యుడు, ఆయన తప్ప నిజ ఆరాధ్యనీయుడు ఎవ్వరూ లేరు. |
| المبين<br>అల్ ముబీన్ | ఏకత్వం, వివేకం, కారుణ్యంలో అతడి ఆదేశాలు స్పష్టంగా ఉన్నాయి. ఆయనే తన దాసుల కొరకు ధర్మ మార్గాలను స్పష్టపరిచేవాడు ఎందుకంటే వారు వాటిని అనుసరించాలని. మరియు అధర్మ మార్గాలను కూడా స్పష్టంగా తెలిపాడు, ఎందుకంటే వారు వాటికి దూరంగా ఉండాలని. |
| القويُّ<br>అల్ ఖవియ్యు | ఇష్టం మరియు తన స్వేచ్ఛతో సంపూర్ణ అధికారం కలిగి ఉన్నవాడు. |

| | |
|---|---|
| المتين<br>అల్ మతీన్ | తన శక్తి మరియు బలంలో పటిష్టంగా ఉన్నవాడు. తాను చేసే ఏ కార్యంలో కూడా ఆయనకు కష్టం, అవస్థ, బాధ అన్నది ఉండనే ఉండదు. |
| القادر<br>అల్ ఖాదిర్ | ప్రతిదానిపై సర్వ శక్తి గలవాడు, భూమ్యాకాశాల్లో ఆయన్ని లొంగదీయునదేదీ లేదు, ప్రతి దానికి శక్తి ప్రసాదించేవాడు ఆయనే. |
| القديرఅల్ ఖదీర్ | ఖాదిర్ లాంటి భావం దీనికి వస్తుంది, కాని ఖదీర్ లో మరింత అధికంగా అల్లాహ్ స్తోత్రము గలదు. |
| المقْتدر<br>అల్ ముఖ్తదిర్ | పూర్వ జ్ఞానంలో ఉన్న తన సృష్టి మరియు వారి విధివ్రాతను జారీ చేయడంలో తనకున్న సాటిలేని శక్తిసామర్థ్యాల ఘనతను ఈ దివ్యనామం సూచిస్తున్నది. |
| العليُّ<br>అల్ అలియ్యు<br>الأعْلى అల్ అఅలా | ఉనికి, ఆధిపత్య పరమైన సర్వ రకాల ఔన్నత్యం, గొప్పతనం, పెత్తనం ఆయనకే చెల్లును. ప్రతి వస్తువు ఆయన అదుపులో ఉన్నది. ఆయనను మించినది ఏదీ లేదు. |
| المتعال<br>అల్ ముతఆల్ | ఆయన ఔన్నత్యం ముందు ప్రతీది హీనంగా, వంగి ఉంది. ఆయనకు పైగా ఏదీ లేదు, ప్రతీది ఆయనకు క్రిందనే, ఆయన శక్తి ఆక్రమణ ముందు వంగి ఉన్నాయి. |
| المقدِّم<br>అల్ ముఖద్దిమ్ | ఆయనే తన కోరిక మరియు వివేక పరంగా వస్తువులను ముందు చేసి దాని స్థానంలో పెట్టేవాడు, తన జ్ఞానం మరియు దయ ప్రకారం తన సృష్టిలోని కొందరికి మరి కొందరిపై ఘనతనిచ్చేవాడు. |
| المؤخِّر<br>అల్ ముఅఖ్ఖిర్ | ప్రతి వస్తువును దాని స్థానంలో పెట్టేవాడు, తన ఇష్టప్రకారం వెనక ముందు చేసేవాడు. ఆయన వైపుకు మరలి, ఆయన ముందు పశ్చాత్తాప పడిన తన దాసులు నుండి శిక్షను దూరం చేసేవాడు. |
| المسعِّر<br>అల్ ముసఇర్ | ఆయనే వస్తువుల ధరను, వాటి స్థానాన్ని మరియు ప్రభావాన్ని పెంచేవాడు, ఆయన జ్ఞానం మరియు వివేకం ప్రకారం వస్తువుల ధరలు దిగుతాయి పెరుగుతాయి. |
| القابض<br>అల్ ఖాబిద్ | ఆత్మలను తీసుకునేవాడు, తన శక్తి, వివేకంతో తాను కోరిన దాసుల జీవనోపాధిని ఆపుకునేవాడు. |
| الباسط<br>అల్ బాసిత్ | తన కారుణ్యం, దాతృత్వంతో తన దాసులకు విస్తృతంగా ఉపాధి ప్రసాదించేవాడు. తాను ఔచిత్యంగా భావించిన తన దాసులకు (కొందరికి ఎక్కువగా మరికొందరికి తక్కువగా ప్రసాదించి) పరీక్షించేవాడు. |
| الأوّل<br>అల్ అవ్వల్ | ఆయనే అన్నింటికీ ముందు, ఆయనకు ముందు ఎవరు లేరు. సృష్టిలో ప్రతీది ఆయన సృష్టించడం ద్వారానే ఉనికిలోకి వచ్చింది. కాని తన ఉనికికి ఆరంభం అన్నది లేదు. |
| الآخر<br>అల్ ఆఖిర్ | ఆయన వెనక ఏదీ లేదు. ఆయనే మిగిలి ఉంటాడు, అందరూ అంతమై ఆయన వైపునకే తిరిగి వెళ్తారు. ఆయనకు అంతము అనేది లేదు. |
| الظاهر<br>అజ్ జాహిర్ | ప్రతి దానికి పైగా ఉండేవాడు, అతనికి పైగా ఆయనను మించి ఏదీ లేదు, ప్రతి దానిపై ఆధిపత్యం కలిగి మరియు ఆవరించుకొని ఉన్నాడు. |
| الباطن<br>అల్ బాతిన్ | ఆయనకు చాటుగా ఏదీ లేదు, ఆయన సర్వ సృష్టి చూపులకు మరుగుగా ఉన్నాడు కాని ప్రతి దానికి సమీపంలో అంటే వాటిని ఆవరించుకొని ఉన్నాడు. |
| الوِتْرُఅల్ విత్ర్ | ఏ భాగస్వామి లేని ఏకైకుడు, ఏలాంటి పోలిక లేని అద్వితీయుడు. |
| السّيّد<br>అస్ సయ్యిద్ | తన సృష్టిపై సార్వభౌమాధికారం సంపూర్ణ రీతిలో గలవాడు, ఆయనే వారి ప్రభువు, అధికారి మరియు వారు ఆయన సృష్టి, ఆయన దాసులు. |
| الصّمد<br>అస్ సమద్ | తన యజమాన్యతలో సంపూర్ణుడు, సర్వసృష్టికి దాని అవసరాల్లో ఆయన అక్కర ఉంది కాని ఆయనకు ఎవరి అవసరం లేదు. ఆయనే అందరికి తినత్రాపించువాడు. ఆయనకు ఏ తిండి అవసరం లేదు. |

<table>
<tr><td>الواحد<br>అల్ వాహిద్</td><td rowspan="2">సర్వ రకాల సంపూర్ణత్వంలో ఏకైకుడు, అద్వితీయుడు ఎలాంటి భాగస్వామి లేనివాడు, ఆయనకు పోలినది ఏదీ లేదు. ఇది తెలిసాక ఈ జ్ఞానం అన్నది సర్వ ఆరాధనల్లో ఆయన్ను అద్వితీయునిగా చేసి ఏ భాగస్వామి లేకుండా పుజించడం ఆరాధించడం తప్పనిసరి అని చాటుతుంది.</td></tr>
<tr><td>الأحد<br>అల్ అహద్</td></tr>
<tr><td>الإله<br>అల్ ఇలాహ్</td><td>వాస్తవ ఆరాధ్యనీయుడు ఆయనే. ఆయన తప్ప నిజమైన పూజ్యుడు ఎవడూ లేడు.</td></tr>
</table>

**13. అల్లాహ్ దివ్యనామాలు మరియు గుణగుణాలు అనడంలో తేడా ఏమిటి?** శరణు వేడుకోవడానికి మరియు ప్రమాణం చేయడానికి అల్లాహ్ దివ్యనామాలు, గుణగుణాలు రెంటినీ ఉపయోగించవచ్చు. అయితే ఆయన దివ్యనామాలు మరియు గుణగుణాల్లో తేడా ఉంది. **మొదటిది:** ఎవరైనా పేరు పెట్టేటప్పుడు, అల్లాహ్ దివ్యనామాలు ఉపయోగించి, **ఆయన దాసుడు** అన్న పేరు పెట్టవచ్చు, ఆయన దివ్యనామాల వసీలాతో దుఆ చేయవచ్చు. కాని గుణగుణాల వసీలాతో దుఆ చేయరాదు, పేరూ పెట్టరాదు. ఉదా: అబ్దుల్ కరీం అని పేరు పెట్టవచ్చు కాని కరీం అనే పేరు పెట్టరాదు. యా కరీం అని దుఆ చేయవచ్చు, కాని యా కరమల్లాహ్ అని దుఆ చేయరాదు. **రెండవది:** అల్లాహ్ దివ్యనామాల నుండి గుణగుణాలు ఉత్పత్తవుతాయి. ఉదా: రహ్మాన్ (కరుణా మయుడు) అన్న పేరు నుండి రహ్మత్ (కరుణ, కారుణ్యం) అన్న గుణం ఉత్పత్తయింది. కానీ గుణగుణాలతో పేర్లు ఉప్పత్తి కావు, ఉత్పత్తి అవుతాయన్న ప్రస్తావన కూడా రాదు / ఉదా: ఇస్తివా (ఎత్తుకు వెళ్ళటం, అర్ష్ పై ఆసీనుడగుట) అన్న దివ్యగుణం నుండి ముస్తవి అన్న పేరు ఉత్పత్తి కాదు. **మూడవది:** అల్లాహ్ కార్యాలతో ఆయన పేర్లు తీయబడవు. అల్లాహ్ కార్యాల్లో గజబ్ (ఆగ్రహపడుట) ఒకటి, అయితే దీని నుండి గాజిబ్ (ఆగ్రహపడువాడు) అన్న పేరు తీయబడదు. కాని కార్యాలతో గుణం తీయబడుతుంది అంటే గజబ్ (కోపం) అన్నది అల్లాహ్ యొక్క దివ్యగుణం అని నమ్ముతాం. ఎందుకనగా గజబ్ ఆయన కార్యాల్లో ఒకటి.

**14. దైవదూతలపై విశ్వాసం అంటే అర్థం ఏమిటి?** వారి ఉనికిని విశ్వసించడం మరియు వారిని అల్లాహ్ ప్రత్యేకంగా తన ఆరాధన మరియు తన ఆజ్ఞపాలన కొరకే పుట్టించాడని దృఢంగా నమ్మడం. "**వారు గౌరవనీయులైన దాసులు, ఏ విషయంలోనూ వారు అల్లాహ్ కంటే ముందుగా మాట్లాడరు. పైగా ఆయన ఆజ్ఞను ఖచ్చితంగా పాటిస్తారు**" (అంబియా 21:26,27). దైవదూతలపై విశ్వాసంలో నాలుగు అంశాలు ఉన్నాయి - **1)** వారి ఉనికిని నమ్మడం. **2)** వారిలో ఎవరి పేరు తెలుసో, ఆ పేరుతో నమ్మడం, ఉదాః జిబ్రయీల్, మికాయీల్... **3)** వారి గురించి తెలిసిన గుణాలను నమ్మాలి, ఉదాః వారి సృష్టి ఎంతో గొప్పది, ఎంతో బలవంతులు. **4)** వారికి అప్పజెప్పబడిన కార్యాలను నమ్మడం, ఉదాః ప్రాణం తీసే దూత.

**15. ఖుర్ఆన్ అంటే ఏమిటి?** అది అల్లాహ్ వాక్కు. దాని పారాయణం ఓ ఆరాధన. అది అల్లాహ్ నుండి అవతరించింది, అల్లాహ్ వైపునకే వాపసు వెళ్తుంది. అందులో శబ్దాక్షర వాస్తవ రూపంలో అల్లాహ్ మాట్లాడాడు. అల్లాహ్ నుండి జిబ్రయీల్ విని, అల్లాహ్ ఆజ్ఞతో ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వరకు చేర్చారు. ఒరిజినల్ ఆకాశ గ్రంథాలన్నీ అల్లాహ్ వాక్కులే.

**16. ఖుర్ఆన్ ను తీసుకొని హదీథుల అవసరం లేకుండా ఉండగలమా?**
ఇది ఎంత మాత్రం ధర్మసమ్మతం కాదు. హదీథులను తీసుకోవాలి, ఆచరించాలని

స్వయంగా అల్లాహ్ యే ఇలా ఆదేశించాడుః "**ప్రవక్త మీకు ఇచ్చిన దానిని తీసుకోండి, దేనిని గురించి వారించారో వాటికి దూరంగా ఉండండి**". (అల్ హష్ర్ 59:7). ఖుర్ఆన్ వ్యాఖ్యానం, వివరణ కోసమే హదీథు వచ్చింది. నమాజులాంటి ధర్మాదేశాల వివరణలు హదీథు లేనిదే తెలుసుకోలేము. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ఉపదేశించారు: "**వినండి! నాకు గ్రంథం మరియు దాని లాంటి మరొకటి దానితోనే ఇవ్వబడినది. ఒక వ్యక్తి కడుపు నిండా తిని తన ఆసనాలకు (దిండు) ఆనుకొని 'మీరు ఈ ఖుర్ఆనును మాత్రమే తీసుకోండి, అందులో ఉన్న హలాల్ విషయాలను మాత్రమే హలాల్ గా పరిగణించండి. అందులో ఉన్న హరాంలను మాత్రమే మీరు హరాంగా పరిగణించండి' అనే ఓ సమయం రానుంది**". (అబూ దావూద్ 4604).

**17. <u>ప్రవక్తలపై విశ్వాసం అంటేమిటి?</u>** అల్లాహ్ ప్రతి జాతిలో ప్రవక్తను పంపాడని, ఆయన తన జాతి వారికి 'ఏకైకుడైన అల్లాహ్ ఆరాధన వైపునకు పిలిచేవారని, అల్లాహ్ యేతరుల ఆరాధనలను తిరస్కరించాలని' బోధించేవారని గట్టిగా నమ్మాలి. ఇంకా వారందరూ సత్యవంతులని సాక్ష్యం ఇచ్చేవారు, సజ్జనులు, సన్మార్గగాములు, గౌరవనీయులు, పుణ్యాత్ములు, భక్తిపరులు, విశ్వసనీయులు, రుజుమార్గంపై ఉన్నవారు. వారు దైవసందేశాన్ని అందజేశారు, వారు సృష్టిలోకెల్లా అత్యంత ఉత్తములు, వారు జన్మించినప్పటి నుండి చనిపోయేంత వరకు రవ్వంత షిర్క్ (బహు దైవారాధన) కూడా చేయని వారు.

**18. <u>ప్రళయదినాన ఎన్నిరకాల సిఫారసులు ఉంటాయి?</u>** ఈ సిఫారసులో ఎన్నో రకాలున్నాయి. అయితే వాటిలో అతి గొప్పదాని పేరుః **షఫాఅతె ఉజ్మా**; ప్రజలు ప్రళయదినాన వారి మధ్య తీర్పు జరుగుటకై 50 వేల సంవత్సరాలు నిరీక్షించిన తర్వాత, అల్లాహ్ అనుమతితో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ కు సిఫారసు చేస్తూ, ప్రజల మధ్య తీర్పు ప్రారంభించాలని వేడుకుంటారు. ఈ గొప్ప సిఫారసు చేసే అవకాశం కేవలం మన ప్రవక్తకే ప్రత్యేకంగా ప్రసాదించబడుతుంది. అదే ఆయనకు వాగ్దానం చేయబడిన 'మఖామె మహ్మూద్'. **రెండవదిః** స్వర్గపు ద్వారం తెరవమని చేసే సిఫారసు. స్వర్గపు ద్వారం తెరవమని మొట్టమొదట ప్రవక్త ముహమ్మద సల్లల్లాహు అలైహి వసల్లం సిఫారసు చేస్తారు. మొట్టమొదటిసారి అందులో ప్రవేశించే సమాజం (ఉమ్మత్) కూడా ఆయన అనుచర సమాజమే. **మూడవదిః** నరకంలో ప్రవేశించమని ఆదేశమివ్వబడిన వారు అందులో ప్రవేశించకుండా ఆపమని చేసే సిఫారసు. **నాల్గవదిః** పాపాలు చేసిన ఏకేశ్వరవాదుల్లో నరకంలో ప్రవేశించినవారు అందులో నుండి తీయబడాలని సిఫారసు. **ఐదవదిః** స్వర్గవాసుల స్థాయి పెంచమని చేసే సిఫారసు. పైన పేర్కొన బడిన చివరి మూడింటిని మన ప్రవక్త (స) మాత్రమే కాకుండా ఇతరులు కూడా సిఫారసు చేస్తారు. కాని వారిలో కూడా సిఫారసు చేసే తొలి వ్యక్తి మన ప్రవక్త ముహమ్మద్ (స) వారే ఉంటారు. ఆయన తర్వాత ఇతర ప్రవక్తలు, ఆ తర్వాత దైవదూతలు, పుణ్యాత్ములు, అమరవీరులు సిఫారసు చేస్తారు. **ఆరవదిః** తీర్పుదినాన పాపపుణ్యాల లెక్క తీసుకోబడకుండా కొందరు స్వర్గంలో ప్రవేశించేందుకు సిఫారసు. **ఏడవదిః** కొందరు అవిశ్వాసులకు శిక్ష తగ్గించమని చేసే సిఫారసు. ఈ అవకాశం ప్రత్యేకంగా మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వస్లలంకు లభిస్తుంది. తమ పినతండ్రి అబూతాలిబ్ శిక్షను తగ్గించమని సిఫారసు చేస్తారు. **ఎనిమిదవది:** అల్లాహ్ తన కారుణ్యంతో తౌహీద్ పై అంటే షిర్క్ చేయని చాలా మంది నరకవాసులను నరకం నుండి తీసి స్వర్గంలో ప్రవేశింపజేస్తారు.

**19. సజీవంగా ఉన్నవారితో సహాయం, సిఫారసు కోరవచ్చునా?** అవును, ఇది యోగ్యమే. ఒకరికి సహాయం చేయాలని ఇస్లాం ధర్మం ప్రోత్సహిస్తుంది. అల్లాహ్ ఇలా ఆదేశించాడుః "**సత్కార్యాలలో, భయభీతి విషయాల్లో పరస్పరం సహాయం చేసుకుంటూ ఉండండి**". (5:2). ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ఉపదేశించారు: "**తన సోదరుని సహాయంలో ఉన్న వ్యక్తికి అల్లాహ్ సహాయపడతాడు**". (ముస్లిం 2699). ఇక సిఫారసు, దాని ఘనత చాలా గొప్పగా ఉంది. సిఫారసు అంటే మధ్యవర్తిత్వం వహించడం. అల్లాహ్ ఇలా ఆదేశించాడుః "**ఎవరైనా ఒక మంచి పని కోసం సహాయం చేస్తే అతనికి అందులో కొంత భాగం లభిస్తుంది**". (నిసా 4:85). ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ఉపదేశించారుః **సిఫారసు చేయండి, పుణ్యం పొందండి**. (బుఖారి 1432).

**ఈ సిఫారసు అనుమతించినవే కాని కొన్ని షరతులతో:**

**1)** సజీవంగా ఉన్న వ్యక్తిని మాత్రమే సహాయం, సిఫారసు కోరాలి. చనిపోయిన వానితో అలా కోరడాన్ని దుఆ అంటారు, అయితే మరణించిన వ్యక్తి దుఆ చేసేవారి దుఆలను వినలేడు. అల్లాహ్ ఆదేశం: "**ఒకవేళ మీరు వారిని మొరపెట్టుకున్నా వారు మీ మొరను ఆలకించరు, ఒకవేళ ఆలకించినా, మీ అక్కరను తీర్చలేరు**". (ఫాతిర్ 35:14).

**మరణించినవానితో మొరపెట్టుకోవడం సమంజసమేనా?** చనిపోయిన వానికి బ్రతికిఉన్నవారి దుఆల అవసరం ఉంటుంది, అతని కర్మల పుణ్యాలు చేరడం ఆగిపోయింది, ఏమైనా చేరుతే అది అతని కొరకు చేయబడే దుఆ మరియు ఇతర తెలుపబడిన సత్కార్యాల పుణ్యం మాత్రమే అతనికి చేరుతుంది. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ఆదేశించారుః "**మనిషి చనిపోయాక అతని కర్మల సంబంధం అతని నుండి తెగిపోతుంది కేవలం మూడు విషయాలు తప్పః నిరంతర సదఖా (దానధర్మాలు), లేదా ప్రయోజనకరమైన విద్య, లేదా పుణ్యాత్ములైన సంతానం చేసే దుఆలు**". (ముస్లిం 1631). **2)** అతని వేడుకోలు అర్థమయ్యే విధంగా ఉండాలి. **3)** ఎవరిని వేడుకోవడం జరుగుతున్నదో అతను హాజరై ఉండాలి. **4)** అది అతను చేయగలిగినదై ఉండాలి. **5)**ప్రాపంచిక విషయానికి సంబంధించిందై ఉండాలి. **6)** యోగ్యపరమైన (జాఎజ్), నష్టం లేని విషయాల్లోనిదై ఉండాలి.

**20. తవస్సుల్ (మధ్యవర్తిత్వ) ఎన్ని రకాలు?** అది రెండు రకాలుః మొదటిదిః యోగ్యమైనది (అనుమతించబడినది); దీనిలో మూడు రకాలున్నాయిః

**1)** అల్లాహ్ యొక్క దివ్యనామాలు, గుణగుణాల మధ్యవర్తిత్వం ఆధారంగా వేడుకోవడం. **2)** చేసిన సత్కార్యాల ఆధారంగా వేడుకోవడం. ఉదాహరణకుః గుహలో ఉండిపోయిన ముగ్గురి సంఘటన. **3)** సజీవంగా, సమీపంలో ఉన్న మరియు అతని దుఆ అంగీకరింపబడుతుందన్న నమ్మకమున్న ముస్లిం పుణ్యపురుషుడి దుఆ ఆధారంగా. రెండవదిః నిషిద్ధమైనది (అనుమతించబడనిది); దీనిలో రెండు రకాలున్నాయి: **1)** ప్రవక్త లేదా వలీల ఉన్నతస్థానం ఆధారంగా అల్లాహ్ ను వేడుకోవడం, ఉదాహరణకు ఇలా దుఆ చేయుటః ఓ అల్లాహ్! నీ ప్రవక్త ఉన్నత స్థానం (నీ వద్ద ఏదైతే ఉందో దాని) ఆధారంగా, లేదా హుసైన్ (ర) వారి ఉన్నత స్థానం ఆధారంగా. అల్లాహ్ వద్ద ప్రవక్త స్థానం చాలా ఉన్నతంగా ఉన్న మాట నిజమే, అలాగే పుణ్యాత్ముల స్థానం కూడాను, కాని సహాబాలు (ప్రవక్త సహచరులు) ప్రజల్లోకెల్లా ఎక్కువ పుణ్యకార్యాల్లో సంపూర్ణ కాంక్షతో ముందంజ వేసే వారు; అనావృష్టి సంభవించినప్పుడు ప్రవక్త ఉన్నత స్థానం ఆధారంగా దుఆ చేయబడలేదు. ప్రవక్త (స)కు

సమీప బంధువత్వం ఆధారంగా ప్రవక్తగారి పినతండ్రి అబ్బాస్ దుఆ చేశారు. **2)** మనిషి ప్రవక్త లేదా వలీ పై ప్రమాణం చేసి అల్లాహ్ తో ఏదైనా అడుగుట, ఉదాః 'నీ ఫలానా వలీ లేదా ఫలానా ప్రవక్త హక్కు ప్రమాణంతో నిన్ను అడుగుచున్నాను'; మనిషి మనిషితో మాట్లాడుతూ, లేదా ఏదైనా అడుగుతూ అల్లాయేతరులైన సృష్టిరాసులపై ప్రమాణం చేయడం నిషిద్ధం అయినప్పుడు, అల్లాహ్ తో ఏదైనా అడగడానికి సృష్టిరాసుల ప్రమాణం చేసి అడుగుట మరింత కఠినంగా నిషిద్ధం కాదా? ఎవరైనా అల్లాహ్ విధేయతను పాటించినంత మాత్రాన అల్లాహ్ మీద అతనిది ఏ హక్కూ ఉండబోదు.

**21. <u>ప్రళయదినం పై విశ్వాసం అంటే ఏమిటి?</u>** ప్రళయం సంభవిస్తుందని ధృడంగా నమ్మడం. మరణం మరియు మరణానంతరం సంభవించు విషయాలను విశ్వసించడం కూడా ఇందులోనే లెక్కించ బడును. ఉదాః సమాధిలో జరిగే పరీక్ష, సమాధి శిక్ష మరియు వరాలు, శంఖం ఊదబడటం, ప్రజలు తమ ప్రభువు వైపునకు పరుగులు తీయడం, కర్మల పత్రాలు తెరువబడటం, త్రాసు నెలకొల్పడం, పుల్ సిరాత్ (వంతెన), ప్రవక్త(స) కు లభించే హౌజ్, సిఫారసు, ఆ తర్వాత స్వర్గం మరియు నరకం మొదలైనవి.

**22. <u>ప్రళయానికి ముందు సంభవించే పెద్ద సూచనలు ఏమిటి?</u>** ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా బోధించారు: "**మీరు పది సూచనలు చూడనంత వరకు ప్రళయం సంభవించదు: పొగ, దజ్జాల్, దాబ్బ (మృగం), పశ్చిమం నుండి సూర్యోదయం, ఈసా అలైహిస్సలాం దిగి రావడం, యాజూజ్ మాజూజ్, మూడు ధ్వంసాలు; తూర్పులోని ధ్వంసం, పశ్చిమలోని ధ్వంసం, అరబ్ ద్వీపకల్పంలోని ధ్వంసం, పదిట్లో చివరిది యమన్ నుండి ఒక అగ్ని వెలువడుతుంది, అది ప్రజల్ని వారు సమూహమయ్యే చోటకి నెట్టుకెళ్ళుంది**". (ముస్లిం 2901).

**23. <u>ప్రజల మీద వచ్చి పడే అతి ఘోరమైన సంక్షోభం ఏమిటి?</u>** ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: "**ఆదం అలైహిస్సలాం పుట్టినప్పటి నుండి ప్రళయం సంభవించే వరకు దజ్జాల్ కంటే ఘోరమైన విషయం మరొకటి లేదు**". (ముస్లిం 2946). అతను ఆదం సంతతిలోని ఒక మనిషియే, అతను చివరి కాలంలో రానున్నాడు, అతని రెండు కళ్ళ మధ్య (ك ف ر) (క ఫ ర) అని వ్రాసి ఉంటుంది, ప్రతి విశ్వాసుడు దానిని చదువుతాడు, అతడు ఒంటికన్నువాడై ఉంటాడు, అతనికి ఒక్క కుడి కన్ను మాత్రమే ఉంటుంది. అదీ ద్రాక్ష పండులా ఉబ్బినట్లుంటుంది. ప్రప్రథమంగా అతను ప్రజల ముందు ఒక సంస్కర్తవాదిగా ప్రత్యక్షమవుతాడు మళ్ళీ తాను ప్రవక్త అని వాదిస్తాడు ఆ పిదప తానే స్వయంగా ఆరాధ్యుడు అన్న తప్పుడు వాదన చేస్తాడు. అతను ఒక జాతి వద్దకు వస్తాడు, వారిని తనను నమ్మాలని ఆహ్వానిస్తాడు కాని వారు అతడి ఆహ్వానాన్ని రద్దు చేసి అతడ్ని తిరస్కరిస్తారు. అతను వారి వద్ద నుండి తిరిగి వెళ్తుండగా వారి ధన, ఆస్తిపాస్తులన్నీ అతని వెంట వెళ్తాయి, వారు తెల్లవారే సరికి ఖాళీ చేతులతో మిగిలిపోతారు, అప్పుడు మళ్ళీ వారి వద్దకు వస్తాడు, వారిని ఆహ్వానిస్తాడు, వారు అతడ్ని సత్యంగా నమ్మి అతని మాటను ఒప్పుకుంటారు, ఆకాశానికి ఆదేశిస్తే వర్షం కురుస్తుంది, భూమికి పండాలని ఆదేశిస్తే పంట పండుతుంది, తన వెంట నీరు మరియు అగ్ని తీసుకొని ప్రజల ముందుకు వస్తాడు, అయితే వినండి! అతని వెంట ఉన్న అగ్ని చల్లని నీరు మరియు అతని వెంట ఉన్న నీళ్ళే అసలు అగ్ని. విశ్వాసి ప్రతి నమాజు చివరిలో అతడి కీడు నుండి అల్లాహ్ శరణు కోరాలి, అతను గనక ఎదురవుతే సూరహ్ కహఫ్ లోని తొలి ఆయతులు పఠించాలి, సాధ్యమైనంత వరకు

అతడ్ని ఎదుర్కొనే ప్రయత్నం చేయవద్దు, పరీక్షలో పడే భయం ఉంటుంది. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చెప్పారుః "**దజ్జాల్ గురించి విన్న వారు అతడి నుండి దూరమే ఉండాలి, అల్లాహ్ సాక్షిగా! ఒక వ్యక్తి తాను విశ్వాసియే కదా అన్న భ్రమలో వస్తాడు కాని అతను కలిగించే సందేహాలకు గురై అతడిని అనుసరించడం మొదలెడుతాడు**". (అబూ దావూద్ 4319). భూమి పై 40 రోజులుంటాడు, ఒక రోజు ఒక సంవత్సరం, మరో రోజు నెల, ఇంకొక రోజు వారం మాదిరిగా ఉంటాయి, మిగితా రోజులు మన సామాన్య రోజులుగానే ఉంటాయి. మక్కా, మదీన నగరాలు తప్ప అన్ని నగరాల్లో, భూమి అంతా సంచరిస్తాడు, ఆ రెండు నగరాల్లో ప్రవేశించలేడు. ఆ తర్వాత ఈసా అలైహిస్సలాం దిగి వస్తారు, అతనిని హతమారుస్తారు.

**24. <u>స్వర్గనరకాలు ఇప్పుడున్నాయా?</u>** అవును ఉన్నాయి, అల్లాహ్ వాటిని మనుషులకంటే ముందు సృష్టించాడు, అవి ఎన్నడూ అంతం కావు, వాటికి వినాశనం ఉండదు. అల్లాహ్ తన కారుణ్యంతో స్వర్గానికి అర్హులయ్యే వారిని కొందరిని పుట్టించాడు మరియు తన న్యాయంతో నరకానికి కొందరిని అర్హులుగా చేశాడు. ప్రతి ఒక్కడు దేని కొరకు పుట్టించబడ్డాడో అదే అతనికి సులభమతరమైనది.

**25. <u>అదృష్టం(విధి) పై విశ్వాసం అంటే ఏమిటి?</u>** ప్రతి మంచి, చెడు యొక్క ఉనికి అల్లాహ్ యొక్క నిర్ణయం మరియు అంచనా ప్రకారంగా మాత్రమే ఉంటుందని, విశ్వసించాలి. అల్లాహ్ తను చేయాలనుకునే దానిని చేసి తీరతాడు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ప్రవచించారు: "**ఒకవేళ అల్లాహ్ భూమ్యాకాశాల్లో ఉన్నవారందరినీ శిక్షించ దలచి, శిక్షించినా ఆయన దౌర్జన్యపరుడు కాడు. ఒకవేళ ఆయన కరుణించదలచితే ఆయన కారుణ్యం వారి కొరకు వారి సత్కర్మల కంటే ఎంతో మేలైనది. నీవు ఉహుద్ పర్వతమంత బంగారం అల్లాహ్ మార్గంలో ఖర్చు చేసినా నీవు విధిని విశ్వసించనంత వరకు అల్లాహ్ దానిని స్వీకరించడు. నీపై రానున్న కష్టం ఎన్నటికీ తప్పదు మరి ఏ కష్టం వచ్చేది లేదో ఎన్నటికీ నీవు దానికి ఎదురుకోవు, విధిని ఈ విధంగా నమ్మకుండా నీవు మరణించావంటే నరకం పాలవుతావు**". (అహ్మద్, అబూదావూద్).

**అదృష్టంపై విశ్వాసంలో నాలుగు విషయాలున్నాయిః 1)** అల్లాహ్ కు ప్రతి దాని గురించి సంక్షిప్త మరియు సంపూర్ణ జ్ఞానం ఉందని విశ్వసించడం. **2)** అల్లాహ్ వాటిని తన వద్దనున్న సురక్షిత గ్రంథం (లౌహె మహ్ ఫూజ్)లో నమోదు చేసి భద్రంగా ఉంచాడని విశ్వసించడం. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: "**భూమ్యాకాశాలను పుట్టించడానికి 50 వేల సంవత్సరాల ముందే అల్లాహ్ సృష్టిరాసుల విధిరాతను వ్రాసి ఉంచాడు**" (ముస్లిం). **3)** అల్లాహ్ ఇష్టం మరియు శక్తి ప్రకారమే జరుగుతుందనీ మరియు ఆయన ఇష్టాన్ని అడ్డుకునేది ఆయన శక్తిసామర్థ్యాలను అణగవేసేదేదీ లేదని విశ్వసించడం. ఆయనకు ఇష్టం ఉన్నదే జరుగుతుంది ఇష్టం లేనిది జరగదు. **4)** అల్లాహ్ సర్వాన్ని సృష్టించువాడు, ఉనికిలోనికి తెచ్చేవాడు, ఆయన తప్ప ప్రతీది సృష్టింపబడినదే అని విశ్వసించుట.

**26. <u>మనిషికి వాస్తవ అధికారం, అభీష్టం ఉందా?</u>** అవును, మనిషికి ఇచ్ఛ, శక్తి అనేది ఉంది. కాని అల్లాహ్ ఇష్టం నుండి దాటి ఉండజాలదు. అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు: "**అల్లాహ్ కోరనంత వరకు మీరు ఏదీ కోరలేరు**". (తక్వీర్ 81:29). ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చెప్పారుః "**మీరు ఆచరించండి, ప్రతి ఒక్కరు తాను పుట్టించబడిన దానికి సులభతరం చేయబడింది**" (బుఖారి, ముస్లిం) మంచి చెడుల మధ్య వ్యత్యాసం

పాటించటానికి అల్లాహ్ మనకు మేధస్సు, చెవులు, కళ్ళు ప్రసాదించాడు. ఎవరైనా బద్ధిమంతుడు దొంగిలించి అల్లాహ్ నా అదృష్టంలో వ్రాసాడు అని అంటాడా? ఇలా అన్నా కూడా ప్రజలు అతని సాకును ఒప్పుకోరు, అతనికి శిక్ష విధిస్తారు, అంతే కాదు, ఇదిగో ఈ శిక్ష కూడా అల్లాహ్ నీకు వ్రాసి ఉంచాడు అని అంటారు. అల్లాహ్ వ్రాసిన విధిని ఆసరగా తీసుకోవడం, దానిని ఓ సాకుగా చెప్పుకోవడం ఎంతమాత్రం యోగ్యం కాదు. అల్లాహ్ ఇలా ఆదేశించాడుః "**అల్లాహ్ తలిస్తే మేముగానీ, మా తాతముత్తాతలు గానీ బహుదైవారాధనకు పాల్పడేవారం కాము; ఏ వస్తువునూ నిషిద్ధంగా ఖరారు చేసే వారం కూడా కాము" అని బహుదైవారాధకులు అంటారు. వీరికి పూర్వం గతించిన వారు కూడా ఇలాగే ధిక్కారవైఖరిని అవలంబించారు**. (అన్ఆమ్ 6:148).

**27. అల్ ఇహ్సాన్ అంటే ఏమిటి?** అల్ ఇహ్సాన్ గురించి ప్రశ్నించిన వ్యక్తికి ప్రవక్త ఇలా సమాధానమిచ్చారు. "**నీవు అల్లాహ్ ను చూస్తున్నట్లుగా భావిస్తూ ఆయన్ని ఆరాధించు, నీవు ఒకవేళ అలా భావించలేకపోతే, ఆయన నిన్ను తప్పక చూస్తున్నాడు (అని నమ్ముతూ ఆరాధించు)**". (ముస్లిం). ధర్మానికి సంబంధించిన 3 మౌలిక అంశాలలో ఇదే ఉత్తమ మైనది.

**28. తౌహీద్ భాగాలు ఎన్ని?** మూడు భాగాలు:

**1) తౌహీద్ రుబీబియత్**: అంటే సృష్టించడం, పోషించడం, సజీవంగా ఉంచడం లాంటి కార్యాల్లో అల్లాహ్ సాటిలేని ఏకైకుడు, అద్వితీయుడని నమ్మట. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం రాక పూర్వం కూడా మక్కా అవిశ్వాసులు ఈ భాగాన్ని నమ్మేవారు. **2) తౌహీద్ ఉలూహియత్:** నమాజ్, మ్రొక్కుబడి, దానం లాంటి ఆరాధనలు కేవలం అల్లాహ్ కొరకే చేయుట. ఆరాధనలు పొందే యోగ్యత, అర్హతలలో అల్లాహ్ ఏకైకుడు, అద్వితీయుడని (ఏ భాగస్వామిలేనివాడని) తెలుపటకే ప్రవక్తలు పంపబడ్డారు, దివ్యగ్రంథాలు అవతరింపజేయబడ్డాయి. **3) తౌహీద్ అస్మా వసిఫాత్:** అల్లాహ్ యొక్క ఏ ఉత్తమ నామాలు, ఉన్నత గుణగణాల గురించి అల్లాహ్ మరియు ఆయన ప్రవక్త (స) తెలిపారో వాటిని నమ్మట. వాటికి సంబంధించి వచ్చిన ఖుర్ఆన్, హదీథ్ ఆధారాల్లో తహ్రీఫ్ (ఏ ఆధారం లేకుండా నామగుణాల భావాన్ని మార్చుట), తాతీల్ (అల్లాహ్ గుణనామాలన్నింటిని లేదా వాటిలో కొన్నింటిని తిరస్కరించుట), తకయ్యిఫ్ (అల్లాహ్ గుణాలకు మాటల, ఊహల ద్వారా ఏదైనా ఒక రూపం ఇచ్చే ప్రయత్నం చేయుట), లేదా తమ్సీల్ (అల్లాహ్ గుణగుణాలను సృష్టి గుణగుణాలతో పోల్చుట) అనేవి లేకుండా నమ్మాలి.

**29. వలీ అంటే ఎవరు?** భయభీతిగల, పుణ్యాత్ముడైన విశ్వాసియే వలియల్లాహ్. అల్లాహ్ ఇలా ఉపదేశించాడు: "**వినండి! అల్లాహ్ వలీలకు (ప్రియతమైనవారికి) భయంగానీ, దుఃఖంగానీ ఉండదు, వారు విశ్వసించినవారై, (చెడు విషయంలో) అల్లాహ్ కు భయపడేవారై ఉంటారు**". (యూనుస్ 10:63). ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ప్రవచించారు: "**నిశ్చయంగా నాకు వలీలు (ప్రియతమ స్నేహితులు) అల్లాహ్ మరియు విశ్వాసుల్లో పుణ్యాత్ములైనవారు**". (బుఖారి, ముస్లిం).

**30. ప్రవక్త సహచరుల పట్ల మన విధి, తప్పనిసరి బాధ్యత ఏమిటే?**
వారి పట్ల మన విధి: వారిని ప్రేమించుట, వారి పట్ల సంతోషంగా ఉండుట మరియు వారి ప్రస్తావన, పేరు వచ్చినప్పుడు రదియల్లాహు అన్హు (అల్లాహ్ వారితో ఇష్టపడుగాక) అని పలుకుట, వారి పట్ల మన హృదయంలో ఎలాంటి చెడు ఆలోచన కలిగి ఉండక మరియు

నోటితో  వారికి ఏ హాని కల్గించకపోవుట, వారి ఘనతలు, మంచి విషయాలు చాటడం, వారి మధ్య జరిగిన ఘర్షణల విషయంలో మౌనం వహించుట, వారు పాపాలకు అతీతులు కారనీ కానీ వారు ధర్మమైన, సత్యమైన, న్యాయమైన నిర్ణయానికి ప్రయత్నం చేసి సత్యానికి చేరుకునేవారనీ, ఎవరైతే తమ ప్రయత్నంలో సఫలమవుతారో వారికి  రెండేసి పుణ్యాలు మరియు విఫలమైన వారికి ఒక పుణ్యం లభిస్తుందనీ. వారి ఆ తప్పులు కూడా మన్నించ బడతాయని నమ్మటం. వారి ఘనతల గొప్పదనంతో  వారి వలన జరిగిన తప్పిదాలు చెరిగి పోతాయి (అంటే అవి వారి తప్పిదాలను శుభ్రపరుస్తాయి). వారు తమ ఘనతల విషయంలో విభిన్న స్థానాల్లో ఉన్నారు; వారిలో అతి ఉన్నతమైన  శ్రేష్ఠత గలవారు ఇహలోకంలోనే స్వర్గ శుభవార్త పొందిన ఈ పది మంది గొప్ప సహాబాలు: అబూ బక్ర్, ఉమర్, ఉథ్మాన్, అలీ, తల్హా, జుబైర్, అబ్దుర్ రహ్మాన్ బిన్ ఔఫ్, సఅద్ బిన్ అబీ వఖ్ఖాస్, సఈద్ బిన్ జైద్ మరియు అబూ ఉబైదా బిన్ జర్రాహ్ (రదియల్లాహు అన్హుమ్ అజ్మఈన్). ఆ తర్వాత ముహాజిరీన్లు (మదీనాకు వలస వచ్చినవారు), ఆ తర్వాత బద్ర్ యుద్ధంలో పాల్గొన్న ముహాజిరీన్లు మరియు అన్సార్లు (ముహాజిరులకు శరణమిచ్చిన మదీనవాసులు), ఆ తర్వాత మిగితా అన్సారులు, ఆ తర్వాత ప్రవక్త (స) యొక్క ఇతర సహచరులు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: "**నా సహచరులను దూషించకండి, నా ప్రాణం ఎవరి చేతిలో ఉందో ఆయన సాక్షి! మీలో ఎవరైనా ఉహుద్ పర్వతమంత బంగారం ఖర్చు పెట్టినా, అది వారి ఒక ముద్ద్ లేదా సగం ముద్ద్ కు చేరుకోదు**". (బుఖారి, ముస్లిం). (ముద్ద్ అన్నది ఆనాటి ఒక కొలత, ఈ రోజుల్లో 700 గ్రాముల బియ్యం ఒక ముద్ద్ కు సమానం అవుతాయి). ఇంకా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా చెప్పారుః "**నా సహచరులను దూషించిన వారిపై అల్లాహ్, ఆయన దైవదూతలు మరియు సర్వమానవుల శాపం కురియుగాక**!" (అత్తబ్రానీ).

**31. ప్రవక్తను ప్రశంసించడంలో అల్లాహ్ ఆయనకు నిర్దేశించిన స్థానాన్ని దాటి ప్రశంసించవచ్చునా?** మన నాయకులైన ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం సర్వ సృష్టి లోనే అతి ఉత్తములు, శ్రేష్ఠులు అనడంలో ఎలాంటి సందేహమూ లేదు. అయితే తమ ప్రవక్త అయిన ఈసా బిన్ మర్యమ్ అలైహిస్సలాం ను ప్రశంసించడంలో క్రైస్తవులు అతిశయోక్తికి  పాల్పడ్డారు (హద్దు మీరారు). మనం ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల మితి మీరడం ఎంత మాత్రం యోగ్యం కాదు. ఎందుకనగా ప్రవక్త (స) మనల్ని ఇలా చేయడం నుండి వారించారుః "**క్రైస్తవులు ఇబ్నె మర్యం పట్ల మితిమీరనట్లు మీరు నా విషయంలో మితిమీరకండి, నేను అల్లాహ్ దాసుడ్ని మాత్రమే, అందుకని మీరు కూడా నన్ను అల్లాహ్ దాసుడు, ఆయన ప్రవక్త అని అనండి**". (బుఖారి).

**32. గ్రంథవహులు కూడా మోమిన్లేనా అంటే దైవవిశ్వాసులేనా?** యూదులు, క్రైస్తవులు మరియు ఇతర ధర్మాల అనుయాయులు మౌలికంగా వారు అనుసరిస్తున్న ధర్మం ఒకవేళ సరైనా కూడా వారందరూ కాఫిరులే(సత్యధర్మ తిరస్కారులు). ఎవరైనా సరే, ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవక్తగా వచ్చిన తర్వాత తన ధర్మాన్ని త్యజించి, ఇస్లాం ధర్మాన్ని స్వీకరించడో అతని ఆ ధర్మం స్వీకరించబడదు. "**అలాంటి వ్యక్తి పరలోకంలో నష్టపోయిన వారిలో చేరిపోతాడు**". (ఆలెఇమ్రాన్ 3:85). ఏ ముస్లిమైతే  వారు కాఫిర్లని నమ్మడో లేదా వారి ధర్మం

అసత్యమైందనే విషయంలో సందేహిస్తాడో అతడు అవిశ్వాసానికి పాల్పడినట్లే. ఎందుకంటే అతను వారిని సత్యతిరస్కారులని చెప్పిన అల్లాహ్ మరియు ఆయన ప్రవక్త (స) ఆదేశాల్ని వ్యతిరేకించాడు. "**వర్గాలన్నింటిలోనూ ఎవరెవరు దానిని (ఖుర్ఆను) త్రోసి పుచ్చుతారో వారికి వాగ్దానం చెయ్యబడిన గమ్యస్థానం నరకం**". (హూద్ 11:17). ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు ఇలా ఉపదేశించారు: "**ఎవరి చేతిలో ముహమ్మద్ ప్రాణం ఉందో ఆయన సాక్షిగా! ఏ యూదుడు, క్రైస్తవుడు ఇంకెవరైనా గానీ నా గురించి వింటాడో మరియు నన్ను విశ్వసించకుండానే చనిపోతాడో అతడు నరకవాసుల్లో ఒకడవుతాడు**". (ముస్లిం).

**33. <u>అవిశ్వాసులతో అన్యాయంగా ప్రవర్తించ వచ్చునా?</u>** లేదు, ప్రతి ఒక్కరికీ న్యాయం చేయడం మనపై విధిగావించడింది. అల్లాహ్ ఇలా ఆదేశించాడుః "**అల్లాహ్ న్యాయం చేయమనీ, ఉపకారం (ఇహ్సాన్) చేయమనీ ఆజ్ఞాపిస్తున్నాడు**". (నహ్ల్ 16:90). అన్యాయం, దౌర్జన్యం అనేది నిషిద్ధం. అల్లాహ్ ఇలా తెలిపాడని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపారు: "**నేను అన్యాయం, దౌర్జన్యం స్వయంగా నాపై నిషేదించుకున్నాను మరియు మీ మధ్యలో కూడా దానిని నిషిద్ధపరచాను, కనుక మీరు పరస్పరం అన్యాయానికి, దౌర్జన్యానికి పాల్పడకండి**" (ముస్లిం). ప్రళయదినాన దౌర్జన్యపరుని సత్కార్యాలు లాక్కోబడి బాధితునికి ఇవ్వబడతాయి. ఒకసారి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ... '**దివాల తీసిన వ్యక్తి ఎవరో మీకు తెలుసా?**' అని అడిగారు, 'మాలో దివాల తీసినవ్యక్తి డబ్బు, సామాగ్రి లేని వ్యక్తి' అని సహచరులన్నారు, అప్పుడు ప్రవక్త ఇలా తెలిపారుః '**నా అనుచర సంఘంలోని దివాల తీసిన వ్యక్తి ప్రళయదినాన నమాజు, ఉపవాసాలు, దానధర్మాలతో వస్తాడు, వాటితో పాటు ఒకరిని దూషించి, మరొకరిపై అపనిందలు వేసి, ఇంకొకరి సొమ్మును కాజేసి, మరెవరినైనా హత్య చేసి, మరెవరినైనా కొట్టి వస్తాడు, దానికి గాను అతని పుణ్యాలు వారికి పంచి పెట్టబడతాయి, అతని మీద నిందలు సమాప్తం కాక ముందే అతని పుణ్యాలు ఖాళీ అయిపోతాయి అప్పుడు వారి పాపాలు తీసుకో బడి అతని మీద వేయబడతాయి మళ్ళీ అతడు నరకంలో విసిరివేయబడతాడు**'. (ముస్లిం). చివరికి ఇలాంటి అన్యాయ ప్రతీకారం అన్నది పశువుల మధ్య కూడా జరుగుతుంది. (ఒక పశువు మరో పశువుపై దౌర్జన్యం చేసి ఉంటే వాటికి ప్రాణం పోసి వాటి మధ్యలో కూడా న్యాయం చేయబడుతుంది).

**34. <u>బిద్అత్ అంటేమిటి?</u>** ఇబ్ను రజబ్ రహిమహుల్లాహ్ చెప్పారుః "బిద్అత్ అంటే ధర్మంలో ఏ మాత్రం ఆధారం లేని వాటిని క్రొంగొత్తగా పుట్టించడం".

**35. <u>ధర్మంలో (మంచి) బిద్అతె హసన మరియు (చెడు) బిద్అతె సయ్యిఅ అంటూ ఉందా?</u>** ఆయతులలో, హదీథుల్లో ధార్మిక భావంలోని చెడు బిద్అత్ (నింద, అప్రతిష్ట) గురించి వచ్చి ఉంది, అనగా ధర్మంలో ఏ ఆధారం లేని కొంగ్రొత్త విషయాన్ని పుట్టించుట, కనిపెట్టుట. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా చెప్పారుః "**మేము చేయమని ఆదేశించని కార్యం ఎవరైనా చేస్తే అది రద్దు చేయబడుతుంది అంటే అంగీకార యోగ్యం పొందదు**". (బుఖారి, ముస్లిం). మరో సందర్భంలో ఇలా చెప్పారుః "**(ధర్మంలో) కొత్తగా పుట్టించబడ్డ ప్రతీది బిద్అత్, ప్రతి బిద్అత్ అపమార్గం**". (అబూదావూద్). ఇమాం మాలిక్ రహిమహుల్లాహ్ ధార్మిక బిద్అత్ గురించి ఇలా

చెప్పారుః "ఎవరైనా ఇస్లాంలో ఓ బిద్అత్ ను పుట్టించి అది మంచిది అని భావిస్తాడో వాస్తవానికి అతను ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ సందేశాన్ని చేరవేయడంలో ద్రోహం చేసారని అతడి భావన. ఎందుకంటే అల్లాహ్ ఇలా అంటున్నాడుః "నేను ఈ రోజు మీ కొరకు మీ ధర్మాన్ని పరిపూర్ణం గావించాను. మీపై నా అనుగ్రహాన్ని పూర్తిచేశాను". (మాఇద 5:3). అయితే మంచి బిద్అత్ శాబ్దికభావాన్ని ప్రశంసిస్తూ కొన్ని హదీథులు వచ్చి ఉన్నాయిః అంటే ఆ కార్యాలు చేయాలని ధర్మంలో ముందే ప్రస్తావన ఉంది, కాని ప్రజలు వాటిని మరచిపోయారు, అయితే వాటిని ప్రజలకు గుర్తు చేయాలని ప్రవక్త ప్రోత్సహించారు. ఉదా: ప్రవక్త(స) హదీథ్: "**ఎవరు ఇస్లాంలో (ముందు నుండే ఉన్న) ఓ సదాచారాన్ని మొదలు పెడతాడో అతనికి దాని పుణ్యంతో పాటు, అతని తర్వాత దానిని ఆచరించేవారి పుణ్యాల్లో ఏ కొరత లేకుండా అతనికి కూడా లభిస్తూ ఉంటాయి**". (ముస్లిం). ఈ భావంలోనే హజ్రత్ ఉమర్ రదియల్లాహు అన్హు చెప్పిన మాట ఉంది, ఆయన సామూహికంగా తరావీ నమాజు చేస్తున్నవారిని చూసి ఇలా అన్నారుః 'ఈ బిద్అత్ ఎంత మంచిగా ఉంది'. అంటే తరావీ నమాజు ధర్మపరమైనదే, దాని గురించి ప్రవక్త (స) ప్రోత్సహించి ఉన్నారు, స్వయంగా మూడు సార్లు సామూహికంగా తరావీ నమాజు చేయించారు కూడా. కాని విధిగావించ బడుతుందేమో అన్న భయంతో సామూహికంగా చేయించడం మానేశారు, అయితే దానినే ప్రజలు సామూహికంగా చేసే విధంగా హజ్రత్ ఉమర్ రజియల్లాహు అన్హు ఏకం చేశారు.

**36. <u>నిఫాఖ్ (కపటం) ఎన్ని రకాలు?</u>** రెండు రకాలుః **1)** నిఫాఖ్ ఏతికాది (విశ్వాసపరమైన కపటత్వం = పెద్దనిఫాఖ్): ఇస్లాం మరియు ఈమాన్ ను (దైవవిశ్వాసాన్ని) బహిరంగంగా స్వీకరిస్తూ, కుఫ్ర్ ను (అవిశ్వాసాన్ని) గుప్తంగా ఉంచుకోవడం ఈ రకమైన నిఫాఖ్ ధర్మభ్రష్టతకు దారి తీస్తుంది. అలాంటి వ్యక్తి చనిపోయే వరకు అలాగే కట్టుబడి ఉంటే అతడు అవిశ్వాస స్థితిలో మరణిస్తాడు. అల్లాహ్ ఇలా ఆదేశించాడుః "**కపటులు నిశ్చయంగా నరకంలోని అధమాతి అధమ శ్రేణిలోకిపోతారు**". (4:145). వారి గుణాలుః వారు అల్లాహ్ ను మరియు విశ్వాసులను మోసగిస్తారు, విశ్వాసులతో పరిహాసమాడతారు, ముస్లింలకు వ్యతిరేకంగా కాఫిర్లకు సహాయపడతారు, తమ సత్కార్యాలకు బదులుగా ప్రాపంచిక లాభాన్ని కోరుతారు. **2)** నిఫాఖ్ అమలి అస్గర్ (ఆచరణ పరమైన కపటత్వం = చిన్న నిఫాఖ్): ఇది ఇస్లాం నుండి బహిష్కరణకు కారణం కాదు, కాని ఆ వ్యక్తి తౌబా చేయకుండా ఉంటే అది పెద్ద నిఫాఖ్ కు చేరుకునే ప్రమాదం ఉంటుంది. చిన్న నిఫాఖ్ గల వ్యక్తి గుణాలు: మాట్లాడుతే అబద్ధం పలుకుతాడు, వాగ్దానం చేస్తే వ్యతిరేకం చేస్తాడు, జగడమైతే దూషణకు దిగుతాడు, ఒడంబడిక చేసి భంగపరుస్తాడు. నమ్మి ఏదైనా అప్పగిస్తే (అమానత్) అంటే అతని వద్ద పెడితే దానిని కాజేసుకుంటాడు. అందుకే సహచరులు ఇలాంటి నిఫాఖ్ తో భయపడేవారు. ఇబ్ను అబీ ములైక రహిమహుల్లాహ్ చెప్పారు: '30 మంది సహాబాలను కలిశాను వారు నిఫాఖ్ కు గురి అయ్యామా అని భయ పడటం నేను చూసాను. ఇబ్రాహీం తైమీ రహిమహుల్లాహ్ చెప్పారుః నా మాటను నా ఆచరణతో కలిపి చూస్తే నేను అబద్ధికుడినా అని భయం కలిగేది'. హసన్ బస్రీ వారిలా అన్నారు: 'నిఫాఖ్ తో భయ పడే వాడే విశ్వాసి, భయపడనివాడే మునాఫిఖ్'. ఉమర్ రదియల్లాహు అన్హు, హుజైఫా రదియల్లాహు అన్హుమాతో 'నేను అల్లాహ్ మీద ప్రమాణం చేసి అడుగుతున్నాను, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపిన

మునాఫిఖుల జాబితాలో నా పేరు ఉందా?' అని అడుగగా, ఆయన 'లేదు, కాని నీ తర్వాత ఇంకెవరికీ నేను జవాబివ్వను' అని పలికారు.

**37. అల్లాహ్ వద్ద అతి పెద్ద మరియు ఘోరమైన పాపం ఏది?** అల్లాహ్ తో షిర్క్ (ఇతరులను భాగస్వామి) చేయడం. అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు: "నిశ్చయంగా షిర్క్ మహా అన్యాయం". (లుఖ్మాన్ 31:13). 'ఘోరాతిఘోరమైన పాపం ఏది?' అని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను ప్రశ్నించినప్పుడు 'నిన్ను పుట్టించిన అల్లాహ్ కు నీవు ఇతరులను భాగస్వామి చేయడం' అని జవాబిచ్చారు. (బుఖారి, ముస్లిం).

**38. షిర్క్ ఎన్ని రకాలు ?** రెండు: **1) షిర్క్ అక్బర్ (పెద్ద షిర్క్):** ఇది ఇస్లాం నుండి బహిష్కరణకు కారణం అవుతుంది మరియు (అదే స్థితిలో చనిపోతే) అల్లాహ్ అతడిని క్షమించడు. అల్లాహ్ ఇలా ఆదేశించాడుః "తనకు భాగస్వామ్యం (షిర్క్) కల్పించటాన్ని అల్లాహ్ ఎట్టి పరిస్థితిలోనూ క్షమించడు. తను కోరుకుంటే షిర్క్ మినహా మిగిలిన పాపాలను క్షమిస్తాడు". (నిసా 4:48,116). ఈ షిర్క్ అక్బర్ నాలుగు రకాలు - **a)** షిర్కు ఫిద్దుఆ వల్ మస్అల: అల్లాహ్ తో అర్థించడం (దుఆ చేయడం), అడగటం మానేసి ఇతరులను అర్థించడం. **b)** షిర్కు ఫిన్నియ్య వల్ ఇరాద వల్ ఖస్ద్; సత్కార్యాలు అల్లాహ్ యేతరుల కొరకు చేయుట (సంకల్పపరంగా షిర్క్ చేయడం). c) షిర్కు ఫిత్తాఅః అంటే అల్లాహ్ హలాల్ చేసిన దానిని ఎవరైనా ఉలమాలు, పండితులు హరాం చేస్తే లేదా అల్లాహ్ హరాం చేసిన దానిని ఎవరైనా ఉలమాలు హలాల్ చేస్తే (అల్లాహ్ చేసిన హలాల్, హరాంను నమ్మి, విధేయత పాటించకుండా) వారికి విధేయత చూపుట. **d)** షిర్కుల్ ఫిల్ ముహబ్బః అల్లాహ్ తో ఉండ వలసి నటువంటి ప్రేమ ఇతరులతో కలిగి ఉండడం. **2) షిర్క్ అస్గర్ (చిన్న షిర్క్):** ఇది ఇస్లాం నుండి బహిష్కరణకు కారణం కాదు, ఇది రెండు రకాలుః **a)** జాహిర్ (బహిర్గతమైనది) అది మాటలకు సంబంధించింది; అల్లాయేతరుల ప్రమాణం చేయుట లేదా అల్లాహ్ మరియు నీవు తలచుకుంటే అని అనుట, లేదా అల్లాహ్ మరియు ఫలాన వ్యక్తి లేకుంటే అని అనుట. లేదా ఆచరణకు సంబంధించినది; కష్టాలు రాకుండా ఉండుటకు, వచ్చినవి పోవుటకు శరీరంలో ఎక్కడైనా కంకణాలు, తాడులు ధరించుట, దిష్టి తగలకుండా తాయత్తులు వేసుకొనుట, లేదా పక్షులతో, పేర్లతో, పదాలతో, స్థలాలు తదితర వాటితో అపశకునం అనుకొనుట. **b)** ఖఫీ (గుప్తమైనది) అంటే సంకల్పం, ఉద్దేశ్యం మరియు లక్ష్యాల పరంగా షిర్క్ ఉదాహరణకు ప్రదర్శనాబుద్ధితో, పేరు ప్రఖ్యాతల కోసం ఏదైనా సత్కార్యం చేయడం. (ఈ రకంలో మరియు పైన పేర్కొన్న షిర్కున్నియ్యలలో తేడా గమనించండిః మనిషి ఏదైనా సత్కార్యం చేయటానికి అసలుద్దేశ్యం మరియు ఆ సత్కార్యం చేయుటకు అతడిని పురికోల్పేది అల్లాహ్ యేతరుల సంతృప్తి, లేదా వారి నుండి ఏదైనా ప్రయోజనం పొందడం ఉంటే అది షిర్క్ అక్బర్ రకంలో వస్తుంది. కాని మనిషి అల్లాహ్ కొరకే ఏదైనా సత్కార్యం చేస్తాడు కాని అప్పుడప్పుడు ఓ నలుగురి ముందు అదే సత్కార్యం చేస్తే మరింత మంచిగా, లేదా కొంత వారు కూడా మెచ్చుకోవాలని మనస్సులో వస్తే ఇది షిర్క్ అస్గర్ కోవలో చేరుతుంది).

**39. షిర్క్ అక్బర్ మరియు షిర్క్ అస్గర్ లో తేడా ఏమిటి?** ఆ రెండింటిలోని తేడా ఇదిః **షిర్క్ అక్బర్:** షిర్క్ అక్బర్ చేయువాడు ఇహలోకంలో ఇస్లాం నుండి బహిష్కరించబడితే పరలోకంలో సదా నరకంలో ఉంటాడు. షిర్క్ అక్బర్ సర్వ సత్కార్యాల్ని మట్టిలో కల్పుతుంది. **షిర్క్ అస్గర్:** షిర్క్ అస్గర్ చేయువాడు ఇహలోకంలో

ఇస్లాం నుండి బహిష్కరించబడడు మరియు పరలోకంలో సదా నరకంలో ఉండడు. షిర్క్ అస్గర్ ఏ కార్యంలో ఉంటుందో అదే వ్యర్థమవుతుంది. షిర్క్ అస్గర్ కూడా షిర్క్ అక్బర్ మాదిరిగా తౌబాతోనే క్షమించబడుతుందా లేదా ఘోరమైన పాపాల మాదిరిగా అల్లాహ్ ఇష్టంపై ఆధారపడి ఉంటుందా అనే విషయంలో భేదాభిప్రాయం ఉంది. రెండిట్లో ఏ అభిప్రాయం నిజమైనా రెండు కూడా ప్రమాద కరమైనవే కనుక జాగ్రత్తగా ఉండాలి.

**40. షిర్క్ అస్గర్ జరగక ముందు తీసుకోవలసిన జాగ్రత్తలు ఏమైనా ఉన్నాయా? లేదా ఆ తప్పు జరిగిన తర్వాత చేయవలసిన పరిహారం ఏమైనా ఉందా?** అవును ఉంది, ప్రదర్శనాబుద్ధితో జాగ్రత్త పడుటకు తాను చేస్తున్న సత్కార్యం ద్వారా కేవలం అల్లాహ్ సంతృప్తి కోరాలి. అయితే మరీ సూక్ష్మమైన అలాంటి షిర్క్ నుండి రక్షించమని దుఆ చేయాలి. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: "**ప్రజలారా! ఈ షిర్క్ నుండి మీరు జాగ్రత్తగా ఉండండి, అది చీమ కదలిక కంటే మరీ గుప్తంగా ఉంటుంది సుమా**", అప్పుడు ఎవరో అన్నారుః "ప్రవక్తా! అది చీమ కదలిక కంటే గుప్తంగా ఉంటే దాని నుండి మేమెలా జాగ్రత్తగా ఉండాలి?" ప్రవక్త చెప్పారుః "**ఈ దుఆ చదవండిః అల్లాహుమ్మ ఇన్నా నఊజు బిక మిన్ అన్ నుష్రిక బిక షైఅన్ నఅలముహు వ నస్తగ్ఫిరుక లిమా లా నఅలము. అంటే ఓ అల్లాహ్! తెలిసి ఏదైనా షిర్క్ చేయుట నుండి మేము నీ శరణలోకి వస్తున్నాము మరియు మాకు తెలియని దాని గురించి నీ క్షమాపణ, మన్నింపును కోరుతున్నాము**". (అహ్మద్ 32/383) ఇక అల్లాహ్ యేతరుల పేరుతో చేసిన ప్రమాణం యొక్క పరిహారం: ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చెప్పారుః "**లాత్, ఉజ్జాపై ప్రమాణం చేసినవారు లాఇలాహ ఇల్లల్లాహ్ చదవాలి**". (బుఖారి 4860, ముస్లిం 1647). అపశకునం పాటించినవారి పరిహారం: ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చెప్పారుః "**అపశకునం ఎవరినైనా ఏదైనా కార్యం నుండి ఆపిందంటే అతడు షిర్క్కు పాల్పడినట్లే**". సహచరులన్నారుః దాని పరిహారం ఏమిటి? ప్రవక్త చెప్పారుః "**ఇలా అనండిః అల్లాహుమ్మ లా ఖైర ఇల్లా ఖైరుక వలా తైర ఇల్లా తైరుక వలాఇలాహ గైరుక. అంటే ఓ అల్లాహ్! నీ మేలు తప్ప ఎక్కడా మేలు లేదు, నీ శకునం తప్ప మరే శకునం లేదు. నీవు తప్ప సత్య ఆరాధ్యుడు ఎవ్వడూ లేడు**". (అహ్మద్ 11/623).

**41. కుఫ్ర్ ఎన్ని రకాలు?** రెండు రకాలుః **1) కుఫ్ర్ అక్బర్:** ఇది మనిషిని ఇస్లాం నుండి బహిష్కరిస్తుంది. దీని 5 రకాలున్నాయిః **అ) కుఫ్రుత్ తక్జీబ్** (అసత్యం అని తిరస్కరించుట). **ఆ) కుఫ్రుల్ ఇస్తక్బార్** మఅత్తస్దీఖ్ (సత్యమని నమ్ముతూ గర్వంతో తిరస్కరించుట). **ఇ) కుఫ్రుష్షక్** (అనుమానంతో తిరస్కరించుట). **ఈ) కుఫ్రుల్ ఏరాజ్** (ముఖం త్రిప్పుకొనుట). **ఉ) కుఫ్రున్నిఫాఖ్** (కపటం కారణంగా సత్యాన్ని తిరస్కరించుట). **2) కుఫ్ర్ అస్గర్** అంటే అవిధేయత పరమైనది. ఇది ఇస్లాం నుండి బహిష్కరించదు. ఉదాహరణకు ముస్లింని హతమార్చడం.

**42. మ్రొక్కుబడి గురించి ఇస్లామీయ ధర్మాజ్ఞ ఏమిటి?** ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మ్రొక్కుబడిని అసహ్యించుకున్నారు. ఇంకా ఇలా చెప్పారుః **అది ఎలాంటి మేలునూ తీసుకురాదు**. (ముస్లిం 1639). ఇది ప్రత్యేకంగా అల్లాహ్ సంతృప్తిని ఉద్దేశించి మొక్కిన మ్రొక్కుబడి విషయం. ఇక అల్లాహ్ యేతరుల గురించి మ్రొక్కుబడి నిషిద్ధం (హరాం). ఉదాహరణకు ఏదైనా సమాధి గురించి, లేదా వలీ పేరుతో మ్రొక్కుకొనుట. అలాంటి మ్రొక్కుబడి తప్పుగా, తెలియకుండా మ్రొక్కుకున్నా గాని నెరవేర్చకూడదు.

(ఎందుకనగా మ్రొక్కుకొనుట పాపము, తెలియకుండా మ్రొక్కుకున్న మ్రొక్కుబడి నెరవేర్చడం కూడా పాపమే, ఇంతకు ముందు అలా చేసి ఉంటే వెంటనే తౌబా చేసుకోండి).

**43. జ్యోతిష్యులు, అగోచరజ్ఞానారోపన చేసేవారి వద్దకు పోవుట గురించి ఇస్లామీయ ధర్మాజ్ఞ ఏమిటి?** వారి వద్దకు పోవడం నిషిద్ధం (హరాం). దాని మీద నమ్మకం లేదు కాని అసలు అందులో ఏముందో చూద్దామని ఊరికే చేయి చూపించుకున్నా, అతని 40 రోజుల నమాజు అంగీకరింపబడదు.ఎందుకనగా ప్రవక్త సల్లల్లాహు అలైహి వస్లలం చెప్పారుః "**ఎవరైనా జ్యోతిష్యుని వద్దకు వచ్చి అతనితో ఏదైనా విషయం అడిగినా చాలు దానికి అతని 40 రోజుల నమాజు అంగీకరింపబడదు**". (ముస్లిం 2230). ఇక వారి వద్దకు వెళ్ళి, వారి అగోచర జ్ఞానారోపనను సత్యంగా నమ్మితే అతను ప్రవక్త సత్యధర్మాన్ని తిరస్కరించినవాడవుతాడు. ఎందుకనగా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చెప్పారుః "**ఎవరైనా జ్యోతిష్యుని లేదా ఆగోచరజ్ఞానారోపన చేసేవాని వద్దకు వచ్చి అతడు చెప్పిన విషయాన్ని సత్యంగా నమ్ముతే అతను ప్రవక్త ముహమ్మద్ పై అవతరించిన దానిని తిరిస్కరించినవాడవుతాడు**". (ముస్నద్ అహ్మద్ 15/331).

**44. నక్షత్రాల ఆధారంగా వర్షం కోరడం ఎప్పుడు షిర్క్ అక్బర్, మరెప్పుడు షిర్క్ అస్గర్ అవుతుంది?** అల్లాహ్ ఇష్టం లేకుండానే నక్షత్రాలలో ప్రభావం ఉందని ఎవరు నమ్ముతాడో, వర్షం పుట్టడం, కుర్పించడం అనేది ఆ నక్షత్రం వల్ల అని నమ్ముతాడో అతను షిర్క్ అక్బర్ చేసిన వాడవుతాడు. మరెవరయితే నక్షత్రంలో ప్రభావం అల్లాహ్ ఇష్టంతోనే ఉంటుందని, అల్లాహ్ దానిని వర్షానికి ఓ సబబుగా పుట్టించాడని నమ్ముట, మరియు ఆ నక్షత్రం ప్రత్యక్షమైనప్పుడు వర్షం కురువడాన్ని అల్లాహ్ ఓ అలవాటుగా చేశాడని నమ్ముట మొదలైనవి నిషిద్ధం (హరాం) మరియు షిర్క్ అస్గర్, ఎందుకనగా అతను ఏ ధార్మిక లేదా సంవేధన (cutaneous sensation) లేదా నిజబుద్ధితో కూడిన ఆధారం లేకుండా దానిని ఒక సబబుగా నమ్మాడు. అయితే నక్షత్రాలతో సంవత్సరపు కాలాలు మరియు వర్షం కురిసే సమయాలు కనుక్కునే ప్రయత్నం చేయడం యోగ్యమే.

**45. ముస్లింలపై వారి నాయకుని (పాలకుని) హక్కు ఏమిటి?** ఇష్టమయిన, అసహ్యమైన అన్ని సందర్భాల్లో వారి మాట వినడం, విధేయత పాటించడం విధిగా ఉంది. వారు దౌర్జన్యం చేసినా వారికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేయటంను ఇస్లాం అనుమతించదు. విధేయత నుండి దూరం అవ కూడదు, వారిపై శాపనాలు చేయకూడదు వారిని సంస్కరణ, మన్నింపు గుణం వైపుకు ఆహ్వానించాలి, సన్మార్గం, మంచిబాట చూపించాలి. అల్లాహ్ విధేయత పరిధిలో వారి విధేయత పాటిస్తాము, ఎప్పుడు పాపం గురించి ఆదేశిస్తారో అప్పుడు వారి విధేయత నిషిద్ధం. కాని ఇతర మంచి విషయాల్లో వారి విధేయత విధిగా ఉంది. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు ఇలా సెలవిచ్చారు: "పాలకుని, నాయకుని మాట విను, ఆజ్ఞ పాలించు అతను నీ వీపుపై కొరడా కురిపించినా, నీ సొమ్ము తీసుకున్నా నీవు మాట విన్ని, ఆజ్ఞాపాలన చేయి". (ముస్లిం 1847).

**46. ఆదేశాలు, నివారణల్లో అల్లాహ్ వివేచన, ఔచిత్యమేమిటి అని ప్రశ్నించడం యోగ్యమేనా?** అవును యోగ్యమే, కాని విశ్వాసం మరియు ఆచరణ అనేది ఆ వివేచనను తెలుసుకోవడం మరియు అది అర్ధమవడం పై ఆధార పడి ఉండ కూడదు. దాని గుర్తింపు విశ్వాసి ధర్మంపై నిలకడను మరింత పటిష్టం చేసేందుకు

ఉపయోగపడాలి. అయినా ఏమీ ప్రశ్నించకుండా అట్లే నమ్మడమనేది సంపూర్ణ భక్తి భావనకు, అల్లాపై విశ్వాసానికి మరియు ఆయన పరిపూర్ణ వివేచనపరుడనే నమ్మకానికి ఓ నిదర్శనం, ప్రవక్త సహచరులు ఇలాగే నమ్మేవారు.

**47. ఈ ఆయతు యొక్క అర్థం ఏమిటి?** "నీకు ఏ మంచి జరిగినా అది అల్లాహ్ తరఫునుంచే జరుగుతుంది. నీకు ఏదైనా చెడు జరిగితే అది నీ స్వయంకృతమే". (నిసా 4:79) ఈ ఆయతులో ఏ మంచి (హసన) అంటే వరాలు, చెడు (సయ్యిఅ) అంటే పరీక్ష. ప్రతి ఒక్కటి అల్లాహ్ వైపు నుండే నిర్ణయించబడి, వ్రాయబడి ఉంది. మంచి అల్లాహ్ వైపునకు అంకితం చేయబడుతుంది, ఎందుకనగా అల్లాహ్ దానికి ఆ అందం ప్రసాదించాడు. చెడును ఏదో వివేచనతో పుట్టించాడు. ఆ వివేచన పరంగా అది ఆయన ఓ కృప, మరియు మంచితనమే. అల్లాహ్ యొక్క సర్వ కార్యాలు మంచివే. ప్రవక్త సల్లల్లాహు అలైహి వస్లలం చెప్పారుః "సర్వ రకమైన మంచి నీ రెండు చేతుల్లోనే ఉంది, మరియు చెడు నీ వైపు నుంచి కాదు" (ముస్లిం 771). మానవుడితో వెలువడే కార్యాలు కూడా అల్లాహ్ పుట్టించినవే, అలాగే అదే సమయంలో అవి మానవులతో వెలువడుతున్నాయి. అల్లాహ్ ఇలా ఆదేశించాడుః "ఎవరైతే అల్లాహ్ మార్గంలో ఇచ్చాడో, తన ప్రభువుకు భయపడుతూ ఉన్నాడో, ఇంకా సత్పరిణామాన్ని సత్యమని ధృవపరిచాడో, అతనికే మేము సులువైన మార్గపు సౌకర్యం వొసగుతాము". (లైల్ 92:5-7).

**48. ఫలానా వ్యక్తి షహీద్ అని అనడం యోగ్యమేనా?** నిర్దిష్టంగా ఎవరినైనా షహీద్ అనడం అతడు స్వర్గీయుడు అని తీర్పు చేసిన మాదిరిగానే ఉంటుంది. అందుకు నిజధర్మంపైన ఉన్న అహ్లుస్ సున్న పద్ధతి ప్రకారం; ముస్లిములలోని ఏ వ్యక్తిని నిర్దిష్టంగా ఇతను స్వర్గవాసుల్లో ఒకడు అని లేదు నరకవాసుల్లో ఒకడు అని అనరాదు, కేవలం ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు ఏదైనా వ్యక్తి గురించి రెండింటిలో ఏదో ఒక్కదాని వాడు అని తెలిపినవారు తప్ప. వాస్తవం ఏమిటంటే ఏ మనిషి ఏ స్థితిలో చనిపోయాడో మనం గ్రహించలేము. అంతిమంగా ఉన్న ఆచరణల ప్రకారమే మనిషి లేపబడతాడు, సంకల్పం, నియ్యత్ గురించి అల్లాకు మాత్రమే తెలుసు. కాని సత్కార్యాలు చేసేవానికి సద్ఫలితం లభిస్తుందని ఆశిస్తాము, దుష్కర్మలు చేసేవానికి శిక్ష లభిస్తుందని భయపడతాము.

**49. నిర్దిష్టంగా ఒక ముస్లింను కాఫిర్ అని అనవచ్చా?** నిర్దిష్టంగా ఏ ముస్లింనైనా కాఫిర్, ముష్రిక్, మునాఫిఖ్ అని అనుట యోగ్యం కాదు. ఎప్పటివరకైతే అతని నుండి అలాంటి ఏదైనా విషయం వెలువడదో, అలా అనడానికి కొన్ని షరతులున్నాయి, అతని ఆంతరంగంలోని విషయాన్ని అల్లాహ్ కే వదిలేస్తాము.

**50. కాబా గృహం తప్ప ఇంకా దేనినైనా ప్రదక్షిణం (తవాఫ్) చేయవచ్చా ?** ఈ భూమి పై పరిశుద్ధ కాబా గృహం తప్ప మరే చోట తవాఫ్ చేయ కూడదు. ఏ స్థలానికి దాని లాంటి పోలిక ఇవ్వడం ఎంత మాత్రం యోగ్యం కాదు, దాని కీర్తి ఎంత గొప్పగా ఉన్నా సరే. గౌరవోన్నతుల భావంతో కాబా తప్ప మరే దాని తవాఫ్ చేసినా అల్లాహ్ యొక్క అవిధేయతకు ఒడిగట్టినట్లే.

# మనో ఆచరణలు

అల్లాహ్ హృదయాన్ని సృష్టించి, దానిని రాజుగా చేసాడు. మిగిలిన అవయవాలన్నింటినీ దాని సైనికులుగా చేశాడు. రాజు సవ్యంగా ఉంటే సైనికులందరూ సవ్యంగా ఉంటారు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా చెప్పారుః **నిశ్చయంగా శరీరంలో ఓ మాంసపు ముద్ద ఉన్నది. అది సవ్యంగా ఉంటే మిగిలిన శరీరమంతా బాగుంటుంది. అది పాడైతే మొత్తం శరీరం పాడైపోతుంది, వినండి! అదే మానవ హృదయం**. (బుఖారి 52, ముస్లిం 1599). ఈ మనసే విశ్వాసం, దైవభీతి, అవిశ్వాసం, కపటం మరియు షిర్క్ వంటి వాటన్నింటికీ నిలయం. **ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం "భయభీతి ఇక్కడుంది, ఇక్కడుంది, ఇక్కడుంది" అని మూడు సార్లు తన ఛాతి వైపు సైగ చేసి పలికారు**. (ముస్లిం 2564).

• **ఈమాన్ అంటే విశ్వాసం, వాక్కు మరియు ఆచరణ**; మనస్సులో విశ్వాసం, నాలుక పలుకులు (వాక్కు), హృదయం మరియు అవయవాల ఆచరణ. హృదయం విశ్వసిస్తుంది మరియు ధృవీకరిస్తుంది, నోటి పలుకులు సాక్ష్యం పలుకుతాయి, అప్పుడు హృదయం ప్రేమ, భయం, ఆశతో తన పని చేయటం ఆరంభిస్తుంది; నాలుక దైవస్మరణ మరియు ఖుర్ఆన్ పారాయణం చేస్తూ కదులుతుంది మరియు అవయవాలు రుకూ, సజ్దాలు చేయుటకు మరియు అల్లాహ్ సాన్నిధ్యానికి చేర్చే సత్కార్యాలు చేయుటకు కదులుతాయి. హృదయం ఆధీనంలో శరీరం ఉంటుంది, హృదయంలో ఏ విషయం చోటు చేసుకుంటుందో దాని సంబంధిత పర్యవసనాలు శరీరంలోని ఏదో ఒక అవయవంలో కానవస్తాయి.

• **మనో ఆచరణ అంటేః** ఆచరణల (కర్మల) స్థానం హృదయం అని అర్థం. వాటిలో అతి గొప్పది అల్లాహ్ పై విశ్వాసం, ఆ విశ్వాసం హృదయంలో ఉంటుంది, అక్కడి నుండే అనుకరణ మరియు ఆమోదం (సమ్మతం) సంబంధమైన ధృవీకరణ ఉంటుంది. వీటితో పాటు మనిషికి తన ప్రభువుతో ఉండే ప్రేమ, భయం, ఆశ, మరలింపు, నమ్మకం, భరోసా, సహనం, భయభీతి లాంటన్నింటి స్థానం హృదయమే.

• **మనో కార్యాల్లో ప్రతికార్యానికి విరుద్ధంగా ఓ మనోరుగ్మత ఉంటుంది;** ఇఖ్లాస్ కు (చిత్తశుద్ధికి) విరుద్ధం రియా (షో ఆఫ్), నమ్మకానికి విరుద్ధం అనుమానం, ప్రేమకు విరుద్ధం ద్వేషం, అలాగే... ఎప్పుడు మనం మన హృదయశుద్ధిని అలక్ష్యం చేస్తామో, దానిపై పాపాలు జమ అవుతూ పోతాయి, పిదప దానిని నాశనం చేస్తాయి. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చెప్పారుః "**మనిషి ఒక పాపం చేసినప్పుడు అతని హృదయంలో ఒక చుక్క పడుతుంది, అతను గనుక ఆ పాపకార్యాన్ని వదిలి పెట్టి, పశ్చాత్తాప పడి, క్షమాపణ కోరుకుంటే ఆ చుక్క చెరిపి వేయబడుతుంది, అతను గనుక మరలా అదే పాపానికి ఒడిగడితే ఆ చుక్క ఇంకా పెరుగుతుంది, మళ్ళీ పాపం చేస్తే మరింత పెరుగుతుంది. అలా అలా పూర్తి హృదయాన్ని కప్పి వేస్తుంది, దీనినే తుప్పు అంటారు**", సూర ముతఫ్ఫిఫీన్ ఆయతు 14లో అల్లాహ్ దీని గురించి ఇలా ప్రస్తావించాడుః "**ఎంతమాత్రం కాదు, అసలు విషయం ఏమిటంటే వారి దురాగతాల మూలంగా వారి హృదయాలకు తుప్పు పట్టింది**". ఇంకా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా చెప్పారు: **ఒక్కొక్క ఈకతో చాప తయారైనట్లు (పాపాల వల్ల) హృదయాలపై ఎన్నో దుష్టప్రేరణలు (ఫిత్నాలు) వచ్చి పడుతూ ఉంటాయి, ఏ హృదయం వాటిని స్వీకరిస్తుందో అందులో నల్లటి చుక్క పడుతుంది, ఏ హృదయం నిరాకరిస్తుందో అందులో తెల్లటి చుక్క పడుతుంది, చివరికి హృదయంలో రెండు**

**విభిన్న భాగాలు ఏర్పడతాయి, ఒకటి తేటతెల్లని నున్నని రాయి వలె ఉంటుంది, భూమ్యాకాశాలున్నంత వరకు దానిపై ఏ పరీక్షా (ఫిత్న) ప్రభావం చూపదు (తన ప్రభావం చూపి నష్టపరచదు). రెండోది తింపిపెట్టబడ్డ కూజా లాంటి మహానల్లనిది, మనోవాంఛలకు నచ్చింది తప్ప మంచిని మంచిగా గుర్తించదు, చెడును అసహ్యించుకోదు** (ముస్లిం 144).

• హృదయ ఆరాధనల గురించి తెలుసుకోవటం ఇతర అవయవాల ఆరాధనల గురించి తెలుసుకోవటం కంటే ఎంతో ముఖ్యం, ఎందుకంటే హృదయ ఆరాధనలు వేర్ల (ROOTS) వంటివి. అవయవాలకు సంబంధించిన కార్యాలు వాటి శాఖల వంటివి. వాటిని పరిపూర్ణం చేసి ప్రతిఫలాన్ని ఇచ్చేవి అవే. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ప్రవచించారుః **నిశ్చయంగా అల్లాహ్ మీ ముఖాలను, ఆస్తిపాస్తులను చూడడు, కాని మీ హృదయాలను, మీ కర్మలను చూస్తాడు**. (ముస్లిం 2564). విద్య-జ్ఞానాలు యోచించే, గ్రహించే చోటు (అవయవం) హృదయమే. అందుకే అల్లాహ్ వద్ద హృదయంలో స్థిరంగా ఉండే విశ్వాసం, నమ్మకం మరియు చిత్తశుద్ధి (ఇఖ్లాస్) లాంటి విషయాల ఆధారంగానే ప్రజల మధ్య ఘనతల్లో తేడా నిర్ణయించబడుతుంది. హసన్ బస్రీ రహిమహుల్లాహ్ ఇలా చెప్పారుః "అల్లాహ్ సాక్షిగా! హజ్రత్ అబూబక్ర్ రజియల్లాహు అన్హు నమాజ్, ఉపవాసాల వల్ల కాదు, ఆయన హృదయంలో నాటుకు పోయిన విశ్వాసం వల్లే ఇతర సహాబాలు చేరుకోలేనంత ఉన్నతశ్రేణికి ఎదిగారు".

**• అవయవాల కార్యాల కంటే మనోకార్యాలు శ్రేష్ఠత గలవి అనడానికి కారణాలు:**

**1)** మనోఆరాధనలోని లోపం కారణంగా అవయవాలు చేసే మంచిపనుల పుణ్యం వృధా అవుతుంది. ఉదా, ఏదైనా సత్కార్యంలో చూపుగోళుతనం (షో ఆఫ్) చోటు చేసుకోవడం. **2)** హృదయ కార్యాలే అన్నింటికీ మూలం గనుక మనస్సుతో సంబంధం లేకుండా అప్రయత్నంగా ఏదైనా మాట లేదా ఆచరణ వెలవడితే దానిపై ఏలాంటి పట్టు ఉండదు, అది లెక్కలోనికి రాదు. **3)** స్వర్గంలో ఉన్నత స్థానాలకు కారణం ఈ మనస్సే, ఉదాః జుహ్ద్ (ధర్మ నిష్ఠ, వైరాగ్యం). **4)** అది అవయవాల కార్యాల కంటే కష్టతరమైనది మరియు ఇబ్బందికరమైనది. ఇబ్నుల్ మున్కదిర్ రహిమహుల్లాహ్ ఇలా చెప్పారుః "నేను నలభై యేళ్ళు నిత్యం నా మనస్సు కొరకు కష్టపడ్డాను, కృషి చేశాను అప్పుడు పోయి అది స్థిరపడింది." **5)** దాని ప్రభావం చాలా సుందరమైనది. ఉదాః అల్లాహ్ కోసం ఇతరులను ప్రేమించుట. **6)** దాని ప్రతిఫలం చాలా గొప్పది, హజ్రత్ అబూ దర్దా రదియల్లాహు అన్హు చెప్పారుః "**ఘుడియపాటు యోచించడం రాత్రంతా తహజ్జుద్ చేయుట కంటే మేలైనది**". {సూర ఆలె ఇమ్రాన్ 3:190-192 చదవండి}. **7)** కర్మలపై అవయవాలను పురి కోల్పేది అదే. **8)** అవయవాల ఆరాధన పుణ్యాన్ని పెంచే, తగ్గించే మరియు శూన్యం చేసే అంతటి ముఖ్య పాత్ర హృదయానిదే, ఉదాః నమాజులో వినమ్రత. **9)** ఒకోసారి అవయవాల ఆరాధనకు సమానంగా మనస్సు ఆరాధనల పుణ్యం ఉంటుంది, అవయవాలు ఆ సత్కార్యం చేయకున్నా సరే, ఉదాః ధనం లేనప్పుడు దానధర్మాలు చేసే సంకల్పంతో ప్రయత్నించి చేయలేకున్నా, ఉంటె ఇచ్చేవాడిని కదా అని మనస్సులో అనుకున్నా దానధర్మాలు చేసినంత పుణ్యం లభిస్తుంది. **10)** కొన్ని సందర్భాల్లో మనోకార్య పుణ్యం లెక్క లేకుండా ఉంటుంది, ఉదా: ఓపిక, సహనాలు. **11)** అవయవాలు (ఏ సత్కార్యం చేయకుండా) ఆగిపోయినా లేదా బలహీనపడినా కూడా హృదయ

కార్యాల పుణ్యం నిరంతరం లభిస్తూనే ఉంటుంది. **12)** హృదయ కార్యం అవయవాల కార్యానికి ముందు, తర్వాత కూడా ఉంటుంది.

**అవయవాలు తమ కారంƒ మొదలు పెట్టక ముందే హృదయం వివిధ స్థితుల నుండి దాటుతుంది: 1) హాజిస్:** ఏదైనా కార్యం చేయుటకు తొలిసారిగా మనస్సులో జనించే తలంపు. 2) **ఖాతిరహ్:** ఆ తలంపు హృదయంలో స్థిరపడుట. 3)**హదీథున్ నఫ్స్:** దానిని చేయాలా వద్దా అనే సంకోచం. 4) **హమ్మ్:** చేయాలన్న అభిప్రాయానికి ప్రాధాన్యత లభించుట. 5) **అజ్మ్:** చేయుటకు గట్టిగా, ఉద్దేశపూర్వకంగా నిశ్చయించుకొనుట. మొదటి మూడింటి పై ఏలాంటి పుణ్యమూ లేదు, పాపమూ లేదు. ఇక హమ్మ్; సత్కార్యం గురించైతే పుణ్యం వ్రాయబడుతుంది, దుష్కార్యం గురించి అయితే పాపం వ్రాయబడదు. కాని హమ్మ్ **అజ్మ్** గా మారిపోతే సత్కార్యం గురించి అయినప్పుడు పుణ్యం లభిస్తుంది, దుష్కార్యం గురించి అయితే పాపాత్ముడవుతాడు, అతడు దానిపై ఆచరించక పోయినా సరే. ఎందుకనగా శక్తి ఉండి ఏదైనా చేయుటకు నిశ్చయించుకోవడం దానిని చేసినట్లే లెక్క. అల్లాహ్ ఆదేశం: **విశ్వాసుల వర్గంలో అశ్లీలత వ్యాపించాలని కోరకునేవారికి ప్రపంచంలోనూ, పరలోకంలోనూ వ్యధాభరితమైన యాతన ఉంది. అల్లాహ్ కు అంతా తెలుసు, మీకు తెలియదు**. (నూర్ 19). ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హదీథ్: **ఇద్దరు ముస్లింలు తమ తమ కత్తులతో పరస్పరం తలపడినప్పుడు హంతకుడు మరియు హతుడు ఇద్దరూ నరకంలోకి పోతారు**, అప్పుడు నేనడిగాను: "ప్రవక్తా!హంతకుడు నరకానికి పోతాడన్న మాట అర్థమయ్యేదే కాని హతుడెందుకు నరకానికి పోతాడు? **అప్పుడు ప్రవక్త చెప్పారు: అతనూ తన ప్రత్యర్థిని చంపటాన్నే కాంక్షిస్తున్నాడు కదా**". (బుఖారి 2888). **అజ్మ్** తర్వాత పాపం చేయడం మానుకుంటే, నాలుగింటిలో ఏదో ఒకటి జరగవచ్చు: 1) **అల్లాహ్ భయంతో మానుకోవడం:** పుణ్యం లభిస్తుంది. 2) **ప్రజల భయం తో మాను కోవడం:** పాపం చుట్టుకుంటుంది, ఎందుకంటే కేవలం అల్లాహ్ కొరకు మాత్రమే పాపం చేయ కుండా మాను కుంటే, అది ఓ ఆరాధనగా పరిగణింపబడుతుంది. 3) **చేతకానితనం వల్ల మానుకోవడం:** అంటే పిరికితనం లేదా వేరే కారణాల వలన పాపం చేయకపోయినా, పాపాం చేయాలనే గట్టి సంకల్పం చేసుకున్నందుకు పాపం చుట్టు కుంటుంది. 4) **పాపం చేసే ప్రయత్నం చేసి, పాపం చేయలేకపోవడం:** పాపం చేయాలని నిర్ణయించుకుని, ప్రయత్నించి, ఏదో కారణం వలన పాపం చేయకపోతే పాపం చుట్టు కుంటుంది. ఎందుకంటే దాని వరకు చేర్పించే ప్రయత్నాన్ని అతడు చేసాడు కాని అతనుద్దేశం పూర్తి కాలేదు అయినా ఆ పాపాన్ని సంపూర్ణంగా చేసినవానితో సమానంగా పాపం వ్రాయబడుతుంది, ఎందుకనగా అతను గట్టి సంకల్పం చేయడమే కాకుండా సాధ్యమైనంత ప్రయత్నం చేసాడు కాబట్టి అతను ఆ పాపం చేసినవానితో సమానం, దీనికి ఆధారం పై హదీథును మరోసారి చదవండి-. ఆచరణకు **హమ్మ్** తోడు అయిందంటే అతని ఆ కార్యం ఏదో కారణం వలన పూర్తి కాకపోయిన అతను దానిపై పట్టుబడుతాడు. ఎవరైనా ఓ నిషిద్ధ కార్యం ఒక్కసారి చేశాడు మళ్ళీ ఎప్పుడు సాధ్యమైతే అప్పుడు చేయుటకు **అజ్మ్** చేశాడు. కాబట్టి అతను పాపంపై హఠం చేసినవాడిలో లెక్కించబడతాడు, ఇంకా అతను మరోసారి ఆ పాపం చేయకపోయినా ఆ సంకల్పంపై పట్టుబడుతాడు.

## హృదయ సంబంధమైన కొన్ని కార్యాలు :

- **నియ్యత్:** నియ్యత్ అనగా సంకల్పం, ఉద్దేశ్యం అని అర్ధం. అది సక్రమంగా లేనిదే ఏ ఆచరణా స్వీకరించ బడదు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు. **నిశ్చయంగా కర్మల అంగీకారయోగ్యం నియ్యత్ పై ఆధారపడి ఉంటుంది. ప్రతి మనిషికి తాను చేసిన నియ్యత్ (సంకల్పం) ప్రకారమే ఫలితం లభిస్తుంది**. (బుఖారి 1). ఇబ్ను ముబారక్ రహిమహుల్లాహ్ ఇలా అన్నారు: 'ఒక్కోసారి ఓ చిన్న కర్మను నియ్యత్ పెద్దదిగా చేసేస్తుంది మరికొన్ని సందర్భాల్లో పెద్దకర్మను ఈ నియ్యత్ చిన్నదిగా చేసేస్తుంది'. ఫుజైల్ రహిమహుల్లాహ్ ఇలా పలికారు 'అల్లాహ్ నీ నుండి నీ నియ్యత్ (సంకల్పాన్ని) కోరుతాడు'. ఏదైనా కార్యం కేవలం అల్లాహ్ కోసమే చేస్తే దానిని ఇఖ్లాస్ అంటారు అంటే ఇతరులకు రవ్వంత భాగం కూడా కల్పించకుండా కేవలం అల్లాహ్ కొరకు మాత్రమే చేసిన కర్మ. ఒకవేళ అల్లాహ్ కోసం కాకుండా, ఇతరుల కొరకు ఏదైనా కర్మ చేస్తే దానిని రియాకారి (ఇతరులకు చూపించడానికి చేయడం) అని లేక కపటం అని లేక మరేదైనా అని (ఉద్దేశాన్ని బట్టి) అంటారు.

**ఒక మంచి మాట:** మానవులందరూ నశించేవారే ఆలిములు (ధర్మజ్ఞానమున్నవారు) తప్ప, ఆలిములందరూ నశించేవారే ఆమిలూన్ (ధర్మజ్ఞానం ప్రకారం నడిచేవారు) తప్ప, ఆమిలూన్లందరూ నశించేవారే ముఖ్లిసూన్ (ఇఖ్లాస్ అంటే చిత్తశుద్ధి పాటించేవారు) తప్ప, అల్లాహ్ విధేయత పాటించాలనుకున్న ప్రతి వ్యక్తి మొదటి బాధ్యత ఏమిటంటే అతను నియ్యత్ అంటే సంకల్పం గురించి తెలుసుకోవాలి, ఆ తర్వాత సిద్ఖ్ (సత్యత) & ఇఖ్లాస్ ల వాస్తవికతను గ్రహిస్తూ, ఆచరణలలో సరిదిద్దుకుంటూ ఉండాలి. నియ్యత్ లేని ఆచరణ ప్రతిఫలం లేనిది.  ఇఖ్లాస్ లేని నియ్యత్ చూపుగోలుతనంతో, సార్ధకమైన విశ్వాసం లేని ఇఖ్లాస్ (సంకల్పం) బూడిదతో సమానం.

**కర్మలు మూడు రకాలుః 1) పాపాలుః** పాపం చేస్తూ సదుద్దేశంతోనే చేస్తున్నాను అంటే లాభం లేదు. సదుద్దేశం పాపాన్ని పుణ్యంగా మార్చదు. ఇలా అని పాపకార్యాలలో మునిగి పోకూడదు, ఎందుకంటే పాపం చేయడంలో దురుద్దేశం కూడా తోడైతే పాపభారం రెట్టింపవుతుంది. **2) అనుమతించబడిన కార్యాలు (ముబాహాత్):** ఒకటి లేదా ఒకటి కంటే ఎక్కువ సంకల్పాలతో ఏదైనా పని చేయదలిచి, దానిని ఒక మంచి పనిగా మార్చే అవకాశం ఉంటే, దానిని ఆపే అనుమతి దేనికీ లేదు. **3) సత్కార్యాలు:** తన సత్కార్యాలు స్వీకరించబడతాయా మరియు వాటికి అనేక రెట్ల ప్రతిఫలం లభిస్తుందా అనేది ఆ వ్యక్తి సంకల్పం పై ఆధారబడి ఉంది[1]. ఎవరైనా రియాకారీ (షో ఆఫ్) సంకల్పంతో

---

[1] ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ఉపదేశించారు: "**ఎవరైతే ఒక మంచి చేయ సంకల్పించి, దానిని పూర్తి చేయ లేకపోతే, అతని కొరకు ఒక పుణ్యం వ్రాయబడుతుంది. ఎవరైతే దానిని పూర్తి చేస్తారో, అతని కొరకు 10 రెట్ల నుండి 700 రెట్లు, ఇంకా మరెన్నో రెట్ల పుణ్యాలు వ్రాయబడతాయి. ఎవరైతే ఒక చెడు పని చేయ సంకల్పించి, దానిని పూర్తి చేయక పోతే, అతని కొరకు ఒక పుణ్యం వ్రాయబడుతుంది. ఎవరైతే దానిని పూర్తి చేస్తారో, అతని కొరకు ఒక పాపం వ్రాయబడుతుంది.**" బుఖారీ మరియు ముస్లిం. మరో హదీథులో ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ఉపదేశించారు: "ఈ సమాజం యొక్క ఉపమానం నలుగురు వ్యక్తులను పోలి ఉన్నది. ఒకతనికి అల్లాహ్ సంపద మరియు జ్ఞానం ప్రసాదించగా, అతడు తన సంపద వెచ్చించడంలో తన జ్ఞానాన్ని

సత్కార్యం చేస్తే, అది పాపం మరియు షిర్క్ అస్గర్ అవుతుంది, అది షిర్క్ అక్బర్ వైపుకు తీసుకు పోగలదు. దానికి మూడు కారణాలున్నాయి: **అ) ఆరాధన (సత్కార్యం) చేసే అసలుద్దేశ్యమే ప్రదర్శనా బుద్ధి (ప్రజలు చూడాలని, మెచ్చుకోవాలని) కలిగి ఉంది; ఇది షిర్క్ అవుతుంది**, ఇలాంటి ఇబాదత్ వ్యర్థం. **ఆ) అసలు సత్కార్యం (ఆరాధన) అల్లాహ్ కొరకే చేస్తూ, ప్రదర్శనాబుద్ధి నియ్యత్ తర్వాత కలిగింది**; ఒకవేళ ఆ ఆరాధన మలిభాగం తొలిభాగం పై ఆధారపడి లేకుంటే ఉదాహరణకుః దానధర్మాలు, తొలి భాగం స్వీకరించ బడుతుంది, మలిభాగం వ్యర్థమై పోతుంది. ఒకవేళ మలిభాగం తొలిభాగంపై ఆధారపడి ఉంటే ఉదాః నమాజ్, అలాంటప్పుడు రెండింటిలో ఒకటి జరగవచ్చు:

**1)** ప్రదర్శనాబుద్ధిని దూరంగా పారద్రోలేందుకు నిష్కపటంగా ప్రయత్నిస్తే, దాని ప్రభావం ఆ కార్యం (ఆరాధన) పై ఏ మాత్రం పడదు అంటే అది నష్టపరచదు.

**2)** ప్రదర్శనా బుద్ధి వలన తృప్తి చెందితే; మొత్తం ఆరాధన వ్యర్థమవుతుంది.

**ఇ) ఆరాధన పూర్తి అయిన తర్వాత ప్రదర్శనాబుద్ధి కలిగింది**; ఇది కేవలం షైతాన్ చేష్టల పర్యవసానం (ప్రేరేపణలు, దురాలోచనల వంటి వాటిపై ఎలాంటి శ్రద్ధా చూపవద్దు), వాటి వల్ల ఆ ఆరాధన లేదా ఆ వ్యక్తిపై ఏ ప్రభావం (నష్టం) కలుగదు. రియా (ప్రదర్శనాబుద్ధి)కి సంబంధించిన మరెన్నో రహస్య ద్వారాలున్నాయి, వాటిని తెలుసుకోవడం మరియు వాటి నుండి జాగ్రత్తగా ఉండడం మనపై విధిగా వించబడింది.

**ఏదైనా ప్రాపంచిక లాభం పొందే సంకల్పంతో ఏదైనా సత్కార్యం చేస్తే; దాని పుణ్యం లేదా పాపం అతని సంకల్పం (నియ్యత్) పై ఆధారపడి ఉంటుంది**, మూడు రకాల సంకల్పాలు ఉన్నాయిః **1. ఆ సత్కార్యం చేసేందుకు పురికొల్పినది కేవలం ప్రాపంచిక లాభమే అయితే**; ఉదాహరణకు కేవలం జీతం డబ్బుల కోసమే నమాజులలో ఇమామత్ చేసే వ్యక్తి; అతను పాపం చేసిన వాడవుతాడు, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **అల్లాహ్ సంతృప్తి పొందే ప్రయత్నం చేయకుండా కేవలం కొద్దిపాటి ప్రాపంచిక లాభాలను పొందేందుకు ఎవరైనా విద్యాభ్యాసం చేస్తే అతడు ప్రళయదినాన స్వర్గ పరిమళాన్ని కూడా పొందడు**. (అబూదావూద్ 3664). **2. ఒకవేళ అల్లాహ్ మరియు ప్రాపంచిక లాభం రెండింటి కోసం ఆ సత్కార్యం చేస్తాడు;** అతని విశ్వాసం మరియు చిత్తశుద్ధిలో తగ్గుదల

---

అనుసరిస్తూ, సన్మార్గంలో ఖర్చుపెడతాడు. మరొకతనికి అల్లాహ్ జ్ఞానం ప్రసాదించి, సంపద ప్రసాదించడు. అతడు నిష్కపటమైన సంకల్పంతో ఇలా అంటాడు, 'ఒకవేళ నా వద్ద కూడా సంపద ఉంటే, నేను కూడా అతని వలే సన్మార్గంలో ఖర్చు పెట్టేవాడిని.' ఇంకా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు, **'పుణ్యాలు పొందటంలో వారిద్దరూ సమానమే.' మరొకతనికి అల్లాహ్ సంపద ప్రసాదించి, జ్ఞానం ప్రసాదించడు. అతను తన సంపదను దుబారాగా ఖర్చు పెడతాడు. మరొకతనికి అల్లాహ్ సంపదా ప్రసాదించడు, జ్ఞానమూ ప్రసాదించడు. అతడు ఇలా అంటాడు, 'ఒకవేళ నా వద్ద కూడా సంపద ఉంటే నేనూ అలాగే (ఆ అజ్ఞాని వలే దుబారాగా) ఖర్చు పెట్టేవాడిని.' ఆ తర్వాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు, 'పాపాలు పొందటంలో వారిద్దరూ సమానమే.'"** అత్తిర్మిథీ. ఇబ్నె రజబ్ రహిమహుల్లాహ్ ఇలా అన్నారు: "పుణ్యంలో వారిద్దరూ సమానులు" అన్న పదం ఆ కార్యం యొక్క అసలు పుణ్యంలో ఇద్దరూ సమానులు, ఆ పుణ్యాన్ని రెట్టింపు చేసి ఇచ్చే విషయంలో కాదు. అది ఆచరించినవారికే లభిస్తుంది, కేవలం నియ్యత్ చేసినవారికి లభించదు, ఎలా అనగా ఒకవేళ వారిద్దరు అన్ని విధాలా సమానులైతే కేవలం సత్కార్యం గురించి సంకల్పించిన, దానిపై ఆచరించని వ్యక్తికి పది పుణ్యాలు లభిస్తాయని ఉండేది, కాని ఇది వాస్తవ నిదర్శనాలకు వ్యతిరేకం.

ఉన్నది. ఉదాః వ్యాపారం మరియు హజ్ రెండూ చేసే సంకల్పాలతో హజ్ యాత్ర చేయడం. అతనికి లభించే ప్రతిఫలం అతని చిత్తశుద్ధిపై ఆధారపడి ఉంది. **3. అల్లాహ్ కోసమే సత్కార్యం చేస్తాడు, అయితే ఆ పని చేసేందుకు విలుగా అతడు కొంత ధనం లేదా సహాయం తీసుకుంటాడు; అతడికి పూర్తి పుణ్యం లభిస్తుంది. అతడు తీసుకున్నదేమీ అతడి పుణ్యాలను తగ్గించదు.** ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **వేటి కొరకు మీరు జీతభత్యాలు తీసుకుంటారో వాటిలో ఎక్కువ హక్కు కలిగి ఉన్నది అల్లాహ్ గ్రంథం.** (బుఖారీ 5737).

**చిత్తశుద్ధి (ఇఖ్లాస్) తో ఆచరించే వారి స్థాయిలు మూడున్నాయిః**

**1)** అధమ (అట్టడుగు) స్థానం:పుణ్యం దొరుకుతుందనే ఆశతో, శిక్ష పడుతుందనే భయంతో సత్కార్యం చేయడం. **2) మధ్య స్థానం:** అల్లాహ్ యొక్క కృతజ్ఞత మరియు ఆయన ఆజ్ఞాపాలన భావంతో సత్కార్యాలు చేయడం. **3) ఉన్నత స్థానం:** అల్లాహ్ యొక్క ప్రేమ, ఘనత, గౌరవం మరియు భయంతో ఆచరించడం, ఇది సత్యవంతుల స్థానం.[1]

**• తౌబా (పాపం వదలి, పశ్చాత్తపంతో మన్నింపు కోరుతూ అల్లాహ్ వైపునకు మరలడం):** పాపం మనిషి స్వభావంలో ఉంది గనక ఎల్లప్పుడు తౌబా చేస్తూ ఉండడం విధిగావించబడింది. ప్రవక్త సల్లల్లాహు అలైహి వల్లం ఇలా ఉపదేశించారు: **ప్రతి ఆదం సంతానం తప్పు చేసేవాడే. అయితే ఈ తప్పు చేసే వారిలో అత్యధికంగా పశ్చాత్తపడేవారే, వారిలో  ఉత్తములు.** ఇంకా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు:**మీరు గనక పాపం చేయకున్నట్లయితే అల్లాహ్ మిమ్మల్ని అంతమొందించి మీ స్థానంలో వేరే వారిని తీసుకొచ్చి ఉండేవాడు. వారు పాపం చేసి, ఆ పిదప పశ్చాత్తాప పడి, క్షమాపణ కోరుకుంటే, అల్లాహ్ వారిని క్షమించేవాడు.** (ముస్లిం 2749). తౌబా చేయడంలో ఆలస్యం చేయడం, మరియు హఠం చేసి పాపానికి ఒడిగట్టడం కూడా తప్పే. షైతాన్ ఏడు రకాల అవరోధాలు, ఆటంకాలతో మనిషిపై ఆధిపత్యం సంపాదించాలనుకుంటాడు, ఒకదానిలో నిష్ఫలుడైతే, దాని తర్వాత వేరొక దానితో సాఫల్యం పొందాలనుకుంటాడు. ఆ ఏడు అవరోధాలు ఇవి: **1)** షిర్క్ మరియు కుఫ్ర్ అవరోధం. **2)** ఇది సాధ్యం కాకపోతే విశ్వాసంలో బిద్అత్ (నూతన పోకడలు సృష్టించడం) ద్వారా, అలాగే ప్రవక్త మరియు ఆయన సహచరుల అనుసరణను వదలివేయాలని ప్రోత్సహించడం ద్వారా. **3)** ఇది సాధ్యం కాకపోతే ఘోరమైన పాపాలు చేసేటట్లు ప్రేరేపించడం ద్వారా. **4)** ఇదీ సాధ్యం కాకపోతే చిన్న చిన్న పాపాలు చేసేలా

---

[1] అల్లాహ్ మూసా అలైహిస్సలాం గురించి ఇలా సెలవిచ్చాడు (మూసా (అ) పలుకులు) : **ఓ ప్రభూ! నీవు ప్రసన్నుడవు కావాలన్న ఉద్దేశంతోనే తొందరగా వచ్చేశాను.** హజ్రత్ మూసా అలైహిస్సలాం అల్లాహ్ ను కలుసు కోవటానికి తొందరగా, ఆతృతతో వెళ్ళింది అల్లాహ్ ఆజ్ఞాపాలన ఉద్దేశంతో మాత్రమే కాకుండా, అల్లాహ్ ఆయన పట్ల ప్రసన్నుడు కావాలనీను. ఇలాగే తల్లిదండ్రుల పట్ల సద్వర్తన పాటించడంలో కూడా మూడు రకాల పుణ్య స్థానాలు ఉన్నాయి. ఇందులో అన్నింటి కంటే తక్కువ స్థానం ఏమంటే పుణ్యాల్ని ఆశించి, వారి అవిధేయత వల్ల కలిగే శిక్షలకు భయపడి వారికి సేవలు చేయడం. మధ్యస్థానం ఏమంటే అల్లాహ్ విధేయతా భావంతో, తాను ఇహలోకంలో రావడానికి (అల్లాహ్ తర్వాత) వారు కూడా కారకులు, చిన్నప్పటి నుండి పెంచి పోషించారు, తర్ఫీదు నిచ్చారు, కాబట్టి ఆ ఉపకారాలకు ఉత్తమరీతిలో బదులు ఇవ్వాలన్న భావనతో వారికి సేవలు చేయడం. అత్యున్నత స్థాయి ఏమంటే వారికి సేవలు చేయాలనే అల్లాహ్ ఆదేశం పట్ల గౌరవాభిమానం మరియు ఆయన ప్రేమ, ఔన్నత్యాలను దృష్టిలో ఉంచుకుని వారికి సేవలు చేయడం.

ప్రేరేపించడం ద్వారా. 5) ఇదీ సాధ్యం కాకపోతే ముబాహాత్ (అనుమతించబడినవి కాని వాటికి దూరంగా ఉండటం ఉత్తమం అని తెలిపినవి) పనులు అధికంగా చేయించడం ద్వారా 6) ఇదీ సాధ్యం కాకపోతే అత్యధిక పుణ్యాలు, ఉత్తమమైన సత్కార్యాలను వదలి తక్కువ స్థాయి సత్కార్యాలలో మునిగి పోయేలా జేయటం ద్వారా 7) ఇదీ సాధ్యం కాకపోతే జిన్నాతులు మరియు మానవుల్లోని షైతానులను పురికొల్పటం ద్వారా.

**పాపాలలో కూడా వివిధ స్థాయిలు ఉన్నాయి :** 1) అతి ఘోరమైనవి; అంటే ఏ పాపాల శిక్ష అయితే ఇహలోకంలో ఇవ్వాలని ఆదేశించబడిందో లేదా పరలోకంలో దానిపై శిక్ష విధించే హెచ్చరిక వెలువడిందో, లేదా అల్లాహ్ ఆగ్రహ ప్రస్తావన ఉందో, లేదా శాపం తగులుతుందని ఉందో, లేదా విశ్వాసరహితుడౌతాడని ప్రకటించబడిందో అటువంటి పాపాలు ఘోరమైనవిగా పరిగణించబడతాయి. 2) చిన్నవి: ఘోరమైనవాటిని మినహాయించి మిగిలిన పాపాలన్నీ చిన్నవిగా పరిగణించబడతాయి, కాని కొన్ని కారణాల వల్ల చిన్న పాపాలు కూడా ఘోరమైన పాపాల్లో లెక్కించబడే అవకాశం ఉన్నది. వాటిలో ముఖ్యమైనవి: ఉద్దేశ్యపూర్వకంగా చిన్న పాపాలు చేస్తూ పోవడం, మాటిమాటికి చేయడం, ఏ మాత్రం శిక్షల ఖాతరు చేయకుండా అంటే పాపభీతి లేకుండా చేయడం, లేదా అవి చేసి గర్వించడం, లేదా వాటి గురించి బహిరంగంగా చెప్పుకుంటూ చేయడం వంటివి.

అన్ని రకాల పాపాలకు తౌబా సరిపోతుంది, పడమరలో సూర్యుడు ఉదయించక ముందు వరకు లేదా మనిషి అవసాన దశ ప్రారంభమై, చివరిశ్వాస ఆగి పోయే ముందు వరకు తౌబా అవకాశం ఉంది, తౌబా చేసే వ్యక్తికి లభించే ప్రతిఫలం ఏమంటే అతను గనక తౌబా చేయడంలో సత్యవంతుడైతే అతని పాపాలన్నీ పుణ్యాల్లోకి మార్చి వేయబడతాయి, ఆకాశమన్ని పాపాలున్నా సరే.

**తౌబా స్వీకరించబడటానికి కొన్ని షరతులున్నాయిః**

1) పాపాల్ని విడిచి పెట్టుట, 2) గతంలో చేసిన పాపాల్ని గుర్తు చేసుకొని సిగ్గుపడుట,
3) భవిష్యత్తులో మరలా అలాంటి పాపాలు చేయనని గట్టిగా నిశ్చయించుకొనుట. ఒకవేళ పాపం ప్రజల హక్కుకు సంబంధించిందైతే వారి హక్కు వారికి వాపసు చేయుట[1].

**తౌబా విషయంలో నాలుగు స్థాయిల మనుషులు ఉంటారు** 1) మొదటి స్థాయి వారు జీవితాంతం స్థిరంగా ధర్మంపై ఉంటారు, గతంలో చేసిన పాపం వైపునకు తిరిగి మరలాలనే ఊహలను సైతం దగ్గరకు రానియ్యరు - చిన్నపాటి పొరపాట్లు తప్ప. చిన్న

[1] ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు : **అల్లాహ్ వద్ద కర్మల పత్రాలు మూడు రకాలు; ఒకటిః అల్లాహ్ దానిని ఏ మాత్రం పట్టించుకోడు, రెండవదిః అల్లాహ్ వాటిలో దేనినీ వదలడు, మూడవదిః అల్లాహ్ దానిని ఏ మాత్రం క్షమించడు. అల్లాహ్ ఏ మాత్రం క్షమించనిది అల్లాహ్ తో పాటు ఇతరులను భాగస్వామిగా చేయడం.** తన అంతిమ దివ్యగ్రంథంలో అల్లాహ్ ఇలా ప్రకటించాడు: **ఎవడు అల్లాహ్ కు ఇతరులను భాగస్వామిగా కల్పిస్తాడో అల్లాహ్ అతనిపై స్వర్గాన్ని నిషేధించాడు, అతని నివాసం నరకం** (5:72). **అల్లాహ్ దేనిని పట్టించుకోడో అది మనిషి స్వయంగా తనపై అన్యాయం చేసుకోవడం, అంటే తనకు మరియు అల్లాహ్ కు మధ్య సంబంధమైనదానిలో కొరత చూపడం. అల్లాహ్ తను తలిస్తే క్షమిస్తాడు (లేదంటే లేదు)** మనుషులు పరస్పరం అన్యాయం చేసుకోవడాన్ని అల్లాహ్ క్షమించడు, దానికి పరిహారం తప్పనిసరి. (అహ్మద్, ఇది దయీఫ్ (బలహీన) హదీథు).

చిన్న పొరపాట్లకు ఏ మనిషీ అతీతుడు కాదు గదా. వాస్తవానికి తౌబాలో ఇస్తిఖామత్ (స్థిరత్వం) అంటే ఇదే, ఇలాంటి వారే సత్కార్యాల్లో ముందంజ వేస్తారు. ఇలాంటి తౌబానే తౌబతున్ నసూహ్ అంటారు. (దీని ప్రస్తావనే సూర తహ్రీమ్ 66:8లో ఉంది). ఇలాంటి స్థితిలోని ఆత్మను **నఫ్సె ముత్మఇన్న** అంటారు. (దీని ప్రస్తావన సూర ఫజ్ర్ 89:27లో ఉంది). 2)రెండవ స్థాయి వారు మౌలికంగా విధేయతలో స్థిరంగా ఉన్నా, పాపాలు చేస్తారు, అయితే ఉద్దేశపూర్వకంగా కాదు పరీక్షలకు లోనై అలా చేస్తారు, కావాలని ఇష్టంతో చేయరు (షైతాన్ ప్రేరేపణ ఇందులో ఉంటుంది), కానీ ఎప్పుడు పాపానికి పాల్పడ్డా వెంటనే తనపై తానే చీవాట్లు పెట్టుకొని, పశ్చాత్తాప పడి, దానికి పాల్పడే కారణాలకు దూరముండాలని నిశ్చయించుకుంటాడు. ఇలాంటి ఆత్మను నఫ్సె లవ్వామ అంటారు. (దీని ప్రస్తావన సూర ఖియామ 75:2లో వచ్చింది). 3) తౌబా చేసి కొద్ది రోజులు దానిపై స్థిరంగా ఉండి, మళ్ళీ మనోవాంఛలకు వశమై పోవడం వలన పాపాలకు పాల్పడతాడు, అయినా నిరంతరంగా, సత్కార్యాలు చేస్తూనే ఉంటాడు, శక్తి ఉండీ, కాంక్ష ఉండీ కూడా పాపాలకు దూరంగా ఉంటాడు, కాని అప్పుడప్పుడూ మనోవాంఛలకు లొంగిపోతాడు, ఆ తర్వాత పశ్చాత్తాప పడతాడు కాని ఆ పాపం నుండి తౌబా చేసుకుంటానని తన ఆత్మలోనే వాగ్దానం చేసుకుంటాడు. ఇలాంటి ఆత్మను నఫ్సె మస్ఊల అంటారు. కొంత కాలం తర్వాత తౌబా చేయ వచ్చు కదా అనుకుంటే ఆలస్యం చేసినందుకు గాను, దాని పర్యవసానం చాలా భయంకరంగా ఉంటుంది, బహుశా తౌబా చేయకుండానే చనిపోవచ్చు, ఎందుకనగా చివరి గడియలో చేస్తున్న కర్మల స్థితిలోనే మనిషి లేపబడతాడు. 4) తౌబా చేసి కొద్ది రోజులు సక్రమంగా ఉండి, మళ్ళీ పాపాల్లో మునిగితేలిపోతూ ఉండాడు, తౌబా చేసుకుందామని కూడా ఆలోచించడు, జరిగిన పాపాలపై ఏ మాత్రం పశ్చాత్తాప పడడు. ఇలాంటి ఆత్మను నఫ్సె అమ్మార బిస్సూ అంటారు. (దీని ప్రస్తావన సూర యూసుఫ్ 12:53లో ఉంది) ఇలాంటి వారు పాపాలు చేస్తున్న స్థితిలో మరణించ వచ్చు అంటే మరణించే వరకు పాపాలు చేస్తూనే ఉండవచ్చు.

- **సిద్క్ (సత్యత):** సకల మనో ఆచరణలకు ఇది మూలం, సిద్క్ అనే పదానికి ఆరు అర్థాలు ఉన్నాయి: 1) మాటల్లో సత్యత. 2) సంకల్పంలో సత్యత (ఇదే ఇఖ్లాస్).

3) **అజ్మ్** (ఏదైనా చేయుటకు గట్టిగా నిశ్చయించుకొనుట) లో సత్యత.

4) నిశ్చయించుకున్న దానిని నెరవేర్చుటలో సత్యత. 5) ఆచరణలో సత్యత అంటే తన బాహ్యాంతరాలు రెండూ ఏకీభవించాలి ఉదాహరణకు నమాజులో ఖుషూ. 6) ధర్మం యొక్క అన్ని స్థానాల్లో సత్యతను తప్పక పాటించాలి, ఇదే అత్యున్నత స్థానం మరియు గౌరవోన్నత స్థాయి. ఉదాహరణకుః భయం, ఆశ, ఔన్నత్యం, **జుహ్ద్** (ఐహిక భోగభాగ్యాలను వదలుకొని, పరలోక చింతనలో ఉండుట), రిదా (సంతుష్ట చెడటం, సంతోషంగా ఉండడం), భరోసా నమ్మకం, ప్రేమ ఇంకా అన్ని మనోఆచరణలు ఈ కోవకు చెందుతాయి. పై విషయాలన్నింటిలో సత్యతను పాటించే వ్యక్తి సత్యవంతుడు, ఎందుకనగా అతడు సత్యత స్థానానికి చేరాడు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికారు: **నిశ్చయంగా సత్యత సత్కార్యాలకు దారి తీస్తుంది, సత్కార్యాలు స్వర్గానికి దారి చూపు తాయి. నిశ్చయంగా సత్యం సత్కార్యాలకు దారి తీస్తుంది. సత్కార్యాలు స్వర్గానికి దారి తీస్తాయి. ఒక వ్యక్తి సత్యాన్ని పాటిస్తూ, సత్యవంతంగా జీవిస్తూ సత్యవంతుల్లో కలుస్తాడు**. (బుఖారి 6094, ముస్లిం 2607) సత్యం, ధర్మం విషయంలో ఎవరైతే గందరగోళానికి గురికాకుండా స్పష్టతతో ఉండి అలాగే తన మనోవాంఛలకు

బానిస గాకుండా సత్యవంతంగా అల్లాతో ధర్మాన్ని కోరుతాడో అతనికి అది ప్రాప్తమవుతుంది, ఒకవేళ అది ప్రాప్తించకున్నా అల్లాహ్ అతనిని మన్నిస్తాడు. సత్యం యొక్క విరుద్ధం అబద్ధం (అసత్యం), మొదటగా అబద్ధం మనస్సులో నుండి జారుతూ నాలుకపై వస్తుంది, దానిని పాడు చేస్తుంది, ఆ తర్వాత ఇతర అవయవాల వైపునకు జారుతుంది, అప్పుడు అది నాలుక ద్వారా వెలువడే మాటలను పాడు చేసినట్లు ఆచరణలన్నిటినీ పాడుచేస్తుంది, ఆ పిదప అబద్ధం మాటల్లో, చేష్టల్లో, సర్వ స్థితుల్లో రాజ్యమేలుతుంది, ఆ తరువాత ఆ వ్యక్తి పూర్తిగా సంక్షోభానికి గురి అయిపోతాడు.

- **ముహబ్బ (ప్రేమ):** అల్లాహ్, ఆయన ప్రవక్త మరియు విశ్వాసుల పట్ల ప్రేమ ద్వారానే విశ్వాస మాధుర్యం లభిస్తుంది. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా విశదపరచారు: **మూడు లక్షణాలు ఎవరిలో ఉన్నాయో అతను విశ్వాస మాధుర్యాన్ని ఆస్వాదించినట్లేః (1) అందరికంటే ఎక్కువ అల్లాహ్ మరియు ఆయన ప్రవక్తను ప్రేమించాలి. (2) ఎవరిని ప్రేమించినా కేవలం అల్లాహ్ ప్రసన్నత కోసమే ప్రేమించాలి. (3) అగ్నిలో పడటానికి మనిషి ఎంత అసహ్యించుకుంటాడో, అవిశ్వాస స్థితి వైపుకు మరలి పోవడాన్ని కూడా అతను అంత ఎక్కువగా అసహ్యించు కోవాలి**". (బుఖారి 16, ముస్లిం 43). నీవు ప్రేమ వృక్షాన్ని నీ హృదయంలో నాటి, దానిని ఇఖ్లాస్ మరియు ప్రవక్త అనుకరణల ద్వారా సేద్యం చేశావంటే అది ఎన్నో రకాల ఫలాలనిస్తుంది, అల్లాహ్ ఆజ్ఞతో అది ఎల్లప్పుడూ అన్ని రకాల పళ్ళుఫలాలు ఇస్తూనే ఉంటుంది. అవి నాలుగు రకాలుః 1) అల్లాహ్ ప్రేమ; ఇది విశ్వాసానికే మూలం వంటిది. 2) ఒకరితో ప్రేమ అయినా, ద్వేషం అయినా కేవలం అల్లాహ్ కొరకే చేయడం; ఇది విధిగావించబడింది.[1] 3) అల్లాహ్ కు

---

[1] స్నేహం మరియు ద్వేషం (శతృత్వం) విషయంలో ప్రజలను మూడు రకాలుగా విభజించవచ్చు. **1)** వీరు ఊహలలో కూడా ఎలాంటి ద్వేషం, శతృత్వం చూపకుండా హృదయపూర్వకంగా, సంపూర్ణమైన చిత్తశుద్ధితో ప్రేమించవలసిన ప్రజలు. ఉదాహరణ - ప్రవక్తలు (అంబియా), సత్యవంతులు (సిద్దీఖీన్), షహీదులు మరియు పుణ్యపురుషులు (సాలెహీన్). వీరిలో అంతిమ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం, ఆయన భార్యలు, ఆయన కుమార్తెలు మరియు ఆయన సహచరులు (రది అల్లాహు అన్హుమ్) కూడా ఉన్నారు. **2)** వీరు అస్సలు ప్రేమ చూపకుండా, స్నేహం చేయకుండా అసహ్యించవలసిన ప్రజలు. వీరితో వీలయినంత దూరంగా ఉండవలెను. ఉదాహరణ – అవిశ్వాసులు, (ముష్రికులు), కపటులు (మునాఫికులు). **3)** వీరు ప్రేమ మరియు అసహ్యం రెండూ చూపవలసిన చిన్న చిన్న పాపాలు చేసే ముస్లింలు. విశ్వాసం విషయంలో వీరిని ఇష్ట పడాలి మరియు వీరి మంచి కార్యాలను ప్రేమించాలి, మరియు చెడు కార్యాలను అసహ్యించుకోవాలి. రెండో రకం ప్రజలలో రెండు వర్గాలున్నాయి; మొదటి వర్గం - ఇస్లాం ధర్మం నుండి మరలి పోయిన వారు. రెండవ వర్గం – ఇస్లాం ధర్మంలోనే ఉంటూ ఘోరమైన పాపాలు చేసేవారు. ఈ రెండు వర్గాల ప్రజలతో **1)** మంచి పద్ధతిలో కలవటం, వారిపై దయ చూపటం అనుమతించబడింది. దీనికి ఆధారం ఖుర్ఆన్ లోని సూరతుల్ ముమ్తహిన, ఆయత్ నెంబరు 8 "విశ్వాసులారా! అవిశ్వాసుల్లో ఎవరయితే ధర్మం విషయంలో మీతో యుద్ధానికి సిద్ధం కాలేదో, మీ ఇండ్ల నుండి మిమ్మల్ని వెళ్ళగొట్టలేదో, వారి పట్ల ఉత్తమ రీతిలో మెలగడం, న్యాయరీతితో వారికి ఏదైనా మేలు చేయడం, ఉపకారం చేయడం నుండి అల్లాహ్ మిమ్మల్ని నివారించడం లేదు. తమ మాటల ద్వారా, కర్మల ద్వారా న్యాయం చేసేవారిని అల్లాహ్ అమితంగా ప్రేమిస్తాడు." **2)** దూరంగా ఉండటం, వారిని ద్వేషించటం. దీనికి ఆధారం ఖుర్ఆన్ లోని సూరతుల్ ముమ్తహిన, ఆయత్ నెంబరు 1 "అల్లాహ్ ను మరియు పరలోకదినాన్ని సత్యమని విశ్వసించే మరియు అల్లాహ్ ధర్మం ప్రకారం ఆచరించేవారలారా! మీరు నా శత్రువులను మరియు మీ శత్రువులను మీ ప్రాణ స్నేహితులుగా

సాటిగా ఇతరులలతో ప్రేమ; అల్లాహ్ యొక్క ప్రేమలో ఇతరులను చేర్చడం, అల్లాహ్ ప్రేమలో ఇతరులకు సాటి కల్పించడం. ఇది బహు దైవారాధన అవుతుంది. ముష్రికులు (బహుదైవారాధకులు) తమ దేవతల పట్ల ఉంచుకున్న ప్రేమ ఇలాంటిదే, ఇదే షిర్క్ కు మూలాధారం వంటిది. **4) స్వభావసిద్ధమైన ప్రేమ;** తమ తల్లిదండ్రుల పట్ల మరియు సంతానం పట్ల ప్రేమ, భోజనం మరియు ఇతర విషయాల పట్ల ప్రేమ. ఈ విధమైన ప్రేమ అనుమతించబడింది. ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ఉపదేశించారు: "ఇహలోకాన్ని (ఆకర్షణలను) త్యజించండి, అల్లాహ్ మిమ్మల్ని ప్రేమిస్తాడు." ఇబ్నె మాజహ్.

- **అల్లాహ్ పై నమ్మకం:** శుభం జరిగేలా చేసేది మరియు కష్టనష్టాల నుండి కాపాడేది అల్లాహ్ యేననే సంపూర్ణ నమ్మకం మనస్సులో కలిగి ఉండటం. అల్లాహ్ పై నమ్మకం ఉంచుతూ, అనుమతించబడిన మార్గాలలో శాయశక్తులా ప్రయత్నించాలి. అలా ప్రయత్నించకపోతే, అతని ఏకదైవత్వ విశ్వాసం (తౌహీద్)లో మరియు అతడి మనస్సు, బుద్ధిలో లోపం ఉన్నట్లు. అలాంటి గట్టి నమ్మకం ఆచరణకు ముందే ఉండాలి. ఇది నిర్దిష్టత యొక్క ఫలితం. **మూడు రకాల నమ్మకాలున్నాయి:** 1) మొదటిది తప్పని సరైన నమ్మకం – కేవలం అల్లాహ్ మాత్రమే చేయగల పనులపై నమ్మకం, ఉదా: వ్యాధి నయం చేయడం. 2) రెండవది నిషేధించబడిన నమ్మకం – దీనిలో రెండు రకాలు ఉన్నాయి; **అ)** షిర్క్ అక్బర్ అంటే ఘోరమైన పాపం. అల్లాహ్ సృష్టించిన వాటిపై సంపూర్ణ నమ్మకం కలిగి ఉండడం, (అల్లాహ్ ప్రమేయం లేకుండా) ఈ సృష్టి స్వయంగా ఎవరికైనా లాభనష్టాలు కలిగించ గలదని నమ్మడం.[1] **ఆ)** షిర్క్ అస్గర్ అంటే తక్కువ స్థాయి పాపం. పోషణ కొరకు

---

చేసుకోకండి, వారితో ప్రేమపూర్వక సంబంధాలను పెంచుకుంటూ, ప్రవక్త మరియు ముస్లిముల రహస్యాలను వారికి తెలుపుతున్నారా!!" **3)** న్యాయంగా ప్రవర్తిస్తూ, దూరం పాటించటం, ఉదాహరణకు ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనా పట్టణంలో యూదులలతో న్యాయంగా ప్రవర్తిస్తూ, దూరం పాటించటం.

[1] ఏదైనా ప్రతిఫలం కోరుకుంటుంటే దానిని పొందడానికి దానికి కావలసిన వనరులను, అవకాశాలను అందిపుచ్చుకోవాలి, దానిలో ముందుకు సాగడానికి కావలసిన ఆధారాలను, అవకాశాలను వినియోగించుకోవాలి అన్నది అందరికీ తెలిసిన విషయమే అయితే ఇవేమీ చేయకుండా, సరైన కృషి చేయకుండా కేవలం అల్లాహ్ పై నమ్మకం ఉంచటం (తవక్కుల్ చేయటం) తగునా? దీని వివరాలు తెలుసుకుందాము. కావలసిన లాభాన్ని, ప్రయోజనాన్ని పొందడం: ఇది మూడు విధాలుగా ఉంది. A. నిజమైన ఆధారాన్ని ఎన్నుకోవడం: ఉదాహరణకు పిల్లలు కావాలంటే పెళ్లి చేసుకోవాలి, కలయిక జరగాలి. ఎటువంటి కలయిక లేకుండా పిల్లలు ఆశించడం పరమ మూర్ఖత్వం అవుతుంది. B. నమ్మకం లేని, ప్రయోజనం కలిగించని వాటిపై ఆధారపడడం: అనగా ముందుకు సాగడానికి కావలసిన సోర్సెస్ లేకుండా, ఆధారం లేకుండా ముందుకు సాగడానికి ప్రయత్నించడం. ఉదాహరణ: ఎడారిలో ప్రయాణించడానికి దారిలో కావలసిన ఆహారం, నీరు వంటివి లేకుండా ప్రయాణం చేయాలనుకోవడం. ఇలా చేయడం అల్లాహ్ పై తవక్కుల్ మరియు నమ్మకం అనబడదు. అందరికన్నా ఎక్కువ అల్లాహ్ పై నమ్మకం ఉంచే ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు ఎప్పుడు ప్రయాణించినా దారిలో అవసరమయ్యే వాటన్నిటిని సమకూర్చుకుని వెళ్ళేవారు. C) అల్లాహ్ పై నమ్మకం లేకపోవటం వలన అస్సలు ప్రయత్నమే చేయక పోవటం. ఒకసారి ఉమర్ రదియల్లాహు అన్హు ఇలా పలికారు – అల్లాహ్ పై నమ్మకం ఉంచేవారు ఎవరంటే భూమిలో విత్తనం నాటిన తర్వాత వారు అల్లాహ్ పై నమ్మకం (తవక్కుల్) ఉంచుతారు. రెండవది మన దగ్గర ఉన్న వస్తువులను జాగ్రత్తగా భద్రపరచడం అనేది అల్లాహ్ పై నమ్మకం చూపటంలో (తవక్కుల్'లో)

ఇతరులపై ఆధారపడటం. అయితే స్వయంగా దానిని ప్రసాదించే శక్తి ఇతరులకు ఉందని అతడు నమ్మడు. కేవలం పరిస్థితుల కారణంగానే అతడు వారి సహాయం తీసుకుంటాడు. 3) మూడోది అనుమతించబడిన నమ్మకం : ఒకరి శక్తిసామర్ధ్యాలను బట్టి వారు కొన్ని పనులు చేయగలరని నమ్మడం లేదా వారిపై ఆధారపడటం. ఉదాః లావాదేవీలు, అమ్మటం – కొనటం. "నేను అల్లాహ్ పై, ఆ తర్వాత మీపై నమ్మకం ఉంచాను" అని అనకూడదు, అయితే "నేను మీపై నమ్మకం ఉంచాను" అని అనవచ్చు.

• **<u>కృతజ్ఞత:</u>** మనిషిపై అల్లాహ్ అనుగ్రహాల ప్రతిస్పందన అతడి హృదయంలో విశ్వాస రూపంలో ఉండాలి, నాలుకపై స్తుతి, పొగడ్తల రూపంలో ఉండాలి, అవయవాలపై ఆరాధన (ఆజ్ఞాపాలన) రూపంలో ఉడాలి. ఇంకా కృతజ్ఞతా భావం ఏమిటంటే అల్లాహ్ అనుగ్రహాలను ఆయనకు విధేయత చూపడంలో ఉపయోగించాలి.

• **<u>సహనం:</u>** బాధలను అల్లాయేతరులకు చెప్పుకోకుండా కేవలం అల్లాహ్ కే చెప్పుకోవడం. అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు. సహనం వహించేవారికి లెక్కలేనంత పుణ్యఫలం ప్రసాదించబడుతుంది. (జుమర్ 39:10). **ఎవరు సహనం వహించే ప్రయత్నం చేస్తారో అల్లాహ్ వారికి సహనం ప్రసాదిస్తాడు, మరెవరికి సహనం కంటే ఉత్తమమైన, విశాలమైన బహుమతి మరేదీ లభించలేదు**. (బుఖారి 1469).హజ్రత్ ఉమర్ రదియల్లాహు అన్హు ఇలా అన్నారు: నేను ఎప్పుడు ఏ పరీక్షకు గురైనా, అందులో అల్లాహ్ నాలుగు అనుగ్రహాలు ప్రసాదించాడు, ఆ పరీక్ష నా ధర్మానికి సంబంధించిన విషయంలో రాలేదు, మహాపెద్దదీ కాదు, నేను దాని పట్ల సంతోషం కలిగి ఉన్నాను, దాని వల్ల నాకు పుణ్యం ప్రాప్తమవుతుందన్న నమ్మకంతో ఉన్నాను. **సహనానికి చెందిన స్థానాలు : అట్టడుగు స్థానం :** దానిపై అల్లాహ్ కు ఫిర్యాదుగా మాట్లాడకుండా ఉండటం, అదే సమయంలో అల్లాహ్ పట్ల అసంతృప్తి చెందక పోవడం. **మధ్యస్థ స్థానం:** ఫిర్యాదు చేయకుండా ఉండటం. అదే సమయంలో అల్లాహ్ కు ఇష్టమైన దానితో సంతృప్తి చెందటం.

---

పరిగణించ బడుతుంది. ఉదాహరణకు మన దగ్గర ఉన్న సంపదను జాగ్రత్తగా భద్రపరుచుకోవటం. మూడవది అపకారం లేదా హాని కలిగించే దాని నుండి తగిన జాగ్రత్తలు తీసుకోవటం. ఉదాహరణకు యుద్ధానికి బయలు దేరే ముందు కవచం, శిరస్త్రాణం వంటివి ధరించటం, ఒంటెలను తాడులతో కట్టి అల్లాహ్ పై నమ్మకం ఉంచటం ఆ తరువాత అల్లాహ్ యొక్క నిర్ణయంపై సంతుష్ట పడటం. నాలుగవది సంభవించిన నష్టాన్ని, కష్టాన్ని, హానిని తొలగించటం. దీనిలో మూడు విషయాలున్నాయి A) దాహం కలిగితే నీళ్ళు తాగటం. అల్లాహ్ పై ఆధారపడి ఉన్నానంటూ, దాహం కలిగినా నీళ్ళు తాగకుండా ఉండటం అల్లాహ్ పై నమ్మకం ఉంచటం (తవక్కుల్) క్రిందికి రాదు. B) హిజామహ్(కప్పింగ్) చేసుకోవటం ద్వారా తవక్కల్ తగ్గదు. ఎందుకంటే ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వయంగా హిజామహ్ చేయించుకునే వారు మరియు తన సహచరులను హిజామహ్ చేసుకోమని ప్రోత్సహించేవారు. C) ఆరోగ్యంగా ఉన్నప్పటికీ రోగాలు రాకూడదని వాతలు పెట్టించుకోవడం (ఆ రోజుల్లో కొన్ని ఆరోగ్య సమస్యలకు వాతలు కూడా పెట్టేవారు) వగైరా అతి జాగ్రత్తలు తీసుకోవటం అనేది తవక్కల్'కు వ్యతిరేకం. ఆకలిదప్పులు లేదా కామావేశాలను నియంత్రించుకోవడంలో చూపే సహనాన్ని "ఇఫ్ఫత్" అంటారు. యుద్ధమైదానంలో చూపే సహనాన్ని "షుజాఅత్" అంటారు. కోపావేశాలలో చూపే నిగ్రహాన్ని "హిల్మ్" అంటారు. విన్న రహస్యాన్ని దాచటంలో చూపే సహనాన్ని "కత్మానె సిర్" అంటారు. అనవసరమైన ప్రాపంచిక ఆకర్షణల, రుచుల నుండి దూరంగా ఉండటంలో చూపే సహనాన్ని "జొహద్" అంటారు. భౌతికంగా, ప్రాపంచికంగా అవసరాలు పూర్తిగా తీరని పరిస్థితులు ఉన్నప్పుడూ చూపే సహనాన్ని "ఖినాఅత్" అంటారు, అనగా ఉన్నదాంట్లో సర్దుకోవడం

**ఉత్తమమైన స్థానం:** పరీక్షిస్తున్నందుకు అల్లాహ్ కు కృతజ్ఞతలు తెలుపుకోవడం. ఎవరైతే దౌర్జన్యానికి గురవుతారో, వారు తనపై దౌర్జన్యం చేస్తున్న వానికి వ్యతిరేకంగా ప్రార్థించి, వీలైతే స్వయంగా ప్రతీకారం తీర్చుకుంటారు మరియు తన హక్కును మరలా చేజిక్కించుకుంటారు. **సహనం రెండు రకాలుః 1)** శారీరకమైనది: ప్రస్తుతం ఇది మా చర్చాంశం కాదు. **2) మానసికమైనది:** మనో వాంఛల, కోరికలపై సహనం[1]. **మనిషి ఇహలోకంలో ఎదుర్కొనేవన్నీ ఈ రెండు రకాలు దాటి బైటికి పోలేవుః అ) తన కోరికలకు అనుకూలమైనవి**, ఈ రకంలో అతను అల్లాహ్ హక్కును నెరవేరుస్తూ కృతజ్ఞత చెల్లించాలి. ఆయన అనుగ్రహాల్లో ఏ ఒక్కటి కూడా ఆయన అవిధేయతలో ఉపయోగించకూడదు **ఆ) తన కోరికలకు ప్రతికూలమైనవి**, ఇవి మూడు రకాలుః **1) అల్లాహ్ విధేయతలో సహనం:** విధిగా ఉన్న వాటిని చేస్తూ ఉండడం వాజిబ్, నఫిల్ వాటిని చేస్తూ ఉండడం ముస్తహబ్. **2) అల్లాహ్ అవిధేయతకు పాల్పడకుండా సహనం:** నిషిద్ధమైన వాటిని విడనాడుట తప్పనిసరి అంటే వాజిబ్. మక్రూహ్ (అసహ్యమైనవాటిని) వదలుకొనుట ఉత్తమం అంటే ముస్తహబ్. **3) అల్లాహ్ విధివ్రాత ప్రకారం జరిగే వాటిపై సహనం:** ఫిర్యాదు చేయకుండా నోటిని కాపాడుకోవడం, అల్లాహ్ విధివ్రాతపై ఆక్షేపణ, అసంతృప్తి వ్యక్తపరచకుండా మనస్సును అదుపులో ఉంచుకోవడం, అల్లాహ్ ఇష్టపడని చేష్టల నుండి అంటే మృతుని మీద రోధించటం, చెంపలు బాదుకోవటం, బట్టలు చించుకోవటం లాంటి చేష్టల నుండి దూరంగా ఉండటం తప్పనిసరి అంటే వాజిబ్. అలాగే అల్లాహ్ విధివ్రాతపై సంతోషంగా ఉండడం ఉత్తమం అంటే ముస్తహబ్. **మరి ఇద్దరిలో ఎవరు ఉత్తములు?** కృతజ్ఞత చూపే ధనికుడా లేక సహనం వహించే పేదవాడా? ఒకవేళ ధనికుడు అల్లాహ్ విధేయతలో ఖర్చు పెడుతూ ఉంటే లేదా ఆ ఉద్దేశంతోనే సంపద కూడబెడుతూ ఉంటే అతను పేదవాడికంటే ఉత్తముడు, ఒకవేళ ధనవంతుడు ధార్మికంగా అనుమతించబడని వాటిలో అధికంగా ఖర్చు పెడుతూ ఉంటే, అప్పుడు అతనికటే పేదవాడే ఉత్తముడు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **కృతజ్ఞతతో తినేవాడు మరియు సహనంతో ఉపవాసం ఉండేవాడు - ఇద్దరూ (పుణ్యంలో) సమానులే**. (అహ్మద్).

• **<u>రిదా (సంతృప్తి):</u>** అంటే ఉన్నంతలో సంతోషంగా ఉండి, సరిపుచ్చుకునే గుణం కలిగి ఉండడం. ముందు మనం చేయాల్సిన ప్రయత్నమంతా చేసి, ఆ తరువాత దానిపై మనం సంతుష్టతతో ఉండాలని దీని భావం. అల్లాహ్ తీర్పులపై (విధివ్రాతపై) సంతోషంగా ఉండడం వల్ల అల్లాహ్ చెంత సన్నిహిత దాసుల స్థానం దొరుకుతుంది. ఇది అల్లాహ్ పై చూపే ప్రేమ, నమ్మకాలకు లభించే ఉత్తమ ప్రతిఫలం. అయితే ఏవైనా కష్టనష్టాల నివారణకు, ఆపదల నుండి సంరక్షణకు దుఆ చేయడం రిదాకు విరుద్ధం కాదు.

---

1 ఆకలిదప్పులు, కామావేశాలను నియంత్రించుకోవడంలో చూపే సహనాన్ని "ఇఫ్ఫత్" అంటారు. యుద్ధమైదానంలో చూపే సహనాన్ని "షుజాఅత్" అంటారు. కోపావేశాలలో చూపే నిగ్రహాన్ని "హిల్మ్" అంటారు. విన్న రహస్యాన్ని దాచటంలో చూపే సహనాన్ని "కత్మానె సిర్" అంటారు. అనవసరమైన ప్రాపంచిక ఆకర్షణల, రుచుల నుండి దూరంగా ఉండటంలో చూపే సహనాన్ని "జొహద్" అంటారు. హఠాత్తుగా ప్రాపంచిక విషయాలలో అదృష్టం కలిసి వచ్చినప్పుడు చూపే సహనాన్ని "ఖినాఅత్" అంటారు.

• **ఖుషూ:** దీని అర్థం అణుకువ, భక్తిభావం. హజ్రత్ హుదైఫా రదియల్లాహు అన్హు ఇలా సెలవిచ్చారు : ఖుషూఉన్నిఫాఖ్ కు దూరంగా ఉండండి. అపుడు ఖుషూఉన్నిఫాఖ్ అంటే ఏమిటి అని ఎవరో ఆయనను అడుగగా, దానికి ఆయన ఇలా జవాబిచ్చారు: శరీరం అణకువ, విధేయతతో ఉన్నట్లుగా ప్రదర్శిస్తూ, హృదయాంతరాలలో దానిని కలిగి ఉండక పోవడం. హుదైఫా రదియల్లాహు అన్హు ఇంకా ఇలా అన్నారు: మీ ధర్మంలో మీరు కోల్పోయే తొలి విషయం ఖుషూ. ఏ ఆరాధన (ఇబాదత్)లో ఖుషూ ఓ ధార్మిక అంశమో అందులో ఎంత మేరకు ఖుషూ ఉంటుందో అంత మేరకే దాని పుణ్యఫలం లభిస్తుంది. ఉదా నమాజ్, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఓ నమాజీ గురించి ఇలా సెలవిచ్చారు: అతనికి అతని నమాజులో నుండి సగభాగం, నాలుగో వంతు, ఐదో వంతు ..... పదవ వంతు పుణ్యం మాత్రమే లభిస్తుంది, ఒకోసారి అతని నమాజ్ పుణ్యం శూన్యమై పోతుంది, దీనికి కారణం ఖుషూ లేకపోవడం.

• **రజాఅ (ఆశించడం):** ఎల్లప్పుడూ అల్లాహ్ యొక్క సువిశాలమైన కారుణ్యం పట్ల ఆశతో ఉండుట, దీనికి విరుద్ధం నిరాశ. ఆశతో సత్కార్యం చేయడం, భయంతో చేయడం కంటే ఎంతో ఘనత గల విషయం. ఎందుకంటే అది  మనిషిలో అల్లాహ్ పట్ల సద్భావన కలుగజేస్తుంది. ప్రవక్త సల్లల్లాహు అలైహి వస్లలం చెప్పారుః **నా దాసుడు నా పట్ల పెట్టుకన్న భావన  ప్రకారం నేను అతని వెంట ఉంటాను**. (ముస్లిం). **దానిలో రెండు స్థానాలు ఉన్నాయి: ఉన్నత స్థానం:** అల్లాహ్ నుండి పుణ్యాన్ని ఆశిస్తూ విధేయత పాటించటం, సత్కార్యం చేయటం. ఒకసారి హజ్రత్ ఆయిషా రదియల్లాహు అన్హా, అల్లాహ్ ఆదేశం గురించి ఇలా అడిగారు, **(దైవ మార్గంలో) ఇవ్వవలసిన దాన్ని ఇస్తూ కూడా తమ ప్రభువు వద్దకు మరలి పోవలసి ఉందనే భావన వల్ల వారి హృదయాలు భయకంపితులై ఉంటాయి**. (మూమినూన్ 23:60). భయపడుతూ ఉండేది ఎవరు? దొంగతనం, వ్యభిచారం, మత్తుపదార్థాలు సేవించడం లాంటి పాపకార్యాలు చేస్తూ ఉండేవారా? **అందుకు ప్రవక్త ఇలా ప్రవచించారు: కాదు ఓ సిద్దీఖ్ బిడ్డా! వారు నమాజు చేసే, ఉపవాసాలు పాటించే, దానధర్మాలు చేసే వారే. అయితే వీరందరూ తమ ఈ సత్కార్యాలు (ఏదైనా తప్పు వల్ల) ఎక్కడ స్వీకార యోగ్యం కాకుండా పోతాయో అని భయ పడుతూ ఉంటారు**. **మంచిపనులు చేయటంలో పోటీపడేవారు కూడా వారే**. (తిర్మిదీ). **అథమ స్థానం:** పాపం చేసి తౌబా చేసే వ్యక్తి అల్లాహ్ క్షమాభిక్ష ఆశతో ఉంటాడు, కాని ఉద్దేశ్య పూర్వకంగా పాపాలు చేసుకుంటూ పోతూ తౌబా చేయకుండా అల్లాహ్ కారుణ్యాన్ని ఆశించడమనేది అల్లాహ్ నుండి ఆశించడంగా పరిగణించబడదు. అది కేవలం అతని కోరిక మాత్రమే అవుతుంది. అలాంటి వారు సరైన వారు కాదు. ఇలాంటి ఆశ ప్రశంసించదగింది కాదు. అయితే మొదటి స్థానంలోని ఆశ ప్రశంసించదగింది. విశ్వాసి మంచిపనులు చేసుకుంటూ భయభక్తులతో ఉంటాడు, కాని కపట విశ్వాసి చెడుపనులు చేసుకుంటూ సురక్షితంగా ఉన్నట్లు భావిస్తాడు.

• **ఖౌఫ్ (భయం):** అవాంఛనీయ సంఘటన సంభవిస్తుందన్న భావనను భయం అంటారు. అది ఖచ్చితమైన నమ్మకం గలదైతే దానిని ఖషియత్ అంటే భయభ్రాంతి అంటారు, దాని వ్యతిరేక పదమే అమన్ (శాంతి), ఇది 'రజాఅ' (ఆశ)కు విరుద్ధమైనది కాదు, కాని భయం మార్గాన చిగురించే ఆశను ఖౌఫ్ అంటారు, మరియు ఆసక్తి ద్వారా కలిగే ఆశను రజాఅ అంటారు. ప్రేమ, భయం మరియు ఆశ మూడూ సమపాళ్ళలో కలిసి ఉండాలి.

ఇబ్నుల్ ఖయ్యిమ్ ఇలా చెప్పారు: మనస్సు అల్లాహ్ వైపు పయనించే పక్షి లాంటిది; ప్రేమ దాని తల, భయం మరియు ఆశ దాని రెండు రెక్కలు. మనస్సులో భయం చోటు చేసుకుందంటే మనోవాంచలు అదుపులో వచ్చేస్తాయి, ప్రపంచం అతని నుండి భయపడుతుంది. **ఖౌఫ్ వాజిబ్ - విధిగా ఉండవలసిన భయం:** ఇది విధులను సక్రమంగా నిర్వర్తించడానికి, నిషిద్ధమైన వాటికి దూరంగా ఉండటానికి ప్రోత్సహిస్తుంది. **ఖౌఫ్ ముస్తహబ్ - చేస్తే పుణ్యం దక్కుతుంది, చేయకపోతే పాపం చుట్టుకోదనే భయం:** ముస్తహబ్ కార్యాలు చేయడానికి మరియు నిషిద్ధమైన, అనవసరమైన పనులకు దూరంగా ఉంచేందుకు ప్రోత్సహించేది. **భయం రకాలుః 1) షిర్క్ అక్బర్ భయం – ఆంతర్య పరమైన మరియు ఆరాధన పరమైన భయం:** ఇది కేవలం అల్లాహ్ కొరకే ఉండాలి, అది అల్లాహ్ తప్ప ఇతరుల కొరకు ఉంటే ఘోరమైన, పెద్ద షిర్క్ (బహు దైవారాధన) లో చేరుతుంది. ఉదాహరణకు బహుదైవారాధకుల దేవుళ్ళు ఏదైనా నష్టం చేకూర్చుతాయని, లేదా ఏదైనా అవాంఛనీయ సంఘటనకు గురి చేస్తాయని భయపడటం. **2) షిర్క్ అస్గర్ భయం:** ప్రజలకు భయపడి ఏదైనా వాజిబ్ వదలడం లేదా ఏదైనా నిషిద్ధ కార్యానికి పాల్పడడం.
**3) అనుమతించబడిన భయం:** పులి మరియు ఈ కోవకు చెందిన సహజమైన భయం.

• **జుహ్ద్ (కృషి, శ్రమ)**: అల్పమైన వాటిని త్యజించి ఉన్నతమైన వాటి వైపు మరలడాన్ని జుహ్ద్ అంటారు. ప్రపంచ వ్యామోహం త్యజించడంలో శరీరం మరియు మనస్సుకు విముక్తి లభిస్తుంది కానీ దాన్నే పట్టుకు వ్రేలాడితే, బాధ, కష్టాలు పెరిగి పోతాయి. ప్రపంచ వ్యామోహమే పాపాలన్నింటికీ మూలం మరియు దానిని త్యజించడం ప్రతి సత్కార్యానికి కారణమవుతుంది. ప్రపంచ వ్యామోహాన్ని (జుహ్ద్ ను) త్యజించడం అంటే దానిని మనస్సులో నుండి తొలిగించడం. మీ మనస్సులో తీవ్రమైన ప్రపంచ వ్యామోహం ఉండి, మీ చేతులలో అంటే ఆచరణలలో దానిని తొలగిస్తే సరిపోదు. ఇది మూర్ఖులు అవలంబించే జుహ్ద్. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు ఇలా ఉపదేశించారు: **పుణ్యపురుషునికి హలాల్ సంపాదన అంటే ధర్మబద్ధంగా సంపాదించిన ధనం చాలా మంచిని చేకూరుస్తుంది**. (ముస్నద్ అహ్మద్). **ధనం విషయంలో బీదవారి స్థితులు ఐదు** **1)** ధనం పట్ల అసహ్యత కలిగి ఉండి, దాని కీడు నుండి మరియు దానిలోనే నిమగ్నమై పోవడం నుండి జాగ్రత్త పడటం, దానికి దూరంగా ఉండటం, ఈ గుణాలు కలిగి ఉన్న వ్యక్తిని జాహిద్ (జుహ్ద్ కలిగి ఉన్నవాడు) అంటారు. **2)** ధనం అతనికి సంతోషం కలిగించక పోవడం, అలాగని మరీ ఎక్కువగా దాని పట్ల ద్వేషం కలిగి ఉండక పోవడం. ఇలాంటి వ్యక్తిని సంతృప్తి చెందిన వ్యక్తి (రాజి) అంటారు. **3)** ధనం ఉండడం లేకపోవడం కన్నా ఎక్కువ ఇష్టం, ఇంకా ధనాకాంక్ష కూడా ఉంటుంది కాని ఆ ఆకాంక్ష అతడిని దాని వెంట పడేవానిగా చేయదు, దానికదే లభిస్తే సంతోషంతో తీసుకుంటాడు, చాలా కష్టంగా పొందవలసి వస్తే దాని వెంట పడడు. ఇలాంటి వ్యక్తిని ఖానిఅ (ఖినాఅత్ గలవాడు) అంటారు. **4)** నాల్గవ రకం మనిషి చేతగానితనం వల్ల ధన సంపాదనను వదలుకుంటాడు, దాని పట్ల కాంక్ష మాత్రం ఉంది, దానిని పొందడానికి కష్టంతో కూడినదైనా సరే ఏదైనా మార్గం ఉందంటే దానిని వదలడు, దాని వెంటపడతాడు, ఇలాంటి వ్యక్తిని హరీస్ (అధిక కోరిక, హద్దుమీరిన కోరిక గలవాడు) అంటారు. **5)** ఏ ధనమైతే అతనికి అత్యంత అవసరంగా ఉందో, ఉదాహరణకు తిండి లేకుండా ఆకలిదప్పులతో ఉన్నవాడు, బట్టలు లేకుండా నగ్నంగా ఉన్నవాడు, ఇలాంటి వ్యక్తిని మద్తర్రన్ (కటిక దారిద్ర్యంలో ఉన్నవాడు) అంటారు.

# మార్గదర్శక సంభాషణ

**అబ్దుల్లాహ్ పేరు గల ఓ వ్యక్తి అబ్దున్నబీ అనే వ్యక్తిని కలిశాడు, (అబ్దుల్లాహ్ అంటే అల్లాహ్ దాసుడు, అల్లాహ్ దాస్యం చేయువాడు. అబ్దున్నబీ అంటే ప్రవక్త దాసుడు, ప్రవక్తకు దాస్యం చేయువాడు అని అర్థం), అబ్దుల్లాహ్ కు, అబ్దున్నబీ అన్న పేరు నచ్చలేదు. మనిషి తన సృష్టికర్త, ప్రభువు అయిన అల్లాహ్ దాసుడు కాకుండా ఇతరుల దాసుడు ఎలా కాగలడో అతడికి అర్థం కాలేదు. ఆ తర్వాత వారిద్దరి మధ్య ఇలా సంభాషణ సాగింది:**

**అబ్దుల్లాహ్**: నీవు అల్లాహ్ ను  కాకుండా ఇతరులకు దాస్యం (ఆరాధన) చేస్తావా?

**అబ్దున్నబీ**: లేదు, నేను అల్లాహ్ ను వదిలి ఇతరులను ఆరాధించను, నేను ముస్లింను, నేను ఏకైకుడైన అల్లాహ్ ను  మాత్రమే ఆరాధిస్తాను.

**అబ్దుల్లాహ్**: ఇదేం పేరు? ఇది క్రైస్తవులు అబ్దుల్ మసీహ్ (క్రీస్తుదాసుడు) అని పెట్టే పేర్ల మాదిరిగా ఉందే! వారు అలా పేరు పెట్టడంలో ఆశ్చర్యం లేదు, ఎందుకంటే వారు ఈసా అలైహిస్సలాంను ఆరాధిస్తారు, మరి నీ పేరు విన్న వ్యక్తి మదిలో నీవు ప్రవక్తను ఆరాధిస్తావు (ప్రవక్త దాసునివి) అని వస్తుంది, ఒక ముస్లిం తన ప్రవక్త గురించి ఇలాంటి విశ్వాసం ఎన్నడూ ఉంచలేడు, అతనిపై విధిగా ఉన్న విశ్వాసం ఏమిటంటే ఆయన అల్లాహ్ దాసుడు మరియు ప్రవక్త.

**అబ్దున్నబీ**: కాని ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం సమస్త మానవుల్లో శ్రేష్ఠులు, ప్రవక్తల నాయకులు. మేము ఇలా పేరు పెట్టుకోవడమనేది ఒక శుభసూచకం. ప్రవక్తకు అల్లాహ్ వద్దనున్న ఉన్నత స్థాన మధ్యవర్తిత్వంతో అల్లాహ్ సాన్నిధ్యం పొందాలని మేము ఇలా ఆయన సిఫారసు కోరుతాము, అందుకు నీవు ఆశ్చర్యపడకు, నా సోదరుని పేరు అబ్దుల్ హుసైన్ (హుసైన్ దాసుడు), నా తండ్రి పేరు అబ్దుల్ రసూల్ (ప్రవక్త దాసుడు), ఇలాంటి పేర్లు పెట్టడం పాతకాలం నుండీ ప్రజల మధ్య చెలామణిలో ఉంది, మన తాతముత్తాతలు కూడా  ఇదే పద్ధతి అనుసరిస్తూ వచ్చారు. కనుక ఈ విషయంలో నీవు మితిమీరకు. ఇది ఓ సాధారణ విషయం, ధర్మం చాలా సులువైనది.

**అబ్దుల్లాహ్**: ఇది మరో పాపం. మొదటి పాపం కంటే మరీ ఘోరమైనది అంటే అల్లాహ్ అధీనంలో మాత్రమే ఉన్నదానిని అల్లాయేతరులతో కోరడం, ఆ కోరబడే వ్యక్తి ప్రవక్త ముహమ్మద్ అయినా, లేదా హుసైన్ రదియల్లాహు అన్హు లేదా అలాంటి ఇతర పుణ్యాత్ములైనా సరే. ఇలా చేయడమనేది ఏ తౌహీద్ (ఏకదైవత్వం) ఆదేశం మనకు ఇవ్వబడినదో దానికి మరియు లాఇలాహ ఇల్లల్లాహ్ యొక్క అసలు భావానికి బద్ధవిరుద్ధం. నేను కొన్ని ప్రశ్నలు మీ ముందు ఉంచుతాను, వాటి ద్వారా విషయం ఎంత గంభీరమైనదో మరియు ఈ పేరు  మరియు ఇలాంటి ఇతర పేర్లు పెట్టడం వల్ల కలిగే తీవ్రపర్యవసానం ఏమిటో స్పష్టమవుతుంది. దీని వెనక నా ఉద్దేశ్యం, నా ధ్యేయం - సత్యం (ధర్మం) తెలియజేయడమే. మనం సత్యాన్ని మాత్రమే అనుసరించాలి, అసత్యం కూడా స్పష్టం అవ్వాలి, దాని నుండి దూరంగా ఉండాలి, మంచిని ఆదేశిస్తూ, చెడును ఖండిస్తూ ఉండాలి, సహాయం కొరకు అర్థించేది కేవలం అల్లాహ్ ను మాత్రమే, నమ్మకం ఉండాల్సింది కూడా కేవలం ఆయన పైనే. సత్కార్యం చేసే శక్తిని, దుష్కార్యం నుండి దూరంగా ఉండే భాగ్యాన్ని సాటిలేని ఘనతలు, ఔన్నత్యాలు గల అల్లాహ్ యే ప్రసాదిస్తాడు. ఆ ప్రశ్నలకు ముందు అల్లాహ్ ఆదేశాన్ని మీకు గుర్తు చేస్తాను. **విశ్వాసులను తమ మధ్య గల వివాదాలను పరిష్కరించటానికి అల్లాహ్ మరియు ఆయన ప్రవక్త వద్దకు పిలువబడినప్పుడు, 'మేము**

విన్నాము, శిరసావహించాము' అని వారు అంటారు. (నూర్ 24: 51). ఓ విశ్వాసులారా! అల్లాహ్ కు విధేయత చూపండి, ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) కు విధేయత చూపండి, మరియు మీలోని పాలకులకు కూడా. ఆ పైన ఏ విషయంలోనైనా మీ మధ్య వివాదం తలెత్తితే దాన్ని అల్లాహ్ మరియు ప్రవక్త వైపుకు మరల్చండి - మీకు నిజంగా అల్లాహ్ పై, అంతిమ దినంపై నమ్మకం ఉన్నట్లయితే. (నిసా 4:59).

**అబ్దుల్లాహ్**: నీవు "అల్లాహ్ ఏకైకుడు" అనీ, "అద్వితీయుడనీ" నమ్ముతున్నావని, లా ఇలాహ ఇల్లల్లాహ్ సాక్ష్యం పలుకుతావని చెప్పావు, నీవు దాని అర్థం, భావం వివరించగలవా?

**అబ్దున్నబీ**: తౌహీద్ అంటే "అల్లాహ్ ఉన్నాడని, ఆయనే భూమ్యాకాశాలు సృష్టించాడని, ఆయనే జీవన్మరణాలను ప్రసాదిస్తాడని, సర్వ జగత్తులో మార్పులు చేసేవాడని, ఆయనే ఉపాధి ప్రధాత, సర్వజ్ఞాని, సూక్ష్మంగా తెలిసినవాడు, సర్వ శక్తిమంతుడు" అని విశ్వసించుట.

**అబ్దుల్లాహ్**: ఇదే గనక తౌహీద్ అయితే ఫిర్ఔన్, అతని జాతివారు, అబూ జహల్ తదితరులందరూ కూడా తౌహీద్ ను అనుసరించే వారే అంటే మువహ్హిదులే (ఏకేశ్వరవాదులే). ఎందుకంటే వారికి అల్లాహ్ గురించిన ఈ విషయాలు తెలియనివి కావు, అలాగే ఎంతోమంది బహుదైవారధకులు కూడా అల్లాహ్ ఉన్నాడనే నమ్ముతారు. "నేనే మీ ప్రభువు" ననే ఆరోపణ చేసిన ఫిర్ఔన్ సయితం అల్లాహ్ ఉన్నాడని, ఆయనే ఈ విశ్వాన్ని నడిపే వాడని తన మనస్సులో నమ్మేవాడు. దీని ఆధారం అల్లాహ్ యొక్క ఈ ఆదేశం: నిజానికి వారి మనస్సులు (అంతరాత్మ) నమ్మినప్పటికీ అన్యాయం మరియు అహంకారంతో వారు వాటిని త్రోసిపుచ్చారు..(నమ్ల్ 27:14) ఎప్పుడయితే అతను మునగబోయాడో అప్పుడు ఈ ధృవీకరణ మరింత స్పష్టంగా ముందుకు వచ్చింది. (చూడండి సూర యూనుస్ 10:90). వాస్తవానికి ఏ తౌహీద్ గురించి ప్రవక్తలు పంపబడటం, గ్రంథాలు అవతరించడం మరియు ఖురైష్ వారితో యుద్ధం జరగడం మొదలైనవి జరిగినయో, వాటికి అసలు కారణం ఆరాధనలలో అల్లాహ్ ను అద్వితీయునిగా నమ్మడం అంటే కేవలం అల్లాహ్ ను మాత్రమే ఆరాధించడం మరియు ఆయన ఆరాధనలలో ఎవ్వరినీ భాగస్వామిగా చేయకపోవడం గురించే. మరియు లా ఇలాహ ఇల్లల్లాహ్ లో ఇలాహ అన్న పదానికి ఆరాధ్యనీయుడు, అన్ని రకాల ఆరాధనలు ఆయనకు తప్ప మరెవ్వరికీ చేయకూడదు అని అర్థం.

**అబ్దుల్లాహ్**: ఈ ప్రపంచంలో సందేశహరులు (రసూల్) ఎందుకు పంపబడ్డారో నీకు తెలుసా? వారిలో హజ్రత్ నూహ్ అలైహిస్సలాం తొలి సందేశహరుడు (రసూల్) అన్న విషయం నీకు తెలుసా?

**అబ్దున్నబీ**: బహుదైవారధకులను ఏకైకుడైన అల్లాహ్ ఆరాధన వైపునకు పిలుస్తూ, ఆయనకు సాటిగా నిలబెట్టిన ప్రతి భాగస్వామిని వదలివేయమని చెప్పడానికి.

**అబ్దుల్లాహ్**: నూహ్ అలైహిస్సలాం జాతిలో బహుదైవారాధనకు కారణం ఏమిటి?

**అబ్దున్నబీ** : నాకు తెలియదు!

**అబ్దుల్లాహ్**: వారు తమ పుణ్యపురుషులైన వద్ద్, సువాఅ, యగూస్, యఊక్, నస్ర్ ల విషయంలో అతిశయానికి గురైనందుకు (మితిమీరినందుకు).

**అబ్దున్నబీ**: వద్ద్, సువాఅ తదితర పేర్లు పుణ్యపురుషుల పేర్లా? దౌర్జన్యపరులైన అవిశ్వాసుల పేర్లు కాదా?

**అబ్దుల్లాహ్**: ఇవి పుణ్యపురుషుల పేర్లు, నూహ్ అలైహిస్సలాం జాతి ప్రజలు వారిని

ఆరాధ్యదైవాలుగా చేసుకున్నారు, తర్వాత అరబ్బులు దీనిని అనుసరించారు. దీని ఆధారం హజ్రత్ ఇబ్ను అబ్బాస్ రదియల్లాహు అన్హుమా ఉల్లేఖించిన ఈ హదీథ్: **నూహ్ అలైహిస్సలాం జాతివారిలో ఉన్న విగ్రహాలే తర్వాత అరబ్బులలో వచ్చాయి, వద్ద్ దూమతుల్ జందల్ వారి కొరకు, సువా హుజైల్ వారి కొరకు, యఘూస్ మురాద్ వారి కొరకు, మళ్ళీ బనీ గుత్రైఫ్ కొరకు, యఊక్ హందాన్ కొరకు, నస్ర్ ఆల్ జిల్ కలాలోని హిమ్యర్ వంశం వారి కొరకు. నూహ్ అలైహిస్సలాం జాతి ప్రజలలోని కొందరు పుణ్యపురుషులు మరణించిన తర్వాత షైతాన్ వారి జాతి వద్దకు వచ్చి వారు కూర్చుండే చోట వారి విగ్రహాలు బెట్టి వాటికి పేర్లు పెట్టండి అని చెప్పాడు, వారు అలాగే చేశారు. కానీ వాటిని పూజించడం మొదలు పెట్టలేదు. ఆ తరం అంతమైంది. దాని తరువాత వచ్చిన వారి సంతతిలో ధర్మవిద్య కొరవడటం వల్ల అజ్ఞానానికి గురై వారిని పూజించడం మొదలుపెట్టారు.** (బుఖారి 4920)

**అబ్దున్నబీ**: ఇది చాలా ఆశ్చర్యకరంగా ఉందే !

**అబ్దుల్లాహ్**: ఇంతకంటే మరీ ఆశ్చర్యకరమైన మరో మాట చెప్పనా? నీకు తెలిసి ఉండాలి; అంతిమ ప్రవక్త అయిన ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను అల్లాహ్ ఎవరి వైపుకు ప్రవక్తగా పంపాడో, వారు (అరబ్బులు) ప్రవక్త (స) రాకముందు కూడా అల్లాహ్ ను ఆరాధించేవారు, అల్లాహ్ వద్ద క్షమాపణ వేడుకునే వారు, కాబా తవాఫ్ (ప్రదక్షిణ), సఫామర్వాల మధ్య సఈ, హజ్, దానధర్మాలు చేసేవారు. కాని దైవదూతలు, ఈసా అలైహిస్సలాం మరియు కొందరు పుణ్యపురుషులను తమకు మరియు అల్లాహ్ కు మధ్య మధ్యవర్తులుగా, తమ కోసం సిఫారసు చేసే వారిగా నిర్ణయించి, వారు తమను అల్లాహ్ కు సన్నిహితులుగా చేయాలని, అల్లాహ్ వద్ద తమ గురించి సిఫారసు చేయాలని వేడుకునే వారు. అప్పుడు అల్లాహ్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను ప్రవక్తగా పంపి, వారి పితామహులైన హజ్రత్ ఇబ్రాహీం అలైహిస్సలాం ధర్మాన్ని పునరుద్ధరించాడు. సాన్నిధ్యం మరియు సిఫారసు సంబందిత విశ్వాసాలు అల్లాహ్ యొక్క ప్రత్యేక హక్కులు. వాటిని ఇతరుల వద్ద కోరడం ఎంత మాత్రం అనుమతించబడలేదు. ఆయనే ఏకైక సృష్టికర్త, ఆయనకు భాగస్వామి ఎవ్వరూ లేరు, ఆయన తప్ప ఉపాధి ప్రధాత కూడా ఎవ్వడూ లేడు, సప్తాకాశాలు మరియు వాటిలో ఉన్నవన్నీ, ఏడు భూములు వాటిలో ఉన్నవన్నీ ఆయనకు దాసులే, ఆయన ఒక్కడే వాటిలో మార్పులు చేసే, ఆధీనపరచుకునే శక్తి గలవాడు, అంతేకాదు ఎవరినైతే దేవుళ్ళని కొలుస్తున్నారో వారు సైతం స్వయంగా అల్లాహ్ ఆధీనంలోనే ఉన్నారు,

**అబ్దున్నబీ**: ఈ మాట మరీ భయంకరంగా, ఒకింత ఆశ్చర్యకరంగానూ ఉంది, దీనిపై ఏదైనా ఆధారం ఉందా?

**అబ్దుల్లాహ్**: ఎన్నో ఆధారాలు ఉన్నాయి, వాటిలో ఒకటి అల్లాహ్ యొక్క ఈ ఆదేశం: **ఆకాశం నుండి, భూమి నుండి మీకు ఉపాధిని సమకూర్చేవాడెవడు? వినేశక్కి పై, చూసేశక్తి పై పూర్తి అధికారం కలవాడెవడు? ప్రాణమున్న దానిని ప్రాణము లేని దాని నుండీ, ప్రాణము లేని దానిని ప్రాణమున్న దాని నుండీ వెలికి తీసే వాడెవడు? సర్వ కార్యాల నిర్వహణకర్త ఎవరు? అని వారిని అడుగు. "అల్లాహ్" అని వారు తప్పకుండా చెబుతారు. మరలాంటప్పుడు మీరు ఎందుకు భయపడరు?** (యూనుస్ 10:31) **భూమి మరియు అందులో ఉన్న సమస్త వస్తువులు ఎవరివో మీకే గనక తెలిసి ఉంటే చెప్పండి? అని వారిని అడుగు. "అల్లాహ్ వే" అని వారు వెంటనే సమాధానం ఇస్తారు. మరయితే మీరు హితబోధను ఎందుకు గ్రహించటం లేదు? అని అడుగు. సప్తాకాశాలకు,**

మహోన్నతమైన అర్ష్ (పీఠాని)కి అధిపతి ఎవరు? అని వారిని ప్రశ్నించు. "అల్లాహ్ యే" అని వారు జవాబిస్తారు. మరలాంటప్పుడు మీరెందుకు భయపడరు? అని వారిని అడుగు. సమస్త విషయాల సార్వభౌమత్వం ఎవరి చేతుల్లో ఉందో, శరణు ఇచ్చేవాడెవడో, ఎవరికి వ్యతిరేకంగా ఏ శరణూ లభించదో – ఆయనెవరో మీకు తెలిసి ఉంటే చెప్పండి? అని వారిని అడుగు. "అల్లాహ్" అని వారు చెబుతారు. మరైతే మీరు ఎలా మోసపోతున్నారు? అని వారిని అడుగు. (మూమినూన్ 23: 84-89). ఆ నాటి బహుదైవారాధకులు (ముష్రికులు) హజ్ లో తల్బియా ఇలా చదివేవారుః లబ్బైకల్లాహుమ్మ లబ్బైక్, లబ్బైక లా షరీక లక, ఇల్లా షరీకన్ హువ లక, తమ్లికుహూ వమా మలక. (భావం: హాజరయ్యాను ఓ అల్లాహ్ నేను హాజరయ్యాను, నేను హాజరయ్యాను నీకు భాగస్వామి ఎవ్వరూ లేరు, కాని ఒక్క భాగస్వామి తప్ప, అతను నీకు చెందినవాడే, నీకు అతనిపై అధికారం ఉంది మరియు అతని అధికారంలో ఉన్నవాటన్నిటిపై నీకు అధికారం ఉంది). సర్వం అల్లాహ్ అధీనంలోనే ఉన్నది అనే భావం పైదుఆ లో వచ్చింది, అయితే అల్లాహ్ సర్వంలో మార్పు చేసే అధికారం గలవాడు అన్న ఖురైషుల విశ్వాసం వారిని ఇస్లాంలో చేర్పించ లేదు. వారు దైవదూతలు, ప్రవక్తలు, ఔలియాల ఏ సిఫారసు అయితే కోరుతున్నారో, అల్లాహ్ వద్ద వారి సాన్నిధ్యం పొందగోరుచున్నారో అవే వారి ధనప్రాణాల్ని ధర్మసమ్మతం చేశాయి (అంటే యుద్ధానికి సబబుగా చేశాయి). అందుకే దుఆ కేవలం అల్లాహ్ కు మాత్రమే చేయుట విధిగా ఉంది. మ్రొక్కుబడి కేవలం అల్లాహ్ కే, జిబహ్ కేవలం అల్లాహ్ కే, సహాయం కేవలం అల్లాహ్ తో మాత్రమే కోరాలి. అన్ని రకాల ఆరాధనలు కేవలం అల్లాహ్ కొరకే చేయాలి.

**అబ్దున్నబీ**: ప్రవక్తలందరూ అల్లాహ్ ఉన్నాడనే సందేశమే కాదు అల్లాహ్ సర్వ నిర్వహణ అధికారాలు కలిగి ఉన్నాడు, అనే సందేశం కూడా ఇచ్చారు. మరి అది ఎలాంటి తౌహీదు?

**అబ్దుల్లాహ్**: ఏ తౌహీద్ గురించైతే ప్రవక్తలు పంపబడ్డారో, దేనినైతే ముష్రికులు తిరస్కరించారో అదిః ఆరాధనలలో అల్లాహ్ ను ఏకైకుడిగా నమ్మడం. (అంటే కేవలం అల్లాహ్ ను మాత్రమే ఆరాధించాలి). ఆరాధనలో ఏ ఒక్కటీ, కొంచెం కూడా అల్లాహ్ కు కాకుండా, ఇతరులకు చేయరాదు. ఉదాహరణకు దుఆ (అర్థింపు), నజ్ర్ (మ్రొక్కుబడి), జిబహ్ (బలిదానం), ఇస్తిగాస (మొరపెట్టుకొనుట), ఇస్తిఆన (సహాయానికై అర్థించుట) వగైరా. నీవు పలుకుతున్న లా ఇలాహ ఇల్లల్లాహ్ యొక్క భావమే ఈ తౌహీద్. 'ఇలాహ' అని ఖురైష్ ముష్రికులు ఈ ఆరాధనలనే ఉద్దేశించే చేసేవారు. వారు ఊహించుకున్న దేవదూతలు, ప్రవక్తలు, ఔలియాలు, చెట్టు, సమాధి, జిన్నులు లాంటి వాటిని వారు ఆరాధించారు. ఇలాహ అంటే సృష్టికర్త, ఉపాధిప్రధాత, నిర్వహకుడు అని వారు ఉద్దేశించలేదు. వాటిలో అల్లాహ్ ఒక్కడే అద్వితీయుడని వారు నమ్మేవారు, దాని ఆధారాలు ఇప్పటికే చదివాము. అందుకే ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తౌహీద్ లా ఇలాహ ఇల్లల్లాహ్ వైపునకు వారిని పిలవడానికి వచ్చారు, అంటే కేవలం నోటితో ఉచ్చరించడం మాత్రమే కాదు, దాని ప్రకారం ఆచరించి జీవించాలి, మన కార్యాలు అన్నీ తౌహీద్ ప్రకారమే ఉండాలి.

**అబ్దున్నబీ**: ఈనాటి ముస్లింల కంటే ఖురైష్ ముష్రికులకు లాఇలాహ ఇల్లల్లాహ్ భావం ఎక్కువగా తెలుసని నీ ఉద్దేశమా?

**అబ్దుల్లాహ్**: అవును, ఇదే బాధాకరమైన స్థితి, ఆ నాటి అజ్ఞాన అవిశ్వాసులకు "ఈ కలిమహ్ యొక్క ఉద్దేశ్యం; కేవలం అల్లాహ్ ను మాత్రమే ఆరాధించుట, అల్లాహ్ కు సాటిగా పూజింపబడేవాటిని త్యజించుట, వాటికి అతీతంగా ఉండుట" అని తెలుసు. అందుకే ఎప్పుడైతే ప్రవక్త వారితో లాఇలాహ ఇల్లల్లాహ్ అనండి అని చెప్పినప్పుడు వారిలా అన్నారుః

ఏమిటి? ఇతగాడు ఇంతమంది దేవుళ్ళను ఒకే ఆరాధ్య దైవంగా చేసేశాడు? నిజంగా ఇది వింతగా ఉందే! (సాద్ 38:5). ఆ కాలంలో వారు అల్లాహ్ యే ఈ విశ్వాన్ని నడుపువాడు అని నమ్మేవాళ్ళు. అజ్ఞాన అవిశ్వాసులకు ఇది తెలిసినప్పుడు, ఇస్లాంపై ఉన్నామని దావా చేసే అనేకమందికి ఈ కలిమా యొక్క అర్థం తెలియదు అంటే ఎంత ఆశ్చర్యకరం? వారి అభిప్రాయం ఏమిటంటే కేవలం నోటి ద్వారా దానిని ఉచ్చరిస్తే సరిపోతుంది, దాని భావార్థాలను మనసారా నమ్మే అవసరం లేదు, వారిలో జ్ఞానవంతుడు మాత్రమే " లాఇలాహ ఇల్లల్లాహ్ యొక్క అర్థం అల్లాహ్ మాత్రమే సృష్టించు వాడు, ఉపాధిప్రధాత, విశ్వనిర్వహకుడు" అని నమ్ముతాడు. అజ్ఞాన ఖురైష్ అవిశ్వాసులు లాఇలాహ అల్లల్లాహ్ యొక్క భావార్థాలను నేటి అజ్ఞాన ముస్లింల కంటే ఎక్కువ ఎరిగి ఉన్నారంటే అతిశయోక్తేమీ కాదు.

**అబ్దున్నబీ**: కాని నేను మాత్రం షిర్క్ చేయట్లేదు, "ఏకైకుడు, ఏ భాగస్వామి లేని వాడైన అల్లాహ్ మాత్రమే సృష్టించేవాడు, ఉపాధి ప్రధాత, లాభం చేకూర్చేవాడు, నష్టానికి గురిచేయువాడు" అని సాక్ష్యమిస్తున్నాను. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడా స్వయంగా తన గురించి ఏ లాభనష్టాల అధికారం కలిగి లేరు, ఇక హజ్రత్ అలీ, హుసైన్ రదియల్లాహు అన్హుమా మరియు అబ్దుల్ ఖాదిర్ జీలానీ రహిమహుల్లాహ్ మాటేక్కడ? అయితే నేను ఒక పాపాత్ముడిని. పుణ్యాత్ములకు అల్లాహ్ వద్ద ఒక ఉన్నత స్థానం అంటూ ఉంటుంది, తమ ఉన్నత స్థానం ఆధారంతో వారు నా కొరకు సిఫారసు చేయాలని కోరుతున్నాను.

**అబ్దుల్లాహ్**: గతంలో నేనిచ్చిన జవాబే మళ్ళీ ఇస్తాను, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఎవరితోనైతే యుద్ధం చేశారో, నీవు ప్రస్తావించిన వాటిని వారు సయితం నమ్మేవారు. వారి విగ్రహాలు కార్యనిర్వహకులే మాత్రం కారు, వారి ఉన్నత స్థానం మరియు సిఫారసే వారు కోరింది, దీనిపై ఖుర్ఆన్ లోని ఆధారాలు నేను ముందే తెలిపాను.

**అబ్దున్నబీ**: కాని ఈ ఆయతులు విగ్రహాలను పూజించేవారి విషయంలో అవతరించాయి, ప్రవక్తలను, పుణ్య పురుషులను మీరు విగ్రహాలతో ఎలా కలుపుతారు?

**అబ్దుల్లాహ్**: ముందే మనం ఏకీభవించాము, ఈ విగ్రహాల్లో కొన్నింటికి పుణ్యపురుషుల పేర్లు పెట్టబడినాయని. హజ్రత్ నూహ్ అలైహిస్సలాం నాటి ప్రస్తావనలో చర్చించిట్లుగా అవిశ్వాసులు అల్లాహ్ వద్ద వారి సిఫారసు తప్ప మరేమీ కోరలేదు, ఎందుకనగా వారికొక ఉన్నత స్థానం ఉందని నమ్మారు. ఆధారం కోసం ఈ ఆయతు చూడండి. **ఎవరైతే అల్లాహ్ ను గాకుండా ఇతరులను ఔలియాలుగా (సంరక్షకులుగా) చేసుకున్నారో వారు, "ఈ పెద్దలు మమ్మల్ని అల్లాహ్ సాన్నిధ్యానికి చేర్చటంలో తోడ్పడతారని భావించి మాత్రమే మేము వీరిని ఆరాధిస్తున్నాం" అని అంటారు**. (జుమర్ 39:3). ఇక నీ మాటః "ప్రవక్తలను, ఔలియాలను విగ్రహాలతో సమానం ఎలా చేస్తారు మీరు", దానికి మా సమాధానం ఇదిః ఏ అవిశ్వాసుల వైపునకు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పంపబడ్డారో వారిలో కొందరు ఔలియాలతో దుఆ చేసేవారు, వారి గురించి అల్లాహ్ ఇలా తెలిపాడుః **వీరు ఎవరిని ఆరాధిస్తున్నారో (ఎవరితో దుఆ చేస్తున్నారో) వారే స్వయంగా తమ ప్రభువు సామీప్యం కోసం మార్గాన్ని వెతుక్కుంటున్నారు, తమలో ఎవరు ఎక్కువ సామీప్యం పొందుతారోనని (పోటీపడుతున్నారు), వారు ఖుద్దుగా ఆయన కారుణ్యాన్ని ఆశిస్తున్నారు, ఆయన శిక్ష పట్ల భీతిల్లుతున్నారు. (అవును మరి) నీ ప్రభువు శిక్ష భయపడదగినదే**. (బనీ ఇస్రాఈల్ 17:57). వారిలో మరికొందరు ఈసా

అలైహిస్సలాం మరియు వారి తల్లిని ఆరాధించేవారు, అదే విషయం అల్లాహ్ ఇలా తెలిపాడుః **(ఆ తర్వాత) మర్యమ్ పుత్రుడవైన ఓ ఈసా! అల్లాహ్ ను వదలి నన్నూ, నా తల్లిని ఆరాధ్యదైవాలుగా చేసుకోండి అని, నీవు ప్రజలకు చెప్పావా? అని అల్లాహ్ (నిలదీసి) అడిగే సందర్భం కూడా గుర్తు చేసుకోదగినదే.** (మాయిదా 5:116). వారిలో మరికొందరు దైవదూతలను ఆరాధించేవారు, అల్లాహ్ ఆదేశం చదవండిః **ఆ రోజు అల్లాహ్ వారందరిని సమీకరించి, 'ఏమిటి, వీళ్ళు మిమ్మల్ని పూజించేవారా? అని దూతలను అడుగుతాడు.** (సబా 34:40). పై ఆయతులను గమనించు, అల్లాహ్ విగ్రహాలను ఉద్దేశించినవారిని కాఫిర్లుగా పేర్కొన్నారు, ఇంకా పుణ్యాత్ములైన ప్రవక్తలు, దూతలు, ఔలియాలను ఉద్దేశించిన వారిని కూడా కాఫిర్ అని పేర్కొన్నాడు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి మధ్యలో ఏలాంటి వ్యత్యాసం పాటించకుండా అందరితో యుద్ధం చేశారు.

**అబ్దున్నబీ**: అవిశ్వాసులు వారితో లాభం పొందాలని కోరుతారు, (వారు లాభం చేకూర్చుతారని వారి నమ్మకం), కాని నేను సాక్ష్యమిస్తున్నాను; అల్లాహ్ మాత్రమే లాభనష్టాలు చేకూర్చేవాడు మరియు విశ్వ నిర్వాహకుడు అని, నేను లాభాన్ని కోరేది కూడా అల్లాహ్ తో మాత్రమే, పుణ్యాత్ముల వద్ద దానికి సంబంధించిన రవ్వంత అధికారం కూడా లేదు, కాని నా ఉద్దేశం వారి సిఫారసు పొందాలన్నది మాత్రమే.

**అబ్దుల్లాహ్**: నీ మాట నూటికి నూరు శాతం కాఫిర్ల మాటలాగే ఉంది, అల్లాహ్ గ్రంథాన్ని చదువుః **వారు అల్లాహ్ ను వదలి తమకు నష్టాన్నిగానీ, లాభాన్నిగానీ చేకూర్చలేని వాటిని పూజిస్తున్నారు, ఇంకా "అల్లాహ్ సమక్షంలో ఇవి మాకు సిఫారసు చేస్తాయి" అని చెబుతున్నారు.** (యూనుస్ 10:18).

**అబ్దున్నబీ**: కాని నేను అల్లాహ్ ను మాత్రమే ఆరాధిస్తున్నాను, వారి శరణు కోరడం మరియు వారితో దుఆ చేయడం ఆరాధన కాదు కదా!

**అబ్దుల్లాహ్**: సరే ఓ ప్రశ్నకు సమాధానమివ్వు, ఈ ఆయతు; **వారు అల్లాహ్ నే ఆరాధించాలని, ధర్మాన్ని ఆయన కొరకే ప్రత్యేకించుకోవాలని, ఏకాగ్రచిత్తులై ఉండాలని ఆదేశించబడినది.** (బయ్యిన 98:3). పై ఆయతు ఆధారంగా; ఆరాధనలలో ఇఖ్లాస్ (చిత్తశుద్ధి) పాటించడం అల్లాహ్ నీపై విధిగావించాడా లేదా? అది నీపై అల్లాహ్ యొక్క హక్కేనా కాదా?

**అబ్దున్నబీ**: అవును, అది అల్లాహ్ నాపై విధించాడు.

**అబ్దుల్లాహ్**: అల్లాహ్ నీపై విధిగావించిన "ఆరాధనలో ఇఖ్లాస్" అంటే ఏమిటో స్పష్టంగా వివరించమని నిన్ను కోరుతున్నాను.

**అబ్దున్నబీ**: నీ ప్రశ్న ఉద్దేశాన్ని నేను గ్రహించలేకున్నాను, నీవే దానిని వివరించు.

**అబ్దుల్లాహ్**: నేను విడమరచి చెబుతాను నీవు శ్రద్ధగా వినుః అల్లాహ్ ఆదేశం: **మీరు మీ ప్రభువుతో కడు దీనంగా మరియు గోప్యంగా కూడా దుఆ చేయండి, విన్నవించుకోండి.** (ఆరాఫ్ 7:55). ఈ ఆదేశంలో ప్రస్తావించ బడిన దుఆ, అది అల్లాహ్ యొక్క ఆరాధనే (ఇబాదతే)నా కాదా?

**అబ్దున్నబీ**: ఎందుకు కాదు, అది ఆరాధన యొక్క మూలం (మనిషిలో మెదడుకు ఉన్న స్థానమే ఆరాధనలలో దుఆకు ఉంది), అని ఈ హదీథులో ఉంది కదా "**అద్దుఆఉ హువల్ ఇబాద అంటే దుఆయే అసల్ ఇబాదత్**". (అబూ దావూద్ 1479).

**అబ్దుల్లాహ్**: ఎప్పుడైతే దుఆ అల్లాహ్ కు మాత్రమే ప్రత్యేకించి చేయాల్సిన ఆరాధన అని నీవు అంగీకరించినావో, నీ అవసరాలకు నీవు రేయింబవళ్ళు, భయభక్తులతో అల్లాహ్ కు

దుఆ చేశావు, మళ్ళీ అదే అవసరానికి నువ్వు సమాధిలో ఉన్న ఎవరైనా ప్రవక్త లేదా దూత లేదా పుణ్యాత్మునికి కూడా దుఆ చేశావు, ఇప్పుడు ఈ ఆరాధనలో షిర్క్ ఉన్నట్టా? లేనట్టా?

**అబ్దున్నబీ**: అవును, షిర్క్ చేశాను, నీ వివరణ ప్రకారం నేను షిర్క్ చేసినట్టు స్పష్టంగా కనిపిస్తుంది కూడా.

**అబ్దుల్లాహ్**: మరో ఉదాహరణ గమనించు; నీ కొరకు అల్లాహ్ పంపిన ఈ ఆదేశం **నీ ప్రభువు కోసమే నమాజు చెయ్యి, ఖుర్బానీ ఇవ్వు (బలిదానమివ్వు).** (కౌసర్ 108:2). ఈ ధర్మాజ్ఞ ప్రకారం నీవు అల్లాహ్ కొరకే జిబహ్ చేశావు, ఖుర్బానీ ఇచ్చావు, మరి ఈ జిబహ్, ఖుర్బానీ అల్లాహ్ యొక్క ఆరాధన (ఇబాదత్) అయిందా లేదా?

**అబ్దున్నబీ**: అవును అది అల్లాహ్ యొక్క ఆరాధనే.

**అబ్దుల్లాహ్**: ఇక నీవు అల్లాహ్ తో పాటు సృష్టిలోని ప్రవక్తలు, పుణ్యాత్ములకు, జిన్నాతులకు ఖుర్బానీ ఇస్తే నీవు ఈ ఆరాధనలో అల్లాహ్ తో ఇతరులను భాగస్వామి (షిర్క్) చేసినట్లా కాదా ?

**అబ్దున్నబీ**: అవును, నిస్సందేహంగా ఇది షిర్కు చేసినట్లే.

**అబ్దుల్లాహ్**: దుఆ మరియు జిబహ్ యొక్క ఉదాహరణలు నేను మీ ముందుంచాను, ఎందుకంటే వాక్కుకు (నోటి) సంబంధించిన ఆరాధనల్లో దుఆ అతి ముఖ్యమైనది, ఆచరణకు సంబంధించిన ఆరాధనల్లో జిబహ్ అతిముఖ్యమైనది, అయితే ఆరాధనలు కేవలం ఈ రెండు రకాలే అని అర్థం కాదు, ఇంకెన్నో రకాలున్నాయి, మ్రొక్కుబడి, ప్రమాణం చేయుటం, శరణు కోరడం, సహాయం కోరడం వగైరా. ఏ ముష్రికుల విషయంలో ఖుర్ఆన్ అవతరించిందో వారు దూతలను, పుణ్యాత్ములను మరియ లాత్ వగైరాలను ఆరాధించేవారా?

**అబ్దున్నబీ**: అవును, వారిని ఆరాధించేవారు.

**అబ్దుల్లాహ్**: అబ్దున్నబీ! ముష్రికులు వారిని ఆరాధించే పద్ధతిలో దుఆ, జిబహ్, శరణు కోరడం, మొరపెట్టు కోవడం, సహాయం కోరడం లాంటివే ఉండేవి. ఇంకా ఆ ముష్రికులు కూడా వారిని అల్లాహ్ యొక్క దాసులని, అల్లాహ్ ఆజ్ఞకు లోబడి ఉన్నారనీ నమ్మేవారు. విశ్వనిర్వహణ అల్లాహ్ మాత్రమే చేసేవాడు అని నమ్మేవారు, కాని వారితో వేడుకునేవారు, వారికున్న ఉన్నత స్థానం వల్ల సిఫారసు చేస్తారని వారి శరణులోకి వచ్చేవారు, ఇది సుస్పష్టం.

**అబ్దున్నబీ**: అబ్దుల్లాహ్! నువ్వు ప్రవక్త (స) సిఫారసు చేయడాన్ని నమ్ముతావా? ఆయన సిఫారసు చేయడాన్ని నీవు ఇష్టపడవా ?

**అబ్దుల్లాహ్**: ఎందుకు ఇష్టపడను, నేను దానిని తిరస్కరించను, ఇష్టం లేకుండా ఉండలేను (అది ప్రతి ముస్లిం కోరదగిన విషయమే), ఆయన సిఫారసు చేస్తారు మరియు ఆ సిఫారసు అంగీకరింపబడుతుంది అని కూడా నమ్ముతాను. ఆయన సిఫారసు పొందాలని ఆశిస్తున్నాను, కాని సిఫారసు యొక్క సంపూర్ణ హక్కు అల్లాహ్ కే ఉంది. అల్లాహ్ ఆదేశం చదవండిః **సిఫారసు అంతా అల్లాహ్ ఆధీనంలోనే ఉంది**. (జుమర్ 39:44). ఎవరి గురించి ఎవరు సిఫారసు చేయాలో అల్లాహ్ అనుమతించిన తర్వాతే జరుగుతుంది. అల్లాహ్ యొక్క ఈ వాక్యం చూడండి. **సిఫారసు వినటానికి అల్లాహ్ ఇష్టపడిన వారి విషయంలో తప్ప వారు ఎవరి గురించి సిఫారసు చేయజాలరు**. (అంబియా 21:28). తౌహీద్ పై ఉన్నవారినే అల్లాహ్ ఇష్టపడతాడు, (షిర్క్ చేసేవారిని కాదు). **ఎవరైనా ఇస్లాంను కాకుండా మరో మార్గాన్ని అనుసరిస్తే అది స్వీకరించబడదు. అలాంటి వ్యక్తి పరలోకంలో నష్టపోయిన**

వారిలో చేరిపోతాడు. (ఆలె ఇమ్రాన్ 3:85). ఎప్పుడైతే సిఫారసు సంపూర్ణంగా అల్లాహ్ అధికారంలోనే ఉందో, ఆయన అనుమతి తర్వాతే ఎవరైనా సిఫారసు చేసే పరిస్థితి వాస్తవం అయినప్పుడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంగానీ, ఇంకెవరైనాగానీ అల్లాహ్ అనుమతి లభించేంత వరకు ఎవరి గురించి కూడా సిఫారసు చేయలేరు, తౌహీద్ పై  ఉన్న వారికి తప్ప మరెవరికీ అల్లాహ్ సిఫారసు చేసే అనుమతినివ్వడు, ఇంకా సిఫారసు యొక్క సంపూర్ణ హక్కు అల్లాహ్ కు  మాత్రమే ఉందని కూడా స్పష్టం అయినప్పుడు నేను సిఫారసు కేవలం అల్లాహ్ నే వేడుకుంటాను, కనుక నేను ఇలా దుఆ చేస్తాను: అల్లాహుమ్మ లా తహ్రిమ్నీ షఫాఅతహు, అల్లాహుమ్మ షఫ్ఫిఅ రసూలక ఫియ్య. ఓ అల్లాహ్! నన్ను ప్రవక్త సిఫారసు పొందకుండా చేయకు ఓ అల్లాహ్! నా పట్ల ప్రవక్తగారి సిఫారసును స్వీకరించు. ఇదే భావంతో ఉన్న ఇతర దుఆలు కూడా ఉన్నాయి.

**అబ్దున్నబీ**: ఎవరి ఆధీనంలో ఏ వస్తువు లేదో దానిని అతని నుండి కోరడం యోగ్యం కాదనే విషయంలో మనం ఏకీభవించాము, అయితే అల్లాహ్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు సిఫారసు అనుమతి ప్రసాదిస్తాడు, అది ఆయనకు ప్రసాదించబడుతుంది గనక ఆయన దానికి అధిపతి అయ్యారు, అందుకనే ఆయన ఆధీనంలో ఉన్న దానిని ఆయనతో కోరడం యోగ్యమే, ఇది షిర్క్కాదు.

**అబ్దుల్లాహ్**: అవును, అల్లాహ్ దానిని నిరోధించి ఉండకుంటే నీ మాట నిజమే, అల్లాహ్ వాక్కు  చదవు: **అల్లాహ్ తో పాటు మరెవ్వరితో దుఆ చేయకండి**. (జిన్ 72:18). సిఫారసు కోరడం దుఆయే, ప్రవక్తకు సిఫారసు చేయు అధికారం ఇచ్చేవాడు అల్లాహ్ మాత్రమే ఆ అల్లాహ్ యే  తనతో తప్ప ఇతరులతో సిఫారసు కోరడాన్ని నిరోధించాడు, అది ఎవరి విషయంలోనైనా సరే. మన ప్రవక్తకే గాకుండా ఇతరులకు కూడా సిఫారసు చేసే హక్కు ఇవ్వబడుతుంది. దైవదూతలు, యుక్త వయస్సుకు చేరక ముందు చనిపోయిన పిల్లలు, ఔలియాలు సిఫారసు చేస్తారు, అయితే "అల్లాహ్ యే వారికి సిఫారసు చేసే హక్కు నిస్తాడు గనక నేను వారితో ఆ సిఫారసు కోరుతాను" అని నువ్వు అంటావా? ఒకవేళ నీవు అవును అంటే ఇది పుణ్యాత్ములను ఆరాధించినట్టు అవుతుంది,

**అబ్దున్నబీ**: కాని నేను అల్లాహ్ తో  షిర్క్చేయట్లేదు, పుణ్యాత్ముల శరణు కోరడం షిర్క్కాదు.

**అబ్దుల్లాహ్**: అల్లాహ్ షిర్క్ను నిషిద్ధం (హరాం) చేశాడని, అది వ్యభిచారం కంటే మరీ ఘోరమైనదనీ ఇంకా అల్లాహ్ ఎన్నటికీ దానిని క్షమించడని నీవు అంగీకరిస్తావా?

**అబ్దున్నబీ**: అవును, అంగీకరిస్తాను, ఈ విషయాన్ని అల్లాహ్ తన గ్రంథంలో స్పష్టంగా పేర్కొన్నాడు.

**అబ్దుల్లాహ్**: అల్లాహ్ నిషిద్ధపరచిన ఈ తరహా  షిర్క్  నిషిద్ధమని నీవే ఒప్పుకున్నావు, ఇప్పుడు నాకు అల్లాహ్ సాక్షిగా, షిర్క్ అంటేమిటో స్పష్టంగా వివరిస్తావా?

**అబ్దున్నబీ**: షిర్క్ అంటే విగ్రహాలను పూజించడం, వారి వైపుకు మరలడం, వారిని కోరడం, వారికి భయపడడం.

**అబ్దుల్లాహ్**: విగ్రహాల ఆరాధన అంటేమిటి? ఖురైష్ అవిశ్వాసులు రాళ్ళూ రప్పలూ చెట్లు జీవులను సృష్టిస్తాయి, ఉపాధినిస్తాయి మరియు నిర్వాహణాధికారాన్ని కలిగి ఉన్నాయి అని నమ్మేవారనుకుంటున్నావా?  వారు అలా విశ్వసించేవారు కాదు  అని నేను ముందే చెప్పి ఉన్నాను.

**అబ్దున్నబీ**: నేను కూడా అలా అనుకోను, ఎవరైతే చెట్లు, రాళ్ళు లేదా సమాధుల దగ్గర

దుఆ చేసి, వారి కొరకు జిబహ్ చేస్తూ, "అవి మమ్మల్ని అల్లాహ్ కు సన్నిహితులుగా చేస్తాయి, వారి శుభం వలన అల్లాహ్ మా నుండి కష్టాలను తొలగిస్తాడు" అని అంటారో వారు చేసేది విగ్రహారాధనే అంటాను.

**అబ్దుల్లాహ్**: నిజమే, కాని రాళ్ళు, కట్టడాలు, సమాధులు వగైరాల వద్ద కూడా మీది ఇదే ఆచరణ కదా. ఇంకా "విగ్రహారాధన షిర్క్" అన్న నీ మాటకు అర్థం కేవలం ఈ ప్రత్యేక రకమైన షిర్క్ చెయ్యడం వరకేనా, లేక పుణ్యాత్ముల మీద నమ్మకం, వారితో వేడుకునే దుఆ షిర్క్గా పరిగణించబడదా?

**అబ్దున్నబీ**: అవును ఇదే నా ఉద్దేశ్యం.

**అబ్దుల్లాహ్**: అల్లాహ్ తన గ్రంథంలో ప్రవక్తలు, పుణ్యాత్ములపై నమ్మకం ఉంచడాన్ని, దూతల వగైరాలపై ఆధారపడటాన్ని నిషేదించిన ఆయతుల గురించి నువ్వేమంటావు అలాంటి వారు అవిశ్వానికి పాల్పడ్డారని తెలిపాడు, వాటిని నేను ఇదివరకే ప్రస్తావించి ఉన్నాను.

**అబ్దున్నబీ**: ఎవరైతే దూతలు, ప్రవక్తలతో దుఆ చేశారో దానివల్ల వారు అవిశ్వాసానికి పాల్పడలేదు, వారు "దూతలు అల్లాహ్ బిడ్డలు, ఏసు అల్లాహ్ కుమారుడు" అని అంటే అవిశ్వాసానికి పాల్పడినట్లు. అయితే మేము వారి లాగా అబ్దుల్ ఖాదిర్ అల్లాహ్ కుమారుడు, జైనబ్ అల్లాహ్ కుమార్తె అని అనలేదు కదా.

**అబ్దుల్లాహ్**: అల్లాహ్ కు కొడుకున్నాడు అని అనడం అది స్వయంగా ఒక అవిశ్వాసం. అల్లాహ్ ఇలా తెలిపాడుః **చెప్పండి; ఆయన అల్లాహ్, ఒకే ఒక్కడు, ఆయన ఎవరి అవసరం లేనివాడు, ఆయనకు సంతానం లేదు, ఆయన ఎవరి సంతానం కాడు.** (ఇఖ్లాస్ 112:1-3). పై సూరాలోని చివరి భాగాన్ని ఎవరైనా తిరస్కరించకపోయినా దాని పై విషయాల్ని తిరస్కరించేవాడు కాఫిర్ అవుతాడు. చదవండి అల్లాహ్ ఆదేశం: **అల్లాహ్ ఎవరినీ కొడుకుగా చేసుకోలేదు. ఆయనతో పాటు ఇంకొక ఆరాధ్య దేవుడు కూడా (భాగస్వామిగా) లేడు. ఒకవేళ అలాంటిదేదైనా ఉంటే ప్రతి దేవుడూ తాను సృష్టించిన సృష్టితాలను వేరుగా తీసుకుని వేరయిపోయేవాడు. ఒకడు ఇంకొకనిపై దండయాత్ర చేసేవాడు.** (మోమినూన్ 23:91).

అల్లాహ్ ఈ రెండు రకాల కుఫ్ర్ లోని వ్యత్యాసాన్ని స్పష్టం చేసి చూపాడు. దీనిపై మరో నిదర్శనం ఏమిటంటే ఎవరైతే పుణ్యపురుషుడైన లాత్ అనే విగ్రహానికి దుఆ చేసినందున కాఫిర్లయ్యారో, వారు అతడ్ని అల్లాహ్ కు  కొడుకుగా చేసుకోలేదు. అలాగే ఎవరైతే జిన్నాతులను పూజించినందు వల్ల అవిశ్వాసులయ్యారో వారు కూడా జిన్నాతులను అల్లాహ్ సంతానంగా పరిగణించలేదు. ఇంకా నాలుగు మస్లక్ వాళ్ళ హుక్ముల్ ముర్తద్ (ధర్మభ్రష్టుని ఆదేశాలు) అన్న శీర్షికలో ఇలా పేర్కొన్నారుః ఎవరైనా ముస్లిం అల్లాహ్ కు కొడుకున్నాడని నమ్మితే ధర్మభ్రష్టుడవుతాడు, ఒకవేళ షిర్క్ చేసినా ధర్మభ్రష్టుడవుతాడు. ఇలా వారు రెండు రకాల్లో వ్యత్యాసాన్ని తెలుపుతారు.

**అబ్దున్నబీ**: కాని అల్లాహ్ చెబుతున్నాడు కదా **వినండి! ఔలియాఅల్లాహ్ (అల్లాహ్ సన్నిహితుల)కు భయముగానీ, దుఃఖముగానీ ఉండదు.** (యూనుస్ 10:62). అది సత్యమైన మాట అని మేమూ విశ్వసిస్తాము, అదే మాట మేమంటాము, కాని ఔలియా అల్లాహ్ ను ఆరాధించరాదు, మేము కూడా తిరస్కరించేది అల్లాహ్ తో  పాటు వారి ఆరాధనలను మరియు అల్లాహ్ తో వారిని భాగస్వామిగా చేయడాన్ని మాత్రమే. ఇది తప్ప వారిని ప్రేమించడం, వారిని అనుసరించడం, వారికి లభించిన కరామాత్ లను (మహిమలను) అంగీకరించడం విధిగా భావిస్తాము. ఔలియాలకు ఇవ్వబడే కరామతులను తిరస్కరించేది

బిద్అతీలు మాత్రమే. అల్లాహ్ యొక్క ధర్మం తీవ్రవాదానికి మితవాదానికి మధ్యలో ఉంది, రెండు దుర్మార్గాల మధ్యలో సన్మార్గం, రెండు తుచ్ఛమైన విషయాల మధ్య సత్యం.

**అబ్దున్నబీ**: సత్యతిరస్కారులు కలిమా లా ఇలాహ ఇల్లల్లా సాక్ష్యం పలకరు, ప్రవక్తను తిరస్కరిస్తారు, ప్రళయ దినాన్ని నమ్మరు, ఖురాన్ ను అసత్యమంటారు, చేతబడి అంటారు. కాని మేము లాఇలాహ ఇల్లల్లాహ్ సాక్ష్యం పలుకుతున్నాము, ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ యొక్క ప్రవక్త అని నమ్ముతున్నాము, ఖుర్ఆన్ ను సత్యగ్రంథంగా విశ్వసిస్తాము, ప్రళదినాన్ని విశ్వసిస్తాము, నమాజు చేస్తాము, ఉపవాసాలు పాటిస్తాము, అయితే మమ్మల్ని వారిలాగా ఎలా భావిస్తారు.

**అబ్దుల్లాహ్**: కానీ పండితుల మధ్య ఎలాంటి భేదాభిప్రాయం లేకుండా అందరూ ఏకీభవించే విషయం ఏమిటంటేః ఒక వ్యక్తి ప్రవక్త (స) యొక్క మాటను సత్యంగా నమ్మి, మరో మాటను ధిక్కరిస్తే అతను అవిశ్వాసి, అతను ఇస్లాంలో ప్రవేశించనే లేదు, అలాగే ఖుర్ఆన్ లోని కొంత భాగాన్ని విశ్వసించి మరి కొంత భాగాన్ని ధిక్కరిస్తే అతను తౌహీద్ ను ఒప్పుకొని, నమాజును తిరస్కరించిన వ్యక్తి లాంటివాడే, లేదా తౌహీద్ మరియు నమాజును ఒప్పుకొని జకాత్ ను తిరస్కరించిన వ్యక్తి లాంటివాడే, లేదా వీటన్నిటినీ ఒప్పుకొని ఉపవాసాన్ని తిరస్కరించిన వ్యక్తి లాంటివాడే, లేదా వీటన్నిటిని ఒప్పుకొని హజ్ ను తిరస్కరించిన వ్యక్తి లాంటివాడే. ప్రవక్త కాలంలో కొంతమంది హజ్ చేయుటకు నిరాకరించినప్పుడు అల్లాహ్ వారినుద్దేశించి ఈ ఆయతులు అవతరింపజేశాడుః **అక్కడికి వెళ్ళే స్థోమతగలవారికి, ఆ గృహ (యాత్ర) హజ్ చేయటాన్ని అల్లాహ్ విధిగా చేశాడు. మరెవరయినా (ఈ ఆజ్ఞను శిరసావహించటానికి) నిరాకరిస్తే అల్లాహ్ కు సమస్త లోకవాసుల అవసరం ఎంతమాత్రం లేదు.** (ఆలె ఇమ్రాన్ 3:97). మరణాంతర జీవితాన్ని నిరాకరించినవాడు అవిశ్వాసుడయ్యాడని అందరూ ఏకీభవించారు, అందుకే అల్లాహ్ తన గ్రంథంలో స్పష్టంగా తెలిపాడుః కొన్నిటిని విశ్వసించి, మరికొన్నిటిని తిరస్కరించేవాడు అసలైన అవిశ్వాసి అని. ఇస్లాంను సంపూర్ణంగా అంగీకరించాలని ఆదేశించాడు, కొంత భాగాన్ని అంగీకరించి మరికొంత భాగాన్ని వదిలేసేవాడు నిశ్చయంగా అవిశ్వాసానికి పాల్పడ్డాడు. కొన్నిటిని విశ్వసించి మరికొన్నిటిని వదిలేసినవాడు అవిశ్వాసుడయ్యాడని నీవు అంగీకరిస్తావా?

**అబ్దున్నబీ**: అవును, అంగీకరిస్తాను, ఈ విషయం ఖురాన్ లో చాలా స్పష్టంగా ఉంది.

**అబ్దుల్లాహ్**: ప్రవక్తను విశ్వసించి నమాజును తిరస్కరించిన వ్యక్తి, లేదా పరలోకం తప్ప అన్నింటినీ విశ్వసించిన వ్యక్తి సమస్త మస్లకుల వద్ద అవిశ్వాసి అయ్యాడని నీవు అంగీకరిస్తున్నావు, ఖుర్ఆన్ కూడా ఈ విషయం స్పష్టం చేసేసింది, అయితే ఇక తెలుసుకో! ప్రవక్త తీసుకొచ్చిన విధుల్లోకెల్లా అతిగొప్ప విధి తౌహీద్. అది నమాజ్, జకాత్, హజ్ కంటే చాలా గొప్పది.

మనిషి ప్రవక్త తీసుకొచ్చిన వాటన్నిటినీ నమ్మి, ఆచరిస్తూ, వీటిలో ఏ ఒక్కదానిని తిరస్కరించినా అవిశ్వాసి అవుతాడు, కాని ప్రవక్తలందరూ తీసుకొచ్చిన తౌహీద్ ను తిరస్కరిస్తే అవిశ్వాసి కాడా? సుబ్హానల్లాహ్! ఎంత విచిత్రమైన అజ్ఞానం ఇది! అలాగే నీవు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సహచరులు యమామలోని బనీహనీఫాతో యుద్ధం చేసిన సంఘటన గుర్తుకు తెచ్చికో, వారు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను విశ్వసించారు, లా ఇలాహ ఇల్లల్లాహ్ ముహమ్మదర్ రసూలుల్లాహ్ సాక్ష్యం పలికారు, అజాన్ ఇచ్చి, నమాజ్ చేసేవారు.

**అబ్దున్నబీ**: కాని వారు ముసైలమాను ప్రవక్తగా నమ్మేవారు. మరియు మన విశ్వాసం ప్రకారం ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అంతిమ ప్రవక్త ఆయన తర్వాత ఏ ప్రవక్తా లేడు.

**అబ్దుల్లాహ్**: కాని మీరు ప్రవక్తలు, దూతలు, సహాబాలు వగైరాలలోని కొందరు పుణ్యాత్ముల్ని భూమ్యాకాశాల ప్రభువైన అల్లాహ్ స్థానానికి సమానంగా చేశారు. ఎవరయినా ఒక మనిషిని ప్రవక్త స్థానానికి చేర్చితేనే అవిశ్వాసి అయిపోతాడు, అతని ధనప్రాణాలు ధర్మసమ్మతం అవుతాయి, అతనికి అతని కలిమా సాక్ష్యం మరియు నమాజులు పనికిరావు. అలాంటప్పుడు పుణ్యాత్ములను అల్లాహ్ స్థానానికి చేర్చినవాడి స్థానం ఏమై ఉంటుంది??? అలాగే హజ్రత్ అలీ రదియల్లాహు అన్హు ఎవరినైతే అగ్నిలో కాల్చారో వారందరు కూడా ఇస్లాంపై ఉన్నామనే దావా చేసేవారు, వారు హజ్రత్ అలీ రదియల్లాహు అన్హుకు చెందినవారే, సహాబాల వద్ద విద్య నేర్చుకున్నవారే. కానీ మీరు షేఖ్ అబ్దుల్ ఖాదిర్ జీలానీ వగైరాల విషయంలో నమ్మినట్లే వారు హజ్రత్ అలీ రదియల్లాహు అన్హు గురించి నమ్మేవారు అందుకే వారు అవిశ్వాసులు అని వారితో యుద్ధం చేయవచ్చని సహాబాలు ఎలా ఏకీభవించారో గమనించు? సహాబాలు ముస్లిములను అవిశ్వాసులు అనడాన్ని నీవు ఊహించనైనా ఊహించగలవా? లేక పీరానె పీర్ గురించి ఇలాంటి విశ్వాసాలు ఏమీ నష్టం చేకూర్చవు కాని హజ్రత్ అలీ రదియల్లాహు అన్హు గురించిన విశ్వాసాలు వారిని కాఫిర్లుగా చేస్తాయి అని అనుకుంటున్నావా?

**దీనికి మరో సమాధానం కూడా ఉంది:** ఆ కాలం నాటి వారు షిర్క్, ప్రవక్తను, ఖుర్‌ఆన్ ను ధిక్కరించడం, పునరుత్థాన దినాన్ని నమ్మక పోవడం లాంటివన్నీ చేశారు గనక అవిశ్వాసులైతే, మరి ప్రతి మస్లక్ ఉలమాలు హుక్ముల్ ముర్తద్ (ముర్తద్ అనగా ఇస్లాం ధర్మాన్ని ముందు విశ్వసించి, తరువాత తిరస్కరించినవాడు) అన్న శీర్షిక తమ గ్రంథాల్లో చేర్చడానకి అర్థం ఏమిటి? దాని అర్థం: ఇస్లాం స్వీకరించిన తర్వాత అవిశ్వాసానికి పాల్పడ్డ ముస్లిం, ఇదే గాకుండా ఇతర ఎన్నో విషయాలను ప్రస్తావించారు, వాటిలో ప్రతి ఒక్కటి దానికి పాల్పడినవాడు ఇస్లాం నుండి బహిష్కరణకు గురి అయినట్లే, చివరికి కొన్ని విషయాల్ని ప్రస్తావించారు అవి దానికి పాల్పడేవాని దృష్టిలో చాలా అల్పంగా, మామూలుగా ఉండవచ్చు కాని వాటి వల్ల కూడా వారు ఇస్లాం నుండి బహిష్కరణకు గురవుతారు, ఉదాహరణకు: మనసుతో గాకుండా కేవలం నోటితో అల్లాహ్ ఆగ్రహానికి గురి అయ్యే మాట పలకడం, లేదా ఎగితాళిగా, పరిహాసంగా ఉచ్చరించడం. **ఏమిటి, మీరు అల్లాహ్ తో, ఆయన ఆయతులతో, ఆయన ప్రవక్తలతో పరిహాసమాడుతున్నారా? అని అడుగు, మీరిక సాకులు చెప్పకండి, మీరు విశ్వసించిన తర్వాత అవిశ్వాసానికి ఒడిగట్టారు.** (తౌబా 9:65,66). పై ఆయతులో ఎవరి గురించైతే 'వారు విశ్వసించిన తర్వాత అవిశ్వాసానికి ఒడిగట్టారు' అని స్పష్టంగా తెలుపుతున్నాడో వారు ప్రవక్త వెంట తబూక్ యుద్ధంలో పాల్గొన్నారు, వారు ఒక మాట అన్నారు, అది వారి భ్రమ ప్రకారం పరిహాసంగా అన్నారు (కాని గమనించండి అందువల్ల కాఫిర్ అయ్యారా లేదా!). మరో రకంగా కూడా సమాధానం ఇవ్వచ్చుః అల్లాహ్ బనీ ఇస్రాఈల్ గురించి తెలిపిన సంఘటన: వారు ఇస్లాం మీద ఉండి, జ్ఞానం, సంస్కరణలు కలిగి ఉండి కూడా మూసా అలైహిస్సలాంతో అన్నారుః **వీళ్ళకు ఆరాధ్య దైవాలు ఉన్నట్లు మాకు కూడా ఒక దేవుణ్ణి చేసిపెట్టువా?** (ఆరాఫ్ 7:158). ప్రవక్త సహచరుల్లో కొందరు ఒకప్పుడన్నారుః మాకు ఒక జాతు అన్వాత్ చేసి పెట్టండి, అప్పుడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రమాణం చేసి చెప్పారు: మీ ఈ మాట బనీ ఇస్రాఈల్ చెప్పిన మాట మాదిరిగా ఉంది: **వీళ్ళకు ఆరాధ్య**

**దైవాలు ఉన్నట్లు మాకు కూడా ఒక దేవుణ్ణి చేసిపెట్టవా.**

**అబ్దున్నబీ**: కాని బనీఇస్రాఈల్ మరియు ప్రవక్త (స) తో జాతు అన్వాతు (ఇదొక చెట్టు పేరు, అజ్ఞానకాలంలో ముష్రికులు తమ ఆయుధాలను దానికి కట్టేవారు) గురించి అడిగినవారు అడిగినంత మాత్రాన కాఫిర్లు కాలేదు కదా?

**అబ్దుల్లాహ్**: దీని సమాధానం ఇలా ఉంది: బనీ ఇస్రాఈల్ మరియు ప్రవక్త (స) ను అడిగినవారు అడిగిన ప్రశ్నను ఆచరణ రూపంలో చేయలేదు, చేసి ఉంటే కాఫిర్లయ్యేవారు, ప్రవక్త ఎవరినైతే వారించారో వారు ఆయన వారింపును విని ఆచరించకుంటే, వారించిన తర్వాత కూడా జాతు అన్వాతును నిలబెట్టుకుంటే నిశ్చయంగా కాఫిర్లయ్యేవారు.

**అబ్దున్నబీ**: కాని నా వద్ద మరో సందేహముంది. అది హజ్రత్ ఉసామ బిన్ జైద్ రదియల్లాహు అన్హు విషయం, ఆయన లా ఇలాహ ఇల్లల్లాహ్ చదివిన వ్యక్తిని యుద్ధంలో వధించారు, ప్రవక్త (స) అతని పనిని విమర్శించి ఇలా అన్నారు: **ఉసామా! అతను లా ఇలాహ ఇల్లల్లాహ్ అన్న తర్వాత కూడా నీవు వధించావా?** (బుఖారి 4269). ఇంకా ఇలా అన్నారు: **ప్రజలు లా ఇలాహ ఇల్లల్లాహ్ అనేంత వరకు నేను పోరాడుతూ ఉండాలని ఆదేశించబడనది.** (బుఖారి 392, ముస్లిం 20). నీవు చెప్పిన మాట మరియు ఈ రెండు హదీథుల దృష్టిలో ఎలా ఆచరించాలో నాకు వివరించు.

**అబ్దుల్లాహ్**: ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం యూదులతో యుద్ధం చేశారు, వారిని బానిసలుగా చేశారు అన్న విషయం తెలిసినదే, వారు లా ఇలాహ ఇల్లల్లాహ్ అనేవారు. ప్రవక్త సహచరులు బనీ హనీఫాతో యుద్ధం చేశారు వారు లా ఇలాహ ఇల్లల్లాహ్ వఅన్న ముహమ్మదుర్ రసూలుల్లాహ్ యొక్క సాక్ష్యం పలికేవారు, నమాజు చేసేవారు, అలాగే హజ్రత్ అలీ రదియల్లాహు అన్హు ఎవరిని కాల్చారో వారూ కూడా. ఇంకా ప్రళయదినాన్ని తిరస్కరించినవారు అవిశ్వాసులవుతారు, వారితో యుద్ధం ధర్మసమ్మతమే, ఒకవేళ వారు లాఇలాహ ఇల్లల్లాహ్ నోటితో పలికినా సరే. ఇంకా ఎవరైనా ఇస్లాంను అంగీకరించినప్పటికీ ఇస్లాం మూల సూత్రాల్లోని ఏ ఒక్క దానినైనా ధిక్కరిస్తే అతను అవిశ్వాసి అవుతాడని నీవు సయితం ఒప్పుకుంటున్నావు. మూల సూత్రాలే గాకుండా, శాఖల్లోని ఒక శాఖని తిరస్కరించినా ఇస్లాం అతనికి ఏ ప్రయోజనం చేకూర్చదు, కాని తౌహీద్ లాంటి మూల విషయాన్ని తిరస్కరించినా ఆ విశ్వాసం అతని కొరకు ప్రయోజనకరంగా ఉంటుందని ఎలా అనగలవు? బహుశా నీవు ఆ హదీథుల భావం గ్రహించ లేకపోయావు. హజ్రత్ ఉసామ రదియల్లాహు అన్హు హదీసు: ఇస్లాం యొక్క దావా చేసినా, ఆ వ్యక్తిని ఆయన వధించారు. ఎందుకంటే ఆ వ్యక్తి తన ధనప్రాణాల భయంతో మాత్రమే కలిమ చదివాడని అయన భావించారు. అయితే ఏ వ్యక్తి బహిరంగంగా ఇస్లాం స్వీకరించిన తర్వాత దానికి వ్యతిరేకమైన దానికి పాల్పడినట్లు స్పష్టం కానంత వరకు అతని ధనప్రాణాలు రక్షణలో ఉంటాయి. వాటికి ఏ హానీ కలిగించ కూడదు అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు, **ఓ విశ్వాసులారా! మీరు దైవమార్గంలో వెళ్తున్నప్పుడు నిజానిజాలను తెలుసుకొని వ్యవహరించండి.** (నిసా 4:94). ముస్లింపై దాడి చేయకముందు అతని గురించి విచారించడం తప్పనిసరి అని ఈ ఆయతు ద్వారా రుజువవుతుంది. విచారణ జరిపిన తర్వాత అతను ఇస్లాంకు వ్యతిరేక కార్యానికి పాల్పడ్డాడు అని రుజువైతేనే అతను శిక్షింప బడతాడు అని ఈ ఫతబయ్యనూ (నిజనిజాలను తెలుసుకోండి, విచారణ జరపండి) అన్న పదంతో తెలుస్తోంది. కలిమ చదివినంత మాత్రాన హత్యచేయడం యోగ్యం కాదు అని అంటే ఫతబయ్యనూ అన్న

పదానికి ఏ అర్థమూ ఉండదు. ఇలాగే రెండవ హదీసుః (ప్రజలు లా ఇలాహ ఇల్లల్లాహ్ అనేంత వరకు నేను పోరాడుతూ ఉండాలని ఆదేశించబడనది) దీని భావం కూడా మేము ఇంతకు ముందు తెలిపిన భావమే, వ్యతిరేకమైనది ఏదైనా స్పష్టం కానంత వరకు అంటే ఎవరు తౌహీద్ మరియు ఇస్లాంలను బాహ్యంగా తెలియబరుస్తాడో అతను ఇస్లాంలో ఉన్నట్టే. దీని ఆధారం ఏమిటంటే ప్రవక్త(స) ఇలా అన్నారు: **అతను లా ఇలాహ ఇల్లల్లాహ్ అన్న తర్వాత కూడా నీవు వధించావా? (బుఖారి 4269). ఇక వేరే చోట ఇలా కూడా చెప్పారు: ప్రజలు లా ఇలాహ ఇల్లల్లాహ్ అనేంత వరకు నేను పోరాడుతూ ఉండాలని ఆదేశించబడనది.** (బుఖారి 392, ముస్లిం 20), అలాగే ప్రవక్త (స) వారు ఖవారిజ్ వారి గురించి ఈ ఇలా సెలవిచ్చారు: **మీరు వారిని ఎక్కడ దొరికితే అక్కడ చంపేయండి.** (బుఖారి 3611).

ఖవారిజ్ ప్రజల్లో అందరికంటే ఎక్కువగా ఆరాధన చేసేవారు, లా ఇలాహ ఇల్లల్లాహ్ చదివేవారు, చివరికి సహాబాలు వారి ఆరాధనలను చూసి తమను తాము చాలా చిన్నచూపుతో చూసుకునేవారు, మరి వారికి విద్య నేర్పింది సహాబాలే, అయినా ఎప్పుడైతే ధర్మానికి వ్యతిరేక విషయాలు వారి నుండి బహిరంగంగా ముందుకు వచ్చాయో అప్పుడు వారి లా ఇలాహ ఇల్లల్లాహ్, అధిక ఆరాధనలు, ఇస్లాంపై ఉన్నామన్న దావాలు వారిని వధించడం నుండి ఆపలేక పోయాయి.

**అబ్దున్నబీ** : అయితే ప్రవక్త ద్వారా రుజువైన ఈ విషయం గురించి నీవేమంటావుః ప్రళయదినాన ప్రజలందరూ ఆదం అలైహిస్సలాంతో, తర్వాత నూహ్ అలైహిస్సలాంతో, తర్వాత ఇబ్రాహీం అలైహిస్సలాంతో, ఆ తర్వాత మూసా అలైహిస్సలాంతో, చివరికి ఈసా అలైహిస్సలాంతో మొరపెట్టుకుంటారు (సిఫారసు చేయండని సహాయం కోరుతారు), వారందరూ మేము చేయలేము అని జవాబిస్తారు, చివరికి ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంతో మొరపెట్టుకుంటారు. ఇలా ఈ హదీథు ద్వారా అల్లాయేతరులతో మొరపెట్టుకోవచ్చు అని, అది షిర్క్కాదు అని రుజువవుతుంది.

**అబ్దుల్లాహ్** : విషయాన్ని అర్థం చేసుకోవడంలో నువ్వు పొరబడుతున్నావు, ఆ పని చేయగల సజీవమైన వ్యక్తితో వేడుకోలు అడగవచ్చు (ఆరాధన పరమైనది కాదు), దానిని నేను తిరస్కరించడం లేదు. అల్లాహ్ ఖురాన్ లో ఇలా సెలవిచ్చాడు: **తన వర్గానికి చెందిన వ్యక్తి, శత్రువర్గానికి చెందినవానికి వ్యతిరేకంగా తనకు సహాయపడమని మూసాను మొరపెట్టుకున్నాడు.** (ఖసస్ 28:15). ఇంకా ఎలాగైతే మనిషి యుద్ధం మరియు తదితర వాటిలో తన తోటివాళ్ళను వారి శక్తిమేరా సహాయం చేయమని అర్థిస్తాడో వాటిని మేము నమ్ముతాము. మేము తిరస్కరించేది ఆరాధనా పరంగా మొరపెట్టుకోవడాన్ని, ఏదైతే మీరు ఔలియాల సమాధుల వద్ద లేదా దూరం నుండి కూడా వారి శక్తిలో లేని, కేవలం అల్లాహ్ శక్తిలో మాత్రమే ఉన్నదాని గురించి మొరపెట్టుకుంటారో అది నిషిద్ధం. ఇక ప్రజలు ప్రళయదినాన ప్రవక్తలతో మొరపెట్టుకునేది మాత్రం వారు అల్లాహ్ తో దుఆ చేయాలని, అల్లాహ్ ప్రజల లెక్క ఆరంభించేందుకు అర్థించాలని మాత్రమే వేడుకుంటారు, తద్వార స్వర్గవాసులకు మహ్షర్ మైదానంలో దీర్ఘంగా నిలబడి ఉండే కష్టం నుండి విముక్తి దొరుకుతుంది, ఇలాంటి మొరపెట్టుకోవడం ఇహలోకంలోగాని పరలోకంలో గానీ యోగ్యమే అంటే నిన్ను తన వెంట కూర్చోబెట్టుకొని నీ మాట వినే పుణ్యాత్మునితో ‘మీరు నా కొరకు దుఆ చేయండి’ అని అడిగేవారు, సహచరులు ప్రవక్త(స) తో ఆయన బ్రతికున్నప్పుడు

ఇలా అడిగేవారు, కాని ఆయన మరణించిన తర్వాత ముమ్మాటికీ అలా చేయలేదు, వారు ప్రవక్త సమాధికి సమీపంలో ఉండి కూడా అలా అడగలేదు, అంతేకాదు, ఏదైనా సమాధి వద్ద నిలబడి అల్లాహ్ తో దుఆ చేయడం నుండి కూడా సలఫె సాలిహీన్ వారించారు

**అబ్దున్నబీ**: సరే, ఇబ్రాహీం అలైహిస్సలాం సంఘటనలో వచ్చిన ఈ మాట గురించి నీవేమంటావు: ఇబ్రాహీం అలైహిస్సలాం అగ్నిలో వేయబడినప్పుడు గాలిలో జిబ్రీల్ అలైహిస్సలాం వచ్చి, 'నా అవసరం ఏమైనా ఉందా?' అని అడిగారు, ఇబ్రాహీం అలైహిస్సలాం చెప్పారు: "మీ అవసరం లేదు". ఒకవేళ జిబ్రీల్ (అ) తో మొరపెట్టుకోవడం షిర్క్ అయితే జిబ్రీల్ స్వయంగా ఇబ్రాహీంకు ఈ విషయం చెప్పేవారు కారు కదా?

**అబ్దుల్లాహ్**: ఈ సందేహం కూడా మొదటి సందేహం లాంటిదే, అయినా పైహదీథు సహీహ్ కాదు, ఒకవేళ మనం దానిని సహీహ్ అనుకున్నా జిబ్రీల్ అలైహిస్సలాం ఏదైనా సహాయం చేయనా అని అడగడం ఆయన చేయగలిగిన దాని పరిధిలో ఉన్న దాని గురించే అడిగారు. వీరి గురించి అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు: **అసాధారణ శక్తిగల దైవదూత అతనికి (ఖుర్ఆన్) నేర్పాడు.** (నజ్మ్ 52:5). జిబ్రీల్ ఇబ్రాహీంను కాల్చడానికి కూడబెట్టిన అగ్నిని, దాని చుట్టు ప్రక్కల భూమి, పర్వతాలన్నిటినీ తీసుకొని తూర్పులోనో, పడమరలోనూ పారేసేయి అని అల్లాహ్ ఆదేశించి ఉంటే ఆయన అది చేసి తీరేవారు, దీని ఉదాహరణ ఎలాంటి దంటే ఒక ధనికుడు బీదవాడిని కలసి నీకేదైనా అవసరం ఉంటే చెప్పు నేను అప్పు ఇస్తాను తీసుకో అని అంటే అతను ఎవరి ఉపకారం తనపై ఉండకూడదని ఆ ధనికుడి దగ్గరి నుండి తీసుకోకుండా అల్లాహ్ యే స్వయంగా అతనికి ప్రసాదించే వరకు సహనం వహిస్తాడు. కాబట్టి మీరు ఆరాధనా పరంగా మొరపెట్టుకోవడం షిర్క్ అవుతుంది.

తెలుసుకో సోదరా! మన ప్రవక్త కాలం నాటి షిర్క్ ఈ కాలం వారి షిర్క్కంటే చాలా తేలికగా ఉండేది. దానికి మూడు కారణాలు ఉన్నాయి: మొదటిది: పూర్వకాలం వారు కేవలం ఆనంద స్థితుల్లో మాత్రమే అల్లాహ్ తో పాటు ఇతరులను భాగస్వామిగా చేసేవారు, కాని కష్టకాలాల్లో, ఆపదలో కూరుకు పోయినప్పుడు కేవలం అల్లాహ్ ను మాత్రమే అర్థించేవారు. ఉదాహరణకు ఈ ఆయతు చూడండి. **మరియు వారు ఓడలో ప్రయాణమైనప్పుడు, తమ ఆరాధనను అల్లాహ్ కే ప్రత్యేకించుకుని – కేవలం ఆయన్నే మొరపెట్టుకుంటారు. తర్వాత ఆయన వారిని సురక్షితంగా తీరానికి చేర్చగానే, అప్పటికప్పుడే వారు (అల్లాహ్ తో) సహవర్తుల్ని కల్పించటం మొదలెడతారు.** (అన్ కబూత్ 29:65). **మరి వారిపై సముద్ర కెరటాలు నీడల మాదిరిగా క్రమ్ముకున్నప్పుడు, వారు తమ నమ్మకాన్ని పూర్తిగా అల్లాహ్ కే ప్రత్యేకించుకుని, ఆయన్నే మొరపెట్టుకుంటారు. మరి ఆయన వారిని రక్షించి నేల మీదకు చేర్చిన తర్వాత వారిలో కొందరు (విశ్వాస – అవిశ్వాసాల) మధ్యలో ఊగిసలాడతారు. నమ్మకద్రోహి, చేసిన మేలును మరచిన వాడు తప్ప వేరెవ్వరూ మా ఆయతులను త్రోసిపుచ్చరు.** (లుఖ్మాన్ 31:32). ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఏ ముష్రికులతో యుద్ధం చేశారో వారు మామూలు సమయాలలో అల్లాహ్ మరియు అల్లాహ్ యేతరులతో దుఆ చేసేవారు, కాని కష్టకాలాల్లో కేవలం అల్లాహ్ తో మాత్రమే దుఆ చేసేవారు, అప్పుడు తమ ఔలియాలు, నాయకులను మరచిపోయేవారు. కానీ మన కాలంలో షిర్క్చేస్తున్న వారు మామూలు కాలంలోనూ మరియు కష్టకాలాల్లోనూ అల్లాహ్ యేతరులతో దుఆ చేస్తున్నారు. కష్టం మరీ ఎక్కువైతే నేరుగా యా రసూలుల్లాహ్! యా హుసైన్! ఇంకా ఇతర పేర్లతో పిలుస్తుంటారు. కాని ఈ విషయం గ్రహించే వారెక్కడున్నారు? రెండవది:

పూర్వీకులు అల్లాహ్ తో పాటు ఎవరితో నైతే దుఆ చేసేవారో వారు అల్లాహ్ వద్ద అతిసన్నిహితులు పుణ్యాత్ములై ఉండిరి, అంటే ప్రవక్త లేదా వలీ లేదా దైవదూత లేదా కనీసం అల్లాహ్ విధేయతలో ఉండే పుణ్యపురుషులు, కాని మన ఈ కాలంలో అల్లాహ్ తో పాటు ప్రజల్లో అతి దుష్టుడు, చెడుకు పాల్పడేవారితో దుఆ చేస్తున్నారు. ఈ నీచులు, దుష్టులకన్నా ఈ రాళ్ళూ రప్పలే నయం. మూడవది: ప్రవక్త కాలంనాటి ముష్రికుల షిర్కైతేహిదె ఉలూహియత్ లో ఉండింది, తౌహీదె రుబూబియత్ లో కాదు, కాని నేటి కాలంలోని ప్రజల షిర్క్ అధికంగా రుబూబియత్లో మాత్రమే కాకుండా, ఉలూహియత్ లో కూడా జరుగుతూ ఉన్నది. ఈ విశ్వంలో జీవన్మరణాల శక్తి ప్రకృతిలో ఉంది అని నమ్ముతున్నారు. అతి ముఖ్యమైన ఒక విషయం ద్వారా నా ఈ మాటను ముగిస్తాను. పోతే గత మాటలలో కూడా ఆ విషయం స్పష్టం చేయబడింది. తౌహీద్ అంటే మనస్సుతో విశ్వసించడం, నోటితో ఉచ్ఛరించడం, భౌతికంగా దానిపై అమలుచేయడం అని అర్థం, దీనితో ఎవ్వరూ విభేధించడం లేదు. వీటిలో ఏ ఒక్కటి తక్కువైనా అతను ముస్లిం కాజాలడు, ఒకవేళ తౌహీద్ ను తెలుసుకొని దాని ప్రకారం ఆచరించకుంటే అతను ఫిర్ఔన్ మరియు ఇబ్లీస్ లాంటి వారితో సమానం. అనేక మంది ఇందులో తప్పుగా ఏమంటారంటే: ఈ మాట నిజమే కాని పాటేంచే శక్తి మాకు లేదు, మా ఊరివారు, మా జాతివారు దీనిని సమ్మతించరు. వారి కీడు నుండి భయపడి వారి మాటను వ్యతిరేకించలేక మెతకవైఖరి అవలంబించడం తప్పనిసరి అని అంటారు. పాపం ఈ నిరుపాయునికి తెలియదా? అవిశ్వాస నాయకులు అనేక మంది సత్యాన్ని, ధర్మాన్ని గ్రహించి ఏదో ఒక సాకుతోనే వదిలేశారు, దానిని స్వీకరించలేదు. చదవండి అల్లాహ్ యొక్క ఆదేశం: **వారు అల్లాహ్ వాక్కులను అతి స్వల్పమైన ధరకు అమ్మేశారు. ఆయన మార్గం నుంచి ప్రజలను ఆపారు. వారి చేష్టలు బహు చెడ్డవి.** (తౌబా 9:9). ఎవరు కేవలం బాహ్యంగా మాత్రమే తౌహీద్ ప్రకారం నడుచు కుంటున్నాడో అతను దానిని అర్థం చేసుకోవడం లేదు. ఎందుకంటే అతను మనసారా నమ్ముట లేదు. అలాంటి వ్యక్తి మునాఫిఖ్ (కపటవిశ్వాసి), అతడు పక్కా కాఫిర్ కంటే మరీ దుష్టుడు, చెడ్డవాడు, అల్లాహ్ యొక్క ఈ ఆదేశానుసారం: **కపటులు నిశ్చయంగా నరకంలోని అధమాతి అధమ శ్రేణిలోకి పోతారు**. (నిసా 4:145). ఈ విషయం నీకు మరింత స్పష్టమవుతుంది ఎప్పుడైతే నీవు కొంత శ్రద్ధ వహించి ప్రజల నోట వెలువడే మాటలు వింటావో అప్పుడు నీవు చూస్తావు: కొందరు సత్యం (ధర్మం) తెలిసి కూడా అతను సంపాదిస్తున్న ధనం నశించి పోతుందన్న భయంతో దానిని ఆచరించడం మానుకుంటాడు ఉదాహరణకు ఖారూన్. అలాగే హోదా అంతస్తులు నశిస్తాయి అని ధర్మాన్ని వదులుకుంటారు ఉదాహరణకు హామాన్, లేదా రాజ్యం వీడిపోతుందని ధర్మానికి దూరం ఉంటారు ఉదాహరణకు ఫిర్ఔన్. కొందరు బాహ్యంగా ఆచరిస్తారు, ఆంతర్యంలో వ్యతిరేకిస్తారు ఉదాహరణకు మునాఫిఖులు, వారి హృదయంలో ఉన్న విశ్వాసం ఏమిటని నీవు ప్రశ్నిస్తే వారికది తెలియదు. కాని నీవు అల్లాహ్ గ్రంథంలోని రెండు ఆయతులను బాగా అర్థం చేసుకునే అవసరం ఉంది: మొదటి ఆయతు: ఇంతకు ముందు ప్రస్తావించిన ఆయతు: **మీరిక సాకులు చెప్పకండి, మీరు విశ్వసించిన తర్వాత అవిశ్వాసానికి ఒడిగట్టారు.** (తౌబా 9:66). ప్రవక్త వెంట ఉండి రోమన్లతో యుద్ధానికి బయలు దేరిన వారిలో కొందరు సరదాగా, పరిహాసంలో పలికిన ఒక మాట కారణంగా కాఫిర్లయ్యారు అన్న విషయం నీకు తెలిసి ఉంటే, ఎవరైతే తమ ధనం, హోదాలకు నష్టం వాటిల్లుతుందన్న భయంతో లేదా ఒకరి పట్ల మెతక వైఖరి పేరుతో కుఫ్ర్ మాటలు మాట్లాడుతాడో లేదా

దానిపై ఆచరిస్తాడో అతను పరిహాసంగా మాట్లాడేవాని కంటే భయంకరమైన నష్టంలో పడి ఉన్నాడన్నది స్పష్టమవుతుంది. ఎలా అంటే పరిహసించేవాడు సామాన్యంగా నోటితో చెప్పే విషయాన్ని మనసారా నమ్మడు ఎందుకంటే ప్రజల్ని నమ్మించడం అతని ఉద్దేశం కాని ప్రజలకు భయపడి లేదా ప్రజలతో ఏదైనా ఆశిస్తూ కుఫ్ర్ మాట్లాడేవాడు లేదా చేయు వాడు షైతాన్ వాగ్దానాలను ధృవీకరించినవాడయ్యాడు **షైతాన్ మీకు దారిద్ర్యం గురించి భయపెడతాడు, నీతిమాలిన పనులకై పురికొల్పుతాడు.** (బఖరా 2:268). అతని బెదిరింపులకు భయపడినవాడయ్యాడు **నిజానికి వాడు షైతాను, వాడు తన మిత్రుల గరించి మీకు భయపెట్టాడు.** (ఆలె ఇమ్రాన్ 3:175). అల్లాహ్, రహ్మాన్ యొక్క వాగ్దానంపై నమ్మకం లేనివాడయ్యాడు **కాగా; అల్లాహ్ మిమ్మల్ని క్షమిస్తాననీ, అనుగ్రహిస్తానని వాగ్దానం చేస్తున్నాడు**. (బఖర 2:268). అల్లాహ్, జబ్బార్ యొక్క బెదిరింపులకు భయపడ నివాడయ్యాడు **కనుక మీరు అవిశ్వాసులకు భయపడకండి, మీరు విశ్వాసులే అయితే నాకు భయపడండి**. (ఆలె ఇమ్రాన్ 3:175). ఎవరి స్థితి ఈ విధంగా ఉందో అతను రహ్మాన్ యొక్క వలీ (స్నేహితుడు) అవడానికి ఎక్కువ అర్హుడా లేక షైతాన్ యొక్క వలీ కావడానికి ఎక్కువ అర్హుడా? రెండవ ఆయతుః **ఎవరైతే విశ్వసించిన తర్వాత అల్లాహ్ పట్ల తిరస్కార వైఖరికి పాల్పడతాడో (కాని బలవంతం చేయబడటం వల్ల, తిరస్కారాన్ని ప్రకటిస్తే), కాని అదే సమయంలో అతని హృదయం విశ్వాసంపై స్థిరంగా ఉంటే (అది వేరే విషయం) అలా గాకుండా ఎవరైనా హృదయపూర్వకంగా తిరస్కార వైఖరికి పాల్పడితే మాత్రం వారిపై దైవాగ్రహం పడుతుంది. అలాంటి వారి కోసం చాలా పెద్ద శిక్ష ఉంది**. (నహ్ల్ 16:106). వీరిలో బలవంతం చేయబడినా అతని హృదయం విశ్వాసంపై స్థిరంగా, సంతృప్తిగా ఉన్నవానిని మాత్రమే అల్లాహ్ నిర్దోషిగా ఖరారు చేశాడు, అతను తప్ప ఎవరు భయంతో, లేదా ఆసక్తితో లేదా మెతకవైఖరి అవలంభించి, లేదా తన దేశం ప్రేమలో, లేదా ఇల్లాలు పిల్లల లేదా ఆస్తిపాస్తుల ప్రేమలో లేదా పరిహాసంగా లేదా మరేదైనా ఉద్దేశంతో చేస్తే వారు తప్పు చేసినట్టు. ఈ ఆయతు ద్వారా తెలిసిందే మిటంటే మనిషి బలవంతం చేయబడేది మాట మరియు ఆచరణల విషయంలోనే, కాని హృదయంలోని విశ్వాసంపై ఎవరి బలవంతం చెల్లదు. అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు. **ఎందుకంటే వారు పరలోకం కన్నా ప్రాపంచిక జీవితాన్ని ఎక్కువగా ప్రేమించారు. నిశ్చయంగా అల్లాహ్ అవిశ్వాసులకు సన్మార్గం చూపడు**. (నహ్ల్ 16:107). ఈ ఆయతు చాలా స్పష్టంగా తెలుపుతుంది; శిక్ష ఏదో అవిశ్వాసం వల్ల లేదా అజ్ఞానం మరియు ధర్మం పట్ల ద్వేషం వల్ల కాదు, కుఫ్ర్ పట్ల ప్రేమ వల్ల అంతకన్నా కాదు, కాని ప్రాపంచిక భోగభాగ్యాలకు ధర్మంపై ఆధిక్యత నిచ్చినందుకు మాత్రమే. వల్లాహు అఅలమ్ (అల్లాయే అన్నీ తెలిసినవాడు). అల్లాహ్ నీకు సన్మార్గం చూపుగాక! ఈ వివరాలన్నీ విన్నాక ఇకనైనా సమయం రాలేదా నీవు నీ ప్రభువు వైపునకు మరలి, ఆయన వైపునకు తిరిగి, ఇప్పటి వరకు నీవు ఉన్న మార్గాన్ని వీడటానికి? ఇప్పటికే నీవు విన్న విషయం చాలా గంభీర మైనది, ప్రాముఖ్యమైనది, దీనిని తేలికగా తీసుకోకూడదు.

**అబ్దున్నబీ** : అస్తగ్ఫిరుల్లాహ వఅతూబు ఇలైహి, వ అష్హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహ్, వఅన్న ముహమ్మదర్ రసూలుల్లాహ్ (అల్లాహ్ తో క్షమాపణ కోరుతున్నాను, ఆయన వైపునకు మరలుతున్నాను, సత్య ఆరాధ్యుడైన అల్లాహ్ తప్ప ఎవ్వడూ లేడని మరియు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ యొక్క ప్రవక్త అని సాక్ష్యం పలుకుతున్నాను), అల్లాహ్ ను వదలి నేను పూజిస్తూ వచ్చిన వాటన్నిటినీ తిరస్కరిస్తున్నాను. గతంలో జరిగిన దానికి

అల్లాహ్ నన్ను మన్నించాలని, క్షమించాలని వేడుకుంటున్నాను, తన కారుణ్యం, మన్నింపు, వాత్సల్యంతో నన్ను చూడాలని ఇంకా నేను ఆయన్ను కలుసుకునే వరకు నన్ను తౌహీద్, సరియైన విశ్వాసంపై స్థిరంగా ఉంచాలని కోరుతున్నాను. సోదర అబ్దుల్లాహ్! నీవు నాకు చేసిన ఇంత మంచి ఉపదేశానికి బదులుగా అల్లాహ్ నీకు మంచి ప్రతిఫలం ప్రసాదించాలని కోరుతున్నాను. ధర్మం కూడా శ్రేయోభిలాషిగా ఉండాలని ప్రోత్సహిస్తుంది. ఇంకా నీవు నా పేరు అబ్దున్నబీ ఉండడాన్ని ఖండించినందుకు కూడా అల్లాహ్ నీకు సత్ఫలితం నొసంగాలి. అయితే ఇక నుండి నేను నా పేరు అబ్దుర్ రహ్మాన్ గా మార్చుకున్నానని తెలుపుతున్నాను, ఇంకా నేను నాలో దాచి ఉంచిన దుర్మార్గ విశ్వాసాన్ని నీవు ఖండించినందుకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను, ఒకవేళ నేను అదే స్థితిలో గనక అల్లాహ్ తో కలిస్తే ఎన్నటికీ మోక్షం పొందేవాడిని కాదు. కాని చివరిలో ఒక విషయం కోరుతున్నాను, అదేమిటంటే ప్రజలు ఎక్కువగా మార్గభ్రష్టతకు గురైన కొన్ని దురాచారాల గురించి చెప్పు.

**అబ్దుల్లాహ్** : తప్పకుండా చెబుతాను శ్రద్ధగా విను.

* అల్లాహ్ గ్రంథంలో లేదా ప్రవక్త హదీథుల్లో ఎక్కడైనా నీకు భేదం కనబడితే అలాంటి విషయాల్లో సంక్షోభం కోరుతూ, గూఢార్థాలను అపేక్షించడం నీ నినాదం ఉండకూడదు, వాస్తవానికి దాని అసలు అర్థం అల్లాహ్ కు తప్ప మరెవ్వరికీ తెలియదు. జ్ఞానంలో పరిపక్వతగలవారి లాగానే వ్యవహరించాలి, జ్ఞానులు ఇలా అంటారుః **మేము దీనిని విశ్వసించాము, ఇవన్నీ మా ప్రభువు తరఫున వచ్చినవే.** (ఆలె ఇమ్రాన్ 3:7). భేదం ఉన్న దాని గురించి ప్రవక్త ఈ హదీసును గుర్తు చేసుకోవాలిః **సందేహమున్న దానిని వదలి సందేహము లేనిదానిని తీసుకో**. (తిర్మిజి 2518, అహ్మద్ 3/239). ఇంకా ప్రవక్త ఇలా చెప్పారుః **ఎవరు అనుమానాలకు, దురభిప్రాయాలకు దూరంగా ఉన్నాడో అతను తన ధర్మాన్ని, మానాన్ని కాపాడుకున్నాడు, మరెవరైతే అనుమానం, దురభిప్రాయానికి గురి అయ్యాడో హరాం (నిశద్ధం)లో పడ్డాడు**. (ముస్లిం 1599). **పాపం అంటే ఏది చేయబోతే నీ హృదయం (అంతరాత్మ) వద్దని అడ్డుకుంటుందో మరేది చేసినప్పుడు ప్రజలు చూడటాన్ని నీవు అసహ్యించుకుంటావో అదే పాపం**. (ముస్లిం 2553). ఇంకా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఈ హదీసుః **నీ హృదయంతో నిర్ణయం అడుగు, నీ మనస్సుతో నిర్ణయం అడుగు అని మూడు సార్లు చెప్పారు, ఆ తర్వాత చెప్పారుః నీ మనస్సు దేనిపై తృప్తి పడుతుందో అదే పుణ్యకార్యం, నీ మనస్సు దేని గురించి సంకోచిస్తుందో, నీ మనస్సులో అసంతృప్తి ఏర్పడుతుందో అదే పాపం, ప్రజలు నీకు అది చేయమని నిర్ణయించి చెప్పినా సరే**. (ముస్నద్ అహ్మద్ 29/533).

* మనోవాంఛల అనుకరణకు దూరంగా ఉండు, అల్లాహ్ దీని నుండి హెచ్చరించాడు. **తన మనోవాంఛలను తన ఆరాధ్య దైవంగా చేసుకున్న వానిని నువ్వు చూశావా?** (ఫుర్ఖాన్ 25:43).

* మనుషుల పట్ల, ఏదైనా అభిప్రాయం పట్ల పక్షపాతం వహించకు, ఇంకా తాతముత్తాతల ఆచారం పట్ల కూడా, ఎందుకంటే మనషి మరియు సత్యం మధ్య అది ఒక అడ్డుగా నిలుస్తుంది, వాస్తవానికి సత్యం, ధర్మం విశ్వాసి యొక్క తప్పిపోయిన సామాను లాంటిది, అతను దానిని ఎక్కడ పొందినా అతనే దానికి ఎక్కువ అర్హత గలవాడు. అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు: **అల్లాహ్ అవతరింపజేసిన గ్రంథాన్ని అనుసరించండి అని వారికి**

**చెప్పినప్పుడల్లా మా తాతలు తండ్రులు అవలంబిస్తూ ఉండగా చూసిన పద్ధతినే మేము పాటిస్తాము అని వారు సమాధాన మిస్తారు.వారి పూర్వీకులు ఒట్టి అవివేకులు, మార్గ విహీనులైనప్పటికీ (వీళ్ళు వారినే అనుసరిస్తారన్నమాట).** (బఖర 2:170).

* అవిశ్వాసుల పోలిక వహించకు, అది ప్రతి సంక్షోభానికి, కీడుకు మూలం లాంటిది. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చెప్పారుః ఎవరు ఎవరి పోలిక వహిస్తారో వారు వారితోనే ఉంటారు. (అబూ దావూద్ 4031).

* అల్లాహ్ తప్ప ఇతరులపై నమ్మకం ఉంచకు, భారం వేసి ఉండకు. అల్లాహ్ ఇలా ఆదేశించాడుః **అల్లాహ్ పై భారం మోపిన వానికి అల్లాహ్ యే చాలు**. (తలాఖ్ 65:3).

* సృష్టిరాసుల్లో ఎవరైనా సరే అతని మాట గనక అల్లాహ్ అవిధేయతకు గురి చేస్తుంటే దానిని పాటించకు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు. **సృష్టిరాసుల విధేయత కోసం సృష్టికర్త అవిదేయతకు పాల్పడ కూడదు.** (తిర్మిజి, ముసన్నఫ్ ఇబ్ను అబీ షైబా).

* అల్లాహ్ పట్ల ఎప్పుడూ అపనమ్మకం ఉండకూడదు. అల్లాహ్ ఇలా అన్నాడని ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం సెలవిచ్చారు. **నేను నా దాసునితో అతను నా గురించి ఊహించినట్టుగానే వ్యవహరిస్తాను** (బుఖారి, ముస్లిం)

* కష్టాలు రాకముందు రాకూడదని లేదా వచ్చాక పోవాలని చేతులకు లేదా కాళ్ళకు కంకణాలు, దారాలు లాంటివేమీ ధరించకు.

* దృష్టి (దిష్టి) తగల కూడదని తాయత్తులు వేసుకోకు, అది షిర్క్. ప్రవక్త సల్లల్లాహు అలైహి వస్లలం చెప్పారుః **ఎవరు ఏదైనా వేసుకుంటే దాని వైపునకే అంకితం చేయబడతారు.** (తిర్మిజి 2072)

* రాళ్ళు, చెట్లు, గుర్తులు, చిహ్నలు, కట్టడాలతో శుభం కోరుతూ ముట్టుకోవడం లాంటివి చేయకూడదు. అలా చేయడం షిర్క్కిందవస్తుంది.

* ఏ వస్తువుతోనైనా, ఏ దానితోనైనా అపశకునం, దురాలోచన లాంటివి పాటించకూడదు, అవి షిర్క్. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చెప్పారుః **అపశకునం షిర్క్, అపశకునం షిర్క్ అని మూడు సార్లు చెప్పారు.** (అబూదావూద్ 3910).

* అగోచరజ్ఞానారోపణ చేసే జ్యోతిష్యులు, మాంత్రికుల మాటను నిజమని నమ్మవద్దు,ఇంకా పత్రికల్లో, మేగ్జిన్లలో బురుజుల గురించి వ్రాస్తారు, ఇంకా కొందరి అదృష్టం, దురదృష్టం గురించి చెబుతారు, అయితే వారిని నిజమని నమ్మడం షిర్క్తో సమానం. ఎందుకనగా అగోచరజ్ఞానం అల్లాహ్ కు తప్ప మరెవ్వరికీ లేదు.

* వర్షం ఫలాన నక్షత్రం వల్ల కురిసింది, వర్షాకాలం వల్ల కురిసింది అని చెప్పకు, ఇది షిర్క్కింద వస్తుంది, అల్లాహ్ వైపే దానిని మరల్చాలి.(ఆయనే కాలాలను ఒక సబబుగా చేశాడు, కాని ఇతర కాలాల్లో కూడా వర్షాలు కురిపిస్తాడు).

* అల్లాహ్ యేతరుల పై ప్రమాణం చేయకు, వారు ఎవరైనా సరే, అది కూడా షిర్క్ అవుతుంది. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చెప్పారుః **అల్లాహ్ యేతరుల ప్రమాణం చేసేవాడు కుఫ్ర్ చేసినట్లు లేదా షిర్క్క పాల్పడినట్లు**. (తిర్మిజి 1535) ప్రవక్త పై ప్రమాణం, అమానతు పై ప్రమాణం, పరువు, బాధ్యత, జీవితం లాంటి వాటిపై ప్రమాణాలు చేయడం కూడా అంతే, ఇంకా మన ఏరియాలో నా తల్లి తోడు, మా నాన్న తోడూ అని కూడా అంటుంటారు ఇవన్నీ బహుదైవారాధన కిందే వస్తాయి.

* కాలాన్ని దూషించకు,అలాగే గాలి, సూర్యుడు, చలి, వేడి వగైరాలను దూషించకు, ఇది

వాటిని పుట్టించిన అల్లాహ్ ను దూషించడం అవుతుంది.

* నీకేదైనా కష్టం ఎదురైనప్పుడు 'ఒకవేళ', 'లేకపోతే' లాంటి పదాలు పలుకకు, ఇలాంటి పదాలు షైతాన్ ద్వారాలను తెరుస్తాయి, ఇంకా అల్లాహ్ నిర్ణయించిన విధివ్రాతపై ఆక్షేపించినట్లవుతుంది అయితే నీవు ఇలా అను: ఖద్దరల్లాహు వమా షాఅ ఫఅల. అల్లాహ్ నిర్ణయించినట్లు, మరియు అల్లాహ్ కోరినట్లు జరిగింది.

* సమాధులను సజ్దా చేసే స్థలంగా (మస్జిదులుగా) చేసుకోకు. సమాధి ఉన్న మస్జిదులో నమాజు చేయకు. హజ్రత్ ఆయిషా రదియల్లాహు అన్హా చెప్పారు: ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తమ మరణ సమయంలో ఇలా చెప్పారు: **యూదులు, క్రైస్తవులపై అల్లాహ్ శాపం కురువుగాక! వారు తమ ప్రవక్తల సమాధులను ప్రార్థనా స్థలాలుగా మార్చేసారు. ఈ వారింపు ద్వారా ప్రవక్త(స) వారు వారిలాగా మనం అవకూడదు అని హెచ్చరిస్తున్నారు**. (బుఖారి 435). ఇలాంటి భయం గనక లేకుంటే ప్రవక్తగారి సమాధి కూడా అందరి సమాధుల లాగానే బయట ప్రదేశం (అంటే స్మశానం)లో ఉండేది అని హజ్రత్ ఆయిషా రదియల్లాహు అన్హా తెలిపారు. (బుఖారి 1330).

ఇంకా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా విశదపరిచారు. **వినండి! మీకంటే ముందు గతించినవారు తమ ప్రవక్తలు, పుణ్యాత్ముల సమాధులను మస్జిదులుగా చేసుకున్నారు, వినండి! మీరు అలా సమాధులను మస్జిదులుగా చేసుకోకండి సుమా! నేను మిమ్మల్ని దీని నుండి వారిస్తున్నాను**. (ముస్లిం 532).

* అసత్యవాదులు కొందరు ప్రవక్తపై అబద్ధంగా ఆపాదించే హదీథులను రుజువు పరచడం నుండి జాగ్రత్తగా ఉండు; ప్రవక్త వ్యక్తిత్వంతో, లేదా ఆయన అనుచర సంఘంలోని పుణ్యాత్ముల వసీలా (మధ్యవర్తిత్వం) గురించి చెప్పే హదీథులు, అవి అన్నియు ప్రవక్తపై అసత్యంగా ఆపాదించబడినవే. వాటిలో కొన్ని ఇవి: **నా వ్యక్తిత్వం ఆధారంగా మీరు వసీలా కోరండి, నిశ్చయంగా నా స్థానం అల్లాహ్ వద్ద చాలా గొప్పది.**

ఇంకా: మీపై కష్టాలు దాపురించినప్పుడు సమాధుల వాళ్ళ వసీలా పట్టుకోండి.

**ఇంకా:** అల్లాహ్ ప్రతి వలీ సమాధిపై ఒక దైవదూతను నియమిస్తాడు ప్రజల అవసరాలు తీర్చడానికి.

ఇంకా: మీలో ఎవరైనా ఒక రాయితో కూడా మంచి నమ్మకం ఉంచుకుంటే అది అతనికి లాభం చేకూర్చుతుంది.

ఇంకా ఇలాంటివెన్నో కల్పితాలు తెలుపుతుంటారు, వాటిని నిజంగా నమ్మవద్దు.

* ఉరుసులు, ధార్మిక ఉత్సవాల పేరుతో జరిగే వాటికి అతి దూరంగా ఉండు, ఉదాహరణకు: మీలాదున్నబీ, షబె మేరాజ్ తదితర పండుగలు, ఉత్సవాలు. అవన్ని ధర్మంలో కొత్తగా పుట్టుకొచ్చినవి, వాటి గురించి ప్రవక్త(స) ఆయన సహచరుల నుండి ఏలాంటి రుజువు లేవు. సహచరులు మన కంటే ఎక్కువగా ప్రవక్తను ప్రేమించేవారు, మన కంటే ఎక్కువగా పుణ్యాల్లో ముందు ఉండేవారు, ఇలాంటి పండుగలు మంచివైతే, పుణ్యకార్యమైతే మన కంటే ముందు వారు చేసి ఉండేవారు.

# లా ఇలాహ ఇల్లల్లాహ్ యొక్క సాక్ష్యప్రకటన

ఈ సాక్ష్య ప్రకటనలో రెండు భాగాలు ఉన్నాయి: **1) "లా ఇలాహ ఇల్లల్లాహ్"**: సృష్టిలో దేనికీ లేదా ఎవ్వరికీ ఆరాధింపబడే అర్హతలు లేవని ఖండిస్తున్నది. **2) "ఇల్లల్లాహ్"**: కేవలం అల్లాహ్ మాత్రమే నిజంగా ఆరాధింపబడే అర్హతలు గలవాడని ధృవీకరిస్తున్నది. అంతిమ దైవసందేశమైన ఖుర్ఆన్ గ్రంథంలోని అల్లాహ్ పలుకుల తెలుగు భావార్థం : "**మరియు (జ్ఞాపకం తెచ్చుకో) ఎప్పుడైతే ఇబ్రాహీం తన తండ్రితో మరియు తన ప్రజలతో ఇలా పలికినాడో : "నిజంగా, మీరు ఆరాధించే వాటి గురించి నాకేమీ తెలియదు, ఆయన గురించి తప్ప (అంటే అల్లాహ్ ను తప్ప దేనినీ నేను ఆరాధించను) ఎవరైతే నన్ను సృష్టించాడో, నిజంగా ఆయనే నాకు మార్గదర్శకత్వం చేస్తాడు.**" (జుఖ్రుఫ్ 43:26-27) కాబట్టి అల్లాహ్ ను ఆరాధించడం తోనే సరిపోదు, కేవలం ఆయనను మాత్రమే ఆరాధించడం నీ కొరకు తప్పనిసరి. ఆరాధనలలో కేవలం అల్లాహ్ ను మాత్రమే ఎంచుకోవడం మరియు బహుదైవారాధన నుండి మరియు బహుదైవారాధకుల నుండి బయటపడటం జరిగితే తప్ప ఒకరి ఏకదైవారాధన సరైనది కాజాలదు. ఒక హదీథులో **లా ఇలాహ ఇల్లల్లాహ్** స్వర్గపు తాళం చెవి అని ఉపదేశించబడింది. అయితే **దానిని పలికే ప్రతి వ్యక్తీ అతని కొరకు స్వర్గ ద్వారం తెరువబడాలనే హక్కు కలిగి ఉంటాడా ? 'లా ఇలాహ ఇల్లల్లాహ్' స్వర్గపు తాళం చెవి కాదా?**" అని వహబ్ బిన్ ముబ్బహ్ ను ప్రశ్నించినప్పుడు, అతడిలా అన్నాడుః "**ఎందుకు కాదు? కాని ప్రతి తాళం చెవికి దంతాలుంటాయి, నీవు సరైన దంతాలు గల తాళం చెవి తీసుకు వచ్చినప్పుడే నీ కొరకు ఆ తలుపు తెరుచుకుంటుంది. ఒకవేళ నీవు సరైన దంతాలు గల తాళం చెవి తీసుకు రాకపోతే, నీ కొరకు ఆ తలుపు తెరుచుకోదు.**" ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నుండి ఉల్లేఖించబడిన అనేక హదీథుల్లో ఆ తాళం చెవి యొక్క సరైన దంతాల గురించి స్పష్టంగా తెలుపబడింది. ఉదాహరణకు దీనికి సంబంధించిన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క కొన్ని హదీథుల పదాలు: "**ఎవరు లా ఇలాహ ఇల్లల్లాహ్ చిత్తశుద్ధితో పలికారో...", "... హృదయంలో పూర్తి నమ్మకంతో పలికారో...", "నిజంగా మనస్పూర్తిగా పలికాడో...**", ఇంకా ఇలాంటి హదీథులు, వీటిలో స్వర్గంలో ప్రవేశించడానికి లా ఇలాహ ఇల్లల్లాహ్ ను దాని భావార్థాలతో తెలుసుకునే షరతు, మరణం వరకు దానిపై స్థిరంగా ఉండే షరతు, దాని బాధ్యతలను సంపూర్ణంగా శిరసా వహించే షరతు పెట్టబడింది. లా ఇలాహ ఇల్లల్లాహ్ అనే పదవచనం స్వర్గపు తాళం చెవిగా పనిచేయాలి మరియు దానిని పఠించే వ్యక్తికి ప్రయోజనం చేకూర్చాలంటే కొన్ని నిర్ణీత షరతులు పూర్తి చేయాలి మరియు కొన్ని నిర్ణీత విషయాల నుండి దూరంగా ఉండాలని ఇస్లామీయ ధర్మవేత్తలు ఖుర్ఆన్ మరియు సున్నతుల ఆధారంగా నిర్ధారించారు. ఆ షరతులు :

❶ **అల్ ఇల్మ్ అంటే జ్ఞానం** ప్రతి పదానికి ఓ అర్థం అంటూ ఉంటుంది, కాబట్టి లా ఇలాహ ఇల్లల్లాహ్ అర్థాన్ని తెలుసుకోవడం నీపై విధిగా ఉంది, అలా తెలుసు కోవడమే ధర్మజ్ఞానం. ఇది అజ్ఞానికి విరుద్ధం. దాని అర్థం ఇదిః **ఈ పవిత్ర వచనం అల్లాహ్ ను వదిలి, ఇతరులను ఆరాధించడాన్ని తిరస్కరించాలని, అది కేవలం అల్లాహ్ హక్కు అని నిరూపిస్తుంది. అంటే సత్యమైన ఆరాధ్యుడు అల్లాహ్ తప్ప మరెవ్వడూ లేడు.** అల్లాహ్ ఇలా ఆదేశించాడుః **కాని సత్యం గురించి సాక్ష్యమిచ్చి, దానికి సంబంధించిన జ్ఞానమున్నవారు (సిఫారసుకు యోగ్యులు).** (జుఖ్రుఫ్ 43:86). ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చెప్పారుః **ఎవరు చనిపోయేటప్పుడు లా ఇలాహ ఇల్లల్లాహ్ గురించి మంచిగా జ్ఞానం కలిగి ఉన్నారో అతడు స్వర్గంలో ప్రవేశిస్తాడు.** (ముస్లిం 26).

❷ **అల్ యఖీన్ అంటే నమ్మకం** దాని భావార్థాలు, బాధ్యతల పట్ల నీవు సంపూర్ణ నమ్మకం కలిగి ఉండాలి, అందుకే నీవు ఎలాంటి సందేహం, ఏ అపనమ్మకం, సంకోచం మరియు అనుమానాన్ని అంగీకరించవద్దు. చెక్కుచెదరని, సంపూర్ణ దృఢ నమ్మకంపై నిలబడటం నీపై

విధిగావించబడింది. విశ్వాసుల సద్గుణాలను ప్రస్తావిస్తూ అల్లాహ్ ఇలా చెప్పాడుః అల్లాహ్ ఆయన ప్రవక్తను దృఢంగా విశ్వసించి, తర్వాత ఎలాంటి సందేహానికి తావీయకుండా ఉంటూ, తమ ధనప్రాణాలతో అల్లాహ్ మార్గంలో పోరాడేవారే విశ్వాసులు. వారే సత్యవంతులు. (హుజురాత్ 49:15). కలిమాను కేవలం నోటితో పలుకటంతోనే సరిపోదు, హృదయంతో దృఢంగా నమ్మాలి, అలా దృఢమైన నమ్మకం లేకుంటే అది సిసలైన కాపట్యం (నిఫాఖ్) అవుతుంది. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ఉపదేశించారు: **నిజమైన ఆరాధ్యుడు అల్లాహ్ తప్ప మరెవ్వడూ లేడని, నేను అల్లాహ్ యొక్క ప్రవక్త అని సాక్ష్యమిస్తున్నాను, ఈ రెండింటి సాక్ష్యం పలుకుతూ వాటిలో ఏ మాత్రం సందేహం లేకుండా అల్లాహ్ తో కలుసుకునే దాసుడు తప్పక స్వర్గంలో ప్రవేశిస్తాడు.** (ముస్లిం 27).

❸ **<u>అల్ ఖబూల్ అంటే అంగీకారం</u>** అల్ ఇల్మ్ మరియు అల్ యఖీన్ ల తర్వాత వాటి ప్రభావం కనబడాలి, అదే **ఈ కలిమ బాధ్యతల్ని మనసా, వాచా అంగీకరించుటలో కనబడుతుంది,** తౌహీద్ పిలుపును అంగీకరించ కుండా రద్దు చేయువాడు కాఫిర్, ఆ రద్దు చేయడానికి సబబు గర్వం, విరోధం, ఈర్ష్యలలో ఏవైనా సరే. గర్వంతో కలిమాను రద్దు చేసిన కాఫిర్ల గురించి అల్లాహ్ ఇలా తెలిపాడుః **అల్లాహ్ తప్ప సత్య ఆరాధ్యుడు మరొకడు లేడని వారితో అన్నప్పుడు వారు అహంకారంతో విర్రవీగేవారు.** (సాఫ్ఫాత్ 37:35).

❹ **<u>అల్ ఇన్ఖియాద్ అంటే అనుకరణ</u>** తౌహీద్ (ఏకదైవత్వం) పట్ల సంపూర్ణ విధేయత, అనుకరణ, స్వయం సమర్పణ ఉండాలి. అసలైన చిహ్నం ఇదే, విశ్వాసం యొక్క బాహ్య ప్రయోగిక రూపం ఇదే. అల్లాహ్ ధర్మపరంగా విధిగావించిన వాటిని ఆచరించుట మరియు వారించిన వాటికి దూరముండుటలో దీని నిరూపణ ఉన్నది. అల్లాహ్ ఇలా ఆదేశించాడుః **ఎవరయితే సద్వర్తనుడయి ఉండి తనలు తాను అల్లాహ్ కు సమర్పించుకున్నాడో, అతను నిశ్చయంగా గట్టి కడియాన్ని పట్టుకున్నాడు. సమస్త వ్యవహారాల తుది నిర్ణయం అల్లాహ్ ఆధీనంలోనే ఉంటుంది.** (లుఖ్మాన్ 31:22). ఇదే సంపూర్ణ ఇన్ఖియాద్.

❺ **<u>అస్సిద్ఖ్ అంటే సత్యం</u>** కలిమ పలకడంలో సత్యత, దీనికి విరుద్ధం అబద్ధం. ఎవరు ఈ కలిమను కేవలం నోటితో పలుకుతాడో, మనస్సులో అది అసత్యమని నమ్ముతాడో అతను మునాఫిఖ్ (వంచకుడు, కపటవిశ్వాసి). దీని నిదర్శనం: అల్లాహ్ మునాఫిఖుల దుర్గుణాన్ని తెలుపుతూ చెప్పాడుః వారు తమ హృదయాలలో లేని దాన్ని నోటితో పలుకుతున్నారు. (ఫత్హ్ 48:11).

❻ **<u>అల్ ముహబ్బ అంటే ప్రేమ</u>** విశ్వాసి ఈ కలిమాను ప్రేమిస్తాడు, దాని ప్రకారం ఆచరించడాన్ని ప్రేమిస్తాడు, దాని ప్రకారం ఆచరించేవారిని ప్రేమిస్తాడు, మనిషి తన ప్రభువును ప్రేమిస్తున్నాడన్న చిహ్నాలు - అల్లాహ్ కు ప్రియమైన వాటికి ప్రాధాన్యతనివ్వాలి, అవి అతని మనోవాంఛలకు వ్యతిరేకమైనా సరే. ఇంకా అల్లాహ్ మరియు ఆయన ప్రవక్త ప్రేమించే వాటిని ప్రేమించాలి, వారితో స్నేహంగా ఉండాలి, మరియు వారు అసహ్యించే వాటిని అసహ్యించాలి. ఆయన ప్రవక్తను అనుసరించాలి, ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం అడుగుజాడల్లో నడవాలి, ఆయన మార్గదర్శకత్వాన్ని అంగీకరించి, దానిని ఆచరించాలి.

❼ **<u>అల్ ఇఖ్లాస్ అంటే చిత్తశుద్ధి,</u>** ఈ కలిమాను పలకడంలో కేవలం అల్లాహ్ యొక్క ప్రసన్నత మాత్రమే కోరుకోవాలి. అల్లాహ్ ఇలా ఆదేశించాడుః **వారు అల్లాహ్ నే ఆరాధించాలని, ధర్మాన్ని ఆయన కొరకే ప్రత్యేకించుకోవాలని ఆదేశించబడినది.** (బయ్యిన 98:5). **ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఉపదేశించారుః అల్లాహ్ అభీష్టాన్ని పొందుటకు 'లాఇలాహ ఇల్లల్లాహ్' చదివిన వారిపై నిశ్చయంగా అల్లాహ్ నరకమును నిషేధించాడు".** (బుఖారి 425, ముస్లిం 33).

# ముహమ్మద్ రసూలుల్లాహ్ యొక్క సాక్ష్యప్రకటన

సమాధిలో మనిషి పరీక్షలను ఎదుర్కొన వలసి ఉన్నది. అక్కడ మూడు ప్రశ్నలు ప్రశ్నించబడతాయి, వాటికి సరియైన సమాధానం ఇస్తే మోక్షం పొందుతాడు, సరియైన సమాధానం ఇవ్వ లేకపోతే నాశనమవుతాడు, ఆ ప్రశ్నల్లో ఒకటి: **నీ ప్రవక్త ఎవరు?**[1] ఎవరికైతే అల్లాహ్ ఇహలోకంలో ఈ సాక్ష్యప్రకటన షరతులను వాటి నిజరూపంలో అమలు పరిచే భాగ్యం ప్రసాదించాడో, (చనిపోయే వరకు) దానిపై అతడిని స్థిరంగా ఉంచాడో, సమాధిలో ఆ ప్రశ్నలకు సరైన సమాధానం ఇచ్చే భాగ్యం పొందాడో కేవలం ఆ మనిషి తప్ప దాని సరియైన సమాధానం ఎవ్వడూ ఇవ్వలేడు. ఈ విధంగా అది అతనికి ప్రళయదినాన ప్రయోజనకరం అవుతుంది, ఆ రోజున ఆస్తిపాస్తులు, బంధువులు ఏ మాత్రం పనికిరావు. ఆ షరతులు ఇవిః

❶ **ప్రవక్త ముహమ్మద్ ఆజ్ఞలను పాటించుట** అల్లాహ్ స్వయంగా మనకు ఆయన ఆజ్ఞలను పాటించాలని ఆదేశమిచ్చాడుః **ప్రవక్తకు విధేయత చూపినవాడు అల్లాహ్ కు విధేయత చూపినట్లే.** (నిసా 4:80). మరో చోట ఇలా ఆదేశించాడుః **(ఓ ప్రవక్తా!) వారికి చెప్పుః మీకు నిజంగానే అల్లాహ్ పట్ల ప్రేమ ఉంటే మీరు నన్ను అనుసరించండి. (తత్ఫలితంగా) అల్లాహ్ మిమ్మల్ని ప్రేమిస్తాడు.** (ఆలె ఇమ్రాన్ 3:31). స్వర్గంలో ప్రవేశం ఆయన విధేయతపై ఆధారపడి ఉంది. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చెప్పారుః **నా అనుచర సంఘంలోని ప్రతి ఒక్కడు స్వర్గంలో ప్రవేశిస్తాడు, కేవలం నన్ను తిరస్కరించినవాడు తప్ప, తిరస్కరించేవాడెవడు? ప్రవక్తా! అని సహచరులు అడిగినందుకు, నా విధేయత పాటించినవాడు స్వర్గంలో ప్రవేశిస్తాడు, నా అవిధేయతకు గురైనవాడు నన్ను తిరస్కరించినవాడు.** (బుఖారి 7280). ఎవరు ప్రవక్తను ప్రేమిస్తున్నాడో అతను తప్పనిసరిగా ఆయనను అనుసరించాలి, ఆయన విధేయత పాటించాలి, ఎలా అనగా విధేయత అన్నది ప్రేమ యొక్క ఫలం, అది ప్రేమ యొక్క ఆచరణ నిదర్శనం.

❷ **ఆయన మాటలన్నీ సత్యమని నమ్మాలి** ఎవడైనా ఏదైనా మనోవాంఛకు గురై లేదా అట్లే ఏదో కోరిక వల్ల ప్రామాణికమైన ప్రవక్త మాటను అబద్ధం అని అనుకుంటే అతడు అల్లాహ్ మరియు ప్రవక్తను తిరస్కరించినట్లే, ఎందుకనగా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పాపం మరియు అబద్ధాలకు అతిదూరంగా ఉన్నారు, ఆయన అలాంటివి చేయకుండా అల్లాహ్ ఆయనను కాపాడినాడు. {النَّجم:3} [وَمَا يَنْطِقُ عَنِ الْهَوَى] **ఆయన తన మనోవాంఛల ప్రకారం మాట్లాడడు** (నజ్మ్ 53:3).

❸ **ఆయన వారించిన వాటికి దూరంగా ఉండాలి** మొట్టమొదట అతి ఘోరమైన పాపం అంటే షిర్క్ను వదులుకోవాలి. ఆ తర్వాత వినాశనానికి గురి చేసే, ఇతర ఘోరమైన పాపాలను, మరియు చిన్న పాపాలు మరియు అసహ్యకరమైన వాటిని. ఒక ముస్లింలో ఎంత ఎక్కువగా ప్రవక్త ప్రేమ ఉంటుందో అంత ఎక్కువగా అతనిలో దైవవిశ్వాసం పెరుగుతుంది. అతని దైవవిశ్వాసం పెరిగినప్పుడు అల్లాహ్ సత్కార్యాల ప్రేమ అతనిలో కలగజేస్తాడు, అవిశ్వాసం, పాపం, అవిధేయతల పట్ల అసహ్యం కలగజేస్తాడు.

❹ **ప్రవక్త చేసిచూపిన విధంగా అల్లాహ్ ను ఆరాధించాలి** ప్రవక్త చేసి చూపిన విధంగా అల్లాహ్ యొక్క ఆరాధన చేయాలి. ఎందుకనగా ఆరాధనల్లో అసలు

---

[1]. మిగిలిన రెండు ప్రశ్నలు – మీ ప్రభువు ఎవరు ? నీ ధర్మం ఏది ?

విషయం ధర్మపరంగా రుజువైన పద్ధతిపై నిలబడాలి. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చెప్పారుః **మేము ఆదేశించని కార్యం ఎవరైనా చేస్తే అది రద్దు చేయబడుతుంది**. (బుఖారి 2142, ముస్లిం 1718).

**ప్రయోజనం:** ప్రవక్త పట్ల ప్రేమ మరియు ప్రవక్త తీసుకువచ్చిన దాని పట్ల ప్రేమ విధిగా ఉంది, ప్రవక్త తీసుకొచ్చిన దాని పట్ల ఎవరైనా ఏదైనా అసహ్యం కలిగి ఉంటే అతను దానిని ఆచరించినప్పటికీ కాఫిర్ అవుతాడు. వట్టి ప్రేమ సరిపోదు, ఆయన సల్లల్లాహు అలైహి వసల్లంపై ప్రేమ నీ వద్ద అన్ని ప్రేమల కంటే మించి ఉండడం తప్పనిసరి. దేనినైనా ప్రేమించాడంటే మనిషి దానికి ప్రాధాన్యతనిస్తాడు, ఆయన అనుకరణకు ప్రాధాన్యతనిస్తాడు. ప్రవక్త ప్రేమలో సత్యవంతుడైన వానిపై దాని సూచనలు కానవస్తాయి; ఆయనను అనుకరించడం, వాచా, కర్మలకు సంబంధించి ఆయన సున్నతులను పాటించడం, ఆయన ఆజ్ఞాపాలన మరియు వారించిన వాటికి దూరంగా ఉండటం, ఇంకా నచ్చినా నచ్చకపోయినా, కలిమి – లేమిలలో, అన్ని స్థితుల్లో ఆయన పట్ల సభ్యతను పాటించాలి. అనుకరణ, విధేయత ప్రేమ ఫలాలు, ఇవి లేకుండా ప్రేమ నిజమైనది కాదు.

**ప్రవక్త ప్రేమ చిహ్నాలు ఎన్నో ఉన్నాయి. వాటిలో కొన్ని:** ఎక్కువగా ఆయనను ప్రస్తావిస్తూ ఉండడం, ఆయనపై దరూద్ చదవడం, ఎవరు ఎవరిని ప్రేమిస్తాడో అతనిని ఎక్కువగా ప్రస్తావిస్తాడు. **ఇంకాః** ఆయనను కలుసుకోవడాన్ని కాంక్షించడం, ప్రేమికుడు తన ప్రియుడిని కలసుకోవాలనుకుంటాడు, **ఇంకాః** ఆయన ప్రస్తావన వచ్చినప్పుడు గౌరవ మర్యాద పాటించడం. ఇస్హాఖ్ రహిమహుల్లాహ్ చెప్పారుః ప్రవక్త మరణించాక ఆయన సహచరులు ఆయనను గుర్తు చేసుకున్నప్పుడు నమ్రత పాటించేవారు, వారి రోమాలు నిబడేవి, ఏడ్చేవారు. **ఇంకాః** ప్రవక్త అసహ్యించుకున్న వారిని అసహ్యించుకోవాలి, శత్రుత్వంతో ఉన్నవారితో శత్రుత్వంతో ఉండాలి. ఆయన సున్నతుకు వ్యతిరేకమైన వాటికి, దురాచారాలకు, మరియు మునాఫిఖులు సత్యధర్మంలో చేర్చిన కల్పితాలకు దూరంగా ఉండాలి. **ఇంకాః** ప్రవక్త ప్రేమించిన వారిని, వాటిని ప్రేమించాలి; ఆయన కుటుంబికులు, భార్యలు, ముహాజిరీన్ మరియు అన్సార్ సహచరులు, ఇంకా ఎవరు వారితో శత్రుత్వం వహిస్తారో వారితో శత్రుత్వం వహించాలి, ఎవరు వారిని అసహ్యించుకుంటారో లేదా దూషిస్తారో వారిని అసహ్యించుకోవాలి. **ఇంకాః ఆయన సద్గుణాలను అవలంభించాలి,** ఆయన అందరికంటే ఎక్కువ ఉదార గుణం గలవారు. హజ్రత్ ఆయిషా రదియల్లాహు అన్హా చెప్పారుః ప్రవక్త గారి సద్గుణాలు అచ్చం ఖుర్ఆనే. అంటే ప్రవక్తగారు ఖుర్ఆన్ ఇచ్చిన ఆదేశాల్ని తప్పకుండా పాటించేవారు.

**ప్రవక్తగారి గుణగణాలుః** అందరికంటే శూరులు, ప్రత్యేకంగా రణరంగంలో యుద్ధం రగులుకున్నప్పుడు. ఆయన అందరికంటే ఎక్కువ దానగుణం గలవారు, రమదాన్ మాసంలో అతి ఎక్కువగా దానధర్మాలు చేసేవారు. సృష్టిరాసుల పట్ల అందరి కంటే ఎక్కువ శ్రేయోభిలాషి. అందరి కంటే ఎక్కువ సహనంగలవారు. తన గురించి ఎప్పుడూ ప్రతికారం తీర్చుకోలేదు. అల్లాహ్ విషయంలో మాత్రం బలంగా, గట్టిగా ఉండేవారు. ప్రజల పట్ల హుందాతనంతో నమ్రత చూపేవారు. తన పర్దాలో సిగ్గుతే ఉండే నవయువతి కంటే ఎక్కువ బిడియం కలవారు. తమ ఇల్లాలి పట్ల ఎంతో ఎక్కువ ప్రేమాభిమానాలు చూపేవారు, ఇంటి పనులలో సహాయపడేవారు, సృష్టిరాసుల పట్ల కనికరులు, ఇంకా ఇలాంటివెన్నో ఉత్తమ గుణగణాలు ఆయనలో ఉండేవి.

# శుచీ శుభ్రత - వుదూ

**నమాజ్ ఇస్లాం మూలస్థంభాల్లో రెండవది, వుదూ (శుచీ, శుభ్రత) లేనిదే నమాజు సహీహ్ కాదు, శుభ్రమైన నీళ్ళతో లేదా మట్టితో వుదూ చేయ వలసి ఉంది.**

**నీళ్ళలో రకాలుః**

1) పరిశుభ్రమైన నీళ్ళుః అవి స్వయంగా శుభ్రంగా ఉండి, ఇతరులను కూడా శుభ్ర పరచేవి. వాటితో అశుద్ధత దూరమవుతుంది, మలినము కూడా దూరమవుతుంది.

2) అశుద్ధమైన నీళ్ళుః నీళ్ళు తక్కువగా ఉండి వాటిలో మలినము కలుషితమైతే లేదా ఎక్కువగా ఉండి వాటిలో ఏదైనా కలుషితమై దాని రంగు, రుచి, వాసన మారితే అవి అశుద్ధ నీరుగా పరిగణించబడుతుంది.

**గమనిక:** అధిక మోతాదులో ఉన్న నీళ్ళు అశుద్ధం కావు కాని ఆ నీళ్ళ రంగు, రుచి లేదా వాసన మారితే తప్ప. కొంత మోతాదులో ఉన్న నీళ్ళలో మలినము కలిసి నంత మాత్రాన అవి అశుద్ధమగును. రెండు "ఖుల్లా"లు అంటే 210 లీటర్లు లేదా అంతకంటే ఎక్కువ ఉన్న నీళ్ళు అధిక మోతాదు నీళ్ళు అనబడును.

**పాత్రలు:** ప్రతి పరిశుభ్రమైన పాత్రను ఉపయోగించ వచ్చును, కేవలం వెండి, బంగారు పాత్రలు తప్ప. వెండి, బంగారు పాత్రలను పరిశుభ్రత కొరకు లేదా వుదూ చేయుటకు ఎవరైనా ఉపయోగిస్తే అతని వుదూ సహీహ్ అగును కాని అతను పాపాత్ముడవుతాడు. కాఫిర్ల పాత్రలు, వస్త్రాలు కూడా యోగ్యమే, కాని అవి అశుద్ధమైనవి కాకూడదు.

**మృత జంతువుల చర్మం:** సర్వ సామాన్యంగా అశుద్ధమే. అయితే మృత జంతువులు రెండు రకాలుః 1) తినటానికి నిషేధించబడినవి. 2) తినటానికి యోగ్యమైనవే కాని ధర్మపరంగా జిబహ్ చేయబడనివి. ఈ రెండవ రకం జంతువుల చర్మాన్ని లవణాలతో రంగరిస్తే (రసాయనిక ప్రక్రియలో పెడితే), వాటిని ఉపయోగించడం యోగ్యమే.

**ఇస్తింజాః** మలమూత్ర ద్వారాల నుండి వెలువడిన దానిని నీళ్ళతో శుభ్రపరచటాన్ని ఇస్తింజా అంటారు, అదే రాయి, కాగితం లాంటి వస్తువులతో శుభ్రపరుస్తే ఇస్తిజ్మార్ అంటారు. ఇస్తిజ్మార్ లో ఈ షరతులుంటాయిః దేనితో ఇస్తిజ్మార్ చేస్తున్నారో అది స్వయంగా శుభ్రమైనది, యోగ్యమైనది, శుభ్రపరచేది అయి ఉండాలి. తినే పదార్థం కాకూడదు, మూడు పెడ్డలు అంతకంటే ఎక్కువ ఉండాలి. వాయువు తప్ప రెండు మూత్రద్వారాల నుండి ఏదీ వెళ్ళినా ఇస్తింజా లేదా ఇస్తిజ్మార్ చేయడం విధిగా ఉంది.

**కాలకృత్యాలు తీర్చుకునే వ్యక్తిపై నిషిద్ధమైన విషయాలు:** అవసరాని కంటే ఎక్కువ సమయం మరుగుదొడ్లో ఉండడం, నీళ్ళు ప్రవహించే చోట, జనులు నీళ్ళు ఉపయోగించే చోట, నడిచే దారిలో, ప్రయోజనకరమైన నీడ క్రింద, ఫలాల చెట్ల క్రింద, బహిర్ ప్రదేశంలో ఖిబ్లా దిశలో మలమూత్ర విసర్జన చేయటం.

**కాలకృత్యాలు తీర్చుకునే వ్యక్తి కొరకు అయిష్టకరమైన పనులు:** అల్లాహ్ స్మరణ గల వస్తువు వెంట తీసుకొని వెళ్ళుట, ఆ సందర్భంలో మాట్లాడడం, రంధ్రాల్లో మూత్రం పోయడం లాంటివి. ఇంకా కుడి చేత్తో మర్మాంగ స్థలాన్ని ముట్టుకోవడం, నాలుగు గోడల మధ్య ఖిబ్లా దిశలో ఉండడం. ఈ విషయాల్లో కొన్ని అవసరాన్ని బట్టి జాయిజ్ (యోగ్యమవుతాయి).

**కాలకృత్యాలు తీర్చుకునే వ్యక్తి కొరకు అభిలషణీయం:**

ఇస్తింజా లేదా ఇస్తిజ్మార్ లో బేసి సంఖ్య పాటించడం, నీళ్ళు మరియు పెడ్డలు, రాళ్ళు ఉపయోగించడం.

**మిస్వాక్:** అరాక్ చెట్టుకు సంబంధించిన మెత్తని పంటిపుల్లలతో మిస్వాక్ చేయడం

సున్నత్, అయితే నమాజుకు ముందు, ఖుర్ఆన్ పారాయణానికి ముందు, పుక్కిలించే ముందు, నిద్ర నుండి మేల్కొన్న తర్వాత, మస్జిద్ మరియు ఇంట్లో ప్రవేశించినప్పుడు మరియు నోటి వాసన మారినప్పుడు మిస్వాక్ చేయడం ఎక్కువ ప్రాధాన్యత గల విషయం.
మిస్వాక్ మరియు వుదూ కుడి వైపు నుండి మొదలుపెట్టడం సున్నత్, మరియు అవాంఛనీయ విషయాలు దూరం చేయుటకు ఎడమ చేతిని ఉపయోగించడం సున్నత్.

**వుదూ: వుదూ అర్కాన్లు అంటే ముఖ్యాంశాలు:**

1) ముఖము కడుగుట, ఇందులోనే పుక్కిలించడం, ముక్కులో నీళ్ళు ఎక్కించడం వస్తాయి.
2) వ్రేళ్ళ మొదలు నుండి మోచేతుల వరకు రెండు చేతులు కడుగుట.
3) రెండు చెవులతో సహా తల మసహ్ చేయుట (స్పర్శించుట).
4) చీలమండల వరకు రెండు కాళ్ళు కడుగుట. 5) వుదూ క్రమాన్ని పాటించుట.
6) పై వాటిలో ఆలస్యం చేయక ఒకదాని తర్వాత మరొకటి వెనువెంటనే చేయుట.

**వుదూ వాజిబ్ లు** ముందు బిస్మిల్లాహ్ అనుట. నిద్ర నుండి మేల్కొన్న వ్యక్తి నీళ్ళలో తన చేతులు ముంచక ముందే రెండు అరచేతులను కడుక్కొనుట.

**వుదూ సున్నతులు:** మిస్వాక్ చేయుట, ఆరంభంలో రెండు అరచేతులు కడుగుట, ముఖము కడిగే ముందు పుక్కిలించి, ముక్కులో నీళ్ళు ఎక్కించుట, ఉపవాసం లేని వ్యక్తి మంచిగా పుక్కిలించి, ముక్కులో నీళ్ళు మంచిగా ఎక్కించుట, దట్టమైన గడ్డంలో ఖిలాల్ చేయుట (లోపల వ్రేళ్ళు జొప్పించి కడుగుట). వ్రేళ్ళ మధ్య ఖిలాల్ చేయుట. రెండేసి ఉన్న అవయవాల్లో కుడి అవయవం నుండి ప్రారంభించుట, రెండు లేదా మూడు సార్లు అవయవాలు కడుగుట, కుడి చేత్తో ముక్కులో నీళ్ళు ఎక్కించి, ఎడమ చేత్తో ముక్కు చీదుట, అవయవాలను మంచిగా రాయుట, వుదూ సంపూర్ణంగా ప్రవక్త విధానంలో చేయుట, వుదూ తర్వాత దుఆ చదువుట.

**వుదూలోని మక్రూహాత్ (అవాంఛనీయమైనవి):**

ఎక్కువ చల్లగా లేదా వేడిగా ఉన్న నీళ్ళతో వుదూ చేయుట, ఒకే అవయవాన్ని మూడు సార్ల కంటే ఎక్కువగా కడుగుట, అవయవాల నుండి నీళ్ళను దులుపుట, కళ్ళ లోపలి భాగాన్ని కడుగుట, వుదూ తర్వాత ఏదైనా బట్టతో తుడుచుకొనుట యోగ్యమే.

**గమనిక:** పుక్కిలించడం అంటే నోట్లో నీళ్ళు తీసుకొని కదిలించడం. ముక్కులో నీళ్ళు ఎక్కించడం అంటే నీళ్ళతో శ్వాస లోపలికి పీల్చుకోవటం, కేవలం చేయితో ఎక్కించడం సరిపోదు, అలాగే ముక్కు చీదడం కూడా అంటే శ్వాస బైటికి తీస్తూ పీల్చుకున్న నీళ్ళు బైటికి రానివ్వాలి. పుక్కిలించడం మరియు ముక్కు శుభ్రపరచడానికి సంబంధించి ఇదే సరియైన పద్ధతి.

**వుదూ విధానం:** మనస్సులో నియ్యత్ (సంకల్పం) చేసుకోవాలి, బిస్మిల్లాహ్ అనాలి, రెండు అరచేతులు కడగాలి, పుక్కిలించాలి మరియు ముక్కులో నీళ్ళు ఎక్కించాలి, ముఖం కడగాలి (పొడవులో దాని హద్దు: నొదుటి వెంట్రుకల నుండి గదువ క్రింది వరకు, ఒక చెవి నుండి రెండవ చెవి వరకు అడ్డంలో), మోచేతుల వరకు రెండు చేతులను కడగాలి, పూర్తి తల మసహ్ చేయాలి నొదుటి ఆరంభం నుండి వెనక మెడ వరకు మళ్ళీ మెడ నుండి నొదుటి వరకు దాని హద్దు, రెండు చూపుడు వ్రేళ్ళతో చెవి లోపలి భాగాన్ని మరియు బొటన వ్రేళ్ళతో చెవి పై భాగాన్ని మసహ్ చేయాలి, చివరిలో రెండు కాళ్ళు చీలమండలం వరకు కడగాలి.

**గమనిక:** గడ్డం దట్టంగా లేకుంటే గడ్డం లోపలి చర్మాన్ని కడగటం విధిగా ఉంది, ఒకవేళ దట్టంగా ఉంటే కేవలం గడ్డం కడిగినా సరిపోవును.

**మేజోళ్ళపై మసహ్:** కాళ్ళకు ధరించేవాటిని మేజోళ్ళంటాము, అది తోలుదైనా మరేదైనా సరే. అయితే అది ఉన్నిదైతే దానిని జురాబ్ అంటారు, మేజోళ్ళపై మసహ్ చేయడం యోగ్యమే, అయితే కేవలం హదసె అస్గర్ లో మాత్రమే. (ఏ అశుద్ధ స్థితి వల్ల వుదూ చేయడం విధిగా ఉంటుందో దానిని హదసె అస్గర్ అని, మరే అశుద్ధ స్థితి వల్ల స్నానం చేయడం విధిగా ఉంటుందో దానిని హదసె అక్బర్ అంటారు).

**ఈ షరతులు పూర్తవుతే మసహ్ చేయడం యోగ్యమే:** 1) సంపూర్ణంగా వుదూ చేసుకున్న తర్వాతే అంటే వుదూ చేసి రెండవ కాలు కడిగిన తర్వాత అవి తొడిగి యుండాలి. 2) వుదూ నీళ్ళతో చేసి ఉండాలి. 3) వుదూలో విధిగా కడగవలసిన కాలు భాగాన్ని ఆ మేజోళ్ళు కప్పి ఉంచాలి. 4) అవి యోగ్యమైనవి అయి యుండాలి. (దొంగతనం లేదా హరాం సంపదతో పొంది ఉండకూడదు). 5) అవి రెండు పవిత్ర వస్తువులతో తయారు చేయబడి ఉండాలి.

**తలపాగ:** దానిపై మసహ్ యోగ్యమే కాని కొన్ని షరుతులతోః 1) పురుషుడు ధరించి ఉండాలి. 2) సామాన్యంగా కప్పి ఉంచవలసిన తల భాగాన్ని కప్పి ఉంచాలి. 3) హదసె అస్గర్ వల్లనే మసహ్ చేయాలి. 4) నీళ్ళతో వుదూ చేస్తూ ఉన్నప్పుడే దానిపై మసహ్.

ఖిమార్ (ఓఢ్ని) పై మసహ్ (అంటే స్త్రీ తన తలకు కట్టుకునే వస్త్రం):
దానిపై మసహ్ యోగ్యమే కాని కొన్ని షరుతులతోః
1) స్త్రీ దానిని ధరించి ఉండాలి. 2) గొంతు క్రింది నుండి త్రిప్పుతూ కట్టబడి ఉండాలి.
3) హదసె అస్గర్ వల్లనే మసహ్ చేయాలి. 4) నీళ్ళతో వుదూ చేస్తూ ఉండాలి.
5) సామాన్యంగా తలను దాచి ఉంచవలసిన భాగాన్ని దాచి ఉంచాలి.

మసహ్ గడువు: స్థానికుడు ఒక పగలు, ఒక రాత్రి. ప్రయాణికుడు – అంటే 85 కీ.మీ.లకు పైగా ప్రయాణం ఉంటే – మూడు పగళ్ళు, మూడు రాత్రులు.

**మసహ్ ఆరంభ ఘడియ:** మేజోళ్ళను ధరించిన తర్వాత మొదటిసారి హదస్ నుండి సమయారంభం అవుతుంది. మరుసటి రోజు అదే సమయం వరకు అంతమవుతుంది స్థానికుడవుతే, మూడు రోజుల వరకు ప్రయాణికుడవుతే.

**ఎంత మందం మేజోళ్ళపై మసహ్ చేయాలి:** కాలి వ్రేళ్ళ నుండి పిక్కల వరకు పై భాగంలోని అధికశాతం. చేతి వ్రేళ్ళను విడిగా ఉంచి మేజోళ్ళపై మసహ్ చేయాలి.

**లాభదాయక విషయం:** ప్రయాణంలో ఉండి మసహ్ చేసిన వ్యక్తి ప్రయాణం ముగించుకొని స్థానికునిగా అయిపోతే లేదా స్థానికునిగా ఉండి ప్రయాణం మొదలెడితే లేదా మసహ్ ఆరంభం ఎప్పుడైనది అని అనుమాన పడితే అతను స్థానికుని మాదిరిగా మసహ్ చేయాలి.

**జబీర:** ఎముకలు విరిగినా, వాటి స్థానం నుండి కదలినా, మరే శరీర భాగంలో గాయాల వల్ల వాటిపై కట్టబడే బద్దలు, పట్టీల మీద కూడా మసహ్ చేయవచ్చును, అయితే వాటికి కొన్ని షరతులు వర్తించునుః 1) వాస్తవానికి వాటి అవసరం ఉండి అవి కట్టబడాలి,
2) అవసరమున్న స్థానానికి మించి కట్టబడకూడదు,
3) మసహ్ మరియు మిగతా అంగాలను కడగడంలో క్రమపద్ధతిని తప్పక పాటించాలి. అవసరమున్న స్థానానికి మించి పట్టి కట్టబడితే దానిని తీసివేయాలి, తీసివేయడంలో ఏదైనా నష్టం ఉంటే వాటి పైనా మసహ్ చేయ వచ్చును.

**లాభదాయక 7విషయాలు:**

✱ రెండు మేజోళ్ళపై ఒకేసారి మసహ్ చేయడం, ముందు కుడి తర్వాత ఎడమ చేయడం కన్నా ఉత్తమం. ✱ మేజోళ్ళ క్రింది భాగంలో మరియు వెనక మడిమ భాగంలో మసహ్

చేయడం ధర్మపరమైనది కాదు. ✱ మేజోళ్ళపై మసహ్ చేయడానికి బదులు వాటిని కడగడం మరియు ఒక్కసారి గాకుండా మాటిమాటికి మసహ్ చేయడం అసహ్యాకరమైన విషయం. ✱ తలపాగ మరియు ఖిమార్ యొక్క అధిక భాగంపై మసహ్ చేయాలి.

<u>వుదూ భంగ పరిచే విషయాలు:</u> 1) మలమూత్ర మార్గాల నుండి ఏది వెలువడినా సరే, అది మనీ మరియు వాయువు లాంటి శుద్ధమైనవైనా లేదా మూత్రం మరియు మజీ లాంటి అశుద్ధమైనవైనా. 2) నిద్ర లేదా స్పృహ తప్పినందు వల్ల, మతిస్థిమితం కలగలడం, అయితే కూర్చుండి లేదా నిలబడి కొంచె నిద్రపోవడం (లేదా కునుకు) వల్ల వుదూ భంగం కాదు. 3)మలమూత్రం వాటి అసలైన మార్గాల నుండి కాకుండా వేరే ఎక్కడి నుండి వెళ్ళినా సరే. 4)మలమూత్రం కాకుండా శరీరం నుండి వేరే అశుద్ధమైనదేదైనా అధిక భాగంలో వెళ్ళడం, ఉదాహరణకు అధిక భాగంలో రక్తం వెళ్ళడం. 5) ఒంటె మాంసం తినడం. 6) ఎలాంటి అడ్డు లేకుండా మర్మావయవాలను ముట్టుకోవడం. 7) ఏ అడ్డూ లేకుండా కామవాంఛతో స్త్రీ పురుషుడిని లేదా పురుషుడు స్త్రీని ముట్టుకోవడం. 8) ధర్మం నుండి మరలి పోవడం.

**వుదూ స్థితిలో ఉన్న నమ్మకం ఉండి వుదూ భంగం అయిందేమో అనే అనుమానం కలిగితే లేదా వుదూ భంగమైన నమ్మకం ఉండి వుదూ చేశానన్న అనుమానం కలిగితే నమ్మకం ఉన్న విషయాన్ని తీసుకోవాలి, అనుమానాన్ని దూరం చేసుకోవాలి.**

<u>గుసుల్ (స్నానం):</u>

**స్నానం విధిగావించే విషయాలుః** 1) మేల్కొన్న ఉన్న వ్యక్తికి కామవాంఛతో మనీ (ఇంద్రియం) వెళ్లడం, ఇక పడుకున్న వ్యక్తికి కామంతోనైనా లేదా ఏ విధంగా వెళ్ళినా సరే. 2)భార్యభర్తల మర్మవయవాలు కలుసుకోవడం, మనీ వెలువడినా వెలువడక పోయినా సరే. 3)అవిశ్వాసి ఇస్లాం స్వీకరించినప్పుడు, ధర్మభ్రష్టతకు గురైన వ్యక్తి అయినా సరే. 4) స్త్రీలకు బహిష్టు రక్తం ఆగిన తర్వాత. 5) బాలింత స్త్రీలకు రక్తస్రావం ఆగిన తర్వాత. 6) ముస్లిం శవానికి.

<u>గుస్ల్ లో ఫర్దులు (విధిగా పాటించవలసిన విషయాలు):</u> గుస్ల్ ఉద్దేశంతో నోట్లో, ముక్కులో నీళ్ళు తీసుకోవడంతో పాటు సంపూర్ణ శరీరంపై నీళ్ళు పోయడం సరిపోతుంది. అయితే సంపూర్ణ స్నానం అయిందనడానికి ఈ 9 విషయాలు పాటించాలి. 1) నియ్యత్ (సంకల్పం, నోటితో కాదు మనస్సులోనే). 2) బిస్మిల్లాహ్ అనడం. 3) నీళ్ళ పాత్రలో చేతులు ముంచేకి ముందే వాటిని కడుక్కోవడం. 4) మర్మాంగం మరియు మలినం అంటి ఉన్న చోట కడుక్కోవడం. 5) వుదూ చేయడం. 6) మూడు గుప్పెళ్ళ నీళ్ళు తలపై పోసి రాయడం.

7) శరీరంపై నీళ్ళు పోయడం. 8) రెండు చేతులతో శరీరాన్ని రాయడం, రుద్దడం.

9) కుడి వైపు నుండి మొదలుపెట్టడం.

**హదసె అస్గర్ కు గురైనవారిపై ఇవి నిషిద్ధం: 1)** ఖుర్ఆన్ గ్రంథాన్ని ముట్టుకోవడం.

**2)** నమాజు చేయడం. **3)** తవాఫ్ (కాబా ప్రదక్షిణం) చేయడం.

**హదసె అక్బర్ కు గురైనవారు పైవాటితో పాటు వీటికి కుడా దూరంగా ఉండాలిః**

**4)** ఖుర్ఆన్ పారాయణం చేయడం. **5)** కనీసం వుదూ లేకుండా మస్జిద్ లో ఆగడం.

**మక్రూహ్ (అసహ్యాకరమైనవి):** జునుబీ (సంభోగంలో పాల్గొన్న భార్యాభర్తలు) వుదూ చేయకుండా పడుకోవడం, గుస్ల్ చేస్తున్నప్పుడు నీరు వృధా (దూబారా) ఖర్చు చేయడం.

<u>తయమ్ముమ్: షరతులుః</u>

**1)** నీళ్ళు లేకపోవడం. **2)** యోగ్యమైన, పరిశుభ్రమైన మట్టితో తయమ్ముమ్ చేయాలి, దానిలో దుమ్ము ఉండాలి, కాలిన బూడిద లాంటిది ఉండకూడదు.

**తయమ్ముంలో తప్పని సరి విషయాలు అంటే రుకున్లు:** పూర్తి ముఖంపై మసహ్ చేయాలి, మళ్ళీ రెండు చేతులు మణికట్ల వరకు. ఇందులో కూడా క్రమం ఉండాలి, (అంటే ముందు ముఖం, తర్వాత చేతులకు మసహ్ చేయాలి, దీనికి భిన్నంగా చేయకూడదు) మరియు వెంట వెంటనే చేయాలి (అంటే రెండిటి మసహ్ మధ్యలో వ్యవధి ఉండకూడదు).

**తయమ్ముమ్ ను భంగపరచు విషయాలు:**

**1)** వుదూను భంగపరచు ప్రతీది దీనిని భంగపరచును. **2)** నీళ్ళు లేనందు వల్ల తయమ్ముమ్ చేస్తే నీళ్ళు పొందిన తర్వాత తయమ్ముమ్ భంగమగును. **3)** తయమ్ముమ్ యోగ్యపరచే మరేదైనా కారణం తొలగిపోయిందంటే తయమ్ముమ్ భంగమగును, ఉదాహరణకు రోగం వల్ల తయమ్ముమ్ చేసే వ్యక్తి స్వస్థత పొందాడంటే తయమ్ము భంగమగును.

**తయమ్ముమ్ సున్నతులు:**

**1)** హదసె అక్బర్ వల్ల తయమ్ముమ్ చేస్తుంటే క్రమం మరియు వెనువెంటనే చేయడం
2) చివరి ఘడియ వరకు ఆలస్యం చేయడం. 3) వుదూ తర్వాత దుఆ చదువుట.

**తయమ్ముమ్ లో అసహ్యాకరమైనవి (మక్రూహాత్):** భూమిపై మరీ మరీ చేతులు కొట్టుట.

**తయమ్ముమ్ విధానం:** మనస్సులో నియ్యత్ చేసుకొని బిస్మిల్లాహ్ అనాలి, రెండు అరచేతులు ఒకసారి భూమిపై కొట్టి, ముందు ముఖం మరియు గడ్డంపై తుడుచుకోవాలి, ఆ తర్వాత కుడి అరచేయితో ఎడమ అరచేయి పైభాగాన, అలాగే ఎడమ అరచేయితో కుడి అరచేయి పైభాగాన మసహ్ చేయాలి.

**నజాసత్ (అశుద్ధం, మలినం) దూరం చేయుట:** నజాసత్ రెండు రకాలుః

1) **ఐనియ్య (ఉర్దులో ఐనీ):** అంటే ఎంత కడిగినా శుభ్రం కానిది, ఉదాహరణకు పంది. అలాంటివి శుభ్రపరచకూడదు.

2)**హుక్మీ:**అంటే అసలు శుభ్రమైనదే కాని దానిపై ఏదైనా నజాసత్ వచ్చి పడినది, ఉదాహరణకు వస్త్రం మరియు భూమి పై పడ్డ నజాసత్. దాని వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:

| వస్తువులు | వాటి ఆదేశం | |
|---|---|---|
| **జంతువులు** | **అశుద్ధమైనవి** | **కుక్క, పంది, మరియు తినుటకు యోగ్యం లేని సృష్టిపరంగా పిల్లికంటే పెద్దగా ఉన్న పక్షులు & జంతువులు.** వాటి ఆదేశం: అవి స్వయంగా మరియు వాటి భాగాలు (అవయవాలు), మలమూత్రము, జొల్లు, చెమట, ఇంద్రియం, పాలు, చీమిడి, వాంతి. |
| | **శుద్ధమైనవి** | **1)** మనిషి. **ఆదేశం:** అతని ఇంధ్రియం, చెమట, ఉమ్మి, పాలు, చీమిడి, స్త్రీల మర్మఅవయవం నుండి వెళ్ళే తడి. **కాని మలమూత్రం మరియు మజీ, వదీ, రక్తం ఇవన్నియూ అశుద్ధం.** |
| | | **2)** వేటి మాసం తినుట యోగ్యమో ఆ జంతువులు. **ఆదేశం:** వాటి మలమూత్రం, పేడ, ఇంద్రియం, పాలు, చెమట, జొళ్ళు, వాంతి, మజీ అన్నియు శుభ్రమైనవే. |
| | | **3)** వేటి నుండి జాగ్రత్త పడడం, దూరంగా ఉండడం కష్టమో, ఉదాహరణకు గాడిద, పిల్లి ఇంకా సృష్టిపరంగా దానికంటే చిన్నగా ఉన్నవి ఉదాహరణకు ఎలుక లాంటివి. **వాటి ఆదేశం:** కేవలం వాటి జొళ్ళు మరియు చెమట శుభ్రమైనవి. |
| **పీనుగలు, చనిపోయినవి** | అన్నియూ అశుద్ధమైనవే, కేవలం చనిపోయిన మనిషి, చేప, మిడత మరియు పారునటువంటి రక్తం లేనివి ఉదాహరణకు తేలు, ఈగ, దోమలు శుభ్రమైనవే. | |

| | |
|---|---|
| **జమాదాత్ Inflexible** | భూమి మరియు రాళ్ళు వంటివి. **వాటి ఆదేశం:** శుభ్రమైనవే. (అయితే సాలిడ్ వస్తువుల్లో పైన పేర్కొనబడిన వాటి ఆదేశం పైన తెలిపినట్లే ఉండును). |

**లాభదాయకమైన విషయాలు:**

✱ రక్తం, చీము, పస అశుద్ధమైనవి. కాని ఇవి శుద్ధమైన జంతువులకు సంబంధించినదై, కొంత పరిమాణంలో నమాజులో లేదా మరే సందర్భంలో అంటితే నష్టం లేదు.

✱ **రెండు రకాల రక్తం శుభ్రమైనది: 1)** చేప రక్తం.

**2)** ధర్మపద్ధతిలో జిబహ్ చేయబడిన జంతువు నరాల్లో మరియు మాంసంలో మిగిలిన రక్తం.

✱ తినుటకు యోగ్యమున్న జంతువు ప్రాణంతో ఉండగానే అంటే జిబహ్ చేయక ముందు దాని ఏదైనా అవయవం కోస్తే అది అశుద్ధం (హరాం) క్రింద లెక్కించబడుతుంది, అలాగే "అలఖ" (గడ్డకట్టిన రక్తం),"ముద్గా" (మాంసపు ముద్ద)లన్నియూ అశుద్ధం.

✱ నజాసత్ దూరం చేయుటకు నియ్యత్ అవసరం లేదు, ఉదాహరణకు వర్షం కురిసింది, ఆ నజాసత్ తొలగిపోయిందంటే అది శుభ్రమైనట్లే.

✱ నజాసత్ చేతికి లేదా కాలుకు అంటింతే వుజూ భంగం కాదు, దానిని దూరం చేయాలి, అది శరీరానికి మరియు వస్త్రాలకు ఎక్కడ అంటిందో అది దూరం చేయడం విధిగా ఉంటుంది.

✱ **నజాసత్ శుభ్రం కావటానికి ఈ షరతులు: 1)** శుభ్రమైన నీటితో దానిని కడగాలి.

**2)** కడిగిన దానిని పిండగలుగుతే ఆ నీటికి అవతల పిండాలి.

**3)** కడగటం సరిపోకుంటే రాకడం, నలవడం లాంటివి కూడా ఉపయోగించి నజాసత్ దూరం చేయాలి. **4)** కుక్క నజాసత్ దూరం చేయుటకు దానిని ఏడు సార్లు నీళ్ళతో కడగాలి ఎనిమిదవ సారి మట్టితో లేదా సబ్బుతో కడగాలి.

**జాగ్రత్తలు:** ✱ నజాసత్ మూత్రం లాంటి పారునది నేలపై పడితే, అది, దాని రంగు మరియు వాసన దూరమగుటకు దానిపై ఎక్కువ మోతాదులో నీళ్ళు పారబోస్తే సరిపోతుంది. ఒకవేళ మలం లాంటి గట్టి పదార్థం అయితే తప్పకుండా దానిని, మరియు దాని మర్కలను దూరం చేయాలి.

✱ నీళ్ళతో తప్ప నజాసత్ దూరం కాని పక్షంలో నీళ్ళతో కడగటం విధిగా ఉంటుంది.

✱ నజాసత్ పడిన స్థలం తెలియకుండా ఉంటే చుట్టు ప్రక్కల్లో ఎంత వరకు కడగాలంటే ఆ స్థలం కూడా శుభ్రమైనదన్న నమ్మకం కలగాలి.

✱ నఫిల్ చేసుకునే ఉద్దేశంతో వుదూ చేసుకున్న వ్యక్తి అదే వుదూతో ఫర్జ్ కూడా చేసుకోవచ్చును.

✱ పడుకున్న వ్యక్తి లేదా వాయువు వెళ్ళిన వ్యక్తి ఇస్తింజా చేసే అవసరం లేదు ఎందుకనగా అది శుభ్రమైనదే, కాని అతను నమాజు చేసుకోవాలను కున్నప్పుడు తప్పక వుదూ చేసుకోవాలి.

# స్త్రీలకు సంబంధించిన ఆదేశాలు
# స్త్రీలకు సంబంధించిన సహజసిద్ధ రక్తస్రావ ఆదేశాలు

## మొదటిది: హైజ్ మరియు ఇస్తిహాజా

**హైజ్ అంటే ప్రతినెలస్త్రీలలో స్రవించేరక్తం, దానిని రుతువు, బహిష్టు, ముట్టు, ఋతుస్రావం అని కూడా అంటారు.**

| సమస్య | పరిష్కారం |
|---|---|
| **హైజ్ వచ్చే కనిష్ట - గరిష్ట వయసు** | **కనిష్ట వయసు 9 సంవత్సరాలు**, 9 సంవత్సరాల కంటే ముందే రక్తస్రావం మొదలైందంటే అది ఇస్తిహాజా అవుతుంది. **ఇక గరిష్ట వయసు పరిమితం లేదు.** |
| **అతి తక్కువ హైజ్ దినాలు** | **రేయింబవళ్ళు (24 గంటలు)**, అంతకంటే తక్కువ అయిందంటే అది ఇస్తిహాజా. |
| **అతి ఎక్కువ హైజ్ దినాలు** | 15 రోజులు, అంతకంటే ఎక్కువ రోజులు రక్తస్రావం జారీ ఉంటే అది ఇస్తిహాజా. |
| **రెండు హైజుల మధ్యలో పరిశుద్ధ రోజులు ఎన్ని?** | **13 రోజులు**, 13 రోజులకు ముందే రక్తం కానవస్తే అది ఇస్తిహాజా[1]. |
| **సామాన్యంగా హైజ్ దినాలు** | ఆరు లేదా ఏడు రోజులు |
| **సామాన్యంగా పరిశుభ్రత** | 23 లేదా 24 రోజులు |
| **గర్భందాల్చిన తర్వాత వచ్చే రక్తం హైజేనా?** | గర్భిణి స్త్రీకి వచ్చే రక్తంగానీ, కుద్ర[(2)]గానీ లేదా సుఫ్రా[(3)] గానీ ఇస్తిహాజా ఉంటుంది. |
| **హైజ్ లో ఉన్న స్త్రీకి తాను పరిశుభ్రం అయిందని ఎప్పుడు తెలుస్తుంది?** | **స్త్రీలలో రెండు రకాలుంటారు:**<br>**1)** ఖుస్సతుల్ బైజా[(4)] చూసి గుర్తించేవారు.<br>**2)** ఖుస్సతుల్ బైజా గుర్తించనివారు మూత్రమార్గంలో రక్తం, కుద్ర, సుఫ్ర లేకుండా ఎండిపోయి ఉండడం ద్వారా గుర్తించేవారు. |

---

(1) హైజ్: ఆరోగ్యంతో ఉండగా, ప్రసవం కారణంగా కాకుండా సహజంగా స్రవించే రక్తాన్ని హైజ్ అంటారు. ఇస్తిహాజా: నెలవారి రక్తస్రావం లేదా పురుటి రక్తస్రావం కాకుండా రోగం లేదా వేరే కారణం వలన స్రవించే రక్తం. హైజ్ మరియు ఇస్తిహాజాలో వ్యత్యాసం: 1) హైజ్ రక్తం నలుపు రంగులో లేదా గాఢ ఎరుపుగా ఉంటుంది. ఇస్తిహాజా రక్తం ముక్కు నుండి కారే రక్తం మాదిరిగా పక్కా ఎరుపులో ఉంటుంది. 2) హైజ్ రక్తం చిక్కగా ఉంటుంది, ఒకప్పుడు ముద్దలు ముద్దలుగా వస్తుంది. కాని ఇస్తిహాజా రక్తం పలుచగా ఉంటుంది, పుండు నుండి స్రవిస్తున్న రక్తం మాదిరిగా ఉంటుంది. 3)హైజ్ రక్తంలో సామాన్యంగా కంపుకొట్టే దుర్గంధం ఉంటుంది, కాని ఇస్తిహాజా రక్తం మామూలి రక్తం మాదిరిగానే ఉంటుంది. **హైజ్ సందర్భంలో ఈ కార్యాలు నిషిద్ధం:** భర్తతో సంభోగం, తలాఖ్ (విడాకులు), నమాజ్, ఉపవాసాలు (ఎన్ని ఉపవాసాలు మానుకుంటారో అన్ని రమదాను తర్వాత ఉండాలి), కాబా తవాఫ్, ఖుర్ఆన్ పారాయణం, ఖుర్ఆన్ ను ముట్టుకోవడం, మస్జిద్ లో ఆగడం.

2 కుద్ర అంటే స్త్రీల మూత్ర మార్గం నుండి స్రవించే ఓ రక్తం అది ముదిరిన బ్రౌన్ రంగులో ఉంటుంది.

3 సుఫ్ర అంటే స్త్రీల మూత్ర మార్గం నుండి స్రవించే ఓ రక్తం అది పసుపు పచ్చ రంగులో ఉంటుంది.

4 ఖుస్సతుల్ బైజా అంటే స్త్రీ జైహ్ నుండి పరిశుభ్రమైనప్పుడు వెళ్ళే తెల్లటి ద్రవ పదార్థం, ఇది శుభ్రమైనదే, కాని దీని వల్ల వుదూ భంగమవుతుంది.

| | |
|---|---|
| **పరిశుభ్రంగా ఉన్న రోజుల్లో మూత్ర మార్గాన ద్రవపదార్థాలు వెళ్ళడం?** | ఒకవేళ అది పలచగా లేదా తెల్లగా జిగటుగా ఉంటే అది శుభ్రమైనదే. ఒకవేళ రక్తం, లేదా కుద్ర, లేదా సుఫ్ర ఉంటే దానిని అపరిశుభ్రంగా లెక్క గట్టాలి. ఇవన్నియూ వుజూను భంగపరిచేవే, ఒకవేళ ఎడతెగకుండా అది వెళ్తూ ఉంటే అది ఇస్తిహాజా. |
| **కుద్ర, సుఫ్ర సంగతి** | దాని వెంటనే హైజ్ లేదా హైజ్ వెంటనే అది వస్తూ ఉంటే దానిని హైజ్ గానే పరిగణించాలి. ఒకవేళ హైజ్ కు ముందు, వెనక దగ్గరి సంబంధం లేకుండా ఉంటే ఇస్తిహాజాగా పరిగణించాలి. |
| **ప్రతి నెల నిర్ణీత రోజుల్లో హైజ్ వచ్చే స్త్రీ ముందే పరిశుభ్రమవుతే?** | రక్తం ఆగిపోయి, పరిశుభ్రత పొందిన గుర్తులు చూస్తే ఆమె తన అలవాటు ప్రకారం నిర్ణీత హైజ్ రోజులు పూర్తి చేయకపోయినా పరిశుభ్రమైనట్లే లెక్క. |
| **అలవాటైన నిర్ణీత రోజులకు ముందు, లేదా వెనక హైజ్ వస్తే?** | ఏ రక్తంలో హైజ్ లక్షణాలుండునో దానిని హైజ్ అనే అంటారు, అది ఏ సమయంలోనైనా సరే, అయితే రెండు హైజుల మధ్యలో కనీసం 13 రోజుల (పరిశుభ్రత కనీస) వ్యవధి ఉండాలన్న షరతుంది. అలా లేకుంటే అది ఇస్తిహాజా. |
| **అలవాటు రోజుల కంటే ఎక్కువ లేదా తక్కువ హైజ్ వస్తే?** | అది హైజే ఉంటుంది, కాని షరతు ఏమంటే హైజ్ యొక్క గరిష్ట పరిమిత 15 రోజుల కంటే ఎక్కువగా కాకూడదు. |
| **దీర్ఘ కాలం వరకు ఉదాహరణకు పూర్తి నెల లేదా అంతకు ఎక్కువ రక్తం స్రావం జరిగితే ?** | **ఆమె స్థితులు: 1)** ఏ స్త్రీకి ప్రతి నెల తన హైజ్ నిర్ణీత దినాలు మరియు ప్రారంభం సమయం రెండూ తెలిసి ఉన్నాయో, ఆమె తన రక్తంలో ఏదైనా మార్పు చూసినా చూడక పోయినా ఆ దినాలను, సమయాలను హైజుగా లెక్కించాలి. **2)** ఎవరికైనా హైజ్ ప్రారంభ సమయం తెలుసు కాని రోజుల సంఖ్య తెలియనప్పుడు ఆమె 6 లేదా 7 రోజులు (హైజ్ గరిష్ట రోజులు) హైజ్ గా లెక్కించాలి. **3)** ఎవరికైనా రోజులు గుర్తున్నాయి కాని ప్రారంభ సమయం తెలియదు ఆమె చంద్రమాస తొలి రోజులు హైజ్ గా లెక్కించాలి. |

## రెండవది: నిఫాస్ (ప్రసవించిన తర్వాత స్రవించే

| సమస్య | పరిష్కారం |
| --- | --- |
| **స్త్రీ ప్రసవించినది కాని రక్తం చూడలేదు?** | ఆమెపై బాలింత స్త్రీలకు సంబంధించిన ఆదేశాలే వర్తించును. ఆమెపై గుస్ల్ కూడా విధిగా లేదు. ఆ స్థితిలో ఆమె ఉపవాస స్థితిలో ఉంటే అది భంగం కాదు. |
| **ఆమె ప్రసవ సూచనలు చూస్తే?** | ప్రసవానికి కొంత సమయం ముందే రక్తం గాని, లేదా ద్రవ పదార్థం గానీ చూస్తే అది నిఫాస్ కాదు, ఇస్తిహాజా అగును. |
| **ప్రసవ సందర్భంలో వచ్చే రక్తం?** | ఇది నిఫాస్ రక్తం, శిశువు బైటికి కొంచెం వచ్చినా, రాక పోయినా సరే. ఈ సందర్భంలో ఏ నమాజులు సమయాలు దాటాయో వాటిని ఖజా చేసే అవసరం లేదు. |
| **నిఫాస్ దినాల లెక్క ఎప్పటి నుండి ఆరంభించాలి?** | తల్లి గర్భం నుండి శిశువు సంపూర్ణంగా భూమిపై పడిన తర్వాత. |
| **నిఫాస్ యొక్క కనిష్ట సమయం?** | **కనిష్ట హద్దు లేదు,** ప్రసవించిన తర్వాత నిఫాస్ మొదలై, వెంటనే రక్తం ఆగిపోతే ఆమె స్నానం చేయడం, నమాజులు పాటించడం విధిగా ఉంది, 40 రోజులు పూర్తి కావాలని వేచి చూడకూడదు. |
| **నిఫాస్ గరిష్ట సమయం?** | 40 రోజులు, అంతకంటే ఎక్కువ అయితే దాని గురించి పట్టించుకోకుండా గుస్ల్ చేయాలి, నమాజులు పాటించాలి, కాని మళ్ళీ గర్భం దాల్చక ముందు రక్తం వచ్చే దినాలు హైజ్ దినాలని గుర్తించాలి. అలాంటప్పుడు అది హైజ్ రక్తం అగును. |
| **ఒకేసారి ఇద్దరు లేదా ఎక్కువ పిల్లలు జన్మిస్తే?** | మొదటి శిశువు జన్మించినప్పటి నుండి నిఫాస్ దినాల లెక్క మొదలగును |
| **గర్భం పోవడం వల్ల వచ్చే రక్తం?** | 80 రోజుల్లో లేదా అంతకు ముందు గర్భం పోవడం వలన వచ్చే రక్తం ఇస్తిహాజా, ఒకవేళ 90 రోజుల్లో అయ్యాక రక్తం వస్తే అది నిఫాస్. ఒకవేళ 80 మరియు 90 రోజుల మధ్య ఉంటే మానవరూపం సంపూర్ణం అయిందా లేదా అనే దానిని బట్టి తీర్పు జరుగును. మానవరూపం దాల్చిన తర్వాత గర్భపాతం జరుగుతే అది నిఫాస్ అవుతుంది, మానవరూపం దాల్చక ముందు జరుగుతే ఇస్తిహాజా అవుతుంది. |
| **40 రోజుల మధ్యలోనే పరిశుభ్రం అయి మళ్ళీ 40 రోజులు పూర్తికాక ముందే రక్తం రావడం మొదలైతే?** | 40 రోజుల మధ్యలో పరిశుభ్రమయితే అది పరిశుభ్రమే అనబడును అప్పుడు బాలింత స్త్రీ స్నానం చేసి నమాజు చేయాలి, 40 రోజులు పూర్తి కాక ముందు మళ్ళీ రక్తం వస్తే 40 రోజులు పూర్తయ్యే వరకు ఆమె నిఫాస్ ఆదేశాలు పాటించాలి. |

**జాగ్రత్తలు:** ❋ ఇస్తిహాజాలో ఉన్న స్త్రీ నమాజు చేయడం విధిగా ఉంది, అయితే ఆమె ప్రతి నమాజుకు కొత్తగా వుజూ చేయాలి. ❋ హైజ్, నిఫాస్ లో ఉన్న స్త్రీ సూర్యస్తమయానికి ముందు పరిశుభ్రమయితే ఆ రోజు యొక్క జొహ్ర్ మరియు అస్ర్ నమాజులు చేసుకోవాలి. ఉషోదయానికి ముందు పరిశుభ్రమయితే ఆ రాత్రిలోని మగ్రిబ్, ఇషాలు చేయాలి. ❋ ఒక నమాజు సమయం ప్రవేశించిన తర్వాత ఎవరికైనా ఆ నమాజు చేయక ముందే హైజ్ లేదా నిఫాస్ మొదలయితే పరిశుభ్రమయిన తర్వాత ఆమె ఆ నమాజును ఖజా చేయడం తప్పనిసరేమీ కాదు. ❋ హైజ్ లేదా నిఫాస్ తర్వాత స్నానం చేసేటప్పుడు తల వెంట్రుకలు విప్పడం విధిగా ఉంది, కాని గుస్లె జనాబత్ సమయంలో విప్పడం విధిగా లేదు. ❋ ఇస్తిహాజాలో ఉన్న భార్యతో సంభోగం చేయడం అసహ్యకరం, అయితే మరీ అంతగా అవసరం ఉన్నప్పుడు పరవాలేదు. ❋ హైజ్ తర్వాత స్నానం చేసిన స్త్రీ ఇస్తిహాజాలో ఉంటే, ఇస్తిహాజా రక్తం ఆగే వరకు ప్రతి నమాజుకు కొత్తగా వుజూ చేయాలి. ❋ హజ్ ఉమ్రాలు నెరవేర్చుటకు, రమజాను ఉపవాసాలు పూర్తి చేయుటకు తాత్కాలికంగా హైజ్ ను ఆపడానికి మందు ఉపయోగించవచ్చు, అయితే ఆ మందు నష్టపరచకుండా ఉండడం ముఖ్య షరతు.

# ఇస్లాంలో స్త్రీల స్థానం

దైవవిశ్వాసం మరియు ఆచరణలకు ప్రతిఫలంగా లభించే పుణ్యంలో మరియు అల్లాహ్ వద్ద ఘనతలో స్త్రీలు పురుషులతో సమానం. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చెప్పారుః **స్త్రీలు పురుషుల్లాంటి వారే. (అబూదావూద్ 236).** ఆమె తన హక్కును కోరడం, లేదా ఆమెపై జరుగుతున్న దౌర్జన్యాన్ని అడ్డుకోవడం ఆమె స్వంత హక్కు. ఎందుకనగా ధార్మిక ఆదేశాలు స్త్రీలకు పురుషులకు ఏకంగా ఉద్దేశించి చెప్పబడినవి, ఇద్దరికి వేర్వేరు అని స్పష్టంగా వచ్చిన ఆదేశాలు తప్ప, అయితే అవి చాలా చాలా తక్కువున్నాయి. ఎందుకంటే ఇస్లాం ధర్మం సృష్టిపరంగా, శక్తిసామర్ధ్యాల పరంగా స్త్రీపురుషుల కొరకు వారి వారి ప్రత్యేకతలను ఒప్పుకుంటుంది. అల్లాహ్ చెప్పాడుః **ఏమిటి, పుట్టించిన ఆయననే ఎరుగకుండా ఉంటాడా? మరి ఆయనైతే సూక్ష్మగ్రాహి, సర్వాన్నీ కని పెట్టుకుని ఉన్నవాడు.** (ముల్క్ 67:14). స్త్రీల పనులు వారి ప్రత్యేకతల ప్రకారమున్నాయి, పురుషుల పనులు వారి ప్రత్యేకతల ప్రకారమున్నాయి. ఒకరి ప్రత్యేకతల్లో మరొకరు జోక్యం చేసుకోవడం వల్ల జీవన సమతూల్యత చెడిపోతుంది. అంతేకాదు స్త్రీ ఇంట్లో ఉండి కూడా పురుషునితో సమానమైన పుణ్యం సంపాదించగలుగుతుంది. అస్మా బిన్తె యజీద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చింది అప్పుడు ఆయన తమ సహచరుల మధ్యలో ఉన్నారు, ఆమె ఇలా అన్నదిః నా తల్లిదండ్రులు మీకోసం అర్పితమవుగాక! నేను స్త్రీల వైపు నుండి మాట్లాడడానికి వచ్చాను, నేను మీకు అర్పితమవుగాక! విశ్వంలోని తూర్పు పడమరల్లో ఉన్న ఏ స్త్రీగాని నేను మీ వద్దకు వచ్చిన విషయం విన్నా వినక పోయినా ఆమె అభిప్రాయం నా అభిప్రాయం లాంటిదే ఉంటుంది. నిశ్చయంగా అల్లాహ్ మిమ్మల్ని పురుషుల వైపునకు మరియు స్త్రీల వైపునకు సత్యధర్మ ప్రచారం కోసం పంపాడు, మేము మిమ్మల్ని మరియు మిమ్మల్ని పంపిన ఆరాధ్యుడిని విశ్వసించాము, మేము స్త్రీలము పర్దాలో మరియు ఇండ్లళ్ళో పరిమితమై ఉన్నాము, మీ ఇండ్లళ్ళో కూర్చొని ఉన్నాము, మీ కోరికలు పూర్తి చేయటకున్నాము, మీ సంతానాన్ని మోసుకుంటూ ఉన్నాము, మరి పురుషులైన మీకు మాపై శ్రేష్ఠతివ్వబడినది, జుమా నమాజు మరియు సామూహిక నమాజుల్లో, వ్యాధిగ్రస్తులను పరామర్శించడంలో, శవాల వెంట వెళ్ళడంలో, ఒక హజ్ తర్వాత మరో హజ్ చేయడంలో, ఇంకా ఇంతకంటే ఎక్కువ ఘనత గల జిహాద్ ఫీ సబీలిల్లాహ్ విషయంలో, మీలో ఎవరైనా పురుషుడు హజ్ లేదా ఉమ్రా లేదా సరిహద్దుల రక్షణ కొరకు వెళ్ళినప్పుడు మీ ఆస్తుపాస్తులను కాపాడతాము, మీ దుస్తులు కుడుతాము, మీ సంతానాన్ని పోషిస్తాము, అయితే మీరు పొందే పుణ్యంలో మేము పాలు పంచుకోమా ప్రవక్తా? ప్రవక్త తమ పూర్తి ముఖముతో సహచరుల వైపుకు మరలి, ఇలా అన్నారుః **మీరు ఎప్పుడైనా తన ధార్మిక విషయంలో ఇంత మంచి విధంగా ప్రశ్నిస్తున్న స్త్రీ మాట విన్నారా?** ప్రవక్తా! ఒక స్త్రీ ఇంతటి భాగ్యం పొందుతుందని కూడా మేమెప్పుడూ అనుకోలేదు, ఊహించనూ లేదు. మళ్ళీ ప్రవక్త ఆమె వైపునకు మరలి ఇలా అన్నారుః **ఓ స్త్రీ! నీవు వెనుతిరిగి వెళ్ళి, నీ వెనక ఉన్న స్త్రీలకు తెలియజేయుః మీలో ఎవరు తమ భర్త పట్ల సద్వర్తనతో మెలుగుతారో, ఆయనను సంతోష పెడతారో, ఆయనకు అనుకూలమైన విధంగా మసలుకుంటారో అలాంటి వారికి ఆ పుణ్యాలన్నీ లభిస్తాయి.** ఆ స్త్రీ సంతోషంతో లాఇలా ఇల్లల్లాహ్, అల్లాహు అక్బర్ అంటూ వెనుదిరిగింది. (బైహఖీ ఫీ షుఅబిల్ ఈమాన్). అంతేకాదు తన పక్కనున్న బంధువు స్త్రీకి మేలు చేయడం వల్ల

ఆమెకు గొప్ప పుణ్యం లభించును అని ఇస్లాం చెప్పింది. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చెప్పారుః **ఎవరు తన ఇద్దరి బిడ్డలపై లేదా చెల్లెల్లపై లేదా బంధుత్వంలోని ఇద్దరి స్త్రీలపై అల్లాహ్ వారికి సరిపోయేంత వరకు లేదా ఆయన తన దయతో వారిద్దరిని ఇతరుల అవసరం లేనివారిగా చేసే వరకు నఫఖ సదుద్దేశం (అల్లాహ్ మాత్రమే అంగీకరించాలన్న సత్సంకల్పం)తో ఖర్చు చేస్తే వారిద్దరూ అతను నరకంలో పోకుండా అడ్డుగా ఉంటారు.** (ముస్నద్ అహ్మద్ 26516, తబ్రాని కబీర్ 938, సహీహుత్తర్గీబ్ 1974).

## స్త్రీలకు సంబంధించిన కొన్ని ఆదేశాలు

✱ తనకు మహ్రమ్[1] కాని స్త్రీతో ఏకాంతంలో ఉండడం పురుషునిపై నిషిద్ధంగా ఉంది. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చెప్పారుః **ఏ పురుషుడు ఏ స్త్రీతో ఏకాంతంలో ఉండకూడదు, కాని ఆమె మహ్రమ్ వెంట ఉండడం తప్పనిసరి.** (బుఖారి 5233, ముస్లిం 1341).

✱ స్త్రీ మస్జిదులో నమాజు చేయవచ్చును. అందువల్ల ఏదైనా సంక్షోభం ఏర్పడితే పరవాలేదు. హజ్రత్ ఆయిషా రజియల్లాహు అన్హా చెప్పారుః స్త్రీలు ఏమేమి నూతన విషయాలు మొదలుపెట్టారో అవి గనక ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చూసి ఉంటే ఆయన తప్పక స్త్రీలను మస్జిదులకు రావడం వారించేవారు ఏలాగైతే బనీ ఇస్రాఈల్ స్త్రీలు వారించబడ్డారో. (బుఖారి 869, ముస్లిం 445). పురుషులకు మస్జిదులో నమాజు చేస్తే ఎలా రెట్టింపు పుణ్యాలు లభిస్తాయో అలాగే స్త్రీ తన ఇంట్లో నమాజు చేస్తే లభిస్తుంది. ఒక స్త్రీ ప్రవక్త వద్దకు వచ్చి, ప్రవక్తా! నేను మీ వెనక నమాజు చేయాలని కోరుతున్నాను అని అన్నది, ప్రవక్త అన్నారుః **నాకు తెలిసింది నీకు నా వెనక నమాజు చేయాలన్న కోరిక ఉంది, అయితే నీవు నీ 'బైత్'లో చేసే నమాజు 'హుజ్ర'లో చేసే నమాజు కన్నా శ్రేష్ఠమైనది, నీవు నీ 'హుజ్ర'లో చేసే నమాజు నీ 'దార్'లో చేసే నమాజు కన్నా మేలైనది, నీవు నీ 'దార్'లో చేసే నమాజు నీ జాతివారి (బస్తీ)లో ఉన్న మస్జిదులో చేసే నమాజు కన్నా ఉత్తమమైనది మరియు నీ జాతివారి మస్జిదులో చేసే నమాజు నా మస్జిదులో చేసే నమాజు కన్నా శ్రేష్ఠమైనది. (బైత్ హుజ్ర కంటే చిన్నది, హుజ్ర దార్ కంటే చిన్నది).** (ముస్నద్ అహ్మద్ 27090). మరో సందర్భంలో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చెప్పారుః **స్త్రీల ఉత్తమమైన మస్జిద్ వారి ఇంటిలోని మరీ లోపలి భాగం.** (ముస్నద్ అహ్మద్ 26543).

✱ మహ్రమ్ లేనిదే స్త్రీపై హజ్ ఉమ్రాలు కూడా విధి కావు, మహ్రమ్ లేనిదే ప్రయాణం కూడా చేయరాదు. దీనికి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ హదీసుః **ఏ స్త్రీ అయినా మూడు రాత్రుల ప్రయాణం చేయవలసి వస్తే ఆమె వెంట తప్పక మహ్రమ్ ఉండాలి. (ముస్లిం 827).**

✱ సమాధుల, శ్మశానవాటిక దర్శనానికి వెళ్ళడం మరియు శవం వెనక పోవడం స్త్రీలపై

---

[1] ఎల్లకాలం ఏ బంధువులు ఒక స్త్రీని వివాహమాడడం నిషిద్ధమో వారు ఆ స్త్రీకి మహ్రమ్ అవుతారుః తండ్రి, తాత పై వరకు. కొడుకు, మనమడు క్రింది వరకు, సోదరుడు అతని కొడుకులు, సోదరీ కొడుకులు, తండ్రి సోదరులు, తల్లి సోదరులు, భర్త తండ్రి, ఇంకా పైవరకు. భర్త కొడుకు, ఇంకా క్రింది వరకు, పాల సంబంధమైన తండ్రి, కొడుకు, సోదరుడు. కూతురు భర్త, తల్లి భర్త. (ఇంకా పై వరకు అంటే ముత్తాతలు, క్రింది వరకు అంటే మునిమనములు వగైరా).

నిషేధించబడింది, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ ఆదేశానుసారం: **సమాధుల, శ్మశానవాటికను దర్శించే స్త్రీలపై అల్లాహ్ యొక్క శాపం ఉంది. (బైహఖీ కుబ్రా).** ఉమ్మె అతియా రజియల్లాహు అన్హా చెప్పారుః జనాజాల వెంట వెళ్ళడం నుండి మమ్మల్ని వారించబడినది కాని మరీ అంత తీవ్రంగా వారించబడలేదు. (బుఖారి 127, ముస్లిం 938).

✱ స్త్రీ తన తల వెంట్రుకల్లో ఏ రంగు అయినా పెట్టుకోవచ్చు, అయితే పెళ్ళి చూపులకు వచ్చేవారిని మోసగించుటకు నల్లటి రంగు ఉపయోగించడం మక్రూహ్.

✱ఆస్తిలో స్త్రీకి రావలసిన హక్కు (వాట) తప్పక ఆమెకు ఇవ్వాలి, ఇవ్వకుండా ఉండడం నిషిద్ధం. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చెప్పారుః **ఎవరు తన వారసుని హక్కును కాజేస్తాడో అల్లాహ్ ప్రళయదినాన స్వర్గంలో అతనికి తన హక్కు దొరక్కుండా చేస్తాడు.**

✱ భార్యకు తప్పనిసరిగా అవసరమున్న కూడు, గూడు, వస్త్రాల్లాంటివన్నీ ఒక సముచిత పద్ధతిలో, తన శక్తిపరంగా సమకూర్చడం భర్తపై విధిగా ఉంది. అల్లాహ్ ఇలా ఆదేశించాడుః **స్థోమత ఉన్నవాడు తన స్థోమతకు తగ్గట్టుగా ఖర్చుచేయాలి. మరెవరికయితే అతని ఉపాధి కుదించబడిందో, అతను అల్లాహ్ తనకు ప్రసాదించిన దానిలో నుంచి (తన స్థాయికి తగ్గట్టుగానే) ఖర్చు పెట్టాలి.** (తలాఖ్ 65:7). ఏ స్త్రీకి భర్త లేడో, ఆమె తండ్రి, లేదా సోదరుడు లేదా కొడుకుపై ఆమె యొక్క బాధ్యత విధిగా ఉంటుంది. ఆమెకు ఏ బంధువు లేనప్పుడు ప్రజలందరూ ఆమె ఖర్చు వెల్లదీయడం ఈ హదీసు ఆధారంగా అభిలషణీయం: **విధవ మరియు నిరుపేదల మేలు కొరకు పరితపించేవాడు అల్లాహ్ మార్గంలోని ముజాహిద్ లాంటివాడు, లేదా పగలు ఉపవాసం ఉండే మరియు రాత్రిళ్ళు తహజ్జుద్ చేస్తూ ఉండేలాంటివాడు.** (బుఖారి 6006, ముస్లిం 2982).

✱ స్త్రీ వద్ద ఉన్న చంటిపాప రక్షణ బాధ్యత ఆమెపైనే ఉండును, అయితే ఖర్చులు తండ్రిపై ఉండును, అతను ఆ బాబు ఆమె వద్ద ఉన్నంత వరకు ఆమెకు ఖర్చులు ఇస్తూ ఉండెను.

✱ స్త్రీ ముందుకేసి పురుషులకు సలాం చేయకూడదు, ప్రత్యేకంగా ఆమె యౌవనంలో ఉన్నప్పుడు లేదా ఏదైనా చెడుకు దారి తీస్తుందన్న భయం ఉన్నప్పుడు.

✱ స్త్రీ ప్రతి వారం మర్మాంగ, చంక వెంట్రుకలు తీయుట మరియు గోళ్ళూ తీయుట అభిలషణీయం. నలభై రోజులు దాటినా తీయకపోవడం మక్రూహ్.

✱ ముఖుపై ఉన్న వెంట్రుకలు ప్రత్యేకంగా కనుబొమ్మల మీద ఉండే వెంట్రుకలు తీయడం నిషిద్ధం (హరాం), దీనికి ఆధారం ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ హదీసుః **కనురెప్పల వెంట్రుకలు తీసే మరియు తీయించుకునే స్త్రీలను అల్లాహ్ శపించాడు.** (ముస్లిం 2125).

✱సంతాపం: శవం ఎవరిదయినా సరే మూడు రోజులకంటే ఎక్కువ సంతాపం ప్రకటించడం నిషిద్ధం, కేవలం తన భర్త తప్ప. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చెప్పారు: **అల్లాహ్ మరియు ప్రళయదినాన్ని విశ్వసించే స్త్రీ తన భర్త తప్ప మరణం తప్ప ఏ మృతి పట్ల కూడా మూడు రోజులకంటే ఎక్కువ సంతాపం ప్రకటించకూడదు. భర్త చనిపోయినప్పుడు నాలుగు నెలల పది రోజులు శోకం పాటించవలెను.** (బుఖారి1280, ముస్లిం 1490). కనుక తన భర్త మరణించినప్పుడు ఆమె నాలుగు నెలల పది దినాల శోకం పాటించడం విధిగా ఉంది. సంతాపం పాటించే రోజుల్లో సింగారించుకోవడం, కుంకుమపువ్వు సువాసన (saffron) పూసుకోవడం, నగలు వేసుకోవడం, కనీసం ఉంగురమైనా మరియు ఎరుపు, పసుపు రంగుల్లాంటి సింగారంలో ఉపయోగపడే దుస్తులు ధరించవద్దు, ఇంకా మైదాకు పెట్టుకోవడం, మేకప్ చేసుకోవడం, నల్లని లేదా వేరే సువాసన కలసిన రంగులతో

కాటిక పూసుకోవడం లాంటివి చేయకూడదు. అయితే గోళ్ళు, తీయబడే వెంట్రుకలు తీయడం, స్నానం చేయడం యోగ్యమే. నలుపు రంగు లాంటి ఏదైనా ప్రత్యేక రంగు గల డ్రెస్స్ వేసుకొని ఉండాలన్న నిర్ణయం లేదు. భర్త చనిపోయేటప్పుడు ఆమె ఏ ఇంట్లో ఉండెనో ఆ ఇంట్లోనే తన ఇద్దత్ (భర్త చనిపోయిన తర్వాత సంతాపంలో గడిపే) రోజులు గడపాలి. ఏదైనా అవసరం తప్ప వేరే చోటికి వెళ్ళకూడదు. అత్యవసరం తప్ప ఇంటి నుండి వెళ్ళకూడదు, అది కూడా పగటి పూట మాత్రమే.

✱ మరీ గత్యంతరం లేని పరిస్థితిలో తప్ప తల వెంట్రుకలు తీయకూడదు. పురుషులతో పోలిక లేకుండా తల వెంట్రుకలు కత్తిరించవచ్చును. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా చెప్పారుః **పురుషుల పోలికలను అనుసరించే స్త్రీలను ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం శపించారు.** (తిర్మిజి 274). అలాగే అవిశ్వాసుల పోలిక వహించరాదు. ఈ హదీథు ఆధారంగా: **ఎవరు ఎవరి పోలిక వహిస్తారో వారు వారితోనే ఉంటారు.** (అబూదావూద్ 4031).

✱ స్త్రీ తన ఇంటి నుండి బైటికి వెళ్ళినప్పుడు ఓణ్ణి వేసుకొని తన పూర్తి శరీరాన్ని కప్పుకొనుట విధిగ ఉంది, అయితే ఆ ఓణ్ణిలో ఈ షరతులుండాలి: **1)** అది పూర్తి శరీరాన్ని కప్పి ఉండాలి. **2)** అది స్వయంగా ఓ సుంగారంగా ఉండకూడదు అంటే ప్రజల్ని ఆకర్శించేదిగా ఉండకూడదు. **3)** లోపలి భాగం కనబడకుండా ఉండే అంతటి మందంగా ఉండాలి.

**4)** బిగుతుగా ఉండకుండా వదులుగా ఉండాలి. **5)** సువాసన పూసినదై ఉండకూడదు.

**6)** పురుషుల వస్త్రాల మాదిరిగా ఉండకూడదు. **7)** అవిశ్వాస స్త్రీల వస్త్రాల్లాంటివిగా కూడా ఉండకూడదు. **8)** పేరుప్రఖ్యాతలు కలిగించే, పొందే డ్రెస్స్ కూడా కాకూడదు. మనిషి లేదా పశువు చిత్రాలు ఉన్న వస్త్రాలు నిషిద్ధం. అలాంటి చిత్రాలను వేలాడదీయడం, గోడలకు అంటించడం మరియు వాటిని అమ్మడం కూడా నిషిద్ధమే.

**స్త్రీ ఇతరులతో పర్దా చేసే విషయంలో మూడు రకాలుః**

**1)** భర్త: ఇతను తన భార్య శరీరంలోని ఏ భాగమైనా చూడవచ్చు.

**2)** స్త్రీలు మరియు మహ్రమ్ లు : వీరి ముందు సామాన్యంగా దాచి ఉంచలేనివి అంటే ముఖం, వెంట్రుకలు, మెడ, చేతులు, మోచేతులు మరియు కాళ్ళు లాంటి భాగాలు కనబడితే పరవాలేదు. **3)** ఇక ఇతర పురుషులు ఆమె ఏ భాగాన్నీ చూడలేరు. పెళ్ళి చూపులు, చికిత్స లాంటి మరీ గత్యంతరం లేని స్థితిలో తప్ప. ఎందుకనగా స్త్రీ చెడుకు గురి అయ్యేది లేదా స్త్రీ వల్ల చెడుకు గురి అయ్యేది ఆమె ముఖం ద్వారానే. ఫాతిమా బిన్తె ముంజిర్ రజియల్లాహు అన్హా చెప్పిందిః మేము పరపుషులతో మా ముఖాలను కప్పి ఉంచే వారము. (హాకిం). హజ్రత్ ఆయిష రజియల్లాహు అన్హా చెప్పారుః మేము ప్రవక్త వెంట ఇహ్రాం స్థితిలో ఉన్నప్పుడు గుర్రపు సవారులు మా నుండి దాటుతూ వెళ్ళేవారు, ఎప్పుడైతే వారు మాకు దగ్గరయ్యేవారో మాతో ఉన్న స్త్రీలు తమ ఓణ్ణి తల పై నుండి ముఖముపై వేసుకునేవారు, మమ్మల్ని దాటి వెళ్ళిన తర్వాత ముఖము తెరిచేవారు. (అబూదావూద్).

✱ **ఇద్దత్ (గడువు కాలం):** కొన్ని రకలున్నాయిః **1) గర్భిణి:** గర్భిణి స్త్రీకి భర్త విడాకులిచ్చినా, లేదా భర్త చనిపోయినా ఆమె ప్రసవించే వరకు ఆమె గడువు కాలం (ఇద్దత్) ఉండును. **2) గర్భంతో లేని స్త్రీ యొక్క భర్త చనిపోతే:** ఆమె గడువు నాలుగు

నెలల పది రోజులు. **3) హైజ్ వచ్చే స్త్రీ విడాకులు పొందితే:** మూడు హైజుల వరకు ఆమె ఇద్దత్, అంటే మూడవ హైజ్ వచ్చి పరిశుభ్రం అయ్యాక ఇద్దత్ పూర్తవుతుంది.

**4) హైజ్ రాని స్త్రీ:** మూడు నెలల గడువు. తలాఖె రజ్ఈ (ఒకటవ, లేదా రెండవ సారి విడాకులు పొందిన స్త్రీ) ఇద్దత్ లో ఉన్న స్త్రీ తన ఇద్దత్ రోజులలో భర్త వెంటనే ఉండాలి, ఆ సందర్భంలో భర్త ఆమెను తనిష్టాను సారం చూడవచ్చు, ఆమెతో ఏకాంతంలో గడపవచ్చు, బహుశా అల్లాహ్ వారి మధ్య ప్రేమ కుదుర్చవచ్చు. ఒకటవ లేదా రెండవ విడాకులిచ్చిన తర్వాత తిరిగి భార్యగా చేసుకొనుటకు భార్య ఇష్టం అవసరం లేదు –అయితే ఇది తలాఖ్ రజ్ఈ ఉండడం తప్పనిసరి- అయితే నేను తిరిగి భార్యగా ఉంచుకున్నాను అని అంటే లేదా ఆమెతో సంభోగం చేస్తే ఆమె భార్యగా అయిపోతుంది.

*స్త్రీ స్వయంగా తన వివాహం చేసుకోరాదు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చెప్పారుః **ఏ స్త్రీ తన యజమాని (బాధ్యుని) అనుమతి లేకుండా తన వివాహం స్వయంగా చేసుకుంటుందో ఆమె ఆ వివాహం కానట్లే. (అబూదావూద్, తిర్మిజి).**

*స్త్రీ తన వెంట్రుకల్లో వేరే వెంట్రుకలను కలపకూడదు అంటే సవరాలు పెట్టుకోకూడదు, తన శరీరంలో పచ్చబొట్లు పొడిపించుకోకూడదు, ఇవి రెండు ఘోరపాపాల్లో లెక్కించబడతాయి. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ హదీథ్ ఆధారంగా: **సవరాలు పెట్టే మరియు పెట్టించుకునే స్త్రీలను మరియు పచ్చబొట్లు పొడిచే, పొడిపించుకునే స్త్రీలను అల్లాహ్ శపించాడు.** (బుఖారి 5933, ముస్లిం 2124).

* ఎలాంటి కారణం లేకుండా స్త్రీ తన భర్తతో విడాకులు కోరడం నిషిద్ధం (హరాం). ప్రవక్త ఈ హదీథు అనుసారం: **ఏ స్త్రీ తన భర్తతో అకారణంగా విడాకులు కోరుతుందో ఆమెపై స్వర్గపు సువాసన కూడా నిషిద్ధముంది.** (అబూదావూద్2226).

*ప్రతి మంచి విషయంలో భార్య భర్త మాట వినాలి, ప్రత్యేకంగా పడకపై పిలిచినప్పుడు, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చెప్పారుః **భర్త తన భార్యను పడకపై పిలిచనప్పుడు రావటానికి ఆమె నిరాకరిస్తే, అందువల్ల అతను ఆమెపై కోపంగా ఆ రాత్రి గడిపితే, తెల్లారే వరకు దైవదూతలు ఆమెపై శాపం కురిపిస్తూ ఉంటారు.** (బుఖారి 3237, ముస్లిం 1436).

*స్త్రీ ఏ దారి గుండా పోతుందో ఆ దారిలో పరపురుషులుంటారు అని తెలిసి ఉండీ సువాసన పూసుకొని వెళ్ళడం నిషిద్ధం. దీనికి ఆధారం, ప్రవక్త (స) యొక్క ఈ హదీథు: **స్త్రీ సువాసన పూసుకొని, వారు ఆమె సువాసన ఆఘ్రాణించాలని పురుషుల ముందు నుండి దాటితే ఆమె అలాంటి స్త్రీ అలాంటి స్త్రీ (అంటే ఆమె వ్యభిచారిని లాంటిది అని).** (అబూదావూద్ 4173).

# నమాజు

**అదాన్ మరియు ఇఖామత్** స్థానికంగా ఉన్న పురుషులపై ఫర్జె కిఫాయ (అంటే అక్కడి జమాఅత్ వాళ్ళలో ఎవరైనా ఒకరు అదాన్, ఇఖామత్ ఇస్తే ఇతరులపై ఏ పాపం రాదు, ఏ ఒక్కరూ ఇవ్వకుంటే అందరూ పాపాత్ములవుతారు). ఒంటరిగా ఉన్నవారి కొరకు మరియు ప్రయాణికుల కొరకు ఇవి సున్నత్. స్త్రీలకు మక్రూహ్. నమాజు సమయం ప్రవేశించక ముందే అదాన్ ఇవ్వడం సరియైన పద్ధతి కాదు, యోగ్యం కాదు. అయితే ఫజ్ర్ కు (ముందు తహజ్జుద్ గురించి) ఇచ్చే అదాన్ అర్ధ రాత్రి తర్వాత ఇవ్వడం సరియైన విషయమే.

**నమాజు నిబంధనలు (షరతులు):**

1) ఇస్లాం. 2) బుద్ధి జ్ఞానాలు. 3) వివక్షత జ్ఞానం. 4) శక్తి ఉన్నప్పుడు వుదూ చేసుకోవడం. 5) నమాజు సమయం ప్రవేశించడం. నమాజు సమయాలు: జొహ్రా నమాజు సమయం: మిట్టమధ్యానం తర్వాత పొద్దు వాలినప్పటి నుండి ప్రతీ వస్తువు నీడ దానంత అయ్యే వరకు. అస్ర్ నమాజు సమయం: ప్రతీ వస్తువు నీడ దానంత అయినప్పటి నుండి ప్రతి వస్తువు నీడ దాని రెండింతలు అయేంత వరకు, ఇది ఉత్తమ సమయం. అయితే సూర్యాస్తమయం వరకు గత్యంతరం లేని సమయం. మగ్రిబ్ నమాజు సమయం: సూర్యాస్తమయమైనప్పటి నుండి ఎర్రని కాంతులు కనుమరుగయ్యే వరకు. ఇషా నమాజు సమయం: ఎర్రని కాంతులు మరుగైన మరుక్షణం నుండీ అర్ధ రాత్రి వరకు ఉత్తమ సమయం, ఫజ్ర్ (ఉషోదయం) వరకు గత్యంతరం లేని సమయం. ఫజ్ర్ నమాజు సమయం: ఉషోదయము నుండి సూర్యోదయము ముందు వరకు. 6) అచ్ఛాదానం[1]. 7)వస్త్రాల్లో, శరీరంలో మరియు నమాజు చేసే చోట సాధ్యమైనంత వరకు నజాసత్ ఉండకుండా జాగ్రత్తపడాలి.

8) సాధ్యమైనంత వరకు ఖిబ్లా దిశలో ఉండాలి. 9) నియ్యత్ (సంకల్పం).

నమాజులోని రుకున్లు: పద్నాలుగు రుకున్లున్నాయి: 1) శక్తి ఉన్నప్పుడు ఫర్జ్ నమాజు నిలబడి చేయటం. 2) తక్బీరె తహ్రీమ. 3)ప్రతి రకాతులో సూరె ఫాతిహా పఠించడం.4) ప్రతీ రకాతులో రుకూ చేయడం.5) రుకూ నుండి నిలబడటం.6) రుకూ నుండి నిలబడిన తర్వాత నిటారుగా నెమ్మదిగా ఉండడం. 7) ప్రతీ రకాతులో రెండుసార్లు ఏడు అంగాలపై సజ్దా చేయడం. 8) రెండు సజ్దాల మధ్యలో కూర్చోవడం. 9) చివరి తషహ్హుద్.10) దాని కొరకు కోర్చోవడం 11) చివరి తషహ్హుద్ లో దరూదె షరీఫ్ చదవడం (అల్లాహుమ్మ సల్లి అలా ముహమ్మద్.....). 12) సలాం తింపడం. 13) నమాజులోని రుకూ, సజ్దా మొదలైన

---

[1] **ఔర:** మనిషి మర్మావయవాలు మరియు దేనిని బహిరంగ పర్చడంలో సిగ్గుపడతాడో దానిని ఔర అంటారు. అయితే ఏడు సంవత్సరాల అబ్బాయి రెండు మర్మవయవాలు ఔరలోకి వస్తాయి, కాని అతను పది సంవత్సరాలకు చేరుకుంటే నాబి నుండి మోకాళ్ళ వరకు ఔరలోకి వస్తుంది. ఇక స్వతంత్రురాలైన ప్రాజ్ఞ వయస్సుకు చేరిన స్త్రీ పూర్తి శరీరం నమాజులో ఔర. కేవలం ఆమె ముఖం తప్ప, నమాజులో ముఖం కప్పియుంచడం అసహ్యకరం, కాని పరపురుషుల ఎదుట తప్పక పర్ద చేయాలి. ఆమె నమాజ్ చేయునప్పుడు లేదా తవాఫ్ చేయునప్పుడు ఆమె శరీరంలోని ఏదైనా భాగం ఉదాహరణకు చేతులు తెరచి ఉండడం వల్ల ఆమె ఆ ఇబాదత్ వృధా అవుతుంది, ఆ ఆరాధన సహీహ్ కాదు. **ఔర ముగల్లజ** అంటే మలమూత్ర మార్గాలు. నమాజే కాకుండా ఇతర సందర్భాల్లో కూడా వాటిపై ఎవరి దృష్టిపడకుండా కాపాడుకోవడం తప్పనిసరి. మరీ అత్యవసర సందర్భం తప్ప చీకటిలో గాని, ఏకాంతంలో గానీ ఆ స్థలాన్ని తెరచి ఉంచడం మక్రూహ్.

ఆచరణలన్నింటినీ నిదానంగా, ప్రశాంతంగా నెరవేర్చడం. 14) ప్రతి రుకున్ నెరవేర్చడంలో క్రమపద్ధతిని పాటించడం.

**పై రుకున్లు నెర వేర్చనిదే నమాజు సహీహ్ కాదు, వాటిలో ఏ ఒక్కటైనా తెలిసిగాని, మరచిపోయిగాని వదలినచో ఆ రకాతు వ్యర్థమైనట్లే.**

**నమాజులోని వాజిబ్ ఆచరణలు:** ఎనిమిది ఉన్నాయి: 1) తక్బీరె తహ్రీమా తప్ప మిగిలిన తక్బీర్లన్నీ. 2) రుకూలో కనీసం ఒక్కసారి సుబ్ హాన రబ్బియల్ అజీం అనడం. 3) ఇమాం మరియు ఒంటరిగా నమాజు చేయు వ్యక్తి సమిఅల్లాహు లిమన్ హమిదహ్ అనడం. 4) రుకూ నుండి నిలబడి రబ్బనా లకల్ హంద్ అనడం. 5) సజ్దాలో కనీసం ఒక్కసారి సుబ్ హాన రబ్బియల్ అలా అనడం. 6) రెండు సజ్దాల మధ్యలో రబ్బిగ్ ఫిర్లీ అనడం. 7) మొదటి తషహ్హుద్ చదవడం. 8) తషహ్హుద్ చదివేందుకు కూర్చోవడం.

**ఈ వాజిబాతులు ఎవరైనా తెలిసి వదిలేస్తే అతని నమాజు వ్యర్థమవుతుంది, ఒకవేళ మరచిపోయి వదిలేస్తే సజ్దయే సహూహ్ చేయాలి**

**నమాజులోని సున్నతులు:** కొన్ని పలుకులున్నాయి మరికొన్ని ఆచరణలు ఉన్నాయి. అయితే ఎవరైనా వాటిలో ఏ ఒక్కటైనా కావాలని వదిలి వేస్తే నమాజు వ్యర్థం కాదు.

**పలుకుల్లోని సున్నతులు:** దుఆయె ఇస్తిఫ్తాహ్ చదవడం,అఊజు బిల్లాహ్...,బిస్మిల్లాహ్... చదవడం,ఆమీన్ పలకడం, జహరీ (శబ్దంతో చేయబడే) నమాజులో శబ్దంతో ఆమీన్ పలకడం, సూర ఫాతిహా తర్వాత సులభమైనంత ఖుర్ఆన్ చదవడం, ఇమాం జహరీ నమాజుల్లో శబ్దంతో చదవడం, (ముఖ్తదీ చదవకూడదు, ఒంటరిగా నమాజు చేయు వ్యక్తి ఇష్టం). రబ్బనా వలకల్ హమ్దు తర్వాత హమ్దన్ కసీరన్ తయ్యిబన్ ముబారకన్ ఫీహి మిల్ఉస్సమావాతి వమిల్ఉల్ అర్జి వమిల్ఉ మాషిఅత మిన్ షైఇమ్ బఅదు చదవడం,రుకూ, సజ్దాలో ఒకటికంటే ఎక్కువసారి తస్బీహ్ మరియు రెండు సజ్దాల మధ్యలో రబ్బిగ్ ఫిర్లీ చదవడం,సలాంకు ముందు దుఆలు.

**ఆచరణల్లోని సున్నతులు:** తక్బీరె తహ్రీమా. రుకూలో వెళ్తూ. రకూ నుండి లేస్తూ. మొదటి తషహ్హుద్ నుండి నిలబడుతూ రెండు చేతులు ఎత్తడం (రఫ్ఉల్ యదైన్). ఖియామ్ లో కుడి చేయి ఎడమ చేయిపై పెట్టి ఛాతి క్రింద కట్టుకోవడం. సజ్దా చేసే చోట దృష్టి కేంద్రికరించడం. నిలబడి ఉన్నప్పుడు రెండు కాళ్ళ మధ్య వెడబాటు ఉంచడం. సజ్దాలో వెళ్తూ ముందు మోకాళ్ళు, మళ్ళీ రెండు చేతులు, మళ్ళీ నొసటి మరియు ముక్కు భూమిపై పెట్టడం. మరియు తోడలను పిక్కల నుండి వేరుగా ఉంచడం. రెండు మోకాళ్ళ మధ్య వెడబాటు ఉంచడం. రెండు పాదాలను నిలబెట్టి విడివిడిగా ఉంచాలి, పాదాల వ్రేళ్ళ క్రింది భాగాన్ని భూమిపై పెట్టటం. రెండు చేతులను భుజాలకు సమానంగా పెట్టడం, వ్రేళ్ళను కలిపి ఉంచడం. రెండు చేతులతో మోకాళ్ళను పట్టుకుంటూ పాదాల మొదటి భాగంపై భారం వేస్తూ లేవడం. రెండు సజ్దాల మధ్యలో మరియు మొదటి తషహ్హుద్ లో ఎడమ పాదాన్ని చాపి దానిపై కూర్చొని కుడి పాదాన్ని నిలబెట్టడం. చివరి తషహ్హుద్ లో ఎడమ పాదాన్ని కుడి పిక్క క్రింది నుండి బైటికి తీసి పిరుదును భూమిపై ఆనించాలి. రెండు సజ్దాల మధ్యలో, తషహ్హుద్ లో రెండు చేతులను తన రెండు తొడలపై వ్రేళ్ళు దగ్గరగా కలుపుకొని చాపి ఉంచడం. అయితే చిటికెన వ్రేలు, దాని ప్రక్క వ్రేళును ముడుచుకొని మధ్య వ్రేళు మరియు బొటన వ్రేళుతో గుండ్రముగా మలచి చూపుడు వ్రేళుతో జిక్ర్, దుఆ సందర్భంలో అల్లాహ్ ఏకత్వాన్ని చాటుతూ సైగ చేస్తూ ఉండాలి. సలాం చేస్తున్నప్పుడు

కుడి ఎడమ వైపు మెడ తిప్పాలి, ముందు కుడి వైపు తర్వాత ఎడమ వైపు.

**సజ్దయే సహూహ్:** ధర్మపరమైన సూరహ్ లేదా దుఆ లాంటిది దాని స్థానంలో కాకుండా వేరే చోట చదవడం, ఉదాహరణకు సజ్దాలో ఖుర్ఆన్ చదవినప్పుడు సజ్దయే సహూహ్ చేయడం **సున్నత్**. ఏదైనా సున్నత్ ను వదిలినప్పుడు చేయడం **ముబాహ్**. రుకూ లేదా సజ్దా లేదా ఖియామ్ లేదా కూర్చుండడం లేదా నమాజ్ పూర్తి కాక ముందే సలాం చెప్పి, ముగించడం లేదా ఖుర్ఆన్ పారాయణంలో భావార్థాలు మారిపోయే విధంగా తప్పులు చేయడం లేదా ఏదైనా వాజిబ్ విడనాడడం లేదా నమాజులోని ఏదైన ఆచరణ చేస్తున్నప్పుడు అది ఎక్కువైనట్లు అనుమానంలో పడడం వల్ల సజ్దయే సహూహ్ **వాజిబ్**. సజ్దయే సహూహ్ వాజిబ్ అని తెలిసిన చోట్ల దానిని వదిలివేయడం వల్ల నమాజు వ్యర్థం అవుతుంది. ఇక సజ్దయే సహూహ్ సలాంకు ముందు చేయవచ్చు లేదా తర్వాత కూడా చేయవచ్చు. ఈ సజ్ద చేయడం కూడా మరచిపోయి, గుర్తు వచ్చే సరికి చాలా ఆలస్యం అయి పోతే ఇక చేయనవసరం లేదు.

**నమాజు విధానం:** నమాజు కొరకు నిలబడేటప్పుడు ఖిబ్లా దిశలో ఉండాలి, అల్లాహు అక్బర్ అనాలి, ఇమాంగా ఉంటే ఇదీ మరియు ఇతర తక్బీర్లన్నియూ వెనక నమాజు చేసే వారు వినే విధంగా బిగ్గరగా పలకాలి, మిగిలిన వారు మెల్లగా పలకాలి. తొలి తక్బీర్ సమయాన రెండు చేతులు భుజాల వరకు ఎత్తాలి, మళ్ళీ కుడి చేతితో ఎడమ ముంజేయిని పట్టుకొని ఛాతి క్రింద కట్టుకోవాలి, దృష్టి సజ్దా చేసే చోట కేద్రికరించాలి, హదీథులలో తెలిపిన దుఆలు చదవాలి. ఉదాహరణకు సుబ్హానకల్లాహుమ్మ వబిహందిక వతబారకస్మ్ముక వతఆల జద్దుక వలాఇలాహ గైరుక. మళ్ళీ అఊదు బిల్లాహి మినష్షైతానిర్రజీం, బిస్మిల్లాహిర్రహ్మానిర్రహీం ఆ తర్వాత సూర ఫాతిహ్ చదవాలి, ముఖ్తదీగా ఉన్నవారు జహరీ నమాజుల్లో ఇమాం మౌనంగా ఉండి, బిగ్గరగా చదవని సందర్భాలలో సూర ఫాతిహ్ చదవాలి, ఇక సిర్రీ నమాజుల్లోనైతే దానిని చదవడం విధిగా ఉంది, ఆ తర్వాత ఖుర్ఆన్ లోని సులభమైన కొంత భాగం చదవాలి, ఫజ్ర్ నమాజులో తివాలె ముఫస్సల్, మగ్రిబ్ లో ఖిసారె ముఫస్సల్ మరియు మిగిలిన నమాజుల్లో ఔసాతె ముఫస్సల్ చదవడం అభిలషణీయం. తివాలె ముఫస్సల్ అంటే సూర ఖాఫ్ (సూర నంబర్ 50) నుండి సూర ముర్సలాత్ (77) వరకు, ఔసాతె ముఫస్సల్ అంటే సూర నబా (78) నుండి సూర జుహా (93) వరకు మరియు ఖిసారె ముఫస్సల్ అంటే సూర అలమ్ నష్రహ్ (94) నుండి సూర నాస్ (114) వరకు. ఇమాం ఫజ్ర్, మగ్రిబ్ మరియు ఇషా నమాజు లోని మొదటి రెండు రకాతులలో జహరీ ఖిరాత్ (బిగ్గరగా ఖుర్ఆన్ పారాయణం) చేయాలి, మిగిలిన వాటిలో నిశబ్దంగా, మళ్ళీ అల్లాహు అక్బర్ అంటూ రుకూ చేయాలి, రెండు అరచేతులతో రెండు మోకాళ్ళను పట్టుకోవాలి, చేతి వ్రేళ్ళు విడిగా ఉంచాలి. వీపు నిటారుగా ఉంచి, తల దానికి సమానంగా ఉంచి సుబ్ హాన రబ్బియల్ అజీం మూడు సార్లు చదవాలి, మళ్ళీ సమిఅల్లాహు లిమన్ హమిదహ్ అంటూ తల లేపుతూ నిలబడాలి, చక్కగా నిటారుగా నిలబడి రబ్బనా వలక్ హందు హందన్ కసీరన్ తయ్యిబమ్ ముబారకన్ ఫీహి మిల్ఉస్సమావాతి వ మిల్ఉల్ అర్జి వమిల్ఉ మాషిఅత మిన్ షైఇమ్ బఅదు అనాలి, మళ్ళీ అల్లాహు అక్బర్ అంటూ సజ్దాలోకి వెళ్ళాలి, తన రెండు మోచేతులను పక్కల నుండి, కడుపును తొడల నుండి వేరుగా ఉంచాలి, రెండు చేతులను భుజాలకు సమానంగా ఉంచాలి, తన రెండు చేతుల మరియు కాళ్ళ వ్రేళ్ళను ఖిబ్లా దిశలో ఉంచి, సుబ్హాన

రబ్బియల్ అఅలా మూడు సార్లు అనాలి. ప్రవక్త తెలిపిన వేరే దుఆలు చదవవచ్చును, మళ్ళీ అల్లాహు అక్బర్ అంటూ తన తల లేపాలి, ఎడమ పాదాన్ని పరుండబెట్టి దానిపై కూర్చోవాలి, కుడి పాదాన్ని నిలబెట్టి దాని వ్రేళ్ళను ఖిబ్లా దిశలో ఉంచాలి, లేదా రెండు పాదాలను నిలబెట్టి వ్రేళ్ళను ఖిబ్లా దిశలో పెట్టి మడిమలపై కూర్చొని రబ్బిగ్ఫిర్లీ రెండు సార్లు అనాలి, ఒకవేళ ఈ దుఆ చదివితే మరీ మంచిది: వర్హమ్నీ వజ్ బుర్నీ, వర్ ఫఅనీ వర్ జుఖ్నీ వన్ సుర్నీ వహ్ దినీ వఆఫినీ. మళ్ళీ మొదటి సజ్దా మాదిరిగా రెండవ సజ్దా చేసి, అల్లాహు అక్బర్ అంటూ తల ఎత్తాలి, ఆ తర్వాత తన పాదాల మొదటి భాగాలపై నిలబడాలి, మొదటి రకాతు మాదిరిగా రెండవ రకాతు చేయాలి, రెండు రకాతులు చేశాక తషహ్హుద్ చదటానికి ఎడమ పాదం పరచి దానిపై కూర్చోవాలి, కుడి పాదాన్ని నిలబెట్టాలి, ఎడమ చేయి ఎడమ తొడపై మరియు కుడి చేయి కుడి తొడపై పెట్టి కుడి చేయి చిటికెన వ్రేళు మరియు దాని ప్రక్క వ్రేళును ముడుచుకొని మధ్య వ్రేళు మరియు బొటన వ్రేళుతో గుడ్రముగా మలచి చూపుడు వ్రేళుతో సైగ చేస్తూ ఈ తషహ్హుద్ దుఆ చదవాలి: అత్తహియ్యాతు లిల్లాహి వస్సలవాతు వత్తయ్యిబాతు అస్సలాము అలైక అయ్యుహన్నబియ్యు వరహ్మతుల్లాహి వబరకాతుహూ అస్సలాము అలైనా వఅలా ఇబాదిల్లా హిస్సాలి హీన్ అష్ హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహు వఅష్ హదు అన్న ముహమ్మదన్ అబ్దుహూ వరసూలుహు. (బుఖారి 831).

భావార్థం: నా వాక్కు, దేహ్, ధన సంబంధమైన ఆరాధనలన్నియూ అల్లాహ్ కొరకే ఉన్నవి. ఓ ప్రవక్తా! మీపై అల్లాహ్ యొక్క శాంతి, కరుణ మరియు ఆయన శుభాలు కురువుగాకా. అల్లాహ్ తప్ప వేరే ఆరాధ్యుడు లేడని నేను సాక్ష్యమిస్తున్నాను. ముహమ్మద్ అల్లాహ్ యొక్క దాసుడు, సందేశహరుడని సాక్ష్యమిస్తున్నాను.

మూడవ మరియు నాల్గవ రకాతు కొరకు అల్లాహు అక్బర్ అంటూ నిలబడాలి, మిగితా నమాజు చేసుకోవాలి, కేవలం సూర ఫాతిహా చదవాలి, కాని శబ్దంతో కాదు, మళ్ళీ చివరి తషహ్హుద్ చదువుటకు తవర్రుక్ స్థితిలో కూర్చోవాలి అంటే ఎడమ పాదాన్ని కుడి కాలు క్రింది నుండి బైటికి తీసి కుడి పాదాన్ని నిలబెట్టి పిరుదుపై కూర్చోవాలి (అయితే ఈ తవర్రుక్ రెండు తషహ్హుద్ లలోని చివరి దానిలోనే చేయాలి). మళ్ళీ పైన తెలిపిన మొదటి తషహ్హుద్ (అత్తహియ్యాతు లిల్లాహి...) చదవాలి, ఆ పిదప అల్లాహుమ్మ సల్లి అలా ముహమ్మదింవ్ వఅలా ఆలి ముహమ్మదిన్ కమా సల్లైత అలా ఇబ్రాహీమ వఅలా ఆలి ఇబ్రాహీమ ఇన్నక హమీదుమ్మజీద్. అల్లాహుమ్మ బారిక్ అలా ముహమ్మదింవ్ వఅలా ఆలి ముహమ్మదిన్ కమా బారక్ త అలా ఇబ్రాహీమ వఅలా ఆలి ఇబ్రాహీమ ఇన్నక హమీదుమ్మజీద్. (భావార్థం: ఓ అల్లాహ్ నీవు ఇబ్రాహీంను, వారి కుటుంబీకులను కరుణించినట్లు ముహమ్మద్ మరియు వారి కుటుంబీకులను కరుణించు. నిశ్చయంగా నీవు స్తోత్రాలకు అర్హునివి. ఘనుడివి. ఓ అల్లాహ్ నీవు ఇబ్రాహీం, వారి కుటుంబీకులకు శుభాలు దయ చేసినట్లు ముహమ్మద్, వారి కుటుంబీకులకు శుభాలు దయ చేయుము. నిశ్చయంగా నీవు స్తోత్రాలకు అర్హునివి, ఘనుడివి. ఆ తర్వాత ఈ దుఆ చదవడం సున్నత్: అల్లాహుమ్మ ఇన్నీ అఊజు బిక మిన్ అజాబిల్ ఖబ్రి వమిన్ అజాబిన్నారి వమిన్ ఫిత్నతిల్ మహ్ యా వల్ మమాతి వమిన్ ఫిత్నతిల్ మసీహిద్దజ్జాల్. (భావార్థం: ఓ అల్లాహ్ సమాధి శిక్షల నుండి, నరక యాతన నుండి, జీవన్మరణ పరీక్షల నుండి మరియు దజ్జాల్ మాయ నుండి రక్షణకై నీ శరణు కోరుతున్నాను). ఇంకా హదీథులలో వచ్చిన సహీహ్ దుఆలు

చదవవచ్చును. మళ్ళీ రెండు వైపులా సలాం చేయాలి కుడి వైపున తల తిప్పుతూ అస్సలాము అలైకుం వరహ్మతుల్లాహ్ అనాలి, మళ్ళీ అలాగే ఎడమ వైపున తలతిప్పుతూ అనాలి. ఆ తర్వాత ప్రవక్త (సల్లల్లహు అలైహి వ సల్లం) తెలిపిన దుఆలు చదవాలి[1].

వ్యాధిగ్రస్థుడు ఎలా నమాజు చేయాలి: నిలబడి నమాజు చేయడంలో అతని రోగం పెరిగే భయం ఉంటే లేదా అతనికి నిలబడే శక్తి లేకుంటే కూర్చుండి చేయాలి, ఈ శక్తి కూడా లేకుంటే కుడి ప్రక్కన పడుకోని చేయాలి, ఇది కూడా కష్టతరంగా ఉంటే వీపుపై పడుకొని చేయాలి, రుకూ సజ్దాలు చేయలేకపోతే సైగ చేయాలి, ఏ నమాజులు తప్పిపోయినాయో వాటి ఖజా అతనిపై విధిగా ఉన్నాయి. ప్రతి నమాజు దాని సమయంలో చేయడం కష్టతరంగా ఉంటే జొహ్ర్ మొదటి సమయం నుండి అస్ర్ చివరి సమయం మధ్యలో జొహ్ర్ మరియు అస్ర్ నమాజులు కలిపి చేసుకోవాలి. అలాగే మగ్రిబ్ మొదటి సమయం నుండి ఇషా చివరి సమయం మధ్యలో మగ్రిబ్ మరియు ఇషా నమాజులు కలిపి చేసుకోవాలి.

---

[1] అస్తగ్ ఫిరుల్లాహ్ 3 సార్లు, **అల్లాహుమ్మ అంతస్సలాం వ మిన్ కస్సలాం తబారక్ త యాజల్ జలాలి వల్ ఇక్రాం.** (ముస్లిం 591). **లా ఇలాహ ఇల్లల్లాహు వహ్ దహూ లా షరీక లహూ లహుల్ ముల్కు వలహుల్ హందు వహువ అలా కుల్లి షైఇన్ ఖదీర్. అల్లాహుమ్మ లా మానిఅ లిమా అఅ'తైత వలా ముఅ'తియ లిమా మనఅ'త వలా యన్ ఫఉ జల్ జద్ది మిన్ కల్ జద్ద్.** (బుఖారి844, ముస్లిం 593). **లా ఇలాహ ఇల్లల్లాహు వహ్ దహూ లా షరీక లహూ లహుల్ ముల్కు వలహుల్ హందు వహువ అలా కుల్లి షైఇన్ ఖదీర్, లాహౌల వలా ఖువ్వత ఇల్లా బిల్లాహ్, లాఇలాహ ఇల్లల్లాహు వలా నఅ'బుదు ఇల్లా ఇయ్యాహు లహున్నిఅ'మతు వలహుల్ ఫజ్లు వలహుస్సనా ఉల్ హసన్, లాఇలాహ ఇల్లల్లాహు ముఖ్లిసీన లహుద్దీన వలౌ కరిహల్ కాఫిరూన్.** (ముస్లిం 594).

أَسْتَغْفِرُ الله (3). اَللهُمَّ أَنْتَ السَّلامُ ومِنْكَ السَّلامُ تَبَارَكْتَ يَا ذَا الجَلاَلِ وَ الإِكْرَام. لا إلٰه إلا الله وَحْدَهُ لا شَرِيكَ لَهُ، لَهُ الْمُلْكُ وَلَهُ الْحَمْدُ وَهُوَ عَلَى كُلِّ شَيْءٍ قَدِير. اَللهُمَّ لا مَانِعَ لِمَا أَعْطَيْتَ وَلا مُعْطِيَ لِمَا مَنَعْتَ وَلا يَنْفَعُ ذَا الجَدِّ مِنْكَ الْجَدُّ. لا حَوْلَ وَلا قُوَّةَ إِلاَّ بِاللهِ، لاَ إِلهَ إِلاَّ اللهُ وَلاَ نَعْبُدُ إِلاَّ إِيَّاه، لَهُ النِّعْمَةُ وَلَهُ الْفَضْلُ وَلَهُ الثَّنَاءُ الْحَسَن، لاَ إِلَهَ إِلاَّ اللهُ مُخْلِصِينَ لَه الدِّينَ وَلَوكَرِهَ الكَافرون.

(భావార్థం: అల్లాహ్ తో క్షమాభిక్ష కోరుచున్నాను. ఓ అల్లాహ్ నీవు ఏలాంటి లోపాలు లేనివాడవు. నీవే రక్షణ నొసంగువాడవు. ఘనుడవు, పరమదాతవు నీవు శుభములు గలవాడవు. అల్లాహ్ దప్ప సత్య ఆరాధ్యుడెవ్వడూ లేడు. ఆయన అద్వీతీయుడు. ఆయనకు సాటి మరొకడు లేడు. ఆయనకే అధికారము చెల్లును. ఆయనకే సర్వ స్తోత్రములు గలవు. ఆయనే సర్వ శక్తిమంతుడు. ఓ అల్లాహ్ నీవు నొసంగిన వరాలను ఎవడూ అడ్డగింపజాలడు. నీవు ఇవ్వని దానిని ఎవ్వడూ ఇవ్వజాలడు. ధనికుడు తన ధనముతో నీ శిక్షల నుండి తప్పించుకపోజాలడు. పాపాములను వదులుకొనుట మరియు పుణ్యాలు చేయుట అల్లాహ్ దయవలననే కలుగును. అల్లాహ్ దప్ప సత్య ఆరాధ్యుడెవ్వడూ లేడు. మేము ఆయన్నే ఆరాధించుచున్నాము. ఆయనే సర్వ అనుగ్రహాలు దయ చేయువాడు. ఆయనకే ఘనత, మంచి స్తోత్రములు గలవు. అల్లాహ్ తప్ప సత్య ఆరాధ్యుడెవ్వడూ లేడు. చిత్తశుద్ధితో మేము ఆయన్నే ఆరాధించు చున్నాం. ఈ విషయము సత్య తిరస్కారులకు నచ్చకున్నా సరే). లా ఇలాహ ఇల్లల్లాహు వహ్ దహూ లా షరీక లహూ లహుల్ ముల్కు వలహుల్ హందు యుహ్ యీ వయుమీతు వహువ అలా కుల్లి షైఇన్ ఖదీర్ ఫజ్ర్ తర్వాత పది సార్లు మరియు మగ్రిబ్ తర్వాత పది సార్లు చదవాలి. ఆ తరువాత **సుబ్ హానల్లాహ్** 33 సార్లు, **అల్ హందులిల్లాహ్** 33 సార్లు, **అల్లాహు అక్బర్** 33 సార్లు చదివి,లాఇలాహ ఇల్లల్లాహు వహ్దహూ లా షరీక లహూ లహుల్ ముల్కు వలహుల్ హమ్దు వహువ అలా కుల్లి షైఇన్ ఖదీర్ తో వంద పూర్తి చేయాలి. (ముస్లిం 597). తర్వాత ఆయతుల్ కుర్సీ ఒకసారి చదవాలి. ఖుల్ హువల్లాహు అహద్, ఖుల్ అఊజు బిరబ్బిల్ ఫలఖ్, ఖుల్ అఊజు బిరబ్బిన్నాస్ సూరాలు ఫజ్ర్ మరియు మగ్రిబ్ తర్వాత మూడేసి సార్లు మిగిలిన నమాజుల తర్వాత ఒక్కొక్క సారి చదవాలి.

**ప్రయాణికుని నమాజు:** ప్రయాణం 85 కి.మీ.కు పైగా మరియు అది యోగ్యమైనదై ఉంటే నాలుగు రకాతుల నమాజు రెండేసి రకాతులు (ఖస్ర్) చేయాలి, ప్రయాణం చేసిన చోట నాలుగు రోజులకు (20 ఫర్జ్ నమాజులకు) ఎక్కువగా ఉండాలని సంకల్పించుకుంటే అక్కడికి చేరినప్పటి నుండే పూర్తి నమాజు చేయాలి, ఖస్ర్ చేయకూడదు, ప్రయాణికుడు స్థానికుని వెనక ముఖ్తదీగా ఉండి నమాజు చేస్తే పూర్తిగా నమాజు చేయాలి, స్థానికంగా ఉన్నప్పుడు ఏదైనా నమాజు మరచిపోయాడు అది ప్రయాణంలో ఉండగా గుర్తుకు వచ్చినప్పుడు లేదా ప్రయాణంలో ఉండగా ఏదైనా నమాజు మరచిపోయాడు అది ఇంటికి వచ్చాక గుర్తుకు వచ్చినప్పుడు సంపూర్ణంగా నమాజు చేయాలి. ప్రయాణికుడు ఖస్ర్ చేయకుండా పూర్తిగా నమాజు చేస్తే చేయవచ్చును కాని ఖస్ర్ చేయడం ఉత్తమం.

**జుమా నమాజ్:** ఇది జొహ్ర్ కంటే ఉత్తమం, ఇది అంటే జుమా నమాజు ఒక ప్రత్యేక నమాజు, జొహ్ర్ ను ఖస్ర్ చేసి చదవడం కాదు, నాలుగు రకాతులు చేయకూడదు. జొహ్ర్ నియ్యత్ తో కూడా చేయకూడదు. అస్ర్ తో కలిపి కూడా చేయకూడదు, అందుకు కారణం ఏదైనా సరే.

విత్ర్ నమాజు: ఇది సున్నత్, దాని సమయం ఇషా నుండి ఉషోదయం వరకు. కనీసం ఒక రకాతు, గరిష్ట సంఖ్య పదకొండు రకాతులు. ప్రతి రెండు రకాతులకు సలాం చేయడం ఉత్తమం. సంపూర్ణత యొక్క కనీస స్థాయి రెండు సలాంలతో మూడు రకాతులు చేయడం. మొదటి రకాతులో ఫాతిహా తర్వాత సూరె అఅ'లా, రెండవ రకాతులో సూర కాఫిరూన్, మూడవ రకాతులో సూర ఇఖ్లాస్ చదవడం సున్నత్. రుకూ తర్వాత దుఆయె ఖునూత్ చదవడం ముస్తహబ్, అందులో రెండు చేతులు ఎత్తాలి, ఒంటరిగా ఉన్నా శబ్దంతో దుఆయె ఖునూత్ చదవాలి.

జనాజ: ముస్లిం శవానికి స్నానం చేయించడం. కఫన్ ధరించడం, జనాజ నమాజు చేయడం. అతని శవాన్ని ఎత్తుకొని పోయి దఫన్ చేయడం (సమాధిలో పెట్టడం) ఫర్జ్ కిఫాయ (కొందరు ముస్లింలు చేసినా విధి నెరవేరుతుంది. ఎవరూ చేయకుంటే అందరూ పాపాత్ములవుతారు). కాని యుద్ధమైదానంలో షహీద్ అయిన వ్యక్తికి స్నానం చేయించరాదు. కఫన్ ధరించకూడదు. అతని నమాజు చేయడం యోగ్యమే. ఏ స్థితిలో మరణించాడో అదే స్థితిలో దఫన్ చేయాలి. పురుషుడిని మూడు తెల్లని దుస్తుల్లో కఫన్ ఇవ్వాలి. స్త్రీ అయితే ఐదు దుస్తుల్లో; లుంగీ, ఓణీ, ఖమీస్ రెండు గుడ్డలు. ఇమాం గానీ ఒంటరిగా జనాజ నమాజు చేయువారు గానీ పురుషుని శవం యొక్క ఛాతికి ఎదురుగా మరియు స్త్రీ యొక్క శవానికి మధ్యలో నిలబడుట సున్నత్, నాలుగు సార్లు అల్లాహు అక్బర్ అనాలి, ప్రతి తక్బీర్ తో రెండు చేతులు ఎత్తాలి, మొదటి తక్బీర్ తర్వాత అఊజుబిల్లాహ్.... బిస్మిల్లాహ్... సూర ఫాతిహా నిశబ్దంగా చదవాలి, రెండవ తక్బీర్ చెప్పి ప్రవక్తపై దరూద్ చదవాలి, మూడవసారి తక్బీర్ చెప్పి శవం గురించి దుఆ చేయాలి, నాల్గవసారి తక్బీర్ చెప్పి కొంచె ఆగి, సలాం తింపాలి. సమాధిని జానెడుకు మించి పైకి లేపడం, దానిని పక్కా చేయడం, ముద్దు పెట్టుకోవడం, సువాసన పూయడం, ఏదైనా వ్రాయడం, దానిపై లేదా ప్రక్కన కూర్చోవడం లేదా నడవడం నిషిద్ధం. ఇంకా సమాధి వద్ద దీపం పెట్టడం, తవాఫ్ చేయడం, దానిపై మస్జిద్ నిర్మించడం, మస్జిద్ లో దఫన్ చేయడం నిషిద్ధం. వాటిపై నిర్మించబడ్డ గోపురాలు కూలగొట్టడం విధిగా ఉంది.

* సంతాపం తెలుపుటకు నిర్ణీత పదాలేమీ లేవు, అయితే ఇలాంటి పదాలు చెప్పవచ్చును: అఅ'జమల్లాహు అజ్రక వఅహ్సాన అజాఅక వఘఫర లిమయ్యితిక

(అల్లాహ్ నీకు గొప్ప పుణ్యం ప్రసాదించుగాక, నీ సంతాపంలో నీకు మేలు చేయుగాక, నీలో చనిపోయినవారిని క్షమించుగాక), ఎవరైనా ముస్లిం యొక్క అవిశ్వాసి బంధువు చనిపోతే, ఆ ముస్లింకి ఇలా సంతాపం తెలుపాలి: అఅ'జమల్లాహు అజ్రక వఅహ్సన అజాఅక అంటే వఘఫర మయ్యితిక అనకూడదు. ఇక ఎవరైనా కాఫిర్కు సంతాపం తెలుపుట నిషిద్ధం అది అతని ముస్లిం బంధువు చనిపోయినా సరే.

✱ తాను చనిపోయాక తనింటివారు పెడబొబ్బలు పెడతారని తెలిసిన వ్యక్తి అలా చేయకండని హితవు చేయాలి, లేకుంటే వారి ఏడ్పు పెడబొబ్బల వల్ల అతనికి శిక్ష పడుతుంది.

✱ ఇమాం షాఫఈ రహిమహుల్లాహ్ చెప్పారు: సంతాపం కొరకు కూర్చోవడం మక్రూహ్ అంటే ఎవరి ఇంట్లో చావు అయిందో ప్రజలు వచ్చి సంతాపం తెలుపాలన్న ఉద్దేశ్యంతో వారు ఒకచోట సమకూరుట, అయితే అలా చేయకుండా స్త్రీపురుషులందరూ తమ తమ పనులు, అవసరాలు తీర్చుకొనుటకు వెళ్ళిపోవాలి.

✱ ఎవరింట్లో చావు అయిందో వారి కొరకు ఇతరులు అన్నం తయారు చేసి పెట్టాలి, అంతే కాదు వారి వద్దకు దూరం నుండి వచ్చేవారికి సయితం తిండి పెట్టడం మంచిది కాని వారి తిండి తినడం మంచిది కాదు.

✱ ప్రయాణం చేయకుండా తన ఊళ్ళో ఉన్న ఖబ్రస్తాన్ (స్మశాన వాటిక)ను సందర్శిస్తూ ఉండడం సున్నత్, కాఫిర్ యొక్క సమాధిని దర్శించడం యోగ్యం, అవిశ్వాసి ముస్లింల సమాధులను దర్శించడాన్ని నిరాకరించవద్దు.

✱ సమాధులను దర్శించే వ్యక్తి ఈ దుఆ చదవాలి: అస్సలాము అలైకుం దార ఖౌమిమ్ ముఅమినీన అనాలి లేదా: అహ్లద్దియారి మినల్ ముఅ'మినీన్ వఇన్నా ఇన్షాఅల్లాహు బికుమ్ లలాహిఖూన్ యర్ హముల్లాహుల్ ముస్తఖ్ దిమీన మిన్నా వల్ ముస్తఅ'ఖిరీన నస్అలుల్లాహ లనా వలకుముల్ ఆఫియత అల్లాహుమ్మ లా తహ్రిమ్నా అజ్రహుమ్ వలాతఫ్ తిన్నా బఅ'దహుమ్ వగ్ ఫిర్ లనా వలహుమ్.

## సలాతుల్ ఈదైన్ (పండుగ నమాజులు):

ఇది ఫర్జ్ కిఫాయ, **దాని సమయం** సలాతుజ్ జుహా (చాష్త్ నమాజ్) సమయమే, ఒకవేళ పొద్దు వాలిన తర్వాత ఈ రోజు పండుగ రోజు అని తెలిస్తే మరుసటి రోజు ఆ నమాజు చేయాలి, రెండు ఖుత్బాలు తప్ప జుమా నమాజు షరతులే దాని షరతులు. పండుగ నమాజుకు ముందుగానీ తర్వాత గానీ ఈద్గాహ్ లో ఏ నఫిల్ చేయకూడదు.

**దాని విధానం:** రెండు రకాతులు, మొదటి రకాతులో తక్బీరె తహ్రీమ తర్వాత అఊజుబిల్లాహ్... కు ముందు ఆరు తక్బీర్లు చేయాలి, రెండవ రకాతులో సూర ఫాతిహాకు ముందు ఐదు తక్బీర్లు చేయాలి, ప్రతి తక్బీరుతో చేతులెత్తాలి, మళ్ళీ అఊజుబిల్లాహ్... బిస్మిల్లాహ్... చదివి సూర ఫాతిహా చదవాలి, మొదటి రకాతులో సూర అఅ'లా మరియు రెండవ రకాతులో సూర గాషియ చదవాలి, సలాం తింపిన తర్వాత జుమా ఖుత్బా మాదిరిగా రెండు ఖుత్బాలివ్వాలి, అయితే అందులో తక్బీర్ ఎక్కువగా అంటూ ఉండాలి, పండుగ నమాజులు నఫిల్ మాదిరిగా చదివినా మంచిదే ఎందుకనగా అదనపు తక్బీర్లు సున్నత్.

## సలాతుల్ కుసూఫ్ (సూర్యచంద్రగ్రహణాల నమాజు):

అది సున్నత్, దాని సమయం సూర్య లేదా చంద్ర గ్రహణం మొదలయినప్పటి నుండి ప్రారంభమయి, గ్రహణం సమాప్తమయ్యే వరకు ఉంటుంది. ఈ నమాజు యొక్క సబబు

(గ్రహణం) ఖతమయితే దీనిని ఖజా చేయరాదు, అవి రెండు రకాతులు: మొదటి రకాతులో సూర ఫాతిహా తర్వాత చాలా సుదీర్ఘమైన సూర చదవాలి, దీర్ఘమైన రుకూ చేయాలి, రుకూ నుండి తల లేపి, రెండు దీర్ఘ సజ్దాలు చేయాలి, మళ్ళీ మొదటి రకాతు మాదిరిగా రెండవ రకాతు చేసి, పూర్తి తషహ్హుద్ తర్వాత సలాం తింపాలి. ముఖ్తదీ కనీసం మొదటి రుకూను పొందకుంటే ఆ రకాతును పొందనట్లు లెక్క.

**సలాతుల్ ఇస్తిస్ఖా (వర్షం కొరకు నమాజు):**
భూములు బీడువారి, వర్షం కురువకుండా ఉంటే సలాతుల్ ఇస్తిస్ఖా చేయడం సున్నత్, దాని సమయం, విధానం మరియు ఆదేశాలు పండుగ నమాజు లాంటివే, కాని నమాజు తర్వాత ఒకే ఖుత్బా ఉండును, చివరిలో శరీరంపైన ఉన్న వస్త్రాన్ని తిరిగేసి కప్పుకోవడం సున్నత్, ఇలా తమ స్థితిగతుల్లో మార్పు రావడానికి శుభసూచకం.

**నఫిల్ నమాజు:** ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రతి రోజు ఫర్జ్ నమాజులే కాకుండా పన్నెండు రకాతులు చేసేవారని రుజువైనది, అవి: ఫజ్ర్ కు ముందు 2, జొహ్ర్ కు ముందు 4, జొహ్ర్ తర్వాత 2, మగ్రిబ్ తర్వాత 2, ఇషా తర్వాత 2. ఇవే కాకుండా ప్రవక్తగారు మరిన్ని నఫిల్ నమాజులు చేసేవారు అని ఉల్లేఖనాలున్నాయి.

**నమాజు చేయకూడని సమయాలు:** ఏ సమయాల్లో నమాజు చేయరాదని వారించబడిందో వాటిలో నఫిల్ నమాజు కూడా చేయకూడదు, అవి: 1) ఉషోదయం (అయ్యాక రెండు ఫజ్ర్ సున్నతులు చేసిన) తర్వాత సూర్యోదయం అయి బల్లెమంత పైకి వచ్చేంత వరకు ఏ నఫిల్ చేయకూడదు. 2) సూర్యుడు ఆకాశం మధ్యలో వచ్చాక పడమర వైపు వాలే వరకు.
3) అస్ర్ నమాజు తర్వాత సూర్యాస్తమయం వరకు. అయితే ఏదైనా కారణంతో చేసే నమాజు ఈ సందర్భాల్లో చేయవచ్చును; తహియ్యతుల్ మస్జిద్, తవాఫ్ యొక్క రెండు రకాతులు, ఫజ్ర్ సున్నతులు, జనాజ నమాజు, తహియ్యతుల్ వుజూ, సజ్దయే తిలావత్ మరియు సజ్దయే షుక్ర్ లాంటివి.

**✱ మస్జిద్ ఆదేశాలు:** అవసరాన్ని బట్టి మస్జిద్ నిర్మాణం విధిగా ఉంది, అది అల్లాహ్ కు అత్యంత ప్రియమైన స్థలం, అందులో ఆటపాటలు పాడడం, చప్పట్లు కొట్టడం, మ్యూజిక్ మరియు కవిత్వాలు పాటుకుంటూ ఉండడం **నిషిద్ధం.** స్త్రీ పురుషులు ఏకంగా కలిసి ఉండడం, సంభోగించుకోవడం, క్రయవిక్రయాలన్నీ **నిషిద్ధం.** కొనుగోళు అమ్మకాలు చేసేవారిని చూసి అల్లాహ్ మీ వ్యాపారంలో లాభం చేకూర్చకూడదని అనడం సున్నత్, అలాగే ఎక్కడైనా పడిపోయిన వస్తువు గురించి మస్జిదులో విజ్ఞప్తి చేయరాదు, ఇలా విజ్ఞప్తి చేయువానిని విన్నప్పుడు అల్లాహ్ నీ సామాను తిరిగి ఇవ్వకూడదని శపించుట సున్నత్. మస్జిదులో పిల్లలకు విద్య నేర్పడంలో నష్టం లేనప్పుడు అది యోగ్యమే, అలాగే వివాహం చేయడం, తీర్పులు చేయడం, యోగ్యమైన పద్యాలు పాడడం, ఏతికాఫ్ ఉన్న వ్యక్తి లేని వ్యక్తి పడుకోవడం, అతిథి, రోగి మస్జిదులో రాత్రి గడపడం, పగటి పూట కొంత సేపు విశ్రాంతి తీసుకోవడం లాంటివి యోగ్యమే. ప్రాపంచిక వృధా మాటలు మాట్లాడడం మక్రూహ్. మస్జిదులోని జానిమాజులు, సజ్జాద, లైట్లు, కరెంటు వగైరా వృధా చేయడం లేదా ఉర్సులకు లేదా సంతాపాలకు వాడడం మంచిది కాదు.

# జకాతు దానం (విధిదానం)

**ఏయే వస్తువులపై జకాతు ఇవ్వాలి :**

నాలుగు రకాల వస్తువుల్లో జకాత్ విధిగా ఉంది; మొదటిది: సంవత్సరంలో అధికశాతం పచ్చికలో మేసే జంతువులు (అరబీలో సాయిమా అంటారు). రెండవది: భూసంపదలపై (వ్యవసాయం). మూడవది: వెండిబంగారాలు. నాల్గవది: వ్యాపార సామాగ్రి.

జకాత్ విధికావడానికి షరతులు:

ఐదు షరతులుంటేనే జకాత్ విధిగా అవుతుంది: మొదటిది: ఇస్లాం. రెండవది: స్వతంత్రుడు (అంటే బానిసపై జకాత్ విధిగా లేదు). మూడవది: జకాత్ సొమ్ము నిసాబ్ (షరీఅత్ విధించిన నిర్ణీత హద్దు)కు చేరడం. నాల్గవది: తన ఆధీనంలో ఉండాలి. ఐదవది: భూసంపద వాటిపై తప్ప మిగిలిన వాటిపై సంవత్సరం పూర్తి కావడం.

**జంతువులపై జకాత్:** మూడు రకాల జంతువుల్లో జకాత్ ఉంది:

**ఒంటె, ఆవు, మేక**. వీటిలో జకాత్ విధి కావటానికి రెండు షరతులు:

**1)** సంవత్సరం లేదా అందులో అధిక శాతం బైట పచ్చికలో మేస్తూ ఉండాలి.

**2)** పాలు మరియు పెంచుకుంటున్నవై ఉండాలి, వాటితో పని తీసుకునేవి అయి ఉండకూడదు. ఒకవేళ అవి వ్యాపార ఉద్దేశ్యంతో పెంచి ఉంటే వ్యాపార సామాగ్రి జకాత్ లో లెక్కించబడతాయి.

**ఒంటెల జకాత్:**

| సంఖ్య | 1 నుండి 4 | 5 నుండి 9 | 10 నుండి 14 | 15 నుండి 19 | 20 నుండి 24 | 25 నుండి 35 |
|---|---|---|---|---|---|---|
| జకాత్ | జకాత్ లేదు | 1 మేక | 2 మేకలు | 3 మేకలు | 4 మేకలు | బిన్తె మఖాజ్[1] |
| సంఖ్య | 36 నుండి 45 | 46 నుండి 60 | 61 నుండి 75 | 76 నుండి 90 | 91 నుండి 120 | |
| జకాత్ | బిన్తె లబూన్[2] | హిఖ్ఖ[3] | జ'జ్అ[4] | 2 బిన్తె లబూన్ | 2 హిఖ్ఖ | |

**120కి పైగా ఎన్ని పెరిగినా** ప్రతి 50లో 1 హిఖ్ఖ ప్రతి 40లో 1 బిన్తె లబూన్

[1]బిన్తె మఖాజ్: ఒక సంవత్సరం నిండిన ఆడ ఒంటె.

[2]బిన్తె లబూన్: రెండు సంవత్సరాలు నిండిన ఆడ ఒంటె.

[3]హిఖ్ఖ: మూడు సంవత్సరాలు నిండిన ఆడ ఒంటె.

[4]జ'జ్అ: నాలుగు సంవత్సరాలు నిండిన ఆడ ఒంటె

**ఆవుల జకాత్:**

| సంఖ్య | 1 నుండి 29 | 30 నుండి 39 | 40 నుండి 59 |
|---|---|---|---|
| జకాత్ | జకాత్ లేదు | 1 తబీఅ'[1] లేదా 1 తబీఆ | 1 ముసిన్న్ఁ[2] లేదా 1 ముసిన్నా |

60కి పైగా ఎన్ని పెరిగినా ప్రతి 30లో 1 తబీఅ' ప్రతి 40లో 1 ముసిన్నా

[1]తబీఅ' లేదా తబీఆ: ఒక సంవత్సరం నిండిన దూడ.

[2]ముసిన్న్ఁ లేదా ముసిన్నా: 2 సంవత్సరాలు నిండిన దూడ

## మేకల జకాత్:

| సంఖ్య | 1 నుండి 39 | 40 నుండి 120 | 121 నుండి 200 | 201 నుండి 399 |
|---|---|---|---|---|
| జకాత్ | జకాత్ లేదు | 1 మేక | 2 మేకలు | 3 మేకలు |

**400కి పైగా ఎన్ని పెరిగినా** ప్రతి 100 లో 1 మేక. మేకల జకాత్ లో మేకపోతు, ముసలిదానిని, గుడ్డిదానిని, తన మేకపిల్లలకు పాలిచ్చుదానిని, చూలుమేకను మరియు ఎక్కువ ధరగలదానిని తీసుకోకూడదు.
(షాత్ అంటే **జ'జ్అతు జఅన్ అంటే** ఆరు నెలలు నిండిన మేక మరియు మఅ'జ్ లో ముసిన్న అంటే ఒక సంవత్సరం నిండిన మేక

**భూసంపదపై జకాత్:**

పళ్ళుఫలాలు మరియు ధాన్యాలపై జకాత్ ఉంది అయితే మూడు షరతులు పూర్తవ్వాలి:
1)నిల్వ మరియు తూకం చేయగలద్దై ఉండాలి. గోదుమ, బార్లీ గింజల్లాంటి ధాన్యాలు, లేదా అంగూరం (ద్రాక్ష) మరియు ఖర్జూరం లాంటి ఫలాలు. నిల్వ మరియు తూకం చేయలేని కూరగాయలు మరియు ఆకుకూరలు లాంటివి, వాటిపై జకాత్ లేదు.
2) నిసాబ్ కు చేరడం: అంటే 653 కిలో గ్రాములకు పైగా ఉండడం.
3) జకాత్ విధి అయినప్పుడు ఆ పంట అతని ఆధీనంలో ఉండాలి. పండ్లు మరియు ఫలాల్లో జకాతు విధి అయ్యే సమయం అవి ఎరుపు, పసుపు రంగులోకి రావడం, మరియు పంట (ధాన్యాల్లో) జకాత్ విధి అయ్యే సమయం ధాన్యం గట్టిగా అయి, ఎండిపోవాలి.
ఏ కష్టం లేకుండా పండిన పంటలో పదిశాతం (10%) జకాత్ చెల్లించుట విధిగా ఉంది, ఉదాహరణకు వర్షం మరియు నదుల ద్వారా నీటి సరఫరా చేయబడినవి. ఇక కష్టపడి, ఖర్చు చేసి నీటి సరఫరా జరిగి ఉంటే ఐదు శాతం (5%) జకాత్ ఇవ్వాలి,. ఉదాహరణకు బావి, బోర్ లాంటివి. ఇక ఏ భూములు సంవత్సరంలో కొద్ది రోజులు కష్టంతో మరి కొన్ని రోజులు కష్టం లేకుండా సాగు చేయబడితే, సంవత్సరంలో కష్టంతో కూడిన రోజులు ఎక్కువ ఉన్నాయా కష్టం లేని రోజులు ఎక్కువ ఉన్నాయా చూసి లెక్కగట్టాలి.
వెండిబంగారాల జకాత్: 1) బంగారం: 85 గ్రాములకు చేరినప్పుడే జకాత్ ఉంది అంతకు తక్కువ ఉంటే జకాత్ లేదు. 2) వెండి: 595 గ్రాముల వరకున్నప్పుడే జకాత్ ఉంది, అంతకు తక్కువ ఉంటే జకాత్ లేదు. కరెన్సీ యొక్క జకాత్: అది బంగారం ధరకు చేరినప్పుడు జకాత్ ఉంది, అంటే ఎవరి వద్ద 85గ్రాముల బంగారానికి విలువగల డబ్బుందో వారిపై జకాత్ విధిగా ఉంది, అంతకు తక్కువ ఉంటే విధి కాదు. వీటన్నిటిలో రెండున్నర శాతం (2.5%) జకాత్ ఇవ్వాలి. వాడుకొనుటకు పెట్టుకున్న యోగ్యమైన నగలపై జకాత్ లేదు, అయితే వేటిని కిరాయకు ఇవ్వటానికి లేదా కూడబెట్టుకోటానికి ఉంచుకున్నారో వాటిపై జకాత్ ఉంది. వెండి బంగారాల్లో అలవాటుగా ఉన్న ప్రతీది కూడా స్త్రీల కొరకు యోగ్యమే. అయితే వెండి బంగారు పాత్రల్లో తినడం, త్రాగడం నిషిద్ధం కాని ఏద్దైనా పాత్రకు చిన్నపాటి వెండి అతుకు వేస్తే యోగ్యమే, అలాగే పురుషులు చిన్నపాటి ఉంగురం, కళ్ళజోళ్ళ లాంటి వెండి వస్తువులలో విడిగా వాడటం యోగ్యమే, అయితే పాత్రలకు బంగారపు అతుకులు వేయడం నిషిద్ధం, కాని పురుషులు కొంతపాటి బంగారాన్ని విడిగా కాకుండా దేనిలోనైనా కలసిపోయే విధంగా వాడటం యోగ్యమే ఉదాహరణకు వస్త్రాల్లో గుండీ (బటన్), లేదా ఊడిపోయిన పన్నుకు బదులు బంగారపు పన్ను, కాని ఇందులో కూడా స్త్రీల పోలిక ఉండకూడదు. ఎవరి వద్ద సొమ్ము పెరుగుతూ తగ్గుతూ ఉంటుందో

సంవత్సరమెల్లా దాని మొత్తాన్ని లెక్కగట్టడం కష్టంగా ఉంటుందో అలాంటి వారు సంవత్సరంలో ఒక రోజు నిర్ణయించుకోవాలి, ఆ రోజు అతను ఎంత ధనానికి అధికారి అయ్యాడో చూసుకొని (2.5%) జకాత్ తీయాలి, అయితే అతని వద్ద ఉన్న మొత్తం సొమ్ములో కొంత భాగంపై సంవత్సరం గడవకపోయినా సరే. ఎవరి వద్ద అతని జీతముందో లేదా ఇల్లు మరియు భూములున్నాయో వాటి కిరాయ వస్తూ ఉంటుందో వాటిని (జీతం మరియు కిరాయలు) కూడబెట్టి ఉంచకుంటే జకాత్ లేదు, అది ఎంత ఎక్కువ పరిమాణంలో ఉన్నా సరే, ఒకవేళ దానిని కూడబెడితే, ఆ దానిపై సంవత్సరం గడిసిపోతే జకాత్ చెల్లించడం విధిగా ఉంటుంది. మాటిమాటికి జకాత్ తీయడం కష్టంగా ఉంటే పైన తెలిపిన ప్రకారం ఒకరోజు నిర్ణయించుకోవాలి.

అప్పుకు ఇచ్చిన డబ్బుపై జకాత్: ధనవంతునికి అప్పు ఇచ్చి ఉంటే లేదా అప్పు ఏ వ్యక్తికిచ్చాడో అతను ఎప్పుడు అడిగినా తిరిగి ఇస్తాడు అన్న నమ్మకం ఉందో, అలాంటి వారి వద్ద ఎంత డబ్బు ఉందో (దాని లెక్క కట్టుకొని ప్రతి సంవత్సరం జకాత్ చెల్లించాలి, లేదా) ఆ డబ్బు వారి నుండి ఎప్పుడు తీసుకుంటాడో అప్పటికీ ఎన్ని సంవత్సరాలు గడిసినా సరే అన్ని సంవత్సరాల జకాత్ చెల్లించాలి. (ఇలాంటి అప్పు యొక్క జకాత్ చెల్లించడానికి కారణం ఏమిటంటే తాత్కాలికంగా డబ్బు అతని ఆధీనంలో లేనప్పటికీ తీసుకున్నవారు తిరిగి ఇచ్చే స్థోమత గలవారు, ఇతను అడిగినప్పుడు ఇవ్వగల్గుతారు గనక ఆ డబ్బు అతని ఆధీనంలో ఉన్నదానిక్రిందే లెక్కగడుతున్నారు). ఇక అప్పు తీసుకున్న వ్యక్తి బీదవాడు, (తిరిగి ఇవ్వగల్గుతాడా లేదా కచ్చితంగా తెలియదు) అలాంటి అప్పు యొక్క జకాత్ చెల్లించనవసరం లేదు, ఎందుకంటే వాస్తవానికి ఏ రకంగా కూడా అది అతని ఆధీనంలో లేనే లేదు.

వ్యాపార సామాగ్రి జకాత్: ఈ నాలుగు షరతులున్నప్పుడే వాటిలో జకాత్ ఉంది: 1) వాటికి తాను అధికారి అయి ఉండాలి. 2) వ్యాపార ఉద్దేశ్యంతో ఉండాలి. 3) వాటి ధర నిసాబ్ కు చేరి ఉండాలి, వెండి బంగారాల నిసాబే (2.5%) వాటి నిసాబ్. 4) సంవత్సరం గడవాలి.

ఈ షరతులు పూర్తిగా ఉన్నప్పుడు దాని ధర నుండి జకాత్ తీయాలి, ఒకవేళ అతని వద్ద బంగారం, వెండి, నెట్ క్యాష్ ఉంటే నిసాబ్ పూర్తి అగుటకు వాటిని వ్యాపార సామాగ్రిలో కలపాలి. వస్త్రం, ఇల్లు మరియు వాహనం లాంటి వ్యాపార సామాగ్రిలోని వస్తువులు తన వాడుకలో తీసుకుంటే వాటి జకాత్ లేదు, కాని ఎప్పుడు వాటిని వ్యాపార సామాగ్రి అని ఉద్దేశిస్తాడో అప్పటి నుండి సంవత్సరం లెక్కించాలి[1].

జకాతుల్ ఫిత్ర్ (ఫిత్రా): పండుగ రాత్రి మరియు పండుగ రోజు తనకు మరియు తన పిల్లలకు ఎంత అవసరం ఉందో అంతకంటే ఎక్కువ ఉపాధికి అధికారి అయిఉన్న ప్రతి ముస్లింపై ఇది విధిగా ఉంది. ఒక వ్యక్తి ఫిత్రా తన ఊళ్ళో చెలామణిగా ఉన్న ఆహారంలో నుండి 2¼ కిలోలు తీయాలి, స్త్రీ తరఫునైనా పురుషుడి తరఫునైనా సరే. ఇంకా ఎవరి ఆధీనంలో పండుగ రాత్రి ఎంత మంది ఉన్నారో అతను వారి వైపున కూడా ఫిత్రా తీయాలి. పండుగ రోజు పండుగ నమాజుకు ముందు ఫిత్రా తీయడం అభిలషణీయం, నమాజు

[1] వ్యాపార సామాగ్రి నిసాబ్: 85గ్రాముల బంగారం ధర. లేదా 595 గ్రాముల వెండి ధర. జకాత్ తీసే సమయం వచ్చినప్పుడు ఆ రెండిటిలో తక్కువ ధర దేనిది ఉందో దాని లెక్కతో జకాత్ తీయాలి.

తర్వాత వరకు ఆలస్యం చేయుట యోగ్యం కాదు, పండుగ కంటే ఒక రోజు లేదా రెండు రోజుల ముందు తీయవచ్చును. కొంత మంది ఫిత్రా ఒక వ్యక్తికి మరియు ఒక వ్యక్తి ఫిత్రా కొంత మందికి ఇవ్వవచ్చును.

జకాత్ తీయుట: జకాత్ (ఆలస్యం చేయకుండా) వెంటనే తీయుట విధిగా ఉంది, పిల్లవాడు మరియు పిచ్చివాని వైపు నుండి అతని వలీ తీయాలి. విధిగా ఇవ్వవలసిన జకాత్ బహిరంగముగా తీయుట సున్నత్, మరియు జకాత్ యొక్క అధికారి స్వయంగా తన జకాత్ తీయాలి. బాధ్యతగల వ్యక్తి జకాత్ తీయునప్పుడు స్వయంగా సంకల్పం చేసుకోవాలి. సామాన్య దానధర్మాల సంకల్పంతో మొత్తం సొమ్ములో నుండి తీయవలసిన హక్కు తీసినా అది జకాత్ అనబడదు. ప్రతి జకాత్ సొమ్ము అదే నగరంలోని బీదవాళ్ళకు ఇచ్చుట అతిఉత్తమం. అయితే అవసరనిమిత్తం వేరే ఊళ్ళోని బీదవాళ్ళకు ఇవ్వడం కూడా యోగ్యమే. నిసాబ్ కు చేరిన సొమ్ములో నుండి జకాత్ సంవత్సరం రెండు సంవత్సరాల ముందు చెల్లించడం కూడా సహీ అగును మరియు సరిపోవును.

జకాత్ తీసుకునే హక్కుదారులు: ఎనిమిది రకాలవారు: 1) బీదవాళ్ళు, 2) నిరుపేదలు, 3) జకాత్ వుసూలు చేసే ఉద్యోగి, 4) హృదయాలు గెలుచుకొనుటకు, 5) బానిసలను స్వతంత్రులు చేయటానికి, 6) అప్పులపాలైనవారు, 7) అల్లాహ్ మార్గంలో, 8) బాటసారి.

వీరిలో ప్రతి ఒక్కరికి తన అవసరం ప్రకారం ఇవ్వబడును, కాని జకాత్ వుసూలు చేసే ఉద్యోగి ధనవంతుడైనప్పటికీ జీతముగా ఇవ్వబడును. దేశపరిపాలన పగ్గాలు ఖవారిజ్ మరియు దేశద్రోహుల్లాంటి వారి చేతిలో వచ్చి వారికి జకాత్ ఇవ్వవలసి వచ్చినా సరిపోవును. పాలకుడు ఇష్టపరంగా గాని లేదా బలవంతంగా గాని జకాత్ తీసుకుంటే, ఆ పిదప అతను అందులో న్యాయం చేసినా అన్యాయం చేసినా జకాత్ చెల్లించినట్లే.

జకాత్ సొమ్ము కాఫిర్కు, బానిసకు, ధనవంతునికి, ఎవరి ఖర్చులు తనపై ఉన్నాయో వారికి, హాషిం వంశానికి  చెల్లించడం సరికాదు, అజ్ఞానంతో హక్కు లేనివానికి చెల్లించిన తర్వాత తెలిస్తే అది సరిపోదు. బీదవాడు అని భావించి ఇచ్చిన తర్వాత తీసుకున్న వ్యక్తి ధనికుడని తెలిస్తే అది సరిపోతుంది మరోసారి చెల్లించనవసరం లేదు.

నఫిల్ దానధర్మాలు: ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపారుః **ఒక విశ్వాసికి అతను చనిపోయిన తర్వాత అతని కర్మల మరియు సత్కార్యాల నుండి అతనికి ప్రయోజనం కలిగించేవి అతను నేర్చుకొని ఇతరులకు నేర్పిన (ధర్మ)విద్య, వెనక వదలిన సదాచరణలో ఉన్న సంతానం, వారసత్వంలో వదలిన ఖుర్ఆన్, నిర్మాణం (చేసిన, లేదా పాల్పంచుకున్న) మస్జిద్, బాటసారులకు తయారు చేయించిన గృహం, జారీ చేయించిన నదీ, కాలువ (బోరు), సజీవంగా, ఆరోగ్యంగా ఉండి తన ధనం నుండి చేసిన దానధర్మాలు అతను చనిపోయిన తర్వాత అతనికి లాభం చేకూరుస్తాయి.** (ఇబ్ను మాజ).

# ఉపవాసం

**రమదాను ఉపవాసాలు విధిగావించబడినాయి. ప్రతి** విచక్షణా జ్ఞాణం గల, యుక్తవయస్సుకు చేరిన ముస్లిం స్త్రీ పురుషునిపై రోజా విధిగావించబడింది. బహిష్టు మరియు నిఫాసులో ఉండకూడదు. యుక్తవయస్సుకు చేరని పిల్లలు అలవాటు కావడానికి వారిలో శక్తి ఉంటే ఉపవాసం ఉండాలని ఆదేశించాలి. రమదాను మాసం ప్రవేశించిందనే విషయం ఈ రెండిట్లో ఏదైనా ఒకదాని ద్వారా తెలియును: 1) నెలవంక చూడటం, దాని విషయంలో బాధ్యతగల న్యాయశీలుడైన ముస్లిం సాక్ష్యం సరిపోవును, ఆ సాక్షి స్త్రీ ఇచ్చినా సరే. **2)** షాబాన్ మాసం 30 రోజులు పూర్తియగుట. **ఉపవాస ఆరంభం విధియగును** ఉషోదయం నుండి సూర్యాస్తమయం వరకు. విధి (ఫర్జ్) ఉపవాసాల సంకల్పం ఫజ్ర్ కు ముందే చేసుకోవాలి.

**ఉపవాసమును భంగపరచు విషయాలు:**

**1) సంభోగం,** ఇందువల్ల ఒక రోజు ఉపవాసం ఉండాలి మరియు పరిహారం చెల్లించాలి: బానిసకు విముక్తి కలిగించాలి, ఆ శక్తి లేకుంటే ఎడతెగకుండా రెండు నెలల ఉపవాసాలుండాలి, ఈ శక్తి కూడా లేనిచో 60 నిరుపేదలకు అన్నం తినిపించాలి, ఈ శక్తి కూడా లేనిచో అలాంటి వారిపై ఏమీ లేదు.

**2) ఇంద్రియం వెలువడుట:** ముద్దులాట వల్ల, ముట్టుకోవడం వల్ల, చేతి ప్రయోగం వల్ల అది వెలువడుతే ఉపవాసం భంగమగును కాని నిద్రలో ఎవరికైనా స్ఖలనం అయినచో ఏ పాపం లేదు.

**3) తెలిసి తినిట త్రాగుట,** తెలియకుండా మరచిపోయి తింటే త్రాగుతే అతని ఉపవాసం భంగం కాదు.

**4) హిజామ (క్లిప్పింగ్) ద్వారా రక్తం తీయడం వలన లేదా రక్తదానం వల్ల ఉపవాసం భంగమగును**, కాని రక్తపరీక్ష కొరకు లేదా ఉద్దేశం లేకుండా పుండు నుండి మరియు ముక్కు నుండి కొంచెం రక్తం వెలువడితే ఉపవాసం భంగమవదు.

**5)** తెలిసి, కావాలని **వాంతి చేయుట.**

గాలిలో ఎగిరి వచ్చి దుమ్ము నోట్లో పడితే, లేదా పుక్కిలించడం, ముక్కులోకి నీళ్ళు ఎక్కించడం ద్వారా నీళ్ళు గొంతులో చేరుతే, లేదా ఆలోచన వల్ల ఇంద్రియం వెలితే, లేదా నిద్రలో స్ఖలనం అయితే, లేదా రక్తం వెలువడితే, లేదా ఉద్దేశం లేకుండా వాంతులవుతే ఉపవాసం భంగం కాదు.

**రాత్రి అయిందని (సూర్యాస్తమయం అయిందని) తిన్న వ్యక్తికి కొంత సేపటి తర్వాత ఇంకా పగలే ఉందనే** తెలిస్తే అతనిపై ఖజా విధియగును. ఫజ్ర్ సమయం **అయిందన్న విషయంలో అనుమానానికి గురై ఇంకా రాత్రే ఉందని భావించి తింటే** అతని ఉపవాసం భంగం కాదు. ఎవరు సూర్యస్తమయం విషయంలో అనుమాన పడి తిన్నాడో తర్వాత సూర్యస్తమయం కాలేదని తెలిస్తే అతనిపై ఖజా విధియగును.

**ఉపవాసం ఉండనివారి ఆదేశాలు:** ఎలాంటి ధార్మిక కారణం లేకుండా రమదాన్ ఉపవాసాలు ఉండకపోవడం నిషిద్ధం. బహిష్టు మరియు బాలింత స్త్రీలు తప్పక ఉపవాసం వదలుకోవాలి. ఏదైనా విపత్తు నుండి ఓ అగత్యపరుడిని కాపాడుటకు ఉపవాసం వదులుకోవలసి వస్తే అతను ఉపవాసం వదలుకొనుట విధిగా ఉంది. ఖస్ర్

చేయునంత దూరం ప్రయాణం చేసిన వ్యక్తి ఉపవాసం ఉండడం కష్టంగా ఉంటే వదులుకోవచ్చు. ఏదైనా హాని కలుగుతుందన్న భయం ఉన్న రోగి కూడా వదులుకోవచ్చు. పగటి పూట ప్రయాణం చేయనున్న వ్యక్తి కూడా వదులుకోవచ్చు. అలాగే గర్భిణి మరియు పాలు త్రాపించే స్త్రీ తన గురించి లేదా తన సంతానానికి నష్టం కలుగుతుందని భావిస్తే ఉపవాసం వదులుకోవచ్చు. ఇలాంటి వారందరిపై ఆ ఉపవాసాలు ఖజా విధియగును. అయితే గర్భిణి మరియు పాలిచ్చు స్త్రీ కేవలం తమ సంతానానికి నష్టం వాటిల్లుతుందని భయం ఉన్నందు వల్ల ఉపవాసం వదులుకుంటే ప్రతి ఉపవాసానికి బదులుగా ఒక్క నిరుపేదకు అన్నం పెట్టాలి.

వయసు పైబడినందుకు లేదా స్వస్థత లభించే ఆశ లేని రోగం వల్ల ఉపవాసం ఉండలేకపోతే ప్రతి ఉపవాసానికి బదులుగా ఒక నిరుపేదకు అన్నం పెట్టాలి, వారిపై ఖజా లేదు.

ఖజా ఉపవాసాలు మరో రమదాను వచ్చే వరకు ఏదైనా కారణం వల్ల ఉండలేకపోతే వారు ఆ తర్వాత కేవలం ఖజా చేయాలి. కాని ఎలాంటి కారణం లేకుండా ఖజా ఉపవాసాలు ఉండనివారు ప్రతి ఒక్క ఉపవాసానికి బదులుగా ఒక ఉపవాసం ఖజా ఉండాలి మరియు ఒక నిరుపేదకు అన్నం పెట్టాలి. ఇక ఎవరయితే రమజాను ఖజా ఉపవాసాలు ఏదైనా కారణం వల్ల ఉండలేకపోయారో మళ్ళీ చనిపోయారో అలాంటి వారిపై ఎలాంటి పాపం లేదు. ఒకవేళ ఎలాంటి కారణం లేకుండా ఉండలేకపోతే అతని వైపు నుండి ఒక్కో ఉపవాసానికి బదులు ఒక నిరుపేదకు అన్నం పెట్టాలి. ఖజా ఉపవాసాలు పాటించడంలో ఎవరైనా అశ్రద్ధకు లోనై ఆ తర్వాత చనిపోతే అతని వారసుడు ఆ ఉపవాసాలు పాటించడం సున్నత్, అలాగే ఉపవాసం ఉండాలని మ్రొక్కుకొని అవి ఉండక ముందే చనిపోతే కూడా వారసుడు ఉండడం సున్నత్, అయితే ఆ మ్రొక్కుబడి అల్లాహ్ విధేయతలో ఉండాలి, ఇంకా అల్లాహ్ విధేయతలోని ప్రతి మ్రొక్కుబడిని చెల్లించడం కూడా సున్నతే.

ఎవరైనా ఏదైనా కారణంతో ఉపవాసం ఉండలేదు, అయితే ఇంకా పగలు ఉండగానే ఆ కారణం తొలగిపోతే అతను అప్పటి నుండే తినడం త్రాగడం మానుకోవాలి కాని అతను మరియు పగటి పూట ఏ సమయంలోనైనా ఇస్లాం స్వీకరించిన వ్యక్తి, పరిశుభ్రమైన బహిష్టు స్త్రీ, స్వస్థత పొందిన రోగి, తిరిగి స్వగ్రామానికి చేరుకున్న ప్రయాణికుడు, యుక్తవయస్సుకు చేరిన బాలబాలికలు, జ్ఞానం పొందిన పిచ్చివాడు, స్పృహ వచ్చిన వారందరూ ఆ దినము యొక్క కొంత భాగం ఉపవాసం ఉన్నా దానికి బదులుగా ఒక రోజు ఉపవాసం ఖజా ఉండాలి. ఎవరికైతే రమజాను రోజుల్లో ఉపవాసం ఉండని అనుమతి ఉందో అతను ఆ రోజుల్లో వేరే ఉపవాసాలు పాటించరాదు.

**నఫిల్ ఉపవాసాలు:** నఫిల్ ఉపవాసాల్లో ఎక్కువ ఘనతగలవి: ఒక రోజు తర్వాత ఒక రోజు ఉపవాసం పాటించడం, ఆ తరువాత సోమవారం మరియు గురువారాల ఉపవాసాలు, ఆ తరువాత ప్రతి నెలలో మూడు రోజులు, అది ప్రతి చంద్ర మాసం ప్రకారం 13,14,15 తేదీలలో ఉపవాసం పాటించడం, అతి ఉత్తమం. ముహర్రమ్ మరియు షాబాన్ మాసాల్లో అధికంగా ఉపవాసాలు పాటించడం, ఆషూరా (ముహర్రం

10దవ తేదిన), అరఫా రోజు (జిల్ హిజ్జ 9వ తేదిన) మరియు షవ్వాల్ మాసంలో ఆరు రోజుల ఉపాసాలు పాటించడం సున్నత్. కేవలం రజబ్ మాసంలో, విడిగా జుమా లేదా శనివారాల్లో ఉపవాసాలు ఉండడం మక్రూహ్. అలాగే అనుమానం ఉన్న రోజున అంటే మేఘాలు క్రమ్ముకొని లేకున్నా షాబాన్ మాసంలోని 30వ తేదిన ఉపవాసం పాటించడం కూడా మక్రూహ్. ఈదుల్ ఫిత్ర్ మరియు ఈదుల్ అజ్హా మరియు తష్రీక్ రోజుల్లో అంటే ఈదుల్ అజ్హా తర్వాత మూడు రోజుల్లో ఉపవాసాలు పాటించడం నిషిద్ధం అయితే హజ్జె తమత్తు లేదా హజ్జె ఖిరాన్ చేయువారు ఖుర్బానీ ఇవ్వలేని పక్షంలో దానికి బదులుగా ఉండవలసిన 10 ఉపవాసాల్లో 3 తష్రీక్ రోజుల్లో పాటించవచ్చును.

**ముఖ్య విషయాలు:**

* ఎవరు హదసె అక్బర్ కు లోనయ్యారో ఉదాహరణకు జునుబీ, ఫజ్ర్ కు ముందు పరిశుభ్రమైన బహిష్టు మరియు బాలంత స్త్రీలు, ఫజ్ర్ అజాన్ తర్వాత గుస్ల్ (స్నానం) చేయడం అంతకు ముందు సహరీ భుజించడం యోగ్యమే, వారి ఆ ఉపవాసం సహీహ్ అగును.
* ఎలాంటి నష్టం లేదని నమ్మకమున్నప్పుడు ముస్లిములతో పుణ్యకార్యంలో పాలుపంచుకోవడానికి బహిష్టు రమదాను తర్వాత ఆలస్యంగా రావడానికి ఏదైనా మందు ఉపయోగించడం యోగ్యమే.
* ఉపవాసి ఉమ్మి మింగితే లేదా లోపల ఉన్న తెమడ మింగేస్తే ఉపవాసం భంగం కాదు.
* ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చెప్పారుః నా అనుచర సంఘం ఇఫ్తార్ లో తొందరపాటు సహరీలో ఆలస్యం చేయునంత వరకు మేలైన స్థితిలో ఉంటారు. (అహ్మద్ 21312).

ఇంకా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా చెప్పారు: ప్రజలు ఇఫ్తార్ చేయడంలో త్వరపడినంత కాలం ధర్మం పురోగతిలో ఉంటుంది, ఎందుకనగా యూదులు మరియు క్రైస్తవులు చాలా ఆలస్యంగా ఇఫ్తార్ చేస్తారు. (అబూదావూద్ 2353).

* ఇఫ్తార్ సందర్భంలో అధికంగా దుఆ చేయాలి. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చెప్పారు: ఉపవాస విరమణ సందర్భంలో ఉపవాసి దుఆ రద్దు కాదు. (కాని ఈ హదీథు జఈఫ్ అని షేఖ్ అల్బానీ రహిమహుల్లాహ్ చెప్పారు. ఇబ్ను మాజ 1753). ఇఫ్తార్ సందర్భంలో చేయవలసిన దుఆలలో ఇదొకటిః జహబజ్జమఉ వబ్తల్లతిల్ ఉరూఖు వసబతల్ అజ్రు ఇన్షాఅల్లాహ్
* తాజా ఖర్జూరంతో ఇఫ్తార్ చేయడం సున్నత్, అవి లేకుంటే సామాన్య ఖర్జూర పండ్లతో, అవి లేకుంటే నీళ్లతో.
* ఉపవాస స్థితిలో సుర్మా పెట్టుకోవడం, కళ్ళు మరియు చెవులలో చుక్కల మందు వేసుకోవడం నుండి జాగ్రత్తపడటం మేలు ఇలా భేదాభిప్రాయం నుండి కూడా బైట పడినట్లగును. చికత్స రీత్యా మరీ అవసరం ఉంటే ఉపయోగిండంలో పరవాలేదు, దాని రుచి గొంతులో చేరినా సరే. ఆ ఉపవాసము సహీ అగును.
* ఉపవాస స్థితిలో ఏ సమయంలోనైనా మిస్వాక్ చేయడం సున్నత్ అనడం అవాంఛనీయం (మక్రూహ్) కాదన్న మాటే నిజమైనది.

✱ ఉపవాసి పరోక్షనింద, చాడీలు మరియు అబద్ధాలు లాంటివి వదులుకోవడం విధిగా ఉంది, ఎవరైనా అతనిని దూషిస్తే, దుష్ప్రవర్తకు దిగితే 'నేను ఉపవాసిని' అని చెప్పాలి. ఉపవాసి నాలుక మరియు అవయవాలను పాపాల నుండి కాపాడుకోవడంతోనే తన ఉపవాసాన్ని కాపాడగలడు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చెప్పారుః అసత్యం పలకటం మరియు దానిపై ఆచరణను వదలుకోలేని వ్యక్తి అన్నపానీయాల్ని వదలుకోవడం అల్లాహ్ కు ఏ మాత్రం అవసరం లేదు. (బుఖారి 1903).

✱ ఉపవాసికి భోజన ఆహ్వానం ఇవ్వబడితే అతను పాల్గొని ఆహ్వానం ఇచ్చినవారి కొరకు దుఆ చేయాలి, ఉపవాసం లేకుంటే వారి వద్ద భోజనంలో పాల్గొనాలి.

✱ లైలతుల్ ఖద్ర్ (ఘనమైన రేయి) సంవత్సరంలోకెల్లా అతిఉత్తమమైన రేయి, దానిని పొందుటకు రమజాను చివరి దశ ప్రత్యేకించబడినది, అధికంగా 27వ రాత్రిలో ఉంటుంది. ఆ రాత్రిలో సత్కార్యాలు చేయడం వెయ్యి నెలల్లో చేసే సత్కర్మలకంటే ఉత్తమమైనది. దాని కొన్ని సూచనలున్నాయిః దాని మరుసటి రోజు ఉదయించే సూర్యుని కిరణాలలో వేడి తక్కువగా ఉంటుంది, అది తేటతెల్లగా ఉంటుంది. వాతవరణం నియంత్రణలో ఉంటుంది, ముస్లిం ఒక్కోసారి దానిని పొందుతాడు కాని అతనికి తెలియదు, అతనితో కోరబడేదేమిటంటే అతను రమజానులో అధిక ఆరాధన చేయుటకు ప్రయత్నించాలి, ప్రత్యేకంగా చివరి దశలో, ఏ రాత్రి కూడా తరావీహ్ నమాజ్ చేయకుండా తనకు తాను నష్టానికి గురిచేసుకోకూడదు. జమాఅత్ తో (సాముహికంగా) తరావీహ్ నమాజు చేస్తున్నప్పుడు ఇమాం కంటే ముందు వెళ్ళిపోకూడదు, ఇమాంతో పూర్తి నమాజు చేసుకోవాలి అందువల్ల రాత్రంతా నమాజు చేసినంత పుణ్యం లభించును.

✱ ఎవరు నఫిల్ ఉపవాసముంటున్నారో వారు దానిని పూర్తి చేయడం (అంటే సూర్యాస్తమయం వరకు) సున్నత్ కాని విధి కాదు, ఒకవేళ కావాలని సూర్యాస్తమయానికి ముందే ఉపవాస విరమణ (ఇఫ్తార్) చేస్తే అభ్యంతరమేమీ లేదు, దాని ఖజా చేసే అవసరం కూడా లేదు.

**ఏతెకాఫ్** అంటే విచక్షణ జ్ఞానం గల ముస్లిం అల్లాహ్ ఆరాధనా ఉద్దేశ్యంతో మస్జిదులో ఉండుట. **దీని షరతు** ఏమిటంటే ఏతికాఫ్ లో ఉండే వ్యక్తి హదసె అక్బర్ నుండి పరిశుభ్రంగా ఉండాలి, మరీ అత్యావసరమైన కార్యాలకు తప్ప బైటికి వెళ్ళకూడదు; ఉదాహరణకు అన్నపానీయాల కొరకు, కాలకృత్యాలు తీర్చుకొనుటకు, విధి స్నానం చేయుటకు. అనవసరంగా బైటికి వెళ్తే మరియు భార్యతో సంభోగిస్తే ఏతికాఫ్ వ్యర్థమవుతుంది. ఏతికాఫ్ ఏ సమయంలోనైనా సరే **సున్నతే** అయితే రమదానులో దాని ప్రాముఖ్యత ఎక్కువగా ఉంది, చివరి దశలో మరీ ఎక్కువగా ఉంది. ఏతికాఫ్ యొక్క **కనీస సమయం** ఒక గంట. ఒక రాత్రి పగలు కంటే తక్కువ ఉండటం అభిలషణీయం కాదు. స్త్రీ తన భర్త అనుమతి లేకుండా ఏతికాఫ్ చేయకూడదు. ఏతికాఫ్ లో ఉన్న వ్యక్తి అల్లాహ్ ఆరాధన మరియు ఆయన విధేయతలో నిమగ్నులై ఉండాలి. ఇతర సందర్భాల్లో ముబాహాత్ ను (యోగ్యమైనవాటిని) అధికంగా ఉపయోగించడం మానుకోవాలి, వృధా కార్యకలాపాలకు దూరంగా ఉండాలి.

# హజ్ మరియు ఉమ్రహ్ పవిత్ర యాత్రలు

హజ్, ఉమ్రహ్ జీవితంలో ఒకసారి విధిగా ఉంది. అవి రెండు విధి కావడానికి షరతులు: 1) ఇస్లాం, 2) బుద్ధిజ్ఞానాలు, 3) యుక్తవయస్సుకు చేరుట, 4) స్వతంత్రుడై ఉండుట, 5) స్థోమత కలిగి ఉండుట; స్థోమత అంటే ప్రయాణ సౌకర్యం మరియు తనపై ఆధారపడిన ఇంటివారి ఖర్చులు ఆదా చేశాక రాను పోను ఖర్చులు కలిగి ఉండడం. ఎవరు స్థోమత కలిగి ఉండి, అశ్రద్ధతో హజ్ చేయక అదే స్థితిలో చనిపోయాడో అతని ఆస్థిలో నుండి హజ్, ఉమ్రహ్ కు సరిపడు సొమ్ము తీసుకొని ఎవరైనా హజ్, ఉమ్రహ్ చేయాలి. కాఫిర్ మరియు పిచ్చివారు చేసిన హజ్, ఉమ్రహ్ లు సహీహ్ కావు. పిల్లవాడు మరియు బానిసలు చేసిన హజ్ సహీహ్ అగును కాని అది తప్పనిసరి హజ్ కు బదులు కాజాలదు. (అంటే పిల్లవాడు యువకుడయ్యాక మరియు బానిస విడుదలయ్యాక హజ్ స్థోమత వారికి ఉన్నప్పుడు మరోసారి హజ్ చేయడం వారిపై తప్పనిసరి. ముందు చేసిన హజ్ దీనికి సరిపోదు). స్థోమత లేని బీదవ్యక్తి అప్పు చేసి హజ్ చేస్తే అతని హజ్ సహీహ్ అగును. ఎవరైనా ఇతరుల తరఫు నుండి హజ్ చేశాడు కాని ముందు స్వయంగా తన కోసం హజ్ చేయలేదు అలాంటప్పుడు ఆ హజ్ అతని కోసమే అవుతుంది.

ఇహ్రామ్: ఇహ్రామ్ కు ముందు తీయబడే వెంట్రుకలు, గోళ్ళు తీసేసి శుభ్రం కావడం, స్నానం చేయడం, సువాసన పూసుకోవడం, కుట్టబడిన వస్త్రాలు తీసివేసి శుభ్రమైన తెల్లని ఒక లుంగీ కట్టుకుని, పైన ఒక తెల్లటి దుప్పటితో కప్పుకోవడం. తర్వాత లబ్బైక్ అల్లాహుమ్మ ఉమ్రతన్ లేదా లబ్బైక్ హజ్జన్ లేదా లబ్బైక్ హజ్జన్ వ ఉమ్రతన్ అని ఇహ్రామ్ స్థితిలో ప్రవేశించాలి. దారి మధ్యలో ఏదైనా ఆటంకం కలిగి ఇహ్రామ్ విడిచే స్థితి ఎదురు కావచ్చనే భయముంటే పై లబ్బైక్...తో పాటు ఈ పదాలు కూడా పలకాలి: **ఎవరైనా ఆటంకం కలగజేస్తే, అడ్డు పడితే నీవు అడ్డుకున్న ప్రాంతంలోనే నేను ఇహ్రామ్ స్థితి నుండి హలాల్ స్థితిలోకి వచ్చేస్తాను.**

**హజ్ చేసే వ్యక్తి ఈ మూడిట్లో ఒక పద్ధతి ప్రకారం హజ్ చేయవచ్చును:** తమత్తు, ఇఫ్రాద్ మరియు ఖిరాన్. వీటిలో ఉత్తమమైనది తమత్తు: అంటే హజ్ మాసాల్లో ఉమ్రహ్ ఉద్దేశంతో ఇహ్రామ్ కట్టుకుని ఉమ్రహ్ పూర్తి చేశాక, హజ్ దినాలు మొదలైన తర్వాత హజ్ సంకల్పంతో ఇహ్రామ్ ధరించాలి. ఇఫ్రాద్: కేవలం హజ్ గురించి మాత్రమే ఇహ్రామ్ సంకల్పం చేసుకొనుట. ఖిరాన్: ఒకేసారి హజ్ మరియు ఉమ్రహ్ సంకల్పాలతో ఇహ్రామ్ ధరించుట లేదా ఉమ్రహ్ సంకల్పంతో ఇహ్రామ్ ధరించి, దాని తవాఫ్ ప్రారంభించే ముందు హజ్ సంకల్పాన్ని అందులో కలుపుట.

హజ్ చేసే వ్యక్తి తన వాహనంపై కూర్చున్న తర్వాత తల్బియా చదువుతూ ఉండాలి: **లబ్బైకల్లాహుమ్మ లబ్బైక్, లబ్బైక లాషరీక లక లబ్బైక్, ఇన్నల్ హంద వన్నిఅమత లక వల్ ముల్క్ లాషరీక లక్.** స్త్రీలను మినహాయించి, పురుషులు తల్బియాను అధికంగా, గొంతెత్తి చదవడం అభిలషణీయం.

**ఇహ్రామ్ నిషేధాలు:** ఇహ్రాం స్థితిలో తొమ్మిది నిషేధాలున్నాయి: **1)** వెంట్రుకలు తీయడం, **2)**గోళ్ళు తీయుట, **3)** పురుషులు కుట్టిన బట్టలు ధరించడం, అయితే లుంగీ లాంటిది దొరకనప్పుడు పైజామ, చెప్పులు లేనప్పుడు మేజోళ్ళు తొడగవచ్చును కాని చీలమండలాలు కనబడే విధంగా ఉండాలి, దాని వల్ల ఎలాంటి పరిహారం చెల్లించనవసరం లేదు. **4)**పురుషులు తల కప్పుకొనుట, **5)** శరీరం మరియు దుస్తులలో సువాసన పూసుకొనుట. **6)**తినుటకు యోగ్యమైన జంతువులను వేటాడుట, **7)** వివాహమాడుట, ఇది నిషిద్ధమైనప్పటికీ దీనిపై కూడా

ఏ పరిహారం లేదు. **8)** కామవాంఛతో భార్యను అదుముకొనుట, ముద్దుపెట్టుకొనుట, దీని పరిహారం ఒక మేక, లేదా మూడు రోజుల ఉపవాసాలు లేదా ఆరుగురు నిరుపేదలకు అన్నం పెట్టుట. **9)** సంభోగించుట. ఇది మొదటి హలాల్ కు ముందు జరిగితే అతని ఆ హజ్ వ్యర్థం అవుతుంది, అతను మిగిలిన హజ్ కార్యాలు పూర్తి చేయాలి మరియు తర్వాత సంవత్సరం మరోసారి హజ్ చేయాలి, అది దీనికి ఖజా అగును, ఇంకా ఒక ఒంటె జిబహ్ చేసి మక్కాలోని బీదవాళ్ళలో పంచిపెట్టాలి. ఒకవేళ మొదటి హలాల్ తర్వాత జరిగితే అతని హజ్ వ్యర్థం కాదు, ఒక ఒంటె పరిహారంగా ఇవ్వడం విధిగా ఉంటుంది. ఒకవేళ ఉమ్రహ్ సందర్భంలో సంభోగిస్తే అతని ఉమ్రహ్ వ్యర్థమగును, ఒక మేక పరిహారంగా చెల్లించాలి, మరియు ఖజా ఉమ్రహ్ చేయడం కూడా విధిగా ఉండును. సంభోగం తప్ప మరే దానితోనూ హజ్ ఉమ్రహ్ లు వ్యర్థం కావు. స్త్రీ విషయం కూడా పురుషుల వలేనే, కాని ఆమె కుట్టిన బట్టలు ధరించవచ్చు, అయితే కళ్ళు ఉండే చోట రంధ్రములుగల నిఖాబ్ ధరించకూడదు (కాని పరపురుషుల ఎదుట పర్దా చేయుట విధి గనక ఓణ్ణి లేదా రంధ్రములు లేని ముఖం మొత్తాన్ని కప్పి ఉంచే నిఖాబ్ వేసుకోవచ్చును) మరియు చేతులలో గ్లౌసులు కూడా వేసుకోకూడదు.

**ఫిద్య (పరిహారం):** రెండు రకాలు: **1) ఇష్టప్రకారం చేసే ఫిద్య:** ఇహ్రాం స్థితిలో వెంట్రుకలు తీయడం, సువాసన పూసుకోవడం, గోళ్ళు తీయడం, లేదా పురుషులు తలను కప్పి ఉంచడం లేదా మరియు కుట్టిన వస్త్రాలు తొడగడం వలన - తన ఇష్టం ప్రకారం ఈ మూడిట్లో ఏదైనా ఒక పరిహారం (ఫిద్య)చెల్లించాలి; మూడు రోజుల ఉపవాసం ఉండాలి, లేదా ఆరుగురి నిరుపేదలకు అన్నం పెట్టాలి, ప్రతి నిరుపేదకు సుమారు సగం సాఅ అంటే కిలోన్నర చొప్పున, లేదా ఒక మేక జిబహ్ చేయాలి. ఇక వేటాడినందుకు ఏ జంతువును వేటాడాడో అలాంటిదానిని లేదా దానికి సమానమైన జంతువును పరిహారంగా ఇవ్వాలి, ఒకవేళ దానికి సమానమైనది లేకుంటే దాని ధరకు విలువ గట్టి అంత ధనం దానం చేయాలి. **2) క్రమం ప్రకారం:** ఇది హజ్జె తమత్తు మరియు హజ్జె ఖిరాన్ చేసేవారి పరిహారం, ఒక మేక జిబహ్ చేయడం, సంభోగం జరిగినందుకు ఒంటెను పరిహారంగా జిబహ్ చేయడం, మేక, ఒంటె యొక్క శక్తి లేనిచో మూడు రోజుల ఉపవాసాలు హజ్ రోజుల్లో మరియు ఏడు రోజుల ఉపవాసాలు ఇంటికి తిరిగొచ్చాక. హది (జంతు జబహ్ చేయడం) లేదా అన్నం పెట్టడం అనేది మక్కాలోని బీదవాళ్ళకు మాత్రమే.

**మక్కాలో ప్రవేశం:** హాజి మస్జిదె హరాంలో ప్రవేశించినప్పుడు కూడా ఇతర మస్జిదుల్లో ప్రవేశించినప్పుడు చదువే దుఆయే చదవడం ధర్మం. తర్వాత తవాఫ్ ప్రారంభించాలి. తమత్తు, ఇఫ్రాద్ మరియు ఖిరాన్ పద్ధతులలో హజ్ చేసేవారి కొరకు ఇది తవాఫె ఖుదూమ్ అవుతుంది, తొలి మూడు ప్రదక్షిణలలో ఇజ్తిబా చేయాలి అంటే పైవస్త్రాన్ని కుడి భుజం క్రింది నుండి తీసుకొని ఎడమ భుజముపై వేయాలి, తవాఫ్ హజ్రె అస్వద్ నుండి మొదలు పెట్టాలి, వీలయితే దానిని ముట్టుకోవాలి, చుంబించాలి లేదా దాని వైపునకు సైగ చేస్తూ బిస్మిల్లాహి వల్లాహు అక్బర్ అనాలి; తవాఫ్ లోని ప్రతి ప్రదక్షిణ లో హజ్రె అస్వద్ వద్దకు వచ్చినప్పుడు అల్లాహు అక్బర్ అనాలి, కాబా గృహం తన ఎడమ వైపున ఉండాలి, అలా ఏడు ప్రదక్షిణలు పూర్తి చేయాలి, అయితే మొదటి మూడు రౌండ్లు రమ్ల్ చేయడం మంచిది అది ఇతరులకు ఇబ్బంది కలిగించకుండా సాధ్యమైనప్పుడు, (రమ్ల్ అంటే దగ్గర దగ్గర అడుగులు వేస్తూ వడివడిగా నడవడం), మిగిలిన రౌండ్లు సామాన్యంగా నడుస్తూ పూర్తి చేయాలి. ప్రతి రౌండ్లో రుక్నె యమానీ వద్దకు వచ్చినప్పుడు దాని దగ్గర ఉంటే ముట్టుకోవాలి, దూరంగా ఉంటే

ఏమీ చేయనవసరం లేదు. రుక్నె యమానీ మరియు హజ్రె అస్వద్ మధ్యలో నడుస్తున్న ప్రతీసారి **రబ్బనా ఆతినా ఫిద్దున్యా హసనతౌ، వఫిల్ ఆఖిరతి హసనతౌ، వఖినా అజాబన్నార్** చదవాలి, మిగిలిన మూడు ప్రక్కలా తనికిష్టమైన ఏ దుఆనైనా చేయవచ్చును. హజ్రె అస్వద్ మరియు కాబా యొక్క తలుపు మధ్యలోని స్థలం ముల్తజమ్ వద్ద దుఆ చేయాలి, తవాఫ్ పూర్తి అయ్యాక సాధ్యమైతే మఖామె ఇబ్రాహీం వద్దకు వచ్చి రెండు రకాతులు చేయాలి, మొదటి రకాతులో సూరతుల్ ఫాతిహా తర్వాత ఖుల్ యా అయ్యుహల్ కాఫిరూన్ సూరహ్ మరియు రెండవ రకాతులో సూరతుల్ ఫాతిహా తర్వాత ఖుల్ హువల్లాహు అహద్ సూరహ్ చదవాలి, సాధ్యమైతే హజ్రె అస్వద్ ను ముట్టుకోవాలి, కడుపు నిండా జమ్ జమ్ నీరు త్రాగాలి, సఫా వైపుకు వెళ్ళి, దానిపై ఎక్కుతూ **అబ్దఉ బిమా బదఅల్లాహు బిహీ** చదవి,**ఇన్నస్సఫా వల్ మర్వత మిన్ షఆరిల్లాహ్** చదవాలి, అల్లాహు అక్బర్, లాఇలాహ ఇల్లల్లాహ్ అనాలి, ఖిబ్లా వైపు ముఖం చేసి, రెండు చేతులెత్తి దుఆ చేయాలి. ఆ తర్వాత మర్వా వైపు ఆకుపచ్చని లైట్ల గుర్తు వచ్చే వరకు నడిచి రావాలి, అక్కడి నుండి మరో ఆకుపచ్చని లైట్ల గుర్తు వరకు పరుగెత్తాలి, ఆ తర్వాత మర్వా వరకు నడచి రావాలి, సఫాపై చేసిన మాదిరిగానే మర్వాపై చేయాలి, కాని ఇన్నస్సఫా.... ఆయత్ చదవకూడదు. అక్కడి నుండి దిగి (సఫా నుండి మర్వా వరకు చేసిన మొదటి రౌండ్ మాదిరిగా) మిగిలిన ఆరు సార్లు నడిచి, ఏడు రౌండ్లు పూర్తి చేయాలి, అయితే గుర్తుంచుకోండి! సఫా నుండి మర్వా వరకు ఒక రౌండ్ మరియు మర్వా నుండి సఫా వరకు మరొక రౌండ్, ఆ తర్వాత తలవెంట్రుకలు కత్తిరించుకోవాలి లేదా పూర్తిగా తీసివేసి తల గొరిగించుకోవాలి, తల గొరిగించడం ఉత్తమం, కాని హజ్జె తమత్తు చేసేవారు ఉమ్రహ్ చేసిన తర్వాత తలవెంట్రుకలు కత్తిరించుకోవడం మంచిది ఎందుకనగా ఆ తర్వాత అతను హజ్ లో తల గొరిగించ వలసి ఉన్నది. ఆ తర్వాత ఇహ్రామ్ స్థితిలోని ఉన్న నిషేధాలు ముగిసి, హలాల్ అవుతాడు. కాని ఖిరాన్ మరియు ఇఫ్రాద్ చేసేవారు తవాఫె ఖుదూమ్ చేసిన తర్వాత పండుగ రోజు జమర అఖబా (పెద్ద స్థంభం)కు రాళ్ళు విసిరే వరకు హలాల్ కాలేరు. ఇందులో స్త్రీ, పురుషుని లాగే చేయాలి కాని తవాఫ్ మరియు సఈలో పురుషుల్లాగా పరుగులు తీయకూడదు. (స్త్రీలు తలగొరిగించుకోకూడదు)

**హజ్ విధానం:** జిల్ హిజ్జ ఎనిమిదవ రోజు (హజ్జె తమత్తు ఉద్దేశంతో ఉమ్రహ్ చేసి, హలాల్ అయి) మక్కాలో తానున్న ప్రాంతం నుండే హజ్ ఉద్దేశంతో ఇహ్రాం ధరించి (ఖిరాన్, ఇఫ్రాద్ పద్ధతిలో హజ్ చేసేవారు ఇహ్రాం స్థితిలోనే ఉంటారు గనక అదే స్థితిలో) మీనా వెళ్ళాలి, ఆ రోజంతా మరియు రాత్రంతా అంటే తొమ్మిదవ రాత్రి అక్కడే గడపాలి, ఇక తొమ్మిదవ రోజున సూర్యోదయం తర్వాత అరఫాత్ కు వెళ్ళాలి, పొద్దు వాలిన తర్వాత జొహ్ర్, అస్ర్ జమఅ మరియు ఖస్ర్ చేయాలి. అరఫాత్ ప్రాంతమంతా ఉండడానికి అనుకూలమైనదే అయితే వాదియె 'ఉరన' (పేరు గల లోయ) తప్ప. అక్కడ **లాఇలాహ ఇల్లల్లాహు వహ్దహూ లాషరీక లహూ లహుల్ ముల్కు వలహుల్ హందు వహువ అలా కుల్లి షైఇన్ ఖదీర్** అధికంగా చదువుతూ ఉండాలి, దుఆ, తౌబా ఎక్కువగా చేయాలి, అల్లాహ్ వైపునకు మరలాలి, సూర్యాస్తమయం తర్వాత నెమ్మదిగా, హుందాగా తల్బియా మరియు అల్లాహ్ జిక్ర్ చేస్తూ ముజ్దలిఫా వెళ్ళాలి, ముజ్దలిఫా చేరుకున్నాక మగ్రిబ్ మరియు ఇషా జమఅ మరియు ఖస్ర్ చేయాలి, అక్కడే పడుకొని రాత్రి గడపాలి, ఫజ్ర్ నమాజు తొలి సమయంలోనే చేయాలి, తెల్లారే వరకు దుఆ చేస్తూ ఉండాలి, సూర్యోదయానికి ముందే

అక్కడి నుండి బయలుదేరాలి, వాదియె ముహస్సిర్ చేరినప్పుడు అక్కడి నుండి మీనా వరకు వడివడిగా పోవాలి, జమరయె అఖబాకు ఏడు రాళ్ళు విసరాలి, ప్రతి రాయి విసిరేటప్పుడు అల్లాహు అక్బర్ అనాలి, అవి వేరుశనగ గింజంత సైజులో ఉండాలి అంతకంటే పెద్దదిగా ఉండకూడదు. విసిరేటప్పుడు చేయి పైకి ఎత్తాలి, రాయి హౌజ్ లో పడడం తప్పనిసరి గోడకు తాకకున్నా పరవాలేదు, రాళ్ళు కొట్టడం ఆరంభించినప్పుడు తల్బియా పలకడం మానుకోవాలి, తరువాత తన ఖుర్బానీ జంతువును బలిఇవ్వాలి. ఆ తర్వాత తల గొరిగించాలి, లేదా కటింగ్ చేయాలి కాని తల గొరగడం ఉత్తమం. హాజీ రాళ్ళు విసిరిన మరియు తల గొరిగించిన తర్వాత హలాల్ అయిపోతాడు. దీనిని మొదటి హలాల్ అంటారు, ఆ తర్వాత మక్కా వెళ్ళి తవాఫె ఇఫాజ (హజ్ తవాఫ్) చేయాలి, ఇది విధిగా చేయవలసిన తవాఫ్. తమత్తు పద్ధతిలో హజ్ చేసేవారు సఫా మర్వాల మధ్య నడక అంటే సయీ పూర్తి చేయాలి. ఖిరాన్ మరియు ఇఫ్రాద్ పద్ధతిలో హజ్ చేసేవారు తవాఫె ఖుదూమ్ తో సయీ చేయకుంటే, దానిని ఇప్పుడు చేయాలి, తవాఫ్, సఈ పూర్తయ్యాక సంపూర్ణంగా హలాల్ అయిపోతారు, చివరికి భార్యాభర్తల మధ్య సంభోగం కూడా యోగ్యమే. దీనినే రెండవసారి హలాల్ అంటారు. ఆ తర్వాత వచ్చే రాత్రులు మీనాలో గడపడం విధిగా ఉంది, పగలు ప్రొద్దు వాలిన తర్వాత  ప్రతి ఒక్క జమరాకు ఏడేసి రాళ్ళు కొట్టాలి. ముందు మొదటి చిన్న జమరాకు ఏడు రాళ్ళు కొట్టాలి, కొంచెం ముందుకు వెళ్ళి, నిలబడి దుఆ చేయాలి, తర్వాత మధ్య జమరా వద్దకు వెళ్ళి ఏడు రాళ్ళు కొట్టి, కొంచె ముందుకు పోయి ఎడమ ప్రక్కకు జరిగి దుఆ చేయాలి, ఆ తర్వాత పెద్ద జమరాకు ఏడు రాళ్ళు కొట్టాలి. ఆ తర్వాత అక్కడ నిలుచోకూడదు. అలాగే 12వ రోజు కూడా రాళ్ళు విసరాలి, అదే రోజు మీనా వదిలి వెళ్ళదలచినవారు సూర్యాస్తమయానికి ముందే వెళ్ళిపోవాలి, 12వ రోజునాటి సూర్యుడు ఆస్తమించే సరికి మీనా నుండి వెళ్ళకుంటే ఆ రాత్రి అక్కడే గడిపి 13వ రోజు కూడా రాళ్ళు కొట్టాల్సి ఉంటుంది. అయితే మీనా వదిలి వెళ్ళడంలో ట్రాఫిక్ జామ్ వలన లేదా కచ్చితంగా నిశ్చయించుకున్నారు, వెళ్ళడంలో ఆలస్యం అయి సూర్యస్తమయం అయితే పరవాలేదు. చూడ్డానికి ఖిరాన్ చేసేవారి కార్యాలు ఇఫ్రాద్ చేసేవారి లాగే ఉంటాయి, కాని ఖిరాన్ పద్ధతిలో హజ్ చేసే వారు తమత్తు చేసేవారి మాదిరిగా ఖుర్బానీ బలివ్వాలి. వాపసు ప్రయాణం ప్రారంభించే ముందు కాబా యొక్క తవాఫ్ చేయకుండానే వెళ్ళకూడదు, దీనినే తవాఫె విదా అంటారు. కాని బహిష్టు మరియు బాలింత స్త్రీలకు ఈ తవాఫ్ చేయకుండా వెళ్ళే మినహాయింపు ఉంది. తవాఫె విదా చేసిన తర్వాత ఏదైనా వ్యాపారంలో నిమగ్నులై పోతే మరోసారి తవాఫె విదా చేయ వలసి ఉన్నది. ఈ తవాఫ్ చేయకుండానే వాపసు ప్రయాణం మొదలు పెట్టిన వారు, దగ్గరలోనే ఉంటే తిరిగి వచ్చి తవాఫె విదా చేయాలి, ఒకవేళ చాలా దూరం వెళ్ళిపోతే అతనిపై దమ్ విధి అవుతుంది, అంటే ఒక మేక లేదా ఒంటె, ఆవులోని ఏడవ భాగం మక్కాలోని బీదవాళ్ళకు పంచాలి.

హజ్ అర్కానులు నాలుగు: 1) ఇహ్రాం అంటే హజ్ యాత్రలో ప్రవేశించే సంకల్పం (నియ్యత్). 2) అరఫాలో నిలవడం. 3) తవాఫె ఇఫాజ. 4) సఈ చేయడం.

హజ్ వాజిబాత్ ఎనిమిది: 1) మీఖాత్ నుండి ఇహ్రాం చేయుట. 2) అరఫాలో రాత్రి వరకు గడుపుట. 3)ముజ్దలిఫాలో అర్ధ రాత్రి తర్వాత కూడా ఉండుట. 4) తష్రీఖ్ (జిల్ హిజ్జ 11,12,13) రాత్రులు మినాలో గడుపుట. 5) జమరాత్ కు రాళ్ళు కొట్టుట. 6) గుండు లేదా వెంట్రుకలు కత్తిరించుకోవడం. 7) తవాఫె విదా. 8) తమత్తు మరియు ఖిరాన్ చేసేవారు ఖుర్బానీ బలిచ్చుట.

ఉమ్రా అర్కానులు మూడు: 1) ఇహ్రాం. 2) తవాఫ్. 3) సఈ.

ఉమ్రహ్ వాజిబాత్ రెండు:

1) మీఖాత్ నుండి ఇహ్రాం ధరించుట. 2) గుండు లేదా కటింగ్ చేయుట.

రుకున్ వదిలిన వారి ఆ ఆరాధనయే పూర్తి కాదు. వాజిబ్ వదిలితే దమ్ ద్వారా ఆ ఆరాధన పూర్తి అవుతుంది. సున్నత్ వదిలితే ఏ పరిహారమూ లేదు (సున్నతును వదులు కోవచ్చు అని ఎంత మాత్రం దీని భావం కాదు, కాని ఏ మనిషి ఏ నియ్యత్ తో సున్నతును వదులుతున్నాడో అల్లాహ్ బాగా ఎరుగువాడు, దాని ప్రకారం విచారించువాడు).

**కాబా యొక్క తవాఫ్ సహీహ్ కావడానికి పదమూడు షరతులు:** 1) ఇస్లాం. 2) బుద్ధి. 3)నిశ్చిత నియ్యత్. 4) తవాఫ్ సమయం కావడం. 5) శక్తిమంతుడు వస్త్రంతో దాచ వలసిన శరీర ప్రదేశాల్ని దాచిఉంచడం. 6) హదస్ నుండి శుభ్రం అగుట, చిన్నపిల్లలు తప్ప. 7)కచ్చితంగా ఏడు రౌండ్లు పూర్తి చేయుట. 8) కాబాను ఎడమ వైపున ఉంచాలి, ఇందులో తప్పు జరిగితే ఆ రౌండ్ మరోసారి చేయాలి. 9) నడుస్తూ తిరిగి వెనక్కి రాకూడదు. 10) నడవ గలిగే వ్యక్తి నడవాలి. 11) ఏడు రౌండ్లు ఒకటెనుక మరొకటి ఎడతెగకుండా చేయాలి. 12)మస్జిదె హరాం లోపల చేయాలి. 13) ఆరంభం హజ్రె అస్వద్ నుండి చేయాలి.

తవాఫ్ సున్నతులు: హజ్రె అస్వద్ ను ముట్టుకోవాలి, చుంబించాలి, దాని వద్ద అల్లాహు అక్బర్ అనాలి, రుక్నె యమానీని ముట్టుకోవాలి. ఇజ్తిబా, రమ్ల్. తవాఫ్ చేస్తూ చేస్తూ దుఆ, జిక్ర్ చేయాలి, సాధ్యమైనంత వరకు కాబాకు దగ్గర ఉండాలి, ఆ తర్వాత మఖామె ఇబ్రాహీం వెనక రెండు రకాతులు చేయాలి.

**సఈ షరతులు తొమ్మిది:** 1) ఇస్లాం. 2) బుద్ధి. 3) నియ్యత్. 4) ఎడతెగకుండా చేయాలి. 5) శక్తిగల వ్యక్తి నడవాలి. 6) ఏడు పూర్తి చేయాలి. 7) సఫా నుండి మర్వా వరకు అలాగే మర్వా నుండి సఫా వరకు పూర్తి చేయాలి. 8) సరియైన తవాఫ్ తర్వాత చేయాలి. 9) 1,3,5,7 బేసి సంఖ్యల ఆరంభం సఫా నుండి మరియు 2,4,6, సరి సంఖ్యల ఆరంభం మర్వా నుండి చేయాలి.

**సఈ సున్నతులు:** హదస్ మరియు మలినాల నుండి శుభ్రం అగుట, అచ్చాదానం కప్పి ఉంచుట. సఈ చేస్తూ దుఆ, జిక్ర్ చేస్తూ ఉండుట. పరిగెత్త వలసిన చోట పరుగులు తీయుట, నడిచే చోట నడుచుట. రెండు పర్వతాల పైకి ఎక్కుట. తవాఫ్ తర్వాతనే అది చేయుట.

**గమనిక:** జమరాత్ కు రాళ్ళు కొట్టడం ఏ రోజుది అదే రోజు కొట్టడమే ఉత్తమం. కాని ఒక రోజు కొట్టే రాళ్ళు మరో రోజు వరకు లేదా అన్ని రోజులవి తష్రీఖ్ చివరి రోజు వరకు వెనక ఝేసినా సరిపోతుంది.

**ఉదియహ్ (ఖుర్బానీ):** ఇది సున్నతె ముఅక్కద, ఖుర్బానీ ఇవ్వదలుచుకున్న వ్యక్తి దిల్ హిజ్జ మాసం ప్రవేశించిన తర్వాత నుండి మొదలుకొని ఖుర్బానీ ఇచ్చే వరకు తన శరీరంలోని ఏ వెంట్రుక, గోరు, చర్మం తీయకూడదు.

అఖీఖ: సున్నత్, మగపిల్లవాడైతే రెండు మేకలు, ఆడపిల్ల అయితే ఒక మేక. జన్మించిన ఏడవ రోజు వాటిని జిబహ్ చేయాలి. అదే రోజు గుండు చేయించి, వెంట్రుకల బరువుకు సమానం వెండి దానం చేయాలి, అదే రోజు పేరు పెట్టాలి, (అంతకు ముందు లేదా తర్వాత కూడా పేరు పెట్టవచ్చు). పేర్లలో అబ్దుల్లాహ్ (అల్లాహ్ దాసుడు), అబ్దుర్ రహ్మాన్ (రహ్మాన్ దాసుడు) అల్లాహ్ కు చాలా ప్రియమైనవి. అల్లాహ్ ను వదిలి ఇతరుల దాస్యభావం గల పేర్లు పెట్టకూడదు; ఉదాహరణకు అబ్దున్నబీ, అబ్దుర్రసూల్ (ప్రవక్త దాసుడు) అని నామకరించవద్దు. అఖీఖ మరియు ఖుర్బానీ ఒకే సమయంలో వస్తే వాటిలో ఒకటి మరొకటి నుండి సరిపోతుంది.

**ప్రయోజనం:** ఎవరు మదీనాలోని మస్జిదె నబవీలో ప్రవేశించారో ముందు రెండు రకాతులు తహియ్యతుల్ మస్జిద్ చేయాలి, ప్రవక్త మూహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గౌరవ సమాధి వద్దకు రావాలి, దాని ఎదుట నిలబడాలి, ఖిబ్లా వెనక దిక్కున ఉండాలి, హృదయంలో గాంభీర్యం ఏర్పడాలి, ఆయన సల్లల్లాహు అలైహి వసల్లంను ప్రత్యక్షంగా చూస్తున్నాను అన్నటువంటి ఆలోచన కలగాలి, అస్సలాము అలైక యా రసూలల్లాహ్ అని సలాం చేయాలి, వరహ్మతుల్లాహి వబరకాతుహు అంటే కూడా మంచిదే. జానెడంత కొంచెం ముందుకు కదలి అస్సలాము అలైక యా అబా బక్ర్ సిద్దీఖ్, అస్సలాము అలైక యా ఉమరల్ ఫారూఖ్ అని సలాం చేయాలి. ఓ అల్లాహ్! వీరిద్దరికి వారి ప్రవక్త మరియు ఇస్లాం వైపు నుండి ఉత్తమ ఫలితం ప్రసాదించు అని దుఆ చేయాలి. మళ్ళీ ఖిబ్లా దిశలో నిలబడి, ప్రవక్త సమాధి చేయబడి ఉన్న గది ఎడమ వైపు నిలబడి తన కొరకు అవసరమున్న దుఆ చేయాలనుకుంటే చేయవచ్చు. (కాని ఇక్కడ దుఆ చేసేది అల్లాహ్ తో సుమా, ప్రవక్తతో కాదు, నీవు అడిగేది, అర్థించేది అల్లాహ్ తో సుమా, ప్రవక్తతో కాదు).

**ఇది హజ్ కార్యాల సారాంశ పట్టిక:**

| హజ్ రకాలు | ఇఫ్రాద్ | ఖిరాన్ | తమత్తు |
|---|---|---|---|
| ఆరంభం: ఇహ్రాం – తల్బియ | లబ్బైక హజ్జన్ | లబ్బైక ఉమ్రతన్ వహజ్జన్ | లబ్బైక ఉమ్రతన్ ముత మత్తిఅన్ బిహా ఇలల్ హజ్జ్ |
| మళ్ళీ | తవాఫె ఖుదూమ్ | తవాఫె ఖుదూమ్ | ఉమ్రహ్ తవాఫ్ |
| మళ్ళీ | హజ్ సఈ | హజ్ సఈ | ఉమ్రహ్ సఈ |
| మళ్ళీ | ఇహ్రాం స్థితిలోనే ఉండాలి | ఇహ్రాం స్థితిలోనే ఉండాలి | కటింగ్ చేయించాలి (సంపూర్ణంగా హలాల్ కావాలి) |
| 8వ రోజు జొహ్ర్ కు ముందు | మినాకు వెళ్ళాలి | మినాకు వెళ్ళాలి | మక్కాలో తాను ఉన్న ప్రాంతంలో హజ్ ఇహ్రాం చేసి మినా వెళ్లాలి |
| 9 వ రోజు సూర్యోదయం తర్వాత | అరఫా వెళ్ళి జొహ్ర్, అస్ర్ ఖస్ర్, జమఅ తఖ్దీమ్ చేయాలి, ఆ తర్వాత సూర్యాస్తమయం వరకు దుఆలు చేస్తూ ఉండాలి. | | |
| సూర్యాస్తమయం తర్వాత | ముజ్దలిఫా వెళ్ళాలి, అక్కడ చేరుకున్న వెంటనే మగ్రిబ్, ఇషా ఖస్ర్, జమ చేయాలి, అర్ధ రాత్రి వరకు గడపడం విధిగా ఉంది, ఫజ్ర్ తర్వాత వరకు ఉండటం సున్నత్ | | |
| 10 వ రోజు ఫజ్ర్ తర్వాత సూర్యోదయానికి ముందు | మినాకు వెళ్ళడం జమర అఖబాకు రాళ్ళు కొట్టడం | | |
| | - | హద్య (జంతు బలి) | హద్య (జంతు బలి) |
| | గుండు లేదా కటింగ్ చేయించుకొని, తవాఫె హజ్ చేయాలి. ఈ మూడిటి (రాళ్ళు రువ్వడం, క్షౌరం చేయించడం మరియు తవాఫ్)లో రెండు చేస్తే మొదటి తహల్లుల్ అవుతుంది, మూడూ చేస్తే రెండవ తహల్లుల్ అవుతుంది. | | |
| | - | - | హజ్ సఈ |
| 11, 12 మరియు ఉండ దలుచుకున్న వ్యక్తి 13వ రోజు | జమరాత్ కు రాళ్ళు కొట్టాలి, ముందు చిన్న జమరాకు, తర్వాత మధ్య జమరాకు ఆ తర్వాత పెద్ద జమరాకు | | |
| తిరిగి వెళ్ళేటప్పుడు | తవాఫె విదా. బహిష్టు మరియు బాలంత స్త్రీలకు దీని మినహాయింపు ఉంది. | | |

# కొన్ని ప్రయోజనకరమైన విషయాలు

✱ **పాపకార్యాలు:** కొన్ని సత్కార్యాలు పాపాల్ని తుడిచివేస్తాయి మరియు వాటికి పరిహారంగా మారతాయి, అవిః సత్యమైన తౌబా (పశ్చాత్తపంతో క్షమాపణ కోరడం), క్షమాభిక్ష, సత్కార్యాలు, కష్టనష్టాలు, దానధర్మాలు, ఇతరులు మన కొరకు దుఆ చేయడం, ఇంకేమైనా పాపాలు మిగిలి ఉంటే, వాటిని అల్లాహ్ కూడా క్షమించకుంటే, పవిత్రుడయ్యే వరకు అతడు సమాధిలో లేదా ప్రళయదినాన లేదా నరకాగ్నిలో శిక్షించబడతాడు. ఆ తర్వాత అతను స్వర్గంలో ప్రవేశిస్తాడు, అయితే అతను తౌహీద్ పై చనిపోయి ఉండాలి. ఒకవేళ కుఫ్ర్ లేదా షిర్క్ లేదా నిఫాఖ్ పై అతను చనిపోయి ఉంటే శాశ్వతంగా నరకంలోనే ఉంటాడు. మనిషిపై **పాపాల, అపరాధాల ప్రభావం చాలా ఎక్కువగా పడుతుంది;** **<u>హృదయంపై వాటి ప్రభావం:</u>** గుబులు, అంధకారము ఆవరిస్తుంది, పతనానికి, రోగానికి గురవుతుంది, అల్లాహ్ శుభదర్శనాన్ని నోచుకోదు. **<u>ధర్మంపైః</u>** పైవాటితో పాటు, విధేయత, సత్కార్యాలకు దూరం అవుతాడు, ప్రవక్త, దైవదూతలు మరియు విశ్వాసుల దుఆల అర్హత కోల్పోతాడు. **ఉపాధిపైః** ఉపాధికి నోచుకోకుండా చేస్తుంది, వరాలు నశిస్తాయి, సంపాదనలో శుభం నశించిపోతుంది. **వ్యక్తిగతంగాః** ఆయుష్షులోని శుభం నశించిపోతుంది, బ్రతుకు దుర్భరమై పోతుంది, పనులన్నీ కష్టంగా మారతాయి. **సత్కార్యాలపైః** అల్లాహ్ సమక్షంలో అంగీకారయోగ్యం కావు. **సమాజంపైః** శాంతిసంరక్షలు ఎత్తివేయబడతాయి, సరుకుల ధరలు పెరిగిపోతాయి, పాలకులు, శత్రువుల దౌర్జన్యం రెచ్చిపోతుంది, ఆకాశం నుండి వర్షం కురువడం ఆగిపోతుంది వగైర వగైరా.

✱ **<u>బాధ:</u>** ప్రతి మనిషి హృదయ పూర్వక సంతోషం, ఆనందంలో ఉండాలని, బాధలు దూరం కావాలని కోరుకుంటాడు. అప్పుడే అతను ఉల్లాసకరమైన జీవితం గడపగలుగుతాడు. ఇలాంటి జీవితం ప్రాప్తించలంటే ధార్మిక, ప్రకృతి మరియు ప్రయోజనకరమైన సాధనాలను అవలంబించాలి, ఇవి ఒక విశ్వాసిలోనే ఏకమవుతాయి; వాటిలో కొన్ని ఇవిః 1) అల్లాహ్ పై విశ్వాసం. 2) ఆదేశాలను పాటించడం, వారించినవాటికి దూరముండడం. 3) సృష్టిరాసుల పట్ల కర్మా, వాచా అన్ని రకాల మంచి, ఉపకారం చేయుట. 4) లాభదాయకమైన ధార్మిక, ప్రాపంచిక విద్య మరియు కార్యాల్లో నిమగ్నులగుట. 5) భూత, భవిష్యత్తుల ఆలోచనల్లోనే ఉండకుండా దైనందిక పనులు చేసుకుంటూ పోవుట. 6) అధికంగా అల్లాహ్ స్మరణ చేస్తూ ఉండుట. 7) అల్లాహ్ యొక్క బాహ్యాంతరాల అనుగ్రహాలను (కృతజ్ఞత ద్వారా) వ్యక్తపరుస్తూ ఉండుట. 8) ప్రాపంచిక విషయాల్లో మనకంటే తక్కువ స్థాయిలో ఉన్నవారి పట్ల దయ చూపుట, అగ్రస్థానంలో ఉన్నవారి పట్ల చెడు చూపు లేకుండుట. 9) బాధలను పెంచే సాధనాలు, కారణాలను దూరం చేసుకునే ప్రయత్నం చేయాలి. సంతోషాన్ని పెంచే కారణాలు, సాధనాలు పొందే ప్రయత్నం చేయాలి. 10) బాధలు దూరమగుటకు నేర్పబడిన దుఆలను చదువుతూ అల్లాహ్ వైపునకు మరలాలి.

**<u>ప్రయోజనం:</u>** ఇబ్రాహీం అల్ ఖవ్వాస్ రహిమహుల్లాహ్ చెప్పారుః హృదయ రోగ నివారణ ఐదింట్లో ఉందిః భావార్థాలను గ్రహిస్తూ ఖుర్ఆన్ పారాయణం చేయుట. ఎల్లప్పుడూ కడుపు నింపి ఉంచకుండా జాగ్రత్తపడుట. తహజ్జుద్ చేయుట. సహర్ సమయంలో అల్లాహ్ తో మొరపెట్టుకుంటూ రోధించుట. పుణ్యాత్ముల సాంగత్యంలో ఉండుట.

✱ **<u>వివాహం:</u>** కామవాంఛ ఉండి వ్యభిచారంలో పడే భయం లేని వ్యక్తి వివాహం చేసుకోవడం సున్నత్. కామవాంఛ లేని వ్యక్తి వివాహం చేసుకోవడం ముబాహ్ (యోగ్యం).

ఎవరికి వ్యభిచారంలో పడే భయముందో అతనిపై వివాహం చేసుకోవడం విధిగా ఉంది, దీని గురించి విధిగా ఉన్న హజ్ ను కూడా వెనక వేయ వచ్చును. పరస్త్రీలను చూడడం నిషిద్ధం. కామవాంఛతో వృద్ధురాలినైనా, నవయువకులనైనా చూడడం నిషిద్ధం.

✱ **<u>వివాహ నిబంధనలు:</u>** **1)** వధూవరుల నిశ్చితం కావడం. ఒక్కరికంటే ఎక్కువ బిడ్డలు గల వ్యక్తి నేను నా ఒక బిడ్డ వివాహం నీతో చేశాను అని అనడం సరికాదు.

**2)** బుద్ధిగలవాడై ఉండి, బాధ్యతలను గ్రహించే వరుని ఇష్టం, అంగీకారం. అలాగే బుద్ధిగల, స్వతంత్రురాలైన స్త్రీ యొక్క ఇష్టం, అంగీకారం. **3)** వధువు వైపున వలీ ఉండుటః స్త్రీ తనంతట తాను వివాహం చేసుకోవడం సరికాదు, వలీ తప్ప మరెవ్వరూ ఆమె వివాహం చేయలేరు, కాని సరితూగిన వ్యక్తితో వివాహం చేయడానికి వలీ ఒప్పుకోనప్పుడు ముస్లిం నాయకునితో ఆమె సంప్రదించ వచ్చు, అతను తన బాధ్యతలో ఆ వివాహం జరుపగలడు. వలీగా ఉండి ఆమె పెళ్ళి చేయించే హక్కు ఆమె తండ్రికి లేదా తాతకు ఇలా పైవరకు చెందుతుంది. మళ్ళీ ఆమె కొడుకు, ఆమె కొడుకు కొడుకు ఇలాగే క్రింది వరకు. లేదా స్వంత సోదరుడు, తండ్రి వైపున సోదరుడు, సోదరుని కొడుకు ఇలా క్రింది వరకు.

**4)** సాక్ష్యం: న్యాయశీలులైన, బుద్ధిగల, వయస్సుగల ఇద్దరు పురుషుల సాక్ష్యం తప్పనిసరి.

**5)** వధూవరులిద్దరిలో వివాహానికి ఆటంకం కలిగించే విషయాలుండకూడదు; ఉదాహరణకుః పాల సంబంధం ఉండకూడదు, లేదా వంశిక బంధుత్వం లేదా శ్వశుర బందుత్వం వల్ల సంబంధం నిషిద్ధమై ఉండడం లాంటివి.

**<u>వివాహ నిషిద్ధమైన స్త్రీలు: మొదటి రకం:</u> శాశ్వతంగా నిషిద్ధమున్న స్త్రీలు:** ఇందులో మూడు రకాలు: **1) వంశిక బంధుత్వం వల్ల:** తల్లి, అమ్మమ్మ పై వరకు, కూతురు మరియు మనమరాళ్ళు క్రింది వరకు, సోదరీమణులు, సోదరీమణుల కుమార్తెలు మరియు సోదరీమణుల కొడుకుల కుమార్తెలు, సోదరుల కుమార్తెలు మరియు సోదరుల మనమరాళ్ళు క్రింది వరకు, మేనత్తలు అంటే తండ్రి సోదరీమణులు పై వరకు, తల్లి యొక్క సోదరీమనులు పై వరకు.

**2) వంశిక బంధుత్వం వల్ల నిషిద్ధమున్నటువంటి స్త్రీలే పాల సంబంధం వల్ల కూడా నిశిద్ధమగును, చివరికి పాల సంబంధంతో ఏర్పడిన శ్వశుర సంబంధం వల్ల కూడా కొందరు స్త్రీలు నిషిద్ధమగును** (ఉదాహరణకు: భార్య యొక్క పాల సంబంధ తల్లి).

**3) శ్వశుర సంబంధ వల్ల నిషిద్ధమున్న స్త్రీలు:** భార్య యొక్క తల్లి ఆమె తల్లి, పై వరకు. తండ్రి భార్యలు, కొడుకు భార్యలు మరియు భార్య యొక్క మొదటి భర్తతో కలిగిన బిడ్డలు.

**<u>రెండవ రకం తాత్కాలికంగా నిషిద్ధమున్న స్త్రీలు:</u>** వారు రెండు రకాలు:

1) ఒక స్త్రీ ఎవరి వివాహంలో ఉందో ఆ స్త్రీ యొక్క సోదరి, లేదా సోదరీమణుల కుమార్తెలు, లేదా సోదరుల కుమార్తెలు, లేదా మేనత్తలు, లేదా చిన్నమ్మ, పెద్దమ్మలతో ఆ వ్యక్తి వివాహం చేసుకోకూడదు. హాఁ, ఆమె చనిపోయిన తర్వాత లేదా ఆమెకు విడాకులిచ్చి ఉంటే అప్పుడు వారిలో ఎవరితోనైనా వివాహం చేసుకోవచ్చును.

2) ఒక స్త్రీ ఏదైనా పురుషుని వివాహంలో ఉన్నంత వరకు ఆమెతో వివాహమాడరాదు.

**<u>ప్రయోజనం:</u>** సంతానానికి ఏ మాత్రం ఇష్టం లేని వారితో వివాహం చేసుకోడానికి తల్లిదండ్రులు తమ సంతానంపై ఒత్తిడి చేయకూడదు, ఈ విషయంలో సంతానం వారికి విధేయులు కాకుంటే ఇది అవిధేయత క్రింద మరియు పాపం క్రింద లెక్కించబడదు. (ఇలా

సంతానం తల్లిదండ్రులను ధిక్కరించి స్వంత నిర్ణయం కూడా తీసుకోవద్దు, తమిష్టానుసారం చేయాలని ఎంత మాత్రం భావం కాదు).

✱ **తలాక్ (విడాకులు):** స్త్రీ బహిష్టు, బాలింతగా ఉన్నప్పుడు మరియు ఏ పరిశుభ్ర స్థితిలో ఆమెతో సంభోగం చేయరాదో ఆ స్థితిలో ఆమెకు విడాకులివ్వడం **నిషిద్ధం.** అయితే బహిష్టు, బాలింత స్థితిలో విడాకులిస్తే చెల్లదు కాని సంభోగించిన పరిశుభ్రమైన స్థితిలో విడాకులిస్తే అది లెక్కించబడుతుంది. అనవసరంగా విడాకులివ్వడం **మక్రూహ్.** అవసరమున్నప్పుడు ఇవ్వడం **యోగ్యం.** వివాహ బంధాన్ని కాపాడడం చాలా కష్టతరంగా ఉన్నప్పుడు విడాకులివ్వడం **సున్నత్.** విడాకుల విషయంలో తల్లిదండ్రుల విధేయత విధిగా లేదు. ఎవరైతే తన భార్యకు విడాకులు ఇవ్వాలనుకుంటాడో అతడు ఒక్కసారి కంటే ఎక్కువ విడాకులివ్వడం నిషిద్ధం, సంభోగించని పరిశుభ్రమైన స్థితిలో విడాకులివ్వాలి. ఒక్కసారి విడాకులిచ్చి ఆ తర్వాత గడువు పూర్తి చేసుకోనివ్వాలి, మరోసారి విడాకులు చెప్పకూడదు. (ఎందుకనగా ఈ గడువు పూర్తి కాక ముందు అతను ఆమెను తిరిగి భార్యగా చేసుకునే హక్కు ఉంది, ఇలాగే మరోసారి విడాకులిచ్చినప్పుడు ఇలాంటి గడువు ఉంటుంది, తిరిగి భార్యగా చేసుకునే హక్కు ఉంటుంది, ఈ రెండుసార్లు ఇవ్వబడే విడాకులనే తలాకె రజ్ఈ అంటారు). ఇలా తలాకె రజ్ఈలో ఉన్న స్త్రీ తన గడువు పూర్తి కాక ముందు స్వయంగా తన భర్త ఇంటి నుండి వెళ్లిపోకూడదు, లేదా ఆమె భర్త ఆమెను తనింటి నుండి వెళ్లగొట్టకూడదు, కేవలం సంకల్పం (నియ్యత్) ద్వారా విడాకులు కావు, తప్పక పదాలు పలకాలి అప్పుడే తలాక్ అవుతుంది.

✱ <u>ప్రమాణాలు:</u> ఎవరైనా ప్రమాణం చేసిన తర్వాత దానికి భిన్నంగా చేయదలుచుకుంటే, దాని పరిహారం విధి కావడానికి నాలుగు షరతులుః

**1) ఉద్దేశపూర్వకంగా ప్రమాణం చేసి ఉండాలి:** ప్రమాణ ఉద్దేశ్యం లేకుండా కేవలం నోటితో పలుకుతే ప్రమాణం కాదు, దానిని అర్థం లేని ప్రమాణం అంటారు, ఉదాహరణకుః ఎవరైనా ఉద్దేశ్యం లేని వాగ్దానం, అరే దైవం సాక్షిగా భాయి, (అరబ్ లో లేదు, కాదు అని చెప్పడానికి లావల్లాహ్ అని అంటారు, వల్లాహ్ అంటే అల్లాహ్ ప్రమాణం, అల్లాహ్ సాక్షిగా, కాని అది ఊతపదంగా మారిపోయింది, ఉద్దేశపూర్వకంగా వెలువడేది కాదు).

**2) ఆ ప్రమాణం భవిష్యత్తులో సంభవంగా ఉన్న దాని గురించి చేసి ఉండాలిః** గతంలో దాని గురించి అజ్ఞానంగా ప్రమాణం చేస్తే, లేదా తనకు తాను సత్యంపై ఉన్నట్లు భావించి ప్రమాణం చేస్తే లేదా తెలిసి అబద్ధపు ప్రమాణం చేస్తే (దీని వల్ల అతను ఘోరపాపానికి గురవుతాడు) లేదా తనకు తాను సత్యంగా భావించి భవిష్యత్తులో జరగబోయే దాని గురించి ప్రమాణం చేస్తున్నాడు కాని తర్వాత దానికి వ్యతిరేకం జరిగింది.

**3) ఇష్టపూర్వకంగా ప్రమాణం చేసి ఉండాలి** ఎవరైనా ఒత్తిడి చేసినందుకు కాదు.

**4) ప్రమాణ భంగం చేసి ఉండాలి** అంటే ఏదైనా చేయనని ప్రమాణం చేసి తర్వాత అది చేయాలి, చేస్తానని ప్రమాణం చేసి చేయడం మానుకోవాలి.

ఎవరైనా ప్రమాణం చేస్తూ ఇన్షాఅల్లాహ్ అంటే అతనిపై పరిహారం ఉండదు, కాని రెండు షరతులతో ప్రమాణం చేసి దానికి భిన్నం చేస్తే పరిహారం చెల్లించాల్సిందే:

1) ప్రమాణంతో పాటే ఇన్షాఅల్లాహ్ అనాలి. 2) ఇన్షాఅల్లాహ్ తో ముడిపడి ఉండే విధంగా ప్రమాణం చేసి ఉండాలి. ఉదాహరణకుః వల్లాహి ఇన్షాఅల్లాహ్.

ఎవరైనా ప్రమాణం చేశారు కాని దానికి భిన్నం చేయడంలోనే మేలు కనబడితే, ప్రమాణానికి

భిన్నంగా ఎందులో మేలు ఉందో అది చేసి పరిహారం చెల్లించడమే సున్నత్.

ప్రమాణ (వాగ్దాన) భంగం, పరిహారం: ప్రతి నిరుపేదకు 1¼కిలో చొప్పున, పది నిరుపేదలకు అన్నం పెట్టాలి. లేదా పది మందికి బట్టలు పెట్టాలి, లేదా బానిసకు విముక్తి కలిగించాలి, ఈ మూడిట్లో ఏ ఒకటీ సాధ్యం కాని వారు ఎడతెగకుండా మూడు రోజుల ఉపవాసాలు పాటించాలి. వాటిలో ఏ ఒకదాని శక్తి ఉండి కూడా ఉపవాసాలు పాటించినవారి పై నుండి పరిహార బాధ్యత తీరదు. పరిహార కార్యాలు ప్రమాణ భంగానికి ముందూ, తర్వాత ఎప్పుడైనా నిర్వహించవచ్చు. ఒకే విషయంలో ఒక్కసారి కంటే ఎక్కువ ప్రమాణం చేసినవారు ఒక్క పరిహారం చెల్లిస్తే సరిపోతుంది. వివిధ విషయాల ప్రమాణ భంగానికి వివిధ పరిహారాలు గలవు.

*** మ్రొక్కుబడి:** దాని రకాలుః **1) సామాన్య మ్రొక్కుబడి:** ఉదాహరణకుః నాకు స్వస్థత కలుగుతే నేను అల్లాహ్ కొరకు ఈ మ్రొక్కుబడి నెరవేరుస్తాను అని అన్నాడు కాని నిర్ణిత మ్రొక్కుబడి అంటే ఫలాన రూపంలో నెరవేరుస్తాను అని అనకుండానే మౌనం వహించాడు. అలాంటప్పుడు అతను స్వస్థత పొందిన తర్వాత ప్రమాణ భంగ పరిహారం చెల్లిస్తే సరిపోతుంది. **2) కోపం మరియు జగడాల మ్రొక్కుబడి:** ఏదైనా కార్యం చేస్తే, లేదా చేయకుంటే అన్న ఉద్దేశ్యంతో మ్రొక్కబడిని ఏదైనా నిబంధనపై డిపెండ్ ఉంచుట. ఉదాహరణకు: నేను నీతో మాట్లాడితే నాపై సంవత్సరం ఉపవాసాలు. **దీని ఆదేశం:** రెండిటిలో ఏదైనా ఒకటి చేసే స్వేచ్ఛ మనిషికి ఉంటుంది; ఒకటి: ఏ పని చేస్తానని పూనుకున్నాడో అది చేయాలి (అంటే మాట్లాడకుండా ఉండాలి). రెండవది: ప్రమాణ భంగ పరిహారం చెల్లించాలి, మాట్లాడాలి. (కాని మూడు రోజులకంటే ఎక్కువ మాట వదలడం యోగ్యం కాదు గనక పరిహారం చెల్లించి మాట్లాడాలి). **3) యోగ్యమైన మ్రొక్కుబడి:** ఉదాహరణకు: నేను వస్త్రం ధరిస్తాను అని అల్లాహ్ కొరకు మ్రొక్కుతున్నాను. దీని ఆదేశం: వస్త్రం ధరించడం లేదా పరిహారం చెల్లించడంలో అతనికి స్వేచ్ఛ ఉంది. **4) మక్రూహ్ మ్రొక్కబడి:** ఉదాహరణకు: అల్లాహ్ తో మ్రొక్కుబడి చేస్తున్నాను, నా భార్యకు విడాకులిస్తాను అని. **దీని ఆదేశం:** ఈ వ్యక్తి ప్రమాణ భంగ పరిహారం చెల్లించడం సున్నత్, తన మ్రొక్కుబడిని పూర్తి చేయకూడదు. ఒకవేళ ఆ పని అతను చేసినా అతనిపై పరిహారం లేదు. **5) పాపిష్టికరమైన మ్రొక్కుబడి:** ఉదాహరణకు: దొంగతనం చేస్తానని అల్లాహ్ కొరకు మ్రొక్కుబడి చేస్తున్నాను. **దీని ఆదేశం:** ఇలాంటి మ్రొక్కుబడి నెనరవేర్చడం నిషిద్ధం. ప్రమాణ పరిహారం చెల్లించాలి. ఒకవేళ చేస్తే పాపాత్ముడవుతాడు, అతనిపై ఎలాంటి పరిహారం ఉండదు. **6) విధేయతా పరమైన మ్రొక్కుబడి:** ఉదా: అల్లాహ్ సాన్నిధ్యం పొందే ఉద్దశ్యం తో నేను అల్లాహ్ కొరకు ఇన్ని రకాతుల నమాజు చేస్తాను అని మ్రొక్కుకొనుట. స్వస్థత లభిస్తే అని పెండింగ్ పెడితే అది నెరవేరినప్పుడు మ్రొక్కు పూర్తి చేయాలి, అలా పెండింగ్ పెట్టుకోకుంటే కూడా మ్రొక్కుబడి నెరవేర్చడం తప్పనిసరి.

*** పాల సంబంధం:** రక్త సంబంధం వల్ల నిషిద్ధమున్న స్త్రీలే పాల సంబంధం వల్ల నిషిద్ధమవుతారు కాని ఈ 3 షరతులు పూర్తయినప్పుడుః

1) ప్రసవం వల్ల వస్తున్న పాలై ఉండాలి, వేరే కారణం వల్ల వచ్చిన పాలు కాకూడదు.

2) శిశువు జన్మించిన రెండు సంవత్సరాల లోపు వరకే పాలు త్రాగి ఉండాలి.

3) వేరు వేరు సందర్భాల్లో ఐదు సార్లు, ఐదు సార్లకంటే ఎక్కువగా పాలు త్రాగి ఉండాలి. ఒక్కసారి అంటే శిశువు తనిష్టంతో తల్లి స్థనాన్ని నోట్లో తీసుకొని తనే వదలాలి కడుపు

నిండా త్రాగడం తప్పనిసరి కాదు. పాలు త్రాగడం, త్రాపించడం వల్ల ఖర్చు పెట్టడం (హఖ్ఖె నఫఖ) లేదా ఆస్తి హక్కు ఏమీ వర్తించదు.

✱ <u>వసియ్యత్ (వాంఙ్మూలం,వీలునామ,ఉపదేశం):</u> ఒక వ్యక్తిపై ఎవరిదైనా ఏదైనా హక్కు ఉండి అతని వద్ద లిఖిత రూపంలో ఏ ఆధారం లేకుంటే అతను చనిపోయిన తర్వాత దానిని నెరవేర్చాలని తన వాళ్ళకు వసియ్యత్ చేయడం విధిగా ఉంది. అధికంగా ధనం వదిలినవారు వసియ్యత్ చేయడం సున్నత్. తన వద్ద ఉన్న ధనంలోని ఐదవ వంతు వారసుడు కాని బీద బంధువుకు, లేదా నిరుపేదకు, ధర్మవేత్తకు, పుణ్యాత్మునికి దానం చేయమని వసియ్యత్ చేయడం ముస్తహబ్. ఎవరైనా స్వయంగా బీదవాడై అతని వారసులున్నప్పుడు అతను వసియ్యత్ చేయడం మక్రూహ్. కాని వారు ధనికులైతే వసియ్యత్ చేయడం ముబాహ్. దూరపువారికి మూడో వంతు కంటే ఎక్కువ దానం చేయుటకు వసియ్యత్ చేయడం నిషిద్ధం. ఎవరైనా వారసుని కొరకు కొంత భాగమైనా దానం చేయమని వసియ్యత్ చేయడం కూడా నిషిద్ధం, కాని అతను చనిపోయాక వారసులు అనుమతిస్తే పరవాలేదు. వసియ్యత్ చేసిన వ్యక్తి నేను ఆ వసియ్యత్ ను రద్దు చేస్తున్నాను, మారుస్తున్నాను లాంటి పదాలు పలికితే లేదా దానిని రద్దు చేసి వేరేది రాస్తే అది రద్దు అయినట్లే. వసియ్యత్ వ్రాసే వ్యక్తి ఆరంభంలో ఇలా వ్రాయడం ముస్తహబ్: బిస్మిల్లాహిర్రహ్మానిర్రహీం, ఇది ఫలాన వ్యక్తి చేసిన వసియ్యత్, అతను అల్లాహ్ తప్ప సత్య ఆరాధ్యుడు ఎవ్వడూ లేడని ఆయన ఏకైకుడు భాగస్వామి లేనివాడని మరియు ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ఆయన దాసుడు, ప్రవక్త అని, ఇంకా స్వర్గం వాస్తవం, నరకం వాస్తవం మరియు ప్రళయం నిస్సందేహంగా రానుందని మరియు అల్లాహ్ సమాధుల్లో ఉన్నవారందరినీ తిరిగి లేపుతాడని సాక్ష్యం పలుకుతున్నాడు. నేను నా వెనక వదలి వెళ్తున్న నా కుటుంబం పట్ల వసియ్యత్ చేస్తున్నాను, వారు అల్లాహ్ పట్ల భయభక్తులు కలిగి ఉండాలనీ, మీ పరస్పర సంబంధాలను చక్కదిద్దుకుంటూ ఉండాలనీ, అల్లాహ్ మరియు ఆయన ప్రవక్త పట్ల విధేయత చూపుతూ విశ్వాసంపై ఉండాలనీ. ఇబ్రాహీం మరియు యాఖూబ్ తమ సంతానానికి చేసిన వసియ్యత్ చేస్తున్నాను: నా బిడ్డలారా! అల్లాహ్ మీ కోసం ఈ ధర్మాన్నే ఇష్ట పడ్డాడు కనుక మీరు ముస్లిములుగా తప్ప మరణించ కూడదు సుమా! (బఖరా 2:132).

✱ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కొరకు కరుణ, శాంతుల దుఆ చేస్తున్నప్పుడు కరుణ మరియు శాంతి రెండూ కురుస్తూ ఉండాలని దుఆ చేయడం ముస్తహబ్ అంటే ఏ ఒక్కదానితో సరిపుచ్చుకోకుండా రెండు ఏకంగా పలకాలి. ప్రవక్తలు తప్ప ఇతరులకు ఇలాంటి కరుణ శాంతుల దుఆ చేయకూడదు, ఉదా: అబూబక్ర్ సల్లల్లాహు అలైహి వసల్లం లేదా అబూ బక్ర్ అలైహిస్సలాం, ఎందుకనగా ఇది మక్రూహ్ తన్ జీహీ క్రింద లెక్కించబడుతుంది. అయితే ప్రవక్తల ప్రస్తావనతో పాటు ప్రవక్తేతరుల ప్రస్తావన వచ్చినప్పుడు అలా చేయడం యోగ్యమని ఇజ్మా (ధర్మవేత్తల ఏకాభిప్రాయం) ఉంది, ఉదా: అల్లాహుమ్మ సల్లి అలా ముహమ్మద్ వఅలా ఆలి ముహమ్మద్ వ అస్హాబిహీ వ అజ్వాజిహీ వ జుర్రియ్యతిహీ. సహబాల పేర్లతో రదియల్లాహు అన్హు (ఏకవచనం, బహువచనం: రదియల్లాహు అన్హుమ్) అనడం తాబఈన్ మరియు వారి తర్వాత ధర్మవేత్తల మరియు పుణ్యాత్ముల పేర్లతో రహిమహుల్లాహ్ (ఏకవచనం, బహువచనం రహిమహుముల్లాహ్) అనాలి. ఉదాహరణకు: హజ్రత్ అబూబక్ర్ రదియల్లాహు అన్హు... ఇమాం అబూ హనీఫా,

ఇమాం మాలిక్, ఇమాం షాఫఈ మరియు ఇమాం అహ్మద్ రహిమహుముల్లాహ్.

✱ <u>జిబహ్:</u> తినుట యోగ్యమగుటకు జంతువులను జిబహ్ చేయడం విధిగా ఉంది, అయితే ఆ జంతువులో ఈ షరతులుండాలి: 1) అవి తినుట యోగ్యమై ఉండాలి. 2) తమ ఆధీనంలో ఉన్నవై ఉండాలి. 3) భూనివాస జంతువై ఉండాలి. జిబహ్ చేయటకు నాలుగు షరతులు: 1) జిబహ్ చేయువాడు బుద్ధిమంతుడై ఉండాలి. 2) జిబహ్ చేయుటకు ఉపయోగించే ఆయుధం గోరు లేదా ఎముకదై ఉండకూడదు, ఆ రెండిటితో జిబహ్ చేయడం యోగ్యం కాదు. 3) గొంతు, ఆహారనాళం మరియు కంఠనాళాలను కోయుటనే జిబహ్ అంటారు. 4) జిబహ్ చేయుటకు చేతిని కదలిస్తున్నప్పుడు బిస్మిల్లాహ్ అనాలి, మరచిపోతే పరవాలేదు, అరబీ కాకుండా ఇతర భాషలో అంటే ఉదాహరణకు తెలుగులో అల్లాహ్ పేరుతో అని అనవచ్చు. బిస్మిల్లాహ్ తో అల్లాహు అక్బర్ కూడా అనడం సున్నత్.

✱ <u>వేట (షికారు):</u> ఏ జంతువును వేటాడాలని ఉందో అందుకై కొన్ని షరతులు: 1) అది తినుట యోగ్యమై ఉండాలి. 2) సామాన్యంగా అది అడివి జంతువుల్లో లెక్కించబడాలి. 3) దానిని వశపరచుకోవడం సాధ్యం కానిదై ఉండాలి. ఇలాంటి వాటిని వేటాడుట యోగ్యమే, కాని కేవలం ఆటగా, వృధాగా కాలక్షేపానికని వేటాడుట మక్రూహ్. వేట జంతువు వెనక పడడంలో ప్రజలకు ఇబ్బంది కలిగితే దానిని వేటాడడం నిషిద్ధం అవుతుంది. వేటాడుటకు నాలుగు షరతులు: 1) ఎవరు జిబహ్ చేస్తే తినడం యోగ్యమో అలాంటి వ్యక్తి వేటాడినదే యోగ్యం. 2) వేట కొరకు వదులుతున్న ఆయుధం హలాల్ అయి ఉండాలి, అంటే బల్లెం లేదా బాణం లాంటి కొచ్చని ఆయుధం కావాలి. కుక్క, బైరియను పక్షి లాంటి జంతువులతో వేటాడాలనుకుంటే అవి నేర్పబడినవై ఉండాలి. 3) వేట ఉద్దేశం ఉండాలి అంటే వేట ఉద్దేశంతో ఆయుధం వదలాలి, వేటగాడి ఉద్దేశం లేకుండా చేతి నుండి జారి పడి లేదా మరేదైనా విధంగా ఏదైనా జంతువుకు ఆయుధం తాకి చనిపోతే దానిని తినడం హలాల్ కాదు, ఒకవేళ ఇంకా ప్రాణం ఉండి వెంటనే జిబహ్ చేస్తే తినవచ్చు. 4) ఆయుధం వదులుతున్నప్పుడు బిస్మిల్లాహ్ అనాలి. ఈ సందర్భంలో బిస్మిల్లాహ్ మరచి పోవడం సమంజసం కాదు, మరచిపోయి వేటాడితే అది తినడం నిషిద్ధం.

✱ <u>అన్నపానీయాలు:</u> మూడు షరతులతో ప్రతి తిను, త్రాగు పదార్థం హలాల్ గా పరిగణించబడుతుంది. 1) అది పరిశుభ్రమై ఉండాలి. 2) అందులో నష్టం ఉండకూడదు. 3) అది స్వయంగా మలినము కాకూడదు. ఈ విధంగా నిషిద్ధంగా భావించబడేవి - రక్తం మరియు మృత పశువు లాంటి అపరిశుభ్రమైనవి. విషం లాంటి నష్టం కలిగించేవి. మరియు పేడ, మూత్రం, పేను, గుమ్మడి పురుగుల్లాంటి మలినమైనవి. <u>భూనివాస జంతువుల్లో నిషిద్ధమైనవి:</u> అడవి గాడిద, తమ కోరలతో భక్షించే (షికార్ చేసే) పులి, సింహము, తోడేలు, కుక్క, పంది, కోతి, పిల్లి లాంటివి నిషిద్ధం. కాని సివంగి (దుమ్ములగొండి) తప్ప. <u>పక్షుల్లో నిషిద్ధమున్నవి:</u> తమ గోళ్ళతో, పంజాలతో పట్టుకునే పక్షులు నిషిద్ధం. ఉదా: గద్ద, రాబందు, బైరియనుపక్షి లాంటివి. <u>పీనుగలను తినునవి:</u> రాబందు, కొంగ లాంటివి. <u>అలాగే నాగరిక అరబ్బులు ఛీత్కరించుకునేవి, అపరిశుభ్రంగా భావించేవి:</u> ఎలుక, గబ్బిళం, తేనెటీగ, కందిరీగ, పాము, ఈగ, దోమ లాంటివి. <u>కీటకాలు:</u> పురుగులు, బల్లి లాంటివి. <u>చంపేయమని ఇస్లాం ఆదేశించినవి:</u> తేలు లాంటివి. <u>చంపడం నివారించినవి:</u> చీమ లాంటివి. <u>తినుటకు యోగ్యమైన మరియు యోగ్యం కాని రెండు జంతువులతో జన్మించినవి:</u> దుమ్ములగొండి మరియు తోడేళ్ళ కలయికతో జన్మించిన దాని పేరు అరబీలో

సిమ్అ'(سِمع). అయితే తినుట యోగ్యమైన రెండు వేర్వేరు జంతులవులతో జన్మించినది నిషిద్ధం కాదు: ఉదా అడవి గాడిద & గుర్రం కలయికతో జన్మించిన కంచర గాడిద.

ఇతర యోగ్యమైన చతుష్పాదులు: ఒంటె, ఆవు, మేక, గుఱ్ఱం లాంటివి. అడవి జంతువులు: జిరాఫి, కుందేళు, ఉడుము, జింక, దుప్పి లాంటివి. పక్షుల్లో: కోడి, ఉష్ట్రపక్షి, నిప్పుకోడి, చిలుక, పావురము, బాతు, నెమలి వగైరా. నీళ్ళలో ఉండే పక్షలన్నీ. అలాగే నీళ్ళలోనే జీవించే జంతవులు, కాని పాము, కప్ప మరియు మొసలి తప్ప. బొగ్గు, మట్టి, దుమ్ము, పచ్చి ఉల్లి, ఎల్లి తినుట మక్రూహ్. అయితే ఉల్లి, ఎల్లి వండి తినవచ్చు. ఆకలితో చనిపోతున్న పరిస్థితి ఎదురవుతే ప్రాణం కాపాడుకునే పరిమాణంలో ఏదీ తిన్నా పాపం లేదు, అంతే కాదు, ప్రాణం కాపాడుకోడానికి ఏదైనా తినడం విధిగా ఉంది.

✱ అవిశ్వాసుల పండుగల్లో, ఉత్సవాల్లో పాల్గొనుట లేదా వారికి శుభకాంక్షలు తెలియజేయుట, ముందుపడి సలాం చేయుట నిషిద్ధం (ఎందుకంటే అజ్ఞానంలో చేస్తున్న తప్పులకు శుభాకాంక్షలు చెప్పటం సమంజసం కాదు గదా). కాని వారు స్వయంగా సలాం చేస్తే కేవలం వఅలైకుం అని జవాబు పలుకుట విధిగా ఉంది. వారి మరియు బిద్అత్ కు పాల్పడేవారి గౌరవమర్యాదలో లేచి నిలబడటం నిషిద్ధం. వారితో కరచాలనం చేయుట మక్రూహ్. ఇంకా వారిని పరామర్శించడం మరియు వారికి సంతాపం తెలుపడం కూడా నిషిద్ధమే కాని ఏదైనా ధార్మిక ఔచిత్యం ఉంటే తప్పక పరామర్శించాలి, సంతాపం తెలపాలి.

అల్లాహ్ కార్యాల గురించి ఆలోచించే వ్యక్తి, అల్లాహ్ దాసులు పరీక్షలకు గురవటం అల్లాహ్ సంప్రదాయాల్లో ఓ సంప్రదాయం అని, అల్లాహ్ అతని అదృష్టంలో వ్రాసి పెట్టాడని, విశ్వంలో అవి జరుగుతూ ఉంటాయని గ్రహిస్తాడు. అల్లాహ్ ఆదేశం ఇలా ఉంది: **మేము ఏదో ఒక విధంగా మిమ్మల్ని తప్పకుండా పరీక్షిస్తూ ఉంటాము – భయంతో, ఆకలిదప్పులతో, ధనప్రాణాల నష్టంతో, పండ్లు, ఫలాత కొరతతో (పరీక్షిస్తాము)! వాటి పై సహనం వహించేవారికి శుభవార్త ఇవ్వండి.** **(బఖర 2:155).**

పుణ్యాత్ములకు కష్టాలు రావు అని భావించేవారు తప్పుడు అభిప్రాయంలో ఉన్నారు, **కష్టాలు విశ్వాసం యొక్క నిదర్శనం:** అత్యధిక కష్టాలు, పరీక్షలకు గురయ్యేవారెవరు? అని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను అడిగినప్పుడు **'ప్రవక్తలు, తర్వాత పుణ్యాత్ములు, ఆ తర్వాత ప్రజల్లో ఎవరు ఎంత ఘనతలో ముందున్నారో వారిపై, మనిషి తన ధర్మం ప్రకారం పరీక్షలకు గురవుతాడు, నిష్ఠగా ధర్మపాలన చేస్తూ ఉంటే ఎక్కువగా పరీక్షలకు గురవుతాడు, ధర్మపాలనలో పటిష్ఠంగా లేకుంటే పరీక్షలు తక్కువగా ఉంటాయి.** (ముస్నద్ అహ్మద్ 1481). **పరీక్షలు ఆ మనిషి పట్ల అల్లాహ్ ప్రేమ చిహ్నాలు:** ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చెప్పారుః **అల్లాహ్ ఎవరిని ప్రేమిస్తాడో వారిని పరీక్షలకు గురి చేస్తాడు.** (తిర్మిజి 2396). **అల్లాహ్ ఆ మనిషి పట్ల మేలు కోరుతున్నాడన్న సూచన కూడా:** ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **అల్లాహ్ తన దాసుని కొరకు మేలు చేకూర్చాలనుకున్నప్పుడు ప్రపంచంలోనే అతనికి శిక్ష విధిస్తాడు, మరి ఏ దాసుని పట్ల కీడు కోరుతాడో అతని పాపానికి బదులుగా శిక్షలివ్వకుండా ఆపుకుంటాడు ప్రళయదినాన ఆ శిక్షలు విధిస్తాడు.** (తిర్మిజి 2396). **కష్టాలు చిన్నవైనా అవి పాపాలకు పరిహారమవుతాయి:** ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చెప్పారుః **ఎవరైనా ముస్లింకు ముల్లు గుచ్చుకోవడం లేదా అటువంటి దానివల్ల కలిగిన బాధకు కూడా దానికి బదులుగా అల్లాహ్ అతని పాపాలను తుడిచి వేస్తాడు ఎలాగైతే చెట్టు నుండి దాని ఆకులు రాలిపోతాయో.** (బుఖారి 5648). అందుకే పరీక్షలకు, కష్టాలకు గురైన ముస్లిం పుణ్యాత్ముడైతే ఆ పరీక్షలు, కష్టాలు గత పాపాలకు పరిహారమవుతాయి, లేదా వారి స్థాయి రెట్టింపు అవుతుంది, ఒకవేళ అతను పాపాత్ముడైతే ఆ పాపాలకు కలగబోయే నష్టం మరియు ప్రమాదాన్ని సూచిస్తాయి, గుర్తు చేస్తాయి. అల్లాహ్ ఇలా తెలిపాడుః **ప్రజలు చేజేతులా చేసుకున్న (పాప) కార్యాల మూలంగానే భూమిలోనూ, సముద్రంలోనూ కల్లోలం వ్యాపించింది. వారు చేసుకున్న కొన్ని చేష్టల ప్రతిఫలం అల్లాహ్ వారికి చవిచూపించటానికి (ఇలా జరిగింది). బహుశా వారు (దీనివల్ల) దారికి తిరిగి రావచ్చేమోనని (కూడా ఈ విధంగా జరిగింది).** **(రూమ్ 30:41)**
**కష్టాల, పరీక్షల రకాలు:** మంచిని ప్రసాదించి పరీక్షించడం, ఉదాహరణకు ధనసంపత్తి అధికమవడం. అలాగే చెడు ద్వారా పరీక్షించడబడడం: అనగా భయం, ఆకలి, ధనసంపత్తి కొరత వగైరా. అల్లాహ్ చెప్పాడుః **మేము మిమ్మల్ని పరీక్షించే నిమిత్తం కష్టసుఖాలకు (కలిమి లేములకు) గురి చేస్తూ ఉంటాము.** **(అంబియా 21:35).**

చెడు ద్వారా పరీక్షింపబడడంలో వ్యాధికి గురవ్వడం, మరణించడం వంటివి కూడా జరుగుతాయి ఇలాంటివి ఒకోసారి దృష్టి తగలడం, చేతబడి చేయడం ద్వారా కూడా జరుగుతాయి. అసూయ ఇలాంటి చేదుపనులకు మూల కారణం అవుతుంది. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చెప్పారుః **అల్లాహ్ వ్రాసి ఉంచిన విధివ్రాత (అదృష్టం)**

**తర్వాత నా అనుచర సంఘంలో ఎక్కువగా చనిపోయేవారు దిష్టితలగడం వల్ల చనిపోతారు.** (ముస్నద్ తయాలిసి, సహీహ 747).

**దిష్టి మరియు చేతబడి నుండి ముందు జాగ్రత్త (నివారణ):** ముందు జాగ్రత్త (నివారణ) చికిత్స కంటే మేలు అన్న మాట తెలిసినదే, అందుకే మనం దాని పట్ల ఎక్కువ శ్రద్ధ చూపాలి, వాటిలో ముఖ్యమైనవి: * తౌహీద్ పై స్థిరంగా ఉండాలి, ఈ సర్వ జగత్తుకు నిర్వాహకుడు కేవలం అల్లాహ్ మాత్రమే అని గట్టిగా నమ్మాలి, అధికంగా సత్కార్యాలు చేస్తూ ఉండాలి. * అల్లాహ్ పట్ల మంచి ఆశాభావం (సదభిప్రాయం) కలిగి ఉండాలి, ఆయనపై మాత్రమే నమ్మకం, భరోసా కలిగి ఉండాలి, ఏ కారణం వల్ల ఈ రోగం వచ్చింది లేదా దిష్టి తగిలింది అని అనుమానాలకు గురికాకూడదు. ఎందుకనగా అనుమానం స్వయంగా ఒక రోగం[1] (అనుమానం పెనుభూతం అని అన్నారు). * ఎవరైనా చేతబడి చేసేవాడు లేదా దిష్టి తగిలించేవాడు అని తెలిస్తే అతని నుండి దూరం ఉండాలి, అయితే సాధనాలను ఉపయోగించే ఉద్దేశ్యంతో తప్ప అతనితో భయపడి కాదు. * ఇష్టమైనది ఏదైనా వస్తువు చూస్తే బారకల్లాహు ఫీక లేదా బారకల్లాహు లక (అల్లాహ్ మీకు శుభం కలుగజేయుగాక) లేదా మరేదైనా అల్లాహ్ స్మరణ చేయాలి. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చెప్పారుః **ఎవరైనా తనలో లేదా తన సంపదలో లేదా తన సోదరుని సంపదలో తనకు పసందైన (ఇష్టమైన)దేదైనా చూస్తే శుభం కొరకు దుఆ చేయాలి, ఎందుకనగా దిష్టి తలగడం వాస్తవం.** (ముస్నద్ అహ్మద్ 15700). తబారకల్లాహ్ అనకూడదు, బారకల్లాహు ఫీక అనాలి.* ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పరమువదించిన మదీనా నగరం యొక్క ఏడు అజ్వా ఖర్జూరాలు ప్రతి రోజు పొద్దున తినాలి. * అల్లాహ్ శరణులో ఉండాలి, ఆయనపై మాత్రమే నమ్మకం కలిగి ఉండాలి, ఆయన పట్ల సదభిప్రాయం కలిగి ఉండాలి, దిష్టి మరియు చేతబడి నుండి అల్లాహ్ శరణు కోరుతూ ఉండాలి, ప్రతి రోజు ప్రొద్దునపూట దుఆలు క్రమబద్ధంగా చేయాలి[2]. **ఈ దుఆల ప్రభావం అల్లాహ్ దయతో మంచిగా ఉంటుంది, ఎక్కువ తక్కువ కూడా ఉంటుంది రెండు కారణాల వల్ల:** **(1** ఆ దుఆలలో ఉన్న విషయాలు వాస్తవం, సత్యం అని మరియు అల్లాహ్ దయతో తప్పక లాభదాయకమైనవని విశ్వసించాలి. **2)** ఆ దుఆలు నోట చదవాలి, చెవులు వాటి వైపునకు అంకితం చేసి ఉండాలి, హృదయం కూడా హాజరుండాలి (అంటే నోట చదువుతున్నప్పుడు మనసు ఏదో వేరే ఆలోచనల్లో ఉండకూడదు), ఎందుకనగా అవి దుఆలు, అలక్ష్యానికి గురైన, అశ్రద్ధతకు లోనై హృదయంతో చేసే దుఆలు అంగీకరింపబడవు అని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క సహీ హదీసులున్నాయి.

**పైన ప్రస్తావించిన దుఆలు చదివే సమయం:** ఉదయపు దుఆలు ఫజ్ర్ తర్వాత చదవాలి. సాయంకాలపు దుఆలు అస్ర్ తర్వాత చదవాలి. మరచిపోతే లేదా అశ్రద్ధకు లోనైతే గుర్తు వచ్చిన వెంటనే చదవాలి.

**దిష్టి లేదా మరేదైనా రోగ చిహ్నాలు:** ప్రస్తుత వైద్యశాస్త్రం మరియు రుఖ్య షర్ఇయ్యహ్ లో ఎలాంటి విరుద్ధం (contradiction) లేదు. ఖుర్ఆన్ శారీరక మరియు

---

[1] శారీరక రోగాలతో బాధ పడే ముగ్గురిలో ఇద్దరూ అనుమాన రోగానికి గురైనవారే అని, వాస్తవానికి వారిలో రోగమే లేదని డాక్టర్లు, స్పెషలిస్టులు స్పష్టం చేశారు.

[2] పొద్దు మాపు దుఆలు పేజి లో చూడండి.

ఆత్మసంబంధమైన రోగాలకు మంచి చికిత్స (ఔషదం). మనిషిలో శారీరక రోగాలు లేవు అని స్పష్టం అయితే, అతనిలో ఉన్న ఇతర రోగాల చిహ్నాలు ఇలా ఉంటాయి: తలనొప్పి స్థలం మారుతూ ఉంటుంది, ముఖం పసుపు పచ్చగా అవుతుంది, ఎక్కువగా చెమట, మూత్రం వస్తుంది, ఆకలి తక్కువవుతుంది, హృదయం బిగించుకుపోయినట్లు అనిపిస్తుంది, బాధ పెరుగుతుంది, రాత్రి నిద్ర కొరత, అసామాన్యమైన కోపం, భయం, బేవులు, ఆవలింపులు ఎక్కువగుట, ఒంటరితనం ఇష్టపడుట, బద్ధకం, పడుకోవాలనిపించడం, ఇంకా ఇతర ఆరోగ్యపరమైన సమస్యలు పెరిగిపోవడం, మెడికల్ పరంగా కారణాలు ఉండకపోవడం. రోగాన్ని బట్టి చిహ్నాలు ఎక్కువ తక్కువ ఉండవచ్చు.

**ముస్లిం ఎల్లవేళల్లో పటిష్ట హృదయుడు, గట్టి విశ్వాసం గలవాడై ఉండాలి,** ప్రేరేపరణలకు తావివ్వకూడదు, పైన పేర్కొన్న చిహ్నాల్లో ఏదో ఒకటి కానవస్తే ఏదో రోగానికి గురయ్యాను అన్న అనుమానంలో పడవద్దు, ఎందుకనగా దాని చికిత్స మహాకష్టతరమైనది, ఈ చిహ్నాల్లో కొన్ని ఆరోగ్యవంతుల్లో కూడా ఉండవచ్చు, శారీరక రోగం ఉన్నవారిలో కూడా ఈ చిహ్నాలు ఉండవచ్చు, బలహీన విశ్వాసం కూడా కారణం కావచ్చు, ఉదా హృదయం బిగుసుకుపోవుట, బాధ, బద్ధకం లాంటివి ఉండుట, అలాంటప్పుడు అల్లాహ్ తో సంబంధం పటిష్టం చేసుకోవాలి.

**రోగం దిష్టి వల్ల ఉంటే[1] అల్లాహ్ దయతో ఈ రెండింటిలో ఏదైనా ఒకటి ద్వారా నయం కావచ్చు:**

**1) దిష్టి ఎవరి నుండి తగిలిందో తెలిస్తే:** అతడిని స్నానం చేయమని చెప్పి, అతని ఆ నీరు లేదా అతను ఏదైనా ఉపయోగించిన తర్వాత మిగిలినది[2] తీసుకని నీవు స్నానం చేయి మరియు త్రాగు. **1) అతను తెలియకుంటే** అలాంటప్పుడు రుఖ్య, దుఆ మరియు హిజామ (కప్పింగ్) ద్వార చికిత్స చేయాలి.

**రోగం చేతబడి[3] అని తెలిస్తే చికిత్స ఈ క్రింది పద్ధతుల్లో ఏదైనా ఓ విధంగా చేయాలి.**

---

[1] దిష్టి: అది ఒక అవస్త అల్లాహ్ అనుమతి, ఇష్టంతో జిన్నుల వలన ఎవరికైనా తలుగుతుంది, ఎలా అంటే: ఏ సమావేశం, స్థలంలో షైతానులున్నారో, జిక్ర్ (అల్లాహ్ స్మరణ), నమాజు లాంటి పుణ్యకార్యాలతో వాటికి అడ్డు లేదో అక్కడ ఓ మనిషి మరో మనిషిని చూసి ఏం బావుంది అని అతనిది ఏదైనా మంచిని ప్రశంసిస్తే ఎదుటి వ్యక్తికి దిష్టి తలుగుతుంది. హదీసులో ఉంది: **దిష్టితలగడం వాస్తవం** (బుఖారి). మరో ఉల్లేఖనంలో ఉంది: **షైతానులు వాటిని తీసుకొస్తాయి మరియు ఆదం కుమారుని ఈర్ష్య.** (ముస్నద్ అహ్మద్ 9668, కాని ఇది జఈఫ్ హదీస్, చూడండి జఈఫ లిల్ అల్బానీ 2364). సామాన్యంగా కంటి చూపు పడిన తర్వాతనే దిష్టి తలుగుతుంది గనక అరబీలో కూడా దానిని పేరు 'ఐన్' అంటారు, అయితే నష్టం కలిగించేది కంటి చూపే అని భావం ఎంత మాత్రం కాదు, ఎందుకనగ గృడ్డివారి నుండి కూడా దిష్టి తలుగుతుంది, అతనైతే చూడనేలేడు.

[2] దిష్టి ఎవరి నుండి తలిగిందో అతను తిన్న లేదా త్రాగిన లేదా ముట్టుకున్న దానిని ఇక్కడ మిగిలినది అని అన్నాము. అతను త్రాగిన నీళ్ళలో నుండి కొన్ని తీసుకొని దిష్టితలిగిన వ్యక్తి త్రాగాలి, ఆ నీళ్ళల్లో మరిన్ని నీళ్ళు కలిపి స్నానం చేయాలి.

[3] చేతబడి వాస్తవం, మంత్రించి ముడులలో ఊది మరియు చేతల ద్వారా కొన్ని కార్యాలు చేస్తారు వాటి ప్రభావం చేతబడి చేయబడిన వ్యక్తి యొక్క శరీరం లేదా హృదయం లేదా డైరక్ట్ మేధపై కూడా పడుతుంది. దాని వల్ల మనిషి చావు, హత్యకు మరియు రోగానికి గురవుతాడు, భార్యభర్తల మధ్య కాపురం జరగకుండా చేయడం జరుగుతుంది, వారి మధ్యలో వెడబాటు వేయబడుతుంది, వాటిలో షిర్క్, కుఫ్ర్ మరియు ఘోరపాపం కూడా ఉంది.

**1) చేతబడి చేసిన స్థలం తెలిసి ఉంటే:** దానిలో ఉన్న ముడులు తీస్తూ సూర ఫలఖ్ మరియు సూర నాస్ పఠించాలి తర్వాత కాల్చేయాలి.

**2) రుఖ్య షర్ఇయ్యహ్:** ఖుర్ఆన్ ఆయతుల ద్వారా, ప్రత్యేకంగా ఫలఖ్, నాస్ మరియు సూర బఖర పఠించాలి, దుఆలు చదవాలి. క్రింద వీటి ప్రస్తావన ఉంది.

**3) నష్ర:** అవి రెండు రకాలు: **మొదటిది నిషిద్ధం:** అంటే చేతబడిని చేతబడి పద్ధతితో దూరం చేయుటకు మంత్రకారుల వద్దకు వెళ్ళి వారి సహాయం పొందుట. **రెండవది యోగ్యమైనది:** దీని రకాల్లో : ఏడు రేగు ఆకులు తీసుకొని, వాటిని నూరి, సూర కాఫిరూన్, ఇఖ్లాస్, ఫలఖ్, నాస్ మూడు మూడు సార్లు వాటిపై చదివి, నీళ్ళలో వేయాలి, ఆ నీళ్ళు త్రాగాలి, వాటితోనే స్నానం చేయాలి. స్వస్థత లభించే వరకు ఇలాగే చేస్తూ ఉండాలి. (ముసన్నఫ్ అబ్దుర్ రజ్జాఖ్). చేతబడి కడుపులో ఉంటే విరోచనాల మందుల (laxatives) ద్వారా తీయించాలి. లేదా వాంతు చేయించడం ద్వారా దూరం చేయాలి.

**<u>రుఖ్య:</u> షరతులు: 1)** ఖుర్ఆనీయ ఆయతులు మరియు ధర్మపరమైన దుఆలుండాలి. **2)** అరబీ భాషలో ఉండాలి. కాని ధర్మపరమైన దుఆలు ఇతర భాషలో ఉన్నా పరవాలేదు. **3)** రుఖ్య స్వయంగా ప్రభావం చూపి స్వస్థత కలుగుతుంది అన్న విశ్వాసం ఉండకూడదు, స్వస్థత అల్లాహ్ కలుగుజేసేవాడు అన్న నమ్మకం ఉండాలి. దాని ప్రభావం మరింత ఎక్కువ ఉండడానికి ఖుర్ఆన్ సర్వ మానవుల మరియు జిన్నాతుల కొరకు 'స్వస్థత మరియు మార్గదర్శకత్వం' అన్న ఉద్దేశాలతో దాని పారాయణం చేయాలి. ఎందుకనగా ఖుర్ఆన్ సరియైన మనుగడ చూపుటకు మరియు అన్ని రకాల వ్యాదుల నివారణ కొరకు అవతరించింది. జిన్నులను హత్య చేసే ఉద్దేశంతో దాని పారాయణం చేయకూడదు, అయితే ఎవరైనా జిన్ను ఏ విధంగానైనా రోగి శరీరంలో నుండి వెళ్ళడానికి సిద్ధం లేకుంటే అది వేరే విషయం.

**<u>రుఖ్య చేసే వ్యక్తి షరతులు:</u> 1)** ముస్లిం అయి ఉండాలి, భయభీతి గల పుణ్యాత్ముడై ఉండాలి, ఎంత ఎక్కువ భయభీతి గలవాడై ఉంటాడో ప్రభావం అంతే శక్తివంతంగా ఉంటుంది. **2)** రుఖ్య చేస్తున్న సందర్భంలో స్వచ్ఛమైన హృదయంతో అల్లాహ్ వైపునకు మరళాలి, నాలుకతో చదువుతున్న వాటిపై హృదయం ఏకమై ఉండాలి, మనిషి స్వయంగా తనకు తాను రుఖ్య చేసుకోవడం ఉత్తమం, ఎందుకనగా సామాన్యంగా ఇతరుల హృదయం వేరే వైపున నిమగ్నులై ఉంటుంది. అవస్త ఉన్న వ్యక్తి గ్రహించినట్లు ఇతరులు అతని బాధను, అవస్తను, అవసరాన్ని గ్రహించలేరు. బాధితుని దుఆ అంగీకరిస్తానని అల్లాహ్ వాగ్దానం చేశాడు.

**<u>రుఖ్య చేయబడుతున్న వ్యక్తి షరతులు:</u> 1)** విశ్వాసి, పుణ్యాత్ముడై ఉండడం ముస్తహబ్, విశ్వాస పరిమాణం ప్రకారం ప్రభావం పెరుగుతుంది. అల్లాహ్ ఇలా తెలిపాడుః **మేము అవతరింపజేసే ఈ ఖుర్ఆన్ విశ్వాసుల కొరకు ఆసాంతం స్వస్థత, కారుణ్య ప్రదాయిని. అయితే దుర్మార్గులకు (దీనివల్లం) నష్టం కలగటం తప్ప మరే వృద్ధీ జరగదు.** (బనీఇస్రాయిల్ 17: 82)

**2)** అల్లాహ్ అతనికి స్వస్థత ప్రసాదించాలని వాస్తవరూపంలో అల్లాహ్ వైపునకు మరలుట.

**3)** స్వస్థత కలగడంలో ఆలస్యం అవుతుందన్న బాధ పెట్టుకోవద్దు, ఎందుకనగా రుఖ్య ఒక దుఆయే, అంగీకరింపబడాలన్న తొందరపాటు అంగీకారయోగ్యాన్ని కోల్పోతుంది అందుకే జాగ్రత్తగా ఉండాలి. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపారు: **మీలో ఎవరూ నేను నా**

**ప్రభువుని ప్రార్థించాను, కాని నా ప్రార్థన అంగీకరించబడలేదు అంటూ తొందరపడని పక్షంలోనే వారి ప్రార్థన అంగీకరించబడును.** (బుఖారి 6340, ముస్లిం 2735).

**రుఖ్య చేసే విధానాలు:**

**1)** రుఖ్య చదువుతూ నఫస్ చేయాలి. (నఫస్ ثف అంటే చిన్నపాటిగా ఉమ్మి,తుంపర్లు వచ్చే విధంగా ఊదాలి). **2)** నఫస్ లేకుండా ఊదడం. **3)** ఉమ్మి వ్రేలులో తీసుకొని మట్టిలో కలిపి అవస్త ఉన్న చోట పెట్టుట. **4)** రుఖ్య చేస్తూ అవస్త ఉన్న చోట తుడుచుట.

**రోగి పై రుఖ్య ఉద్దేశంతో చదివే ఆయతులు, హదీసులు:**

సూరతుల్ ఫాతిహా, ఆయతుల్ కుర్సీ, సూర బఖర చివరి ఆయతులు, సూర కాఫిరూన్, సూర ఇఖ్లాస్, సూర ఫలఖ్, సూర నాస్,

﴿ ٱللَّهُ لَآ إِلَٰهَ إِلَّا هُوَ ٱلۡحَيُّ ٱلۡقَيُّومُۚ لَا تَأۡخُذُهُۥ سِنَةٞ وَلَا نَوۡمٞۚ لَّهُۥ مَا فِي ٱلسَّمَٰوَٰتِ وَمَا فِي ٱلۡأَرۡضِۗ مَن ذَا ٱلَّذِي يَشۡفَعُ عِندَهُۥٓ إِلَّا بِإِذۡنِهِۦۚ يَعۡلَمُ مَا بَيۡنَ أَيۡدِيهِمۡ وَمَا خَلۡفَهُمۡۖ وَلَا يُحِيطُونَ بِشَيۡءٖ مِّنۡ عِلۡمِهِۦٓ إِلَّا بِمَا شَآءَۚ وَسِعَ كُرۡسِيُّهُ ٱلسَّمَٰوَٰتِ وَٱلۡأَرۡضَۖ وَلَا يَـُٔودُهُۥ حِفۡظُهُمَاۚ وَهُوَ ٱلۡعَلِيُّ ٱلۡعَظِيمُ ﴾[1]

﴿ ءَامَنَ ٱلرَّسُولُ بِمَآ أُنزِلَ إِلَيۡهِ مِن رَّبِّهِۦ وَٱلۡمُؤۡمِنُونَۚ كُلٌّ ءَامَنَ بِٱللَّهِ وَمَلَٰٓئِكَتِهِۦ وَكُتُبِهِۦ وَرُسُلِهِۦ لَا نُفَرِّقُ بَيۡنَ أَحَدٖ مِّن رُّسُلِهِۦۚ وَقَالُواْ سَمِعۡنَا وَأَطَعۡنَاۖ غُفۡرَانَكَ رَبَّنَا وَإِلَيۡكَ ٱلۡمَصِيرُ ٢٨٥ لَا يُكَلِّفُ ٱللَّهُ نَفۡسًا إِلَّا وُسۡعَهَاۚ لَهَا مَا كَسَبَتۡ وَعَلَيۡهَا مَا ٱكۡتَسَبَتۡۗ رَبَّنَا لَا تُؤَاخِذۡنَآ إِن نَّسِينَآ أَوۡ أَخۡطَأۡنَاۚ رَبَّنَا وَلَا تَحۡمِلۡ عَلَيۡنَآ إِصۡرٗا كَمَا حَمَلۡتَهُۥ عَلَى ٱلَّذِينَ مِن قَبۡلِنَاۚ رَبَّنَا وَلَا تُحَمِّلۡنَا مَا لَا طَاقَةَ لَنَا بِهِۦۖ وَٱعۡفُ عَنَّا وَٱغۡفِرۡ لَنَا وَٱرۡحَمۡنَآۚ أَنتَ مَوۡلَىٰنَا فَٱنصُرۡنَا عَلَى ٱلۡقَوۡمِ ٱلۡكَٰفِرِينَ ﴾[2]

﴿ فَسَيَكۡفِيكَهُمُ ٱللَّهُۚ وَهُوَ ٱلسَّمِيعُ ٱلۡعَلِيمُ ﴾[3]

﴿ يَٰقَوۡمَنَآ أَجِيبُواْ دَاعِيَ ٱللَّهِ وَءَامِنُواْ بِهِۦ يَغۡفِرۡ لَكُم مِّن ذُنُوبِكُمۡ وَيُجِرۡكُم مِّنۡ عَذَابٍ أَلِيمٖ ﴾[4]

﴿ وَنُنَزِّلُ مِنَ ٱلۡقُرۡءَانِ مَا هُوَ شِفَآءٞ وَرَحۡمَةٞ لِّلۡمُؤۡمِنِينَ وَلَا يَزِيدُ ٱلظَّٰلِمِينَ إِلَّا خَسَارٗا ﴾[1]

---

[1] అల్లాహు లాఇలాహ ఇల్లా హువల్ హయ్యుల్ ఖయ్యూం లా తాఖుజుహూ సినతుఁ వలా నౌం, లహూ మా ఫిస్సమావాతి వమా ఫిల్ అర్జి మన్ జల్లజీ యష్ఫఉ ఇందహూ ఇల్లా బిఇజ్నిహీ యఅ'లము మా బైన ఐదీహిం వమా ఖల్ఫహుం వలా యుహీతూన బిషైఇమ్ మిన్ ఇల్మిహీ ఇల్లా బిమా షాఅ వసిఅ కుర్సియ్యుహుస్సమావాతి వల్ అర్జ వలా యఊదుహూ హిఫ్జుహుమా వహువల్ అలియ్యుల్ అజీం. (బఖర 255).

[2] ఆమనర్రసూలు బిమా ఉంజిల ఇలైహి మిర్రబ్బిహీ వల్ ముఅ'మినూన్, కుల్లున్ ఆమన బిల్లాహి వమలాఇకతిహీ వకుతుబిహీ వ రుసులిహీ లా నుఫర్రిఖు బైన అహదిమ్ మిర్రుసులిహ్, వ ఖాలూ సమిఅ'నా వ అతఅ'నా గుఫ్రానక రబ్బనా వ ఇలైకల్ మసీర్. లా యుకల్లిఫుల్లాహు నఫ్సన్ ఇల్లా వుస్అహా లహా మా కసబత్ వఅలైహా మక్తసబత్ రబ్బనా లా తుఆఖిజ్నా ఇన్నసీనా ఔ అఖ్తఅ'నా రబ్బనా వలా తహ్మిల్ అలైనా ఇస్రన్ కమా హమల్తహూ అలల్లజీన మిన్ ఖబ్లినా రబ్బనా వలా తుహమ్మిల్నా మాలా తాఖత లనా బిహీ వఅ'ఫు అన్నా వగ్ఫిర్ లనా వర్ హమ్నా అంత మౌలానా ఫన్సుర్నా అలల్ ఖౌమిల్ కాఫిరీన్.

[3] ఫసయక్ఫీకహుముల్లాహు వహువస్సమీఉల్ అలీమ్. (బఖర 2:137).

[4] యా ఖౌమనా అజీబూ దాఇయల్లాహి వఆమినూ బిహీ యగ్ఫిర్లకుమ్ మిన్ జునూబికుమ్ వయుజిర్కుమ్ మిన్ అజాబిన్ అలీమ్. (అహ్ఖాఫ్ 46:31).

﴿ أَمۡ يَحۡسُدُونَ ٱلنَّاسَ عَلَىٰ مَآ ءَاتَىٰهُمُ ٱللَّهُ مِن فَضۡلِهِۦۖ ﴾[2]

﴿ وَيَشۡفِ صُدُورَ قَوۡمٖ مُّؤۡمِنِينَ ﴾[4] ﴿ وَإِذَا مَرِضۡتُ فَهُوَ يَشۡفِينِ ﴾[3]

﴿ قُلۡ هُوَ لِلَّذِينَ ءَامَنُواْ هُدٗى وَشِفَآءٞۖ ﴾[5]

﴿ لَوۡ أَنزَلۡنَا هَٰذَا ٱلۡقُرۡءَانَ عَلَىٰ جَبَلٖ لَّرَأَيۡتَهُۥ خَٰشِعٗا مُّتَصَدِّعٗا مِّنۡ خَشۡيَةِ ٱللَّهِۚ ﴾[6]

﴿ فَٱرۡجِعِ ٱلۡبَصَرَ هَلۡ تَرَىٰ مِن فُطُورٖ ﴾[7]

﴿ وَإِن يَكَادُ ٱلَّذِينَ كَفَرُواْ لَيُزۡلِقُونَكَ بِأَبۡصَٰرِهِمۡ لَمَّا سَمِعُواْ ٱلذِّكۡرَ وَيَقُولُونَ إِنَّهُۥ لَمَجۡنُونٞ ﴾[8]

﴿ وَأَوۡحَيۡنَآ إِلَىٰ مُوسَىٰٓ أَنۡ أَلۡقِ عَصَاكَۖ فَإِذَا هِيَ تَلۡقَفُ مَا يَأۡفِكُونَ ١١٧ فَوَقَعَ ٱلۡحَقُّ وَبَطَلَ مَا كَانُواْ
يَعۡمَلُونَ ١١٨ فَغُلِبُواْ هُنَالِكَ وَٱنقَلَبُواْ صَٰغِرِينَ ﴾[9]

﴿ قَالُواْ يَٰمُوسَىٰٓ إِمَّآ أَن تُلۡقِيَ وَإِمَّآ أَن نَّكُونَ أَوَّلَ مَنۡ أَلۡقَىٰ ٦٥ قَالَ بَلۡ أَلۡقُواْۖ فَإِذَا حِبَالُهُمۡ وَعِصِيُّهُمۡ يُخَيَّلُ
إِلَيۡهِ مِن سِحۡرِهِمۡ أَنَّهَا تَسۡعَىٰ ٦٦ فَأَوۡجَسَ فِي نَفۡسِهِۦ خِيفَةٗ مُّوسَىٰ ٦٧ قُلۡنَا لَا تَخَفۡ إِنَّكَ أَنتَ ٱلۡأَعۡلَىٰ ٦٨
وَأَلۡقِ مَا فِي يَمِينِكَ تَلۡقَفۡ مَا صَنَعُوٓاْۖ إِنَّمَا صَنَعُواْ كَيۡدُ سَٰحِرٖۖ وَلَا يُفۡلِحُ ٱلسَّاحِرُ حَيۡثُ أَتَىٰ ﴾[10]

﴿ ثُمَّ أَنزَلَ ٱللَّهُ سَكِينَتَهُۥ عَلَىٰ رَسُولِهِۦ وَعَلَى ٱلۡمُؤۡمِنِينَ ﴾[11]

﴿ فَأَنزَلَ ٱللَّهُ سَكِينَتَهُۥ عَلَيۡهِ وَأَيَّدَهُۥ بِجُنُودٖ لَّمۡ تَرَوۡهَا ﴾[12]

﴿ فَأَنزَلَ ٱللَّهُ سَكِينَتَهُۥ عَلَىٰ رَسُولِهِۦ وَعَلَى ٱلۡمُؤۡمِنِينَ وَأَلۡزَمَهُمۡ كَلِمَةَ ٱلتَّقۡوَىٰ ﴾[13]

---

[1] వనునజ్జిలు మినల్ ఖుర్ఆని మాహువ షిఫాఉంవ్ వరహ్మతుల్ లిల్ ముఅ’మినీన వలాయజీదుజ్జాలిమీన ఇల్లా ఖసారా. (బనీఇస్రాయీల్ 17:82).

[2] అమ్ యహ్సుదూనన్నాస అలా మా ఆతాహుముల్లాహు మిన్ ఫజ్లిహ్. (నిసా 4:54).

[3] వఇజా మరిజ్తు ఫహువ యష్ఫిన్. (షుఅరా 26:80).

[4] వయష్ఫి సుదూర ఖౌమిమ్ ముఅ’మినీన్. (తౌబా 9:14).

[5] ఖుల్ హువ లిల్లజీన ఆమనూ హుదంవ్ వషిఫాఅ. (హామీమ్ అస్సజ్దా 41:44).

[6] లౌ అంజల్నా హాజల్ ఖుర్ఆన అలా జబలిల్ లరఐతహూ ఖాషిఅమ్ ముతసద్దిఅమ్ మిన్ ఖష్యతిల్లాహ్. (హష్ర్ 59:21).

[7] ఫర్జిఇల్ బసర హల్ తరా మిన్ ఫుతూర్. (ముల్క్ 67:3).

[8] వఇఁయకాదుల్లజీన కఫరూ లయుజ్లిఖూనక బిఅబ్సారిహిమ్ లమ్మా సమిఉజ్జిక్ర వయఖూలూన ఇన్నహూ లమజ్నూన్. (ఖలమ్ 68:51).

[9] వఔహైనా ఇలా మూసా అన్ అల్ఖి అసాక ఫఇజా హియ తల్ఖఫు మా యఅ’ఫికూన్, ఫవఖఅల్ హక్కు వబతల మాకానూ యఅ’మలూన్, ఫగులిబూ హునాలిక వన్ఖలబూ సాగిరీన్. (ఆరాఫ్ 7:117-119).

[10] ఖాలూ యా మూసా ఇమ్మా అన్ తుల్ ఖియ వఇమ్మా అన్ నకూన అవ్వల మన్ అల్ఖా, ఖాల బల్ అల్ఖూ ఫఇజా హిబాలుహుమ్ వఇసియ్యుహుమ్ యుఖయ్యలు ఇలైహి మిన్ సిహ్రిహిమ్ అన్నహా తస్ఆ, ఫఔజస ఫీ నఫ్సిహీ ఖీఫతమ్ మూసా, ఖుల్నా లా తఖఫ్ ఇన్నక అంతల్ అఅ’లా, వఅల్ఖి మా ఫీ యమీనిక తల్ఖఫ్ మా సనఊ ఇన్నమా సనఊ కైదు సాహిరింవ్ వలా యుఫ్లిహుస్సాహిరు హైసు అతా. (తాహా 20:65-69).

[11] సుమ్మ అంజలల్లాహు సకీనతహూ అలా రసూలిహీ వఅలల్ ముఅ’మినీన్. (తౌబా 9:26).

[12] ఫఅంజలల్లాహు సకీనతహూ అలైహి వఅయ్యదహూ బిజునూదిల్ లమ్ తరౌహా. (తౌబా 9:40).

[13] ఫఅంజలల్లాహు సకీనతహూ అలా రసూలిహీ వఅలల్ ముఅ’మినీన వఅల్జమహుమ్ కలిమతత్ తఖ్వా. (ఫత్హ్ 48:26).

﴿ لَّقَدۡ رَضِيَ ٱللَّهُ عَنِ ٱلۡمُؤۡمِنِينَ إِذۡ يُبَايِعُونَكَ تَحۡتَ ٱلشَّجَرَةِ فَعَلِمَ مَا فِي قُلُوبِهِمۡ فَأَنزَلَ ٱلسَّكِينَةَ عَلَيۡهِمۡ وَأَثَٰبَهُمۡ فَتۡحٗا قَرِيبٗا ﴾[1]

﴿ هُوَ ٱلَّذِيٓ أَنزَلَ ٱلسَّكِينَةَ فِي قُلُوبِ ٱلۡمُؤۡمِنِينَ لِيَزۡدَادُوٓاْ إِيمَٰنٗا مَّعَ إِيمَٰنِهِمۡ ﴾[2]

| హదీసులో వచ్చిన దుఆలు: |
| --- |
| أسأَلُ اللّٰهَ العَظِيمَ رَبَّ العَرشَ العَظِيمَ أن يَشفِيَكَ<br>**అస్అలుల్లాహల్ అజీమ రబ్బల్ అర్షిల్ అజీమి అయ్ యష్'ఫిఅక [1], ఏడుసార్లు.** |
| أعِيذُكَ بِكَلِمَاتِ اللّٰهِ التَّامَةِ مِن كُلِّ شَيطَانٍ وهامَّةٍ ومِن كُلِّ عَينٍ لامَّةٍ<br>**ఉఈజుక బికలిమాతిల్లాహిత్ తామ్మహ్, మిన్ కుల్లి షైతానింవ్ వహామ్మహ్, వమిన్ కుల్లి ఐనిన్ లామ్మహ్[1]. 3 సార్లు.** |
| اللّٰهم ربَّ الناسِ أذهِب البَأسَ اشفِ أنتَ الشَّافِي لا شِفاءَ إلاَّ شِفَائُك شِفَاءً لا يُغَادِرُ سَقَماً<br>**అల్లాహుమ్మ రబ్బన్నాసి అజ్హిబిల్ బఅ'స ఇష్ఫి అంతష్షాఫీ లా షిఫాఅ ఇల్లా షిఫాఉక షిఫాఅన్ లాయుగాదిరు సఖమా [1] మూడు సార్లు** |
| اللّٰهُم أذهِب عَنهُ حَرَّها وبَردَها و ونَصَبَها<br>**అల్లాహుమ్మ అద్'హిబ్ అన్'హు హర్రహా వ బర్'దహా వ వనసబహా. (ఒక్కసారి).** |
| حَسبِيَ اللّٰهُ لا إلَهَ إلاَّ هُوَ عَلَيهِ تَوَكَّلتُ و هو رَبُّ العَرشِ العَظِيمِ<br>**హస్'బిఅల్లాహు లా ఇలాహ ఇల్లా హువ అలైహి తవక్కల్'తు వ హువ రబ్బుల్ ఆర్'షిల్ అజీమ్. ( 7 సార్లు).** |
| بِسمِ اللّٰهِ أرقِيكَ مِن كُل دَاءٍ يُؤذِيكَ ومِن شَرِّ كُلِّ نَفسٍ أو عَينٍ حَاسِدٍ ، اللّٰهُ يَشفِيكَ بِسمِ اللّٰهِ أرقِيكَ<br>**బిస్మిల్లాహి అర్ఖీక మిన్ కుల్లి షైఇన్ యుఅ'జీక మిన్ షర్రి కుల్లి నఫ్సిన్ ఔ ఐనిన్ హాసిదిన్ అల్లాహు యష్ఫీక బిస్మిల్లాహి అర్ఖీక [1]. 3 సార్లు.** |
| **అవస్థ ఉన్న చోట చేయి పెట్టి 3 సార్లు.** بسمِ اللّٰه بسمِ اللّٰهِ بسمِ اللّٰهِ<br>أَعُوذُ بعِزَّةِ اللّٰهِ وقُدرَتِهِ مِن شَرِّ ما أَجِدُ وَ أُحَاذِرُ<br>**బిస్మిల్లాహ్ 3 సార్లు చదివి, ఏడుసార్లు అఊజు బిఇజ్జతిల్లాహి వఖుద్రతిహీ మిన్ షర్రి మా అజిదు వఉహాజిరు చదువు.** |

<u>**నోట్స్:**</u>

**1)** దృష్టి తగిలించే వ్యక్తి గురించి ప్రచారం చేయబడే కల్పిత, బూటకపు మాటలను నమ్మకూడదు అంటే అతని మూత్రం త్రాగాలి అని కొందరంటారు, అది తప్పు మాట. దీనికి భిన్నంగా కొందరంటారుః ఎవరి దృష్టి తగిలిందో తెలిస్తే అతని నుండి మిగిలిన దానిని ఉపయోగించడం ద్వారా ఏమీ లాభం లేదు అని మరికొందరు వాగుతారు, ఇది కూడా తప్పు మాటే.

**2)** దృష్టి తగలకుండా చర్మం, తాయత్తులు మరియు కడియాలు, పట్టాలు వేసుకొనుట యోగ్యం లేదు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చెప్పారుః **ఎవరు తాయత్తు వేసుకుంటారో అతనిని దాని వైపునకే విడిలేయడం జరుగుతుంది.** (తిర్మిజి). ఖుర్ఆన్ వ్రాసి ఉన్న తాయత్తు గురించి భేదాభిప్రాయం ఉంది కాని దానిని కూడా వదలడం ఉత్తమం.

[1] లఖద్ రజియల్లాహు అనిల్ ముఅ'మినీన ఇజ్ యుబాయిఊనక తహ్తష్షజరతి ఫఅలిమ మా ఫీ ఖులూబిహిమ్ ఫఅంజలస్సకీనత అలైహిమ్ వఅసాబహుమ్ ఫత్హన్ ఖరీబా. (ఫత్హ్ 48:18).

[2] హువల్లజీ అంజలస్సకీనత ఫీ ఖులూబిల్ ముఅ'మినీన లియజ్దాదూ ఈమానమ్ మఅ ఈమానిహిమ్. (ఫత్హ్ 48:4).

**3)** మాషాఅల్లాహ్, తబారకల్లాహ్ అని వ్రాయడం లేదా ఖడ్గం, కత్తి, కన్ను ఆర్ట్ చేయడం, లేదా ఖుర్ఆన్ బండిలో పెట్టుకోవడం లేదా ఇంట్లో కొన్ని ఆయతులు పెట్టుకోవడం లాంటి వన్నీ దృష్టి తగలడాన్ని ఆపలేవు, ఇవన్నీ కూడా నిషేధింపబడిన తాయత్తుల్లోకి చేరుతాయి.

**4)** దుఆ అంగీకరించబడుతుంది అన్న నమ్మకం రోగికి ఉండడం విధిగా ఉంది. స్వస్థత ప్రాప్తించడంలో ఆలస్యం అయితే దానిని పట్టించుకోవద్దు, ఎలా అనగా; మనలో ఒకడు, నీకు స్వస్థత ప్రాప్తించడానికి ఈ మందు జీవితాంతం తినాలి అని ఒకవేళ చెప్పడం జరిగితే టెన్షన్ లో పడడు , అదే రుఖ్య చేస్తూ కొంత కాలం గడిసిందంటే పరేషాన్ అయిపోతాడు, కాని అతను చదువుతున్న ఖుర్ఆనులోని ప్రతి అక్షరానికి బదులుగా ఒక్క పుణ్యం, ఒక్కో పుణ్యం పదింతలు రెట్టింపుతో లభిస్తుంది. అందుకే అతను దుఆ, ఇస్తిగ్ఫార్ (పాప క్షమాభిక్ష కోరడం), అధికంగా దానధర్మాలు చేయడంలో నిమగ్నులవ్వాలి.

**5)** అందరూ కలసి ఏకంగా చదవడం సున్నత్ కు వ్యతిరేకం, దీని ప్రభావం చాలా తక్కువ. అలాగే క్యాసెట్, లేదా సీడి లాంటి ఇతర పరికరాలతో సరిపుచ్చుకోవడం ఎందుకనగా అందులో సరియైన సంకల్పం అనేది ఉండదు, రుఖ్య చేసే వ్యక్తి సంకల్పించడం ఒక షరతు అని చదివి ఉన్నాము. అయితే ఇలాంటి పరికరాలలో ఖుర్ఆన్ వినడం ప్రయోజనకరం కాదు అనడం సరికాదు, అది మరో రకమైన లాభదాయకమైన విషయమే. స్వస్థత ప్రాప్తించే వరకు మాటిమాటికి రుఖ్య చేస్తూ ఉండడం సున్నత్ కాని అందులో కష్టం ఏర్పడితే అలసిపోకుండా ఉండడానికి కొంత తగ్గించవచ్చు. ఏదైనా ఆయతు లేదా దుఆ ఏదైనా పరిమిత సంఖ్యలో చదవడం సహీ కాదు, కాని ఏదైనా ఆధారం, నిదర్శనం ఉంటే తప్ప.

**6)** కొన్ని సూచనలున్నాయి వాటి ద్వారా లేదా వాటిలో కొన్నిటి ద్వారా రుఖ్య చేసే వ్యక్తి ఖుర్ఆన్ తో కాకుండా చేతబడి ద్వారా చికిత్స చేస్తున్నాడని తెలుసుకోవచ్చు, అయితే అతని ధార్మిక వేశంతో మోసపోకూడదు, ఒక్కోసారి ఖుర్ఆన్ పారాయణం మొదలు పెట్టి త్వరగానే రూటు మారుస్తాడు, ప్రజలను మోసానికి గురి చేయడానికి మస్జిదుకు అలవాటై కూడా ఉంటారు, మీ ముందు అధికంగా అల్లాహ్ స్మరణ చేస్తున్నట్లు కూడా మీరు చూస్తారు, ఈ విషయాలన్నీ మిమ్మల్ని మోసంలో పడవేయకుండా జాగ్రత్తగా ఉండండి.

**మంత్రగాళ్ళ చిహ్నాలు** ✱ రోగి పేరు, అతని తల్లి పేరు అడుగుతారు. పేరు తెలియడం తెలియకపోవడం చికిత్సలో ఎలాంటి మార్పును చేయదు. ✱ రోగి బట్టలు కోరడం. ✱ జిన్నుల కొరకు జిబహ్ చేయుటకు పరిమిత గుణాలుగల జంతువును తీసుకురమ్మంటారు, ఒక్కోసారి దాని రక్తం రోగికి పులుముతారు. ✱అర్థాలు,భావాలు లేని తాయత్తులు వ్రాస్తారు లేదా తీసి చదువుతారు. ✱రోగికి ఒక పేపరు ఇస్తారు, దానిలో చతురస్రములుంటాయి, దాని లోపల కొన్ని అక్షరాలు, నంబర్లుంటాయి, దానిని హిజాబ్ (తావీజు, తాయత్తు) అంటారు. ✱ రోగిని పరిమిత కాలం వరకు ప్రజలకు దూరంగా చీకటి గదిలో ఒంటరిగా ఉంచమని ఆదేశిస్తారు, దానిని హజబ (చిల్ల) అని అంటారు. ✱ పరిమిత కాలం వరకు నీళ్ళు ముట్టుకోవద్దని ఆదేశిస్తారు. ✱ రోగికి ఏదైనా వస్తువు ఇచ్చి దానిని భూమిలో పాతిపెట్టమని లేదా కాగితం ఇచ్చి దానిని కాల్చి దాని పొగ పీల్చమని చెబుతారు. ✱ రోగి మాట్లాడక ముందే ఇతరులకు తెలియని అతని కొన్ని ప్రత్యేకతలు అతనికి తెలుపుట, ఉదాహరణకు అతని పేరు, ఊరూ, రోగం గురించి. ✱ రోగి అతని వద్దకు వచ్చిన వెంటనే లేదా రాక ముందు ఫోన్ పై లేదా పోస్ట్ ద్వారా రోగి స్థితిని, రోగాన్ని

తెలియజేయడం.

7) జిన్ మానవులలో ప్రవేశిస్తుందని అహ్లుస్సున్న వల్ జమాఅ నమ్ముతారు. దీని ఆధారం అల్లాహ్ యొక్క ఈ ఆదేశం: **వడ్డీ సొమ్ము తినేవారు షైతాను పట్టటం వల్ల ఉన్మాది అయినవాని లాగానే నిలబడతారు. (బఖర 2:275)**

ఈ ఆయతులో 'మస్స్' (పట్టటం) అంటే జిన్ మనిషిలో ప్రవేశించడం వల్ల ఏ పిచ్చితనం మొదలవుతుందో అది అని ఖుర్ఆన్ వ్యాఖ్యానకర్తలందరూ ఏకపక్షంగా వ్యాఖ్యానించారు.

**చేతబడి:** చేతబడి వాస్తవం, దాని ప్రభావం ఖుర్ఆన్ హదీసుల ద్వారా రుజువైనది. అది నిషిద్ధం మరియు ఘోరపాపం. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చెప్పారుః **వినాశనానికి గురి చేసే ఏడు విషయాలకు దూరంగా ఉండండి.** అవేమిటి ప్రవక్తా! అని సహచరులు అడగ్గా, **అల్లాహ్ తో పాటు ఇతరులను భాగస్వామిగా చేయుట మరియు చేతబడి.** (బుఖారి 2766, ముస్లిం 90). అల్లాహ్ ఇలా తెలిపాడు: **ఆ (చేతబడి) విద్యను కొనుక్కున్నవారికి పరలోకంలో ఏలాంటి భాగం లేదన్న సంగతి వారికి సయితం తెలుసు.** (బఖర 2:102)

దాని రెండు రకాలు: **1)** ముడులు, మంత్రాలు. వాటి ద్వారా మాంత్రికుడు షైతాన్ సహాయాన్ని పొంది చేతబడి చేయబడుతున్న వ్యక్తికి నష్టం చేకూర్చడానికి ప్రయత్నిస్తాడు. **2)** కొన్ని ఔషధాలు (మందులు). వాటి ద్వారా చేతబడి చేయబడిన వ్యక్తి శరీరం, మేధస్సు, ఆలోచన మరియు అతని ధోరణిపై ప్రభావం పడుతుంది. వాటిని సర్ఫ్, అత్ఫ్ అని అంటారు. ఈ విధంగా చేతబడిచేయబడిన వ్యక్తికి వస్తువులు మారుస్తున్నట్లు, కదులుతున్నట్లు లేదా నడుస్తున్నట్లు అనిపిస్తాయి. మొదటి రకం షిర్క్, ఎందుకనగా మాంత్రికులు అల్లాహ్ తో అవిశ్వాసానికి పాల్పడినిదే షైతానులు వారికి సహాయం చేయరు. రెండవది ఘోరపాపాల్లో ఒకటి. ఇక నష్టం ఏదైతే జరుగుతుందో అల్లాహ్ వ్రాసి ఉంచిన దాని ప్రకారం జరుగుతుంది.

# దుఆ

సృష్టిలోని ప్రతిదీ అల్లాహ్ యెదుట మరీ పేదరికం, బీదరికం, ఎల్లవేళల్లో ఆయన అవసరం కలిగి ఉన్నదే. కాని అల్లాహ్ నిరపేక్షాపరుడు, ఎవరి అవసరం, అక్కరలేనివాడు. అల్లాహ్ దుఆ చేయడం (అర్థించడం)ను తన దాసులపై విధిగావించాడు. అల్లాహ్ ఆదేశం ఇలా ఉంది: **మీ ప్రభువు ఇలా అన్నాడు: మీరు నన్నే ప్రార్థించండి, నేను మీ ప్రార్థనలను అంగీకరిస్తాను. నిశ్చయంగా నా దాస్యం (పార్థన) పట్ల గర్వాహంకారం ప్రదర్శించేవారు త్వరలోనే అవమానితులై నరకంలో ప్రవేశించటం తథ్యం.** (మోమిన్ 40:60). ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చెప్పారుః **పవిత్రుడైన అల్లాహ్ ను అర్థించనివారి పట్ల అల్లాహ్ ఆగ్రహపడతాడు.** (ఇబ్ను మాజ 3827)

అల్లాహ్ తనను అర్థించే దాసుల పట్ల చాలా సంతోషిస్తాడు, వినయనమ్రతతో మరీ మరీ అర్థించేవారిని ప్రేమిస్తాడు మరియు వారిని తనకు సన్నిహితులుగా చేసుకుంటాడు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి సహచరులు ఈ విషయాన్ని గ్రహించారు, అందుకే వారిలో ఎవరైనా అల్లాహ్ ను అర్థించడాన్ని చిన్న చూపుగా చూసేవారు కారు. తమ సమస్యలను సృష్టిరాసుల ఎదుట పెట్టుకునేవారు కారు. వారి ఈ పరిస్థితి ఇలా ఎందుకుండినదంటే వారు తమ ప్రభువుతో తమ సంబంధాన్ని పటిష్ఠం చేసుకున్నారు, వారు ఆయనకు మరీ చేరువయ్యారు మరియు ఆయన కూడా వారికి సన్నిహితుడయ్యాడు, అల్లాహ్ ఈ ఆదేశానుసారం: **నా దాసులు నన్ను గూర్చి నిన్ను ప్రశ్నిస్తే నేను వారికి చేరువలోనే ఉన్నాను (అని చెప్పు).**

**దుఆ స్థానం అల్లాహ్ వద్ద చాలా గొప్పగా ఉంది.** అల్లాహ్ వద్ద మహా గౌరవప్రదమైన స్థానం దానిది, ఒక్కోసారి దుఆ వల్ల అదృష్టం మారుతుంది, అంగీకార అర్హతలు కలిగి ఉండి, రద్దు చేయబడే కారణాలు లేకుండా ఉంటే అల్లాహ్ తో దుఆ చేసే ప్రతి మనిషి దుఆ అంగీకరించబడుతుంది, అప్పుడు అల్లాహ్ అతనికి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపిన ఈ క్రింది విషయాల్లో ఏ ఒకటైనా తప్పక ప్రసాదిస్తాడు: **పాపం మరియు బంధుత్వాలు తెంచుకునే విషయం లేని ఏదైనా దుఆ ఎవరైనా ముస్లిం చేశాడంటే అల్లాహ్ అతనికి ఈ మూడిట్లో ఏదైనా ఒకటి ప్రసాదిస్తాడు: అతని దుఆలో కోరినది త్వరగా ప్రాప్తిస్తుంది, లేదా ఆ దుఆను అతని కొరకు పరలోకంలో ప్రయోజనకరమవడానికి భద్రపరచి ఉంచుతాడు లేదా ఆ దుఆకు బదులుగా దానికి సమానమైన కీడును అతని నుండి దూరం చేస్తాడు. సహచరులు ఈ విషయం విని అలాంటప్పుడు మేము అధికంగా దుఆలు చేస్తూ ఉంటాము అని అన్నారు, దానికి ప్రవక్త చెప్పారుః అల్లాహ్ అధికంగా ప్రసాదించేవాడున్నాడు. (ముస్లిం, ముస్నద్ అహ్మద్).**

**దుఆ రకాలు:** రెండు రకాలు:

**1) దుఆఉ ఇబాద (ఆరాధన సంబంధమైన దుఆ):** ఉదాహరణకు నమాజు, ఉపవాసాలు.

**2) దుఆఉ మస్అల వ తలబ్ (ప్రశ్న, అర్థింపు సంబంధమైన దుఆ).**

**కర్మల మధ్య వ్యత్యాసం:** ఖుర్ఆన్ పారాయణం ఎక్కువ ఘనత గలదా? లేక జిక్ర్, దుఆ మరియు అర్థింపులా? సర్వసామాన్యంగా ఖుర్ఆన్ పారాయణం ఎక్కువ ఘనత గలది, తర్వాత జిక్ర్, ప్రశంసలు, తర్వాత దుఆ అర్థింపులు, ఇది సంక్షిప్త పరంగా. కాని కొన్ని సందర్భాల్లో తక్కువ ఘనత గల విషయం ఎక్కువ ఘనత గలదానికంటే ఉత్తమం కావచ్చు. ఉదాహరణకు అరఫా రోజు ఖుర్ఆన్ పారాయణం కంటే దుఆ ఉత్తమం. ఫర్జ్

నమాజు తర్వాత ఖుర్ఆన్ పారాయణం కంటే మస్నూన్ అజ్కార్ ఉత్తమం.

**దుఆ అంగీకరింపబడటానికి సాధనాలు:** కొన్ని బాహ్య కారణాలు మరికొన్ని ఆంతర్య కారణాలున్నాయి:

**1) బాహ్య సాధనాలు:** దుఆకు ముందు సత్కార్యాలు చేయుట, ఉదాహరణకు దానధర్మాలు, వుదూ, నమాజు. ఖిబ్లా దిశలో ఉండుట, రెండు చేతులు ఎత్తుట. అల్లాహ్ ను తగు రీతిలో ప్రశంసిం చుయుట. ఏ దుఆ చేస్తున్నారో దానికి తగిన ఆయన మంచి పేర్లను, ఉత్తమ గుణాలను ప్రస్తావించుట, దుఆలో స్వర్గాన్ని కోరుతున్నప్పుడు ఆయన దయ, కరుణల ఆధారంగా దుఆ చేయుట అంటే వాటిని ప్రస్తావించుట, దౌర్జన్యపరునిపై శాపం కొరకు దుఆ చేస్తే రహ్మాన్, కరీం లాంటి అల్లాహ్ నామములను ప్రస్తావించకుండా జబ్బార్, ఖహ్హార్ నామములను ఉపయోగించుట. మరి కొన్ని అంశాలు: ఆరంభం, మధ్యలో మరియు చివరిలో ప్రవక్తపై దరూద్ చదువుట. తాను చేసిన పాపాలను ఒప్పుకొనుట. ఆయన కారుణ్యాల కృతజ్ఞత చెల్లించుట. దుఆ అంగీకరింపబడటానికి యోగ్యమైన ఉత్తమ సమయాలను అదృష్టంగా భావించుట, అయితే సహీ నిదర్శనాలతో అవి దుఆ అంగీకార ఘడియలు అని రుజువగుట తప్పనిసరి. అవి చాలా ఉన్నాయి అయితే వాటిలో కొన్ని: ❋ రేయింబవళ్ళలో: అల్లాహ్ ప్రపంచ ఆకాశంపై దిగి వచ్చే రాత్రి చివరి మూడవ భాగం. అజాన్ ఇఖామత్ మధ్యలో. వుజూ తర్వాత. సజ్దాలో. నమాజులో సలాం త్రిప్పడానికి ముందు. నమాజు తర్వాత. ఖుర్ఆన్ పారాయణం సంపూర్ణం అయిన తర్వాత. కోడి పుంజు కూసినప్పుడు. ప్రయాణంలో. దౌర్జన్యానికి గురైన వాని దుఆ. బాధితుని దుఆ. తండ్రి దుఆ తన తనయునికి. ముస్లిం సోదరుని కొరకు అతని వెనక. యుద్ధంలో శత్రువులు ఎదురైనప్పుడు. ❋ వారంలో: జుమా రోజు; ప్రత్యేకంగా చివరి ఘడియలో. ❋నెలలో: రమజాను మాసంలో ఉపవాస విరమణ సమయంలో, సహరీ చేసేటప్పుడు. లైలతుల్ ఖద్ర్ లో. అరఫా రోజు. ❋ గౌరవప్రథమైన స్థలాల్లో: సామన్యంగా మస్జిదులో. కాబా వద్ద. ప్రత్యేకంగా ముల్తజిమ్ వద్ద. ముఖామె ఇబ్రాహీం అలైహిస్సలాం వద్ద. సఫా మర్వాలపై. హజ్ రోజుల్లో అరఫాత్, ముజ్దలిఫా, మినా ప్రాంతాల్లో. జమ్ జమ్ నీళ్ళు త్రాగినప్పుడు వగైరా.

**2) ఆంతర్య కారణాలు:** **దుఆకు ముందు:** స్వచ్ఛమైన తౌబా చేయుట. ఇతరు హక్కులను నెరవేర్చుట. కూడు, గూడు, గుడ్డలన్నియూ హలాల్ సంపదతో ఉండుట. సదాచరణలు అధికంగా చేయుట. నిషిద్ధమైన వాటికి దూరంగా ఉండుట. అనుమానాలకు మరియు మనోవాంఛలకు దూరంగా ఉండుట. **దుఆ సందర్భంలో:** మనస్సు లగ్నం చేసి దుఆ చేయాలి, (అంటే నోటితో దుఆ పదాలు పలుకుతూ మనసు ఎక్కడో ఉండకుండా భక్తిశ్రద్ధలతో, పలుకుతున్న పదాలు గ్రహిస్తూ దుఆ చేయాలి). అల్లాహ్ పై నమ్మకం ఉంచాలి. గట్టి ఆశ ఉంచాలి. ఆయన శరణులోనే ఉండాలి. దీనస్థితి ఉండాలి. మరీ మరీ అడగాలి. వ్యవహారాలన్నిటినీ ఆయనకు అప్పగించాలి. ఇతరులపై ఏ ఆశ పెట్టకూడదు. అంగీకార యోగ్యం పొందుతుంది అన్న నమ్మకం కలిగి ఉండాలి.

**దుఆ రద్దు అయ్యే కారణాలు:** ఒకప్పుడు మనిషి దుఆ చేస్తాడు కాని అంగీకరింపబడదు, లేదా ఆలస్యం అవుతుంది, అయితే దానికి కొన్ని కారణాలుంటాయి, వాటిలో కొన్ని ఇవి: ❋ అల్లాహ్ తో పాటు ఇతరులతో దుఆ చేయుట. ❋ దుఆ చేస్తూ మరీ వివరణలోకి వెళ్ళుట; ఉదాహరణకు నరకం వేడి, దాని ఇరుకు, చీకటి....లతో శరణు

కోరుతున్నాను అనుట, వాస్తవానికి నరకం నుండి నీ శరణు కోరుతున్నాను ఓ అల్లాహ్ అనడం సరిపోతుంది. ✱ మనిషి స్వయంగా తనపై లేదా ఇతరులపై అన్యాయం గురించి దుఆ చేయుట. ✱ పాపం కోరుతూ, బంధుత్వాలు తెంచుకొనుటకు దుఆ చేయుట. ✱ నీవు కోరితే అన్న భావంలో దుఆ చేయుట. ఉదాహరణకు నీవు కోరితే, తలచితే క్షమించు ఓ అల్లాహ్ అని అనుట. ✱ అంగీకారంలో తొందరపడుట. దుఆ చేశాను కాని అంగీకరించబడలేదు అని అనుట. ✱ ఇస్తిహ్ సార్. అంటే అలసిపోయి లేదా సమసిపోయి దుఆ చేయడం మానుకొనుట. ✱ అశ్రద్ధ మనస్సుతో దుఆ చేయుట. ✱ అల్లాహ్ యెదుట సరియైన గౌరవభావం వ్యక్తపరచక పోవుట. ఒక వ్యక్తి దుఆ చేస్తున్నది చూశారు ప్రవక్తగారు, అతను ప్రవక్తపై దరూద్ చదవలేదు, అప్పుడు ప్రవక్త అన్నారు: ఇతను తొందరపడ్డాడు, మళ్ళీ అతడిని పిలిచారు, అతనితో లేదా ఇతరులతో చెప్పారు: **మీలో ఎవరైనా దుఆ చేస్తే ముందు అల్లాహ్ ను ప్రశంసించాలి, పొగడాలి తర్వాత ప్రవక్తపై దరూద్ చేయాలి మళ్ళీ తనకిష్టమైన దుఆ చేయాలి. (తిర్మిజి).** ✱ సాధ్యం కాని, అసంభవమైన దుఆ చేయుట ఉదాహరణకు ఇహలోకంలోనే శాశ్వతంగా ఉండడానికి దుఆ చేయుట. ✱ దుఆలో కష్టతరమైన పదశైలిని ఉపయోగించుట, అల్లాహ్ ఇలా ఆదేశించాడు: **మీరు మీ ప్రభువును కడు దీనంగా వేడుకోండి, గోప్యంగా కూడా విన్నవించుకోండి. హద్దు మీరిపోయే వారిని ఆయన సుతరామూ ఇష్టపడడు. (ఆరాఫ్ 7:55).** ఇబ్ను అబ్బాస్ రజియల్లాహు అన్హు చెప్పారు: దుఆలో పదశైలిని చూసినప్పుడు దాని నుండి దూరముండండి, నేను ప్రవక్త మరియు సహాబాలను చూశాను వారు ఇలా చేసేవారు కారు, అంటే దుఆలో రాగాలు, దీర్ఘాలు, చేసేవారు కారు. (బుఖారి). ✱ **దుఆ చేస్తూ స్వరం మరీ మితిమీరిన రీతిలో పెంచడం:** అల్లాహ్ ఇలా ఆదేశఇంచాడు: **నీవు నీ నమాజును మరీ బిగ్గరగానూ, మరీ మెల్లగానూ పఠించకు. వీటికి నడుమ మధ్యేమార్గాన్ని అవలంబించు.** (బనీ ఇస్రాయీల్ 17:110). ఈ ఆయతు దుఆ గురించి అవతరించిందని హజ్రత్ ఆయిషా రదియల్లాహు అన్హా చెప్పారు.

**దుఆ చేసే వ్యక్తి తన దుఆలో ఈ క్రమాన్ని పాటించడం మంచిది:**

**ప్రథమం:** అల్లాహ్ ప్రశంసలు, పొగడ్తలు. **ద్వితీయం:** ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంపై దరూద్. **త్రితీయం:** తౌబా చేయుట మరియు తన పాపాలలను అంగీకరించుట. **చతుర్థం:** అల్లాహ్ వరాల కృతజ్ఞత. **పంచమం:** దుఆ (తనకు కావలసింది అడగడం, అర్థించండం) మొదలెట్టాలి, అయితే ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మరియు సలఫె సాలిహీన్ తో రుజువైన జవామిఅ' (తక్కువ పదాల్లో ఎక్కువ భావంగల) దుఆలకు ప్రాధాన్యతనివ్వాలి. **షష్ఠం:** ప్రవక్తపై దరూద్ చదువుతూ దుఆ చేయడం ముగించాలి.

**ముఖ్యమైన దుఆలు, వీటిని కంఠస్థం చేసుకొనుట మరియు వీటి ద్వారా దుఆ చేయుట మంచిది:**

| ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం బోధించిన కొన్ని దుఆలు | |
|---|---|
| నిద్రించుటకు పడకపై వచ్చాక | |
| **అల్లాహుమ్మ అస్లమ్ తు వజ్ హీ ఇలైక వ ఫవ్వజ్ తు అమ్రి ఇలైక వ అల్ జఅ'తు జహ్రి ఇలైక రగ్బతౌ، రహ్బతన్ ఇలైక లా మల్ జఅ వలా మంజా మిన్క ఇల్లా ఇలైక అల్లాహుమ్మ ఆమన్తు బికితాబికల్లజీ అంజల్త వ బినబియ్యికల్లజీ అర్సల్త.** (ఓ అల్లాహ్ నీ సమక్షంలో నన్ను నేను | اللّٰهُمَّ أَسْلَمْتُ نَفْسِي إِلَيْكَ، وَفَوَّضْتُ أَمْرِي إِلَيْكَ، وَوَجَّهْتُ وَجْهِي إِلَيْكَ، وأَلْجَأْتُ ظَهْرِي |

| | |
|---|---|
| సమర్పించు- కున్నాను. నా వ్యవహారాలన్నీ నీకు అప్పగించాను. ఇక నిన్నే నమ్ముకొని ఉన్నాను. నీ అనుగ్రహ భాగ్యం పొందే ఆరాటంతో, నీ ఆగ్రహ భయంతో నీ సన్నిధిలో హాజరయ్యాను. నీ నుండి పారిపోయి నేనెక్కడా రక్షణ పొందలేను. నీ సన్నిధిలో తప్ప నాకు మరెక్కడా ఆశ్రయం లేదు. అల్లాహ్! నీవు అవతరింప జేసిన నీ (ఖుర్ఆను) గ్రంథాన్ని, నీవు ప్రభవింపజేసిన నీ ప్రవక్తను (మనస్పూర్తిగా) విశ్వసించాను). | إِلَيْكَ، رَغْبَةً ورَهْبَةً إِلَيْكَ، لاَ مَلْجَأَ وَلا مَنْجَا مِنْكَ إِلاَّ إِلَيْكَ، آمَنْتُ بِكِتَابِكَ الَّذِي أَنْزَلْتَ، وَبِنَبِيِّكَ الَّذِي أَرْسَلْتَ |
| **అల్ హందులిల్లాహిల్లజీ అత్అమనా వ సఖానా వ కఫానా వ ఆవానా ఫకమ్ మిమ్మల్ లా కాఫియ లహూ వలా ముఅవియ.** (సర్వస్తోత్రములు అల్లాహ్ కొరకే! ఆయనే మాకు తినిపించాడు, త్రాగించాడు, సరిపోయాడు, నివాసమిచ్చాడు. లేకుంటే ఎంతో మందికి సరిపడు వాడు మరియు నివాసమిచ్చువాడు ఎవడూ లేడు). | الحَمْدُ للهِ الَّذِي أَطْعَمَنَا وسَقَانَا، وكَفَانَا، وآوَانا؛ فَكَمْ مِمَّنْ لا كَافِيَ لَهُ وَلا مُؤْوِيَ |
| **అల్లాహుమ్మ ఖినీ అజాబక యౌమ తబ్అసు ఇబాదక** (అల్లాహ్! నీవు నీ దాసుల్ని మరణించిన తర్వాత తిరిగి బ్రతికించే రోజున నన్ను నీ శిక్ష నుండి కాపాడు). | اللَّهُمَّ قِنِي عَذَابَكَ، يَوْمَ تَبْعَثُ عِبَادَكَ |
| **బిస్మిక రబ్బీ వజఅతు జంబీ వ బిక అర్ఫఉహూ ఇన్ అమ్సక్ త నఫ్సీ ఫర్హమ్ హా వఇన్ అర్సల్ తహా ఫహ్ఫజ్ హా బిమా తహ్ఫజు బిహీ ఇబాదకస్సాలిహీన్.** నా ప్రభూ! నీ పేరుతో (పడకపై) మేను వాల్చాను, తిరిగి నీ పేరుతోనే మేల్కొంటాను. (ఈ మధ్యలో) నీవు నా ప్రాణాన్ని (నీ వద్ద) ఆపుకుంటే దానిని క్షమించి కరుణించు. ఒకవేళ దానిని తిరిగి (నా శరీరంలో) విడిచిపెడితే సజ్జనులైన నీ దాసుల్ని రక్షించినట్లు దానిని రక్షించు. | باسْمِكَ رَبِّي وَضَعْتُ جَنْبِي، وَبِكَ أَرْفَعُهُ، فَإِنْ أَمْسَكْتُ نَفْسِي فَارْحَمْهَا، وإِنْ أَرْسَلْتَهَا فاحْفَظْهَا، بِمَا تَحْفَظُ بِهِ عِبَادَكَ الصَّالِحِينَ |
| రెండు అరచేతులు కలిపి, ఖుల్ హువల్లాహు అహద్, ఖుల్ అఊజు బిరబ్బిల్ ఫలక్ మరియు ఖుల్ అఊజు బిరబ్బిన్నాస్ సూరాలు చదివి, అందులో ఊదుకొని ముఖము, శరీరం ముందు భాగం ఇంకా సాధ్యమైనంత వరకు మిగిత భాగంలో తుడుచుకోవాలి. ఇలా మూడు సార్లు చేయాలి. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఖుర్ఆనులోని సూర (32) అలిఫ్ లామ్ మీమ్ అస్సజ్దా మరియు సూర (67) ముల్క్ చదవనిదే పడుకునేవారు కారు. | |
| **పడుకునే ముదు** | |
| **బిస్మికల్లాహుమ్మ అమూతు వ అహ్ యా.** (ఓ అల్లాహ్ నీ పేరుతో మరణిస్తున్నాను, బ్రతికి లేస్తున్నాను) | بِاسمِكَ اللهُمَّ أَمُوتُ وَ أَحيَا |
| **నిద్ర నుండి మేల్కొన్నప్పుడు** | |
| **అల్ హందులిల్లాహిల్లజీ అహ్ యానా బఅ'ద మా అమాతనా వఇలైహిన్నుషూర్.** (అల్లాహ్ కే సర్వ స్తోత్రములు, ఆయనే మమ్మల్ని మరణింపజేసిన తర్వాత తిరిగి బ్రతికించాడు. మళ్ళీ ఆయన వైపునకే మరలిపోవలసి ఉన్నది). | الْـحَمْدُ لِلهِ الَّذِي أَحْيَانَا بَعْدَ مَا أَمَاتَنَا وَإِلَيْهِ النُّشُورُ |
| **నిద్రలో భయాందోళన కలిగితే** | |
| **అఊజు బికలిమాతిల్లాహిత్తామ్మాతి మిన్ గజబిహీ వ ఇఖాబిహీ వ షర్రి ఇబాదిహీ వ మిన్ హమజాతిష్ షయాతీని వ అఇ యహ్ జురూన్.** (అల్లాహ్ యొక్క సంపూర్ణ వచనాల రక్షణలో వస్తున్నాను; ఆయన ఆగ్రహం నుండి, శిక్ష నుండి, ఆయన దాసుల కీడు నుండి మరియు షైతానుల ప్రేరేపణల నుండి ఇంకా అవి స్వయంగా దగ్గరకు రావడం నుండి). | أَعُوذُ بِكَلِمَاتِ اللهِ التَّامَّاتِ، مِنْ غَضَبِهِ وَعِقَابِهِ، وشَرِّ عِبَادِهِ، وَمِنْ هَمَزَاتِ الشَّيَاطِين، وأَنْ يَحْضُرُون |
| **నిద్రలో మేల్కొంటే చదవండి** | |
| **లాఇలాహ ఇల్లల్లాహు వహ్దహూ లాషరీక లహు లహుల్ ముల్కు** | لاَ إِلَهَ إِلاّ اللهُ وَحْدَهُ لاَ |

| | |
|---|---|
| **వలహుల్ హందు వహువ అలా కుల్లి షైఇన్ ఖదీర్ అల్ హందు లిల్లాహ్ వ సుబ్ హానల్లాహ్ వ లాఇలాహ ఇల్లల్లాహు వల్లాహు అక్బర్ వలాహౌల వలా ఖువ్వత ఇల్లా బిల్లాహ్.**<br>పై దుఆ చదివిన తర్వాత అల్లాహుమ్మగ్ ఫిర్లీ అన్నా లేదా ఏదైనా దుఆ చేసినా అంగీకరించబడుతుంది. వుజూ చేసుకొని నమాజు చేసుకుంటే అదీ అంగీకరించబడుతుంది. | شَرِيكَ لَهُ، لَهُ الْمُلْكُ وَلَهُ الْحَمْدُ وَهُوَ عَلَى كُلِّ شَيْءٍ قَدِيرٌ، سُبْحَانَ اللهِ وَالْحَمْدُ لِلَّهِ وَلا إِلَهَ إِلاَّ اللهُ وَاللهُ أَكْبَرُ وَلا حَوْلَ وَلا قُوَّةَ إِلاَّ بِاللهِ |

### స్వప్నం వస్తే

మీలో ఎవరైనా తనకిష్టమైన స్వప్నం చూస్తే అది అల్లాహ్ వైపు నుండి అని తెలుసుకోవాలి, దానిపై అల్లాహ్ కృతజ్ఞత చెల్లిస్తూ (అల్ హందులిల్లాహ్ అనాలి), ఇతరులకు తెలియజేయవచ్చు. తనకు ఇష్టం లేని కల చూస్తే అది షైతాన్ నుండి అని తెలుసుకోవాలి, దాని కీడు నుండి అల్లాహ్ శరణు కోరాలి, ఎవరికీ తెలియజేయవద్దు, అది ఏ నష్టమూ చేకూర్చదు.

### గాడిద ఓండ్ర విన్నప్పుడు

దాని కీడు నుండి అల్లాహ్ శరణు కోరండి అప్పుడు అది షైతాన్ ను చూసి ఓండ్ర పెడుతుంది.

### కోడి కూత, విన్నప్పుడు

అల్లాహ్ దయను గురించి అడగండి, అది దైవదూతను చూసి కూస్తుంది. మరో ఉల్లేఖనంలో ఉంది: మీరు రాత్రి వేళ కుక్క బౌబౌను మరియు గాడిద ఓండ్రింపు విన్నప్పుడు అల్లాహ్ శరణు కోరండి.

### అల్లాహ్ కొరకు నిన్ను ప్రేమిస్తున్నాను

అనస్ రజియల్లాహు అన్హు ఉల్లేఖించారు: ఒక వ్యక్తి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద ఉండగా మరో వ్యక్తి అక్కడి నుండి వెళ్ళాడు, అప్పుడు ఈ కూర్చున్న వ్యక్తి: "ప్రవక్తా! నేను అతనిని ప్రేమిస్తున్నాను" అన్నాడు, "నీవు అతనికి తెలియజేశావా" అని ప్రవక్త అడిగారు, "లేదు" అని అతడన్నాడు, "అతనికి తెలియజేయి" అని ప్రవక్త చెప్పారు, అప్పుడు ఆ వ్యక్తి వెనక వెళ్ళి "నేను అల్లాహ్ కొరకు నిన్ను ప్రేమిస్తున్నాను" అన్నాడు, దానికి సమాధానంగా ఆ వ్యక్తి అన్నాడుః "అహబ్బకల్లజీ అహ్ బబ్ తనీ లహు. ఎవని గురించి నీవు నన్ను ప్రేమించావో అతను నిన్ను కూడా ప్రేమించుగాక."

### తోటి ముస్లిం సోదరుడు తుమ్మితే

"మీలో ఎవరైనా తుమ్మినప్పుడు అల్ హందులిల్లాహ్ అనాలి, అతని సోదరుడు లేదా మిత్రుడు యర్ హముకల్లాహ్ అనాలి, అతను యర్ హముకల్లాహ్ అన్నప్పుడు తుమ్మిన వ్యక్తి యహ్ దీకుముల్లాహు వ యుస్లిహ్ బాలకుం అనాలి". అవిశ్వాసి తుమ్మి అల్ హందులిల్లాహ్ అంటే యర్ హముకల్లాహ్ అనకుండా యహ్ దీకుముల్లాహ్ అనాలి.

### ఎవరైనా నీకు ఏదైనా మేలు చేస్తే

ఏదైనా మేలు జరిగితే అందుకు అతను మేలు చేసినవారికి జ'జాకల్లాహు ఖైరా (అల్లాహ్ నీకు సద్ఫలితం ప్రసాదించుగాక) అని పలికితే అతనిని ఎంతో గొప్పగా ప్రశంసించినట్లు. ఆ వ్యక్తి వజ'జాక లేదా వఇయ్యాక అంటే సరిపోతుంది.

### వర్షం కురుస్తున్నది చూసి

**అల్లాహుమ్మ సయ్యిబన్ నాఫిఅ** (ఓ అల్లాహ్ ప్రయోజనకరమైన వర్షం కురిపించు) అని రెండు లేదా మూడు సార్లు పలకాలి. ఇంకా ముతిర్నా బిఫజ్ లిల్లాహి వరహ్మతిహీ (అల్లాహ్ దయ కారుణ్యం వల్లనే వర్షం కురిసింది) అనాలి. ఆ సందర్భంలో దుఆ చేయాలి, ఎందుకనగా వర్షం కురిసేటప్పుడు చేసే దుఆ అంగీకరించబడుతుంది.

### నీకు ఇష్టమైనదేదైనా చూస్తే

| | |
|---|---|
| **అల్ హందులిల్లాహిల్లజీ బినిఅ'మతిహీ తతిమ్ముస్సాలిహాత్.** | الحَمْدُ لِلَّهِ الَّذِي بِنِعْمَتِهِ تَتِمُّ |

| | |
|---|---|
| (సర్వ స్తోత్రములు అల్లాహ్ కొరకే, ఆయన కారుణ్యంతోనే సర్వ సత్కార్యాలు సంపూర్ణతకు చేరుకుంటాయి). | الصَّالِحَاتُ |
| **ఇష్టం లేనిదేదైనా చూస్తే** | |
| **అల్ హందులిల్లాహ్ అలా కుల్లి హాల్.** (సర్వ స్థితుల్లో స్తోత్రములన్నియూ, కృతజ్ఞతలన్నియూ అల్లాహ్ కు మాత్రమే). | الْحَمْدُ لله عَلَى كُلِّ حَالٍ |
| **నిద్ర నుంచి మేలుకొన్న తరువాత** | |
| **అల్ హందు లిల్లాహి అహ్యానా బఅదమా అమాతనా వ ఇలైహిన్నుషూర్** (అల్లాహ్ కే సర్వ స్తోత్రములు, ఆయనే మమ్మల్ని మరణింపజేసిన తర్వాత తిరిగి బ్రతికించాడు. మళ్ళీ ఆయన వైపునకే మరలిపోవలసి ఉన్నది). | الحَمدُ للهِ الَّذِي أَحْيَانَا بَعدَ مَا أَمَاتَنَا وإلَيهِ النُّشُورُ |
| **ఇంటి లోకి ప్రవేశిస్తూ** | |
| **బిస్మిల్లాహి వలజ్నా, వ బిస్మిల్లాహి ఖరజ్నా, వ అలా రబ్బినా తవక్కల్నా**(అల్లాహ్ నామంతో ప్రవేశించాము. అల్లాహ్ నామంతోనే బయలు దేరాము ఇంకా మేము మా ప్రభువు పైనే ఆశలు పెట్టుకున్నాం) | بِسْمِ اللهِ وَلَجْنَا، وبِسْمِ اللهِ خَرَجْنَا، وعَلَى اللهِ رَبِّنا تَوَكَّلْنَا |
| **ఇంటి నుండి బైటికి వెళ్తూ** | |
| **అల్లాహుమ్మ అఊజు బిక అన్ అజిల్ల ఔ ఉజల్ల ఔ అజిల్ల ఔ ఉజల్ల ఔ అజ్లిమ ఔ ఉజ్లమ ఔ అజ్ హల ఔ యుజ్ హల అలయ్య.** (నేను స్వయం మార్గం తప్పడం నుండి, లేదా తప్పించబడటం నుండి, జారటం నుండి లేదా జారింపబడుట నుండి, నేను ఎవరినైనా బాధించడం నుండి లేదా ఎవరిచేతనైనా బాధింప- బడటం నుండి, నేను ఎవరితోనైనా అసభ్యంగా, మూర్ఖంగా ప్రవర్తించుట నుండి లేదా ఎవరైనా నాతో అలా ప్రవర్తించుట నుండి నేను నీ శరణులో వస్తున్నాను ఓ అల్లాహ్!) | اللَّهُمَّ إِنِّي أَعُوذُ بِكَ أَنْ أَضِلَّ ، أَوْ أُضَلَّ، أَوْ أَزِلَّ ، أَوْ أُزَلَّ ، أَوْ أَظْلِمَ ، أَوْ أُظْلَمَ ، أَوْ أَجْهَلَ ، أَوْ يُجْهَلَ عَلَيَّ |
| **బిస్మిల్లాహి తవక్కల్తు అలల్లాహి లా హౌల వలా ఖువ్వత ఇల్లాబిల్లాహ్.** (అల్లాహ్ పేరుతో వెళ్తున్నాను, అల్లాహ్ పై మాత్రమే నా నమ్మకం, పుణ్యం చేసే పాపం నుండి దూరం ఉండే భాగ్యం అల్లాహ్ యే ప్రసాదించువాడు). | بِسْمِ اللهِ، تَوَكَّلْتُ عَلَى اللهِ، وَلاَ حَوْلَ وَلا قُوَّةَ إلاَّ باللهِ |
| **మస్జిద్ లో ప్రవేశిస్తూ** | |
| **మస్జిదులోనికి ప్రవేశిస్తూ కుడి కాలు ముందుకు వేసి ఇలా ప్రార్థించాలి: బిస్మిల్లాహి వస్సలాతు వస్సలాము అలా రసూలిల్లాహ్, అల్లాహుమ్మగ్ ఫిర్లీ జునూబీ వఫ్ హ్ లీ అబ్వాబ రహ్మతిక.** (అల్లాహ్ పేరుతో, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంపై శాంతి కురియుగాక. ఓ అల్లాహ్ నా పాపాలను క్షమించు, నా కొరకు నీ కరుణ ద్వారాలను తెరు). | بسم اللهِ، وَالصَّلاةُ وَالسَّلامُ عَلَى رَسُولِ الله اللَّهُمَّ اغفِر لی ذُنوبی وافْتَحْ لِي أَبْوَابَ رَحْمَتِكَ |
| **మస్జిద్ నుండి వెళ్తూ** | |
| **మస్జిద్ నుండి బయటికి వెళ్తూ ఎడమ కాలు ముందుకు వేసి ఇలా ప్రార్థించాలి: బిస్మిల్లాహ్ వస్సలాతు వస్సలాము అలా రసూలిల్లాహ్ అల్లాహుమ్మగ్ ఫిర్లీ జునూబీ వఫ్ హ్ లీ అబ్వాబ ఫజ్లిక.** (అల్లాహ్ పేరుతో, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంపై శాంతి కురియుగాక. ఓ అల్లాహ్ నా పాపాలను క్షమించు, నా కొరకు నీ కరుణ ద్వారాలను తెరు). | بِسْمِ اللهِ وَالصَّلاةُ وَالسَّلامُ عَلَى رَسُولِ اللهِ اللَّهُمَّ اغفِر لی ذُنُوبی أبوابَ فَضْلِكَ |
| **పెళ్ళి కుమారునికి ఇలా దుఆ ఇవ్వండి** | |
| **బారకల్లాహు లక వ బారక అలైక వజమఅ బైనకుమా ఫీ ఖైర్.** | بَارَكَ اللهُ لَكَ، وبَارَكَ |

| | |
|---|---|
| (అల్లాహ్ నీకు శుభం కలుగ జేయుగాక, నీపై శుభాలు కురిపించుగాక, మీ ఇద్దరిలో అన్ని రకాల మేళ్ళు సమకూర్చుగాక). | عَلَيْكَ، وجَمَعَ بَيْنَكُمَا فِى خَيْر |
| **కోడి కూత విన్నప్పుడు, గాడిద ఓండ్ర విన్నప్పుడు** | |
| కోడి కూత విన్నప్పుడు,అల్లాహ్ దయను గురించి అడగండి, అది దైవదూతను చూసి కూస్తుంది. మరియు మీరు గాడిద ఓండ్రను విన్నప్పుడు అల్లాహ్ శరణు కోరండి. అప్పుడు అది షైతాన్ ను చూసి ఓండ్ర పెడుతుంది. | إذَا سَمِعْتُمْ صِيَاحَ الدِّيَكَةِ فَاسْأَلُوا اللهَ مِنْ فَضْلِهِ؛ فَإِنَّهَا رَأَتْ مَلَكًا، وَإِذَا سَمِعْتُمْ نَهِيقَ الحِمَارِ فَتَعوَّذُوا بِاللهِ مِنَ الشَّيْطَانِ؛ فَإِنَّهُ رَأَى شَيْطَانًا |
| **ఎవరైనా అల్లాహ్ కొరకు నిన్ను ప్రేమిస్తున్నాను అంటే** | |
| **అహిబ్బకల్లజి అహ్బబ్తనీ లహు.** అని ప్రార్థించాలి. (ఎవని కోసం నీవు నన్ను ప్రేమించావో అతను కూడా నిన్ను ప్రేమించుగాక). | أَحَبَّكَ الَّذِي أَحْبَبْتَنِي لَهُ |
| **మీలో ఎవరైనా తుమ్మితే** | |
| **అల్ హందు లిల్లాహ్** అనాలి. సకల స్తోత్రములు, కృతజ్ఞతలు అల్లాహ్ కే, | الحَمْدُ للهِ |
| **తోటి ముస్లిం సోదరుడు తుమ్మి అల్ హందు లిల్లాహ్ అంటే విన్నవారు** | |
| **యర్హముకల్లాహ్** అనాలి. అల్లాహ్ నీపై దయ జూపు గాక! | يَرْحَمُكَ اللهُ |
| **యర్హముకల్లాహ్ కు బదులుగా తుమ్మిన వారు** | |
| **యహ్దీకుముల్లాహ్ వ యుస్లిహు బాలకుం.** అనాలి అల్లాహ్ నీకు సన్మార్గం చూపుగాక, నిన్ను సరిదిద్దు గాక! | يَهْدِيكُمُ اللهُ، وَيُصْلِحُ بَالَكُمْ |
| **అత్యంత బాధ, కష్టంలో ఉంటే చదవండి** | |
| **"లాఇలాహ ఇల్లల్లాహుల్ అజీముల్ హలీమ్, లాఇలాహ ఇల్లల్లాహు రబ్బుల్ అర్షిల్ అజీమ్, లాఇలాహ ఇల్లల్లాహు రబ్బుస్సమావాతి వరబ్బుల్ అర్జి వరబ్బుల్ అర్షిల్ కరీమ్". "అల్లాహు అల్లాహు రబ్బీ లాఉష్రికు బిహీ షైఆ". "యా హయ్యు యా ఖయ్యూమ్ బిరహ్మతిక అస్తగీస్". "సుబ్ హానల్లాహిల్ అజీం".** | لا إِلَهَ إِلاَّ اللهُ العَظِيمُ الحَلِيمُ، لا إِلَهَ إِلاَّ اللهُ رَبُّ العَرْشِ العَظِيمُ، لا إِلَهَ إِلا اللهُ رَبُّ السَّمَاوَاتِ، وَرَبُّ الأَرْضِ وَرَبُّ العَرْشِ الكَرِيمِ |
| **అల్లాహు రబ్బీ లా ఉష్రికు బిహీ షైఅ** | اللهُ اللهُ رَبِّي لا أُشْرِكُ بِهِ شَيْئاً |
| **యా హయ్యు యా ఖయ్యూం బిరహ్మతిక అస్థఘీస్** | يَا حَيُّ يَا قَيُّومُ بِرَحْمَتِكَ أَسْتَغِيثُ |
| **సుబ్ హానల్లాహిల్ అజీం** | سُبْحَانَ اللهِ الْعَظِيم |
| **శత్రువులపై దుఆ** | |
| **అల్లాహుమ్మ ముంజిలల్ కితాబ్, వముజ్రియస్సహాబ్, సరీఅల్ హిసాబ్, ఇహ్ జిమిల్ అహ్జాబ్, అల్లాహుమ్మహ్ జిమ్ హుమ్ వ జల్ జిల్ హుమ్.** (ఓ అల్లాహ్! గ్రంథాన్ని అవతరింపజేసినవాడా! మేఘాలను నడిపేవాడా! శీఘ్రంగా లెక్కతీసుకునేవాడా! సైన్యాలను ఓడించు, ఓ అల్లాహ్! వారిని అపజయానికి గురి చేయి, వారిని కంపనలకు గురి చేయి). | اللَّهُمَّ مُنْزِلَ الكِتَاب، ومُجرِيَ السَّحَاب سَرِيْعَ الحِسَاب، اهْزِمِ الأَحْزَابَ، اللَّهُمَّ اهْزِمْهُمْ وزَلْزِلْهُمْ |
| **ఏదైనా కష్టం ఎదురైనప్పుడు** | |
| **అల్లాహుమ్మ లా సహ్ ల ఇల్లా మా జఅల్ తహూ సహ్ లా వ అంత తజ్అలుల్ హజ్న ఇజా షిఅత సహ్లా.** (ఓ అల్లాహ్! నీవు సులభం చేసినది తప్ప ఏదీ సులభం కాదు, బాధను నీవు కోరినప్పుడు సులభతరం చేస్తావు). | اللَّهُمَّ لا سَهْلَ إِلاَّ مَا جَعَلْتَهُ سَهْلاً، وأَنْتَ تَجْعَلُ الحَزْنَ إِذَا شِئْتَ سَهْلاً |
| **అప్పు తీరడానికి దుఆ** | |
| **అల్లాహుమ్మ ఇన్నీ అఊజు బిక మినల్ హమ్మి వల్ హజని వల్ అజ్** | اللَّهُمَّ إِنِّى أَعُوذُ بِكَ مِنَ |

| | |
|---|---|
| **జి వల్ కసలి వల్ బుఖ్ లి వల్ జుబ్ని వజలఇద్దిని వగలబతిర్రిజాల్.** (ఓ అల్లాహ్ నీ శరణులోకి వస్తున్నాను చింత, బాధ, అశక్తత, బద్ధకం, పిరికితన, పిసినారితనం, అప్పు భారం మరియు ప్రజల ఒత్తిడి నుండి). | الهَمِّ والحَزَنِ، والعَجْز والكَسَلِ، والبُخْلِ والجُبْن، وضَلعِ الدَّيْنِ وغَلَبَةِ الرِّجَال |
| **హమామ్ లో ప్రవేశిస్తూ** | |
| **'బిస్మిల్లాహి' అల్లాహుమ్మ ఇన్నీ అఊజు బిక మినల్ ఖుబుసి వల్ ఖబాఇసి.** (అల్లాహ్ పేరు తో, ఓ అల్లాహ్! నేను దుష్ట జిన్నాతు స్త్రీ పురుషుల నుండి నీ శరణు జొచ్చుచున్నాను). | اللَّهُمَّ إِنِّي أَعُوذُ بِكَ مِنَ الخُبْثِ والخَبَائِثِ |
| **హమామ్ నుండి బైటికి వచ్చినప్పుడు** | |
| **గుఫ్రానక.** నీ క్షమాపణ వేడుకుంటున్నాను. | غُفرَانَكَ |
| **నమాజులో షైతాన్ వస్ వసాలు** | |
| ప్రవక్త ప్రవచనం: నమాజులో వస్వసాలు (ప్రేరేపణలు) వేసే షైతాన్ ఖంజబ్, నీకు వస్వసాలు ఏర్పడితే అతని నుండి అల్లాహ్ శరణు కోరు, ఎడమ ప్రక్కన థు, థు అనండి. | |
| **సజ్దాలో చదవండి** | |
| **సుబ్హానకల్లాహుమ్మ రబ్బనా వ బిహందిక అల్లాహుమ్ మగ్ఫిర్లీ.** (మా ప్రభువైన ఓఅల్లాహ్ నీవు పరిశుద్ధునివి, నీకే స్తోత్రములు, ఓ అల్లాహ్ నన్ను మన్నించు). | سُبْحَانَكَ اللَّهُمَّ رَبَّنَا وَبِحَمْدِكَ، اللَّهُمَّ اغْفِرْ لِي |
| **అల్లాహుమ్మగ్ఫిర్లీ జంబీ కుల్లహూ దిఖ్ఖహూ వ జిల్లహు వ అవ్వలహూ వ ఆఖిరహూ వ అలానియతహూ వ సిర్రహూ.** (ఓ అల్లాహ్! నా చిన్నా పెద్ద, ముందు వెనక, బహిర్గతమైన, రహస్యమైన పాపాలన్నిటినీ క్షమించు). | اللَّهُمَّ اغْفِرْ لِي ذَنْبِي كُلَّهُ، دِقَّهُ وَجِلَّهُ، وَأَوَّلَهُ وَآخِرَهُ، وعَلَانِيَتَهُ وَسِرَّهُ |
| **అల్లాహుమ్మ ఇన్నీ అఊజు బిరజాక మిన్ సఖతిక వబిముఆఫాతిక మిన్ ఉఖూబతిక వఅఊజు బిక మిన్క లా ఉహ్సీ సనాఅన్ అలైక అంత కమా అస్నైత అలా నఫ్సిక.** ఓ అల్లాహ్ నీ కోపం నుండి నీ ఇష్టం, నీ శిక్ష నుండి నీ సంక్షేమం శరణులోకి వస్తున్నాను. నీ నుండి నీ శరణులోకే వస్తున్నాను. నీవు నీ ప్రశంసలు తెలిపినంత నేను నీ ప్రశంసలను లెక్కించలేను. | اللَّهُمَّ إِنِّي أَعُوذُ برِضَاكَ مِنْ سَخَطِكَ، وَبِمُعَافَاتِكَ مِنْ عُقُوبَتِكَ، وأَعُوذُ بكَ مِنْكَ، لا أُحْصِي ثَنَاءً عَلَيْكَ، أَنْتَ كَمَا أَثْنَيْتَ عَلَى نَفْسِكَ |
| **సజ్దా తిలావత్ దుఆ** | |
| **అల్లాహుమ్మ లక సజద్తు వబిక ఆమంతు వలక అస్లంతు సజద వజ్హియ లిల్లజి ఖలఖహు వసవ్వరహు వషఖ్ఖ సంఅహు వబసరహు తబారకల్లాహు అహ్సనుల్ ఖాలిఖీన్** | اللَّهُمَّ لَكَ سَجَدْتُ ، وَبكَ آمَنْتُ ، وَلَكَ أَسْلَمْتُ، سَجَدَ وَجْهِي لِلَّذِي خَلَقَهُ، وَصَوَّرَهُ، وَشَقَّ سَمْعَهُ وبَصَرَهُ، تَبَارَكَ اللهُ أَحْسَنُ الخَالِقِينَ |
| **నమాజు ఆరంభంలో** | |
| **అల్లాహుమ్మ బాఇద్ బైనీ వ బైన ఖతాయాయ కమా బాఅత్త బైనల్ మష్రిఖి వల్ మగ్రిబి అల్లాహుమ్మ నఖ్ఖినీ మినల్ ఖతాయా కమా యునఖ్ఖస్సౌబుల్ అబ్ యజు మినద్దనసి అల్లాహుమ్మగ్ సిల్ ఖతాయాయ బిల్ మాఇ వస్సల్ జి వల్ బరద్.** ఓ అల్లాహ్ తూర్పు పడమరల మధ్య ఎంత దూరం ఉంచావో నన్ను పాపాలకు అంతే దూరంగా ఉంచు. ఓ అల్లాహ్ మాసిన బట్ట తెల్లని బట్టలు ఎలా శుభ్ర మవుతుందో నా పాపాలను అలా శుద్ధి చెయ్యి. నా పాపాలను నీరు, మంచు, వడగండ్లతో కడిగివెయ్యి. | اللَّهُمَّ بَاعِدْ بَيْنِي وبَيْنَ خَطَايَايَ كَمَا بَاعَدْتَ بَيْنَ المَشْرِقِ والمَغْرب، اللَّهُمَّ نَقِّنِي مِنْ خَطَايَايَ، كَمَا يُنَقَّى الثَّوْبُ الأَبْيَضُ مِنَ الدَّنَسِ، اللَّهُمَّ اغْسِلْنِي مِنْ خَطَايَايَ، بالثَّلْجِ والمَاءِ والبَرَدِ |

| | |
|---|---|
| **నమాజు చివరిలో** | |
| **అల్లాహుమ్మ ఇన్నీ జలమ్తు నఫ్సీ జుల్మన్ కసీరవ్ వలా యగ్ఫిరుజ్జునూబ ఇల్లా అంత ఫగ్ఫిర్లీ మగ్ఫిరతమ్ మిన్ ఇందిక వర్హమ్నీ ఇన్నక అంతల్ గఫూరుర్రహీం.** ఓ అల్లాహ్ నా ఆత్మకు నేను చాలా అన్యాయం చేసుకున్నాను. నీవు తప్ప పాపాలను క్షమించేవారు మరెవ్వరూ లేరు. నీవు నీ ప్రత్యేక అనుగ్రహంతో నన్ను క్షమించు, నా మీద దయచూపు, నిశ్చయంగా నీవు క్షమించేవాడవు, కరుణామయుడవు. | اللّٰهُمَّ إِنِّي ظَلَمْتُ نَفْسِي ظُلْماً كَثِيراً، وَلَا يَغْفِرُ الذُّنُوبَ إلاَّ أَنْتَ، فاغْفِرْ لِي مَغْفِرَةً مِنْ عِنْدِكَ، وارْحَمْنِي إِنَّكَ أَنْتَ الغَفُورُ الرَّحِيمُ |
| **నమాజు తర్వాత** | |
| **అల్లాహుమ్మ అఇన్నీ అలా జిక్రిక వ షుక్రిక వ హుస్ని ఇబాదతిక.** (అల్లాహ్! నేను నీ ధ్యానం చేయటానికి, నీకు కృతజ్ఞతలు తెలుపుకోటానికి, తగురీతిలో నిన్ను ఆరాధించటానికి నాకు సహాయం చెయ్యి). | اللهُمَّ أَعِنِّي عَلى ذِكْرِكَ وَشُكْرِكَ وَحُسْنِ عِبَادَتِكَ |
| **అల్లాహుమ్మ ఇన్నీ అఊజుబిక మినల్ కుఫ్రి వల్ ఫక్రి వ అజాబిల్ కబ్రి.** (ఓ అల్లాహ్! సత్యతిరస్కారం, బీదరికం నుండి మరియు సమాధి శిక్ష నుండి నీ శరణు వచ్చాను). | اللّٰهُمَّ إِنِّي أَعُوذُ بِكَ مِن الكُفرِ والفَقرِ و عَذابَ القَبرِ |
| **ఎవరైనా నీకు మేలు చేసే** | |
| **జజాకల్లాహు ఖైరన్.** అనాలి. | جَزَاكَ اللهُ خَيْراً |
| **వర్షం కురిసినప్పుడు** | |
| **అల్లాహుమ్మ సయ్యిబన్నాఫిఅ** ఓ అల్లాహ్! దీనిని శుభమైనదిగా చేయి. | اللّٰهُمَّ صَيِّباً نَافِعاً |
| **ముతిర్నా బిఫజ్లిల్లాహి వ రహ్మతిహి** | مُطِرْنَا بفَضْلِ اللهِ ورَحْمَتِهِ |
| **పెను గాలులు వీచినప్పుడు** | |
| **అల్లాహుమ్మ ఇన్నీ అస్అలుక ఖైరహా వఖైర మా ఫీహా వఖైర మా ఉర్సిలత్ బిహీ, వఅఊజు బిక మిన్ షర్రిహా వషర్రి మాఫీహా వషర్రి మా ఉర్సిలత్ బిహీ.** (ఓ అల్లాహ్! నేను నీతో దీని మేలును, దీనిలో ఉన్న మేలును మరియు ఏ మేలు కొరకు పంపబడినదో దానిని కోరుతున్నాను, దీని కీడు నుండి, దీనిలోని కీడు నుండి మరియు ఏ కీడు కొరకు పంపబడినదో దాని నుండి నీ శరణు పొందుతున్నాను). | اللَّهُمَّ إِنِّي أَسْأَلُكَ خَيْرَهَا، وخَيْرَ مَا فِيْهَا، وَخَيْرَ مَا أُرْسِلَتْ بِهِ، وأَعُوذُ بكَ مِنْ شَرِّهَا، وَشَرِّ مَا فِيْهَا، وَشَرِّ مَا أُرْسِلَتْ بِهِ |
| **నెలవంక చూసినప్పుడు** | |
| **అల్లాహుమ్మ అహిల్లహూ అలైనా బిల్ యుమ్ని వల్ ఈమాని వస్సలామతి వల్ ఇస్లామి రబ్బీ వరబ్బుకల్లాహ్.** (ఓ అల్లాహ్! శుభాలతో, విశ్వాసంతో మరియు సంక్షేమం, ఇస్లాంతో నెలవంకను వెలికి తీయు, ఓ నెలవంక నా ప్రభువు మరియు నీ ప్రభువు అల్లాహ్ యే). | اللّٰهُمَّ أَهِلَّهُ عَلَيْنَا باليُمْنِ والإِيمَانِ، وَالسَّلامَةِ وَالإِسْلامِ، وَالتَّوْفِيْقِ لِمَا تُحِبُّ رَبَّنَا وَتَرْضَى، رَبُّنَا ورَبُّكَ اللهُ |
| **ప్రయాణికుడిని సాగనంపుతూ** | |
| **అస్తౌదిఉల్లాహ దీనక వఅమానతక వఖవాతీమ అమలిక.** (నీ ధర్మం, అమానతు మరియు చివరి కర్మలను అల్లాహ్ కు అప్పగిస్తున్నాను). | أَسْتَوْدِعُ اللهَ دِيْنَكَ، وَأَمَانَتَكَ، وَخَوَاتِيمَ عَمَلِكَ |
| **ప్రయాణికుడు వారికి తిరిగి ఇలా దుఆ ఇవ్వాలి:** | |
| **అస్తౌదిఉకుముల్లాహల్లజీ లా తజీఉ వదాయిఉహూ.** (నేను మిమ్మల్ని అల్లాహ్ కు అప్పగిస్తున్నాను, ఆయనకు అప్పగించబడినదేదీ వృధా కాదు). | أَسْتَوْدِعُكُمُ اللهَ، الَّذِي لا تَضِيعُ وَدَائِعُهُ |
| **ప్రయాణపు దుఆ** | |
| **అల్లాహు అక్బర్, అల్లాహు అక్బర్, అల్లాహు అక్బర్, సుబ్ హానల్లజీ సఖ్ఖరలనా** | اللهُ أَكْبَرُ، اللهُ |

| | |
|---|---|
| **హాజా వమా కున్నా లహూ ముఖ్రినీన్ వ ఇన్నా ఇలా రబ్బినా లమున్ ఖలిబూన్ అల్లాహుమ్మ ఇన్నా నస్అలుక ఫీ సఫరినా హాజల్ బిర్ర వత్తఖ్వా వ మినల్ అమలి మా తర్జా అల్లాహుమ్మ హవ్విన్ అలైనా సఫరనా హాజా వత్విఅన్నా బుఅ'దహూ అల్లాహుమ్మ అంతస్ సాహిబు ఫిస్సఫరి వల్ ఖలీఫతు ఫిల్ అహ్ల లి అల్లాహుమ్మ ఇన్నీ అఊజుబిక మిన్ వఅ'సాఇస్ సఫరి వ కఆబతిల్ మంజరి వ సూఇల్ మున్ ఖలబి ఫిల్ మాలి వల్ అహ్లి.**<br>ప్రయాణము నుండి తిరిగి వచ్చేటప్పుడు పై దుఆతో పాటు ఇది కూడా చదవాలి. آيبُونَ تَائِبُونَ عَابدُونَ لِرَبِّنَا حَامِدُونَ **ఆయిబూన తాయిబూన ఆబిదూన లిరబ్బినా హామిదూన్.** (అల్లాహ్ గొప్పవాడు, అల్లాహ్ గొప్పవాడు, అల్లాహ్ గొప్పవాడు, పరిశుద్ధుడైన అల్లాహ్ యే దీనిని (ఈ వాహనాన్ని) మా ఆధీనంలోకి ఇచ్చాడు. లేకపోతే మేము దీనిని ఆధీనపరచుకోలేకపోయేవారము. నిస్సందేహంగా మేము మా ప్రభువు వైపునకు మరలవలసిన వారము. ఓ అల్లాహ్! మేము ఈ ప్రయాణంలో సత్కార్యాలు చేసే, భయభక్తులతో మెలిగే, నీ ప్రసన్నత లభించే కార్యాల బుద్ధిని కోరుకుంటున్నాము. అల్లాహ్! ఈ ప్రయాణాన్ని మాకు సులభతరం చెయ్యి. దీని దూరాలను దగ్గర చెయ్యి. ఓ అల్లాహ్! నీవే ఈ ప్రయాణంలో మాసన్నిహితుడివి. నీవే మా ఇంటివారిని, మా ధనాన్ని కనిపెట్టుకు ఉండేవాడివి. ఓ అల్లాహ్! నేను నీ శరణు కోరుతున్నాను; ప్రయాణంలోని కష్టాల నుండి, అయిష్టకరమైన దృశ్యాల నుండి. నా సంపద, నా ఆత్మీయులు మరియు నా సంతానానికి నేను తిరిగి వెళ్ళేటప్పటికి హాని కలగకుండా కూడా నీ శరణే కోరుతున్నాను). తిరిగి వచ్చేటప్పటి దుఆ భావం: (తిరిగివెళ్ళేవారము,పశ్చాత్తాపంతో మన్నింపు కోరేవారము, మా ప్రభువునే ఆరాధించేవారము, ఆయన్నే స్తుతించేవారము). | أَكْبَرُ، اللهُ أَكْبَرُ، {سُبْحَانَ الَّذِي سَخَّرَ لَنَا هَذَا وَمَا كُنَّا لَهُ مُقْرِنِينَ * وَإِنَّا إِلَى رَبِّنَا لَمُنْقَلِبُونَ}. اللَّهُمَّ إِنَّا نَسْأَلُكَ فِي سَفَرِنَا هَذَا الْبِرَّ وَالتَّقْوَى، وَمِنَ الْعَمَلِ مَا تَرْضَى، اللَّهُمَّ هَوِّنْ عَلَيْنَا سَفَرَنَا هَذَا وَاطْوِ عَنَّا بُعْدَهُ، اللَّهُمَّ أَنْتَ الصَّاحِبُ فِي السَّفَرِ، وَالْخَلِيفَةُ فِي الْأَهْلِ، اللَّهُمَّ إِنِّي أَعُوذُ بِكَ مِنْ وَعْثَاءِ السَّفَرِ، وَكَآبَةِ الْمَنْظَرِ، وَسُوءِ الْمُنْقَلَبِ فِي الْمَالِ وَالْأَهْلِ |

## మస్జిద్ కు వెళ్తూ చదవండి

| | |
|---|---|
| అల్లాహుమ్మజ్అల్ ఫీ ఖల్ బి నూరా, వ ఫీ లిసానీ నూరా, వజ్అల్ ఫీ సమ్ఈ నూరా, వజ్అల్ ఫీ బసరీ నూరా, వజ్అల్ మిన్ ఖల్ ఫీ నూరా, వ మిన్ అమామీ నూరా, వజ్అల్ మిన్ ఫౌఖీ నూరా, మవిన్ తహ్ తీ నూరా,అల్లాహుమ్మ అఅ'తినీ నూరా. (ఓ అల్లాహ్ నా హృదయంలో వెలుగు ప్రసాదించు, నా నాలుకలో వెలుగు ప్రసాదించు, నా చెవిలో వెలుగుప్రసాదించు,నా కళ్ళలో వెలుగు ప్రసాదించు, నా వెనక వెలుగు ప్రసాదించు, నా ముందు వెలుగు ప్రసాదించు, నా పైన వెలుగు ప్రసాదించు, నా క్రింద వెలుగు ప్రసాదించు. ఓ అల్లాహ్ నాకు (ప్రళయ దినాన) వెలుగు ప్రసాదించు). | اللَّهُمَّ اجْعَلْ فِي قَلْبِي نُوراً، وَفِي لِسَانِي نُوراً، وَفِي سَمْعِي نُوراً، وَفِي بَصَرِي نُوراً، وَمِنْ فَوْقِي نُوراً، وَمِنْ تَحْتِي نُوراً، وَعَنْ يَمِينِي نُوراً، وَعَنْ شِمَالِي نُوراً، وَمِنْ أَمَامِي نُوراً، وَمِنْ خَلْفِي نُوراً، وَاجْعَلْ فِي نَفْسِي نُوراً، وَأَعْظِمْ لِي نُوراً، وَعَظِّمْ لِي نُوراً، وَاجْعَلْ لِي نُوراً، وَاجْعَلْنِي نُوراً، اللَّهُمَّ أَعْطِنِي نُوراً، وَاجْعَلْ فِي عَصَبِي نُوراً، وَفِي لَحْمِي نُوراً، وَفِي دَمِي نُوراً، وَفِي شَعْرِي نُوراً، وَفِي بَشَرِي نُوراً |

## దుఆయె ఇస్తిఖార

| | |
|---|---|
| మీలో ఎవరైనా ఏదైనా పని చేయాలనుకున్నప్పుడు ఫర్జ్ గాకుండా రెండు రకాతులు చేయాలి. ఈ దుఆ చదవాలి. హాజల్ అమ్ర అన్న చోట ఆ పని పేరు చెప్పుకోవాలి. **అల్లాహుమ్మ ఇన్నీ అస్తఖీరుక బిఇల్మిక వ అస్తఖ్దిరుక బి ఖుద్రతిక వ అస్అలుక మిన్ ఫజ్లికల్ అజీం ఫఇన్నక తఖ్దిరు వలా అఖ్దిరు వ తఅ'లము వలా అఅ'లము వ అంత అల్లా ముల్ గుయూబ్, అల్లాహుమ్మ ఇన్ కుంత తఅ'లము అన్న హాజల్ అమ్ర ఖైరుల్లీ ఫీ దీనీ వ మఆషీ వ ఆఖిబతి అమ్రీ ఔ ఖాల ఆజిలిహీ వ ఆజిలిహీ ఫఖ్దుర్ హు లీ వ** | اللَّهُمَّ إِنِّي أَسْتَخِيرُكَ بِعِلْمِكَ، وَأَسْتَقْدِرُكَ بِقُدْرَتِكَ، وَأَسْأَلُكَ مِنْ فَضْلِكَ الْعَظِيمِ، فَإِنَّكَ تَقْدِرُ وَلَا أَقْدِرُ، وَتَعْلَمُ وَلَا أَعْلَمُ، وَأَنْتَ عَلَّامُ |

| | |
|---|---|
| **యస్సిర్ హు లీ సుమ్మ బారిక్ లీ ఫీహి వ ఇన్ కుంత తఅ'లము అన్న హాజల్ అమ్ర షర్రుల్లీ ఫీ దీనీ వ మఆషీ వ ఆఖిబతి అమ్రీ ఔ ఖాల ఫీ ఆజిలి వ ఆజిలిహీ ఫస్రిఫ్ హు అన్నీ వస్రిఫ్ నీ అన్హు వఖ్ దుర్ లియల్ ఖైర హైసు కాన సుమ్మ అర్జినీ బిహీ.** (అల్లాహ్! నీ జ్ఞానంతో నేను శుభాలను అడుగుతున్నాను. నీ అధికార సాయంతో శక్తిని ప్రసాదించమని కోరుతున్నాను. మహోత్తరమైన నీ అనుగ్రహాన్ని ప్రసాదించమని అభ్యర్థిస్తున్నాను. నిశ్చయంగా నువ్వు అధికారం గలవాడివి. నాకు ఎలాంటి అధికారమూ లేదు. నీకు అన్నీ తెలుసు, నాకు ఏమీ తెలియదు. అగోచర జ్ఞానివి నీవే. ఓ అల్లాహ్! నీ జ్ఞానం ప్రకారం ఈ పని ధార్మికంగా, ప్రాపంచికంగా, పరలోక పరిణామం రీత్యా (లేదా) త్వరగా లేక ఆలస్యంగా నాకు ప్రయోజనకరమైతే దాన్ని నా అదృష్టంలో ఉంచు. దాని సాధనను నా కొరకు సులభతరం చెయ్యి. దాన్ని నా కొరకు శుభప్రదమైనదిగా చెయ్యి. కాని ఒకవేళ నీ జ్ఞానం ప్రకారం ఈ పని ధార్మికంగా, ప్రాపంచికంగా, పరలోక పరిణామం రీత్యా (లేదా) త్వరగా గానీ, ఆలస్యంగా గానీ నాకు నష్టం కలిగించేదయితే దాన్ని నా నుండి దూరంగా ఉంచు. దాని బారి నుండి నన్ను కాపాడు. సాఫల్యం ఎక్కడున్నాసరే దాన్ని నా అదృష్టంగా మలచు. ఆ తర్వాత నా మనసు దానిపై కుదుటపడేలా చెయ్యి). | الغُيوبِ، اللهُمَّ إنْ كُنْتَ تَعْلَمُ أن هذَا الأمرَ خَيرٌ لي في دِينى ومَعَاشي وعَاقِبَةِ أمْري عَاجِلهِ وآجِلِهِ فاقْدُرْهُ لي ويَسِّرْهُ لي، ثمَّ بَارِكْ لِي فيهِ، وإنْ كُنْتَ تَعْلَمُ أنَّ هذا الأمْرَ شَرٌّ لي في دِينى ومَعَاشي وعَاقِبَةِ أمري عَاجِلِهِ وآجِلِهِ فَاصْرِفْهُ عَنِّي، وَاصْرِفْنى عَنْهُ، واقْدُرْ لِيَ الخَيْرَ حَيْثُ كَانَ، ثُمَّ أرْضِنِي بِهِ |

## జనాజ దుఆ

| | |
|---|---|
| **అల్లాహుమ్ మగ్ఫిర్ లహూ వర్ హమ్ హు వ ఆఫిహీ వఅ'ఫు అన్ హు వ అక్రిమ్ నుజులహూ వ వస్సిఅ' ముద్ ఖలహూ వగ్సిల్ హు బిల్ మాఇ వస్సల్జి వల్ బర్ది వ నఖ్ఖిహి మినల్ ఖతాయా కమా యునఖ్ఖస్ సౌబుల్ అబ్ యజు మినద్దనసి వ అబ్దిల్ హు దారన్ ఖైరమ్ మిన్ దారిహీ వ అహ్లన్ ఖైరమ్ మిన్ అహ్లిహీ వ జౌజన్ ఖైరమ్ మిన్ జౌజిహీ వ అద్ ఖిల్ హుల్ జన్నత వ అఇజ్ హు మిన్ అజాబిల్ ఖబ్రి వ అజాబిన్నార్.** (అల్లాహ్ ఇతడ్ని క్షమించు, ఇతనిని కరుణించు, శిక్ష నుండి కాపాడు, మన్నించు, ఇతడ్ని ఆదరించి మర్యాద చెయ్యి, ఇతని సమాధిని విశాల పరచు, ఇతడ్ని నీళ్ళతో, మంచుతో, వడగళ్ళతో కడిగి తెల్లని వస్త్రాన్ని మురికి లేకుండా శుభ్రం చేసినట్లు పాపాల నుండి ఇతన్ని పరిశుభ్రం చెయ్యి. ఇతనికి ఇహలోకపు ఇల్లు కన్నా మంచి ఇల్లు, ఇహలోకపు పరివారంకన్నా ఉత్తమ పరివారం, ఇహలోకపు జంటకంటే మంచి జంట ప్రసాదించు. ఇతన్ని స్వర్గంలో ప్రవేశింపజెయ్యి. సమాధి శిక్ష నుండి, అగ్ని శిక్ష నుండి కాపాడు). | اللَّهُمَّ اغْفِرْ لَهُ وارْحَمْهُ، وعَافِهِ، واعْفُ عَنْهُ، وأكْرِمْ نُزُلَهُ، وَوَسِّعْ مُدْخَلَهُ، واغْسِلهُ بالمَاءِ والثَّلْجِ والبَرَدِ، ونَقِّهِ مِنَ الخَطَايَا كَمَا نَقَّيْتَ الثَّوْبَ الأبْيَضَ مِنَ الدَّنَسِ، وأبْدِلْهُ دَاراً خَيْراً مِنْ دَارِهِ، وأهْلاً خَيْراً مِنْ أهْلِهِ، وزَوْجاً خَيْراً مِنْ زَوْجِهِ، وأدْخِلْهُ الجَنَّةَ، وأعِذْهُ مِنْ عَذَاب القَبْر وَعَذَابِ النَّارِ |

## బాధలు, చింతలు దూరం చేయుటకు చదవండి

| | |
|---|---|
| **ఎవరికైనా ఏదైనా రంది, బాధ, చింత ఏర్పడినప్పుడు ఈ దుఆ చదివితే అల్లాహ్ అతని ఆ రంది, చింతను దూరం చేసి అదే స్థానంలో సంతోషాన్ని నింపుతాడు:** **అల్లాహుమ్మ ఇన్నీ అబ్దుక వబ్ను అబ్దిక వబ్ను అమతిక నాసియతీ బియదిక మాజిన్ ఫియ్య హుక్ముక అద్లున్ ఫియ్య ఖజాఉక అస్అలుక బికుల్లిస్మిన్ హువ లక సమ్మైత బిహీ నఫ్సక ఔ అల్లంతహూ అహదన్ మిన్ ఖల్ఖిక ఔ అంజల్తహూ ఫీ కితాబిక ఔ ఇస్తఅ'సర్త బిహీ ఫీ ఇల్మిల్ గైబి ఇందక అన్ తజ్అలల్ ఖుర్ఆన రబీఅ ఖల్బీ వనూర సద్రీ** | اللَّهُمَّ إنِّى عَبْدُكَ، ابْنُ عَبدِكَ، ابْنُ أمَتِكَ، نَاصِيَتى بيَدِكَ، مَاضٍ فِىَّ حُكْمُكَ، عَدْلٌ فِىَّ قَضَاؤُكَ، أسْألُكَ بكُلِّ اسْمٍ هُوَ لَكَ، سَمَّيْتَ بِهِ نَفْسَكَ، أوْ |

| | |
|---|---|
| **వజిలాఅ హుజ్నీ వజహాబ హమ్మీ.** (ఓ అల్లాహ్! నేను నీ దాసుడిని, నీ దాసుని మరియు దాసి యొక్క కొడుకును, నా జుట్టు నీ చేతిలో ఉంది, నాలో నీ ఆదేశం నడుస్తుంది, నా పట్ల నీ తీర్పు న్యాయంగానే ఉంటుంది. నేను నిన్ను వేడుకుంటున్నాను నీ ప్రతి పేరూ, మాధ్యమంతో అది నీవు స్వయంగా నీకు నామకరించుకున్నా, లేదా నీ సృష్టిలో ఎవరికైనా నేర్పినా, లేదా నీ గ్రంథాల్లో అవతరింపజేసినా, లేదా నీ అగోచర జ్ఞానంలో ప్రత్యేకించి ఉంచినా; ఖుర్ఆన్ గ్రంథాన్ని నా హృదయానికి ఆనందకరంగా, నా గుండెను వెలిగించునదిగా, రందిని తొలగించునదిగా మరియు చింతను దూరం చేయునదిగా చేయుము). | أَنْزَلْتَهُ فِي كِتَابِكَ، أَوْ عَلَّمْتَهُ أَحَداً مِنْ خَلْقِكَ، أو اسْتَأْثَرْتَ بِهِ فِي عِلْمِ الغَيْبِ عِنْدَكَ، أَنْ تَجْعَلَ القُرْآنَ رَبِيْعَ قَلْبِي، وَنُورَ صَدْرِي، وجَلاءَ حُزْنِي، وَذَهَابَ هَمِّي |
| **సమావేశంలోని కీడు నుండి కాపాడుకునేందుకు చేసే దుఆ** | |
| **సుబ్ హానకల్లాహుమ్మ వబిహందిక, అష్హదు అల్లా ఇలాహ ఇల్లా అంత అస్తగ్ఫిరుక వ అతూబు ఇలైక** | سُبْحَانَكَ اللَّهُمَّ وَبِحَمْدِكَ ، أَشْهَدُ أَنْ لاَ إِلَهَ إِلاَّ أَنْتَ أَسْتَغْفِرُكَ وَأَتُوبُ إِلَيْكَ |
| **అజాన్ విన్న తరువాత దుఆ** | |
| **అల్లాహుమ్మ రబ్బ హాజిహిద్దావతిత్తామ్మ వస్సలాతిల్ ఖాఇమ, ఆతి ముహమ్మద నిల్ వసీలత వల్ ఫజీలత వబ్అస్ హు మఖామమ్ మహ్మూదనిల్లజీ వఅత్తహ్** | اللَّهُمَّ رَبَّ هَذِهِ الدَّعْوَةِ التَّامَّةِ وَالصَّلاةِ الْقَائِمَةِ آتِ مُحَمَّدًا الْوَسِيلَةَ وَالْفَضِيلَةَ وَابْعَثْهُ مَقَامًا مَحْمُودًا الَّذِي وَعَدْتَهُ |
| **ఆ తరువాత** | |
| **సుమ్మ యఖూలు అష్ హదు అల్లాఇలాహ ఇల్లల్లాహు వ అన్న ముహమ్మదన్ అబ్దుల్లాహి వ రసూలుహు** | ثُمَّ يَقُولُ أَشْهَدُ أَنْ لاَ إِلَهَ إِلاَّ اللَّهُ وَأَنَّ مُحَمَّدًا عَبْدُ اللَّهِ وَرَسُولُهُ |
| **బజారుకు వేళ్ళేటప్పుడు దుఆ** | |
| **లా ఇలాహ ఇల్లల్లాహు వహ్ దహు లా షరీకలహు, లహుల్ ముల్కు వలహుల్ హందు యుహ్యీ వయుమీతు వహువ హయ్యున్ లాయమూతు బియదిహిల్ ఖైరు వహువ అలా కుల్లి షైఇన్ ఖదీర్** | لا إِلَهَ إِلاَّ اللَّهُ وَحْدَهُ لا شَرِيكَ لَهُ لَهُ الْمُلْكُ وَلَهُ الْحَمْدُ يُحْيِي وَيُمِيتُ وَهُوَ حَيٌّ لا يَمُوتُ بِيَدِهِ الْخَيْرُ وَهُوَ عَلَى كُلِّ شَيْءٍ قَدِيرٌ |
| **ఆపదకు గురి అయిన వారిని చూసినప్పుడు** | |
| **అల్ హందు లిల్లాహిల్లజీ ఆఫాని మిమ్మబ్తలాక బిహీ, వ ఫజ్జలని అలా కసీరిన్ మిమ్మన్ ఖలఖ తఫ్ దీల.** (ఆ ఆపద అతినికి ఎలాంటి నష్టాన్ని కలిగించదు). | الْحَمْدُ لِلَّهِ الَّذِي عَافَانِي مِمَّا ابْتَلاكَ بِهِ ، وَفَضَّلَنِي عَلَى كَثِيرٍ مِمَّنْ خَلَقَ تَفْضِيلا لَمْ يُصِبْهُ ذَلِكَ الْبَلاءُ |
| **భోజనం చేసిన తరువాత** | |
| **అల్ హందు లిల్లాహిల్లజీ అత్ అమని హాజత్తఆమ వ రజఖనీహి మిన్ ఘైరి హౌలిమ్మిన్ని వలాఖువ్వహ్** | الْحَمْدُ لِلَّهِ الَّذِي أَطْعَمَنِي هَذَا الطَّعَامَ وَرَزَقَنِيهِ مِنْ غَيْرِ حَوْلٍ مِنِّي وَلاَ قُوَّةٍ |
| **కొత్త దుస్తులు ధరించేటప్పుడు** | |
| **అల్ హందు లిల్లాహిల్లజీ కసాని హాజస్సౌబ వ రజఖనీహి మిన్ ఘైరి హౌలిమ్మిన్ని వలా ఖువ్వహ్** | الْحَمْدُ لِلَّهِ الَّذِي كَسَانِي هَذَا الثَّوْبَ وَرَزَقَنِيهِ مِنْ غَيْرِ حَوْلٍ مِنِّي وَلاَ قُوَّةٍ |
| **సంభోగం ప్రారంభించే ముందు చేయవలసిన దుఆ** | |
| **బిస్మిల్లాహి, అల్లాహుమ్మ జన్నిబ్నష్షైతాన, వ జన్నిబిష్షైతాన మా రజఖనా** | باسْمِ اللَّهِ ، اللَّهُمَّ جَنِّبْنَا الشَّيْطَانَ ، وَجَنِّبِ الشَّيْطَانَ مَا رَزَقْتَنَا |

# లాభదాయకమైన వ్యాపారం

అల్లాహ్ మానవునికి సర్వ సృష్టిపై ఘనత, శ్రేష్ఠత ప్రసాదించాడు, అతనికి మాట్లాడే భాగ్యం ప్రత్యేకించాడు, అందుకొరకు నాలుక ప్రసాదించాడు. ఈ వరం మంచి, చెడు అన్నిట్లో ఉపయోగించడం జరుగుతుంది, కాని ఎవరు మంచిలో ఉపయోగిస్తారో అది అతనిని ఇహలోక భాగ్యవంతంలోకి మరియు స్వర్గంలో ఉన్నత స్థానాల వైపునకు తీసుకెళ్తుంది. ఎవరు దానిని చెడులో ఉపయోగిస్తారో అది అతని ఇహపరలోకాన్ని వినాశనానికి గురి చేస్తుంది. ఖుర్ఆన్ పారాయణం తర్వాత సమయాన్ని వెచ్చించడానికి అతి ఉత్తమమైన కార్యం అల్లాహ్ జిక్ర్ (స్మరణ). అల్లాహ్ జిక్ర్ ఘనత: దీని గురించి అనేక హదీథులున్నాయి, వాటిలో కొన్ని: మీ ఆచరణల్లో ఒకదాని గురించి నేను మీకు తెలుపనా? అది మీ ఆచరణలన్నిటిలో శ్రేష్ఠమైనది, మీ యజమాని దృష్టిలో అత్యంత పవిత్రమైనది, అన్నింటికంటే ఎక్కువగా మీ అంతస్తుల్ని పెంచునది, మీరు వెండి బంగారాలు (అల్లాహ్ మార్గంలో) ఖర్చు పెట్టటం కన్నా మీ కొరకు శ్రేష్ఠమైనది, మీరు శత్రువులతో తలపడి మీరు వారి మెడలు నరకడం వారు మీ మెడలు నరకడం కన్నా ఎంతో మేలైనది. అందుకు సహచరులు తప్పకుండా తెలియజేయండి అని అన్నారు, దానికి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చెప్పారుః అది అల్లాహ్ ను స్మరించడం. (తిర్మిజి). ఇంకా ప్రవక్త ఇలా తెలిపారుః అల్లాహ్ ను స్మరించేవాడు బ్రతికి ఉన్న వ్యక్తి లాంటి వాడు మరియు స్మరించనివాడు చనిపోయిన వ్యక్తి లాంటివాడు. (తిర్మిజి). హదీథు ఖుదుసీలో అల్లాహ్ ఇలా తెలిపాడుః నా దాసుడు నా పట్ల ఎలా ఊహిస్తాడో అదే విధంగా నేను అతనితో వ్యవహరిస్తాను. అతను నన్ను ఎక్కడ స్మరిస్తాడో నేను అక్కడ అతనితో ఉంటాను, అతను తన మనస్సులో నన్ను స్మరిస్తే నేను అతనిని నా మనస్సులో గుర్తు చేస్తాను, అతను ఏదైనా సమూహంలో నన్ను స్మరిస్తే అంతకంటే మేలైన సమూహంలో నేను అతనిని గుర్తు చేస్తాను, అతను నా వైపునకు జానెడు దగ్గరవుతే నేను అతని వైపునకు మూరెడు దగ్గరవుతాను. (బుఖారి). ఇంకా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా చెప్పారు: ముఫర్రిదూన్ ముందుకెళ్ళారు, ముఫర్రిదూన్ ఎవరు ప్రవక్తా అని సహచరులు అడుగగా, అల్లాహ్ ను అధికంగా స్మరించే స్త్రీపురుషులు. (ముస్లిం). ప్రవక్త సహచరుల్లో ఒకరికి హితోపదేశం చేస్తూ ఇలా చెప్పారు: ఎల్లప్పుడూ నీ నాలుకను అల్లాహ్ స్మరణలో తడిగా ఉండేలా చేయి. (తిర్మిజి). ఇంకా ఎన్నో హదీసులు ఈ శీర్షికలో ఉన్నాయి.

**పుణ్యాలు పెరుగుట:** ఖుర్ఆన్ పారాయణం వల్ల పుణ్యాలు పెరిగినట్లు సత్కార్యాల వల్ల కూడా పుణ్యాలు రెండు కారణాల వల్ల పెరుగుతాయి: 1) విశ్వాసం, స్వచ్ఛత (ఇఖ్లాస్) మరియు అల్లాహ్ ప్రేమ ఇంకా దానికి సంబంధించిన విషయాలు హృదయంలో ఉన్నదాని ప్రకారం. 2) కేవలం నోటితో కాకుండా మనస్సులో జిక్ర్ ఆలోచన మరియు దాని పట్ల మనస్సు ఎంతగా లగ్నం అయి ఉందో దాని ప్రకారం. ఇవి రెండు పరిపూర్ణంగా ఉంటే పాపాలన్నియూ మన్నించబడతాయి, సంపూర్ణ ప్రతిఫలం కూడా లభిస్తుంది. ఆ రెండిటిలో ఎంత కొరత ఉంటుందో అంతే పుణ్యం ఫలం తగ్గుతుంది.

**జిక్ర్ లాభాలు:** షేఖుల్ ఇస్లాం ఇబ్ను తైమియా చెప్పారు: చేపకు నీళ్ళ అవసరం ఉన్నట్లు హృదయానికి జిక్ర్ అవసరం ఉంది, నీళ్ళ నుండి దూరం అయిన చేప స్థితి ఏమవుతుంది. ❋ జిక్ర్ మనిషిలో జనింపజేస్తుంది; అల్లాహ్ యొక్క ప్రేమ, ఆయన సామీప్యం, ఆయన సంతృప్తి, ఆయన ఎల్లవేళల్లో చూస్తున్నాడన్న విశ్వాసం, భయం, ఆయన వైపునకు మరలింపు, ఇంకా ఆయన విధేయతలో సహాయపడుతుంది. ❋ మనసులో నుండి బాధ, చింతను దూరం చేస్తుంది, సంతోషాన్ని నింపుతుంది, అందులో ఓ జీవాన్ని, శక్తిని మరియు పరిశుద్ధతను జనింపజేస్తుంది. ❋ హృదయంలో ఓ రకమైన లోటు ఉంది దానిని అల్లాహ్ యొక్క జిక్ర్ నింపుతుంది, కఠినత్వం ఉంది

దానిని మెత్తగా చేయునది కేవలం జిక్ర్ మాత్రమే.❋ హృదయ స్వస్థత, దాని చికిత్స, దాని ఆహారం మరియు దాని సాటిలేని అనుభూతి, తీపి, రుచి అల్లాహ్ యొక్క జిక్ర్ మాత్రమే. అలక్ష్యం దాని పెద్ద రోగం. ❋ జిక్ర్ లో కొరత నిఫాఖ్ (కపట విశ్వాసం) యొక్క నిదర్శనం, అధిక జిక్ర్ బలమైన విశ్వాసం, అల్లాహ్ తో సత్యమైన ప్రేమ యొక్క నిదర్శం. ఎవరు ఎవరిని ప్రేమిస్తారో అతని ప్రస్తావన, జిక్ర్ అధికంగా చేస్తాడు. ❋ మనిషి సుఖంలో అల్లాహ్ ను అధికంగా స్మరిస్తూ ఉంటే అతని కష్టకాలాల్లో అల్లాహ్ అతనిని గుర్తుంచుతాడు, ప్రత్యేకంగా చావు కష్టతర ఘడియల్లో. ❋ అల్లాహ్ శిక్ష నుండి రక్షణ, సకీనత్ (శాంతి) అతరించడం, కారుణ్యం ఆవరించడం మరియు అతని కొరకు దైవదూతల మన్నింపు క్షమాభిక్షల కొరకు గొప్ప కారణం జిక్ర్. ❋ నాలుక వృధా విషయాల్లో, పరోక్షనింద, చాడీలు మరియు అబద్ధం లాంటి ఇతర మక్రూహ్ మరియు నిషిద్ధమైన వాటికి పాల్పడకుండా ఉంటుంది.❋ ఆరాధనల్లో చాలా తేలికమైనది, అతిగొప్పది, ఘనతగలది మరియు అది స్వర్గంలో వృక్షం నాటుటకు సబబు.❋ జిక్ర్ చేసేవ్యక్తిపై ఓ రకమైన హుందాతనం, మాధుర్యం మరియు ఆహ్లోదం క్రమ్ముకొని ఉంటుంది. అది ఇహలోకం, సమాధి మరియు పరలోకంలో కాంతిని నింపుతుంది.❋ అల్లాహ్ జిక్ర్ చేసేవారి ప్రశంస అతిసన్నిహితులైన దైవదూతల ముందు చేయుటకు మరియు దైవదూతలు అతని కొరకు దుఆ చేయుటకు ఇది గొప్ప కారణం.❋ సత్కార్యాలు చేసేవారిలో అతి ఉత్తములు తమ సత్కార్యాలలో అల్లాహ్ ను అధికంగా స్మరించేవారే, ఉదాహరణకు ఉపవాసమున్న వారిలో శ్రేష్ఠులు అతిఉత్తములు తమ ఉపవాస స్థితిలో ఎక్కువగా అల్లాహ్ జిక్ర్ చేసేవారు. ❋ జిక్ర్ కష్టాలను సులభతరంగా, ఇరకాటంలో సౌలభ్యాన్ని, ఇబ్బందులను తేలికగా చేస్తుంది ఇంకా ఉపాధికి మరియు శక్తి సామర్థ్యాలకు తోడ్పడుతుంది. ❋ షైతాన్ ను తరిమికొడుతుంది, అతనిని హీనపరచి వానిపై గెలుపొందుతుంది.

## రేయింబవళ్ళ దుఆలు

<table>
<tr><td colspan="3"><u>ఆయతుల్ కుర్సీ</u><br>﴿ ٱللَّهُ لَآ إِلَٰهَ إِلَّا هُوَ ٱلْحَىُّ ٱلْقَيُّومُ ۚ لَا تَأْخُذُهُۥ سِنَةٌ وَلَا نَوْمٌ ۚ لَّهُۥ مَا فِى ٱلسَّمَٰوَٰتِ وَمَا فِى ٱلْأَرْضِ ۗ مَن ذَا ٱلَّذِى يَشْفَعُ عِندَهُۥٓ إِلَّا بِإِذْنِهِۦ ۚ يَعْلَمُ مَا بَيْنَ أَيْدِيهِمْ وَمَا خَلْفَهُمْ ۖ وَلَا يُحِيطُونَ بِشَىْءٍ مِّنْ عِلْمِهِۦٓ إِلَّا بِمَا شَآءَ ۚ وَسِعَ كُرْسِيُّهُ ٱلسَّمَٰوَٰتِ وَٱلْأَرْضَ ۖ وَلَا يَـُٔودُهُۥ حِفْظُهُمَا ۚ وَهُوَ ٱلْعَلِىُّ ٱلْعَظِيمُ ﴾</td><td>1</td></tr>
<tr><td colspan="4">అల్లాహు లాఇలాహ ఇల్లా హువల్ హయ్యుల్ ఖయ్యూం లా తఅఖుజుహూ సినతుఁ వలా నౌం, లహూ మా ఫిస్సమావాతి వమా ఫిల్ అర్జి మన్ జల్లజీ యష్ఫఉ ఇందహూ ఇల్లా బిఇజ్నిహీ యఅ'లము మా బైన ఐదీహిం వమా ఖల్ఫహుం వలా యుహీతూన బిషైఇమ్ మిన్ ఇల్మిహీ ఇల్లా బిమా షాఅ వసిఅ కుర్సియ్యుహుస్సమావాతి వల్ అర్జ వలా యఊదుహూ హిఫ్జుహుమా వహువల్ అలియ్యుల్ అజీం. (బఖర 255). (ఆయతుల్ కుర్సీ) (అల్లాహ్! ఆయన తప్ప మరొక సత్యఆరాధ్యుడు ఎవ్వడూ లేడు. ఆయన నిత్యుడు, విశ్వవ్యవస్థకు ఆధారభూతుడు, ఆయనకు కునుకురాదు మరియు నిదురరాదు. భూమ్యాకాశాలలో ఉన్న సమస్తమూ ఆయనకు చెందినదే, ఆయన సమ్ముఖంలో -ఆయన అనుజ్ఞ లేకుండా- సిఫారసు చేయగలవాడు ఎవడు? వారి ముందున్నదీ మరియు వారి వెనుక ఉన్నదీ అన్నీ ఆయనకు బాగా తెలుసు, మరియు ఆయన కోరితే తప్ప, ఆయన జ్ఞానవిశేషాలలో ఏ విషయమునూ వారు గ్రహించజాలరు, ఆయన కుర్సీ ఆకాశాలనూ మరియు భూమినీ పరివేష్టించి ఉన్నది. వాటి సంరక్షణ ఆయనకు ఏ మాత్రం అలసట కలిగించదు. మరియు ఆయన అత్యున్నతుడు, సర్వోత్తముడు).</td></tr>
<tr><td>సంఖ్య,</td><td>ఉదయం, సాయంకాలం,</td><td>దాని లాభం</td><td>షైతాన్ అతని దగ్గరికి రాడు,</td></tr>
</table>

| | | | |
|---|---|---|---|
| సమయం | పడుకునే ముందు మరియు ఫర్జ్ నమాజుల తర్వాత | | అది అతని స్వర్గ ప్రవేశానికి కారణం |

**సూర బఖరలోని చివరి 2 ఆయత్తులు** 2

﴿ ءَامَنَ ٱلرَّسُولُ بِمَآ أُنزِلَ إِلَيۡهِ مِن رَّبِّهِۦ وَٱلۡمُؤۡمِنُونَۚ كُلٌّ ءَامَنَ بِٱللَّهِ وَمَلَٰٓئِكَتِهِۦ وَكُتُبِهِۦ وَرُسُلِهِۦ لَا نُفَرِّقُ بَيۡنَ أَحَدٖ مِّن رُّسُلِهِۦۚ وَقَالُواْ سَمِعۡنَا وَأَطَعۡنَاۖ غُفۡرَانَكَ رَبَّنَا وَإِلَيۡكَ ٱلۡمَصِيرُ ٢٨٥ لَا يُكَلِّفُ ٱللَّهُ نَفۡسًا إِلَّا وُسۡعَهَاۚ لَهَا مَا كَسَبَتۡ وَعَلَيۡهَا مَا ٱكۡتَسَبَتۡۗ رَبَّنَا لَا تُؤَاخِذۡنَآ إِن نَّسِينَآ أَوۡ أَخۡطَأۡنَاۚ رَبَّنَا وَلَا تَحۡمِلۡ عَلَيۡنَآ إِصۡرٗا كَمَا حَمَلۡتَهُۥ عَلَى ٱلَّذِينَ مِن قَبۡلِنَاۚ رَبَّنَا وَلَا تُحَمِّلۡنَا مَا لَا طَاقَةَ لَنَا بِهِۦۖ وَٱعۡفُ عَنَّا وَٱغۡفِرۡ لَنَا وَٱرۡحَمۡنَآۚ أَنتَ مَوۡلَىٰنَا فَٱنصُرۡنَا عَلَى ٱلۡقَوۡمِ ٱلۡكَٰفِرِينَ ﴾

ఆమనర్రసూలు బిమా ఉంజిల ఇలైహి మిర్రబ్బిహీ వల్ ముఅ'మినూన్, కుల్లున్ ఆమన బిల్లాహి వమలాఇకతిహీ వకుతుబిహీ వ రుసులిహీ లా నుఫర్రిఖు బైన అహదిమ్ మిర్రుసులిహ్, వ ఖాలూ సమిఅ'నా వ అతఅ'నా గుఫ్రానక రబ్బనా వ ఇలైకల్ మసీర్. లా యుకల్లిఫుల్లాహు నఫ్సన్ ఇల్లా వుస్అహా లహా మా కసబత్ వఅలైహా మక్తసబత్ రబ్బనా లా తుఆఖిజ్నా ఇన్నసీనా ఔ అఖ్తఅ'నా రబ్బనా వలా తహ్మిల్ అలైనా ఇస్రన్ కమా హమల్తహూ అలల్లజీన మిన్ ఖబ్లినా రబ్బనా వలా తుహమ్మిల్నా మాలా తాఖత లనా బిహీ వఅ'ఫు అన్నా వగ్ఫిర్ లనా వర్ హమ్నా అంత మౌలానా ఫన్సుర్నా అలల్ ఖౌమిల్ కాఫిరీన్. (ఈ ప్రవక్త తన ప్రభువు తరఫు నుండి అవతరించిన దానిని విశ్వసించాడు, విశ్వాసులు కూడా దానిని విశ్వసించారు. వారంతా అల్లాహ్ నూ, ఆయన దూతలనూ, ఆయన గ్రంథాలనూ, ఆయన ప్రవక్తలనూ విశ్వసించారు. వారంటారుః మేము అల్లాహ్ ప్రవక్తలలో ఏ ఒక్కరినీ భేదభావంతో చూడము. మేము ఆదేశం విన్నాము, శిరసావహించాము, నీ క్షమాభిక్షకై అర్థిస్తున్నాము ఓ మా ప్రభువా! గమ్యస్థానం నీ వైపుకే ఉంది. అల్లాహ్ ఏ ప్రాణిపైననూ దాని శక్తికి మించిన భారం వేయడు, తాను సంపాదించిన పుణ్యానికి సత్ఫలితం, తాను చేసిన పాపానికి దుష్ఫలితం ప్రతివ్యక్తి అనుభవిస్తాడు. (మీరు ఇలా వేడుకోండిః) ఓ మా ప్రభువా! మేము మరచినా, లేక తప్పు చేసినా మమ్మల్ని పట్టకు. ఓ మా ప్రభువా! పూర్వం వారిపైమోపినటువంటిభారం మాపై మోపకు. ఓ మా ప్రభువా! మేము సహించలేని భారం మాపై వేయకు. మమ్మల్ని మన్నించు, మమ్మల్ని క్షమించు, మమ్మల్ని కరుణించు. నీవే మా సంరక్షకుడవు, కావున సత్యతిరస్కారులకు విరుద్ధంగా మాకు సహాయం నొసంగు).

| | | | |
|---|---|---|---|
| సంఖ్య, సమయం | రాత్రి ఒకసారి చదవాలి, ఇంట్లో ఎప్పుడైనా చదవవచ్చును | దాని లాభం | ప్రతి వస్తువు కీడు నుండి రక్షణకు దానిని చదవడం సరిపోతుంది |

**ఇఖ్లాస్, ఫలఖ్, నాస్ సూరాలు** 3

| | | | |
|---|---|---|---|
| సంఖ్య, సమయం | 3 సార్లు ఉదయం, 3 సార్లు సాయంకాలం. | దాని లాభం | ప్రతి దాని నుండి అవి సరిపోతాయి |

بِسْمِ اللهِ الَّذِى لا يَضُرُّ مَعَ اسْمِهِ شَىءٌ فِى الأَرْضِ وَلا فِى السَّمَاءِ وهُوَ السَّمِيعُ العَلِيْمُ 4

**బిస్మిల్లాహిజి లా యజుర్రు మఅస్మిహీ షైఉన్ ఫిల్ అర్జి వలా ఫిస్సమాఇ వహువస్సమీఉల్ అలీం**

భావం: అల్లాహ్ పేరుతో, ఆయన పేరుతో ఏ వస్తువు నష్టపరచదు, ఆకాశంలోగాని, భూమిలోగాని, ఆయన వినువాడు, సర్వజ్ఞాని.

| | | | |
|---|---|---|---|
| సంఖ్య, సమయం | 3 సార్లు ఉదయం, 3 సార్లు సాయంకాలం | దాని లాభం | అకస్మాత్తుగా ఏ ఆపద రాదు, అతనికి ఏ హానీ కలగదు |

أَعُوْذُ بِكَلِمَاتِ اللهِ التَّامَّاتِ مِنْ شَرِّ مَا خَلَقَ 5

**అఊజు బికలిమాతిల్లాహిత్ తామ్మాతి మిన్ షర్రి మా ఖలఖ్** భావం: అల్లాహ్ సంపూర్ణ

<table>
<tr><td colspan="5">వచనాలతో నేను శరణు కోరుతున్నాను, ఆయన సృష్టిలో ఉన్న సర్వ కీడుల నుండి.</td></tr>
<tr><td>సంఖ్య, సమయం</td><td>3 సార్లు సాయంకాలం, ఏదైనా చోట మజిలీ చేసినప్పుడు</td><td>దాని లాభం</td><td colspan="2">ఆ ప్రాంతంలో అన్ని రకాల నష్టం నుండి రక్షణ</td></tr>
<tr><td colspan="4">حَسْبِيَ اللهُ لاَ إلَهَ إلاَّ هُوَ عَلَيْهِ تَوَكَّلْتُ، وَهُوَ رَبُّ العَرْشِ العَظِيمِ</td><td>6</td></tr>
<tr><td colspan="5">హస్బియల్లాహు లాఇలాహ ఇల్లాహువ అలైహి తవక్కల్తు వహువ రబ్బుల్ అర్షిల్ అజీం<br>భావం: నాకు అల్లాహ్ యే చాలు, ఆయన తప్ప సత్య ఆరాధ్యుడు ఎవ్వడూ లేడు, ఆయనపైనే నేను నమ్మకం ఉంచాను, ఆయన గొప్ప సింహాసనం యొక్క ప్రభువు.</td></tr>
<tr><td>సంఖ్య, సమయం</td><td>7 సార్లు ఉదయం, 7 సార్లు సాయంకాలం</td><td>దాని లాభం</td><td colspan="2">ఇహపరలోక బాధల నుండి రక్షణకు సరిపోతుంది</td></tr>
<tr><td colspan="4">رَضِيْتُ باللهِ رَبًّا، وبالإسْلامِ دِيْناً، وبمُحَمَّدٍ نَبيًّا</td><td>7</td></tr>
<tr><td colspan="5">రజీతు బిల్లాహి రబ్బౌ, వబిల్ ఇస్లామి దీనౌ, వ బిముహమ్మదిన్ సల్లల్లాహు అలైహి వసల్లమ నబియ్య<br>అల్లాహ్ ను ప్రభువుగా, ఇస్లాంను ధర్మంగా, ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను ప్రవక్తగా నమ్మి సంతోషపడ్డాను</td></tr>
<tr><td>సంఖ్య, సమయం</td><td>3 సార్లు ఉదయం, 3 సార్లు సాయంకాలం</td><td>దాని లాభం</td><td colspan="2">అల్లాహ్ అతనిని తప్పక సంతోషపెడతాడు.</td></tr>
<tr><td colspan="4">اللّٰهُمَّ بكَ أَصْبَحْنَا، وبكَ أَمْسَيْنَا، وَبكَ نَحْيَا، وَبكَ نَمُوتُ، وإلَيْكَ النُّشُورُ</td><td>8</td></tr>
<tr><td colspan="5">అల్లాహుమ్మ బిక అస్బహ్నా వ బిక అమ్ సైనా వబిక నహ్యా వ బిక నమూతు వ ఇలైకన్నుషూర్</td></tr>
<tr><td>సంఖ్య, సమయం</td><td>ఉదయం 1 సారి<br>సాయంకాలం 1 సారి</td><td>దాని లాభం</td><td colspan="2">చదవాలని ప్రోత్సహించబడినది</td></tr>
<tr><td colspan="5">اللّٰهُمَّ بِكَ أَمْسَيْنَا، وَبِكَ أَصْبَحْنَا، وَبِكَ نَحْيَا، وَبِكَ نَمُوْتُ، وَإِلَيْكَ المَصِيْرُ</td></tr>
<tr><td colspan="5">అల్లాహుమ్మ బిక అమ్ సైనా వ బిక అస్బహ్నా వబిక నహ్యా వ బిక నమూతు వ ఇలైకల్ మసీర్</td></tr>
<tr><td colspan="4">أَصْبَحْنَا عَلَى فِطْرَةِ الإسْلامِ، وعَلَى كَلِمَةِ الإخْلاصِ، وعَلَى دِيْنِ نَبِيِّنَا مُحَمَّدٍ، وعَلَى مِلَّةِ أَبِينَا إبْرَاهِيمَ، حَنيفاً مُسْلِماً ومَا كَانَ مِنَ المُشْرِكِينَ</td><td>9</td></tr>
<tr><td colspan="5">అస్బహ్నా అలా ఫిత్రతిల్ ఇస్లామి వ అలా కలిమతిల్ ఇఖ్లాసి వఅలా దీని నబియ్యినా ముహమ్మదిన్ సల్లల్లాహు అలైహి వసల్లమ వ అలా మిల్లతి అబీనా ఇబ్రాహీమ హనీఫమ్ ముస్లిమవ్ వమాకాన మినల్ ముష్రికీన్</td></tr>
<tr><td>సంఖ్య, సమయం</td><td>ఉదయం 1 సారి</td><td>దాని లాభం</td><td colspan="2">ప్రవక్త చదివేవారు</td></tr>
<tr><td colspan="4">اللّٰهُمَّ مَا أَصْبَحَ بِي مِنْ نِعْمَةٍ، أَوْ بِأَحَدٍ مِنْ خَلقِكَ، فَمِنْكَ وَحْدَكَ لا شَرِيْكَ لَكَ، فَلَكَ الحَمْدُ ولَكَ الشُّكْرُ</td><td>10</td></tr>
<tr><td colspan="5">అల్లాహుమ్మ మా అస్బహబీ మిన్ నిఅ'మతిన్ ఫమిన్క వహ్దక లా షరీక లక ఫలకల్ హందు వలకష్షుక్ర్<br>ఓ అల్లాహ్ నేను ఉదయించే సరికి ఏ వరాన్ని పొంది ఉన్నా అతి నీ వైపు నుండే, నీవు ఏకైకుడివి, ఏ బాగస్వామి లేని వాడివి, ప్రశంసలు, కృతజ్ఞతలన్నియూ కేవలం నీ కొరకే.</td></tr>
<tr><td>సంఖ్య, సమయం</td><td>ఉదయం, సాయంకాలం</td><td>దాని లాభం</td><td colspan="2">ఆ రోజు, ఆ రాత్రి కృతజ్ఞత చెల్లించినట్లే</td></tr>
<tr><td colspan="4">اللّٰهُمَّ إنِّى أَصْبَحْتُ أُشْهِدُكَ، وأُشْهِدُ حَمَلَةَ عَرْشِكَ، ومَلائِكَتِكَ، وجَمِيْعَ خَلْقِكَ، أَنَّكَ أَنْتَ اللهُ لا إِلَهَ إلاَّ أَنْتَ وَحْدَكَ لا شَرِيْكَ لَكَ، وأَنَّ مُحَمَّداً عَبْدُكَ ورَسُولُكَ</td><td>11</td></tr>
</table>

అల్లాహుమ్మ ఇన్నీ అస్బహ్తు ఉష్హిదుక వ ఉష్హిదు హమలత అర్షిక వ మలాఇకతక వ జమీఅ ఖల్ఖిక అన్నక అంతల్లాహు లా ఇలాహ ఇల్లా అంత వ అన్న ముహమ్మదన్ అబ్దుక వ రసూలుక
ఓ అల్లాహ్! నిశ్చయంగా నేను ఉదయానికి చేరాను. నిన్ను సాక్షిగా పెడుతున్నాను మరియు నీ సింహాసన పీఠాన్ని ఎత్తి ఉన్నవారిని, దైవ దూతలందరిని ఇంకా సర్వసృష్టిని సాక్షిగా పెడుతున్నాను; నీవు మాత్రమే అల్లాహ్ అని, నీవు తప్ప సత్య ఆరాధ్యుడు ఎవ్వడూ లేడని మరియు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం నీ దాసుడు మరియు నీ ప్రవక్త అని

| సంఖ్య, సమయం | 4 సార్లు ఉదయం, 4 సార్లు సాయంకాలం | దాని లాభం | 4 సార్లు చదివినవారిని అల్లాహ్ నరకం నుండి విడుదల చేస్తాడు |
|---|---|---|---|

12 اللَّهُمَّ عَالِمَ الغَيْبِ والشَّهَادَةِ، فَاطِرَ السَّماوَاتِ والأرْضِ، رَبَّ كُلِّ شَيءٍ ومَلِيْكَهُ، أَشْهَدُ أَنْ لا إِلَهَ إِلاَّ أَنْتَ، أَعُوذُ بكَ مِنْ شَرِّ نَفْسِي، وَمِنْ شَرِّ الشَّيْطَانِ وَشِرْكِهِ، وأَنْ أَقْتَرِفَ عَلَى نَفْسِي سُوءا، أوْ أَجُرَّهُ إِلَى مُسْلِمٍ

**అల్లాహుమ్మ ఫాతిరిస్సమావాతి వల్ అర్జి ఆలిమల్ గైబి వష్షహాదతి రబ్బ కుల్లి షైఇన్ వ మలీకహు అష్ హదు అల్లా ఇలాహ ఇల్లా అంత అఊజు బిక మిన్ షర్రి నఫ్సీ వ షర్రిష్షైతాని వ షిర్కిహీ, వఅన్ అక్తరిఫ అలా నఫ్సీ సూఅన్ ఔ అజుర్రుహూ ఇలా ముస్లిమ్** ఓ అల్లాహ్! భూమ్యాకాశాల సృష్టికర్తా! గోచర అగోచరాల జ్ఞానీ! ప్రతీ వస్తువు ప్రభువా! మరియు యజమానీ! నీవు తప్ప సత్య ఆరాధ్యుడు ఎవడూ లేడని నేను సాక్ష్యమిస్తున్నాను, నేను నీ శరణులో వచ్చాను; నా ఆత్మ కీడు నుండి, షైతాన్ కీడు నుండి, అతని షిర్కు్ప్రేరేపణల నుండి, అలాగే నేను నా పట్ల గాని లేదా ఎవరైనా ముస్లింను చెడుకు గురి చేయుట నుండి

| సంఖ్య, సమయం | ఉదయం, సాయంకాలం, నిద్రించే ముందు | దాని లాభం | షైతాన్ ప్రేరేపణల నుండి రక్షణ కలుగుతుంది. |
|---|---|---|---|

13 اللَّهُمَّ إِنِّي أَعُوذُ بِكَ مِنَ الهَمِّ والحَزَنِ، والعَجْزِ والكَسَلِ، والبُخْلِ والجُبْنِ، وضَلَعِ الدَّيْنِ وغَلَبَةِ الرِّجَالِ

అల్లాహుమ్మ ఇన్నీ అఊజు బిక మినల్ హమ్మి వల్ హజని వఅఊజు బిక మినల్ అజ్జి వల్ కసలి వఅఊజు బిక మినల్ జుబ్ని వల్ బుఖ్లి వఅఊజు బిక మిన్ గలబతిద్దైని వఖహ్ రిర్రిజాల్
ఓ అల్లాహ్ నేను నీ శరణులోకి వచ్చాను చింత, బాధ నుండి, అశక్తత మరియు బద్ధకం నుండి, పిరికితనం మరియు పిసినారితనం నుండి ఇంకా అప్పుల భారం నుండి మరియు ప్రజల ఒత్తిడి నుండి

| సంఖ్య, సమయం | 1 సారి ఉదయం, 1 సారి సాయంకాలం | దాని లాభం | అతని బాధ, చింత దూరమై అతని అప్పు చెల్లించడం సులభమగును |
|---|---|---|---|

14 اللَّهُمَّ أَنْتَ رَبِّي لا إِلَهَ إِلا أَنْتَ، خَلَقْتَنِي وأَنَا عَبْدُكَ، وأَنا عَلَى عَهْدِكَ وَوَعْدِكَ مَا اسْتَطَعْتُ، أَعُوْذُ بكَ مِنْ شَرِّ مَا صَنَعْتُ، أَبُوْءُ لَكَ بِنِعْمَتِكَ عَلَيَّ، وأَبُوْءُ بِذَنْبِي فَاغْفِرْ لِي فَإِنَّه لا يَغْفِرُ الذُّنُوبَ إِلاَّ أَنْتَ

అల్లాహుమ్మ అంత రబ్బీ లా ఇలాహ ఇల్లా అంత ఖలక్తనీ వ అన అబ్దుక వఅన అలా అహ్దిక వ వఅదిక మస్తతఅతు అఊజు బిక మిన్ షర్రి మా సనఅతు అబూఉ లక బినిఅమతిక అలయ్య వఅబూఉ లక బిజంబీ ఫగ్ఫిర్లీ ఫఇన్నహూ లా యగ్ఫిరుజ్జునూబ ఇల్లా అంత ఓ అల్లాహ్! నీవు నా ప్రభువు, నీవు తప్ప సత్య ఆరాధ్యుడు ఎవ్వడూ లేడు, నీవే నన్ను సృష్టించావు, నేను నీ దాసుడ్ని, నేను నీతో చేసిన వాగ్దానంపై స్థిరంగా ఉన్నాను, నేను పాల్పడిన పాపాల కీడు నుండి నీ శరణులోకి వచ్చు-చున్నాను, నాపై ఉన్న నీ అనుగ్రహాలను నేను అంగీకరిస్తున్నాను, నా పాపాలను కూడా ఒప్పుకుంటున్నాను, నీవు నన్ను క్షమించు, పాపాలను క్షమించేవాడు నీవు తప్ప ఎవడూ లేడు

| సంఖ్య, సమయం | సయ్యిదుల్ ఇస్తిగ్ఫార్ | దాని లాభం | సంపూర్ణ నమ్మకంతో ఉదయం చదివి సాయంకాలానికి ముందు చనిపోతే లేదా |
|---|---|---|---|

| | | | |
|---|---|---|---|
| | ఉదయం, సాయంకాలం | | రాత్రి చదివి ఉదయానికి ముందు చనిపోతే స్వర్గంలో చేరుతాడు |
| 15 | يَا حَيُّ يَا قَيُّومُ بِرَحْمَتِكَ أَسْتَغِيثُ، أَصْلِحْ لِي شَأْنِي كُلَّهُ، وَلاَ تَكِلْنِي إِلَى نَفْسِي طَرْفَةَ عَيْنٍ | | |
| **యా హయ్యు యా ఖయ్యూం బిరహ్మతిక అస్తగీస్, అస్లిహ్ లీ షఅనీ కుల్లిహీ వలా తకిల్నీ ఇలా నఫ్సీ తర్ఫత ఐన్** ఓ సజీవుడా, విశ్వవ్యవస్థకు ఆధారభూతుడా! నీతోనే నేను మొరపెట్టుకుంటున్నాను. అందుకని నా ప్రతి కార్యాన్ని సజావుగా చేయి, కనురెప్ప కొట్టే అంత కూడా నన్ను నాకై అప్పగించకు | | | |
| సంఖ్య, సమయం | ఉదయం, సాయంకాలం | దాని లాభం | ప్రవక్త తమ ఫాతిమ రదియల్లాహు అన్హాకు దీని వసియ్యత్ చేశారు |
| 16 | اللَّهُمَّ عَافِنِي فِي بَدَنِي، اللَّهُمَّ عَافِنِي فِي سَمْعِي، اللَّهُمَّ عَافِنِي فِي بَصَرِي، لا إِلَهَ إِلاَّ أَنْتَ، اللَّهُمَّ إِنِّي أَعُوذُ بِكَ مِنَ الْكُفْرِ وَالْفَقْرِ، وَأَعُوذُ بِكَ مِنْ عَذَابِ الْقَبْرِ، لا إِلَهَ إِلاَّ أَنْتَ | | |
| అల్లాహుమ్మ ఆఫినీ ఫీ బదనీ అల్లాహుమ్మ ఆఫినీ ఫీ సమ్ఈ అల్లాహుమ్మ ఆఫినీ ఫీ బసరీ లాఇలాహ ఇల్లా అంత, అల్లాహుమ్మ ఇన్నీ అఊజుబిక మినల్ కుఫ్రి వల్ ఫక్రి వ అఊజు బిక మిన్ అజాబిల్ కబ్రి లాఇలాహ ఇల్లా అంత ఓ అల్లాహ్! నా శరీరంలో నాకు స్వస్థత ప్రసాదించు, ఓ అల్లాహ్! నా చెవిలో స్వస్థత ప్రసాదించు, ఓ అల్లాహ్! నా దృష్టిలో స్వస్థత ప్రసాదించు, నీవు తప్ప సత్య ఆరాధ్యుడు ఎవ్వడూ లేడు. ఓ అల్లాహ్! సత్యతిరస్కారం మరియు బీదరికం నుండి నీ శరణుకు వచ్చాను, ఓ అల్లాహ్! సమాధి శిక్ష నుండి నీ శరణులో వచ్చాను. నీవు తప్ప సత్య ఆరాధ్యుడు ఎవ్వడూ లేడు | | | |
| సంఖ్య, సమయం | 3 సార్లు ఉదయం, 3 సార్లు సాయంకాలం | దాని లాభం | ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ దుఆ చదివేవారు |
| 17 | اللهُمَّ إِنِي أَسْأَلُكَ العَفْوَ والعَافيةَ فِي الدنيا والآخرة، اللهُمَّ إِنِي أَسْأَلُكَ العَفْوَ والعَافيةَ فِي دِيْنِي ودُنْيَايَ، وأَهْلِي، ومَالِي، اللهُمَّ اسْتُرْ عَوْرَاتِي، وآمِنْ رَوْعَاتِي، اللهُمَّ احْفَظْنِي مِنْ بيْنِ يَدَيَّ، ومِنْ خَلْفِي، وعَنْ يَمِينِي، وعَنْ شِمَالِي، ومِنْ فَوْقِي، وأَعُوذُ بعَظَمَتكَ أَنْ أُغْتَالَ مِنْ تَحْتِي | | |
| అల్లాహుమ్మ ఇన్నీ అస్అలుకల్ అఫ్వ వల్ ఆఫియత ఫిద్దున్యా వల్ ఆఖిర, అల్లాహుమ్మ ఇన్నీ అస్అలుకల్ అఫ్వ వల్ ఆఫియత ఫీ దీనీ, వ దున్యాయ, వ అహ్లీ, వ మాలీ, అల్లాహుమ్మస్తుర్ ఔరాతీ, వ ఆమిన్ రౌఆతీ, అల్లాహుమ్మహ్ ఫజ్నీ మిన్ బైని యదయ్య వ మిన్ ఖల్ఫీ వ అన్ యమీనీ వ అన్ షిమాలీ వ మిన్ ఫౌకీ వ అఊజు బిఅజ్మతిక అన్ ఉగ్తాల మిన్ తహ్తీ ఓ అల్లాహ్! నేను నీతో ఇహపరాల క్షేమాన్ని కోరుతున్నాను, ఓ అల్లాహ్! నేను నీతో నా ధర్మం, ప్రపంచం, ఇల్లాలు, ఆస్తుల్లో మన్నింపు మరియు క్షేమాన్ని కోరుతున్నాను. ఓ అల్లాహ్! నా లోటుపోట్లను కప్పిఉంచు, నా భయాన్ని దూరం చేయి, ఓ అల్లాహ్! నన్ను నా ముందు నుండి, నా వెనక నుండి, నా కుడి, ఎడమ నుండి మరియు పై నుండి కాపాడు. నేను క్రింది నుండి కూడా ఏ కీడుకు గురి కాకుండా నీ ఔన్నత్యంతో నీ శరణులో వచ్చాను | | | |
| సంఖ్య, సమయం | ఉదయం, సాయంకాలం | దాని లాభం | పొద్దు, మాపు ప్రవక్త ఈ దుఆ వదిలేవారు కాదు |
| 18 | سُبْحَانَ اللهِ وبِحَمْدِهِ، عَدَدَ خَلْقِهِ، ورضَا نَفْسِهِ، وَزِنَةَ عَرْشِهِ ومِدَادَ كَلِمَاتِهِ | | |
| సుబ్హానల్లాహి వ బిహందిహీ అదద ఖల్కిహీ వ రిదా నఫ్సిహీ వ జినత అర్షిహీ వ మిదాద కలిమాతిహ్ అల్లాహ్ స్తోత్రంతో పాటు ఆయన పవిత్రతను కొనియాడుతున్నాను, ఆయన సృష్టి పరిమాణంలో, ఆయనకు ఇష్టమైనంత, ఆయన సింహాసనమంత బరువులో మరియు ఆయన పవిత్ర వచనాలు వ్రాయబడే సిరా అంత పరిమాణంలో | | | |
| సంఖ్య, సమయం | 3 సార్లు ఉదయం | దాని లాభం | ఫజ్ర్ నుండి పొద్దెక్కే వరకు జిక్ర్ కొరకు కూర్చున్నంత పుణ్యం |

# మహా ఘనత గల వాక్యాలు, కర్మలు

| నం | ఘనతగల వాక్యం లేదా కర్మ | దాని పుణ్యం, ప్రవక్త సల్లల్లాహు అలైహి వస్లలం వచనాలలో: |
|---|---|---|
| 1 | లాఇలాహ ఇల్లల్లాహు వహ్ దహూ లాషరీక లహూ లహుల్ ముల్కు వలహుల్ హందు వహువ అలా కుల్లి షైఇన్ ఖదీర్ | ఎవరు ఈ దుఆ రోజుకు 100 సార్లు చదువుతారో అతనికి పది బానిసలను విడుదల చేసినంత పుణ్యం లభిస్తుంది, 100 పుణ్యాలు వ్రాయబడతాయి, 100 పాపాలు తొలగించబడతాయి, సాయంకాలం వరకు షైతాన్ నుండి రక్షింపబడతాడు, అతనికంటే ఎక్కువ చదివినవాడు తప్ప మరెవ్వడూ అతనికంటే ఉత్తముడు కాడు. (బుఖారి 6403, ముస్లిం 2691). |
| 2 | సుబ్ హానల్లాహిల్ అజీం వబిహందిహీ | ఇది ఒక్కసారి పలికిన వారి కొరకు స్వర్గంలో ఒక్క ఖర్జూరపు చెట్టు నాట బడుతుంది |
| 3 | సుబ్ హానల్లాహి వబిహందిహీ సుబ్ హానల్లాహిల్ అజీం | సుబ్ హానల్లాహి వబిహందిహీ 100 సార్లు చదివిన వారి పాపాలు సముద్రపు నురుగంత ఉన్నా మన్నించబడును, అతని కంటే ఉత్తమ ఆచరణ ప్రళయదినాన మరెవ్వడూ తీసుకురాలేడు కేవలం అతని మాదిరిగా లేదా ఎక్కువ చదివిన వ్యక్తి తప్ప. సుబ్ హానల్లాహి వబిహందిహీ సుబ్ హానల్లాహిల్ అజీం; ఈ రెండు పదాలు నాలుకపై చాలా తేలిక, త్రాసులో చాలా బరువు గలవి & రహ్మాన్ కు చాలా ప్రియమైనవి |
| 4 | లాహౌల వలాఖువ్వత ఇల్లా బిల్లాహ్ | స్వర్గపు కోశాల్లో ఓ కోశం నీకు తెలుపనా అని ప్రవక్త అన్నప్పుడు తెలుపండి అని సహచరుడన్నారు, అప్పుడు ప్రవక్త చెప్పారు: లాహౌల వలా ఖువ్వత ఇల్లా బిల్లాహ్ |
| 5 | స్వర్గం కోరడం నరకం నుండి రక్షణ అడగడం | ఎవరు అల్లాహ్ తో స్వర్గం కావాలని 3 సార్లు అడుగుతారో స్వర్గం అంటుంది: అల్లాహ్! ఇతనిని స్వర్గంలో ప్రవేశింపచేయి, మరెవరు 3 సార్లు నరకం నుండి శరణు కోరుతారో, నరకం అంటుంది: అల్లాహ్! ఇతనిని నరకం నుండి రక్షణించు. |
| 6 | సమావేశాల పరిహారం | ఎవరైనా ఏదైనా సమావేశంలో కూర్చుని, అతను ఆ సమావేశం నుండి లేవక ముందు సుబ్ హానకల్లాహుమ్మ వబిహందిక అష్ హదు అల్లాఇలాహ ఇల్లా అంత అస్తగ్ఫిరుక వఅతూబు ఇలైక చదువుతారో, ఆ సమావేశంలో జరిగిన సంభాషణలోని అతని తప్పిదాలు, పొరపాట్లు మన్నించబడుతాయి. |
| 7 | సూర కహఫ్ లోని ఆయతులు కంఠస్తం చేయుట | ఎవరు సూర కహఫ్ లోని 10 ఆయతులు కంఠస్తం చేస్తాడో దజ్జాల్ నుండి రక్షణ పొందుతాడు. |
| 8 | ప్రవక్తపై దరూద్ చదువుట | ఎవరు నాపై ఒకసారి దరూద్ చదువుతారో, అల్లాహ్, అతనిపై పది శుభాలు కురిపిస్తడు, పది పాపాల్ని తుడిచి వేస్తాడు, పది స్థానాలను పెంచుతాడు. |
| 9 | ఖుర్ఆన్ సూరాలు, ఆయతులు పఠించుట | "ఎవరు రేయింబవళ్ళలో 50 ఆయతులు చదువుతారో అతను అలక్ష్యపరుల్లో వ్రాయబడడు, 100 ఆయతులు చదివితే విధేయుల్లో వ్రాయబడతాడు, 200 ఆయతులు చదివితే ప్రళయదినాన ఖుర్ఆన్ అతని పట్ల వివాదానికి దిగదు, 500 ఆయతులు చదివితే అనేకానేక పుణ్యాలు వ్రాయబడును". "ఖుల్ హువల్లాహు అహద్ సూరా ఖుర్ఆన్ 3వ భాగం". |
| 10 | ముఅజ్జిన్ యొక్క పుణ్యం | "ముఅజ్జిన్ యొక్క శబ్దం ఎంత దూరం వరకు జిన్నాతులు, మానవులు మరే వస్తువు విన్నా ప్రళయదినాన సాక్షి పలుకుతారు". "ప్రళయదినాన ముఅజ్జినుల మెడలు మిగతా వారికంటే పొడవుగా ఉంటాయి". |

| | | |
|---|---|---|
| 11 | **అజాన్ సమాధానం పలుకుట, ఆ తర్వాత దుఆ చదువుట** | అజాన్ విని (సమాధానం పలికి) ఆ తర్వాత అల్లాహుమ్మ రబ్బ హాజిహిద్దఅ'వతిత్ తామ్మతి వస్సలాతిల్ ఖాఇమతి ఆతి ముహమ్మదనిల్ వసీలత వల్ ఫజీలత వబ్అస్హు ముఖామమ్ మహ్మూద నిల్లజీ వఅత్తహ్ చదువుతారో అతని కొరకు నా సిఫారసు లభిస్తుంది. |
| 12 | **సంపూర్ణంగా వుజూ చేయుట** | ఎవరు సంపూర్ణంగా మంచి విధంగా వుజూ చేస్తారో అతని శరీరం నుండి అతని పాపాలు దూరం అవుతాయి చివరికి అతని గోళ్ళ క్రింది నుండి వెళ్ళిపోతాయి. |
| 13 | **వుజూ తర్వాత దుఆ** | మీలో ఎవరైనా పూర్తిగా వుజూ చేసి, అష్ హదు అల్లాఇలాహ ఇల్లల్లాహు వఅన్న ముహమ్మదన్ అబ్దుల్లాహి వరసూలుహ్ చదువుతాడో అతని కొరకు స్వర్గపు ఎనిమిది ద్వారాలు తెరువ బడతాయి, వాటిలోని ఏ ద్వారం గుండా ప్రవేశించినా ప్రవేశించవచ్చు. |
| 14 | **వుజూ తర్వాత 2 రకాతులు చేయుట** | ఎవరైనా మంచిగా వుజూ చేసి నిలబడి తన ముఖము మరియు హృదయ ఏకాగ్రతతో రెండు రకాతులు చేస్తాడో అతని కొరకు స్వర్గంవిధితమే. |
| 15 | **అధిక అడుగులు వేసి మస్జిద్ కు వెళ్ళుట** | ఎవరు జమాఅతు(తో నమాజు కొరకు) మస్జిదుకు వెళ్తాడో, అతడు వచ్చేటప్పుడు పోయే టప్పుడు ఒక్కో అడుగు పాపాన్ని తుడిచేస్తే మరో అడుగు పుణ్యం వ్రాయిస్తుంది. |
| 16 | **జుమా నమాజు కొరకు సంసిద్ధులగుట శీఘ్రముగా వెళ్ళుట** | ఎవరు జుమా రోజు మంచి విధంగా స్నానం చేసి, చేయించి, త్వరగా, శీఘ్రముగా, పయనమవకుండా నడచి వెళ్తారో ఇమాంకు దగ్గరగా ఉండి ఏ వృధా కార్యం చేయకుండా శ్రద్ధగా ఖుత్బ వింటాడో అతను వేసే ప్రతి అడుగుకు బదులుగా ఒక సంవత్సరం ఉపవాసాలు, తహజ్జుద్ నమాజులు చేస్తూ ఉండే పుణ్యం లభిస్తుంది". |
| 17 | **తక్బీరె తహ్రీమ పొందడం** | ఎవరు అల్లాహ్ కొరకు 40 రోజులు తొలి తక్బీర్ పొందుతూ జమాఅతుతో నమాజు చేస్తాడో అతను రెండు రకాల విముక్తి పొందుతాడు; ఒకటి నరకం నుండి రెండవది నిఫాఖ్ నుండి. |
| 18 | **ఫర్జ్ నమాజు జమాఅతుతో చేయుట** | జమాఅతుతో చేసే నమాజు ఒంటరిగా చేసే నమాజు కంటే 27 రెట్లు ఎక్కువ ఘనత గలది |
| 19 | **ఇషా, ఫజ్ర్ జమాఅతుతో చేయుట** | ఇషా నమాజు జమాఅతుతో చేయు వ్యక్తి అర్ధ రాత్రి తహజ్జుద్ చేసినట్లు మరెవరు ఫజ్ర్ నమాజు జమాఅతుతో చేశారో అతను రాత్రంతా తహజ్జుద్ చేసినట్లు. |
| 20 | **మొదటి పంక్తిలో నిలబడుట** | ప్రజలకు అజాన్ ఇవ్వడం మరియు మొదటి పంక్తిలో నిలబడే ఘనత తెలిసినట్లైతే అందుకై చీటి వేయనిదే స్థలం దొరకదని తెలిస్తే తప్పక చీటి వేసేవారు. |
| 21 | **సున్నతె ముఅక్కద పాబందీ** | ఎవరు ప్రతి రోజూ ఫర్జ్ నమాజు కాకుండా పన్నెండు రకాతుల నఫిల్ నమాజు అల్లాహ్ కొరకు చేస్తాడో అతని కోసం స్వర్గంలో ఒక ఇల్లు నిర్మించబడుతుంది. జొహ్ర కు ముందు 4, ఆ తర్వాత 2, మగ్రిబ్ తర్వాత 2, ఇషా తర్వాత 2 మరియు ఫజ్ర్ కు ముందు 2. |
| 22 | **నమాజులు అధికంగా, గుప్తంగా చేయుటకు కాంక్షించుట** | నీవు అధికంగా సజ్దా (నమాజు) లు చేస్తూ ఉండు, ఎందుకనగా నీవు చేస్తున్న ప్రతి సజ్దాకు బదులుగా అల్లాహ్ నీ స్థాయిని పెంచుతాడు, నీ పాపాన్ని తుడిచి వేస్తాడు |

| | | |
|---|---|---|
| 23 | **ఫజ్ర్ కు ముందు సున్నతి ముఅక్కద & ఫజ్ర్ నమాజ్** | "ఫజ్ర్ కు ముందు రెండు రకాతులు ప్రపంచం మరియు దానిలో ఉన్న సమస్తము కంటే ఉత్తమం". "ఎవరు ఫజ్ర్ నమాజు చేశాడో అతడు అల్లాహ్ రక్షణలో ఉన్నట్లే. |
| 24 | **జుహా (చాష్త్) నమాజ్** | ప్రతి ఉదయం మీలో ప్రతి వ్యక్తి తన అవయవాలకు బదులుగా సదఖ చేసుకోవాలి; ఒకసారి సుబ్ హానల్లాహ్ పలకటం ఒక సదఖ, అల్ హందులిల్లాహ్ పలకటం ఒక సదఖ, లాఇలాహ ఇల్లల్లాహ్ పలకటం సదఖ, అల్లాహు అక్బర్ పలకటం సదఖ, మంచిని ఆదేశించడం సదఖ, చెడును వారించడం సదఖ, వీటన్నటికి బదులుగా నమాజు దుహా రెండు రకాతులు సరిపోవును. |
| 25 | **నమాజు చేసుకున్న చోట కూర్చొండి జిక్ర్ చేయుట** | మీలో ఎవరైనా తాను నమాజు చేసుకున్న చోట ఎంత సేపు కూర్చుంటే, అంత సేపు దైవదూతలు దుఆ చేస్తూ ఉంటారుః ఓ అల్లాహ్ ఇతన్ని మన్నించు, ఇతన్ని కరుణించు |
| 26 | **ఫజ్ర్ నమాజు జమాఅతు తో చేసి సుర్యోదయం వరకు అల్లాహ్ జిక్ర్ చేసి 2 రకాతులు పూర్తి చేయడం** | ఎవరు జమాఅతులో ఫజ్ర్ నమాజు చేసి, అదే చోట అల్లాహ్ జిక్ర్ చేసుకుంటూ ఉండి, సూర్యోదయం తర్వాత రెండు రకాతుల నమాజు చేసుకుంటే అతనికి ఒక హజ్ మరియు ఉమ్రహ్ యొక్క సంపూర్ణ పుణ్యం లభిస్తుంది. |
| 27 | **రాత్రి మేల్కొన్నప్పుడు స్వయంగా నమాజు చేసుకొని భార్య/భర్తను మేల్కొల్పాలి** | ఎవరైనా రాత్రి మేల్కొని తమ భార్యను మేల్కొలిపి ఇద్దరూ కలసి రెండు రకాతుల నమాజు పూర్తి చేస్తే, వారిద్దరూ అల్లాహ్ ను అధికంగా స్మరించే స్త్రీపురుషుల్లో లిఖించబడతారు |
| 28 | **తహజ్జుద్ నమాజు చేసే నియ్యత్ చేసుకొని పడుకున్నాక గాఢ నిద్రలో ఉండి లేవలేకపోతే** | ఎవరైనా రాత్రి గాఢ నిద్రలో ఉండి మేల్కొనక తహజ్జుద్ నమాజు చేయలేకపోతే అతని నియ్యత్ వలన అల్లాహ్ అతనికి నమాజు చేసిన పుణ్యం ప్రసాదిస్తాడు అతని నిద్ర అతని కొరకు సదఖ అవుతుంది |
| 29 | **ఎవరు బాజారులో ప్రవిశించునప్పుడు ఈ దుఆ చదువుతారో** | లాఇలాహ ఇల్లల్లాహు వహ్ దహూ లా షరీక లహూ లహుల్ ముల్కు వలహుల్ హందు వహువ అలా కుల్లి షైఇన్ ఖదీర్. అల్లాహ్ అతని కొరకు 10 లక్షల పుణ్యాలు వ్రాస్తాడు, 10 లక్షల పాపాలు తుడిచివేస్తాడు, 10 లక్షల స్థానాలు పెంచుతాడు |
| 30 | **సుబ్ హానల్లాహ్, అల్ హందులిల్లాహ్, అల్లాహ్ అక్బర్ 33, 33 సార్లు, ఒకసారి లాఇలాహ ఇల్లల్లాహ్ చదవాలి ప్రతి ఫర్జ్ నమాజు తర్వాత** | ప్రతి నమాజు తర్వాత 33 సార్లు సుబ్ హానల్లాహ్, 33 సార్లు అల్ హందులిల్లాహ్, 33 సార్లు అల్లాహు అక్బర్ అనాలి, ఇవి 99 అయినాయి, లాఇలాహ ఇల్లల్లాహు వహ్ దహూ లా షరీక లహూ లహుల్ ముల్కు వలహుల్ హందు వహువ అలా కుల్లి షైఇన్ ఖదీర్ అని 100 పూర్తి చేయాలి, అప్పుడు అతని పాపాలు మన్నించబడతాయి అవి సముద్రపు నురుగంత ఉన్నా సరే. |
| 31 | **ప్రతి ఫర్జ్ నమాజు తర్వాత ఆయతుల్ కుర్సీ చదవడం** | ఎవరు ప్రతి ఫర్జ్ నమాజు తర్వాత ఆయతుల్ కుర్సీ చదువుతారో అతని స్వర్గం ప్రవేశానికి అతని చావు మాత్రమే అడ్డు ఉంది. |
| 32 | **రోగిని పరామర్శించడం** | ఎవరైనా ఉదయం ఓ రోగిని పరామర్శిస్తే సాయంత్రం వరకు 70 వేల మంది దైవదూతలు అతని కొరకు దుఆ చేస్తూ ఉంటారు, సాయంత్రం పరామర్శిస్తే ఉదయం వరకు 70 వేల దైవదూతలు దుఆ చేస్తారు ఇంకా అతను పరామర్శించే వరకు స్వర్గపు ఫలాలు కోస్తున్నట్లే |

| | | |
|---|---|---|
| 33 | ఏదైనా ఆపదకు గుర్రైనవారిని చూసి దుఆ | ఎవర్రైనా ఏద్దైనా పరీక్షకు గుర్రైనవారిని చూసి అల్ హందులిల్లాహిల్లజీ ఆఫానీ మిమ్మబ్తలాక బిహీ వఫజ్జలనీ అలా కసీరిమ్ మిమ్మన్ ఖలక తఫ్ జీలా చదివితే ఆ ఆపద అతనికి రాదు |
| 34 | కష్టం, ఆపదలో ఉన్నవారికి సంతాపం తెలుపడం | "ఎవరు కష్టం, ఆపదలో ఉన్నవారికి సంతాపం తెలుపుతారో అతనికి వారికి సమానమైన పుణ్యం లభించును". "ఏ విశ్వాసి తన సోదరునికి సంతాపం తెలుపుతాడో అల్లాహ్ అతనికి హుల్లతుల్ కరామ (గౌరవప్రదమైన వస్త్రం) ధరింపజేస్తాడు". |
| 35 | జనాజ నమాజు చేయుట, శవం వెంట ఖబ్రస్తాన్ వెళ్ళుట | ఎవరు జనాజలో పాల్గొని కేవలం జనాజ నమాజు చేస్తే ఒక ఖీరాత్, మరెవరు ఆ తర్వాత ఖననం అయ్యే వరకు ఉంటాడో అతనికి రెండు ఖీరాతులు. ఖీరాతులంటేమిటి అని అడిగినప్పుడు రెండు పెద్ద పర్వతాలకు సమానమైన పుణ్యం అని చెప్పారు. ఇబ్ను ఉమర్ కు ఈ విషయం తెలిసినప్పుడు అనేక ఖీరాతుల పుణ్యాన్ని కోల్పోయాం అని బాధ పడ్డారు. |
| 36 | అల్లాహ్ కొరకు మస్జిద్ నిర్మించుట | ఎవరు అల్లాహ్ కొరకు మస్జిద్ నిర్మిస్తారో అది sand grouse పక్షి యొక్క గూడు అంతచిన్నదైనా సరే అల్లాహ్ అతని కొరకు స్వర్గంలో ఇల్లు నిర్మిస్తాడు. |
| 37 | ఖర్చు పెట్టుట | ప్రతి ఉదయం ఇద్దరు దైవదూతలు దిగి వచ్చి ఒకడంటాడు: ఓ అల్లాహ్ ఖర్చు పెట్టే వారికి ఇంకా ప్రసాదించు. మరొకడంటాడు: ఓ అల్లాహ్ ఖర్చు చేయని వారికి నష్టం చేకూర్చు. |
| 38 | సదఖ (దానధర్మం) | "ఒక దిర్హమ్ లక్ష దిర్హములపై గెలుపొందినది. ప్రవక్తా! అదెలా అని వారడిగారు, ప్రవక్త చెప్పారు: ఒక వ్యక్తి వద్ద రెండే రెండు దిర్హములున్నాయి, అతడు ఆ రెండిటిలో ఒక్కటి దానం చేశాడు, మరొక వ్యక్తి తన ధన భండారం వైపుకు వెళ్ళి అందులో నుండి ఓ లక్ష తీసి దానం చేశాడు". "ఎవరైనా ముస్లిం ఏదైనా చెట్టు నాటుతే లేదా పొలం దున్నుతే అందులో నుండి తినే పక్షులు, మానవులు, క్రిమికీటకాల వలన అది కూడా సదఖా. |
| 39 | వడ్డీ లేకుండా అప్పు ఇవ్వడం | ఏ ముస్లిం మరో ముస్లింకు రెండు సార్లు అప్పు ఇస్తాడో అతనికి ఒక్క సారి సదఖ చేసినంత పుణ్యం లభిస్తుంది. |
| 40 | అప్పు తీర్చలేని వ్యక్తికి వ్యవధినివ్వడం | అప్పు తీర్చడం కష్టంగా ఉన్న వ్యక్తికి వ్యవధినిచ్చువాడు ప్రతి రోజుకు బదులుగా అప్పు ఇచ్చినంత సదఖ చేసిన పుణ్యం పొందుతాడు, ఇది అప్పు తీర్చే సమయం రాక ముందు వరకు, అదే సమయం వచ్చాక అతను తీర్చలేక పోయినందుకు మరోసారి వ్యవధినిస్తే ప్రతి రోజుకు బదులుగా రెండింతలు సదఖ చేసినంత పుణ్యం పొందుతాడు. |
| 41 | అల్లాహ్ మార్గంలో ఒకరోజు ఉపవాసం | ఎవరు అల్లాహ్ మార్గంలో (అల్లాహ్ కొరకు) ఒకరోజు ఉపవాసం ఉన్నాడో అల్లాహ్ అతని ముఖం నుండి 70 సంవత్సరాల కొరకు నరకాగ్నిని దూరం చేస్తాడు. |
| 42 | ప్రతి నెల 3రోజులు మరియు అరఫా రోజు, ఆషూరా రోజు ఉపవాసాలు పాటించడం | "ప్రతి నెల 3 రోజుల ఉపవాసాలు పాటించడం సంవత్సరమంతా ఉపవాసమున్నట్లు". "అరఫా రోజు ఉపవాసం గురించి ప్రశ్నించినప్పుడు గత మరియు వచ్చే రెండు సంవత్సరాల (చిన్న) పాపాలకు పరిహారం అని ప్రవక్త చెప్పారు". "ఆషూరా రోజు ఉపవాసం గురించి ప్రశ్నించినప్పుడు గత ఒక సంవత్సరం పాపములు మన్నించబడతాయని చెప్పారు. |

| | | |
|---|---|---|
| 43 | **షవ్వాల్ ఆరు రోజుల ఉపవాసాలు** | ఎవరు రమజాను మాసమెల్లా ఉపవాసముండి షవ్వాల్ ఆరు రోజుల ఉపవాసాలు పాటిస్తూ ఉంటాడో అతను సంవత్సరం మొత్తం ఉపవాసమున్నట్లు. |
| 44 | **ఇమాంతో తరావీహ్ నమాజు చేయుట అతను ముగించే వరకు** | మనిషి ఇమాంతో (తరావీహ్) నమాజు చేస్తూ అతనితో ముగిస్తే అతనికి రాత్రంతా ఖియాం చేస్తున్న పుణ్యం లభిస్తుంది. |
| 45 | **రమజానులో ఉమ్రహ్ చేయుట** | "రమజానులో ఉమ్రహ్ చేయుట హజ్ చేసినంత సమానం లేదా నాతో హజ్ చేసినంత సమానం".ఎవరు కాబా యొక్క ఏడు చక్కర్లు పూర్తి చేసి, రెండు రకాతుల నమాజు చేస్తాడో అతను ఒక బానిసను విడుదల చేసినట్లు". |
| 46 | **హజ్ మబ్రూర్** | "ఎవరు హజ్ చేస్తాడో అందులో ఏలాంటి అశ్లీలానికి పాల్పడడో, పాప కార్యం చేయడో అతను తన తల్లి గర్భం నుండి పుట్టిన స్థితిలో (పాపాలకు అతీతంగ) హజ్ నుండి తిరిగి వస్తాడు". హజ్ మబ్రూర్ యొక్క ప్రతిఫలం స్వర్గం తప్ప మరేదీ లేదు. |
| 47 | **జిల్ హిజ్జ తొలి దశలో సత్కార్యాలు చేయుట** | ఈ పది రోజుల్లోని సత్కర్మలు అల్లాహ్ వద్ద ఇతర రోజుల సత్కర్మల కంటే అతిగా ప్రియమైనవి. అల్లాహ్ మార్గంలో జిహాద్ కూడానా ప్రవక్తా? అని అడిగారు, ప్రవక్త చెప్పారు: ఆ పది రోజుల్లోని సత్కర్మలు ఇతర రోజుల్లో చేసే అల్లాహ్ మార్గంలో జిహాద్ కంటే ఎక్కువ ప్రియమైనవి, కాని తన ధనప్రాణాలతో సహా జిహాద్ కు వెళ్ళి ఏ దానితో తిరిగి రాని వ్యక్తి విషయం వేరు. |
| 49 | **ధర్మవేత్త (ఆలిం సాబ్) యొక్క పుణ్యం** | "మీలోని అథమునిపై నా ఘనత ఉన్నట్లు ఆలిం ఘనత ఆబిద్ పై ఉంది". "నిశ్చయంగా అల్లాహ్ ప్రశంసిస్తాడు మరియు భూమ్యాకాశవాసులు చివరికి చీమ తన బిలములో మరియు చేపలు ప్రజలకు మంచిని బోధించేవారి కొరకు దుఆ చేస్తారు. |
| 50 | **నిజహృదయంతో అమరగతి పొందాలని కోరడం** | నిజహృదయంతో తాను అమరగతి పొందాలని అల్లాహ్ ను వేడుకున్నవాడిని, అతను తన పడకపై మరణించినప్పటికీ అల్లాహ్ అతడిని అమరగతుల స్థానాలకు చేరుస్తాడు. |
| 51 | **అల్లాహ్ భయంతో యేడ్చుట మరియు ఆయన మార్గంలో కాపలకాయుట** | రెండు కళ్ళకు నరకాగ్ని తాకదు;అల్లాహ్ భయంతో కన్నీరు కార్చిన కళ్ళు, అల్లాహ్ మర్గంలో రాత్రంతా పహరా కాస్తున్న కళ్ళు. |
| 52 | **అల్లాహ్ పై నమ్మకం పెట్టుకొని వాతలు పెట్టుట, మంత్రం చేయించక పోవుట మరియు అపశకునాలను వదలుకొనుట** | ప్రవక్తకు స్వప్నలో గత జాతులను చూపించడం జరిగింది, వారిలో తమ అనుచరసంఘాన్ని చూశారు, వారిలో 70 వేల మంది ఏలాంటి లెక్క, శిక్ష లేకుండా స్వర్గంలో చేరుతారు, వారు; చికిత్స కొరకు కాల్చనివారు, మంత్రం చేయండని కోరనివారు, అపశకునాలు పాటించనివారు, కేవలం తమ ప్రభువుపై విశ్వాసం, నమ్మకం పెట్టుకునేవారు. |
| 53 | **పసిపిల్లలు చనిపోయిన తల్లదండ్రులకు పుణ్యం** | ఏ ముస్లిం యొక్క ముగ్గురు సంతానం ప్రాజ్ఞ వయస్సుకు చేరక ముందే చనిపోతారో అల్లాహ్ తన దయ, కరుణతో వారితో పాటు వీరిని (తల్లిదండ్రిని) స్వర్గంలో చేర్చుతాడు |

| | | |
|---|---|---|
| 54 | కళ్ళు లేనివారు సహనం వహిస్తే | అల్లాహ్ ఇలా చెప్పాడు: నేను నా దాసునికి ప్రియమైన రెండు (కళ్ళ) ద్వారా పరీక్షించినప్పుడు అతను సహనం వహిస్తే వాటికి బదులుగా అతనికి స్వర్గం ప్రసాదిస్తాను. |
| 55 | అల్లాహ్ భయంతో ఏదైనా పాపం వదలుట | ఎవరైనా అల్లాహ్ భయంతో పాపం విడనాడుతే అల్లాహ్ అతనికి మంచిని ప్రసాదిస్తాడు |
| 56 | నాలుక, మర్మాంగమును కాపాడుకొనుట | తన రెండు దౌడల మధ్య మరియు తోడల మధ్య ఉన్నదాని గురించి నాకు పూచి ఇచ్చేవానికి నేను స్వర్గపు పూచి ఇస్తాను. |
| 57 | ఇంట్లో ప్రవేశిస్తూ, భోజనం చేస్తూ అల్లాహ్ నామ స్మరణ చేయుట | ఎవరైనా తన ఇంట్లో ప్రవేశిస్తూ మరియు భోజనం చేస్తూ అల్లాహ్ నామాన్ని స్మరిస్తాడో షైతాన్ తన అనుయాయులతో అంటాడు ఇక్కడ మీకు ఉండటానిక స్థలం లేదు, తినడానికి తిండి లేదు. ఇంట్లో ప్రవేశిస్తూ అల్లాహ్ నామాన్ని స్మరించకుంటే మీకు ఉండడానికి స్థలం లభించినది అని షైతాన్ అంటాడు. తినునప్పుడు అల్లాహ్ నామాన్ని స్మరించకుంటే స్థలం మరియు తిండి రెండూ లభించినాయి అని అంటాడు. |
| 58 | తిన్న తర్వాత మరియు వస్త్రం ధరించునప్పుడు ఈ దుఆ చదవండి | ఎవరైనా తిన్న తర్వాత అల్ హందులిల్లాహిల్లజీ అత్అమనీ హాజా వరజఖనీహి మిన్ గైరి హౌలిమ్ మిన్నీ వలాఖువ్వహ్ చదువుతారో అతని (చిన్న) పాపాలు మన్నించబడతాయి. (భావం: అల్లాహ్ కే సర్వ స్తోత్రములు, ఆయనే నాకిది తినిపించాడు, నా ఏ స్తోమత లేకుండా నాకు ప్రసాదించాడు). |
| 59 | తన కష్టాన్ని తేలికవునట్లు చేసుకోటానికి చదవండి | ఫాతిమ రజియల్లాహు అన్హా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో ఒక పనిమనిషి కావాలని కోరింది, అప్పుడు ప్రవక్త ఆమెకు మరియు అలీ రజియల్లాహ అన్హుకు ఇలా తెలిపాడు: మీరిద్దరూ కోరినదానికంటే మరీ మేలైన ఒక విషయం మీకు తెలుపనా? మీరు పడుకోవడానికి మీ పడకలపై వచ్చినప్పుడు 34 సార్లు అల్లాహు అక్బర్ అనండి, 33 సార్లు సుబ్హానల్లాహ్ అనండి మరియు 33 సార్లు అల్ హందులిల్లాహ్ అనండి. ఇవి మీ కొరకు పనిమనిషి కంటే మేలైనవి. |
| 60 | సంభోగానికి ముందు దుఆ | మీలో ఎవరైనా తమ భార్యతో కలవాలనుకున్నప్పుడు బిస్మిల్లాహి అల్లాహుమ్మ జన్నిబ్నష్ షైతాన వజన్నిబిష్ షైతాన మా రజఖ్ తనా చదవాలి, ఈ కలయిక వల్ల అల్లాహ్ సంతానం గనక వ్రాసి పెడితే ఆ సంతానాన్ని షైతాన్ ఎన్నటికీ ఏ నష్టం చేకూర్చలేడు |
| 61 | భార్య భర్తను సంతోషంగా ఉంచుట | "ఏ భార్య ఐదు పూటల నమాజు చేస్తుందో, రమజాను మాసములో ఉపవాసముంటుందో, తన శీలం కాపాడుకుంటుందో మరియు తన భర్తకు విధేయురాలుగా ఉంటుందో నీకు ఇష్టమైన ద్వారం గుండా స్వర్గంలో ప్రవేశించు అన్న స్వేచ్ఛ ఆమెకు ఇవ్వబడుతుంది". "ఏ భార్య చనిపోయేటప్పుడు ఆమె భర్త ఆమెతో రాజిగా ఉంటాడో ఆమె స్వర్గంలో చేరుతుంది". |
| 62 | తల్లిదండ్రుల సేవ మరియు బంధువుల పట్ల సద్వర్తన | "తండ్రిని సంతోషపెడితే ప్రభువు సంతోషంగా ఉంటాడు". "ఎవరికి తన ఉపాధిలో వృద్ధి మరియు దీర్ఘఆయుష్షు కావాలని కోరిక ఉందో అతను తన బంధుత్వాలను కలుపుకోవాలి". |
| 63 | అనాథకు రక్షణ ఇవ్వడం | నేను మరియు అనాథల సంరక్షకులిద్దరం స్వర్గంలో ఈ విధంగా దగ్గర ఉంటాము అని ప్రవక్త తమ మధ్యవ్రేలు మరియు చూపుడును కలిపి చూపారు. |

| | | |
|---|---|---|
| 64 | సద్వర్తన | "నిశ్చయంగా విశ్వాసి తన సద్వర్తన వల్ల ఉపవాసముండే, తహజ్జుద్ చేస్తూ ఉండే వ్యక్తి లాంటి స్థానానికి చేరుకుంటాడు". "ఎవరు తన సద్వర్తనను ఉత్తమంగా తీర్చిదిద్దుకుంటారో వారి గురించి నేను ఉన్నత స్వర్గంలో ఒక గృహానికి జామినుగా ఉంటాను". |
| 65 | సృష్టిరాసులపై కనికరించుట | "నిశ్చయంగా అల్లాహ్ తన దాసుల్లో కరుణామయులైన వారిని కరుణిస్తాడు". "భువిలో ఉన్నవారిని మీరు కరుణించండి దివిలో ఉన్నవాడు మిమ్మల్ని కరుణిస్తాడు". |
| 66 | ముస్లిం కోసం మేలుకోరుట | తన కొరకు కోరినదే తన సోదరుల కొరకు కోరనంత వరకు మీలో ఎవ్వరూ విశ్వాసి కాజాలరు |
| 67 | సిగ్గు, లజ్జ | "సిగ్గు, లజ్జ మేలే చేకూర్చుతుంది". "ప్రవక్తల సున్నతులోని నాలుగు విషయాలు: సిగ్గు, సువాసన పూసుకోవడం, మిస్వాక్ చేయడం, వివాహం చేసుకోవడం. |
| 68 | సలాం చేయడంలో ముందుగా ఉండడం | ఒక వ్యక్తి ప్రవక్త వద్దకు వచ్చి అస్సలాము అలైకుం అన్నాడు, ప్రవక్త (సమాధానం పలికి) 10 అన్నాడు, మరో వ్యక్తి వచ్చి అస్సలాము అలైకుం వరహ్మతుల్లాహ్ అన్నాడు, ప్రవక్త 20 అన్నారు, ఇంకొక వ్యక్తి వచ్చి అస్సలాము అలైకుం వరహ్మతుల్లాహి వబరకాతుహు అన్నాడు, ప్రవక్త 30 అని అన్నారు. అంటే పుణ్యాలు అని భావం. |
| 69 | కలిసినప్పుడు ముసాఫహా చేయుట | ఇద్దరు ముస్లిములు కలుసుకున్నప్పుడు ముసాఫహా చేస్తే వారు విడిపోయే ముందు వారి పాపాలు మన్నించబడతాయి. |
| 70 | ముస్లిం పరువును కాపాడుట | ఎవరు తన సోదరుని పరువు మానాన్ని కాపాడటానికి ప్రయత్నం చేస్తాడో అల్లాహ్ అతనిని నరకాగ్ని నుండి దూరం చేస్తాడు. |
| 71 | సత్పురుషులను ప్రేమించుట వారి సాంగత్యంలో ఉండుట | "నీవు ప్రేమించేవారితో నీవు (ప్రళయదినాన) ఉంటావు". అనస్ రదియల్లాహు అన్హు అన్నారు: ప్రవక్తగారి ఈ మాటతో సంతోష పడినంత సహాబాలు మరే మాటతో సంతోషపడలేదు. |
| 72 | అల్లాహ్ కొరకు పరస్పరం అభిమానించుకొనుట | అల్లాహ్ ఇలా అన్నాడు: నా గౌరవ, ఔన్నత్యం దృష్ట్యా పరస్పరం ప్రేమించు కునే వారి కొరకు నూర్ మింబర్లు (కాంతివంతమైన పీఠములు) ఉన్నాయి, వాటిని చూసి ప్రవక్తలు, అమరవీరులు సయితం అబ్బురపడతారు. |
| 73 | ముస్లిం కొరకు దుఆ చేయుట | ఒక ముస్లిం తనకు దూరంగా ఉన్న ముస్లిం గురించి చేసే దుఆ అంగీకరింపబడును, అప్పుడు అతని వద్ద నియమింపబడిన దైవదూత అతను తన సోదరుని గురించి మేలు కోరుతూ దుఆ చేస్తున్నప్పుడు ఆమీన్ అంటూ నీకు కూడా ఇలాంటివే ప్రాప్తించుగాక అని అంటాడు. |
| 74 | విశ్వాస స్త్రీ పురుషుల కొరకు అల్లాహ్ తో క్షమాభిక్ష కోరుట | ఎవరు విశ్వాస స్త్రీపురుషుల కొరకు అల్లాహ్ క్షమాభిక్ష కోరుతాడో, అల్లాహ్ ప్రతి విశ్వాస స్త్రీ పురుషునికి బదులుగా ఇతనికి ఒక పుణ్యం వ్రాస్తాడు. |
| 75 | దారి నుండి కష్టం కలిగించే దానిని దూరం చేయడం | ప్రజలకు బాధకరంగా ఉన్న చెట్టును దారి మధ్య నుండి తీసి పారేసిన ఒక మనిషి స్వర్గంలో సంచరిస్తున్నది చూశాను, |

| | | |
|---|---|---|
| 76 | **జగడము, అబద్ధము వదలుకొనుట** | తాను సత్యం, ధర్మంపై ఉండి కూడా వివాదాన్ని ఉపసంహరించుకునే వ్యక్తికి స్వర్గ పరిసరాల్లో ఒక గృహాన్ని ఇప్పించేందుకు నేను పూచీ వహిస్తున్నాను. అలాగే పరిహాసానికయినా అబద్ధాలు పలకనివానికి నడి స్వర్గంలో ఒక గృహాన్ని ఇప్పించేందుకు. |
| 77 | **కోపాన్ని దిగమింగుట** | తన కోపాన్ని ఆచరణ రూపంలో తీసుకురాగలిగే శక్తి ఉండికూడా దానిని దిగమింగుతాడో అల్లాహ్ అలాంటి వ్యక్తిని ప్రళయదినాన ప్రజలందరి ముందు నుండి పిలిచి తనకిష్టమైన హూరెఐన్ ను ఎన్నుకునే స్వేచ్ఛ ప్రసాదిస్తాడు. |
| 78 | **మంచి లేదా చెడు సాక్ష్యమిచ్చుట** | మీరు ఎవరి గురించి మంచివాడని సాక్ష్యమిస్తారో అతను స్వర్గనివాసి. మీరు ఎవరి గురించి చెడ్డవాడని సాక్ష్యమిస్తారో అతను నరకవాసి. మీరు భూమిలో అల్లాహ్ సాక్ష్యులు. |
| 79 | **ముస్లిం ఆపదను దూరం చేయడం, కష్టాన్ని సులభం చేయడం, కప్పి ఉంచడం** | ఇహలోకంలో ఒక విశ్వాసికి ఎదురయ్యే కష్టాల్లో ఒక కష్టాన్ని ఎవరైతే దూరం చేస్తాడో, పరలోకంలో అతనికి ఎదురయ్యే కష్టాల్లో ఒక పెద్ద కష్టాన్ని అల్లాహ్ దూరం చేస్తాడు. ఎవరైతే ఋణగ్రస్తునికి వ్యవధి ఇస్తాడో, ఇహపరాల్లో అతడికి అల్లాహ్ సుఖసంపదలు నొసంగుతాడు. ఎవరైతే విశ్వాసి లోపాల్ని దాచి ఉంచుతాడో, ఇహపరాల్లో అతని దోషాలను అల్లాహ్ కప్పి పుచ్చుతాడు. |
| 80 | **పరలోకానికి ప్రాధాన్యత** | ఎవరి చింతనలో పరలోకం ఉంటుందో అల్లాహ్ అతని హృదయాన్ని నిరాపేక్షతో నింపుతాడు, అతని కార్యాలను చక్కదిద్దుతాడు, ప్రపంచం గత్యంతరం లేనట్లుగా అతని వెనక వస్తుంది |
| 81 | **న్యాయశీలి అయిన నాయకుడు, సద్యువకుడు, మస్జిదులతో సంబంధం, అల్లాహ్ కొరకు ప్రేమ** | అల్లాహ్ **అర్ష్** (సింహాసన) నీడ తప్ప మరెలాంటి నీడ లభించని (ప్రళయ)దినాన అల్లాహ్ ఏడు గుణాల వారిని తన నీడ పట్టున ఆశ్రయమిస్తాడు. వారిలో (1) న్యాయబద్ధంగా వ్యవహరించే పరిపాలకుడు. (2) తన యౌవన జీవితం అల్లాహ్ ఆరాధనలో గడిపిన యువకుడు. (3) మనసంతా మస్జిదులోనే ఉండేటటు వంటి వ్యక్తి. (4) కేవలం అల్లాహ్ ప్రసన్నత కోసం పరస్పర అభిమానించుకునే, అల్లాహ్ ప్రసన్నత కోసమే పరస్పరం కలుసు కొని విడిపోయే ఇద్దరు వ్యక్తులు. (5) అంతస్తు, అందచందాలు గల స్త్రీ అసభ్య కార్యానికి పిలిచినప్పుడు, తాను అల్లాహ్ కు భయపడు తున్నానంటూ ఆమె కోరికను తిరస్కరించిన వ్యక్తి. (6) కుడి చేత్తో ఇచ్చింది ఎడమ చేతికి సయితం తెలియనంత గోప్యంగా దానధర్మాలు చేసిన వ్యక్తి. (7) ఏకాంతంలో అల్లాహ్ ను తలచుకొని కంట తడి పెట్టే వ్యక్తి. |
| 82 | **ఇస్తిగ్ఫార్ (క్షమాభిక్ష కోరుట)** | ఎవరు ఇస్తిగ్ఫార్ తప్పనిసరిగా చేస్తూ ఉంటారో అల్లాహ్ ప్రతి ఇరకాటం నుండి అతడిని బైటికి తీసుకువస్తాడు, అన్నిరకాల బాధ నుండి కుశలం ప్రసాదిస్తాడు, అతను ఊహించని చోట నుండి ఉపాధిని ప్రసాదిస్తాడు. |

# నిషేధించబడిన మాటలు, కర్మలు

| నం | నిషేధించబడిన విషయం | ప్రవక్త సల్లల్లాహు అలైహి వస్లలం వచనాలలో: |
|---|---|---|
| 1 | ప్రజలు మెచ్చుకోవాలనే ఉద్దేశ్యంతో ఏ కార్యమైనా చేయటం | అల్లాహ్ ఇలా తెలిపాడు: సహవాసుల్లో అందరికన్నా ఎక్కువగా నేను షిర్క్కు అతీతుడిని, ఎవరైనా ఏదైనా కార్యం చేసి అందులో ఇతరులను నాతో భాగస్వామిని చేస్తే నేను అతడిని అతడి భాగస్వామిని వదిలేస్తాను. |
| 2 | బాహ్యం మంచిదిగా ఆంతర్యం చెడ్డదిగా | ప్రళయదినాన తిహామ తెల్లని కొండల్లాంటి సత్కార్యాలతో వచ్చే నా అనుచర సమాజంలోని కొందరు నాకు తెలుసు. అల్లాహ్ వారి సత్కార్యాలను దుమ్ము మాదిరిగా ఎగరవేస్తాడు". అప్పుడు 'ప్రవక్తా! వారెవరు? వారి గుణగణాలేమిటో స్పష్టంగా చెప్పండి, మాకు తెలియకుండానే మేము వారిలో అయిపోతామేమో?' అని సౌబాన్ విన్నవించుకోగా, ప్రవక్త ఇలా చెప్పారుః "వారు మీ సోదరులే, మీ దేశం, గ్రామంవారే మీ లాగ రాత్రి వేళ ఎక్కువగా ప్రార్థనలు చేస్తూ ఉండేవారే, కాని ఏకాంతంలో ఉన్నప్పుడు అల్లాహ్ నిశిద్ధతాలను ఉల్లంఘించేవారు |
| 3 | గర్వం | "ఎవరి హృదయంలో అణువంత గర్వం ఉందో అతను స్వర్గంలో ప్రవేశించడు". "ధర్మాన్ని, సత్యాన్ని కప్పిపుచ్చడం మరియు ప్రజలను చులకనగా చూడడమే గర్వం". |
| 4 | నడుం క్రింద కట్టే వస్త్రం చీల మండలానికి క్రింద ఉండడం | లుంగీ, పైజామా, ఖమీస్, షర్ట్ మరియు తలపాగను తగిన హద్దుకు మించి ధరించడం జరుగుతుంది, వీటిలో ఏ ఒకటి ఎవరైనా గర్వోద్దేశంతో ధరిస్తే అల్లాహ్ ప్రళయదినాన అతని వైపు చూడడు. (అహంకార ఉద్దేశం లేకున్నా చీలమండలానికి క్రిందికి ధరించడం నిషిద్ధం). |
| 5 | అసూయ | మీరు అసూయకు అతి దూరంగా ఉండండి, ఎందుకనగా అగ్ని కట్టెల్ని కాల్చినట్లు సత్కర్మల్ని తినేస్తుంది, లేదా ఎండుగడ్డిని కాల్చేసినట్లు అని మరో ఉల్లేఖనంలో ఉంది |
| 6 | వడ్డీ | "ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వడ్డీ తీసుకునేవారిని, ఇచ్చేవారందరిని శపించారు". "మనిషి తెలిసి తినే (తీసుకునే) ఒక దిర్హమ్ వడ్డీ 36 సార్ల వ్యభిచారం కంటే ఎక్కువ పాపం". |
| 7 | మత్తు సేవించుట | "మత్తుకు బానిస అయినవాడు, చేతబడిని విశ్వసించేవాడు మరియు బంధుత్వాలు తెంచుకునేవాడు స్వర్గంలో ప్రవేశించడు". "మత్తు సేవించినవాని 40 రోజుల నమాజు స్వీకరించబడదు |
| 8 | అబద్ధం | ప్రజలను నవ్వించటానికైనా అబద్ధం పలికేవానికి వినాశం ఉంది, వినాశం ఉంది, వినాశం ఉంది. |
| 9 | తప్పులెన్నడం | ఎవడు ఇతరుల ఇష్టం లేకుండా వారి మాటల్ని శ్రద్ధగా వినటానికి ప్రయత్నిస్తాడో ప్రళయదినాన అతని చెవిలో కరిగించిన సీసం పోయబడుతుంది. |
| 10 | బొమ్మలు గీయడం | "నిశ్చయంగా ప్రళయదినాన ప్రజల్లో అందరికంటే కఠిన శిక్ష బొమ్మలు గీసేవారికి ఉండును". "ఏ ఇంట్లో కుక్క మరియు బొమ్మలుస, ఫోటోలుంటాయో ఆ ఇంట్లో దైవదూతలు ప్రవేశించరు. |
| 11 | చాడీలు చెప్పడం | చాడీలు చెప్పేవాడు స్వర్గంలో ప్రవేశించడు. |
| 12 | పరోక్షనింద | పరోక్షనింద అంటేమిటో తెలుసా? అల్లాహ్ మరియు ఆయన ప్రవక్తకే బాగా తెలుసని సహచరు లన్నారు. ప్రవక్త చెప్పారు: నీ సోదరునికి ఇష్టం లేని విషయాన్ని |

| | | |
|---|---|---|
| | | ప్రస్తావించుట. వారడిగారు: నేను చెప్పే విషయం అతనిలో ఉంటే అది కూడా పరోక్షనిందేనా? అతనిలో ఉన్న విషయం నీవు చెబితేనే పరోక్షనింద, ఒకవేళ అతనిలో లేని విషయం చెబితే నీవు అతనిపై అపనింద మోపినవాడివి అవుతావు. |
| 13 | శపించుట | "విశ్వాసిని శపించుట అతన్ని హత్య చేయడంతో సమానం". "గాలిని శపించకు, అది తనకివ్వబడిన ఆదేశాన్ని పాలిస్తుంది, ఎవరైనా దేనినైనా శపించినప్పుడు అది దానికి అర్హత కలిగిలేనప్పుడు తిరిగి శపించినవాడిపై పడుతుంది". |
| 14 | గుట్టురట్టు చేయడం | భార్యభర్తలిద్దరు కాపురం జరుపుకొని పొద్దున లేచి ఇతరులకు చెప్పుకునేవారు, ప్రళయదినాన అల్లాహ్ వద్ద ప్రజల్లో అతి చెడ్డవారు. |
| 15 | అశ్లీలత | "ప్రళయదినాన అల్లాహ్ వద్ద ప్రజల్లో అతి చెడ్డవాడు; ఎవని అశ్లీలతకు భయపడి ప్రజలకు దూరంగా ఉంటారో అతడు". "మనిషి యొక్క అనేక పాపాలు నాలుక ద్వారా కలుగుతాయి". |
| 16 | ముస్లింను కాఫిర్ అని పిలవడం | ఎవరైనా తన ముస్లిం సోదరుడిని కాఫిర్ (అవిశ్వాసి) అని పిలిస్తే ఆ అవిశ్వాసం వారిద్దరిలో ఏ ఒక్కరిపైనైనా పడుతుంది, అంటే అతను కాఫిర్ కాకుంటే పలికేవాడే కాఫిర్ (అవిశ్వాసి) అవుతాడు. |
| 17 | తండ్రిని కాదని ఇతరులను తండ్రి అనుట | ఎవరైనా తన తండ్రి కాని వాడిని – అతను తన తండ్రి కాడని తెలిసి కూడా- తన కన్నతండ్రిగా సూచించుకుంటాడో అతని కొరకు స్వర్గం నిషిద్ధం. కన్న తండ్రిని తండ్రిగా అంగీకరించకపోవటం కుఫ్ర్ అవుతుంది, కనుక మీరు మీ తాతముత్తాతలకు విముఖులయిపోకండి. |
| 18 | ముస్లింను బెదిరించుట, భయకంపితులను చేయుట | "ఏ ముస్లిం మరో ముస్లింను భయకంపితులుగా చేయకూడదు". "ఎవరైతే తమ సోదరుని వైపు పదునైన వస్తువుతో సైగ చేసి చూపిస్తాడో, అతడు దానిని పడేసే వరకు దైవదూతలు అతడ్ని శపిస్తూ ఉంటారు". |
| 19 | ఇస్లామీయ దేశాల్లో ముఆహద్ ను హత్య చేయుట | ముఆహద్ ను అధర్మంగా హత్య చేసినవాడు స్వర్గపు సువాసన కూడా నోచుకోడు, స్వర్గపు సువాసన 100 సంవత్సరాల దూరము నుండి కూడా ఆస్వాదించవచ్చును. (ముఆహద్ అంటే ఇస్లామీయ ప్రభుత్వ రక్షణ పొందిన వ్యక్తి). |
| 20 | ఔలియా అల్లాహ్ తో శత్రుత్వం | అల్లాహ్ చెప్పాడుః నా వలీలతో శత్రుత్వం పాటించేవాడు నాతో యుద్ధానికి సిద్ధం కావాలి |
| 21 | మునాఫిక్ మరియు అపరాధులను సయ్యిద్ అనకూడదు | మునాఫికులను సయ్యిద్ (గౌరవనీయుడా) అనకండి, మీరు అతడ్ని సయ్యిద్ అంటే మీ ప్రభువును కోపానికి గురి చేసినట్లే |
| 22 | ప్రజలను మోసగించుట | అల్లాహ్ ఏ దాసునికి కొంత మంది బాధ్యతనిస్తాడో అతడు చనిపోయే వరకు వారి పట్ల మోసం చేసి (అంటే బాధ్యత నెరవేర్చకుండా) ఉంటే అతనిపై స్వర్గం నిషేధం. |
| 23 | జ్ఞానం లేకుండా ఫత్వా ఇవ్వడం | ఎవరికి జ్ఞానం లేకుండా ఫత్వా ఇవ్వడం జరిగిందో దాని పాపం ఫత్వా ఇచ్చిన వ్యక్తిపై పడును. |
| 24 | జుమా మరియు అస్ర్ నమాజు విడనాడడం | " ఎవరు 3 సార్లు జుమా నమాజు విడనాడుతారో అల్లాహ్ వారి హృదయాలపై ముద్ర వేస్తాడు". "అస్ర్ నమాజు విడనాడిన వ్యక్తి సర్వ కార్యాలు వ్యర్థమై పోతాయి". |
| 25 | నమాజు చేయుటలో బద్ధకం వహించుట మరియు దానిని విడనాడుట | "మన మధ్య మరియు వారి మధ్య ఉన్న భేదం నమాజు మాత్రమే, నమాజు విడనాడినవాడు అవిశ్వాసానికి పాల్పడినట్లే". "మనిషి మరియు షిర్క్, మధ్య వ్యత్యాసం నమాజును విడనాడడం". |

| | | |
|---|---|---|
| 26 | నమాజీ ముందు నుండి దాటుట | నమాజీ ముందు నుండి దాటే వ్యక్తి, అతనికి ఎంత పాపమవుతుందో తెలిసి ఉంటే అతను దాటుడుకంటే 40 వరకు నిలిచి ఉండడం ఎంతో ఉత్తమం. |
| 27 | నమాజీలకు బాధ కలిగించడం | ఉల్లి,వెల్లి తినివచ్చే వారు మా మస్జిదులను సమీపించకూడదు, ఎందుకనగా మానవులకు కష్టతరమైనవే దైవదూతలకు కూడా కష్టతరంగా ఉంటాయి. |
| 28 | భూమిని కాజేసుకొనుట | ఎవరైనా అన్యాయంగా ఒక జానెడు భూమి కబ్జా చేసుకుంటాడో అల్లాహ్ ప్రళయదినాన అతని మెడలో ఏడు భూముల పట్టా చేసి వేయబడుతుంది. |
| 29 | అల్లాహ్ కు కోపం తెప్పించే మాట | మనిషి ఎలాంటి ధ్యానం లేకుండా అల్లాహ్ కు కోపం తెప్పించే మాట మాట్లాడుతాడు అందువల్ల 70 సంవత్సరాల లోతుగల నరకంలో పడతాడు. |
| 30 | అల్లాహ్ జిక్ర్ కాకుండా వృధా మాటల్లో ఉండుట | అల్లాహ్ జిక్ర్ కాకుండా మీరు అధికంగా మాట్లాడకండి, అల్లాహ్ జిక్ర్ కాకుండా అధిక వృధా మాటలు హృదయపాశానికి కారణమవుతాయి. |
| 31 | వదురుబోతుతనం | వదరుబోతులు, పగలబడి మాట్లాడేవారు, లొడలొడా మాట్లాడేవారు ప్రళయదినాన నాకు అత్యంత అయిష్టులుగా, నాకు అందరికంటే దూరంలో ఉంటారు. |
| 32 | అల్లాహ్ జిక్ర్ పట్ల అలక్ష్యం చేయడం | ఎవరయినా ఒక సమావేశంలో కూర్చొని అల్లాహ్ ను స్మరించకుండా, తమ ప్రవక్తపై దరూద్ చదవకుండా లేచి వెళ్ళిపోతే, ఆ సమావేశం వారి పాలిట దుఃఖ దాయకంగా పరిణమిస్తుంది. అల్లాహ్ వారిని శిక్షించవచ్చు లేదా మన్నించనూవచ్చు. అది ఆయన ఇష్టం. |
| 33 | ముస్లింకు బాధకలిగితే సంబరపడడం | "నీ సోదరునికి బాధ కలిగిందని సంబరపడిపోకు, అల్లాహ్ అతని మీద దయజూపి నిన్ను పరీక్షకు గురిచేయగలడు". "ఎవరైతే ఒక ముస్లిం చేత జరిగిపోయిన పాపాన్ని బహిర్గతంచేసి రాద్ధాంతం చేస్తాడో అతను స్వయంగా ఆ పనికి పాల్పడి మరీ చస్తాడు". (షేఖ్ అల్బానీ ఈ హదీస్ జఈఫ్ అని చెప్పారు. జఈఫా 178). |
| 34 | ముస్లింలు మాటలు ఆపడం | ఏ ముస్లిం తన సోదరునితో మూడు రోజులకంటే ఎక్కువ మాట వదలకూడదు. మూడు రోజులకంటే ఎక్కువ మాట్లాడకుండా అదే స్థితిలో చనిపోయిన వ్యక్తి నరకంలో చేరుతాడు. |
| 35 | బహిరంగంగా పాపానికి పాల్పడుట | బహిరంగంగా పాపకార్యాలకు పాల్పడేవారు తప్ప నా అనుచర సమాజంలోని ప్రతి ఒక్కడూ క్షమార్హుడే. |
| 36 | దుష్ప్రవర్తన | వెనిగర్, తేనెను పాడు చేసినట్లు దుష్ప్రవర్తన సత్కర్మలను పాడు చేస్తుంది. |
| 37 | ఇచ్చిన బహుమతి తిరిగి తీసుకొనుట | "ఇచ్చిన బహుమానాన్ని తిరిగి తీసుకునేవాడు తన వాంతిని తిరిగి నాకే కుక్క లాంటివాడు". "ఎవరికైనా ఏదైనా బహుమానం లేదా పురస్కారం ఇచ్చి తిరిగి తీసుకోవడం ఏ మనిషికీ యోగ్యం లేదు". |
| 38 | పొరుగువారిపై అన్యాయం | పొరుగింటి స్త్రీతో వ్యభిచారం పరాయి 10 స్త్రీలతో వ్యభిచారం కంటే ఎక్కువ ఘోరమైనది, ఇంకా పొరుగువారింట్లో దొంగతనం పరాయి 10 ఇండ్లల్లో దొంగతనంకంటే మహాఘోరమైంది |

| | | |
|---|---|---|
| 39 | నిశిద్ధమైన వాటి వైపు చూడడం | ఆదం పుత్రుని నొసటి మీద ఎంతోకొంత వ్యభిచారం రాసి ఉంటుంది. అతను ఎలాగైనా దాన్ని పొంది తీరుతాడు. కళ్ళ వ్యభిచారం (పరస్త్రీని) చూడటం, చెవుల వ్యభిచారం (అశ్లీల మాటలు) వినటం, నాలుక వ్యభిచారం (అశ్లీల) మాటలు మాట్లాడడం, చేతి వ్యభిచారం (అధర్మ వస్తువుని) పట్టుకోవటం, కాళ్ళ వ్యభిచారం (చెడు పనికోసం) నడవటం. మనసు వాంఛిస్తుంది, కోరుకుంటుంది. మర్మాంగం దాని మాట వింటుంది లేదా తిరస్కరిస్తుంది. |
| 40 | పర స్త్రీని తాకడం, ముట్టుకోవడం | ధర్మసమ్మతం కాని స్త్రీని తాకడం కన్నా "ఇనుప కడ్డీతో మనిషి తలపై కొట్టబడటం, అతని కొరకు ఎంతో మేలు". "నేను స్త్రీలతో ముసాఫహా (కరచాలనం) చేయను". |
| 41 | షిఘార్ వివాహం | షిఘార్ వివాహం నుండి ప్రవక్త వారించారు. షిఘార్ అంటే ఏలాంటి మహర్ లేకుండా నేను నీ కూతురి(చెల్లి)తో నీవు నా కూతురి(చెల్లి)తో వివాహామాడుకుందామనడం. |
| 42 | నియాహ | ఎవరి శవంపై రోదించడం జరుగుతుందో, (అలా అతని శవంపై రోదించినందుకు) ఆ వ్యక్తి తీర్పుదినాన శిక్షించబడతాడు. (మృతునిపై) రోదించే వానిని మరియు దానిని వినే (నివారించని) వానిపై ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం శపించారు. |
| 43 | అల్లాహ్ యేతరుల ప్రమాణం చేయుట | "అల్లాహ్ యేతరుల ప్రమాణం చేయువాడు అవిశ్వాసానికి లేదా షిర్క్ (భాగస్వామ్యానికి) కు పాల్పడినట్లే". "ప్రమాణం చేయాలనుకునే వ్యక్తి అల్లాహ్ ప్రమాణం చేయాలి లేదా మౌనం వహించాలి". "అమానత్ ప్రమాణం చేయువాడు మాలోని వాడు కాదు". |
| 44 | అబద్ధపు సాక్ష్యం | ఎవరైతే అబద్ధపు ప్రమాణం చేసి ఇతరుల సొమ్మును కాజేస్తాడో అతనికి అల్లాహ్ అత్యంత అప్రసన్నుడైన స్థితిలో దర్శనమిస్తాడు. |
| 45 | క్రయవిక్రయాల్లో ప్రమాణం | "సరుకును విక్రయించేటప్పుడు మాటిమాటికి ప్రమాణాలు చేయడం మానుకోండి, మీ ప్రమాణం సరుకును, అమ్మజేసినా దానిలోని బర్కత్ (శుభాన్ని) నశింపజేస్తుంది". "ప్రమాణం వస్తువును అమ్మజేస్తుంది కాని బర్కత్ ను నశింపజేస్తుంది. |
| 46 | అవిశ్వాసుల పోలిక వహించడం | "ఎవరు ఎవరిని అనుకరిస్తారో వారు వారిలోనే కలుస్తారు". "ఇతరుల అనుకరించేవాడు మాలోని వాడు కాడు". |
| 47 | సమాధులపై కట్టడాలు | సమాధులను పక్కా చేయడం మరియు వాటిపై కూర్చుండటం మరియు వాటిపై నిర్మాణాలు కట్టడం నుండి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారించారు. |
| 48 | మోసం, అపహరణ | అల్లాహ్ ప్రళయదినాన మొదటివారిని, వెనకటి వారందరినీ జమ చేసినప్పుడు ప్రతి మోసగాని వద్ద ఒక ఝండా ఉంటుంది, ఇదిగో ఫలాన బిన్ ఫలాన వాని మోసం అని అనబడు తుంది |
| 49 | సమాధులపై కూర్చోవడం | మీలో ఎవరైనా అగ్ని పెళ్ళపై కూర్చోవడం అది అతని బట్టలను కాల్చి తన శరీరం వరకు చేరడం సమాధిపై కూర్చోవడానికంటే మంచిది. |

| | | |
|---|---|---|
| 50 | తాను ప్రవేశించేటప్పుడు ఇతరులు అతడ్ని చూసి నిలబడాలనుకోవడం | తాను వచ్చేటప్పుడు ప్రజలు నిలబడాలని కోరుకునే వాడు తన స్థానం నరకంలో సిద్ధపరచుకోవాలి. |
| 51 | అనవసరంగా అడగడం | "ఏ మనిషి తన కొరకు భిక్షాటన ద్వారం తెరుచుకుంటాడో అల్లాహ్ అతని కొరకు బీదరిక ద్వారం తెరుస్తాడు". "ఎవరు ధనసంపద పెరుగుదల కొరకు ప్రజల్ని అడుగుతుంటాడో వాస్తవానికి అతను నిప్పుల్ని అడుగుతున్నాడు, ఇక తనిష్టం ఎక్కువ అడిగినా తక్కువ అడిగినా. |
| 52 | బేరం మీద బేరం చేస్తూ మోసం | పట్టణవాసి గ్రామీణుని సరుకును అమ్మించకూడదు, కొనే ఉద్దేశ్యం లేకుండా (ఇతరుల్ని మోసగించ టానికి) వస్తువు ధరను (పాటపాడి) పెంచకూడదు. తన సోదరుడు బేరం చేస్తున్నప్పుడు అదే వస్తువు కోసం పోటాపోటీగా బేరం చేయకూడదు. |
| 53 | పోయిన వస్తువు కొరకు మస్జిదులో ప్రకటన చేయడం | ఒక వ్యక్తి మస్జిద్ లో పోయిన వస్తువుల్ని గురించి ప్రకటన చేస్తుండగా విన్నవారు, దేవుడు నీకు ఆ వస్తువు తిరిగి ఇవ్వకుండుగాక! అని అనాలి. ఎందుకంటే మస్జిద్ లు ఆ పని కోసం నిర్మించబడలేదు. |
| 54 | షైతాన్ ను తిట్టడం | "షైతాన్ ను తిట్టకండి, వాని కీడు నుండి అల్లాహ్ శరణు కోరండి". ఒక సహాబీ చెప్పారుః నేను ప్రవక్త వెనక స్వారీ చేస్తుండగా హఠాత్తుగా ఆ జంతువు జారిపడ బోయింది అప్పుడు నేను అన్నాను: షైతాన్ నాశనమవుగాక అని. అప్పుడు ప్రవక్త చెప్పారు: షైతాన్ నాశనమవుగాక అని అనకండి, నీవు అలా అన్నప్పుడు వాడు ఇల్లంత పెద్దగా బలసి పోతాడు, ఇంకా ఇలా అంటాడు: నేను నా శక్తితో అతడ్ని పడవేశాను అని. కాని బిస్మిల్లాహ్ అనండి, మీరు బిస్మిల్లాహ్ అన్నప్పుడు వాడు కృంగిపోయి ఈగ మాదరిగా అయిపోతాడు. |
| 55 | జ్వరాన్ని దూషించుట | జ్వరాన్ని దూషించకండి, లోహపు బట్టి దాని తుప్పును దూరం చేసినట్లు జ్వరం ఆదం సంతాన (చిన్న) పాపాలను దూరం చేస్తుంది. |
| 56 | నిషేధాలు వ్యాపించడం ఇతరులను పిలవడం | మార్గభ్రష్టత వైపుకు పిలిచిన వ్యక్తిపై, అతన్ని అనుసరించిన వారందరి పాపం మోపబడు తుంది. దీని వల్ల అతన్ని అనుసరించినవారి పాపాల్లో మాత్రం ఎలాంటి తగ్గింపు ఉండదు. |
| 57 | త్రాగటంలో నిషిద్ధ విషయాలు | ప్రవక్త నీళ్ళ తిత్తి మూతికి నోరు పెట్టి నీళ్ళు త్రాగటం వారించారు. నిలబడి నీళ్ళు త్రాగడం నుండి హెచ్చరించారు. నీళ్ళలో ఊదటాన్ని నివారించారు. |
| 58 | వెండి, బంగారప పాత్రల్లో త్రాగటం | వెండి, బంగారు పాత్రల్లో త్రాగకండి, పట్టు వస్త్రాలు ధరించకండి, అవి వారి (అవిశ్వాసుల) కొరకు ఇహలోకంలో అయితే పరలోకంలో మీ కొరకు. |
| 59 | ఎడమ చేత తినత్రాగడం | మీలో ఎవరు కూడా ఎడమ చేతితో తినకూడదు, త్రాగకూడదు. నిశ్చయంగా షైతాన్ ఎడమ చేత తింటాడు, త్రాగుతాడు. |
| 60 | బంధుత్వాన్ని తెంచడం | బంధుత్వాన్ని తెంచువాడు స్వర్గంలో ప్రవేశించడు. |

| | | |
|---|---|---|
| 61 | ప్రవక్తపై దరూద్ చదవడం మానుకొనుట | “నా ప్రస్తావన ఎవరి ముందు వచ్చిందో అతను నాపై దరూద్ పఠించలేదో అతని ముక్కు మట్టిలో కలసిపోవుగాక”. “నా ప్రస్తావన ఎవరి ముందు వచ్చిందో అతను నాపై దరూద్ పఠించలేదో అతను మహా పిసినారి”. |
| 62 | కుక్కను పెంచడం | వేటకొరకు, మేకల రక్షణ కొరకు తప్ప కుక్కను పెంచేవారి పుణ్యాల్లో ప్రతి రోజు రెండు ఖీరాతుల పుణ్యాలు తగ్గుతాయి. (ఒక ఖీరాతు ఒక ఉహద్ పర్వతానికి సమానం). |
| 63 | జంతువులకు బాధ కలిగించడం | “పిల్లికి కష్టం కలిగించినందుకు ఒక స్త్రీని శిక్షించడం జరిగింది ఎందుకనగా ఆమె దానిని బందీ చేసి ఉంచింది, చివరికి అది చనిపోయింది అందుకు ఆమె నరకంలో ప్రవేశించింది”. “అనవసరంగా జీవమున్నవాటిని కష్టపెట్టే వాణ్ణి అల్లాహ్ శపించాడు. (బుఖారి, ముస్లిం). |
| 64 | జంతువులకు గంటలు కట్టడం | “కుక్కలు లేక గంటలతో ఉన్న ప్రయాణ బృందాల వెంట దైవదూతలు ఉండరు”. “గంటలు (గజ్జెలు మొదలగునవన్ని) షైతాన్ బాజాబజంత్రీలు”. |
| 65 | అవిధేయునికి వరాలు లభిస్తున్నప్పుడు | ఒక వ్యక్తి ఎంతో పాపాత్ముడైనప్పటికీ అల్లాహ్ అతనికిష్టమైన ప్రపంచ వరాలు ఇస్తున్నాడంటే అది అతనికి ఓ గడువు, మళ్ళీ ప్రవక్త ఈ ఆయతు పఠించారుః |

# శాశ్వత పయనం స్వర్గం వైపునకు లేదా నరకం వైపునకు

**ఓ విశ్వాసులారా! అల్లాహ్ కు భయపడతూ ఉండండి, ప్రతి వ్యక్తీ రేపటి (తీర్పుదినం) కొరకు తానేం పంపుకున్నాడో చూసుకోవాలి.**

### సమాధి:

పరలోక మజిలీలలో మొదటిది, అవిశ్వాసి మరియు వంచకునికి నరక కూపం, విశ్వాసునికి స్వర్గ వనం. ఈ పాపాల వల్ల సమాధి శిక్ష జరుగుతుంది: మూత్ర తుంపరుల నుండి జాగ్రత్త ఉండకపోవుట. చాడీలు చెప్పుట. యుద్ధధనంలో ద్రోహానికి పాల్పడుట. అబద్ధం. నమాజు చేయక పడుకోవడం. ఖుర్ఆన్ విడనాడడం. వ్యభిచారం. సుడోమీ. వడ్డీ. అప్పు చెల్లించక పోవుట వగైరా. సమాధి శిక్ష నుండి రక్షించే సత్కార్యాలు: ప్రత్యేకంగా అల్లాహ్ కొరకు చేసిన సత్కార్యాలు. దాని శిక్ష నుండి అల్లాహ్ శరణు కోరుతూ ఉండడం. సూర ముల్క్ పారాయణం చేస్తూ ఉండడం వగైరా. దాని శిక్ష నుండి కాపాడబడేవారు: అమరవీరుడు. సత్యాసత్యాల పోరాటంలో పహరా ఇచ్చేవాడు. శుక్రవారం రోజున చనిపోయేవాడు. కడుపునొప్పితో చనిపోయేవాడు వగైరా.

### శంఖం ఊదబడుట:

అది చాలా పెద్ద శంకు, ఇస్రాఫీల్ దానిని తన నోట్లో తీసుకొని వేచి ఉన్నాడు, అల్లాహ్ ఆదేశం అయిన వెంటనే ఊదుతాడు. ఒకటి: భీతి చెంది, స్పృహ కోల్పోయేటట్లు చేయు శంఖం: అల్లాహ్ ఇలా ఆదేశించాడు: శంఖం ఊదబడే రోజున ఆకాశాలలో ఉన్నవారు, భూమిపై ఉన్న వారంతా భీతావహులై పోతారు– కాని అల్లాహ్ తలచిన వారు తప్ప-.(నమ్ల్ 27:87). అప్పుడు ప్రపంచమంతా నశించి పోతుంది, ఆ తర్వాత నలభైకి (రోజులకి) మరో శంఖం ఊదబడుతుంది అందరూ సమాధుల నుండి లేచి నిలబడతారు. అల్లాహ్ ఇలా ఆదేశించాడు: మళ్ళీ శంఖం పూరించబడగానే వారంతా ఒక్కసారిగా లేచి చూస్తూ ఉంటారు.(జుమర్ 39:68).

### పునరుత్థానము:

మళ్ళీ అల్లాహ్ వర్షం కురిపిస్తాడు, ఆ తర్వాత వెన్నెముకలో గల ఒక బీజము ద్వారా శరీరాలు ఎదుగుతాయి, మరలా ప్రాణంతో లేచి నిలబడి, కాళ్ళల్లో చెప్పుల్లేకుండా, శరీరంపై వస్త్రాల్లేకుండా మైదానంలోకి వస్తారు, ఆ తర్వాత చావు అనేది ఉండదు. ప్రతి ఒక్కరు తమ తమ కర్మల ప్రకారం లేపబడతారు.

### సమీకరణ:

అల్లాహ్ లెక్క తీసుకొనుటకు ప్రజలందరినీ సమీకరిస్తాడు, 50 వేల సంవత్సరాల సుదీర్ఘమైన ఆ భయంకర దినాన అందరూ భీతావహులై మత్తులో ఉన్నవారి వలె వస్తారు, అప్పుడు వారికి ఇహలోకంలో కేవలం కొంత సమయమే ఉన్నట్లు అనిపిస్తుంది. సూర్యుడు ఒక్క మైలు సమీపాన ఉంటాడు, వారు తమ కర్మల ప్రకారం చెమటలో మునిగి యుందురు, బలహీనులు మరియు గర్విష్ఠుల మధ్య వాదోపవాదాలు జరుగును, అవిశ్వాసి తన వెంట ఉన్న షైతాన్ మరియు తన అవయవాలకు వ్యతిరేకంగా ఘర్షణకు దిగుతాడు, పరస్పరం శపించుకుంటారు, దుర్మార్గుడు తన చేతులను కొరుకుతాడు, 70 వేల దైవదూతలు నరకాన్ని 70 వేల కళ్ళాలతో లాగుతుంటారు, అప్పుడు అవిశ్వాసి తనకు బదులుగా పరిహారాన్ని చెల్లించాలని లేదా మట్టిగా అయిపోతే బావుండునని కోరతాడు. ఇక నేరస్తులు: జకాత్ చెల్లించని వ్యక్తి సొమ్మంతా ఇనుప పలకవలే చేసి నరకాగ్నిలో కాల్చి వారికి వాతలు పెట్టబడతాడు. గర్విష్ఠులను చీమల వలే లేపబడతారు. మోసగాడు, అపహరణ చేసినవాడు, బలత్కారం చేసినవాడు అవమానానికి గురి అవుతాడు. దొంగ

తాను దొంగతనం చేసిన వాటిని తీసుకువస్తాడు. ఆ రోజు లోగుట్టులన్నీ బట్టబయలు అవుతాయి. అటువైపున భక్తిపరులు భయకంపితులు కారు, జొహ్ర్ నమాజు చేసే సమయం మాదిరిగా వారు భావిస్తారు.

**సిఫారసు:**

గొప్ప సిఫారసు: ప్రజలందరినీ సమీకరింపబడే రోజు వారిపై ఉన్న ఆపద దూరం కావటానికి మరియు వారి లెక్క తీసుకోవడానికి మన ప్రవక్తకు లభించే ప్రత్యేక సిఫారసు యోగ్యత. ఇంకా నరకంలో పోయిన విశ్వాసులను అందులో నుండి తీయుటకు మరియు వారి స్థానాలు పెరుగుటకు సామన్యంగా మన ప్రవక్తకు మరియు ఇతరులకు లభించే సిఫారసు యోగ్యత.

**లెక్కతీర్పు:**

ప్రజలందరు తమ ప్రభువు ముందు బారులు తీరి ఉందురు. అల్లాహ్ వారికి వారి కర్మలను చూపిస్తాడు, వాటి గురించి మరియు వయస్సు, యవ్వనం, ధనం, విద్య, ఒప్పందం, అనుగ్రహాలు, కళ్ళు, చెవులు మరియు హృదయాల గురించి వారిని ప్రశ్నిస్తాడు. అవిశ్వాసి మరియు వంచకులను అవమానం పాలు చేయడానికి ఇంకా వారిపై అన్ని రకాల నిదర్శనాలు పూర్తి చేయుటకు ప్రజలందరి ముందు వారి లెక్కతీర్పు తీసుకొనబడును మరియు వారికి వ్యతిరేకంగా ప్రజలు, భూమి, పగళ్ళు, రాత్రుల్లు, ధనం, దైవదూతలు మరియు స్వయంగా వారి అవయవాలను సాక్ష్యంగా తీసుకురాబడును. చివరికి వారు తమ తప్పును ఒప్పుకుంటారు. అల్లాహ్ విశ్వాసిని ఏకాంతంలో పిలిచి, అతని పాపాలు, తప్పిదాల గురించి ఒప్పిస్తాడు, అతను వాటిని చూసి ఇక నాశనమయ్యాను అని అనుకునే వేళ అల్లాహ్ అంటాడు: ఇలోకంలో నిన్ను కప్పి ఉంచాను, నేను ఈ రోజు నిన్ను మన్నిస్తాను. తొలి లెక్క తీర్పు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులది జరుగును. కర్మల్లో నమాజు గురించి మందలించబడును. తీర్పుల్లో రక్తం గురించి.

**కర్మపత్రాలు:**

కర్మలు పత్రాలు ఎగిరి వచ్చును ప్రతి వ్యక్తి తన కర్మల ప్రకారం తన పత్రాన్ని పొందుతాడు, "కర్మపత్రం ఏ చిన్న విషయాన్నీ, ఏ పెద్ద విషయాన్నీ వదలకుండా నమోదు చేసి ఉంటుంది". విశ్వాసి తన కర్మపత్రాన్ని తన కుడి చేతిలో పొందుతాడు. అవిశ్వాసి మరియు వంచకుడు వీపు వెనక నుండి తమ ఎడమ చేతిలో పొందుతాడు.

**త్రాసు:**

ప్రజల కర్మలు తూకం చేయబడతాయి, తద్వార వారికి వాటి ఫలితం ఇవ్వబడుతుంది, అది చాలా సూక్ష్మమైనది, ధర్మానికి అనుకూలంగా, ప్రత్యేకంగా అల్లాహ్ ప్రసన్నత పొందుటకు చేయబడిన సత్కార్యాలు దానిని బరువుగా చేస్తాయి. త్రాసును బరువుగా చేసే సత్కార్యాలలోః లాఇలాహ ఇల్లల్లాహ్, సద్వర్తన, అల్ హందులిల్లాహ్, సుబ్ హానల్లాహి వబిహందిహీ సుబ్ హానల్లాహిల్ అజీం. ప్రజలకు వారు చేసిన సత్కార్యాల మరియు దుష్కార్యాల తీర్పు జరుగును.

**హౌజె కౌసర్:**

విశ్వాసులు హౌజ్ వద్దకు వస్తారు, దాని నుండి ఒకసారి త్రాగిన వ్యక్తికి తర్వాత ఎప్పుడూ దాహం కలగదు ప్రతి ప్రవక్తకు ఒక హౌజ్ లభించును, అయితే అతి పెద్దది, గొప్పది మన ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంకు లభించును. దాని నీళ్ళు పాలకంటే తెల్లగా, తేనె కంటే తీపిగా, కస్తూరి కంటే ఎక్కువ సువాసనగలదిగా ఉండును. అందులో నక్షత్రాల లెక్కలో వెండి బంగారాల పాత్రలుండును. జోర్డన్ దేశంలోని ఐలా ప్రదేశం నుండి యమన్ దేశంలోని అదన్ వరకున్నంత దూరం దాని పొడుగు ఉండును. కౌసర్ నది నుండి దాని నీరు వచ్చును.

**విశ్వాసుల పరీక్ష:**

అందరు సమీకరింపబడే రోజున అవిశ్వాసులు, వారు ఆరాధిస్తూ ఉన్న దేవతల వెనక వెళ్తారు, ఆ దేవతలు వారిని నాలుగు కాళ్ళ పశువుల మంద వలె లేదా వారు తలక్రిందులై నరకంలోకి తీసుకెళ్తారు, కేవలం విశ్వాసులు మరియు వంచకులు మిగిలి ఉంటారు, అప్పుడు అల్లాహ్ వచ్చి అంటాడు: మీరు దేనికై వేచి చూస్తున్నారు. మేము మా ప్రభువు గురించి వేచి చూస్తున్నాము అని అంటారు. ప్రభువు తన పిక్కను చూపి నప్పుడు విశ్వాసులు ఆయన్ని గుర్తుపడతారు, సాష్టాంగం చేస్తారు, కాని వంచకులు సాష్టాంగం చేయలేరు. దీని గురించి అల్లాహ్ ఇలా తెలిపాడు: ఏ రోజున పిక్క విప్పబడుతుందో, అప్పుడు సాష్టాంగ ప్రణామం (సజ్దా) కొరకు పిలవబడతారు. కాని వారు సాష్టాంగపడలేరు. (ఖలమ్ 68:42). వంచకులు విశ్వాసులను అనుసరిస్తారు, వంతెన వేయబడుతుంది, విశ్వాసులకు కాంతి ప్రసాదించబడుతుంది, వంచకుల కాంతి ఆర్పి వేయ బడుతుంది.

**వారధి:**

నరకంపై వారధి నిర్మించబడుతుంది, దానిని దాటి విశ్వాసులు స్వర్గంలోకి వెళ్తారు, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం దాని గురించి ఇలా వర్ణించారు: అదొక జారుడు చోటు, దానిపై నుండి దాటిపోయే వారు కొందరు జారిపడతారు, మరి కొందరు నిలదొక్కుకుంటారు, దాటే వారిని లాగి పడేయడానికి దాని మీద మొనదేలిన కొండీల వంటి పెద్ద పెద్ద ముండ్లు లేచి ఉంటాయి, అది వెంట్రుక కంటే సన్నగా మరియు తల్వార్ కంటే పదునుగా ఉంటుంది. (ముస్లిం). అక్కడే విశ్వాసులు తమ కర్మల ప్రకారం కాంతినివ్వబడతారు. వారిలో అతి గొప్పవానికి ఓ పర్వతం లాంటి కాంతి లభిస్తే అల్పునికి కాలు యొక్క బొటనవ్రేళి లాంటి కాంతి లభిస్తుంది. ఆ కాంతి వారి కర్మల ప్రకారం ప్రకాశిస్తుంది, వారు ఆ కాంతిలో దానిపై నుండి దాటుతారు, విశ్వాసుల్లో కొందరు రెప్ప పాటులో, కొందరు మెరుపు వేగంతో, మరికొందరు తుఫాను వేగంతో, మరికొందరు పక్షుల వలే, మరికొందరు పరుగెత్తే గుర్రాల్లా మరికొందరు ఇతర వాహనాల్లా దాటిపోతారు, అలా దాటేవారిలో కొందరు ఎలాంటి ప్రమాదం లేకుండా క్షేమంగా బయటపడతారు, మరికొందరు తీవ్రంగా గాయపడుతూ దాటి క్షేమంగా బయటపడతారు, మరికొందరు చివర్లో గాయాల పాలై నరకంలో పడతాడు. (బుఖారి ముస్లిం). వంచకులకు కాంతి ప్రాప్తించదు, వారి మధ్య మరియు విశ్వాసుల మధ్య ఒక అడ్డుగోడ ఏర్పరచబడుతుంది, మళ్ళీ వారధిదాటివేయాలని ముందుకు వెళ్తారు నరకంలో పడిపోతారు.

**నరకం:**

అవిశ్వాసులు అందులో ప్రవేశిస్తారు, మళ్ళీ పాపాలకు గురి అయిన కొందరు విశ్వాసులు, ఆ తర్వాత వంచకులు. 1000 లో 999 మంది అందులో ప్రవేశిస్తారు. దానికి ఏడు ద్వారాలుంటాయి. దాని అగ్ని తాపం ఇహలోక అగ్ని కంటే 70 రెట్లు ఎక్కువగా ఉంటుంది. శిక్ష రుచి అనుభవించడానికి అవిశ్వాసుని ఆకారం అందులో చాలా పెంచబడుతుంది, రెండు భుజాల మధ్య మూడు రోజులు ప్రయాణం చేసేటంతటి వెడల్పు ఉండును. అతని దవడపన్ను ఉహుద్ కొండంత పెద్దగా ఉండును. అతని శరీరం తోలు మందంగా ఉండును కాలిపోయినప్పుడల్లా మార్చబడును అతను శిక్షను అనుభవించుటకు. వారు త్రాగుటకు మసలుతున్న వేడి నీళ్ళు ఇవ్వబడును, అందువల్ల ప్రేగులు ముక్కలుముక్కలవును. వారి తిండి కొరకు జెముడు వృక్షం, చీము మరియు గాయాల కడుగు ఇవ్వబడును. అతితక్కువ శిక్ష పడే వ్యక్తి ఎవరంటే అతని పాదాల క్రింద రెండు అగ్ని నిప్పులు పెట్టబడును, అందువల్ల అతని మెదడు వుడుకుతూ ఉండును. అందులో చర్మములు కాలిపోవును, కరిగిపోవును, మాడిపోవును, ఈడ్చబడును, గొలుసులు, సంకెళ్ళు

ఉండును. అది చాలా లోతైనది, ఏదైనా వస్తువు పడితే, అది అడుగుకి చేరడానికి 70 సంవత్సరాలు పడుతుంది. అవిశ్వాసులు మరియు రాళ్ళు దాని ఇంధనం. దాని గాలి వేడిగా దహించేదిగా ఉంటుంది. దాని నీడ నల్లగా పొగ మాదిరిగా ఉంటుంది. అందులో అగ్ని వస్త్రాలుండును. నరకాగ్ని ప్రతి దానిని తినేస్తుంది, దేనినీ మిగల్చదు, వదలిపెట్టదు. ఆగ్రహంతో ఉడికిపోతూ, గర్జిస్తూ ఉంటుంది, చర్మాలు కాల్చేస్తుంది, దాని అగ్ని ఎముకలు మరియు హృదయాలకు చేరుతుంది.

## కంతర (విల్వంప్పు వంతెన):

విశ్వాసులు నరకం నుండి రక్షణ పొంది (వారధి దాటిన తర్వాత) స్వర్గం మరియు నరకం మధ్యలో కంతరపై ఆపబడతారు, పరస్పరం ఇహలోకంలో వారి మధ్య ఉన్న అన్యాయాల లెక్క పూర్తి చేసి, ప్రతి ఒకరి మనస్సు మరకొరి గురించి శుద్ధపరచి స్వర్గంలో ప్రవేశించడానికి అనుమతించబడతారు. ముహమ్మద్ ప్రాణం ఎవరి చేతిలో ఉందో ఆయన సాక్షి! ప్రతి స్వర్గవాసి స్వర్గంలోని తన గృహాన్ని తన ఇహలోక గృహం కంటే ఉత్తమ విధంగా తెలుసుకొనును. (బుఖారి 6535).

## స్వర్గం:

విశ్వాసుల స్థానం, దాని కట్టడం వెండి బంగారాలది, దాని మధ్యలో కస్తూరి సిమెంటుగా ఉంటుంది. దాని మొరపరాళ్ళు ముత్యాలు, పగడాలు. మట్టి కుంకుమపువ్వు లాంటిది. దానికి ఎనిమిది ద్వారాలు. ఒక్కదాని వెడల్పు మూడు రోజుల ప్రయాణం, కాని ట్రాఫిక్ జామ్ లాంటి సమస్య ఏర్పడదు. అందులో 100 స్థానాలు గలవు, భూమ్యాకాశాల మధ్య ఉన్నంత దూరం రెండు స్థానాల మధ్య ఉండును. ఫిర్ దౌస్ అతి ఎత్తైన ప్రదేశంలో ఉండును, స్వర్గపు సెలయేళ్ళ ఊటలన్నీ అక్కడి నుండే వచ్చును. దాని కప్పు అల్లాహ్ యొక్క **అర్ష్** (సింహాసనం). తేనె సెలయేళ్ళు, పాల సెలయేళ్ళు, మద్యం సెలయేళ్ళు, నీళ్ళ కాలువలు ఉండును. దానికి హద్దులనేవి ఉండవు, విశ్వాసి తాను కోరిన వైపునకు వాటిని మళ్ళించుకోవచ్చు, అందులో ఉన్న తిండి శాశ్వతంగా ఉండును, అతి సమీపంలో, కోరినవెంటనే హాజరవును. స్వర్గంలో ముత్యాల గుడారముండును, దాని లోపలి భాగం అరవై మైళ్ళు. దాని ప్రతి కోనలో స్వర్గవాసి భార్యలుందురు, అందరూ నవయువకుల్లాగ, గడ్డం లేకుండా, కళ్ళలో సుర్మా పెట్టుకున్నట్లు ఉందురు, వారి యవ్వనం నశించదు, వస్త్రాలు పాతబడవు, మలమూత్రాలు ఇతర ఏ అవాంఛనీయ, వికారకరమైనవి సంభవించవు. బంగారి దువ్వెనలు, కస్తూరి సువాసన గల చెమట, స్వర్గపు స్త్రీలు సౌందర్యవతులు, తమ భర్తలకు ప్రియమైనవారు, సమవయస్కులుగా ఉంటారు. స్వర్గంలో తొలి ప్రవేశకులు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం, ఆ తర్వాత ఇతర ప్రవక్తలు. అందులో అతి తక్కువ స్థానం ఎవరికంటే అతనికి నీకిష్టమైన విధంగా కోరుకో అని చెప్పబడినప్పుడు, అతను కోరుకున్న దానికి ఇంకా పదింతలు ఎక్కువగా ఇవ్వబడుతుంది, ముత్యాల్లాంటి నిత్యం కుర్రవాళ్ళుగా ఉండే కుర్రాళ్ళు సేవకులుగా ఉంటారు. స్వర్గంలోని అతి గొప్ప వరం అల్లాహ్ సందర్శన, ఆయన సంతుష్టి మరియు శాశ్వతంగా ఉండే స్వర్గం.

* నోట్: అతిగొప్ప ఘట్టాలు, వాటి నుండి దాటుతాడు

● విశ్వాసి ● వంచకుడు ● అవిశ్వాసి. అవి ఒకటెనుక ఒకటి ఉన్నాయి, చివరికి తన స్థానానికి చేరుకుంటాడు.

# వుదూ పద్ధతి



వుదూ లేకుండా నమాజు చెల్లదు. వుదూ చేయుటకు ఉపయోగ పడే నీరు పరిశుభ్రంగా ఉండడం తప్పనిసరి. సముద్రం, బావులు, చెలమలు, నదుల నీటి లాంటి, సృష్టించబడిన దాని అసలు రూపంలో మిగిలి ఉన్న నీరు.

**గమనిక:** కొద్ది పరిమాణంలో ఉన్న నీటిలో ఏదైనా మురికి పడితే, ఆ నీరు అపరిశుద్ధమవుతుంది. కాని ఎక్కువగా ఉన్న నీటిలో, అంటే దాదాపు 210 లీటర్ల కంటే ఎక్కువ పరిమాణంలో ఉన్న నీటిలో ఏదైనా మురికి పడితే, దాని రంగు, రుచి మరియు వాసన మారిపోనంత వరకు అది అపరిశుద్ధం కాదు.



మనసులో 'బిస్మిల్లాహ్'పలికివుదూ ప్రారంభించాలి. ముందుగా చేతులు కడుక్కోవడం అభిలషణీయం. ఒకవేళ నిద్ర నుండి మేల్కొని వుదూ చేస్తుంటే మూడు సార్లు చేతులు కడుక్కోవాలని తాకీదు వచ్చింది .

**గమనిక:** ఏ అవయవాన్నైనా మూడు సార్ల కంటే ఎక్కువగా కడగరాదు.



తర్వాత నోట్లో నీళ్ళు తీసుకొని పుక్కిలిస్తూ శుభ్రం చేసుకోవాలి. ఇలా ఒక్కసారి చేయడం విధిగా ఉంది. మూడు సార్లు చేయడం ఉత్తమం.

**గమనిక:** 1. నీళ్ళు నోటి లోనికి తీసుకొని మళ్ళీ బైటికి ఉమ్మివేయడం సరిపోదు, నోట్లో బాగా పుక్కిలించాలి. 2. కుల్లి చేయునప్పుడు మిస్వాక్ పుల్లతో పళ్ళు తోముకోవటం



తర్వాత ముక్కులోనికి నీరు ఎక్కించి శుభ్రం చేసుకోవాలి. ఒక్కసారి చేయడం విధిగా ఉంది. మూడు సార్లు చేస్తే ఉత్తమం.

**గమనిక:** కేవలం నీళ్ళను ముక్కులో ఎక్కిస్తే సరిపోదు. ముక్కు ద్వారా లోనికి శ్వాస పీల్చుతూ నీళ్ళు ఎక్కించాలి. మళ్ళీ శ్వాస వదులుతూ అవే నీళ్ళు బైటికి తీయాలి. చేతి వ్రేళ్ళతో ముక్కు లోపలి భాగాన్ని బాగా శుభ్రపరుచుకోవాలి, చీదటం ద్వారా ఆ నీటిని మురికితో సహా బయటికి తీయాలి. అలా ఒకసారి చేయడం తప్పని సరి. మూడు సారు



తర్వాత ఒకసారి ముఖం కడుక్కోవడం విధిగా ఉంది. మూడు సార్లు కడుక్కోవటం ఉత్తమం. ముఖంలో విధిగా కడగవలసిన భాగం: అడ్డంలో ఒక చెవి నుండి మరో చెవి వరకు, పొడవులో గడ్డం నుండి నుదురు పైభాగం వరకు.

**గమనిక:** దట్టమైన గడ్డం ఉంటే దానిలో తడి వ్రేళ్ళు జొప్పించి శుభ్రపరుచుకోవటం ఉత్తమం. పలచని గడ్డం ఉంటే విధిగా ఉంది.



తర్వాత చేతి వ్రేళ్ళ కొనల నుండి ముంజేతి వరకు మొత్తం చేతిని ఒకసారి కడుక్కోవాలి. మూడు సార్లు కడుక్కోవడం ఉత్తమం.

**గమనిక:** ముందుగా కుడి చేయి కడిగి, తర్వాత ఎడమ చేయి కడగటం ఉత్తమం.



తర్వాత మొత్తం తలపై మసహ్ చేయాలి (తడి చేతితో తుడవాలి). కుడి చేతి చూపుడు వ్రేలితో కుడి చెవి లోపలి భాగాన్ని, ఎడమచేతి చూపుడు వ్రేలితో ఎడమ చెవి లోపలి భాగాన్ని మరియు బొటన వ్రేళ్ళతో బయటకు కనిపించే చెవి ముందు/వెనుక భాగాల్ని ఒకసారి మసహ్ చేయాలి.



తర్వాత రెండు పాదాలను చీలమండలాల వరకు శుభ్రంగా ఒకసారి కడుక్కోవడం విధిగా ఉంది. మూడు సార్లు కడగడం అభిలషణీయం. (ముందు కుడి పాదాన్ని ఆ తర్వాత ఎడమ పాదాన్ని కడగాలి.)

**ముఖ్య విషయాలు**

**1.** వుదూలో విధిగా చేయవలసిన ఆచరణలు 4 . వాటిలో ఏదితప్పి పోయినా వుదూ పూర్తి కాదు.
**అ)** నోట్లోనీరు తీసుకుని పుక్కిలించడం, ముక్కులో నీరు ఎక్కించి శుభ్రం చేసుకోవడం మరియు ముఖం కడుక్కోవడం **ఆ)** రెండు చేతులూ కడుక్కోవడం **ఇ)** తలమరియు రెండు చెవుల మసహ్ చేయడం **ఈ)** చీలమండలాలతో సహా రెండుకాళ్ళూ కడుక్కోవడం
వుదూ ప్రారంభం నుండి చివరి వరకు ఈ అవయవాలను ఇదే క్రమ పద్ధతిలో కడుక్కోవడం తప్పనిసరి. క్రమ పద్ధతిలో కాకుండా ఈ నాలిగింటిని వెనుకా ముందు చేస్తే, వుదూ కానట్లే.

**2.** వుదూ చేసేటప్పుడు మధ్యలో ఆపకుండా, అవయవాలను వెంటవెంటనే ఒకదాని తర్వాత మరొకటి పైన తెలిపిన క్రమపద్ధతిలో కడుక్కోవడం తప్పనిసరి. ముందు కడిగిన అవయవం తడి ఆరిపోయే వరకు తర్వాతి అవయవాన్ని కడగకుండా ఆలస్యం చేయడం వలన వుదూ కాదు.

**3.** వుదూ చేసిన తర్వాత ఈ దుఆ పఠించడం సున్నత్: అష్హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహు, వహ్దహు, లాషరీకలహు, వఅష్ హదు అన్న ముహమ్మదన్ అబ్దుహు వరసూలుహు

# నమాజు పదతి



నీవు నమాజు చేయాలనుకున్నప్పుడు **నిటారుగా నిలబడి అల్లాహు అక్బర్** అనాలి. ఇమాం వెనక ఉన్నవారు వినటానికి తక్బీర్లన్నియూ శబ్దంగా పలకాలి. ఇతరులు నిశబ్దంగా పలకాలి. తక్బీర్ ఆరంభంలోనే వ్రేళ్ళు కలిపి ఉంచి రెండు చేతులు భుజాల వరకు ఎత్తాలి. ఇమాం తన తక్బీర్ పూర్తి చేసిన తర్వాత ముఖ్తదీ తక్బీర్ చేయాలి.

**గమనికః** మాట పరమైన రుకున్ (ఉదాహరణకు తక్బీరె తహ్రీమా) మరియు వాజిబ్ (ఇతర తక్బీర్లు) శబ్దంగా పలకాలి. శబ్దం అన్నదానికి అర్ధం కనీసం పక్కవారు



కుడి చేతితో ఎడమ అరచేతిని లేదా ఎడమ చేయి మణికట్టును గట్టిగా పట్టుకొని ఛాతిపై పెట్టుకోవాలి. దృష్టిని సజ్దా చేసే చోట కేద్రీకరించాలి. సహీ హదీసుల్లో వచ్చిన ఏదైనా ఒక దుఆ చదవాలిః ఉదాహరణకుః **సుబ్ హానకల్లాహుమ్మ వబిహందిక వతబారకస్ముక వతఆలా జద్దుక వలాఇలాహ గైరుక.** మళ్ళీ అఊజు బిల్లాహ్ మినష్షైతానిర్రజీం, బిస్మిల్లాహిర్రహ్మానిర్రహీ చదవాలి. ఇవన్నియూ మౌనంగా చదవాలి. **మళ్ళీ సూర ఫాతిహా చదవాలి.** జహరీ నమాజుల్లో సూర పాతిహా చదవడం ముఖ్తదీపై విధిగా లేదు, కాని ఇమాం సూర ఫాతిహా పారాయణ సందర్భంలో ఆగిన చోట మరియు నిశబ్ద నమాజుల్లో చదవడం ముస్తహబ్. (అయితే ప్రతి నమాజీ, తన నమాజులోని ప్రతి రకాతులో సూర ఫాతిహా చదవడం విధిగా ఉందని మరికొందరి పండితుల అభిప్రాయం). ఆ తర్వాత ఖుర్ఆనులో సులభమైన కొన్ని ఆయతులు పఠించాలి. ఇమాం ఫజ్ర్ నమాజులో మరియు మగ్రిబ్, ఇషా నమాజుల్లోని తొలి రెండు రకాతులో శబ్దంగా ఫఠించాలి మిగిత నిశబ్ద రకాతుల్లో నిశబ్దంగా పఠించాలి.

**గమనికః** ఖుర్ఆనులో సూరాలు ఏ క్రమంలో ఉన్నాయో అదే క్రమంలో పఠించడం ముస్తహబ్. (ఉదాహరణకుః మొదటి రకాతులో ఫలఖ్, రెండవ రకాతులో నాస్ సూరాలు పఠించడం). దానికి భిన్నంగా పఠించడం మక్రూహ్. (ఉదాహరణకు మొదటి రకాతులో నాస్, రెండవ రకాతులో ఫలఖ్). అయితే ఒకే సూరాలోని ఆయతులు లేదా పదాలు వెనక ముందు చదవడం నిషిద్ధం.



అల్లాహు అక్బర్ అంటూ రెండు చేతులు భుజాల వరకు ఎత్తి, రుకూ చేయాలి, రెండు చేతులతో మోకాళ్ళను పట్టుకోవాలి, వ్రేళ్ళు విడివిడిగా ఉంచాలి. వీపు సమానంగా చాచి, తల సమానంగా ఉంచాలి. సుబ్ హాన రబ్బియల్ అజీం మూడు సార్లు పలకాలి. ఈ రుకున్ లో చేరావంటే రకాత్ను పొందినట్లే.

**గమనికః** అల్లాహు అక్బర్ మరియు సమిఅల్లాహు లిమన్ హమిద అను సమయం: ఒక రుకున్ నుండి మరో రుకున్కు వెళ్తున్నప్పుడు, దానికి ముందు కాదు, వెనక కాదు. ఇది ఆదేశం నమాజులోని మిగిత తక్బీర్లు పలికేటప్పుడు. కావాలని ఆలస్యం చేస్తే నమాజు వ్యర్థమగును.



సమిఅల్లాహు లిమన్ హమిద అంటూ తల పైకి లేపాలి, రెండు చేతులు భుజాల వరకు ఎత్తాలి. నిటారుగా నిలబడి రబ్బనా వలకల్ హందు హందన్ కసీరన్ తయ్యిబమ్ ముబారకన్ ఫీహి మిల్ఉస్సమావాతి వమిల్ఉల్ అర్జి వమిల్ఉ మా షిఅత మిన్ షైఇమ్ బాదు అనాలి

**గమనికః** రబ్బనా వలకల్ హందు అను సమయం: సంపూర్ణంగా నిలబడిన తర్వాత అనాలి, నిలబడుతున్న సందర్భంలో కాదు.



అల్లాహు అక్బర్ అంటూ సజ్దాలో వెళ్ళాలి, తన రెండు చేతులు పక్కలకు తాకకుండా, కడుపు తోడలకు తాకకుండా ఉండాలి, పాదాల వ్రేళ్ళు మరియు చేతి వ్రేళ్ళు ఖిబ్లా దిశలో ఉండాలి. మూడసార్లు సుబ్హాన రబ్బియల్ అఅలా.

**గమనికః** సజ్దా ఏడు అంగములపై చేయాలి: రెండు పాదాలు, రెండు మోకాళ్ళు, రెండు అరచేతులు, ముక్కు నొసటి. తెలిసి కూడా ఏ కారణం లేకుండా ఏ ఒక్కటైనా భూమికి తాక కుంటే నమాజు వ్యర్థం అగును.



అల్లాహు అక్బర్ అంటూ **తల లేపి, కూర్చోవాలి**. రెండు సజ్దాల మధ్యలో కూర్చునే రెండు సరియైన పద్ధతులు: **1)** ఎడమ పాదాన్ని పరచి దానిపై కూర్చోవాలి, కుడి కాలిని నిలబెట్టి దాని వ్రేళ్ళను ఖిబ్లా దిశలో పెట్టాలి. **2)** రెండు పాదాలను నిలబెట్టి వాటి వ్రేళ్ళను ఖిబ్లా దిశలో పెట్టి మడిమలపై కూర్చోవాలి. 3 సార్లు రబ్బిగ్ ఫిర్లీ అనాలి. ఇది కూడా చదువుతే మంచిది: వర్ హమ్నీ వజ్ బుర్నీ వర్ ఫఅనీ వర జుఖ్నీ వన్ సుర్నీ వహ్ దినీ వఆఫినీ వఅఫుఅన్నీ.
రెండవ సజ్దా మొదటి లాగే చేయాలి, అల్లాహు అక్బర్ అంటూ తల ఎత్తాలి, కాళ్ళ పంజాల ఆధారంగా నిలబడాలి, రెండవ రకాతు మొదటి రకాతు మాదిరిగా చేయాలి.



రెండు రకాతులు పూర్తిగా చేశాక మొదటి తషహ్హుద్ కొరకు కూర్చోవాలి ఎడమ పాదం పరచి కుడి పాదాన్ని నిలబెట్టాలి. ఎడమ చేయి ఎడమ తోడపై, కుడి చేయి కుడి తోడపై పెట్టాలి. చిటికనేలు, దాని ప్రక్కన వ్రేళు ముడుచుకోవాలి, మధ్యవ్రేళి కొనను బొటన వ్రేళి మధ్యలో పెట్టి, చూపుడు వ్రేళితో సైగ చేయునట్లు పెట్టి చదవాలి:**అత్తహియ్యాతు లిల్లాహి వస్సలవాతు వత్తయ్యిబాతు అస్సలాము అలైక అయ్యుహన్నబియ్యు వరహ్మతుల్లాహి వబరకాతుహూ అస్సలాము అలైనా వఅలా ఇబాదిల్లా హిస్సాలిహీన్ అష్ హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహు వఅష్ హదు అన్న ముహమ్మదన్ అబ్దుహూ వరసూలుహు**. మూడు లేదా నాలుగు రకాతుల నమాజు చేయుటకు అల్లాహు అక్బర్ అంటూ నిలబడాలి, రెండు చేతులు ఎత్తాలి, ఈ విధంగా మిగిత నమాజు చేయాలి. **కేవలం సూర ఫాతిహా చదవడం**సరిపోవును, కాని శబ్దంగా




చివరి తషహ్హుద్ కొరకు కూర్చోవాలి. మూడు పద్ధతుల్లో ఎలా కూర్చున్నా ప్రతీది సరియైనదే, రుజువైనదే. **1)** ఎడమ పాదాన్ని పరచి, దానిని కుడి కాలు క్రింది నుండి కుడి వైపునకు తీయాలి, కుడి పాదాన్ని నిలబెట్టాలి, ఎడమ పిరుదును భూమికి ఆనించాలి. **2)** ఎడమ కాలును పరచి కుడి వైపునకు తీయాలి, కుడి పాదాన్ని కుడి ప్రక్కలో ఉన్న ఫోటోలో చూస్తున్నట్లు పరచాలి, పిరుదును భూమికి ఆనించాలి. **3)** ఎడమ కాలును పరచి పాదాన్ని కుడి తోడ మరియు పిక్కల మధ్యలో నుండి కుడి వైపునకు తీయాలి, పిరుదును భూమికి ఆనించాలి. (ఈ మూడు పద్ధతులను తవర్రుక్ అంటారు) అయితే ఈ తవర్రుక్ రెండు తషహ్హుద్ లు ఉన్న నమాజులోని రెండవ తషహ్హుద్ లో చేయాలి. మళ్ళీ అత్తహియ్యాతు లిల్లాహి...... చివరి వరకు చదవాలి. మళ్ళీ అల్లాహుమ్మ సల్లి అలా ముహమ్మదివ్ వఅలా
ఆలి ముహమ్మదిన్ కమా సల్లైత అలా ఇబ్రాహీమ వఅలా ఆలి ఇబ్రాహీమ ఇన్నక హమీదుమ్ మజీద్, అల్లాహుమ్మ బారిక్ అలా ముహమ్మదివ్ వఅలా ముహమ్మదిన్ కమా బారక్త అలా ఇబ్రాహీమ వ అలా ఆలి ఇబ్రాహీమ ఇన్నక హమీదుమ్ మజీద్. ఆ తర్వాత ప్రవక్తతో రుజువైన దుఆలలో ఏదైనా చదవడం ముస్తహబ్. అఊజు బిల్లాహి మిన్ అజాబిన్నార్, వఅజాబిల్ ఖబ్ర్, వఫిత్నతిల్ మహ్యా వల్ మమాతి వఫిత్నతిల్ మసీహిద్దజ్జాల్.



ముందు కుడి వైపున తర్వాత ఎడమ వైపున తల తింపి అస్సలాము అలైకుం వరహ్మతుల్లాహి వబరకాతుహు అనాలి.
ఆ తర్వాత ప్రవక్తతో రుజువైన దుఆలు చదవాలి.

# విద్య ప్రకారం ఆచరణ

ముస్లిం సోదరా, సోదరీ!

ఆచరణ లేని విద్య , అల్లాహ్ ఆయన ప్రవక్త మరియు విశ్వాసుల నోట శాపకరణమైనది, అల్లాహ్ ఇలా ఆదేశించాడు: ఓ విశ్వాసులారా! **మీరు చేయని దాన్ని గురించి ఎందుకు చెబుతారు? మీరు చేయని దాన్ని గురించి చెప్పటం అల్లాహ్ సమక్షంలో ఎంతో సహించరానిది.** (సఫ్ 61:2,3). హజ్రత్ అబూ హురైరా రజియల్లాహు అన్హు చెప్పారు: 'ఆచరణ శూన్యమైన విద్య అల్లాహ్ మార్గంలో ఖర్చుచేయబడని ధనభండారం లాంటిది'. ఫుజైల్ చెప్పారు: 'జ్ఞానుడు తాను తెలుసుకున్న దాని ప్రకారం ఆచరించని వరకు అజ్ఞానుడే'. మాలిక్ బిన్ దీనార్ చెప్పారు: 'ఒకప్పుడు పొల్లుపోకుండా ధారళంగా మాట్లాడే వ్యక్తి ఆచరణశూన్యుడై ఉంటాడు.

ఈ లాభదాయకమైన పుస్తకం చదివే భాగ్యం అల్లాహ నీకు ప్రసాదించాడు, ఇక నీ చదివిన **దాని ఫలితం మిగిలి ఉంది**, అదే **దాని ప్రకారం ఆచరించడం.**

◈ ఇందులో ఖుర్ఆన్ లోని కొంత భాగం మరియు దాని వ్యాఖ్యానం ఉంది, నీవు ఏ ఆయతుల భావం **తెలుసుకున్నావో వాటిని ఆచరణలో** తీసుకు రావటానికి కాంక్షించు. ప్రవక్త సహచరులు 'ప్రవక్త ద్వారా పది ఆయతులు నేర్చుకునేవారు, ఆయితే వాటిలో ఉన్న జ్ఞాన, ఆచరణ పరమైన వాటిని తెలుసుకొని ఆచరించని వరకు మరో పది ఆయతులు నేర్చుకునేవారు. ఈ విధంగా వారు 'జ్ఞానం మరియు ఆచరణ రెండూ నేర్చుకున్నా మ'ని అంటున్నారు. మన ధర్మం కూడా దీని గురించి చాలా ప్రోత్సహించింది, అల్లాహ్ ఆదేశం: "యత్ లూనహూ హఖ్ఖ తిలావతిహి" (దానిని పారాయణం చేయవలసిన రీతిలో పారాయణం చేస్తారు. బఖర 2:121) వ్యాఖ్యానంలో హజ్రత్ ఇబ్ను అబ్బాస్ రజియల్లాహు అన్హు ఇలా చెప్పారు: దానిని అనుసరించవలసిన రీతిలో అనుసరిస్తారు. ఫుజైల్ రహిమహుల్లాహ్ చెప్పారు:ఖుర్ఆన్, దాని ప్రకారం ఆచరించుటకు అవతరించినది కాని ప్రజలు కేవలం దాని పారాయణాన్నే ఒక ఆచరణగా చేసుకున్నారు (దాని ప్రకారం ఆచరణను వదలుతున్నారు).

◈ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క సున్నతుల ప్రస్తావన కూడా వచ్చింది, వాటిని అంగీకరించి, ఆచరించుటలో త్వరపడు, ఈ అనుచర సంఘంలోని పుణ్యాత్ములు నేర్చుకున్న విషయాల్ని ప్రాక్టికల్ గా ఆచరించి, ఇతరులకు వాటి వైపున ఆహ్వానించడంలో ఇతరులకంటే ముందుగా ఉండేవారు. వారు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి ఈ ఆదేశాన్ని అనుసరిస్తూ : **నేను వేటి నుండైనా మిమ్మల్ని వారిస్తే మీరు వాటి జోలికి పోకండి, దేని గురించైనా ఆదశిస్తే మీ శక్తానుసారం వాటిని పాలించండి.** (బుఖారి 7288, ముస్లిం 1337).

మరియు అల్లాహ్ యొక్క ఈ ఆదేశానుసారం ఆయన శిక్ష నుండి భయపడుతూ :
**ఎవరు ప్రవక్త ఆజ్ఞను ఎదిరిస్తున్నారో వారు, తమపై ఏదయినా ఘోర విపత్తు వచ్చిపడుతుందేమోనని లేదా తమను ఏదయినా బాధాకరమైన శిక్ష చుట్టుముడుతుందేమోనని భయపడాలి.** (నూర్ 24:63).

**దీనికి సంబంధించిన కొన్ని ఉదాహరణలు :**

◖ హజ్రత్ ఉమ్ముల్ మూమినీన్ (విశ్వాసుల మాతృమూర్తి) ఉమ్మె హబీబా రజియల్లాహు అన్హా ప్రవక్త గారి ఈ హదీసును ఉల్లేఖించారు :**ఎవరు రేయింబవళ్ళలో ఫర్జ్ గాకుండా 12 రకాతులు సున్నతులు చేస్తారో వారి గురించి స్వర్గంలో ఒక గృహం నిర్మించబడుతుంది.** (ముస్లిం). ఆ తర్వాత ఆమె స్వయంగా అంటున్నారు: **నేను ప్రవక్త నోట ఈ విషయం విన్నప్పటి నుండి ఆ సున్నతులను విడనాడలేదు.**

హజ్రత్ ఇబ్ను ఉమర్ రజియల్లాహు అన్హుమా ఉల్లేఖించారు :**ఒక ముస్లిం దగ్గర వీలునామా వ్రాయవలసిన వస్తువేదైనా ఉండి రెండు రాత్రులు గడిచిపోయినా కూడా అతను వీలునామా వ్రాయకుండా ఉంటే అది అతనికి ఎంతమాత్రం సమ్మతం కాదు.** (బుఖారి, ముస్లిం). ఆ పై ఇబ్ను ఉమర్ ఇలా చెప్పారు :**ప్రవక్తగారి ఈ మాట అన్న తర్వాత నేను ఒక్క రాత్రయినా నా దగ్గర వీలునామా వ్రాసి పెట్టుకోకుండా గడపలేదు.**

ఇమాం అహ్మద్ రహిమహుల్లాహ్ ఇలా చెప్పారు:**నేను ఏ హదీసు వ్రాసినా దాని ప్రకారం నేను ఆచరించాను, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చెడు రక్తం తీయించారు (అంటే కప్పింగ్ cupping చేయించారు), ఆయనకు కప్పింగ్ చేసిన అబూ తైబా కు ఒక దీనార్ ఇచ్చారు అని హదీస్ వ్రాసాను, అయితే నేను కూడా నాకు కప్పింగ్ చేసిన మంగలికి ఒక దీనార్ ఇచ్చాను.**

ఇమాం బుఖారి రహిమహుల్లాహ్ చెప్పారు :**పరోక్షనింద నిషిద్ధం (హరాం) అని నాకు తెలిసినప్పటి నుండి నేను ఈ పాపానికి ఒడిగట్టలేదు. నేను అల్లాహ్ ను కలుసుకున్నప్పుడు ఎవరి గురించైనా పరోక్షనిందకు పాల్పడిన పాపంలో అల్లాహ్ నన్ను విచారించడు అని ఆశిస్తున్నాను.**

**హదీథులో ఉంది :** **ప్రతి ఫర్జ్ నమాజ్ తర్వాత ఆయతుల్ కుర్సీ చదివేవారు స్వర్గంలో ప్రవేశించుటకు కేవలం వారి చావుయే అడ్డం.** (నిసాయి). **ఇబ్నుల్ ఖయ్యిం చెప్పారుః షైఖుల్ ఇస్లాం ఇబ్ను తైమియా రహిమహుల్లాహ్ చెప్పినట్లు నాకు విషయం చేరిందిః నేను ఏ నమాజు తర్వాత కూడా దానిని చదడవం మానుకోలేదు. అయితే మతిమరుపు లాంటిదేదైనా జరిగితే అది వేరే విషయం.**

◈ విద్య నేర్చుకున్న మరియు ఆచరించిన తర్వాత తప్పకుండా **చేయవలసిన కార్యం : అల్లాహ్ నీకు అనుగ్రహించిన దానిని ఇతరులకు తెలుపడం,** నీవు నీకు లభించవలసిన పుణ్యాన్ని కోల్పోకు మరియు ఇతరులకు మేలు చేరకుండా చేయకు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చెప్పారు :**ఇతరులకు మంచిని గురించి తెలుపే వ్యక్తికి దానిపై ఆచరించిన వ్యక్తి లాంటి పుణ్యం లభిస్తుంది**. (ముస్లిం). ఇంకా ఇలా చెప్పారు:**మీలో ఖుర్ఆన్ నేర్చుకునే మరియు నేర్పేవారే ఉత్తములు.** (బుఖారి). ఇంకా ఇలా చెప్పారు :**(నా నుండి ఒక విషయం మీకు తెలిసినా మీరు ఇతరులకు తెలుపండి).**(బుఖారి, ముస్లిం). నీవు ఎంత ఎక్కువగా ఈ మేలును ఇతరులకు చేరవేస్తావో అంతే ఎక్కువగా, అధికంగా నీ పుణ్యాలు పెరుగుతాయి, నీ జీవితంలో మరియు నీ మరణం తర్వాత కూడా నీ కొరకు పుణ్యాల పరంపర మిగిలి ఉంటుంది. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చెప్పారు :**(మానవుడు చనిపోయినంతనే అతని కర్మల పరంపర తెగిపోతుంది. అయితే మూడు కర్మల ఫలం మాత్రం మరణానంతరం కూడా అతనికి లభిస్తూ ఉంటుంది : 1. ఎడతెగని దానం (సదఖా). 2. నిత్యం ప్రయోజనం చేకూర్చే విద్యం. 3. మృతుని మన్నింపుకై వేడుకుంటూ ఉండే సజ్జన సంతానం.** (ముస్లిం).

**వెలుగు:** మనం ప్రతి రోజు సూర ఫాతిహా 17 సార్లకంటే ఎక్కువ చదువుతాము, అందులో **(ఆగ్రహగ్రస్తులైన), (మార్గభ్రష్టులైన) వారి నుండి** శరణు కోరుతాము, ఆ తర్వాత వారి లాంటి చేష్టలే చేస్తూ ఉండడం సమంజసమా?అంటే: విద్య నేర్చుకోవడం మానేసి, అజ్ఞానంగా ఆచరించడంలో మార్గభ్రష్టులైన క్రైస్తవుల పోలిక ఉంది, ఆ పై నేర్చుకొని ఆచరించకపోవడంలో అల్లాహ్ ఆగ్రహానికి గురైన యూదుల పోలిక ఉంది!.

**అల్లాహ్ మాకు మీకు ప్రయోజనకరమైన విద్య మరియు సదాచరణ ప్రసాదించాలని వేడుకుంటున్నాము. అల్లాహ్ మరియు ఆయన ప్రవక్తకే బాగా తెలుసు.**

**వసల్లల్లాహు వసల్లమ అలా సయ్యిదినా వహబీబినా ముహమ్మదిన్ వఅలా ఆలిహి వసహబిహీ అజ్మఈన్.**